నాచ్చియార్ తిరుమొழி – సవ్యాఖ్యానం

తిరుక్కణ్ణమజ్గై ఆణ్డాన్ అరుళిచ్చెయ్ద తనియన్

1. అల్లినాళ్ తామరైమేల్ ఆరణజ్గి నిన్దుణైవి
మల్లినాడాణ్డ మడ మయిల్- మెల్లియలాళ్
ఆయర్ కులవేన్దనాకత్తాళ్ తెన్ పుతువై
వేయర్ పయన్ద విళక్కు

అల్లి = రేకులను కల, నాళ్ తామరైమేల్ =అపుడే వికసించిన తామరపూవులో, ఆర్ = పొందికగా ఉండే, అణజ్గిన్ = దైవకాంత అయిన లక్ష్మీదేవియొక్క, ఇన్ తుణైవి= ఇష్ట సఖి, మల్లినాడు =తిరుమల్లినాడును, ఆణ్డ = పాలించిన, మడమ్ మయిల్ = అందమైన నెమలివంటిది, మెల్ ఇయలాళ్ = సౌకుమార్యాన్ని కల్గినది అయిన గోదాదేవి, ఆయర్ కులమ్ వేన్దన్ = గోకులానికి నాయకుడైన శ్రీకృష్ణునియొక్క, ఆకత్తాళ్ = తిరుమేనిలో, వక్షస్సులో పొందికగా ఉన్నది, తెన్ పుదువై వేయర్ = అందమైన శ్రీవిల్లిపుత్తూర్‌కు నాథులై, వేయర్‌కులంలో అవతరించినవారైన పెరియాழ்వార్లచే, పయన్ద= పొందబడ్డ, విళక్కు = దీపం (వలె ఉన్నది).

శ్రీపిళ్ళైలోకమ్‌జీయర్ అరుళిచ్చెయ్త
నాచ్చియార్ తిరుమొழி వ్యాఖ్యానమ్

అవతారికై :- (అల్లినాళ్ తామరై) ఇతుతాన్ నాయ్చ్చియార్ తిరుమొழிత్తనియనాక అనుసన్ధిక్కప్పడుమతాయిరుక్కుమ్. ఇతిల్- ఆణ్డాళుడైయ ఐశ్వర్యమ్ తొడక్కమాక అభిజాత్యపర్యన్తమాన వైభవమ్ శొల్లుకిఱతు.

వ్యాఖ్యానమ్ - (అల్లినాళ్ తామరైమేల్ ఆరణజ్గిన్ ఇన్ తుణైవి) తాతుమ్ తణ్డుముడైయ తామరై నాట్పూవై వాసస్థానమాకవుడైయవళాయ్, అప్రాకృతస్వభావైయాన పెరియపిరాట్టియార్‌క్కు ఇష్టమాన సఖియాయ్. “మణ్మకళుమ్ తిరువుమ్ నిழల్ పోల్వనర్” (తిరువిరు-3) “ఛాయా మివాభ్యుదయినీ మవనీఋ్చ తస్యాః” (శ్రీరంగరాజ-పూ-63) “ఏవమ్భూతభూమి” (శరణాగతి గద్యమ్-5) ఎన్నక్కడవతిఱే. ఆకైయాల్, సమసఖియా యిరుక్కై. సాక్షాల్లక్ష్మిక్కు సఖియాయాయ్త్తు ఇవళిరుప్పతు.

(మల్లినాడాణ్ణ మడమయిల్) - అవళోట్టైచ్చేర్త్తియాల్ వన్ద శెల్వమ్. "ఉడనమర్ కాతల్ మకళిర్ తిరుమకళ్ మణ్మకళ్ ఆయర్ మడమకళ్, ఆళుమ్ ఉలకముమ్ మూన్ఱే" (తిరువాయ్-1-9-4), "తుణైవి, మయిల్" ఎన్ఱెయాలే ఒరుత్తిక్కు సఖియుమాయ్, ఒరు దేశత్తుక్కు శిఖియుమాయిరుక్కుమవళాయ్‌త్తు. ఇవళ్‌తాన్ "పేడైమయిలిఱే". (పెరియా. తిరు. 3-3-3) "పునమయిలాయ్" (తిరుప్పావై-11) క్కాట్టుమయిలా యిరుక్కై యన్ఱిక్కే, నాట్టుమయిలాయిరున్దు, తన్ గుణత్తాలే నాడాక ఈడుపడుమ్బడి పణ్ణి, అత్తై ఆళుమవళ్ఱై. "మయిల్" ఎన్ఱు -అలకభారత్తైయుమ్, పెణ్మైయైయు మిట్టు ప్పేశుకిఱతు. ఇతు తాన్ పరాభిమానత్తిల్ ఒతుఙ్గి వళరుమిఱే. ఇవళుమ్ పట్టర్‌పిరానభిమానత్తే వళరుమవళాయ్‌త్తు. (మెల్లియలాళ్) మృదుస్వభావై- ఎన్ఱపడి. "కొఙ్గమేల్ కుఙ్గుమత్తిన్ కుழమ్బు ழియ ప్పుకున్దు ఒరు నాళ్ తఙ్గు మేల్ ఎన్నావి తఙ్గుమ్" (నాయ్- తి- 8-7) ఎన్నుమ్బడి విశ్లేషాసహమాన మార్దవమ్.

(ఆయర్ కులవేన్దనాకత్తాళ్) - అన్ద మార్దవస్వభావత్తాలే పిరివు ఆற్றమాట్టామల్, ఆయర్‌కులవేన్దనాన కృష్ణనుడైయ "పొన్నాకమ్ పుల్‌కి" (నాచ్చి.తిరు. 8-4) యిరుక్కుమవళాయ్‌త్తు. "కొమ్మైములైకళ్ ఇడర్ తీర" (నాచ్చి-తిరు-13-9) విఱే కోవిన్దనై "త్తுழువి ముழుశి" (నాచ్చి.తిరు.13-5) యిరుప్పతు. ఇని, ఆభిజాత్యత్తాలుమ్ అనురూపై యెన్గిఱతు- (వేయర్ పయన్ద విళక్కు) ఎన్గిఱత్తాలే. "వేయర్‌తఙ్గళ్ కులత్తు ఉతిత్త విట్టుశిత్తన్" (పెరియా-తిరు-5-4-11) కోతై యిఱే. కులప్రదీపైయాయిరుక్కై. "ఆయర్ కులత్తినిల్ తోన్ఱుమ్ మణివిళక్కుక్కు" (తిరుప్పావై-5) అనురూపమాయిఱే వేయర్ పయన్ద విళక్కు మిరుప్పతు. శ్రీగోపజన్మత్తై ఆస్థానమ్ పణ్ణిన కుడియిఱే. ఆకైయాల్- కులత్తిలుమ్ సదృశైయాయిరుక్కై. "అల్లినాళ్ తామరైమేల్" ఎన్ఱు తొడఙ్గి ఇవళుడైయ ఐన్దాకారత్తైయుమ్ శొల్లుకైయాలే -ఇవళుడైయ సదృశవైభవ మనుసన్ధిక్కప్పట్టతాయ్‌త్తు. "మున్నవళ్ తెన్ పుతువై తెరివై త్తిరుమకళ్ తారణి యెన్బవళ్ నారణన్ఱనురువుక్కు ఇనియవళ్ ఊరరఙ్గమెన్నుమ్ శీర్ మైయవళ్ పరువప్పణి మొழி యెన్నై ప్పణిన్దరుళే".

శ్రీపిళ్ళైలోకమ్ జీయర్ అనుగ్రహించిన

తనియ వ్యాఖ్యానానికి ఆంధ్రానువాదం

అవతారిక:–

నాచ్చియార్ తిరుమొழி దివ్యప్రబంధానికి తనియన్ పాశురం ఇది. దీనిని శ్రీమన్నాథమునుల శిష్యులు అయిన తిరుక్కణ్ణమంగై ఆండాన్ అనే ఆచార్యులు అనుగ్రహించారు. ఈ తనియం పాశురంలో గోదాదేవి యొక్క పురుషకారస్వభావాన్ని, ఐశ్వర్యాన్ని, సౌందర్యాన్ని, భగవంతునితో ఉండే

ఆనురూప్యాన్ని, ఆభిజాత్యాన్ని, అంటే, మంచి కులంలో జన్మించడాన్ని తెలియజేస్తున్నారు.

వ్యాఖ్యానమ్––

(**అల్లి నాళ్ తామరై మేల్ ఆరణంగిన్ ఇన్ తుణైవి**) ధాతువులను (**పుప్పొడిని**), తుమ్మెదలను కలిగిన, అప్పుడే వికసించిన తామర పువ్వును నివాసస్థానంగా కలిగినదై, ప్రకృతి సంబంధానికి ప్రతి కోటి అయిన స్వభావాలను కలిగినదై, ఉండే లక్ష్మీదేవికి ఇష్టసఖియై, "మణ్ మగళుమ్ తిరువుమ్ నిழల్ పోల్వనర్" (తిరువిరుత్తమ్–3) (భూదేవి లక్ష్మీదేవికి నీడవంటిది) అని,

"ఉత్ఫుల్ల పంకజతటాక మివోపయాని శ్రీరంగరాజమిహ దక్షిణ దక్షిణసవ్యసీమ్నోః,

లక్ష్మీ విహార రసికామివ రాజహంసీం ఛాయామివాభ్యుదయినీ మవనీం చ తస్యాః"

(శ్రీరంగ రాజస్తవం–1–63)

(వికసించిన తామర పువ్వులను కలిగిన తటాకం వలె ఉండే శ్రీరంగనాథుని ఆశ్రయిస్తున్నాను. ఆ స్వామి కుడి వైపున, ఎడమ వైపున వేంచేసి ఉండేవారు, క్రీడించాలనే ఆశను కలిగిన హంసలవలె ఉండేవారైన లక్ష్మీదేవిని, ఇంకా ఇంకా అభివృద్ధి చెందే ఆమె నీడవలె ఉండే భూదేవిని ఆశ్రయిస్తాను) అని, " ఏవంభూత భూమీనీళానాయక" (శరణాగతి గద్యం –5) (లక్ష్మీదేవి వలె ఉండే భూదేవి, నీళాదేవి అనే వీరికి నాయకుడైనవాడా!) అని భూదేవిని లక్ష్మీదేవికి నీడవలె ఉండే ఇష్టసఖిగా చెబుతున్నారు కదా లక్ష్మీదేవితో గుణాలలో పోలి ఉండే ఇష్టసఖియై ఉండేది కదా, భూదేవి అవతారమైన ఈ గోదాదేవి కూడా. ఈ విధంగా ఇంతవరకు లక్ష్మీదేవివలె ఈ గోదాదేవి కూడా పురుషకారస్వరూపిణి అనే విషయం తెలియజేయబడింది.

(**మల్లి నాడాణ్డ మడమయిల్**) సంపదకు అధిదేవత అయిన లక్ష్మీదేవితో కలసి ఉండడంచేత ఈమెకు ఉండే సంపద చెప్పబడింది. "ఉడనమర్ కాదల్ మగళిర్ తిరుమగళ్ మణ్మగళ్ ఆయర్ మడమగళ్ ఆళుమ్ ఉలగముమ్ మూన్డే" (తిరువాయ్ మొழி –1–9–4) (తనతో ఎల్లప్పుడు కూడి ఉండాలని కోరే దేవేరులు అయిన లక్ష్మీదేవి, భూదేవి, నీళాదేవి అనే ఈ ముగ్గురు ఏలే లోకాలు మూడే)అని అళ్వార్లు పలికినట్లుగా, పరదశలో భగవంతునితో కలసి ఉండడంచేత

ముల్లోకాలను, అంటే, అధోలోకం, మధ్యలోకం, పైలోకం– అనే మూడు లోకాలను పాలించే గొప్పతనాన్ని ఈమె కలిగి ఉంటుంది. అవతార దశలో ఈమె మల్లినాడును పరిపాలించడంలో ఆశ్చర్యం లేదు కదా. ఇందువల్ల ఈమె ఐశ్వర్యం చెప్పబడినట్లు అయినది.

(**మడమయిల్**) అందమైన నెమలి వంటిది – అని అర్థం. "తుణైవి, మయిల్" అని అన్నందువల్ల లక్ష్మీదేవికి సఖియై (చెలికత్తెయై) మల్లినాడుకు శిఖియై (నెమలియై) ఉన్నది అని అర్థం. "పేడై మయిల్" (పెరియాழ్వార్ తిరుమొழி–3–3–3) (ఆడు నెమలి) అని ఈమె చెప్పబడింది కదా. "పునమయిలే!" (తిరుప్పావై –11) (వన మయూరమా!)అనే విధంగా వనమయూరం కాకుండా నాడుమయూరమై, తన గుణంతో దేశాన్ని అంతటిని అభినివేశం పొందేటట్లు చేసి, మల్లినాడును పాలించిన నెమలివంటిది– అని అర్థం. "మడ" అనే విశేషణాన్ని ప్రయోగించినందువల్ల, లజ్జ, అణుకువ, లావణ్యం, సౌందర్యం మొదలైన స్త్రీలకు ఉండవలసిన గుణాలు నిండుగా కలిగినది– అని అర్థం. " "మయిల్" అని అన్నందువల్ల ఈమె కేశపాశంలోని అందం నెమలి పింఛంలోని అందం వలె ఉంటుంది– అని చెప్పబడింది. కన్యకు ఉండవలసిన సౌందర్యం పరిపూర్ణంగా కలిగినది– అని దీనివల్ల చెప్పబడింది. నెమలి అనేది కొందరిచే అభిమానింపబడి, పెంచబడేటట్లుగా, ఈ గోదాదేవికూడా భట్టనాథులచే అభిమానింపబడి పెంచబడింది– అని తెలుపబడింది.

(**మెల్లియలాళ్**) సౌకుమార్యాన్ని సహజంగా కలిగినది –అని అర్థం. "కొంగైమేల్ కుంకుమత్తిన్ కుழம్బுழியప్పుగుందు తంగుమేల్ ఎన్నావి తంగుమ్" (నాచ్చియార్ తిరుమొழி– 8 –7) (నేను నా వక్షస్సుపై పూసుకున్న కుంకుమపుంకం చెదరిపోయే విధంగా స్వామి వచ్చి నాతో సంశ్లేషించినట్లయితే నా ప్రాణం నిలుస్తుంది ప) అని తానే స్వయంగా పలికిన విధంగా భగవంతునితో విశ్లేషం సహించలేని రీతిలో ఉండే సౌకుమార్యం చెప్పబడింది.

(**ఆయర్ కులవేందన్ ఆగత్తాళ్**) "పొన్నాగమ్ పుల్ కుదఱ్కు" (నాచ్చియార్ తిరుమొழி–8–4) (బంగారం వలె అందమైన, ఆకర్షణీయమైన వక్షస్సును సంశ్లేషించడానికి) అనే విధంగా ఆ సహజమైన సౌకుమార్యం వల్ల భగవంతుని విరహాన్ని సహించలేక, గోపాల నాయకుడైన ఆ శ్రీకృష్ణుని బంగారు వలె

అందమైన, ఆకర్షణీయమైన వక్షస్సును సంశ్లేషించేది అయినది. “కొమ్మై ములైగళ్ ఇడర్ తీర గోవిందఱ్కోర్ కుఱ్ఱేవల్” (నాచ్చియార్ తిరుమొழி –13–9) (నా స్తనాల వేదన తీరేటట్టుగా గోవిందునకు ఒక అంతరంగ కైంకర్యాన్ని) అని, “తழுవి ముழுశి ప్పుకుందు” (నాచ్చియార్ తిరుమొழி– 13. –5) అని గోదాదేవి స్వయంగా పలికింది కదా. ఇక, సద్వంశంలో జన్మించినందువల్ల కూడా ఈమె భగవంతుని తగినది– అని చెప్పబడుతున్నది–

(**వేయర్ పయంద విళక్కు**) అని అంటూ. “వేయర్ తంగళ్ కులత్తుక్కు విట్టుశిత్తన్” (పెరియాழ்వార్ తిరుమొழி–5–4– 11) (వేయర్ కులంలో అవతరించిన విష్ణు చిత్తులు) అని అంటూ నిర్దేశించుకున్న పెరియాళ్వారులకు తాము కుమార్తె అనే విషయాన్ని “వేయర్ పుకழ் విల్లిపుత్తూర్ కోన్ కోదై” (నాచ్చియార్ తిరుమొழி– 6 –11),(వేయర్ కులంలో కీర్తిని కలిగిన, శ్రీవిల్లి పుత్తూరులో నివసించేవారికి నాధులైన విష్ణుచిత్తుల పుత్రిక అయిన గోదాదేవి), “విట్టుశిత్తన్ కోదై” (నాచ్చియార్ తిరుమొழி– 14 –10) అని మొదలైన పలు సందర్భాలలో తెలియజేసింది కదా. “ఆయర్ కులత్తినిల్ తోన్రుమ్ మణివిళక్కై” (తిరుప్పావై –5) గోపాల వంశంలో అవతరించిన మణిదీపం) అని భగవంతుడు గొల్లకులానికి ప్రకాశాన్ని కలిగించే దీపమై ఉండేటట్లుగానే, వేయర్ కులంలో ఉద్భవించిన దీపమైన ఈమెకూడా వేయర్ కులానికి ప్రకాశాన్ని కలిగించే దీపమై ప్రకాశిస్తున్నది. తన తండ్రిగారివలె ఈమె కూడా గోపజన్మను ఆరోపించుకొన్నందున, గొల్లకులానికి, ఆయర్ కులానికి మధ్య సామ్యం ధ్వనిస్తున్నది. “అల్లినాళ్ తామరైమేల్” అనే ఈ తనియన్ ద్వారా ఈమె పురుషకారత్వం ఐశ్వర్యం, సౌందర్యం, భగవద్విరహాన్ని సహించలేని గుణం, మంచి వంశంలోని పుట్టుక– అనే ఐదు ఆకారాలను చెప్పినందువల్ల, అతనికి తగి ఉండే ఈమె గొప్పతనం అనుసంధింపబడినట్లు అయినది. “మున్నవన్ తెన్ పుదువై త్తేరివై త్తిరుమగళ్ తారణి ఎన్బవళ్, నారణన్రనూరువుక్కు ఇనియవళ్ ఊర్ అరంగమెన్నుమ్ శీర్ మైయవళ్ ఉరువ ప్పణిమొழி ఎన్నై ప్పణిందరుళే” అనే పూర్వులు చెప్పిన పాశురాన్ని ఇక్కడ అనుసంధించాలి.

★★★★★

2. కోల చ్చురి శజ్ఞై మాయన్ శెవ్వాయిన్ కుణమ్ వినవుమ్
శీలత్తినళ్ తెన్ తిరు మల్లినాడి శెழுఙ్గுழన్ మేల్
మాలై త్తొడై తెన్నరఙ్గరుక్కీయు మతిప్పుడైయ
శోలై క్కిళియవళ్ తూయ నఱ్పాతమ్ తుణై నమక్కే.

కోలమ్ శురి శఙ్గమ్ = అందాన్ని, సుడులను కల పాంచజన్యాన్ని చూచి, మాయన్= శ్రీకృష్ణుని, శెమ్ వాయిన్ కుణమ్ = ఎఱ్ఱని అధరంయొక్క అతిశయాన్ని, వినవుమ్ శీలత్తినళ్ =అడిగే స్వభావాన్ని కల్గినది, తెన్ = దక్షిణదిక్కులో ఉండే, తిరు మల్లినాడి= తిరుమల్లినాడులోని నాయకి, శెழுమ్ = సాంద్రతను కల (దట్టంగా ఉండే) కుழల్మేల్= (తన) కేశపాశంలో ముడుచుకొన్న, మాలై త్తొడై= కదంబమాలను, తెన్ అరఙ్గరుక్కు= సుందరవరుడైన శ్రీరంగనాథునకు, ఈయుమ్ మదిప్పు ఉడైయ = సమర్పించే రీతిలోని గొప్పతనాన్ని కల్గిన, శోలై కిళి అవళ్ = తోటలో పెరిగే కోయిలవలె తీయని పల్కులను కల గోదాదేవియొక్క, తూయ నల్ పాదమ్ = పావనం, భోగ్యం అయిన శ్రీచరణాలు, ఎమక్కు = మనకు, తుణై= రక్షకం.

ఈ తనియన్ పలు దివ్యదేశాలలో అనుసంధింపబడడంలేదు. నాచ్చియార్ తిరుమొழிలోని "కరుప్పూరమ్ నాఱుమో?" అనే దశకంలోని అర్థం ఇందులో ప్రథమపాదంలో ప్రస్తావింపబడింది. శ్రీకృష్ణుడు తన పెదవులపై పెట్టుకొని ఊదే శ్రీపాంచజన్యాన్ని చూచి, "ఓ పాంచజన్యమా ! భగవానుని పగడంవంటి ఎఱ్ఱని అధరం కర్పూరంవలె పరిమళిస్తుందా ? లేక, కమలపుష్పంవలె పరిమళిస్తుందా ? చెప్పు" అని అంటూ దానిని గోదాదేవి ప్రశ్నించడం ఇక్కడ స్మరణీయం. పెరియాழ்వార్ ఆణ్డాళ్‌కు **"శూడిక్కొడుత్త నాచ్చియార్"** అనే పేరు పెట్టడానికి కారణం అయిన వృత్తాంతం ప్రసిద్ధం. అదే ఇందులో **"శెழுఙ్కుழన్మేల్"**అని అంటూ ప్రస్తుతింపబడింది.

అవ - **(కోల చ్చురి శఙ్గై)** ఇతిల్- భగవత్ప్రత్యాసన్నరై క్కుఱిత్తు తద్భోగ్యతైయై ప్రశ్నమ్ పణ్ణుమ్బడియైయుమ్, తద్దేశవాసత్తాలుణ్డాన ప్రాశస్త్యత్తైయుమ్, భర్తృవశీకరణ హేతువాన వాల్లభ్యత్తైయుమ్ శొల్లి, ఏవంవిధాకారైయాన ఆణ్డాళ్ తిరువడికళ్ అనన్యగతి కళుక్కు త్తుణై ఎన్గిఱతు.

వ్యా :- (కోల చ్చురి శజ్గె) "కోల ప్పెరుమ్ శజ్గే" (నాచ్చి.తిరు. 7-3) ఎన్టుమ్, "శురి యేలుమ్ శజ్గుమ్" ఎన్టుమ్; "శురి శజ్గు" (తిరువాయ్. 7-3-1) ఎన్టుమ్ శొల్లప్పడుకిఱ అழకైయుమ్, శురియైయుముడైత్తాన శజ్గె. (మాయన్ శెవ్వాయిన్ కుణమ్ వినవుమ్ శీలత్తినళ్) "పూజ్గోళ్ తిరుముకత్తు మడుత్తూతియ శజ్గాకైయాలే" (నాచ్చి.తిరు. 9-9) "మదుశూదన్ వాయముదమ్ పన్నాళుమ్" (నాచ్చి.తి.7-5) ఉణ్డితే పోరువదు. "వెణ్ శజ్గ మూతియ వాయ్" (ముదల్ తిరు-37), "శజ్గమ్ వాయ్ వైత్తాన్" (పెరి.తిరు. 6-7-8) ఎన్నుమ్బడియితే శజ్గు వాయ్ వైప్పతు. అత్తాలే, వాయ్విడాత శాతియై క్కేట్కిఱాళ్. మాయన్ శెవ్వాయిన్ కుణమ్ వినవుకైయావతు- "కరుప్పూరమ్ నాఱుమో కమలప్పూ నాఱుమో, తిరుప్పవళ చ్చెవ్వాయ్తాన్ తిత్తిత్తిరుక్కుమో" (నాచ్చి.తిరు.7-1) ఎన్నుమ్బడియాన గుణమ్, "పాలొడు నెయ్ తయిరొణ్ శాన్దొడు శెణ్బకముమ్ పజ్గయమ్ నల్ల కరుప్పూరముమ్ నాఱి వర, క్కోల నఱుమ్ పవళ చ్చెన్దువర్వాయ్" (పెరియా.తిరు. 1-5-9) ఎన్టితే ఇవళ్ తిరుత్తమప్పనార్ అరుళిచ్చెయ్తతు. "మాయన్" ఎన్టతు- సౌన్దర్యశీలాదికళాల్ ఆశ్చర్యభూతనాన కృష్ణనెన్టపడి, "ఆయ మాయవన్" (తిరువాయ్.4-3-4) (3) "ఆయన్ మాయొనితే" (తిరువాయ్.9-9-2). వినవుకైయావతు- విరుప్పుత్ఱు క్కేట్కై. శీలత్తినళావతు- ఇతువే స్వభావమాయిరుక్కుమవళ్ ఎన్టై. "సర్వగన్ధ స్సర్వరసః" (ఛాందో-3-14-2) ఎన్నుమ్ వస్తువోడే సర్వకాలానుభవాపేక్షై ఇవళుక్కు స్వభావ మెన్టపడి.

(తెన్ తిరుమల్లి నాడి) ఇవళుక్కు స్వభావమ్ నాట్టునలత్తాలే వన్దతు; కోసల దేశత్తిలుళ్ళార్క్కుప్పోలే. "తిరుమల్లినాడి" ఎన్టు అతువే నిరూపకమామ్బడియాన అతిశయత్తైయుడైయవళ్. (తెన్ తిరుమల్లినాడి) తెఱ్కుత్తిక్కిలేయాయ్, దర్శనీయమాయిరుక్కిఱ తిరుమల్లినాడి. శ్రీవిల్లిపుత్తూరై యడుత్తణిత్తాన నాట్టుక్కు "తిరుమల్లినాడు" ఎన్టితే తిరునామమ్. ఇని భర్తృవాల్లభ్యత్తై చ్చొల్లుకిఱతు. (శెழుజ్గుழల్ మేల్ మాలైత్తొడై త్తెన్నరజ్గరుక్కీయుమ్ మతిప్పుడైయ శోలై క్కిళి) ఎన్టు. మాలైత్తొడై-పెరియాழ్వార్ కట్టిన కలమ్బకన్ మాలైత్తొడైయై.

(తెన్నరజ్గరుక్కీయుమ్) - "రామసీతోపనీతజ్గళాన హేమామ్భోజజ్గళై" (శ్రీరంగ. పూ. 127) విరుమ్బి చ్చాత్తియరుళుమవర్క్కు. పెరియాழ్వార్ కట్టిన మాలై చ్చూడి క్కొడుత్తతు వడపెరుమ్ కోయిలుడైయానుక్కన్టో ? పెరియపెరుమాళుక్కన్టే ? ఎన్నిల్; "ఆరామమ్ శూழ్న్ద వరజ్గమ్" (శిఱియ.తిరుమడల్) ఎన్టుమ్, "తలై యరజ్గమ్" (ఇరణ్డామ్ తిరు-70) ఎన్టుమ్ ఎల్లా త్తిరుప్పతికళైయుమ్ అవయవమాక వుడైత్తాయ్ అఖిలదివ్యదేశప్రధానమాయిరుక్కైయాలుమ్, తిరుమణమ్ పుణర్న్దతుమ్ అழకియ మణవాళప్పెరుమాళై యాకైయాలుమ్, ఇనిత్తాన్, కణ్వాళర్న్దరుళుకిఱ ఆకారము మొత్తు భోగస్థానముమా యిరుక్కైయాలుమ్, ధర్మైక్యత్తాలుమ్ అప్పడి శొల్లలామితే. శ్రీమాలా

కారర్ మకళాకైయాలే, "అరఙ్గమాలై" (తిరుక్కుఱు-12) ఎన్నుమ్బడియాన మాలుక్కు మాలైయై వழఙ్గినాళ్. ఇప్పోతుమ్ ఇతు నమ్బెరుమాళ్ ఆణ్డిరునాళ్ ఆనై యేఱ్ఱత్తినన్ఱు అనుభవసిద్ధమ్. "అఙ్గవనోడు ముడన్ శెన్ఱు అఙ్గానైమేల్" (నాచ్చి.తిరు.6-10) ఎన్ఱితే ఇవళొప్పేఱ్ఱై యిరుప్పతు.

తెన్నరఙ్గరుక్కీయుమ్ మతిప్పుడైమైయావతు- "పాఙ్గోతమ్ శూழ்న్ద పువనియుమ్ విణ్ణులకుమ్ అఙ్గాతుమ్ శోరామే ఆళ్కిన్ఱ ఎమ్బెరుమాన్, శెఙ్గోలుడైయ తిరువరఙ్గచ్చెల్వనార్క్కు" (నాయ్చ్చి.తిరు. 11-3) చ్చూడిక్కొడుత్త మతిప్పితే. "స్వోచ్ఛిష్టాయాం స్రజి నిగళితం యా బలాత్కృత్య భుఙ్క్తే" (తిరుప్పావై.తనియన్) ఎన్ఱు. "శూడి క్కళైన్దన శూడు మిత్తొణ్డర్" (తిరుప్పల్లాణ్డు-9) పడియాయ్త్తు "అణ్డర్కోనణియరఙ్గన్" (అమలనాది-10) పడియుమ్. అవన్తాన్ పరమప్రణయియితే. (మతిప్పుడైయ శోలైక్కిళి) "పెరియాழ்వార్ తిరుమకళ్" (ఉపదేశరత్తినమాలై) ఎన్నుమ్ మతిప్పుడైయ కిళి. "కిళిమొழிయా"(తిరువాయ్.4-8-5)ళితే. "ఎల్లే యిళఙ్గిళియే" (తిరుప్పావై-15) ఎన్ఱాళే ఇవళుమ్. పెరియాழ்వార్. "తేనుమ్ పాలు మముతుమాయ తిరుమాల్ తిరునామత్తాలే" (పెరియా.తిరు.6-10-6) వళర్త్తెడుత్త కిళి మెయ్మ్మైప్పెరువార్తై కట్పిత్తారుమ్ ఇవరే యితే. వళర్త్తెడుప్పార్క్కుమ్ కాలిలే వణఙ్గవేణ్డుమ్బడియాన కిళి. "శుకతాతమ్" (సహస్రనామావతారికై) ఎన్నుమాపోలే పెఱ్ఱవర్కళై విఞ్జియాయ్త్తు శుక మిరుప్పతు. శోలై క్కిళి ఆழ்వారాశ్రమత్తిట్కిళి. ఇత్తాల్ - పరాభిమానత్తే వళర్న్దమై తోఱ్ఱుకిఱతు.

(అవళ్ తూయ నఱ్పాతమ్) ఏవంవిధాకారైయాయ్, పావనత్వ- భోగ్యత్వఙ్గళై యుడైయవళ్ తిరువడికళ్. "అల్లియమ్ పూమలర్క్కోతాయ్! అడిపణిన్దేన్" (పెరియా.తిరు.3-10-2) ఎన్ఱుమ్, "శెమ్మైయుడైయ తిరుక్కైయాల్ తాళ్పఱ్ఱి" (నాచ్చి.తి.6-8) ఎన్ఱుమ్ - శేషశేషికళిరువర్క్కుమ్ తన్దాయ్ స్వరూపానుగుణమాక ఇழிయుమ్ తుఱైయాయిరుక్కుమ్ తిరువడికళ్. అతుతాన్ "పాడకమ్ శేర్ మెల్లడి" (పెరి.తిరు-4-8-7) యాయిరుక్కుమ్. "పాడక క్కాలినైతానే పరమపతమ్ తరుమే" తిరువడికళ్ ఇఙ్గిరుక్కుమ్ నాళైక్కు త్తుణైయాయ్, మేలే వழிత్తుణైయాయ్, అతుక్కుమేలే కైఙ్కర్యత్తుక్కు త్తుణైయాయ్, కైఙ్కర్యవర్ధకముమా యిరుక్కుమ్. "పణ్డేనమా యులకై తిరువడియే తుణైయల్లాల్ తుణైయిలేన్" (పెరి.తిరు-7-4-6) ఇవళుమ్, "ఞాలప్పాన్" (తిరువిరు-40) మాతితే. ఆకైయాల్, "కోలత్తిరువడి" కళోపాతి "ఞాలప్పాన్ మాతాన" ఆణ్డాళ్ తిరువడికళుమ్ ఉద్దేశ్యమెన్ఱతాయ్త్తు.

నాచ్చియార్ తిరుమొழி త్తనియన్ వ్యాఖ్యానమ్ ముఱ్ఱిఱ్ఱు
అణ్డాళ్ తిరువడికళే శరణమ్
శ్రీ పిళ్ళైలోకమ్ జీయర్ తిరువడికళే శరణమ్

2. తనియ వ్యాఖ్యానానికి ఆంధ్రానువాదం

అవతారిక: "కోల చ్చురిశంగై" అని ఆరంభం అవుతున్న ఈ రెండవ తనియన్ పాశురంలో– భగవంతునకు అంతరంగుడైన పాంచజన్యాన్నిగూర్చి భగవంతుని పగడంవలె ఎఱ్రని ఆధరంలోని మాధుర్యాన్ని గూర్చి ప్రశ్నించడం, అతడు నివసించే దేశంలో నివసించడంవల్ల కలిగిన గొప్పతనం, ఈ గోదాదేవి ముడుచుకొని తీసిన పూలమాలిక కోసం అతడు ఆశపడేటట్లుగా ఈమె అతనిని వశీకరించుకొని, ప్రియురాలై ఉండే గొప్పతనం మొదలైనవానిని తెలియజేసి, ఇటువంటి గొప్పతనాలను కలిగిన గోదాదేవి శ్రీపాదాలే ఏ ఆశ్రయంన్ లేని మనకు రక్షకం – అని చెప్పబడుతున్నది.

వ్యాఖ్యానమ్– (**కోల చ్చురి శజ్గై**) "**కోల ప్పెరుమ్ శంగే**" (నాచ్చియార్ తిరుమొழி– 7 –3) (అందమైన గొప్ప శంఖమా!) అని, "కరి యేలుమ్ శంగమ్" అని, "శురి శంగు" (తిరువాయ్ మొழி–7–3–1) (పురులను కలిగిన శంఖం) అని చెప్పబడే అందాన్ని సుడులను కలిగిన శంఖాన్ని, (మాయన్ శెవ్వాయిన్ కుణమ్ వినవుమ్ శీలత్తినళ్) "**పూంగొళ్ తిరుముగత్తు మడుత్తూదియ శంగు**" (నాచ్చియార్ తిరుమొழி– 9 –9) (అందం నిండుగా ఉండే ముఖంలో పెట్టుకొని ఊదిన శ్రీపాంచజన్యం), " మదుశూదన్ వాయముదమ్ పన్నాళుమ్ ఉణ్ గిన్డాయ్" (నాచ్చియార్ తిరుమొழி –7 –5) (మధుసూదనుని అధరామృతాన్ని చాలా కాలంగా ఆస్వాదిస్తున్నావు) అని స్వయంగా పలికినందు వల్ల, భగవంతుని అందమైన అధరామృతంలోని గుణాన్ని తెలిసినవాడైన పాంచజన్యశంఖాన్ని అధరామృతంలోని మాధుర్యాన్ని గూర్చి ప్రశ్నిస్తున్నది. " వెణ్ శంగమ్ ఊదియ వాయ్" (ముదల్ తిరువందాది– 37) (తెల్లని పాంచజన్యం అనే శంఖాన్ని ఊదిన నోటిని కలిగినవాడు), "**శంగమ్ వాయ్ వైత్తాన్**" (పెరియ తిరుమొழி–6–7–8) (పాంచజన్యం అనే శంఖాన్ని నోటిలో పెట్టుకున్నవాడు) అని భగవానుడు పాంచజన్య శంఖాన్ని నోటిలో పెట్టుకుని ఊదిన విషయాన్ని మిగిలిన ఆళ్వారులు

కూడా పలికారు కదా. భగవంతుని నోటిని విడచి పెట్టని జాతికి చేరిన శంఖాన్ని భగవానుని అందమైన అధరంలోని గుణాన్ని గూర్చి తెలుపమని అడుగుతున్నది. భగవంతుని అందమైన అధరంలోని గుణాన్ని గూర్చి ప్రశ్నించడం అంటే, " కర్ ప్పూరమ్ నాఱుమో? కమల ప్పూ నాఱుమో? తిరుప్పవళ చ్చెవ్వాయ్ దాన్ తిత్తిత్తిరుక్కుమో?"(నాచ్చియార్ తిరుమొழி– 7 –1) (భగవంతుని పగడం వంటి అందమైన ఎర్రని అధరం పచ్చకర్పూర గంధాన్ని కలిగి ఉంటుందా తామర పువ్వు సుగంధాన్ని కలిగి ఉంటుందా ? లేక, మధుర రసాన్ని కలిగి ఉంటుందా?) అని అంటూ అతని అధర రసాన్ని,సుగంధాన్ని అవి ఏ విధంగా ఉంటాయి ?అని అడగడం, " పాలొడు నెయ్ తయిరొణ్ శాందొడు శెణ్బగముమ్ పంగయమ్ నల్ల కరుప్పూరముమ్ నాఱి వరక్కోల నఱుమ్ పవళ చ్చెందువర్ వాయ్" (పెరియాழ் వార్ తిరుమొழி–1–5–9) (పాలు, నేయి,పెరుగు అనే వీటిని అనేక పర్యాయాలు ఆరగించినందువల్ల, అందమైన చందనం, సంపెంగ పువ్వు మొదలైన పూలను అనేక పర్యాయాలు అలంకరించుకున్నందు వల్ల, తామర పువ్వు, మంచి పచ్చ కర్పూరం అనే ఇవి కలసి పరిమళించగా, అందమైన మంచి పగడం వంటి ఎర్రని అధరం) అని కదా ఈమె తండ్రిగారైన పెరియాళ్వార్లు భగవంతుని అధరాస్వాదంలోని గొప్పతనాన్ని గూర్చి పలికారు. "మాయన్" అంటే –అందాన్ని కలవాడు– అని అర్థం. సౌలభ్యం మొదలైన గుణాల వల్ల అందరికీ ఆశ్చర్యాన్ని కలిగించే శ్రీకృష్ణుడు– అని భావం. "ఆయ మాయన్" (తిరువాయ్ మొழி–4–3–4) (గోపాలుడైన ఆశ్చర్యభూతుడు), అని చెప్పబడినవాడు కదా, ఇతడు. గోదాదేవి ప్రశ్నించడం అంటే, " విరుప్పుற்று క్కేట్కిన్డేన్" (నాచ్చియార్ తిరుమొழி– 7– 1) (ఆసక్తితో అడుగుతున్నాను) అని తానే చెప్పినట్టుగా ఆశతో అడగడం.

(**శీలత్తినన్**) ఈ విధంగా అడగడమే స్వభావంగా కలిగినది. " సర్వగంధః సర్వరసః"(ఛాందోగ్యం– 3– 14 –2) (భగవంతుడు అన్ని విధాలైన సుగంధాలను

కలిగినవాడు, అన్ని విధాలైన మంచి రసాలను కలిగినవాడు) అని చెప్పినట్లుగా, అన్ని విధాలయిన మంచిర సాలను అన్ని విధాలయిన సుగందాలను కలిగిన భగవంతునితో ఎల్లప్పుడూ అనుభవించాలని కోరుకోవడం ఈమెకు స్వభావం అని భావం.

(**తెన్ తిరు మల్లినాడి**) " మల్లినాడాండ మడమయిల్" (మల్లి నాడును పాలించిన ఆడ నెమలి, " తిరుమల్లి నాడి" అని రెండు తనియన్ పాశురాలలోనూ చెప్పడం వల్ల ఈ నాడును పురస్కరించుకునే నిరూపించవలసిన గొప్పతనాన్ని కలిగినది ఈమె –అని తెలుపుతున్నారు.

(**తెన్ తిరు మల్లినాడి**) దక్షిణ దిక్కులో ఉన్నదై అందమైన మళ్ళినాడుకు చెందినది అనే పదం దక్షిణ దిక్కును, అందాన్ని తెలుపుతుంది శ్రీవిల్లి పుత్తూరు, దానికి తరువాత ఉండే నాడు తిరుమల్లినాడు అని పేరును పొందినది కదా. ఇక నాయకుడైన భగవంతుడు ఈమె చాలా ప్రియమైనది అని ఇకపై తెలుపుతున్నారు–

(**శెఴ్రుఙ్గుఴన్ మేల్ మాలై తొడై తెన్నరఙ్గరుక్కీయు మతిప్పుడైయ శోలై క్కిళియవళ్**) అని అంటూ. "మాలై తొడై"– పెరియాళ్వార్లు కట్టిన కదంబ మాలిక –అని అర్థం.

(**తెన్నరఙ్గరుక్కీయుమ్**)"హేమాంభోజైః––రామసీతోపనీతైః" (శ్రీరంగరాజస్తవమ్) అని శ్రీరంగ రాజస్తవంలో శ్రీ పరాశర భట్టర్ అనుగ్రహించిన విధంగా శ్రీరాముడు సీతాదేవి సమర్పించిన బంగారు తామరలను కోరి అలంకరించుకునే శ్రీరంగనాథునకు సమర్పించే –అని అర్థం. పెరియాళ్వార్లు కట్టిన మాలికను గోదాదేవి తాను అలంకరించుకొని, తరువాత, ఇవ్వడం శ్రీవిల్లిపుత్తూరులో ఉండే వటపత్రశాయి స్వామికి కదా. శ్రీరంగనాథునకు కాదు కదా. ఆ విధంగా ఉండగా,"తెన్నరఙ్గరుక్కీయుమ్" అని అనడంలో ఏమి తాత్పర్యం? అని అంటే, " ఆరామమ్ శూఴ్న్ద అరంగమ్" (శిఱియ తిరుమడల్–70) (తోటలను చుట్టూ

కలిగిన శ్రీరంగం) అని, "తలై అరంగమ్" (ఇరండామ్ తిరువందాది– 70) అని శ్రీరంగ క్షేత్రం అనేది అన్ని క్షేత్రాలను తన చుట్టూ ఉండే బాహ్యోద్యానాలుగా కలిగినదై, అన్ని దివ్య దేశాలకు ప్రధానమై ఉన్నందున, గోదాదేవి వివాహం చేసుకున్నది శ్రీరంగంలోని ఉత్సవమూర్తి అయిన అழగియ మణవాళ ప్పెరుమాళ్ ను కనుక, శ్రీరంగనాథునివలె వటపత్రశాయికూడా శయన సన్నివేశంలో ఉండేవాడై, భోగస్థానం అనేది తోచేటట్లుగా ఉన్నందున, ఇద్దరికీ తిరుమేనులు వేరు వేరుగా ఉన్నప్పటికీ, ఆ తిరుమేనులకు అంతర్యామి అయిన ధర్మి స్వరూపం ఒకటే కనుక, "తెన్నరఙ్గరుక్కియుమ్" అని అనడంలో ఏ కొరత లేదు. శ్రీమాలాకారులైన పెరియాళ్వార్లు పెంచి పెద్ద చేసిన పుత్రిక కనుక, "అరంగమాలై" (తిరుక్కుఱుందాండగమ్– 12) అని చెప్పబడే భర్తవ్యాహం కలిగిన స్వామికి మాలికను సమర్పించింది. ఇప్పుడు కూడా శ్రీరంగనాథుని బ్రహ్మోత్సవాలలో ఆరవ నాడు, గజవాహనోత్సవంలో గోదాదేవి శ్రీరంగనాథునకు మాలికను సమర్పించే ఈ వైభవం మనం కూడా దర్శించి అనుభవించేటట్టుగా జరుగుతున్నది. " అంగు అవనోడుడన్ శెన్రు అంగానైమేల్" (నాచ్చియార్ తిరుమొழி– 6– 10) (అక్కడ శ్రీకృష్ణునితో కలసి వెళ్లి ఏనుగుపై) అని గజవాహనంలో స్వామితో కలసి ఉండాలని కదా, ఈమె ఆశపడింది.

(**తెన్నరఙ్గరుక్కియు మతిప్పుడైయ**) "పొంగోదమ్ శూழ்న్ద పువనియుమ్ విణ్ణులకుమ్ అంగాదుమ్ శోరామే ఆళ్ గిన్ర ఎంబెరుమాన్ శెంగోలుడై య తిరువరంగ చ్చెల్వనార్" (నాచ్చియార్ తిరుమొழி –11 –3) (కెరటాలు పొంగే సముద్రాన్ని చుట్టూ కలిగిన ఈ భూమి, పరమపదం అనే ఈ రెండు విభూతులలో ఏదీ కూడా జారిపోకుండా ఉండేటట్లు పరిపాలించే స్వామి, ఆజ్ఞాదండాన్ని కలిగిన శ్రీరంగనాథుడు) అని చెప్పబడే గొప్పతనాన్ని కలిగిన శ్రీరంగనాథునకు తాను అలంకరించుకొనిన మాలికను సమర్పించిన వైభవాన్ని కలిగినది కదా.

"నీళాతుంగస్తనగిరి తటీసుప్త ముద్బోధ్య కృష్ణం

పారార్థ్యం స్వం శ్రుతిశతశిరః సిద్ధ మధ్యాపయంతీ,

స్వోచ్ఛిష్టాయాం స్రజి నిగళితం యా బలాత్కృత్య భుంక్తే

గోదా తస్యై నమ ఇద మిదం భూయ ఏవాస్తు భూయః."

(తిరుప్పావై తనియన్)

(ఏ గోదాదేవ, నీళాదేవి యొక్క ఉన్నతమైన, బాగా పృథులమైన స్తనతటాలు అనే పర్వత సానువులలో నిద్రించేవాడై, తనచే తాను ముందు అలంకరించుకొన్న పూలమాలికచేత బంధింపబడినవాడై ఉండే శ్రీకృష్ణుడు అనే సింహాన్ని నిద్రలేపి వందల కొలది వేదాంతవాక్యాలలో విధింపబడిన తన పరతంత్ర స్వభావాన్ని తెలియజేసి, బలాత్కారంగా అతనిని అనుభవించిందో, అటువంటి గోదాదేవికి మాటిమాటికి, మాటిమాటికి ఈ నమః అనే ఉక్తులు ఏర్పడాలి) అని భట్టర్ కూడా చెప్పారు కదా. "అండర్ కోన్ అణి అరంగన్" (అమల నాది పిరాన్–10) (బ్రహ్మాండాలకు అధిపతి శ్రీరంగనాథుడు) అని చెప్పబడిన ఆ స్వామి యొక్క స్వభావాన్ని" శూడి క్కళైందన శూడు మిత్తొండర్ కళోమ్"(తిరుపల్లాండు–9) (భగవంతుడు అలంకరించుకొని విడచిన ప్రసాదాన్ని అలంకరించుకునే దాసులము మేము) అని చెప్పబడిన దాసుల స్వభావానికి తగినది. గోదాదేవి యొక్క ఉపశమించని ప్రేమను కలిగిన పరమ ప్రణయి కనుక, ఇది తగినది కదా.

(**మతిప్పుడైయ శోలై క్కిళి**) పెరియాళ్వారుల పుత్రిక అనే గొప్పతనాన్ని కలిగిన, మల్లినాడులోని తోటలలో ఉండే చిలుక వంటిది. " కిళిమొ*ழி*యాళ్" (తిరువాయ్ మొ*ழி*– 4 –8 –5) (చిలుక వలె మధురంగా పలుకులను పలికేది) అని చెప్పబడిన సీతాదేవితో పోలికను కలిగినది కదా, ఈమె. " ఎల్లే! ఇళమ్ కిళియే" (తిరుప్పావై– 15) (లేత చిలుకా!) అని ఈమె కూడా సంబోధించింది కదా. చిలుకను తేనెను, పాలను, అమృతాన్ని తాగించి పెంచినట్లుగానే, " తేనుమ్ పాలుమ్ అముదమాయ తిరుమాల్ తిరునామమ్" (పెరియ తిరుమొ*ழி*– 6– 10– 6) (భగవంతుని తిరునామం తేన, పాలు, అమృతంవంటిది) అని చెప్పబడే

భగవంతుని తిరునామంతో పెరియాళ్వార్లు పెంచి పెద్ద చేసిన చిలుక కదా, ఈమె. "మెయ్ మ్మై ప్పెరు వార్తై విట్టు శిత్తర్ కేట్టిరుప్పర్" (నాచ్చియార్ తిరుమొழி–11–10) (సత్యమైనది, గొప్పతనాన్ని కలిగినది అయిన, కృష్ణుడు పలికిన చరమ శ్లోక రూపమైన సూక్తిని నా తండ్రిగారైన విష్ణుచిత్తులు గురుముఖంగా విని, అందులో చెప్పిన విధంగా విశ్వాసాన్ని కలిగి ఉన్నారు) అనే విధంగా చిలుకకు మాటలను నేర్పించినట్లే, ఈమెకు ఆ చరమ శ్లోకం అనే గొప్ప సూక్తిని నేర్పించినవారు పెరియాళ్వారులే కదా." " తిరుమాలై పాడ కేట్టు వళర్త్తదనాల్ పయన్ పెற்றேన్ వరుగ ఎన్రు మడక్కిళియై కై కూప్పి వణంగినాళే" (తిరు నెడుందాండగమ్– 14) (తాను పెంచిన చిలుక లక్ష్మీనాథుని కీర్తించగా విని, నిన్ను పెంచినందువల్ల ప్రయోజనాన్ని పొందాను, దగ్గరకు రా "అని పెంపుడు చిలుకకు చేతులను జోడించి నమస్కరించింది) అనే విధంగా పెంచి పెద్ద చేసినవారు కూడా కాలిలో పడి నమస్కరించే రీతిలోని చిలుక కదా, ఈమె

"వ్యాసం వశిష్టనప్తారం శక్తేః పౌత్ర మకల్మషమ్,

పరాశరాత్మయం వందే శుకతాతం తపోనిధిమ్"

(వశిష్టమహర్షి కుమారునకు మనుమడు, శక్తిమహర్షి మనుమడు, పరాశరుని కుమారుడు, శుకుని తండ్రి, ఏ దోషం లేనివాడు అయిన వ్యాసునకు నమస్కరిస్తున్నాను) అనే విధంగా శుకబ్రహ్మర్షి వలె, కన్నవారిని మించి ఉండేది, ఈ గోదాదేవి అనే చిలుక కూడా.

(**శోలై క్కిళి**) ఆళ్వారుల ఆశ్రమంలో నివసించే చిలుక– అని అర్థం. ఇందువల్ల, చిలుక వలె ఒకరి అభిమానంలో ఒదిగి ఉండి పెరగడం స్ఫురిస్తున్నది.

(**అవళ్ తూయ నఱ్పాతమ్**) ఇటువంటి గొప్పతనాన్ని కలిగినవై, ఇతరులను పవిత్రులను చేసే స్వభావాన్ని, మాధుర్యాన్ని కలిగినవి అయిన ఈమె శ్రీచరణాలను. "అల్లియమ్ పూ మలర్కోదాయ్ అడి పణిందేన్" (పెరియాళ్వార్ తిరుమొழி–3–10–2) (లోపల ఉండే రేకులు ప్రకాశించే చెట్లుగా వికసించిన అందమైన పువ్వులతో కూర్చబడిన మాలిక వలె ఉన్న నీ చరణాలను సేవిస్తున్నాను)

అని చెప్పినట్లుగా శేషభూతులైనవారికి “శెమ్మై యుడైయ తిరుక్కైయాల్ తాళ్ పఱ్ఱి) (నాచ్చియార్ తిరుమొழி–6–8) (ఎఱ్ఱని తన చేతులతో శరణాలను పట్టుకొని) అని శేషిభూతుడైన భగవంతునకు కూడా, క్రమంలో శేషత్వస్వరూపానికి, ప్రణయిత్వ స్వరూపానికి అనుగుణంగా అనుభవించే అనుభవఘట్టంవంటి గోదాదేవియొక్క శ్రీచరణాలు.–అని అర్థం. అందువల్లనే “తూయ” (పవిత్రమైన) అని చెప్పబడింది. ఆ చరణాలు తాము “ పాడగమ్ శేర్ మెల్లడి” (పెరియ తిరుమొழி– 4 –8– 7) (పాడగం అనే ఆభరణాన్ని ధరించిన సుకుమారమైన పాదం), “ పాడగ క్కాలిణై తానే పరమపదమ్ తరుమే” (పాడగం అనే ఆభరణాన్ని ధరించిన రెండు పాదాలు పరమపదాన్ని ఇస్తాయి) అనే విధంగా అందం, సౌకుమార్యం, మోక్షహేతుత్వం మొదలైన గుణాలను కలిగినది అయినందువల్ల “నల్” అనే విశేషణం ప్రయోగింపబడింది.

(**తుణై నమక్కే**) పురుషకార స్వరూపిణి అయిన గోదాదేవి పాదాలు ఇక్కడ ఉండే కాలంలో సహాయకమై, అర్చిరాదిగతిలో కూడా దారిలో సహాయకమై, ఆ భగవంతుని కైంకర్యాన్ని వృద్ధి చేసేదై ఉంటుంది. “ పండేనమా యులకై అన్ఱిడంద పణ్బాళా!,ఎన్ఱు తొండానేన్ తిరువడియే తుణైయల్లాల్ తుణైయిలేన్ “ (పెరియ తిరుమొழி– 7–4–6) (పూర్వం వరాహమై, అవతరించి భూమిని ఆనాడు ఉద్ధరించిన కరుణాస్వభావా! అని దాసుడను అయిన స్వామియొక్క శ్రీచరణాలు రెండు తప్ప ఇక ఏమీ రక్షకంగా కలిగినవాడను కాను) అని భగవంతుని చరణాలు ఉపాయంగాను,కైంకర్యాన్ని పొందదగినదిగాను, రక్షకంగా ఉన్నట్లే, ఈమె శ్రీచరణాలు పురుషకారంగాను, కైంకర్యాన్ని వృద్ధి చేసేదిగాను, మనకు సహాయంగాను ఉంటుంది కదా. “ఞాలప్పాన్ మాదు” (తిరువిరుత్తం–40) (భూమి అనే బంగారు తల్లి) అని ఈమె చెప్పబడింది కదా. అందుచేత “కోల త్తిరువడిగళ్” (అందమైన శ్రీచరణాలు) అని చెప్పబడే శ్రీ చరణాలవలె, “ఞాలప్పాన్ మాదు” అయిన గోదాదేవి శ్రీచరణాలు కూడా మనకు అందరికీ ఉద్దేశ్యం– అని చెప్పబడింది.

తనియన్ వ్యాఖ్యానానికి అనువాదం పూర్తి అయినది.

★★★★★

నాచ్చియార్ తిరుమొ*ఴి*

సవ్యాఖ్యానం – ఆంధ్రానువాదం

పెరియవాచ్చాన్ పిళ్ళై అరుళిచ్చెయ్త వ్యాఖ్యానావతారికై

శ్రీమత్కృష్ణసమాహ్వాయ నమో యామునసూనవే।
యత్కటాక్షైకలక్ష్యాణాం సులభ శ్శ్రీధర స్సదా ॥

ప్రాపకస్వీకారముమ్ పణ్ణి ప్రాప్యత్తైయుమ్ నిష్కర్షిత్తారాయ్ నిన్ఱతు కీ*ఴ్*; ఇన్ద ప్రతిపత్తియేయిఱే ఇత్తలైక్కు వేణ్డువతు. ఇత్తలైయిల్ కణ్ణ*ఴి*వ*ఱ్ఱి*రున్దతు. అవన్బక్కలిలే అభినివేశమ్ కరైపురణ్డిరున్దతు. అనన్తరమ్ అభినివేశానురూపమాక ప్పె*ఱ్ఱ*క్కొడునిఱ్క క్కణ్డతిల్లై. ఇత్తలైయిలే ఒరు హేతువై క్కొళ్ళిలిఱే అతు పక్వమాయ్ ప్పెఱుకిఱో మెన్ఱు ఆఱియిరుక్కలావతు. అతుక్కు అఙ్గన్ ఒన్ఱు ఇన్ఱిక్కే ఇరున్దతు. ఇని, పరిగ్రహిత్త సాధనమ్ ఫలత్తోడు వ్యభిచార మిల్లాతపడి సిద్ధమా యిరున్దతు. ఇఙ్గనే యిరుక్కచ్చెయ్తే, ఫలిక్కక్కాణామైయాలే యుక్తాయుక్త నిరూపణక్షమ మల్లాతపడి కలఙ్గి, అభిమతవిషయత్తై ప్పిరిన్దార్ తిరియట్టుమ్ కూడుకైక్కు మడలెడుక్కుమాపోలే, పిరిన్దారై క్కూట్టిప్పోరుకైయే స్వభావమాకవుడైయా నొరువనెన్ఱు మితు ప*ఱ్ఱా*శాక కామసమాశ్రయణమ్ పణ్ణి ప్పెఱుకైయిలే ఉపక్రమిక్కిఱాళ్.

పెరుమాళై యల్లతు ఆఱియాత త్తిరువయోధ్యైయిలుళ్ళార్ అవర్క్కు నన్మైయై ఎణ్ణి, “సర్వాన్ దేవా న్నమస్యన్తి” (రామా.అయో.2-52), ఎన్ఱు దేవతైకళ్ కాలిలే వి*ఴు*న్దార్కళిఱే; ఇవ్వస్తు తన్నై ప్పరదశైయిలుమ్ వేణ్డే నెన్ఱ తిరువడి, “నమోఽస్తు వాచస్పతయే” (రామా.సుందర-32-14) ఎన్ఱానిఱే. “కీ*ఴ్* నామ్ శెయ్తు నిన్ఱనిలై ఇతు, తవిర్న్దతు ఇతు” ఎన్ఱు అఱియాతపడి కలఙ్గినారుడైయ వ్యాపార మిరుక్కుమ్బడియిఱే ఇతు. “యయౌ చ కాచిత్ ప్రేమాన్ధా” (వి.పు.5-13-19) ఎన్గిఱ ప్రేమత్తాలే వన్ద మరుట్చి పడుత్తుకిఱ పాడిఱే ఇతు. “రజో రాగాత్మకం విద్ధి” (భగ.14-7) ఎన్గిఱపడియే సత్త్వనిష్ఠరాన సాత్త్వికరోడే శేర్న్ఱు, భగవత్సమాశ్రయణమ్ పణ్ణక్కడవతాయిరుక్క, సాత్త్వికాగ్రేసరరాన పెరియా*ఴ్వా*ర్ వయి*ఱ్ఱి*లే పిఱన్దవళ్, రజోగుణప్రచురరాన దేవతైకళ్ కాలిలే వి*ఴు*మ్బడి ఎన్ ? ఎన్నిల్, అనపాయినియాన పిరాట్టి-పెరుమాళళవిల్ ఉణ్డాన నిత్య సంశ్లేషార్థమాక “సర్వాన్ దేవాన్ నమస్యన్తి” ఎన్ఱు- ఎల్లా దేవతైకళ్ కాలిలే వి*ఴు*న్దాఱ్పోలవుమ్, ఇవళుడైయ తిరుత్తమప్పనారాన నమ్మా*ఴ్వా*ర్ “తెయ్వఙ్గాళ్!” (తిరువాయ్- 5-4-8) ఎన్ఱు దేవతైకళై మున్నిట్టాఱ్పోలవుమ్, ఇవళుమ్ అయర్త్తు క్కలఙ్గినపడి.

ఇప్పడిప్పట్ట కలక్కత్తాలే పిరిన్దారై క్కూట్టు మెన్ఱు మితుకొణ్డు కామసమాశ్రయణమ్ పణ్ణుకిఱాళ్. తన్నుడలై ఆ*ఴి*యమాఱి నిన్ఱిఱే ఇవన్ తాన్ పిరిన్దారై చ్చేర్ప్పతు. ఇతుతాన్

ఇవళుడైయ ప్రాప్యత్వరై ఇరుక్కిఅపడి. అతావతు- పెరియాళ్వార్, ప్రాప్యరుచియాలే "ఒరు కరుముకై మొట్టాకిలుమ్ వడపెరుఙ్గోయిలుడైయానుడైయ తిరుక్కుళలిలే వెడిక్కవేణుమ్" ఎన్ఱు కరుముకైయై శుశ్రూషియానిఱ్పర్. ఇవళుడైయ ప్రాప్యత్వరై యిరుక్కుమ్బడి- "కామన్ కాలిల్ ఒరు మదమత్త మలరాకిలుమ్, మురుక్కమ్ మొట్టాకిలుమ్ వెడిక్కవేణుమ్" ఎన్ఱు, మదమత్తమ్ మురుక్కు ఇవఱ్ఱై శుశ్రూషియా నిఱ్కుమ్. ఘటకరుకన్దతే తేడియిడవేణుమితే.

అవతారికై ముఱ్ఱిఱ్ఱు

నాచ్చియార్ తిరుమొళి వ్యాఖ్యానమ్ - అరుమ్బద విళక్కమ్

అరు :- (ప్రాపకస్వీకారముమ్) ఎన్ఱతు- "పుణ్ణియమ్ నాముడైయోమ్" ఎన్ఱత్తై పఱ్ఱ. (ప్రాప్యత్తైయుమ్ నిష్కర్షిత్తారాయ్) ఎన్ఱతు- "ఉనక్కే నా మాట్చెయ్వోమ్" ఎన్ఱత్తై ప్పఱ్ఱ. ప్రతిపత్తి అమైయుమాకిల్ కామన్ కాలిలే విళువానెన్? ఎన్న అరుళిచ్చెయ్కిఱార్ (ఇత్తలైయిల్ కణ్ణళివు ఇత్యాది). (కణ్డతిల్లై) "ఆకైయాలే విళుకిఱాళ్" ఎన్ఱు వాక్యత్తై ప్పూరిప్పతు. "ఆకైయాలే ఇత్తలైయిల్ కణ్ణళివఱ్ఱిరున్దతు" ఎన్ఱు కూట్టువతు. ఇన్ద ప్రతిపత్తి యుణ్డానతుకొణ్డు కణ్ణళివిల్లై యాకవేణుమో? ఎన్న; ఉపాయస్వీకర్తావాన ఇవన్ స్వభావ త్తాలుమ్, స్వీకృతమాన ఉపాయస్వభావత్తాలుమ్ కణ్ణళివు ఇల్లామైయై ఇరణ్డు వళియాలే సాధిక్కిఱార్ (ఇత్తలైయిలిత్యాది వాక్యద్వయత్తాలే). "ఇఙ్గనే యిరుక్కచ్చెయ్ తేయుమ్ ఫలిక్కక్కాణామైయాలే- అవన్బక్కలిలే అభినివేశమ్ కరై పురణ్డిరున్దతు. అనన్తరమ్ అభినివేశాను రూపమాక ప్పెఱ్ఱు క్కొడునిఱ్క క్కణ్డతిల్లై. ఆకైయాలే యుక్తాయుక్త నిరూపణక్షమ మల్లాతపడి కలఙ్గి" ఎన్ఱు వాక్యఙ్గళై ప్పిన్ మున్నాక యోజిత్తుక్కొళ్వతు. ఇతుక్కు నియామకమ్- మేలే "యయౌ చ కాచిత్" ఎన్గిఱ వాక్యత్తిలే, ('ప్రేమత్తాలే వన్ద మరుట్చి పడుత్తుకిఱ పాడితే ఇతు') ఎన్ఱు- అభినివేశమే కలక్కత్తుక్కు హేతు" ఎన్ఱిరుక్కైయాలే.

ఇప్పడి కలక్కత్తాలే దేవతాన్తరసమాశ్రయణమ్ పణ్ణిన పేరుణ్డో? ఎన్న (పెరుమాళై యిత్యాది). ఇక్కలక్కత్తాలే దేవతాన్తరసమాశ్రయణమ్ పణ్ణినతుక్కు ఉదాహరణమ్. ("వాచస్పతయే" ఎన్ఱానితే) ఎన్ఱవనన్తరమ్ "ఆకైయాలే, కీళ్నామ్ శెయ్తతు ఇతు, నిన్ఱనిలై ఇతు" ఎన్ఱు కూట్టువతు. (శెయ్తు నిన్ఱనిలై) యావతు సర్వేశ్వరనైయే ప్రాప్యమాకవుమ్, ప్రాపకమాకవుమ్ స్వీకరిత్తు నిన్ఱ నిలై ఎన్ఱపడి. (తవిర్న్దతు ఇతు) ఎన్ఱతు- తద్వ్యతిరిక్త ప్రాప్యప్రాపకాభాసఙ్గళై త్తవిర్న్దతు ఎన్ఱపడి. ఆనాల్ అజ్ఞానమ్ త్యాజ్యమన్ఱో? ఎన్న ("యయౌ" చ ఇత్యాది) మరుట్చి పడుత్తుకిఱ పాడు ఎన్గిఱతెన్? బుద్ధిపూర్వకమాక ఆశ్రయిక్కిఱా ళెన్ఱాలో? ఎన్న అరుళిచ్చెయ్కిఱార్ (రజోరాగాత్మక మిత్యాది). ఘటకత్వేన విళుమ్బుడియాయ్ త్తెన్ఱపడి.

సర్వేశ్వరనై ప్పెఱవేణు మెన్గిఱ త్వరైయాలే ఘటకనాన కామసమాశ్రయణమ్ పణ్ణుకిఱాళ్ వేణుమాకిల్; "మత్త నన్నఱుమలర్ మురుక్కమలర్ కొణ్డు" ఎన్ఱు- మదమత్తై ముతలానవఱ్ఱై శుశ్రూషిక్కిఱ తెన్? ఎన్న (ఇతుతా నిత్యాది). మేల్ "అతావతు" ఇత్యాద్యుపపాదనాను గుణమాక, కీழ் "కామసమాశ్రయణత్తుక్కడి ప్రాప్యత్వరైయే" ఎన్ఱవోపాతి. "మదమత్తై ముతలానవఱ్ఱై శుశ్రూషిక్కైయుమ్ ప్రాప్యత్వరాకార్యమ్" ఎన్ఱు ఇజ్గనే వకైయిట్టు అరుళిచ్చెయ్ వర్. ఆనాల్, కరుముకై ముతలాన శ్లాఘ్యపుష్పజ్గళై యిడాతే ఇత్తై యిడువానెన్? ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (ఘటకరిత్యాది).

ప్రవేశే - "తిరుప్పావైయిలే- ప్రాప్యత్తైయుమ్ నిష్కర్షిత్తు, ప్రాపకస్వీకారముమ్ పణ్ణినారాయ్ నిన్ఱతు" ఎన్ఱు వాక్యత్తై అన్వయిత్తుక్కొళ్వతు. ప్రతిపత్తియే అమైయుమాకిల్ కామన్‌కాలిలే విழுవానెన్! ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (ఇత్తలైయాల్ కణ్ణழிవు ఇత్యాది). (కణ్ణతిల్లై) "ఆకైయాలే విழுకిఱాళ్" ఎన్ఱు వాక్యత్తై ప్పూరిప్పతు. ఎత్తనై అభినివేశ ముణ్డానాలుమ్ "తత్తస్య సదృశం భవేత్" ఎన్ఱు అవన్ కైపార్త్తిరుక్కుమతొழியు, ఇప్పడి కలజ్గి కామసమాశ్ర యణమ్ పణ్ణవేణ్డుమ్ హేతువేతు? ఎన్న; ఉపాయాన్తర పరిగ్రహమిల్లామైయాలుమ్, పరిగ్రహిత్త ఉపాయత్తుక్కు ఫలవ్యభిచార మిల్లామైయాలుమ్ కలజ్గి ప్పణ్ణుకిఱాళ్ ఎన్నుమత్తై అరుళిచ్చెయ్ కిఱార్ (ఇత్తలైయిలే ఒరు ఇత్యాది). ఇప్పడి కలజ్గి ఇతర సమాశ్రయణమ్ పణ్ణినవర్‌కళుణ్డో? ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (పెరుమాళై యల్లతు ఇత్యాది).

సముద్రతరణమ్ పణ్ణుమ్బోతు "నమోஉస్తు వాచస్పతయే" ఎన్ఱానిఱే తిరువడి; "వ్యాపారమ్ ఇరుక్కుమ్బడియితే -ఇతు" ఎన్ఱు పూరిప్పతు. (ఇతు)- కామసమాశ్రయణమ్. కలక్కమ్ త్యాజ్యమన్ఱో ? ఎన్న; ప్రేమకార్యమాన కలక్కమ్ ఉపాదేయ మెన్గిఱార్ ("యయా చ కాచిత్" ఇత్యాది). కలక్కత్తిన్ అవధి ఎవ్వళవు ? ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (రజోరాగాత్మక మిత్యాది). కామన్ఱాన్ పిఱన్దారై క్కాట్టుమో? ఎన్న; అరుళిచ్చెయ్‌కిఱార్ (తన్ ఉడలై యిత్యాది). తన్నుడలై అழிయుమాఱుకైయావతు- హిమవత్పార్శ్వత్తిలే రుద్రన్ తపస్సు పణ్ణ, హిమవాన్, తన్ పుత్రియాన పార్వతియై శుశ్రూషిక్కవిడ, దేవర్‌కళ్ ఇవన్ తపస్సై అழிక్కైక్కుక్కామనై ప్రేరిక్క; అవన్, "తన్నై దహిప్పాన్" ఎన్న; ఆనాలుమ్ ఇత్తనైయుమ్ శెయ్యవేణు మెన్న; తన్నై అழிయమాఱి రుద్రనైయుమ్, పార్వతియైయుమ్ కూట్టిన ప్రసిద్ధి. (మదమత్తై)- ఊమత్తైవిశేషమ్. ఇప్పడి అతిప్రవణైయానవళ్. నల్ల పుష్పమ్ తేడి యిడామల్ ఇత్తై యిడువానెన్? ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (ఘటకరిత్యాది).

నాచ్చియార్ తిరుమొழி వ్యాఖ్యానమ్- అరుమ్బదవిళక్కత్తిన్
అవతారికై ముఱ్ఱిఱ్ఱు

పెరియవాచ్చాన్ పిళ్లై అనుగ్రహించిన నాచ్చియార్ తిరుమొழி వ్యాఖ్యానమ్ ఆంధ్రానువాదం

అవతారిక –

తిరుప్పావై ప్రబంధంలో "ఉందన్నై ప్పిఱవి పిఱందన పుణ్ణియమ్ యాముడైయోమ్" (తిరుప్పావై– 28) (నీతో పాటు పుట్టిన అదృష్టానికి మేము నోచుకున్నాము) అని అంటూ ఉపాయంగా భగవంతుని ఆశ్రయించి, " ఉనక్కేనామ్ ఆళ్ శెయ్ వోమ్" (తిరుప్పావై– 29) (నీకే మేము కైంకర్యం చేస్తాము) అని అంటూ ఆ స్వామికి సంతోషం కలిగించే కైంకర్యమే ప్రాప్యం అని గోదాదేవి నిశ్చయించుకున్నది. చేతనునకు ప్రాప్యానికి కావలసినది ఈ స్థితి మాత్రమే. అది గోదాదేవి వద్ద ఏ లోటు లేకుండా ఉన్నది. భగవంతుని వద్ద కూడా "ఈమెను పొందాలి" అనే అభినివేశం సంపూర్ణంగా ఉన్నది. ఈ విధంగా ఇద్దరి దగ్గర ఏ లోటు లేకుండా ఉన్నప్పటికీ, భగవంతుడు గోదాదేవిని స్వీకరించలేదు. ఈ విధంగా అతడు తనను స్వీకరించకుండా ఉండడానికి ఏమి కారణం? అని ఆమె విచారించింది. తాను అతనిని తప్ప కర్మయోగం మొదలైన అన్య సాధనాలను అనుష్ఠించి ఉంటే, "అవి నెరవేరిన తరువాత భగవంతుని పొందుదాం" అని అతడు సహించి ఉండవచ్చు. తాను ఆ విధంగా ఇంకొక ఉపాయాన్ని ఆశ్రయించనందున ఆలస్యాన్ని సహించలేకపోయింది. భగవంతుడు అయితే ఫలాన్ని తప్పకుండా ఇచ్చే సిద్ధోపాయమై ఉన్నాడు. అయినప్పటికీ ఫలం కలుగలేదు. ఫలం సిద్ధించనందున "దీనిని చేయవచ్చు, దీనిని చేయకూడదు" అని విచారించడానికి వీలు లేని విధంగా గోదాదేవి కలత పొందింది. ప్రేమికులు ఒకరికి ఇంకొకరు దూరమైనప్పుడు, విశ్లేషం వల్ల కలిగిన కలత చేత మళ్లీ కలవడానికి "మడల్ ఎత్తడం" అనే స్వరూపానికి తగని పనిని చేసేటట్లే, గోదాదేవి కూడా దేవతాంతర సమాశ్రయణాన్ని "తైయొరు తింగళుమ్" అనే దశకంలో చేసింది. ఎందరో దేవతలు ఉండగా, మన్మథుని మాత్రమే ఎందుకు ఆశ్రయించింది? అని అంటే, "విడిపోయిన ప్రేమికులను కలపడమే స్వభావంగా కలిగినవాడు" అనే గొప్పతనం ఇతనికే గల ఒక విశేషం కనుక, దీనినే ఆలంబనంగా చేసుకొని, కామదేవుడనే మన్మథుని ఆశ్రయించి, భగవంతుని పొందడానికి తగిన ప్రయత్నాన్ని గోదాదేవి ఆరంభించింది.

ఈ విధంగా మనసులో ఏర్పడిన కలతచేత,అన్య దైవాలను ఆశ్రయించినవారు ఇంకా ఎవరైనా ఉన్నారా? అని అంటే, శ్రీరాముని తప్ప వేరొకరిని తెలియని అయోధ్యాపుర వాసులు "స్త్రియో వృద్ధాః తరుణ్యశ్చ సాయం ప్రాతః సమాహితాః, సర్వాన్ దేవాన్ నమస్యంతి రామస్యార్థే యశస్వినః" (రామాయణం –అయోధ్యకాండ– 2– 52) (అయోధ్యా నగరంలో ఉండే స్త్రీలు, వయస్సు మీరినవారు, వయసు వచ్చిన వనితలు ఉదయం, సాయంత్రం అందరూ కలసి కలసి దేవ శత్రువులను జయించే కీర్తిని పొందిన రాముని కోసం అన్ని దైవాలను నమస్కరించేవారు) అనే విధంగా శ్రీరామునకు మంచిని కోరి, అన్ని దైవాల పాదాలలో నమస్కరించేవారు కదా. "భావో నాన్యత్ర గచ్ఛతి" (నా మనోభావం రాముని విడచి వేరొకరిపై పోవడం లేదు) అని రాముని విషయంలో ఉండే ఆరని ప్రేమ చేత పరమపదనాథుని కూడా నేను కోరను– అని అన్నాడు, హనుమంతుడు. "నమో ఽ స్తు వాచస్పతయే" (రామాయణం– సుందరకాండ 32 –14) (వాచస్పతికి నమస్కారం) అని రాముని కార్యం కోసం దేవతాంతర సమాశ్రయణాన్ని హనుమంతుడు చేశాడు కదా. ఆ విధంగానే, "ఇంతవరకు నేను భగవంతునే ఉపాయంగాను, ఫలంగానూ ఆశ్రయించి, అన్య దైవాలను, ఉపాయాంతరాలను ఆశ్రయించడం మానివేశాము" అని తెలియలేని విధంగా కలత చెందిన ఈమె తాను చేయదగని కామదేవ సమాశ్రయణాన్ని కూడా చేసింది కదా! "యయౌ చ కాచిత్ ప్రేమాంధా తత్పార్శ్వమవలంబితుమ్" (విష్ణు పురాణం –5–13 –19) (ప్రేమ చేత జ్ఞానం అంతా కలత చెందిన ఒక గోపిక శ్రీకృష్ణుని పక్కకు అతని పార్శ్వాన్ని ఆలంబనం చేసుకోవడం కోసం వెళ్ళింది) అనే విధంగా సహించలేని గొప్ప ప్రేమ ఇటువంటి పడరాని పాట్లను పెడుతుందికదా.

పరమ సాత్వికులైన పెరియాళ్వారుల కడుపున పుట్టిన గోదాదేవి సత్వగుణంలో ఊనికను కల సాత్వికులతో చేరి, భగవంతుని ఆశ్రయించవలసి ఉండగా, "రజోరాగాత్మకం విద్ధి తృష్ణాసంగ సముద్భవమ్" (గీతా –14–7) (యువతీ యువకుల ప్రేమకు కారణమైనది, పుత్రమిత్రాదుల విషయంలో సంబంధానికి ఉత్పత్తి స్థానమైనది రజోగుణం– అని తెలుసుకో) అని చెప్పబడే రజోగుణం అతిశయించిన మన్మథుని పాదాలపై పడడం ఏ విధంగా సమంజసం? అని అంటే, "స్త్రియో వృద్ధాః తరుణ్యశ్చ సాయం ప్రాతః సమాహితాః, సర్వాన్ దేవాన్ నమస్యంతి రామస్యార్థే యశస్వినః" (రామాయణం –అయోధ్యకాండ–

2– 52) (అయోధ్యా నగరంలో ఉండే స్త్రీలు, వయస్సు మీరినవారు, వయసు వచ్చిన వనితలు ఉదయం, సాయంత్రం అందరూ కలసి కలసి దేవతల శత్రువులను జయించే కీర్తిని పొందిన రాముని కోసం అన్ని దైవాలను నమస్కరించేవారు) అనే విధంగా "ఏనాడు విశ్లేషం లేని లక్ష్మీ లక్ష్మీనాథుల కలయిక నిత్యంగా కొనసాగాలి" –అని అయోధ్యాపుర జనులు అన్ని దైవాల పాదాలపై పడినట్లుగాను, "అంజుకుడిక్కు ఒరు సంతతి" (భగవంతునకు మంగళాశాసనం చేసే ఆళ్వారుల కులంలో అద్వితీయమైన సంతతి) (ఉపదేశ రత్నమాల –24) అనే విధంగా భగవంతునకు మంగళాశాసనం చేయడమే స్వభావంగా కల ఆళ్వారులు అందరికీ అభిమాన పుత్రిక అయిన ఈ గోదాదేవి యొక్క తండ్రులలో ఒకరైన నమ్మాళ్వారులు "దెయ్ వంగాళ్" (తిరువాయ్ మొழி– 5–4–9) అనే పాశురంలో భగవంతుని విశ్లేషించినందువల్ల కలిగిన కలతచేత అన్యదేవతలను పురస్కరించుకున్నట్లు, ఈమె కూడా భగవంతుని పొందలేనందున ఈమెకు కల జ్ఞానం అంతా కలత చెంది, "ఆ స్వామిని ఏ విధంగా అయినా పొందితీరాలి" అనే ప్రబలమైన త్వరచేత కాముని పాదాలపై పడుతున్నది. ఇటువంటి కలతచేత "విడిపోయిన ప్రేమికులను కలుపగలిగినవాడు" అని ఒకే కారణంచేతనే, మిగిలిన దైవాలు ఎందరో ఉండగా, మన్మథుని ఈమె ఆశ్రయిస్తున్నది. "తన శరీరాన్ని నశింప చేసుకున్నా, విడిపోయిన ప్రేమికులను కలిపేవాడు, ఇతడు" అనే సంగతి కుమార సంభవ గాథలో ప్రసిద్ధం కదా. ఈ విధంగా ప్రాప్య త్వరచేత జ్ఞానం అంతా కలత చెంది, ఈమె మన్మథుని పాదాలపై పడుతున్నది –అని ఏర్పడుతున్నది. గోదాదేవి చేసే కామసమాశ్రయణం ఎంతవరకు వెళ్ళింది? అంటే, పెరియాళ్వారులు "పూచే పూలు అన్నీ వటపత్రశాయి స్వామి యొక్క కేశపాశానికే ఉపయోగపడాలి "అనే ప్రాప్యరుచిచేత భగవంతుని కోసం నందనవనాన్ని నిర్మించి, పూలను చెట్లను పెంచడంలో అభినివేశాన్ని పొందినట్లే, ఈమె కూడా "మత్త నన్నఱుమలర్ మఱుక్కమలర్ క్కొండు" (నాచ్చియార్ తిరుమొழி– 1–3) "ఉమ్మెత్త పువ్వులు, మఱుక్కమనే పూలు మన్మథుని పాదాలకే సమర్పించాలి") అని భావించి, ఉమ్మెత్త చెట్లు, మఱుక్క పూల చెట్లు మొదలైనవానిని పెంచడంలో కాలక్షేపం చేసే అవధికి ప్రాప్తిత్వర అతిశయించినది అయినది.

అవతారిక ఆంధ్రానువాదం పూర్తి అయినది

★★★★★

నాచ్చియార్ తిరుమొழி

సవ్యాఖ్యానం – ఆంధ్రానువాదం

ముదల్‌తిరుమొழி - తైయొరు తిఙ్గళుమ్

(శ్రీకృష్ణుని పొందడంకోసం మార్గழிమాసం అంతా నోము నోచిన ఆణ్డాళ్, అతని సంశ్లేషం తాను కోరిన విధంగా పొందలేక పోవడంచేత విరహం భరించలేక, విశ్లేషించిన వారిని కలిపే స్వభావాన్ని కల కాముని ఉద్దేశించి- "నిన్ను, నీ తమ్ముడైన సాంబుని నమస్కరిస్తున్నాను. నీవు నన్ను శ్రీకృష్ణునితో కలిసేటట్లు చేయాలి" అని అతని పాదాలపై పడి ప్రార్థించడాన్ని తెలుపుతున్నది- ఈ దశకం.)

తైయొరు తిఙ్గళు న్దరై విళక్కి త్తణ్ మణ్డల మిట్టు మాశి మున్నాళ్
ఐయనుణ్ మణల్కొణ్డు తెరు వణిన్దు అழகినుక్కలఙ్గరిత్తనఙ్గతేవా !
ఉయ్యవు మాఙ్గొలో వెన్రు శొల్లి యున్నైయు ముమ్బియైయు న్దొழுతేన్
వెయ్య తోర్ తழల్ఉమిழ் శక్కరక్కై వేఙ్గడవఱ్కెన్నై విదిక్కిఱ్రియే. 1

అనఙ్గ తేవా = కామదేవా !, తై ఒరు తిఙ్గళుమ్ =తైమాసం అంతా, తరై విళక్కి= నీవు వేంచేయవలసిన చోటును శోధించి, మండలపూజకోసం, తణ్ మణ్డలమ్ ఇట్టు= చల్లని (అందమైన) మండలాకారాన్ని వ్రాసి, మాశి మున్ నాళ్ = మాశిమాసంలోని మొదటి పక్షంలో, ఐయ నుణ్ మణల్ కొణ్డు = అందమైన సన్నని ఇసుకతో, తెరు = నీవు వేంచేసే వీథులను, అழకినుక్కు అణిన్దు = అందంగా ఉండడంకోసం చక్కగా అలంకరించి, ఉయ్యవుమ్ ఆమ్ కొలో ఎన్రు శొల్లి = కాముని కొలిస్తే మనం ఉజ్జీవించవచ్చుకదా అని పల్కి, ఉన్నైయుమ్ = కాముడవైన నిన్ను, ఉమ్బియైయుమ్ = నీ తమ్ముడైన సాంబుని, తొழுతేన్ = నమస్కరించాను, వెయ్యతు = శత్రువులపట్ల ఉగ్రమైనది, తழల్ ఉమిழ் = నిప్పును వెలువరించేది అయిన, ఓర్ శక్కరమ్ = సాటి లేని శ్రీసుదర్శనాన్ని, కై = శ్రీహస్తంలో అలంకరించుకొన్న, వేఙ్గడవఱ్కు = శ్రీవేంకటేశ్వరునకు, ఎన్నై = నన్ను, విదిక్కిఱ్రి = కైంకర్యం చేసేటట్లుగా కల్పించాలి.

వ్యా :- ముతల్పాట్టు- (తైయొరు తిఙ్గళుమ్) మార్గழிమాస మొరు మాసముమ్ నోన్బునోఱ్రార్కళాయ్ నిన్ఱతిఱే. ఇని తై యొరు మాసముమ్ అవన్ వరుమ్ స్థలత్తై అలఙ్కరిత్తు. (తైయొరు తిఙ్గళుమ్) "శెఙ్గణ్ మాలెఙ్గణ్ మాలెన్ఱ నాళెన్నాళుమ్ నాళాకుమ్" (మూన్ఱామ్ తిరు-17) ఎన్ఱు- సర్వేశ్వరన్, "నమ్బక్కలిలే అభిముఖ్యమ్ పణ్ణినాన్" ఎన్ఱు అటివతొరు నాళుణ్డాకిల్, కాలత్రయముమ్ అడిక్కழఞ్జు పెఱ్ఱు చ్చెల్లానిఱ్కుమిఱే.

ఇప్పడి ఒరునాళై ఆనుకూల్యమ్ మికైౖ ఎన్టిరుక్కుమ్ భగవద్విషయత్తై ప్పఱ్ఱివైత్తితే ఇవన్ కాలిలే ఒరుమాసమాక త్తువళ ప్పార్క్కిఱతు.

(తరై విళక్కి) తిరుక్కణ్ణమఙ్గైయాణ్డానైప్పోలే ఇతుతానే ప్రయోజనమాయ్ చ్చెల్లుకిఱపడి. (తరై విళక్కి) సర్వేశ్వరనుక్కు అసాధారణమాన స్థలఙ్గళిలే పుక్కు, ప్పరిచర్యై పణ్ణి ప్పోరుమ్ కుడియిలే పిఱన్దవళితే. భగవత్కైఙ్కర్యమ్ పణ్ణుకైక్కు స్థలశుద్ధి పణ్ణికిఱ పడియితే ఇతు.

(తణ్ మణ్డల మిట్టు) కుళిర్న్దు దర్శనీయమాన మణ్డలత్తై యిట్టు. "తొఴుతెఴు తుమ్ ఎన్ను మితు మికైౖ" (తిరువాయ్.9-3-9) యాన విషయత్తై ప్పఱ్ఱివైత్తు ఇఙ్గే మణ్డలపూజై పణ్ణుకిఱాళితే ఆఱ్ఱామై. (మణ్డల మిట్టు) వృత్తహానియై అనుష్ఠియా నిఱ్కచ్చెయ్తే, ఇవళ్ శెయ్కైయాలే అతుతానే సద్వృత్తమాయిరుక్కిఱపడి. (తణ్ మణ్డల మిట్టు మాశి మున్నాళ్) ఒరు ప్రయోగమ్ పణ్ణుమ్బోతు ఒరు మణ్డలమ్ సేవిక్కవేణుమితే; అతుక్కు ప్పలవ్యాప్తి ఉణ్డామ్బోతు. అతుక్కాక మణ్డల సేవై పణ్ణుకిఱాళ్. (తణ్ మణ్డల మిట్టు) ఇమ్మణ్డలత్తిల్ శెయ్తటియాతతు ఒన్టితే ఇవళ్ శెయ్కిఱతు. (మాశి మున్నాళ్) మాశి ముఴ్కాఱు - ముతల్ పతినైన్దు. ఒరు పక్షత్తిలే నిన్టు అనుష్ఠిక్క వేణుమే.

(ఐయ నుణ్ మణల్ కొణ్డు తెరు వణిన్దు) ఐయతాయ్, అవన్ సౌకుమార్యత్తుక్కు చ్చేరుమ్బడి నుణ్ణితాన మణలై క్కొణ్డు. తెరు వణిన్దు- అవన్ వరుమ్ తెరువై అలఙ్కరిత్తు. (అఴకినుక్కలఙ్గరిత్తు) వేఱొరు ప్రయోజనత్తుక్కాక అన్టిక్కే ఇతుతానే ప్రయోజనమాక అలఙ్కరిప్పారైప్పోలే అలఙ్కరిత్తు. "ఇప్పడి సాదరమాక ఆశ్రయిక్కిఱతు- నీ ఎన్బక్కల్ [1]ఎన్ కణ్డు?" ఎన్న; (అనఙ్గతేవా)- ఉన్నై అఴియమాటియుమ్ పిరిన్దారై నీ శేర్క్కుమ్ స్వభావత్తై క్కణ్డు. (ఉయ్యవు మిత్యాది) పేఱు తప్పాతెన్టు అధ్యవసిత్తిరుక్కలావతొరు విషయమన్టే పఱ్ఱిఱ్ఱు; వినాశత్తై విళైప్పతాన శెయలై చ్చెయ్తిటే "ఉజ్జీవిక్కలామ్" ఎన్టు పార్క్కిఱతు. ఫలత్తుక్కు వ్యభిచారమిల్లాత సాధనత్తై ప్పరిగ్రహిత్తు. వైత్తితే ఫలమ్ పాక్షికమాన విషయత్తిలే విఴుకిఱతు.

(ఎన్టు శొల్లి) ఉజ్జీవిక్కలా మెన్ను మాశైయాలే. (ఉన్నైయుమ్ ఉమ్బియైయుమ్ తొఴుతేన్) తదీయరోడేకూడ అవనై ఉపాసిత్తు ప్పోన్దవాసనైయాలే, "స భ్రాతు శ్చరణౌ గాఢం నిపీడ్య రఘునన్దనః" (రామా-అయో.31-2) ఎన్నుమాపోలే తమ్బి మున్నాక ప్పఱ్ఱుకిఱాళ్. కామన్ తమ్బిపేర్ శామన్; శామనైయుమ్ ఉన్నైయుమ్ తొఴుతే నెన్గిఱాళ్. "నమోஉస్తు రామాయ సలక్ష్మణాయ" (రామా-సుంద-13-60) ఎన్నుమాపోలే. (తొఴుతేన్) "తోళ్ అవనై యల్లాల్ తొఴా" (ముదల్ తిరు-64) ఎన్నుమ్ కుడియిలే పిఱన్దిరుక్కచ్చెయ్తేయిటే ఇప్పడి ఇవళ్ కైకఴిన్దతు. "కృతాపరాధస్య" (రామా.కి.32-

17) ఇత్యాది. "తీర క్క్ழிయ అపరాధమ్ పణ్ణిన పిన్బు ఓరఞ్జలి నేరామల్పోకాతు" ఎన్నానిఱే తిరువడి. కృతాపరాధర్క్కుమ్గూడ కార్యకరమావతొన్నిఱే అఞ్జలి.

ఏతుక్కాక త్తాన్ ఇప్పడి తొழுకిఱతు? ఎన్న, (వెయ్యతోరిత్యాది). శ్రీవైకుణ్ఠత్తిలే నిత్యసూరికళుక్కు ఓలక్కఙ్గొడుత్తు త్తన్ శెరుక్కు తోర్ற ఇరుక్కక్కడవన్, "సంసారికళుమ్ ఇప్పేఱ్ఱై ప్పెఱ్ఱు వాழவేణుమ్" ఎన్ఱు అఙ్గు నిన్ఱుమ్ పోన్దు, ముతల్ పయణమ్ ఎడుత్తువిట్టు, ఆశ్రితవిరోధినిరసనశీలనాన తిరువాழிయాழ్వానై క్కైయిలే యుడైయనాయ్క్కొణ్డు తిరుమాలైయిలే వన్దు నిఱ్కిఱవనుక్కు; అక్కైయుమ్, తిరువాழிయుమాన శేర్త్తియழకై క్కాణవేణు మెన్ఱు ఆశైప్పడుకిఱ ఎన్నై అవనుడనే శేర్త్తు విడవల్లైయే! అవనో [1]అణియ వన్దు నిన్ఱాన్, ఎనక్కు అవనై యొழிయ చ్చెల్లామై యుణ్డాయిరున్దతు; ఇని చ్చేర్త్తువిడ వల్లైయే? ఇప్పోతు "వెయ్యతోర్ తழలుమిழ் శక్కరక్కై" ఎన్దతుక్కు క్కరుత్తు- ఉకవాతారై యழிయచ్చెయ్ కైక్కుమ్, ఉకప్పార్క్కు క్కణ్డుకొణ్డిరుక్కైక్కుమ్ ఇతుతానే పరికరమాయిరుక్కై. "కూరారాழி వెణ్ శఙ్గేన్ది. . . . . వారాయ్" (తిరువాయ్-6-9-1) ఎన్నిఱే యిరుప్పతు..

అరు :- ముతల్పాట్టు. (తైయొరు ఇత్యాది) స్వాపదేశత్తై ఉట్కొణ్డు వ్యాఖ్యాతావిన్ ఈడుపాడు (శెఙ్గణ్ మాలిత్యాది). శెఙ్గణ్మాలాన సర్వేశ్వరన్, 'ఎఙ్గళ్- నమ్ పక్కలిలే, ఇచ్చేతనన్, మాల్ -వ్యామోహత్తైయుడైయవన్" ఎన్ఱు అఱివతు ఒరునాళుణ్డాకిల్- ఎన్ఱు ఈశ్వరనుడైయ అనుసన్ధానమాక్కినాల్ వాక్యమ్ సఙ్గతమామ్. (అఱివతొరునాళ్) ఎన్దతు- అనుసన్ధిప్పతొరు నాళెన్దపడి. (ఉణ్డాకిల్) ఎన్గిఱ యదిశబ్దమ్ చేతననుక్కు ఈశ్వరవిషయత్తిల్ అభిముఖ్యదౌర్లభ్యత్తై ప్పఱ్ற. "భగవత్సమాశ్రయణమ్ సుశకమ్; కామసమాశ్రయణమ్ దుశ్శకమ్" ఎన్నుమత్తై అరుళిచ్చెయ్కిఱార్ (ఇప్పడి యొరునాళై యిత్యాది). (పిఱన్దవళితే) "ఇప్పోతు కామనుక్కు. ప్పరిచర్యై పణ్ణుకిఱార్" ఎన్ఱు పూరిప్పతు. "తరై విళక్కి" ఎన్దతుక్కు క్షేపత్తిలే తాత్పర్యఙ్గళ్ అరుళిచ్చెయ్కిఱార్ (తిరుక్కణ్ణమఙ్గై యాణ్డానిత్యాది వాక్యద్వయ ముమ్) ఇతు ప్రయోజనమో? కైఙ్కర్యమన్ఱో ప్రయోజనమ్! ఎన్న అరుళిచ్చెయ్కిఱార్ (భగవదిత్యాది). స్థలశుద్ధి - చాటు. కైఙ్కర్యత్తుక్కు సాధన మెన్దపడి, తిరువారాధనత్తుక్కు ప్పూర్వభావియాన స్థలశుద్ధి ఎన్ఱు ధ్వని.

మణ్డలపూజై -చాటు. వృత్తకారమాక ప్పణ్ణుకై అర్థమ్. తేశమెల్లామ్ పూజిక్కై -ధ్వని. వృత్తహాని - ఇతరసమాశ్రయణమాకైయాలే వృత్తహాని. భక్తికార్యమాకైయాలే సద్వృత్తమ్. పక్షమ్- చాటు. పూర్వపక్షమ్- అర్థమ్. ఒరు పార్శ్వమ్ -ధ్వని.

"ఐ"- అழకు, అచ్చతై. ఐయతాయ్- మార్దవమాయ్; మృదువాయ్ ఎన్దపడి. "ఆఙ్గాలో" ఎన్ఱు సంశయిప్పానెన్? ఎన్న అరుళిచ్చెయ్కిఱార్ (పేఱుతప్పాతిత్యాది). శబ్దత్తిలే నోక్కాక

త్తాత్పర్యమ్ (వినాశత్తై యిత్యాది). (సాక్షికమ్)- ఫలిత్తల్, విఫలిత్తల్, సన్దేహమెన్నపడి. "పేఱు తప్పాతు" ఎన్న వాక్యవివరణమ్ (ఫలత్తుక్కిత్యాది). "శొల్లి" ఎన్నతు- ఆశైయాలే ఎన్నపడి. కామనైయేయన్ఱిక్కే అవన్ తమ్బియై [1]త్తొఴుకిఱతుక్కు త్తాత్పర్యాన్తరమ్ (స భ్రాతు రిత్యాది). [2]{వేఱొన్ఱై చ్చెయ్యాతే అఞ్జలి పణ్ణుకైక్కు అఞ్జలితాన్ కార్యకరమామో ? ఎన్న అరుళిచ్చెయ్కిఱార్ (కృతాపరాధర్క్కిత్యాది).} "వేఙ్గడవఱ్కు, ఎన్నై" ఎన్గిఱ పదఙ్గళుక్కు త్తాత్పర్యమ్ (అవనో ఇత్యాది) నాయకియానవళ్ అఴకుక్కుడలాకవే శొల్లుమతొఴియ, "వెయ్యతోర్ తఴలుమిఴ్" ఎన్గిఱతుక్కు క్కరుత్తెన్? ఎన్ను శఙ్కాభిప్రాయమ్. ఇరణ్డుక్కుమ్ పరికరమా యిరుక్కుమో ? ఎన్న అరుళిచ్చెయ్కిఱార్ (కూరారాఴి యిత్యాది) "కూరారాఴి" ఎన్ఱైయాలే- విరోధినిరసనమ్. "ఏన్ది" ఎన్ఱైయాలే- అఴకుమ్ తోన్ఱుకిఱతు.

మొదటి పాశురం–

అవతారిక–

మొదటి పాశురంలో మన్మథుని, అతని తమ్ముడు అయిన సాంబుని తాను ఆశ్రయించే రీతిని వివరిస్తున్నది.

వ్యాఖ్యానమ్–

(**తైయొరు తింగళుమ్**) తిరుప్పావై ప్రబంధంలో గోదాదేవి ఆమె చెలికత్తెలు కలసి, మార్గశిర మాసం అంతా నోమును నోచడాన్ని తెలియజేశారు కదా. ఇక తైమాసం (పుష్య మాసం) అంతా మన్మథుడు వచ్చే చోటును అలంకరించడాన్ని తెలుపుతున్నది.

(**తైయొరు తింగళుమ్**) "శెంగణ్ మాల్ ఎన్ఱ నాళ్ ఎన్నాళుమ్ నాళాకుమ్" (మూన్ఱామ్ తిరువందాది– 17) (పుండరీకాక్షుడు అని భగవంతుని నామాన్ని చెప్పిన దినం మంచి దినం) అనే విధంగా భగవంతుడు " నా విషయంలో ఈ చేతనుడు ప్రేమను కలిగి ఉన్నాడు అని భావించేటట్లుగా, ఒక దినం ఏర్పడినట్లయితే గడచిన కాలం, గడిచే కాలం, రాబోయే కాలం–అనే మూడు కాలాలు మంచి దినాలుగా గొప్పతనాన్ని పొందుతాయి కదా. ఈ విధంగా "ఈ జీవుడు నా విషయంలో ఒకనాడు ప్రేమను కలిగి ఉండడం కూడా అధికం"

అని భావించే భగవంతుని ఆశయించి కదా, "ఆ స్వామిని పొందాలి" అనే తొందరతో ఈ మన్మథుని కాలిలో ఒక మాసం అంతా పడి, మన్మథుని గచ్చినోమునోచాలని) సేవించాలని గోదాదేవి ప్రయత్నం చేస్తున్నది.

(**తరై విళక్కి**) మన్మథుడు వచ్చే దారిని అలంకరించి – అని అర్థం. తిరుక్కణ్ణ మంగై ఆండాన్ అనే ఆచార్యులు తిరుక్కణ్ణ మంగై కోవెలలో స్వయంప్రయోజనంగా చేసిన ఈ కార్యాన్ని గోదాదేవి మన్మథుని విషయంలో చేస్తున్నది. భగవంతునికే చెందిన కోవెలలో సేవను చేయడమే స్వభావంగా కలిగిన వంశంలో పుట్టిన ఈ గోదాదేవి ఈ కార్యాన్ని చేసేటట్లుగా తటస్థించింది. భగవంతుని కైంకర్యాన్ని చేయడానికి సాధనంగా ఈమె చేసే ఈ స్థలశుద్ధి పెరియాళ్వార్లు వటపత్రశాయి స్వామి కోవెలలో కైంకర్యం చేయడం కోసం స్థలశుద్ధిని చేసేటట్లుగానే అయినది.

(**తణ్ మండలమిట్టు**) చల్లని, అందమైన, మండలాకారంలోని ముగ్గులను పెట్టి –అని అర్థం. "తొழுదు మామలర్ నీర్ శుడర్ తూపమ్ కొండు ఎழுదు మెన్నుమిదు మికై యాదలిల్" (తిరువాయ్ మొழி– 9 –3 –9) (నమస్కరించి, గొప్ప పువ్వులను,తీర్థాన్ని,వెలిగే దీపాన్ని తీసుకొని, " సేవిస్తాము " అనే ఈ మాటే చాలా గొప్పగా భావిస్తాడు కనుక) అనే విధంగా "నమస్కరిస్తాము" అని మనం చెప్పే మాటను కూడా అధికంగా భావించే భగవంతుని గూర్చి ఈమె, ఆ స్వామిని పొందలేని ఆర్తిలోని అతిశయంచేత, మండల పూజను, (మండలాకారంలో ముగ్గులను పెట్టడం)చేస్తున్నది కదా.

(**మండలమిట్టు**) గుండ్రని గీతలను గీచి– అని అర్థం వైష్ణవులకు తగని వృత్తహానిని (అంటే, దేవతాంతర సమాశ్రయణం అనే తగని పనిని, ప్రవర్తనలో హానిని) ఈమె చేస్తూ ఉన్నప్పటికీ కూడా, జ్ఞానం పండిన భక్తిచేత ఈమె ఈ విధంగా దేవతాంతర భజనం చేస్తున్నందున, ఆ వృత్తహానియే సద్వృత్తమై(తగిన

ఆచారమై, చక్కని సంప్రదాయమై అని, గుండ్రని ఆకారాన్ని కలిగినది– అని అర్థం) అవుతున్నది.

(**తణ్ మండల మిట్టు మాశి మున్నాళ్**) ఒక ప్రయోజనాన్ని పొందడం కోసం నోమును నోచేటప్పుడు, ఒక మండల కాలం, అంటే, 40 దినాల కాలం, నోమును నోస్తేనే ఫలం కలుగుతుంది– అనే నియమం ఉన్నది కదా. అందుకోసం ఈమె చేసే మండల సేవ ఇదే కాబోలు. (మన్మథుని గూర్చి నోము నోచడం కాబోలు)

(**తణ్ మండల మిట్టు**) ఈ మండలంలో ఎక్కడా ఎవరూ చేసి తెలియని ఒక వ్రతాన్ని కదా, ఈమె చేస్తున్నది. భగవంతుని పొందాలి అనే కలత చేత ఈమె కాముని పాదాలలో వాలుతున్నది ఈ మండలంలో (పాండ్య మండలంలో) ఈమె తప్ప ఎవరు ఈ విధంగా చేసినవారు లేరు కదా.

(**మాశి మున్నాళ్**) మాశిమాసంలో పూర్వపక్షం అయిన మొదటి 15 దినాలు అని అర్థం.ఒక పక్షంలో (పూర్వపక్షంలో, ఏదో ఒక ఒక పక్షంలో) నిలచి ఆచరించాలి కదా. ఆ విధంగా ఆచరించేది ఏది ?అని అంటే,

(**ఐయ నుణ్ మణల్ కొండు తెరువణిందు**) సుందరుడైన మన్మథుని అందానికి తగినట్లుగా అందాన్ని కలిగినదై, చాలా సుకుమారుడు అయిన అతని సౌకుమార్యానికి తగినట్లుగా, అతని కాళ్ళకు నొప్పి తగలకుండా ఉండేటట్లు చాలా సన్నగా ఉండే ఇసుకతో అతడు వచ్చే దారిని అలంకరించి,

(**అழகినుక్కు అలంకరిత్తు**) ఒక ప్రయోజనం కోసం అలంకరించేటట్లయితే, ఆ ప్రయోజనంలో మనసు ప్రవర్తిస్తుంది కనుక, అపుడు అలంకారం కొరతను పొందినదిగానే ఉంటుంది. ఆ విధంగా కాకుండా, అలంకరించడం వల్ల కలిగే అందాన్ని చూడడం కోసమే, స్వయంప్రయోజనంగా అలంకరించేవారివలె అలంకరించి– అని తాత్పర్యం. “ ఈ విధంగా ఆదరంతో

నన్ను నీవు ఆశ్రయించడం నాలో ఏ గుణాన్ని చూచి? " అని మన్మథునకు అభిప్రాయం – అని భావించి, దానికి సమాధానాన్ని ఇక పలుకుతున్నది.

(**అనంగదేవా!**) నీ శరీరం పోయినప్పటికీ, దానిని లెక్క చేయకుండా, విడిపోయినవారిని కలపడం కోసమే స్వభావంగా కలిగిన నీ గుణాన్ని చూచి, నిన్ను ఆశ్రయిస్తున్నాను– అని అంటున్నది. శివుని, పార్వతిని ఒకటిగా చేర్చే ప్రయత్నంలో శివుని కోపాగ్నివల్ల శరీరం దగ్ధమై, అనంగుడు, అంటే, శరీరం లేనివాడు అనే పేరును పొందిన వృత్తాంతాన్ని ఈ సంబోధనను చేయడం ద్వారా గోదాదేవి భావిస్తున్నది.

(**ఉయ్యువు మాంగొలో––– తొழுదేన్**) "ఆంగొలో!" అని అన్నందు వల్ల తనకు ప్రయోజనం సిద్ధించడంలో సందేహం ఉండడాన్ని తెలియజేస్తున్నది. ఈమె ఆశ్రయించే దైవం, అంటే కాముడు, సర్వశక్తి కలిగినవాడు కానందున, " ఫలం తప్పదు" అనే నిశ్చయంతో ఉండడానికి సాధ్యం కాదు కదా. "ఫలం తప్పక కలుగుతుంది "అనే నిశ్చయంతో ఉండగలిగిన భగవంతుని ఆశ్రయించి ఉండే ఈమె కదా,ప్రాప్యత్వరచేత, కలత చెంది, ఫలం తప్పకుండా సిద్ధిస్తుంది– అని చెప్పడానికి వీలు లేని మన్మథుని కాలిలో పడుతున్నది. స్వరూపానికి హాని కలిగించే దేవతాంతరభజన చేసి కదా, స్వరూపాన్ని ఈమె పొందాలని చూస్తున్నది.

(**ఎన్ను శొల్లి**) ఔన్నత్యాన్ని పొందవచ్చునా !అనే ఆశతో –అని అర్థం.

(**ఉన్నైయుమ్ ఉంబియైయుమ్ తొழுదేన్**) భగవంతుని ఆశ్రయించేటప్పుడు, అతని భక్తులతో పాటు అతనిని ఆశ్రయించిన అలవాటు చేత, తమ్ముడు అయిన సాంబునితో పాటుగా మన్మథుని ఆశ్రయిస్తున్నది.

"స భ్రాతుః చరణౌ గాఢం నిపీడ్య రఘునందనః,

సీతా మువాచాతియశాః రాఘవం చ మహావ్రతమ్"

(శ్రీరామాయణం – అయోధ్యాకాండ –31 –2)

(రఘుకులాన్ని ఆనందింప చేసేవాడు, నమిక్కిలి కీర్తిని కలిగినవాడు అయిన ఆ లక్ష్మణుడు తన అన్న అయిన శ్రీరాముని పాదాలను చక్కగా పట్టుకొని, సీతాదేవిని, ఆశ్రితరక్షణం అనే గొప్ప వ్రతాన్ని కలిగిన శ్రీరాముని చూచి, ఈ విధంగా అన్నాడు) అని సీతాదేవి పురస్కరించుకొని శ్రీరాముని ఆశ్రయించిన లక్ష్మణుని వలె, తమ్ముడైన సాంబుని ముందు పెట్టుకుని మన్మథుని ఆశ్రయిస్తున్నది.

"నమో ఽ స్తు రామాయ సలక్ష్మణాయ దేవ్యై చ తస్మై జనకాత్మజాయై" (శ్రీరామాయణం ––సుందరకాండ 13 –60)

(లక్ష్మణునితో కూడిన రామునకు నమస్కారం, జనకరాజు కుమార్తె అయిన ఆ సీతాదేవికి నమస్కారం) అని లక్ష్మణుని పురస్కరించుకొని శ్రీరాముని ఆశ్రయించిన హనుమంతుని వలె, నిన్ను, నీ తమ్ముడైన సాంబుని పురస్కరించుకొని సేవిస్తున్నాను –అని అంటున్నది.

(తొழுదేన్) **"తోళ్ అవనై యల్లాల్ తొழా"** (నా చేతులు ఆ పరమాత్మను తప్ప వేరొకనిని నమస్కరించవు) (ముదల్ తిరువందాది –64) అనే కులంలో పుట్టిన ఈమె కదా ఈ విధంగా తగని విషయాన్ని, అంటే, మన్మథుని సేవించి, చేతులను పాడు చేసుకున్నది.

"కృతాపరాధస్య హి మే నాన్యత్ పశ్యామ్యహం క్షమమ్,

అంతరేణాంజలిం బధ్వా లక్ష్మణస్య ప్రసాదనాత్"

(శ్రీరామాయణం –కిష్కింధకాండ –32 –17)

(రాముని విషయంలో అపరాధం చేసిన నీ విషయంలో, నీవు చేతులను జోడించి లక్ష్మణుని సంతోషపెట్టడం కంటే ఇంకొక ప్రాయశ్చిత్తాన్ని దేనిని నేను చూడలేకున్నాను) అనే విధంగా, "పరిపూర్ణంగా అపరాధాన్ని చేసినవారు దానికి పరిహారంగా ఒక అంజలిని చేసి తీరాలి"– అని కదా హనుమంతుడు అన్నాడు. తప్పు చేసినవారికి కూడా ఆ దోషాన్ని పోగొట్టి, ఇష్టాన్ని నెరవేర్చి అనుగ్రహించేది

కదా, అంజలి. "నీవు ఎందుకోసం నన్ను ఈ విధంగా నమస్కరిస్తున్నావు ?" అని మన్మథుని అభిప్రాయంగా తలచి, ఇక చెబుతున్నది,

(**వెయ్యదోర్--- వేంగడవఱ్ఱ్కు**) శ్రీ వైకుంఠంలో నిత్యసూరులకు నాథుడై ఉండి దర్శనాన్ని అనుగ్రహిస్తూ, తన గొప్పతనం వ్యక్తం అయ్యేటట్టుగా ఉండేవాడు ఈ సంసారంలో ఉండేవారు కూడా ఈ గొప్పదైన ఫలాన్ని పొంది బాగుపడాలి–అని పరమపదంనుండి కిందకు దిగి వచ్చి, మొదటి ప్రయాణం చేసినప్పుడు, భక్తుల విరోధులను పోగొట్టే స్వభావాన్ని కలిగిన శ్రీసుదర్శనాన్ని చేతిలో కలిగినవాడై తిరుమలలో వచ్చి నిలచి ఉండే శ్రీవేంకటేశ్వరునకు– ఆని అర్థం.

(**ఎన్నై విదిక్కిఱ్ఱియే**) "భగవానుడు తన చేతిలో సుదర్శనాన్ని ధరించినప్పుడు ఉండే అందాన్ని దర్శించాలి" అని ఆశపడుతున్న నన్ను అతనితో చేర్చగలిగినవాడు, మన్మథుడు– అనే భావనతో నమస్కరిస్తున్నది. " అతడు శ్రీవేంకటేశ్వరుడై తిరుమలలో సమీపంలో వచ్చి నిలుచున్నాడు.. నేను అతని విశ్లేషాన్ని సహించలేకుండా ఉన్నాను. ఈ స్థితిలో నీవే నన్ను అతనితో కలపాలి " అని భావం.

ఇప్పుడు "వెయ్యదోర్ తழల్ ఉమిழ் శక్కరక్కై", అని చక్రాయుధాన్ని విశేషణంగా పలకడంలో అభిప్రాయం ఏమి? అని అంటే, శత్రువులను నశింప చేసే ఆయుధంగాను, భక్తులకు దర్శించదగిన ఆభరణంగానూ అది ఉంటుంది. ఈ రెండు స్వభావాలు తనకు ఉద్దేశ్యమై ఉన్నాయి– అని భావం. "కూరారாழி వెణ్ శంగేంది కొడియేన్ పాల్ వారాయ్" (తిరువాయ్ మొழி - 6- 9 - 1) (పదునైన అంచును కలిగిన సుదర్శనాన్ని, తెల్లని పాంచజన్య శంఖాన్ని ధరించి, పాపిష్ఠివాడను అయిన నా దగ్గరకు నీవు రావాలి) అని ఆళ్వారులు కూడా ఈ విధంగానే అనుగ్రహించారు కదా. " కూరారாழி" (పదునైన అంచును కలిగిన సుదర్శనం) అని అన్నందు వల్ల సుదర్శనం ఆయుధంగా ఉండే స్వభావం, "ఏంది" (ధరించి) అని అన్నందు వల్ల ఆభరణం వలె అందంగా ఉండే స్వభావం– అనే ఈ రెండు కూడా తమకు ఉద్దేశ్యమై ఉన్నాయి– అని తెలియజేసిన నమ్మాళ్వారుల వలె,

"వెయ్యదోర్ తఴల్ ఉమిఴ్" అని సుదర్శనం ఆయుధంగా ఉండే స్వభావాన్ని, "శక్కరక్కై" అని ఆభరణంగా ఉండే స్వభావాన్ని తనకు ఉద్దేశ్యమై ఉన్నది– అని గోదాదేవి తెలియజేస్తున్నది.

★★★★★

వెళ్ళై నుణ్ మణఱ్కొణ్డు తెరు వణిన్దు వెళ్వరైప్పతన్ మున్నన్దుఱై పడిన్దు
ముళ్ళు మిల్లా చ్చుళ్ళి యెరిమడుత్తు ముయన్ఱున్నై నోఱ్కిన్ఱేన్ కామతేవా !
కళ్ళవిఴ్ పూఙ్గణై త్తొడుత్తుక్కొణ్డు కడల్వణ్ణ నెన్బతోర్ పేరెఴుతి
ప్పుళ్ళినై వాయ్‌పిళన్దా నెన్బతో రిలక్కినిఱ్పుక వెన్నై యెయ్‌కిఱ్ఱియే. 2

కామతేవా = కామదేవా !, వెళ్ళై నుణ్ మణల్ కొణ్డు = తెల్లని సన్నని ఇసుకను తీసికొని, తెరు అణిన్దు = వీథులను అలంకరించి, వెళ్ వరైప్పతన్ మున్నమ్ = తూర్పుదెస తెల్లబడడానికి ముందే, తుఱై పడిన్దు = నీటి రేవులలో స్నానం చేసి, ముళ్ళుమ్ ఇల్లా శుళ్ళి = (చీమలు మొదలైనవే కాక, ముళ్ళు మొదలైనవి ఏవీ లేకుండా ఉండే) సమిధలను, ఎరి మడుత్తు = నిప్పులో వేసి, అగ్నిని ప్రజ్వరిల్లచేసి, ముయన్ఱు = ఈ విధంగా ప్రయత్నాలను చేసి, ఉన్నై = నిన్ను ఉద్దేశించి, నోఱ్కిన్ఱేన్ = నోము నోస్తున్నాను, (అందువల్ల), కళ్ అవిఴ్ = తేనె నిండుగా ఉండే, పూ = పూలు అనే, కణై = బాణాలను, తొడుత్తు క్కొణ్డు =వింటిలో సంధిస్తూ, కడల్ వణ్ణన్ ఎన్బదు ఓర్ పేర్ ఎఴుది = శ్రీకృష్ణుని "కడల్ వణ్ణన్" అనే తిరునామాన్ని బాణాలలో వ్రాసి, పుళ్ళినై వాయ్ పిళన్దాన్ ఎన్బదు ఓర్ ఇలక్కిలనిల్ = బకాసురుని నోటిని చీల్చినవాడనే ఒక అద్వితీయ లక్ష్యంలో, పుక = నేను ప్రవేశించేటట్లుగా, ఎన్నై = నన్ను, ఎయ్‌క్కిఱ్ఱి = నీవు చేర్చాలి.

వ్యా :- ఇరణ్డామ్బాట్టు :- (వెళ్ళైనుణ్ మణలిత్యాది) సత్త్వప్రచురనాన సర్వేశ్వరనోట్టై సమ్బన్ధత్తాలుమ్, దేవతైయినుడైయ సౌకుమార్యత్తాలుమాక, వెళుత్తు నుణ్ణితాయిరున్దుళ్ళ మణలై క్కొణ్డు అవన్ వరుమ్ వఴియై అలఙ్కరిత్తు. (వెళ్వరైప్పతన్ మున్నమ్ తుఱై పడిన్దు) "నాట్కాలే నీరాడి" (తిరుప్పావై-2) ఎన్ఱు అవనై నోక్కి క్కుళిత్త వాసనైయాలే కిఴక్కు వెళుప్పతఱ్కు మున్నే నీర్‌నిలైకళిలే ముఴుకి, "కీఴ్వానమ్ వెళ్ళెన్ఱు" (తిరుప్పావై-

8) ఎన్ఱు- అవనై క్కుఱిత్తు నోక్కుమిడత్తు, "తుణుక్కు త్తుణుక్కు" ఎన్ఱు మిత్తనైయితే ఇవనై నోక్కిచ్చెయ్‌కిఱతు. (తుఱై పడిన్ఱు) శ్రీభరతాழ்వాన్ రామవిరహ మాఱుకైక్కు చ్చెయ్యుమత్తై యాయ్‌త్తు ఇవన్బక్కలిలే శెయ్‌కిఱతు. "కథం న్వపరరాత్రేషు సరయూ మవగాహతే" (రామా.అర.16-30) యిఱే.

(ముళ్ళు మిత్యాది) ఎఱుమ్బుమ్, మఱ్ఱొన్ఱుళ్ళవై యిల్లామైయే యన్ఱిక్కే ముళ్ళు మిన్ఱిక్కే యిరుక్కిఱ. శుళ్ళి యుణ్ణు- ఇళవిఱకు; అత్తై అగ్నియిలే యిట్టు. సమిత్తై అగ్ని యిలే యిట్టు. సమిత్తై అగ్నియిలే పోర మడుత్తతనైయుమ్ కృష్ణనై ప్పోర అణైక్కలామ్ ఎన్ఱిరుక్కిఱాళ్. పెరియాழ்వార్ భగవత్సమారాధనరూపమాక చ్చెల్లుమ్ అగ్నిహోత్ర హోమత్తుక్కు- వేణ్డువన ఎడుత్తు క్కైనీట్ట క్కడవళితే ఇప్పోతు ఇతు శెయ్‌కిఱాళ్. (ముయన్ఱు) "తత్తస్య" (రామా.సుంద. 39-30) ఎన్నుమ్బడియే అవనే ఎన్ఱు అఱుతి యిట్టిరుక్కడవ నాన్, ఇప్పోతు అవనై ప్పెఱుకైక్కు ఉన్ కాలిలే విழுన్ఱు పడుకిఱ యత్న మెల్లామ్ కణ్డాయే ! (ఉన్నై) నాన్ పఱ్ఱియిరుక్కుమ్ విషయన్దాన్ ఇన్నతెన్నుమిడ మఱితియే? అవనై ప్పఱ్ఱియిరుక్కక్కడవ నానన్ఱో ఉన్ కాలిలే విழுన్ఱు తువళుకిఱేన్.

అతుణ్డు, అతుక్కు నాన్ శెయ్యవేణ్డువతెన్? ఎన్న, (కళ్ అవిழ்త్యాది) ఇని చ్చాణైయిల్ ఏఱిడవేణ్డావాయ్‌త్తు. "శితైః" ఎన్గిఱ పడియే. మధు విరియానిన్ఱుళ్ళ పుష్పబాణఙ్గళై త్తొడుత్తుక్కొణ్డు, కడల్ పోలే శ్రమహరమాన వడివైయుడైయవనుడైయ తిరునామత్తై అమ్బిలే ఎழுతిక్కొణ్డెన్నుతల్, హృదయత్తిలే ఎழுతిక్కొణ్డెన్నుతల్. బకాసురనుడైయ వాయై క్కిழித్తు విరోధినిరసనశీలనాయిరుక్కిఱవన్బక్కలిలే నాన్ శెన్ఱు శేరుమ్బడి పణ్ణవల్లైయే ! "భర్తారం పరిషస్వజే" (రామా.అర. 94-18). నానవనై అణైక్కుమ్బడి పణ్ణవల్లైయే !

అరు :- ఇరణ్డామ్బాట్టు;- (వెళ్ళై యిత్యాది) "వెళ్‌వరైప్పు"- కిழக్కు వెళుక్కై. "వెళ్‌వరైప్పతన్ మున్నమ్" ఎన్గిఱ పదత్తుక్కు వాసనై (కీழ்వాన మిత్యాది).

"ముళ్ళుమ్" ఎన్గిఱ శబ్దార్థమ్ (ఎఱుమ్బు మిత్యాది). (శెల్లుమ్) నడత్తుమ్. కైఙ్కర్య పరరాయిరుక్కిఱ పెరియాழ்వారుక్కు హోమసమారాధనైయిల్ యోగ్యతై యిల్లావిట్టాలుమ్ వర్ణసామ్యత్తై ప్పఱ్ఱ చ్చొల్లుకిఱతు.

(తిరునామత్తై అమ్బిలే ఎழுతిక్కొణ్డు) ఎన్ఱ పక్షత్తిల్; "శ్రమహరమాన వడివైయుడైయ ఉన్నై ఇన్నాళ్ ఆశైప్పట్టాళ్" ఎన్ఱు ఎழுతిక్కొణ్డు, అవనుక్కు ఇవ్వழிయాలే ఎన్బక్కలిలే ప్రావణ్యత్తై యుణ్డాక్కి, పిన్నై అవనోడే ఎన్నై చ్చేర్‌క్కవేణు మెన్ఱు- ఇవ్వళవాక త్తాత్పర్యమ్ వివక్షితమ్. (హృదయత్తిలే ఎழுతి క్కొణ్డు) ఎన్ఱ పక్షత్తిలే ఇన్నానోడే ఇవళై చ్చేర్‌ప్పిక్క వేణుమెన్ఱు హృదయత్తిలే సఙ్కలిత్తుక్కొణ్డు ఎన్ఱపడి.

రెండవ పాశురమ్–

అవతారిక– తాను నోము నోచే క్రమాలను విశదంగా పలికి, " నన్ను భగవంతుని దగ్గరకు చేర్చాలి" అని అంటున్నది.

వ్యాఖ్యానమ్– (**వెళ్ళై నుణ్మణల్కొణ్డు తెరువణిందు**) సత్త్వగుణమే మూర్తిభవించిన భగవంతునితో కల సంబంధం చేత, అతనికి తగిన తెల్లని ఇసుకను తీసుకొని రజోగుణం అతిశయించిన ఈమె, కాముడు వచ్చే మార్గాన్ని అంతటిని అలంకరిస్తున్నది. ఇతడు చాలా సౌకుమార్యాన్ని కలిగినవాడు కనుక, అతని పాదాలకు నొప్పి తగలకుండా ఉండేటట్లు సన్నని ఇసుకతో అతడు వచ్చే దారిని అలంకరిస్తున్నది.

(**వెళ్ళరైప్పదన్ మున్నమ్ తుఱై పడిందు**) " నాట్కాలే నీరాడి" (తిరుప్పావై –2) (వేకువ జామునసే స్నానం చేసి) అని భగవంతుని ఉద్దేశించి నోమును నోచేటప్పుడు, స్నానం చేసే అలవాటుచేత, మన్మథుని గూర్చి నోము నోచేటప్పుడు కూడా తూర్పు తెల్లవారడానికి ముందే జలాశయాలలో స్నానం చేస్తున్నది. " కీழ் వానమ్ వెళ్ళెన్రు" (తిరుప్పావై –8) (తూర్పు తెల్లవారింది) అనే భగవంతుని ఉద్దేశించి నోమును నోచేటప్పుడు "తూర్పు తెల్లవారింది "అని తొందరపడినట్లుగానే, మన్మథుని గూర్చి నోమును నోచేటప్పుడు కూడా తొందరపడుతున్నది.

(**తుఱై పడిందు**)

"అత్యంతసుఖసంవృద్ధః సుకుమారః సుఖోచితః,
కథ న్వపరరాత్రేషు సరయూ మవగాహతే"
(రామాయణం –అరణ్యకాండ– 16 –30)

(మిక్కిలి సుఖంగా పెరిగినవాడు, సుకుమారుడు, సుఖానికి తగినవాడు అయిన భరతుడు అపరరాత్రులలో ఏ విధంగానో కదా స్నానం చేస్తున్నాడు!) అనే విధంగా శ్రీభరతాழ்వాన్, శ్రీరాముని విశ్లేషించిన విరహతాపం తీరడం కోసంగా సరయూనదిలో స్నానం చేసినట్లుగానే, శ్రీకృష్ణుని విశ్లేషించిన విరహతాపం తీరడం కోసం స్నానం చేయవలసిన ఈమె, మన్మథుని ఉద్దేశించి నోము నోచడానికి అంగంగా

స్నానం చేస్తున్నది కదా! దీనికి కారణం –ఈమెకు కల ప్రాప్యత్వర వల్ల కలతను పొందడమే.

(ముళ్ళుమిల్లా చ్చుళ్ళి ఎరి మడుత్తు) "మళ్ళుమ్" అనే చకారంచేత ("ఉమ్" అనే పదం ద్వారా) చీమలు మొదలైనవి లక్షింపబడుతున్నవి. "శుళ్ళి" అంటే –లేత సమిధలు. అవి ఈ చీమలు మొదలైన ప్రాణులు లేనివిగా ఉన్నప్పుడే హోమానికి తగినవి అవుతాయి. అవి లేకుండా, మిక్కిలి సౌకుమార్యాన్ని కలిగిన మన్మథుని ఉద్దేశించి నోము నోచడం వల్ల, ముళ్ళు లేని సమిధలతో ఈమె హోమం చేస్తున్నది.

(ఎరి మడుత్తు) సమిధలను అగ్నిలో హోమం చేసి– అని అర్థం. సమిధలను అగ్నిలో చక్కగా హోమం చేస్తే, దాని ఫలంగా శ్రీకృష్ణుని చక్కగా సంశ్లేషించవచ్చు– అని భావిస్తున్నది కాబోలు. పెరియాళ్వారులు తిరునందనవన కైంకర్యం మొదలైన అంతరంగ కైంకర్యాలకు విరోధం లేని కాలాలలో, భగవంతుని ఆరాధనా రూపంగా చేసే స్వయం ప్రయోజనమైన అగ్నిహోత్ర హోమానికి ఉపకరణాలను తీసి ఇచ్చే అలవాటు కలిగిన గోదాదేవి కదా, ఇప్పుడు, స్వరూప జ్ఞానంలో కలతను పొంది, భగవంతుని పొందడానికి మన్మథుని ఉద్దేశించి ఈ సాధనానుష్ఠానాన్ని చేస్తున్నది.

(ముయన్ఱు)

"శరై స్తు సంకులాం కృత్వా లంకాం పరబలార్దనః,
మాం నయేద్యది కాకుత్ స్థః తత్తస్య సదృశం భవేత్"

(శ్రీరామాయణం– సుందరకాండ –39 –30)

(శత్రువుల బలాన్ని నశింపజేసేవాడైన శ్రీరాముడు లంకను తన బాణాలతో కలతను పొందించి, నన్ను తీసుకొని వెళ్లేవాడైతే, ఆ విధంగా చేయడం అతనికి తగినది అవుతుంది) అనే విధంగా "అతనిని పొందడానికి అతడే ఉపాయం" అనే నిశ్చయాన్ని పొందవలసిన నేను, ఇప్పుడు అతనిని పొందడం కోసం నీ పాదాలలో పడి చేసే ప్రయత్నాన్ని అంతటిని చూశావా?

(ఉన్నై నోక్కినేన్) నేను ఆశ్రయించిన విషయం అన్నిటికంటే గొప్పది అయిన పరమపురుషుడు –అనే సంగతి నీకు తెలుసు కదా. అటువంటి అతనిని ఆశ్రయించిన నేను కదా, అతనిని పొందలేని ఆర్తి చేత నీ పాదాలలో పడి ప్రార్థిస్తున్నాను.

"ఆ విషయం అటు ఉండనీ. దానికి నేను ఏమి చేయను?" అని మన్మథుడు అనగా, దానికి తరువాత సమాధానం పలుకుతున్నది, గోదాదేవి.

(కళ్ళవిழ్ పూజ్కణై తొడుత్తు క్కొణ్డు కడల్వణ్ణన్ ఎన్బదోర్ పేర్ ఎழுది పుళ్ళినై వాయ్ పిళందాన్ ఎన్బదోర్ ఇలక్కినిల్ పుక వెన్నై ఎయ్ క్కற்றியే) "శితైః "అని మిగిలిన బాణాలనువలె, మాటిమాటికి సానలో పెట్టి, పదును పెట్టవలసిన అక్కర లేని పూలబాణాలను కలిగినవాడవుకదా, నీవు– అని అంటున్నది.

(కళ్ళవిழ் పూజ్కణై తొడుత్తు క్కొణ్డు) మకరందం స్రవించే పూల బాణాలను సంధించి– అని అర్థం.

(కడల్వణ్ణన్ ఎన్బదోర్ పేర్ ఎழுది) సముద్రంవలె, చూచేవారి శ్రమను తీర్చే రూపసౌందర్యాన్ని కలిగినవాని తిరునామాన్ని బాణాలలో వ్రాసి కొని –అని అర్థం. బాణాల పైన "సముద్రవర్ణుని గోదాదేవి ఆశపడింది" అని వ్రాసి, ఆ సముద్ర వర్ణుని పైన ప్రయోగిస్తే, ఆ బాణ ప్రభావం చేత అతడు తనను అంగీకరిస్తాడు– అని భావిస్తున్నది. లేక, "పేర్ ఎழுది" అనేదానికి– "సముద్రవర్ణుడు అనే పేరును నీ మనసులో వ్రాసికొని" అని కూడా అర్థం. " సముద్ర వర్ణునితో గోదాదేవిని చేర్చాలి "అని మనస్సులో మన్మథుడు సంకల్పించుకుంటే, భగవంతుడు తనను అంగీకరిస్తాడు– అని గోదాదేవి భావిస్తున్నది.

(పుళ్ళినై వాయ్ పిళందాన్ ఎన్బదోర్ ఇలక్కినిల్ పుగ వెన్నై ఎయ్ క్కற்றியే) కొంగరూపంలో వచ్చిన బకాసురుని నోటిని చీల్చడంద్వారా "తాను విరోధులను నశింపజేసే స్వభావాన్ని కలిగినవాడు" అనే విషయాన్ని చూపించిన భగవంతుని విషయంలో నేను సంశ్లేషించేటట్లు చేస్తావా?

"తం దృష్ట్వా శత్రుహంతారం మహర్షీణాం సుఖావహమ్,
బభూవ హృష్టా వైదేహీ భర్తారం పరిషస్వజే"
(శ్రీరామాయణం –ఆరణ్యకాండ– 94 –18)

(శత్రువులను సంహరించినవాడు, అందువల్ల, మహర్షులకు సుఖాన్ని కలిగించినవాడు అయిన శ్రీరాముని చూసి, విదేహరాజ పుత్రిక అయిన సీతాదేవి ఆనందాన్ని పొందినదై, సత్తను కలిగినది అయినది. తన భర్త అయిన అతనిని చక్కగా ఆలింగనం చేసుకున్నది) అని శత్రువులను నశింపజేసిన శ్రీరాముని ఆలింగనం చేసుకున్న సీతాదేవివలె, నేను కూడా, అతనిని ఆలింగనం చేసుకునేటట్లుచేయగలవా?

★★★★★

మత్త నన్నఱుమలర్ మురుక్కమలర్ కొణ్డు ముప్పోతు మున్నడి వణజ్గి
తత్తువమిలి యెన్రు నెఞ్జెరిన్దు వాశకత్తழித్తున్నై వైతిడామే
కొత్తలర్ పూజ్గణై తొడుత్తుక్కొణ్డు కోవిన్ద నెన్బతోర్ పేరెழுతి
విత్తకన్ వేజ్గడవాణ నెన్నుమ్ విళక్కినిఱ్పుక వెన్నై వితిక్కిற்றியే 3

(ఓ కామదేవా), నల్ నఱు మత్త మలర్ = మంచి సుగంధం నిండుగా ఉండే ఉమ్మెత్తపూవులను, మురుక్క మలర్ క్కొణ్డు = మురుక్కపూలను తీసికొని, ముప్పోదుమ్ = మూడు కాలాలలోను, ఉన్ అడి వణజ్గి = నీ శ్రీచరణాలను సేవించి, తత్తువమ్ ఇలి ఎన్రు నెఞ్జు ఎరిన్దు వాశకత్తు అழித్తు ఉన్నై వైతిడామే =ఇతడు అసత్యమైన దైవం అని పల్కి మనస్సు తపించి, నీ గౌరవాన్ని పాడుచేసి, నోటితో నిన్ను నిందించకుండా ఉండేటట్లు, కొత్తు అలర్ పూ శునై తొడుత్తు క్కొణ్డు - గుత్తులు గుత్తులుగా వికసించే పూలు అనే బాణాలను వింటిలో సంధించి, కోవిన్దన్ ఎన్బదు ఓర్ పేర్ ఎழுది = గోవిందుడనే పేరును (మనస్సులో) ధరించి, విత్తకన్ = అద్భుతమైన లీలలను కలవాడు, వేజ్గడమ్ వాణన్ ఎన్నుమ్ = శ్రీవేంకటేశ్వరుడు అనే, విళక్కినిల్ = దీపంలో, పుక = చేరేటట్లు, ఎన్నై వితిక్కిற்றி = నన్ను నీవు చేయాలి. (నాకు భాగ్యాన్ని కల్గించాలి.)

వ్యా :- మూన్జావ్వాట్టు. (మత్త మిత్యాది) రజోగుణప్రచురమా యిరుక్కైయాలే అతుక్కు అనురూపమావ్బడి మదకరమాన పుష్పజ్గళై క్కొణ్డు. మదమత్తైయినుడైయ నన్దాన శెవ్విప్పూ, మురుక్కమ్బూ -ఇవற்றை క్కొణ్డు. తిరుత్తுழாయ్ పఱిక్కుమ్ కుడియిలే పిఱన్దవళిటే ఇప్పోతు ఇవనుక్కు ఇవై తేడుకిఱాళ్. (ముప్పోతుమ్ ఉన్నడి వణజ్గి) ఒరుపోతు తொழுకై తానుమ్ మికైయావ్బడియాన విషయత్తై ప్పற்றివైత్తిటే ఇవనై త్రిసన్ధియుమ్ ఆశ్రయిక్కిఱతు. "కాలై మాలై కమల మలరిట్టు నీర్-మాలై నణ్ణి త్తொழுతెழுమిన్" (తిరువాయ్-9-10-1), "కళ్ళవిழுమ్ మలరిట్టు నీరిఱైఞ్జుమిన్" (తిరువాయ్- 9-10-2), "విణ్డు వాడా మలరిట్టు నీరిఱైఞ్జుమిన్" (తిరువాయ్-9-10-3), "పూశిత్తుమ్ పోక్కినేన్ పోతు" (నాన్ముకన్ తిరు-63) ఎన్రు కాలక్షేపార్థమాకవుమ్, స్వయమ్భోగ్యమాకవుమ్ భగవత్కైజ్కర్యమ్ పణ్ణుమ్ కుడియిలే పిఱన్దవళ్ కీడేర్ ఇప్పడి ఇవనై ఆశ్రయిక్కిఱాళ్ ! (తత్తువ మిలియిత్యాది) ఉన్ స్వరూపమ్ అழியామే నోక్కిక్కొళ్ళ ప్పార్కిడాయ్.

ఇవనై ఆశ్రయిత్తాల్, పెఱువ తొరు ఫల మిల్లై ఎన్రు, "ఇవన్ పొయ్శొల్లి" ఎన్రు నెఞ్జు కొతిత్తు, అతుతాన్ నినైవుమాత్రమాకైయన్రిక్కే, వాయాలే అழித்తు ప్పలరు మఱియుమ్బడి ఉన్నై వైతిడామే. (కొత్తలరిత్యాది) "శరవర్షం వవర్ష హ" (రామా-యుద్ధ-

94-18) ఎన్రుకొణ్డు నూఱుమ్, పత్తుమ్, ఆయిరమాక ప్పెరుమాళ్ తిరుచ్చరజ్గళ్ తొడుత్తువిడుమాపోలే, నీయుమ్ కొత్తుక్కొత్తాన పుష్పజ్గళై త్తొడుత్తుక్కొణ్డు. ఎజ్గళుడైయ రక్షణత్తుక్కు ముడిశూడి యిరుక్కిఱవనుడైయ తిరునామత్తైయుమ్ నెఞ్జిలే ఎழுతిక్కొణ్డు.

(విత్తకన్ వేజ్గడవాణన్) పరమపదత్తిలే నిత్యసూరికళ్ ఓలక్కమ్ కొడుక్క ఇరుక్కక్కడవనన్, అవ్విరుప్పై విట్టు, "కానముమ్ వానరముమ్ వేడరుమ్" (నాన్ముకన్ తిరు-**47**) ఓలక్కమ్ కొడుక్క త్తిరుమలైయిలే వన్దు నిఱ్కిఱ విస్మయనీయన్. "మికు మతత్తేన్ విణ్డమలర్ కొణ్డు విఱల్ వేజ్గడవనైయే కణ్డు వణజ్గుమ్ కళిఱు" (మూన్ఱామ్ తిరు-**70**) ఎన్రుమ్, "వైప్పన్ మణివిళక్కా మామతియై మాలుక్కెన్రు ఎప్పొழுతుమ్ కై నీట్టుమ్ యానైయై" (నాన్ముకన్ తిరు-**46**) ఎన్రుమ్ తిరువిళక్కిడువనవుమ్, తిరువారాధనమ్ పణ్ణువనవుమ్ ఇవైయిఱే. "శూట్టు నన్ మాలైకళ్ తూయన వేన్ది విణ్ణోర్కళ్ నన్నీరాట్టి యన్దూపన్దరా నిఱ్కవే అజ్గు" (తిరువిరు-**21**) అతిఱ్కాట్టిల్ ఇతు భోగ్యమాయిఱే ఇజ్గు వన్దు అవన్ నిఱ్కిఱతు. (వేజ్గడవాణ నెన్నుమ్ విళక్కినిల్) పరమపదత్తిలే స్వరూపమ్ మైత్తుప్పోలే యిరుప్పతు; తిరుమలైయిలే వన్దు నిన్ద పిన్బాయిర్రు స్వరూపగుణజ్గళుక్కు ప్రకాశముణ్డాయ్‌త్తు. కున్రత్తిలిట్ట విళక్కాయ్‌త్తే. "వేడార్ తిరువేజ్గడమ్ మేయ విళక్కిఱే". (పెరి.తిరు-**4-7-5**) తిరుమలైయిలే పొరున్దినపిన్బిఱే ఉజ్జ్వలనాయ్‌త్తు.

అరు :- మూన్రామ్బాట్టు. (మత్త మిత్యాది) "మత్త మలర్"- మదమత్తమ్బూ. తాత్పర్యాన్తరమ్ (కాలైమాలై యిత్యాది). "తత్తువమ్" -ఉణ్మై. "విత్తకన్" -సమర్థన్. "తత్తువమ్" ఎన్రు- ఘటకరూపమాతల్, సత్యవాదిత్వమాతల్. నిత్యసూరికళ్ ఆరాధిక్కిఱత్తై విట్టు వరుకైక్కు హేతువెన్ ? ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (శూట్టు నన్మాలై ఇత్యాది).

మూడవ పాశురం –

అవతారిక– "నేను మనస్సులో తపించి, నిన్ను నిందించకుండా ఉండాలంటే, నీవు నన్ను వేంకటనాథునితో చేర్చాలి" అని మన్మథునితో గోదాదేవి అంటున్నది.

వ్యాఖ్యానమ్–

(**మత్త నన్నఱుమలర్ మురుక్కమలర్కొణ్డు**) కామదేవుడు రజోగుణాన్ని ఎక్కువగా కలిగినవాడు కావడం చేత, దానికి తగినట్లుగా కామాన్ని ప్రేరేపించే సువాసనను మిక్కిలిగా కలిగిన ఉమ్మెత్త పువ్వు, మరుక్కం పువ్వు మొదలైన పువ్వులతో –అని అర్థం. వరమసాత్వికమైన తులసిని కోసే వంశంలో పుట్టిన ఈమె

కదా, ఇప్పుడు ఇతనికి రజోగుణం మిక్కిలిగా ఉండే ఈ పువ్వులను వెదకి సమర్పిస్తున్నది.

(**ముప్పోదుమ్ ఉన్నడి వణంగి**) "ఒక్కసారి నమస్కరించడం కూడా ప్రాప్యాన్ని పొందడానికి ఆవశ్యకం కాదు" అని భావించే భగవంతుని ఆశ్రయించిన ఈమె కదా, ఉదయం, సాయంకాలం, మధ్యాహ్నం – అనే మూడు కాలాలలోనూ ఈ కాముని సాధనంగా ఆరాధిస్తున్నది. "కాలై మాలై కమల మలరిట్టు నీర్ మాలై నణ్ణి తొ**ళు**దెళుమెనో వినై కెడ" (తిరువాయ్ మొ**ళి**– 9 –10 – 1) (ఉదయం, సాయంకాలం తామర పూలను సమర్పించి, మీరు మీ పాపాలు నశించేటట్లుగా భగవానుని ఆరాధించి, ఉజ్జీవించండి), "కళ్ళ వి**ళు**మ్ మలరిట్టు నీర్ ఇఱైంజుమిన్" (తిరువాయ్ మొ**ళి**–9–10–2) (తేనె స్రవించే పూలను సమర్పించి, మీరు నమస్కరించండి), " విండు వాడా మలరిట్టు నీర్ ఇఱైంజుమిన్" (వాడని పువ్వులను మీరు సమర్పించి సేవించండి), " పూశిత్తుమ్ పోక్కినేన్ పోదు" (నాన్ముగన్ తిరువందాది – 63) (భగవంతుని పూజించి, నా కాలాన్ని గడిపాను) అనే విధంగా కాలక్షేపంగానూ, స్వయంప్రయోజనంగానూ భగవంతునకు కైంకర్యం చేసే కులంలో పుట్టిన ఈమె కదా, ఈ విధంగా సాధనానుష్ఠానాన్ని చేసి, ఈ కాముని ఆశ్రయిస్తున్నది.

(**తత్తువమ్ ఇలి ఎన్ను**) ఈ ప్రయోగంతో ప్రారంభం అవుతున్న రెండవ పాదంతో– "మంచివాడవు అని ఇంతవరకు పేరు పొందిన నీవు, చెడ్డవాడవు –అనే పేరు రాకుండా ఉండేటట్లు నీ పేరును కాపాడుకో "అని అంటున్నది.

(**తత్తువమ్ ఇలి ఎన్ను నెంజెరిందు**) "ఈ మన్మథుని ఆశ్రయించడం వల్ల ఈ ప్రయోజనం లభించలేదు" అనే కారణంచేత "ఇతడు అబద్ధాన్ని చెప్పేవాడు" అని మనస్సులో తపించి,

(**వాశగత్తళిత్తు ఉన్నై వైదిడామే**) మనసులో కలిగిన ఆ తాపం అనేది మనసులో నిలువకుండా, నోటి ద్వారా వ్యక్తమై, చాలామందికి తెలిసేటట్లుగానే నేను నిన్ను నిందించకుండా ఉండేటట్లు –అని అర్థం. " తరుమ మఱియా క్కుఱుంబనై––పొరుత్త మిలియనై" (నాచ్చియార్ తిరుమొ**ళి**– 14 –6) (ధర్మం

తెలియని దుష్టుడు, మాటలలో పొందిక లేనివాడు), " ఎలా ప్పొయ్ గళురైప్పానై" (వ్యర్థంగా అబద్ధాలను చెప్పేవాడు) (నాచ్చియార్ తిరుమొழி– 14– 3), " పెణ్ణిన్ వరుత్త మఱియాద పెరుమాన్" (ఆడవారి కష్టాలను తెలియని గొప్పవాడు) (నాచ్చియార్ తిరుమొழி– 13 –1) అని అతనిని భగవంతుని నిందించేటట్లే, నిన్ను కూడా నిందించే సమయం, సందర్భం ఏర్పడుతుంది సుమా! –అని కాముని భయపెడుతున్నది.

(కొత్తలర్ పూంగణై తొడుత్తు క్కొణ్డు)

"తతో రామో మహాతేజాః ధను రాదాయ వీర్యవాన్,

ప్రవిశ్య రాక్షసం సైన్యం శరవర్షం వవర్ష హ"

(శ్రీరామాయణం– యుద్ధకాండం– 94 –18)

(ఆ తరువాత, మహా తేజస్వి, గొప్ప వీర్య గుణాన్ని కలిగినవాడు అయిన శ్రీరాముడు ధనస్సును తీసుకొని, రాక్షస సైన్యంలోకి ప్రవేశించి, బాణ వర్షాన్ని కురిపించాడు) అనే విధంగా పది, నూరు, వేలు అనే సంఖ్యలో శ్రీరాముడు బాణాలను గుత్తులు గుత్తులుగా ధనస్సులో సంధించి విడిచేటట్లే, నీవు కూడా గుత్తులు, గుత్తులుగా నీ పూల బాణాలను సంధించి,

(**గోవిందన్ ఎన్బదోర్ పేర్ ఎழுది**) మమ్ములను రక్షించడం కోసమే గోవింద పట్టాభిషేకం చేసుకున్న నామాన్ని నీ మనసులో, లేక, నీ బాణాలలో పెట్టుకొని– అని అర్థం.

(**విత్తగన్ వేంగడవాణన్**) పరమపదంలో నిత్యసూరులకు దర్శనాన్ని అనుగ్రహిస్తూ ఉండే సామర్థ్యాన్ని కలిగినవాడు ఆ సన్నివేశాన్ని విడచిపెట్టి, " కానముమ్ వానరముమ్ వేడుముడై వేంగడమ్" (నాన్ముగన్ తిరువందాది– 47) (వానరాలు, వేటగాళ్లు సంచరించే అరణ్యప్రాంతమైన వేంకటాచలంలోకి వచ్చాడు) అని వన జంతువులకు, కోతులకు, వేటగాళ్లకు కూడా దర్శనాన్ని అనుగ్రహిస్తూ వేంకటాచలంలోకి వచ్చి నిలచి ఉండి, ఆశ్చర్యాన్ని కలిగించేవాడు అయ్యాడు. "మిగు మద త్తేన్ విండ మలర్ కొండు విఱల్ వేంగడవనైయే కండు వణంగుమ్ కళిఱు" (మూన్ఱామ్ తిరువందాది– 70) (తేనె సమృద్ధిగా శ్రమించే పువ్వులను

తీసుకొని, వేంకటాచలంలో వేంచేసి ఉండే భగవానుని దర్శించి, ఏనుగు నమస్కరిస్తున్నది) అని, " వైప్పన్ మణి విళక్కా మామదియై మాలుక్కేన్ఱు ఎప్పొழுదుమ్ కై నీట్టుమ్ యానైయై" (తిరుమల పై ఉండే స్వామికి మణిదీపంగా సమర్పిస్తాను- అని భావించి చంద్రుని పట్టుకోవడం కోసం ఎల్లప్పుడూ తన తొండాన్ని పైకి ఎత్తే ఏనుగును) (నాన్ముగన్ తిరువందాది -46) అని వన జంతువులు శ్రీ వేంకటేశ్వరునకు దీపాన్ని పెడుతున్నట్లు, తిరువారాధనం చేస్తున్నట్లు చెప్పబడిందికదా

"శూట్టు నన్మాలైకళ్ తూయన వేంది, విణ్ణోర్ కళ్ నన్నీ

రాట్టి అందూపమ్ తరా నిఱ్కవే అంగు" (తిరువిరుత్తమ్- 21)

(నిత్య సూరులు మంచి పూలమాలికలను గ్రహించి, భగవంతుని అలంకరించి, పరిశుద్ధమైన తీర్థంతో అభిషేకం చేసి, అందమైన ధూపాన్ని ఆ పరమపదంలో ఆ పరమపదనాథునకు సమర్పిస్తూ ఉండగా) అనే విధంగా అక్కడ పరమపదంలో నిత్య సూరులు తనకు పరమ విలక్షణంగా తిరువారాధనం చేస్తూ ఉండగా, దానికంటే కూడా దీనిని కోరి కదా ఇక్కడకు వచ్చి అతడు పొందికగా ఉన్నాడు.

(**వేంగడవాణన్ ఎన్నుమ్ విళక్కినిల్**) పరమపదంలో కాంతి తగ్గిపోయి ఉండే స్వరూప గుణాలు తిరుమలలోకి వచ్చి వెలసిన తరువాతనే ప్రకాశాన్ని పొందాయి- అని అంటున్నది. తిరుమలకు వచ్చిన తరువాత గుణసమూహం కొండపై పెట్టిన దీపం వలె అయినవి- అని తాత్పర్యం. "వేడార్ తిరువేంగడమ్ మేయ విళక్కే" (పెరియ తిరుమొழி- 4 - 7 - 5) (వేటగాళ్లు నిండుగా ఉండే శ్రీవేంకటాచలాన్ని ఆదరించిన దీపంవంటివాడా!) అని తిరుమలలో పొందికగా నిలచి ఉన్న తరువాతనే దీపం వలె ప్రకాశిస్తున్నాడు- అని తిరుమంగై ఆళ్వార్లు కూడా అన్నారు కదా.

(**విళక్కినిల్ పుగవెన్నై విదిక్కిற్றియే**) ఆ దీపంలో ప్రవేశించేటట్లుగా నన్ను నియమించాలి- అని అంటున్నది.

★★★★★

శువరిల్ పురాణ! నిన్ పేరెழுతి చ్చుఅవనత్కొడిక్కళు మ్దరజ్గజ్గళుమ్
కవరి ప్పిణాక్కళు జ్గరుప్పువిల్లు జ్గాట్టి త్తన్దేన్ కణ్డాయ్ కామతేవా !
అవరై ప్పిరాయ న్దొడజ్గి యెన్టు మాతరిత్తెழுన్ద వెన్ తడములైకళ్
తువరైప్పిరానుక్కే శజ్గఱ్పిత్తు త్తొழுతువైత్తే నొల్లై వితిక్కిற்றియే **4**

పురాణ = చిరకాలంగా (నాకు) ఉపకారం చేసేవాడా !, కామతేవా = కామదేవా, శువరిల్ =గోడపై, నిన్ పేర్ = నీ తిరునామాలను, ఎழுది= వ్రాసి, శుఱవమ్ నల్ కొడిక్కళుమ్ = చేపలనే మంచి ధ్వజాలను, తురజ్గజ్గళుమ్ = గుఱ్ఱాలను, శువరి పిణాక్కళుమ్ = చామరాలను వీచే స్త్రీలను, కరుమ్బు విల్లుమ్ = చెఱకు వింటిని, కాట్టి త్తన్దేన్ కణ్డాయ్ = నీకు తగినవిగా చేసి ఇచ్చాను, అవరై ప్పిరాయమ్ తొడజ్గి = చిన్న వయస్సునుండి, ఎన్టుమ్ ఆతరిత్తు = ఆ శ్రీకృష్ణునే ఎల్లప్పుడు ఆశపడి, ఎழுన్ద= వృద్ధి చెందిన, ఎన్ తడమ్ ములైకళ్ = నా పృథులాలైన స్తనాలను, తువరై ప్పిరానుక్కే= ద్వారకానాథునకే (శ్రీకృష్ణునకే), శఙ్కఱ్పిత్తు = అనుభవించదగినవి అని సంకల్పించి, తొழுదువైత్తేన్ = నమస్కరించాను, (ఈ మనోరథాన్ని), ఒల్లై వితిక్కిற்றియే =నీవు శీఘ్రంగా పూర్తిచేయాలి.

వ్యా :- నాలామ్పాట్టు. (శువరిలిత్యాది) తన్ త్వరైయాలే ఒన్టై చ్చెయ్‌కిఱాళిత్తనైపోక్కి, కృష్ణనై స్మరిత్తవాఱే ఇవనై మఱక్కక్కూడుమే; అతుక్కాక అవన్ పెయరై ఒరు భిత్తియిలే ఎழுతి వైక్కుమాయ్‌త్తు, "ఎழுతి వాశిత్తుమ్ కేట్టుమ్ వణజ్గి" (నాన్ముకన్ తిరు-63) ఎన్గిఱతెల్లామ్ ఇవన్ విషయత్తిలేయాయిత్తు ఇవళుక్కు. (పురాణ) పழైయతాక ప్పిరిన్దారై చ్చేర్‌త్తు ప్పోరుమవనన్టో నీ. (శుఱవనత్కొడిక్కళుమ్) గరుడధ్వజనోడే వాసనైపణ్ణి ప్పోరుమతు తవిర్‌న్దు, మకరధ్వజనై నినైక్కుమ్పడియాయ్ వన్దు విழுన్దతు. "శుఱవమ్" ఎన్టు- ఒరు మత్స్యవిశేషమ్. (తురజ్గజ్గళుమ్) కృష్ణనుడైయ తేర్ పూణ్డ పురవికళై నినైత్తిరుక్కుమతు తవిర్‌న్దు, ఇవనుడైయ కుతిరైకళై నినైత్తిరుక్కిఱాళ్.

(కవరి ప్పిణాక్కళుమ్) విమలాదికళై స్మరిక్కుమతు తవిర్‌న్దు ఇవనుక్కు చ్చామర మిడుకిఱ స్త్రీకళైయాయ్‌త్తు నినైక్కిఱతు. (కరుప్పు విల్లుమ్) "శార్‌జ్గ మెన్నుమ్ విల్లాణ్డాన్" (పల్లాణ్డు-12) ఎన్నుమతు తవిర్‌న్దు కరుప్పువిల్లైయాయ్‌త్తు నినైక్కిఱతు. "పిణా" ఎన్టు- పెణ్ పేర్. (కాట్టి త్తన్దేన్ కణ్డాయ్) ఇవళ్, తన్నెఞ్జిలే పడిన్దవற்றై నమక్కఱివిత్తాళ్ ఎన్టు నీ బుద్ధిపణ్ణియిరుకిడాయ్. వాహనాదికళ్ సమారాధనకాలత్తిలే కణ్డరుళప్పణ్ణుమ్ వాసనైయాలే ఇఝ్గుమ్ శెయ్‌కిఱాళ్. సవిభూతికళా యిరుక్కుమవనై ఉపాసిత్తు ప్పోన్దవాసనై. (కామతేవా) అభిమతవిషయత్తై ప్పెఱుకైక్కు, వయిற்றిలే పిఱన్ద ఉన్ కాలిలే విழுమ్పడియన్టో ఎన్ దశై.

(అవరై ప్పిరాయ న్దొడజ్గి) “బాల్యాత్ప్రభృతి సుస్నిగ్ధః” (రామా-బాల-18-27) ఎన్ఱు- పరువమ్ నిరమ్బాతవళవే తొడజ్గి. (ఎన్ఱు మాతరిత్తెழுన్ద ఎన్ తడములైకళ్) ఎన్ఱుముక్క అవనై ఆదరిత్తు, అవ్వాదరమే ఎరువాక వళర్న్దు, భోక్తావాల్ ఉణ్ణటుక్క వొణ్ణాతపడి యిరుక్కిఱ ములైకళై.

(తువరైప్పిరానుక్కే శజ్కల్పిత్తు)- ”పతినాఱాయిరమ్“ (నాచ్చి. తిరు. 7-9) పెణ్గళుక్కుమ్ మున్నోట్టు క్కొడుత్తవన్ వేణుమాయ్త్తు ఇవర్గళుక్కు అడల్ కొడుక్కైక్కు. (తొழுతువైత్తేన్) అవనుక్కెన్ఱు సజ్కల్పిత్తాల్, పిన్నై అవన్ గుణజ్గళోపాతి ఉపాస్యమా మిత్తనైయితే. (ఒల్లై వితిక్కిఱ్గ్రియే) ఎన్నార్గ్రామై ఇరున్దపడి కణ్డాయే! ఇని, ఇమ్ములైకళిన్ శెవ్వి అழிవతఱ్కుమున్బే శేర్క్కవల్లైయే.

అరు :- నాలామ్బాట్టు. (శువరిలిత్యాది). ఉపాస్యవిషయమ్ నెజ్జిలేయిరాతో? కామన్ పేరై ఎழுతివేణ్డువానెన్? ఎన్నిల్, (తన్ త్వరై యిత్యాది). వాహనాదికళై చ్చొల్లుకిఱతు- భగవద్విషయత్తైప్పోలే సమారాధనోపకరణమాకవాతల్; సవిభూతికనాకవాతల్, ఇవర్గ్రై అరుళిచ్చెయ్కిఱార్ (వాహనాదికళిత్యాది వాక్యద్వయత్తాలే) “పురాణమ్”- పழைమై. “తురజ్గమ్” -కుతిరై. “పిణా” -పెణ్.

“అవరై” -వితై. “పిరాయమ్” - పరువమ్. (అవరై ప్పిరాయమ్) అవరై వితైప్పరువన్దొడజ్గి. “పిరాయన్దొడజ్గి- అవరై- ఎన్ఱుమ్- ఆతరిత్తు” ఎన్ఱు అన్వయిత్తు అరుళిచ్చెయ్కిఱార్ (బాల్యాత్ప్రభృతీత్యాది). మున్నోట్టు క్కొడుక్కై- మున్ది సంశ్లేషిక్కై. ఆడల్- అనుభవమ్, “తువరై” -ద్వారకై., ‘తొழுతువైత్తేన్’ -ములైయై త్తొழுతేన్. ములైయై త్తొழுలామో ? ఎన్న అరుళిచ్చెయ్కిఱార్ (అవనుక్కెన్టిత్యాది).

నాల్గవ పాశురం –

అవతారిక– ఇందులో గోదాదేవి తన విరహార్తిలోని అతిశయాన్ని ప్రకటిస్తున్నది.

వ్యాఖ్యానమ్– (**శువరిల్ పురాణ! నిన్ పేర్ ఎழுది**)

(**పురాణ!**) “విడిపోయిన వారిని మళ్లీ తిరిగి కలిపేవాడవు” అని చాలా కాలం నుండి ప్రసిద్ధిని పొందినవాడా!

(**శువరిల్ నిన్ పేర్ ఎழுది**) గోడపై నీ పేరును రాసి– అని అర్థం. తనకు ఉండే ప్రాప్య త్వరచేత కాముని ఆశ్రయిస్తున్నది., తప్ప, శ్రీకృష్ణుని భావించగానే ఇతనిని మరచి పోయే స్వభావాన్ని కలిగినది కదా. ఆ విధంగా మరచిపోకుండా ఉండడం కోసం ఒక గోడపై కాముని పేరును రాసి పెట్టుకుంటున్నది. “ఎழுది

వాశిత్తుమ్ వణంగి వళ్లిపట్టుమ్ పూశిత్తుమ్ పోక్కినేన్ పోదు" (నాన్ముగన్ తిరువందాది– 63) (భగవంతుని నామాలను వ్రాసి, చదివి, ఆ స్వామిని నమస్కరించి, ఆశ్రయించి, పూజించి నా కాలాన్ని గడిపాను) అని భగవంతుని విషయంలో కాలక్షేపం చేయడానికి తగిన పనులను అన్నిటినీ ఈ కాముని విషయంలో ఈమె చేసేటట్లుగా అయినది.

(**శుఱవ నఱ్కొడిక్కళుమ్**) మకరం అనబడే సొఱచేప ఆకారాన్ని గుర్తుగా కలిగిన ధ్వజాన్ని కలిగినవాడు కనుక, మకరధ్వజాలను ఇతనికి ఈమె మనసుతో సమర్పిస్తున్నది. గరుడధ్వజునితో అలవాటు పడి ఉండడం మానివేసి, మకరధ్వజునే సదా భావించేటట్లుగా అయినది, ఈమె స్థితి. "శుఱవమ్" అనే పదం సొఱచేపను నిర్దేశిస్తుంది.

(**తురంగంగళుమ్**) విడిపోయినవారిని కలపడానికి తగినట్లుగా నీవు సంచరించడానికి వీలుగా నీకు గుర్రాలను నా మనస్సుతోనే సమర్పిస్తున్నాను. శ్రీకృష్ణుని రథంలో కట్టబడిన గుర్రాలను భావించవలసిన ఈమె, మన్మథుని గుర్రాలను భావించే టట్లు అయినది.

(**కవరి ప్పిణాక్కళుమ్**) "చామరాలను వీచే కన్యలను నీకు మనస్సుతో సమర్పిస్తున్నాను" అని అంటున్నది. "పిణా" అనే పదం కన్యలను నిర్దేశిస్తుంది. భగవంతునకు చామరాలను వీచే విమల మొదలైన కన్యలను భావించే ఈమె, వారిని వదిలిపెట్టి, కామునకు చామరాలను వీచే స్త్రీలను భావించేటట్లుగా అయినది.

(**కరుప్పు విల్లుమ్**) "నీకు విల్లుగా ఉండే చెరకును నా మనస్సుతో సమర్పిస్తున్నాను "అని అంటున్నది. " శార్ జ్గమెన్నుమ్ విల్లాండాన్ తన్నై" (తిరుప్పల్లాండు –12) (శార్ జ్గమ్ అనే విల్లును పాలించేవాడు, అంటే ధరించేవాడు) తిరుప్పల్లాండు–12) అని శార్ జ్గాన్ని సేవించడాన్ని మానివేసి, కాముని చెరకు విల్లును భావించేటట్లుగా అయినది.

(**కాట్టి త్తందేన్ కండాయ్**) "ఈమె తన మనసులో నాకు సమర్పించాలి – అని భావించినవాటిని నాకు తెలియజేసింది అని నీవు భావించు" అని అంటున్నది. భగవంతునకు తిరువారాధనను సమర్పించే సమయంలో, వాహనం, ధ్వజం, చామరం మొదలైన ఉపకరణాలను సమర్పించే అలవాటు చేత, ఈమె కూడా వాటిని ఇక్కడ మన్మథునకు సమర్పిస్తున్నది. వాహనం మొదలైన పరికరాలతో

(సంపదతో) కూడి ఉండే భగవంతునకు తిరువారాధనం చేసే అలవాటు చేత, పరికరాలతో కూడిన కామునకు ఆరాధన చేస్తున్నది– అని కూడా భావించవచ్చు.

(**కామదేవా!**) నేను కోరే శ్రీకృష్ణుని పొందడానికి కామునకు తండ్రి అయిన ఆ భగవంతుని కుమారుడవు కనుక, నాకు కుమారుడవు అయిన ఈ కాలిలో పడేటట్లుగా కదా, నా స్థితి అయినది – అని అంటున్నది.

(**అవరై ప్పిరాయమ్ తొడంగి**)

"బాల్యాత్ ప్రభృతి సుస్నిగ్ధో లక్ష్మణో లక్ష్మివర్ధనః,

రామస్య లోకరామస్య భ్రాతుః జేష్టస్య నిత్యశః"

(రామాయణం –బాలకాండం –18 –27)

(భక్తి అనే గొప్ప సంపద నిండుగా ఉండేవాడైన లక్ష్మణుడు అన్ని లోకాలను ఆనందింప చేసేవాడు, తనకు అన్న అయిన శ్రీరాముని విషయంలో చిన్నతనంనుండి ఎల్లప్పుడూ చాలా ప్రీతిని కలిగి ఉన్నాడు) అనే విధంగా, చిన్న వయస్సు నుండి ఆరంభించి, శ్రీరాముని విషయంలో ప్రీతిని కలిగిన లక్ష్మణుని వలె, పరువం నిండడానికి ముందే ఆ భగవంతుని సంశ్లేషించాలని గోదాదేవి ఆశపడినది.

(**ఎన్నుమ్ ఆదరిత్తెழுన్ద ఎన్ తడ ములైగళ్**) ఎల్లప్పుడూ ఆ భగవంతుని విషయంలో ప్రేమను కలిగి ఉండి, ఆ ప్రేమే ఎరువుగా వృద్ధి చెంది, దానిని అనుభవించటానికి తగినవాడైన అతనివల్ల కూడా అనుభవించి ముగించడానికి సాధ్యం కాని విధంగా వృద్ధి చెందిన ఈ నా స్తనతటాలను,

(**తువరై ప్పిరానుక్కే శంగర్పిత్తు**) " పదినాఱాయిరవర్ దేవిమార్" (నాచ్చియార్ తిరుమొழி– 7 –9) (పదహారు వేలమంది పత్నులు) అని చెప్పినట్లుగా పదహారు వేల మంది కన్యలను అనుభవించడంలో కుతూహలపడే ఆ స్వామియే ఈ స్తనతటాలను అనుభవించడానికి తగినవాడు అయ్యాడు.

(**తొழுదు వైత్తేన్**) "ఈ పృథుల స్తనతటాలను సమర్పించాను. ఆ స్వామి కోసమే", అని సంకల్పించి నిర్ణయించుకున్న తరువాత, అతని గుణాల వలె, ఇవి కూడా ఉపాసించదగినవి అయినవి కదా. అందుచేత వాటిని సేవించడంలో కొరత లేదు.(**ఒల్లై విదిక్కిఱ్ఱియే**) నా ఆర్తి ఉండే రీతిని గమనించావా? ఇక ఈ స్తనాలు వాడి పోవడానికి ముందే, అతనితో నన్ను చేర్చు – అని గోదాదేవి అంటున్నది.

★★★★★

వానిడై వాழு మవ్వానవర్క్కు మఱైయవర్ వేళ్వియిల్ వకుత్త అవి
కానిడై త్తిరివతోర్ నరి పుకున్దు కడప్పతుమ్ మోప్పతుమ్ శెయ్వతొప్ప
ఊనిడై యాழி శజ్గుత్తమఱ్కెన్ఱు ఉన్నిత్తెழுన్ద ఎన్ తడములైకళ్
మానిడవర్క్కెన్ఱు పేచ్చు ప్పడిల్ వాழకిల్లేన్ కణ్డాయ్ మన్మతనే! **5**

మన్మతనే = మన్మథా!, వానిడై = స్వర్గలోకంలో, వాழும் =నివసించే, అ వానవర్క్కు = విలక్షణులైన దేవతలకు అని, మఱైయవర్ = బ్రాహ్మణులు, వేళ్వియిల్= యాగంలో, వకుత్త అవి = సమర్పించిన హవిస్సును, కానిడై తిరివతు ఓర్ నరి పుకున్దు= అరణ్యంలో తిరిగే ఒక నక్క (యాగశాలకు) వచ్చి ప్రవేశించి, కడప్పతుమ్ మోప్పతుమ్ శెయ్వతు ఒప్ప = దాటడం, వాసన చూడడం, పాడుచేయడంవలె, ఊనిడై = (తన) తిరుమేనిలో, ఆழி శజ్గు = సుదర్శనాన్ని, పాంచజన్యాన్ని అలంకరించుకొన్న, ఉత్తమఱ్కు ఎన్ఱు = పురుషోత్తమునికోసం అని, ఉన్నిత్తు ఎழுన్ద = ఆదరంతో వృద్ధిచెందిన, ఎన్ తడమ్ ములైకళ్ = నా బలిసిన స్తనాలు, మానిడవర్క్కు ఎన్ఱు పేచ్చు పడిల్ = ఆ పురుషోత్తమునకు తప్ప, ఇంకొక మానవునకు తగినవి అనే మాట వినబడితే, వాழకిల్లేన్ = నేను ప్రాణధారణ చేయలేను (కణ్డాయ్ =సంబోధనను తెలిపే పదం ఇది.)

వ్యా:- అఞ్జామ్పాట్టు. (వానిత్యాది) భోగభూమియిలే [1]వాழక్కడవరాయ్ విలక్షణజన్మాక్కళాయిరుక్కిఱ దేవర్కళుక్కు. "దేవాన్ భావయతానేన తే దేవా భావయన్తు వః, పరస్పరం భావయన్త శ్శ్రేయః పర మవాప్స్యథ" (గీత-3-10,11) ఎన్గిఱపడియే - ఇజ్గుళ్ళ బ్రాహ్మణర్ దేవర్కళై ఉపాసిక్కక్కడవర్కళాకవుమ్, అవర్కళ్ ఇవర్కళుడైయ అపేక్షితసంవిధానమ్ పణ్ణక్కడవర్కళాకవుమ్, ~~ఈశ్వరన్~~ అడియిలే పార్త్తువైత్త తొరు పార్సై యుణ్డిఱే. ఆకైయాలే బ్రాహ్మణర్ తన్దాముడైయ యాగజ్గళిలే యుణ్డాక్కిన హవిస్సై, మనుష్యసఞ్చార మిల్లాత కాట్టిలే సఞ్చరిప్పతొరు క్షుద్రపదార్థజ్గళ్, అవర్కళుక్కు అతు భోగ్య మాకాతపడి దూషిక్కుమాపోలే.

(ఊనిడై యిత్యాది) వెఱు మ్బుఱత్తిలే ఆలత్తివழிక్కవేణ్డుమ్పడి యిరుక్కిఱ అழకియ తిరుమేనియిలే తిరువాழிయైయుమ్, శ్రీపాఞ్చజన్యత్తైయుమ్ ధరిత్తిరుప్పాను మాయ్, అవ్వழకుతన్నై "ప్పిఱర్క్కు" ఎన్నిరుక్కైయాలే ఉత్తమనా యిరుక్కిఱవనుక్కు- ఎన్ఱు అనుసన్దిత్తు, అవ్వనుసన్దానమే నీరాక వళర్న్ద ఎన్ములైకళ్, నాను మఱియాతిరుక్క, అవను మఱియాతిరుక్క "మనుష్యమాత్రమాయిరుప్పార్క్కు" ఎన్ఱు నాట్టిలే ఇజ్గనే ఒరు శబ్దమ్ పరిమాఱుమాకిల్. ఎనక్కు సత్తై యిల్లై కిడాయ్ ఎన్గిఱాళ్. పిఱర్క్కాయిరుక్కు మిరుప్పు సత్తయా బాధకమా యిరున్దపడి. "రావణన్ మాయాశిరస్సై క్కాట్టినపోతు, ఇతరస్త్రీకళోపాతి ధరిత్తిరున్దతుక్కు క్కరుత్తెన్ ?" ఎన్ఱు జీయరై క్కేట్క; "ఇవళుడైయ

సత్తైక్కు హేతు- పెరుమాళ్ సత్తైయాయ్త్తు; అతుక్కు దైవ మఱ్ఱియ ఒరు కుఱై యిల్లామైయాలే ధరిత్తిరున్దాళ్. ఇవళ్ సత్తైక్కు హేతు- ప్రతిపత్త్యప్రతికళల్ల, అత్తలైయిల్ సత్తైయాయ్త్తు" ఎన్నరుళిచ్చెయ్వర్. (మన్మతనే) వయిఱ్ఱిలే పిఱన్ద ఉన్ కాలిలే విழవేణ్డుమ్బడియన్ఱో ఎన్నాఱ్ఱామై.

అరు :- అఙ్జామ్బాట్టు. (వానిత్యాది) సర్వేశ్వరనై విట్టు దేవతాన్తరఙ్గళై ఇవర్కళ్ ఆరాధిప్పానెన్ ? ఎన్న అరుళిచ్చెయ్కిఱార్ (దేవాన్ భావయతేత్యాది). (సత్తయా బాధకమ్) ఎన్దతు- అజ్ఞాతదశైయిలుమ్ బాధకమెన్దపడియాయ్, తత్ప్రతికోటిత్వేన భగవద్విషయమ్ అజ్ఞాతదశైయిలుమ్ సత్తయా ధారక మెన్ఱు వివక్షిత్తు, ఇతుక్కు సంవాదమాక ఓర్రైతిహ్య మరుళిచ్చెయ్కిఱార్ (రావణనిత్యాది) (ప్రతిపత్త్యప్రతిపత్తి) ఉణ్డు ఇల్లై ఎన్గిఱ వచనమాత్ర మెన్దపడి.

ఐదవ పాశురం –

అవతారిక – "నన్ను భగవంతునకు కాకుండా, ఇంకొకరికి ఇచ్చి వివాహం చేస్తారు" అనే ఒక మాట లోకంలో ప్రవర్తించినా గాని, నేను ప్రాణాలతో నిలిచి ఉండలేను –అని అంటున్నది.

వ్యాఖ్యానమ్–

(**వానిడై వాழ మవ్వానవర్క్కు**) భోగభూమి అయిన స్వర్గంలో నివసించేవారై, గొప్ప జన్మను కలవారైన దేవతలకు,

(మఱైయవర్ వేళ్వియిల్ వగుత్త అవి కానిడై త్తిరివదోర్ నరి పుగుందు కడప్పదుమ్ మోప్పదుమ్ శెయ్ వదొప్ప)

"సహ యజ్ఞాః ప్రజాః సృష్ట్వా పురోవాచ ప్రజాపతిః,
అనేన ప్రసవిష్యధ్వ మేషవో ఽ స్త్విష్టకామధుక్,
దేవాన్ భావయతానేన తే దేవా భావవంతు వః,

పరస్పరం భావయంతః శ్రేయః పర మవాప్స్యథ,"(భగవద్గీత –3– 10–11)

(సృష్టికాలంలో సర్వేశ్వరుడు యజ్ఞాలతో పాటుగా ప్రజలను అంటే, జీవరాశులను సృష్టించి, ఈ విధంగా చెప్పాడు. " మీరు యజ్ఞాల ద్వారా వృద్ధిని పొందండి. ఇవి మీకు ఇష్టకామాలను ఇస్తాయి. యజ్ఞాలతో దేవతలను ఆరాధించండి. ఆ దేవతలు మిమ్ములను వృద్ధి చేయాలి. ఈ విధంగా ఒకరికి ఒకరు తృప్తి పరచుకుంటూ, గొప్ప హితాన్ని మీరు పొందండి) అనే విధంగా కర్మభూమి అయిన ఈ లోకంలో ఉండే బ్రాహ్మణులు దేవతలను యాగాలను చేసి ఆరాధించాలి– అని, ఆ దేవతలు వీరికి వర్షం మొదలైనవానిని కురిపించి కోరికలను అనుగ్రహించాలి) అనే సర్వేశ్వరుడు సృష్టి కాలంలోనే సంకల్పించాడు కదా. దానిని అనుసరించి బ్రాహ్మణులు తాము చేసే యాగాలలో దేవతలకు సిద్ధం చేసి పెట్టే హవిస్సును మానవులు సంచరించని అరణ్యంలో తిరిగే ఒక నక్క యాగశాలలోకి ప్రవేశించి ఆ హవిస్సును తనకోసం గ్రహించడం, వాసన చూడడం చేస్తే, అది దేవతలకు ఉపయోగించదగనిదిగా పాడైపోయేటట్లుగా– అని అర్థం

(ఊనిడై ఆழி శంగు ఉత్తమర్క్కు) ఏ విధమైన ఆభరణాన్ని ధరించకుండానే, కేవలం రిక్త హస్తంగానే ఉన్నప్పటికీ దృష్టిదోషం తగులకుండా ఉండేటట్లు హారతి ఇవ్వవలసిన అందమైన తిరుమేనిలో శ్రీసుదర్శనాన్ని, శ్రీపాంచజన్యాన్ని ధరించి ఉండేవాడై, దానివల్ల ఏర్పడిన గొప్ప అందాన్ని తన దాసులకే అనుగ్రహించి, వారి అధీనం చేసేవాడు అయినందున ఉత్తముడై ఉండేవానికి,

(ఉన్నిత్తెழுన్దఎన్ తడములైగళ్) "ఆ స్వామి కోసమే "అని అనుసంధించి, ఆ అనుసంధానం అనే నీటితో బాగా వృద్ధి చెందిన ఈ స్తనాలను,

(మానిడవర్క్కెన్ఱు పేచ్చుప్పడిల్ వాழகిల్లేన్ కణ్డాయ్) నాకు తెలియకుండా, అతనికి కూడా తెలియకుండా ఒక సామాన్య మానవులకు వీటిని స్వాధీనం చేయాలి– అని లోకంలో ఒక మాట ఏర్పడి, అది నా చెవిలో పడినట్లయితే, నేను జీవించలేను సుమా!– అని అంటున్నది.

"ఉనక్కే నామ్ ఆట్చెయ్ వోమ్" (తిరుప్పావై – 29) (నీకే మేము సేవ చేస్తాము) అనే విషయాన్ని కలిగిన ఈమెకు, ఇతరుల కోసం అయి ఉండే స్థితిని గూర్చిన మాట ఈమె చెవిలో పడకపోయినా, ఆ వార్త ఏర్పడిన మాత్రంలోనే ఈమెకు ప్రాణహానిని కలిగించేదిగాకదా అది ఉన్నది. "రావణుడు సీతాదేవి దగ్గర శ్రీరాముని శిరస్సువంటి మాయా శిరస్సును చూపించినప్పుడు, సీతాదేవి లోకంలో ఉండే సామాన్య స్త్రీల వలె రోదించింది తప్ప, ప్రాణాలను విడిచిపెట్టలేదే! ఇది సీతాదేవి యొక్క ప్రేమకు తగివున్నదా? " అని నంబిళ్ళై నంజీయర్ ను ప్రశ్నించగా, " సీతాదేవి ప్రాణాలతో బతికి ఉండడం అనేది శ్రీరాముని విషయంలో ఆమెకు ప్రేమ లేకపోవడం వల్ల కాదు. శ్రీరాముడు నిజానికి బతికి ఉన్నందు వల్లనే ఆమె కూడా బతికి ఉన్నది. శ్రీరాముని సత్తకు దైవానికి తెలిసేటట్లుగా ఏ విధమైన హాని లేనందు వల్ల, సీత కూడా ప్రాణాలను ధరించి ఉన్నది. ఈ సీతాదేవి సత్తకు శ్రీరాముడు ప్రాణాలతో ఉన్నాడు– అనే భావన, ఈమె బ్రతికి లేకపోవడానికి ఆ స్థితి లేకపోవడం కారణాలు కావు. శ్రీరాముని సత్తయే ఈమె సత్తకు కారణం" అని నంజీయర్ సమాధానాన్ని అనుగ్రహించారు. ఈ విధంగానే "గోదాదేవిని భగవానునకు కాకుండా, ఇతరులకు ఇవ్వాలి" అనే మాట లోకంలో ఏర్పడినా, అది గోదాదేవి సత్తకు హాని కలిగించేదిగా ఉన్నది.

(మన్మదనే!) నా కడుపున పుట్టిన నీ కాలిలో పడేటట్లుగా కదా, నా ఆర్తి ఉన్నది.

★★★★★

ఉరువుడైయారిళైయార్కళ్ నల్లార్ ఓత్తువల్లార్కళై క్కొణ్డు వైకల్
తెరువిడై ఎతిర్కొణ్డు పఙ్గునినాళ్ తిరున్దవే నోఱ్కిన్ఱేన్ కామతేవా !
కరువుడై ముకిల్వణ్ణన్ కాయావణ్ణన్ కరువిళైపోల్ వణ్ణన్ కమలవణ్ణ
త్తిరువుడై ముకత్తినిఱ్ఱిరుక్కణ్గళాల్ తిరున్దవే నోక్కెనక్కరుళ్ కణ్డాయ్. 6

కామతేవా = కామదేవా !, ఉరు ఉడైయార్ = అందమైన రూపాన్ని కలవారు, ఇళైయవర్కళ్ = యౌవనమనే పరువాన్ని కలవారు, నల్లార్ = కామతంత్రంలో చెప్పిన ఆచారాలను కలవారు, ఓత్తు వల్లార్కళై కొణ్డు = కామసూత్రంలో సామర్థ్యాన్ని కల వారైన వారిని పురస్కరించుకొని, వైకల్ = ప్రతిదినం, తెరువిడై = నీవు వచ్చే దారిలో, ఎదిర్ కొణ్డు = ఎదురు వచ్చి, పఙ్గుని నాళ్ = పంగునిమాసంలోని మహోత్సవంలో, తిరున్దవే నోఱ్కిన్ఱేన్ = చక్కని జ్ఞానంతో నిన్ను ఉద్దేశించి నోము నోస్తున్నాను, కరు ఉడై ముకిల్ వణ్ణన్ = నీటిని గర్భంలో కల్గిన మేఘంయొక్క నల్లనివర్ణంవంటి వర్ణాన్ని కలవాడు, కాయావణ్ణన్ = అతిసీసుమవర్ణుడు, కరువిళైపోల్ వణ్ణన్ = కాక్కణమ్ పూవువలె ప్రకాశాన్ని కలవాడైన శ్రీకృష్ణుడు, కమల వణ్ణమ్ తిరు ఉడై ముకత్తినిల్ తిరు కణ్ కళాల్ = ఎఱ్ఱ తామరపూవువర్ణంవంటి కాంతిని కల ముఖంలోని నేత్రాలతో, ఎనక్కు = నావిషయంలో, తిరున్దవే నోక్క = విశేషకటాక్షాన్ని చేసేటట్లు, అరుళ్ = నీవు అనుగ్రహించాలి.

అవ :- ఆఱామ్పాట్టు. "మచ్చిత్తా మద్గతప్రాణాః బోధయన్తః పరస్పరమ్" (గీత-10-9) ఎన్గిఱపడియే- సత్త్వనిష్ఠర్ భగవద్గుణానుభవమ్ పణ్ణి బోధయన్తః పరస్పరమ్ పణ్ణుకైక్కు సాత్త్వికరై క్కూడక్కొణ్డు ఇఴియుమాపోలే, రజోగుణప్రచురనానవనై ఆశ్రయిక్కైక్కు అతిలే దేశికరై క్కొణ్డు ఇఴికిఱాళ్.

వ్యా :- (ఉరువుడైయా రిత్యాది) వడివుడైయరాయ్, యువాక్కళాయ్, వృత్తవాన్ కళాయ్, కామసూత్రమ్ కణ్ణఴివఱ కైవన్దిరుప్పారాయిరుక్కిఱవర్కళై మున్నాక క్కొణ్డు. (వైకల్ తెరువిడై యెతిర్ కొణ్డు) నాళ్తోఱుమ్ అవన్ వరుకిఱ వఴియిలే ఎతిర్కొణ్డు. (పఙ్గునినాళ్) పెరియ తిరునాళిలే కలఙ్గాతే తెళిన్దిరున్దు, ఉన్నై ఆశ్రయిక్కుమ్పడియన్ఱో ఎనక్కుణ్డాన త్వరై.

శెయ్యవేణ్డువతెన్? ఎన్నిల్; (కరువుడై ముకిల్ వణ్ణన్) నీర్ కొణ్డెఴున్ద కాళమేఘమ్పోలే యిరుక్కిఱ వడివై యుడైయవన్. ఎల్లామ్ పట్టుమ్ పెఱవేణ్డుమ్పడియన్ఱో అవన్ వడివు పడైత్తపడి. (కాయా వణ్ణన్) నెఞ్జిలే ఇరుళ్ పడుకైక్కు. (కరువిళైపోల్ వణ్ణన్) కణ్డార్ కణ్ణుక్కు నెయ్త్తిరుక్కైక్కు. (కమలవణ్ణ త్తిరువుడైయిత్యాది) కమలత్తినుడైయ నిఱమ్పోలే యిరుక్కిఱ కాన్తియైయుడైత్తాన తిరుముకత్తిలుణ్డాన తిరుక్కణ్గళాలే, శోలై

ప్పార్ప్పారైప్పోలే పార్క్కైయన్తిక్కే, అవన్ విశేషకటాక్షమ్ పణ్ణుమ్పడియాక అరుళ్కిడాయ్. నమ్మాగ్ర్గ్రాఫ్నై క్కాక నోక్కినానాకైయన్తిక్కే. తన్ అగ్ర్గ్రాఫ్నై తీరుమ్పడి నోక్కినానామ్పడియాక ప్పణ్ణికిడాయ్.

అరు:- అజామ్పాట్టు. (ఉరువుడైయారిత్యాది) "ఉరు" -అழகుమ్; ఉడమ్బుమ్. "ఒత్తు"- వాత్స్యాయనశాస్త్రమ్. "వైకల్" -కాలమ్. "కరువిళై"- కాక్కణమ్. (వృత్తవాన్గళ్)- కామతన్త్రత్తిల్ శొన్న ఆచారఙ్గళై యుడైయార్. ఇరుళ్పడుకై- మైయుణ్డాకై. నెయ్త్తిరుక్కై- కుళిర్న్దిరుక్కై శోలైప్పార్క్కై -సముదాయేన ప్పార్క్కై. అప్పడియన్తియే తనిత్తనియే ఉగ్ర్గ్రుప్పార్క్కుమాపోలే, అవన్ ఎన్ అవయవఙ్గళ్ తోఱుమ్ తనిత్తనియే ఉగ్ర్గ్రు ప్పార్క్కుమ్పడి నీ అరుళవేణు మెన్తపడి.

ఆరవ పాశురం–

అవతారిక–

> **"మచ్చితాః మద్గతప్రాణాః బోధయంతః పరస్పరమ్,**
> **కథయంతశ్చ మామ్ నిత్యం తుష్యంతి రమంతి చ"(భగవద్గీత – 10–9)**

(నాలో మనసును నిలుపుకున్నవారుగాను, నన్ను ఆశ్రయించి నిలచి ఉండే ప్రాణాలను కలిగినవారుగాను, నా గుణాలను గూర్చి ఒకరికి ఒకరు తెలుపుకుంటూ, నా లీలలను చెప్పుకుంటూ ఉండేవారుగాను, నా గురించి ఒకరికొకరు చెబుతూ, వింటూ ఆనందిస్తారు) అనే విధంగా సాత్వికులు భగవంతుని గుణాలను అనుభవిస్తూ, ఒకరికి ఒకరు చెప్పుకొని ప్రాణాలను ధరించడం కోసం మిగిలిన సాత్వికులను కలుపుకొని భగవద్విషయంలో ప్రవేశించేటట్లే, రజోగుణం మిక్కిలిగా కలిగిన మన్మథుని ఆశ్రయించటానికి కామశాస్త్రంలో సమర్థులైన వారిని కలుపుకొని నోము నోచడంలో గోదాదేవి ప్రవేశిస్తున్నది.

వ్యాఖ్యానం–

(ఉరువుడైయార్ ఇళైయార్గళ్ నల్లార్ ఓత్తు వల్లార్ కళై క్కొణ్డు) అక్కని రూప సౌందర్యాన్ని కలిగినవారై, యౌవన వయస్సును కలిగినవారై కామశాస్త్రంలో చెప్పబడిన ప్రవర్తనను కలిగినవారై, వాత్సాయన మహర్షి చెప్పిన కామశాస్త్రాన్ని పరిపూర్ణంగా అధ్యయనం చేసినవారై ఉండేవారిని పురస్కరించుకొని,

(వైగల్ తెరువిడై ఎదిర్ కొణ్డు) ప్రతిదినం కాముడు వచ్చే దారిలో ఎదురు వెళ్లి,

(పంగుని నాళ్) కామునకు గొప్ప మహోత్సవం జరిగే పంగుని మాసంలో, అతనికి తగిన పండుగ దినాలలో,

(తిరుందవే నోఱ్కిన్ఱేన్) భగవద్విషయాన్ని భావించిన మాత్రంలోనే కలత చెందే నేను, నీకు నోము నోచేటప్పుడు కలత చెందకుండా, తెలివితో ఉండి నిన్ను ఆరాధించేటట్లు కదా భగవద్విషయంలో నాకు ఉండే త్వర ఉన్నది.

(కామదేవా!) "భగవంతుని నమస్కరించేటప్పుడు, వేదంలో సమర్థులైన వారిని ముందు పెట్టుకుని నమస్కరించేటట్లే, నిన్ను గూర్చి నోమును నోచేటప్పుడు కూడా కామశాస్త్రంలో సమర్థులైన వారిని ముందు పెట్టుకుని నోమును నోచడంచేత నీవు నాకు తప్పకుండా నా కార్యాన్ని చేయాలి" అని తాత్పర్యం.

"నేను చేయవలసినది ఏమున్నది?" అని కాముడు ప్రశ్నిస్తున్నట్లుగా భావించి, పాశురంలోని తరువాతి భాగంలో సమాధానాన్ని పలుకుతున్నది.

(కరువుడై ముగిల్వణ్ణన్) నీటిని పూర్తిగా గ్రహించి ఆకాశం పైకి వచ్చిన మేఘం వలె ఉండే వర్ణాన్ని కలిగినవాడు– అని అర్థం. పడరాని పాట్లు పడి, నోము నోచి అయినా పొందవలసినట్లుగా కదా, అతడు రూపసౌందర్యాన్ని నిండుగా కలవాడు.

(కాయావణ్ణన్) ఆగిసె పూవు వంటి వర్ణాన్ని కలవాడు –అని అర్థం. మనసులో ఉండే తొందరను పోగొట్టి, అంజనాన్ని పెట్టే తిరుమేనిని కలవాడు– అని భావం.

(కరువిళై పోల్ వణ్ణన్) కాక్కణం పువ్వు రంగువంటి రంగు కలిగినవాడు, దర్శించే వారి కన్నులకు చల్లగా ఉండేవాడు– అని భావం.

(కమల వణ్ణ త్తిరువుడై ముగత్తినిల్ తిరుక్కణ్గళాల్ తిరుందవే నోక్కినక్కరుళ్ కణ్డాయ్.) ఇంతకు ముందు చెప్పిన రూపాన్ని కలిగినవాని తిరుముఖ మండలంలో ఉన్నవై, తామర యొక్క రంగు వంటి రంగును, వికాసాన్ని కలిగినవి అయిన తిరునేత్రాలతో అతడు నాకు విశేష కటాక్షం చేసేటట్లుగా నీవు నన్ను అనుగ్రహించాలి.

(తిరుందవే నోక్కినక్కరుళ్) తోటలను చూసినట్లుగా మొత్తంగా చూడడం కాకుండా, ఒక్కొక్క అవయవాన్ని ప్రత్యేక ప్రత్యేకంగా దర్శించేటట్లుగా చేయాలి – అని భావం. లేక, నా ఆర్తి తీరడం కోసం చూడడం కాకుండా, తన ఆర్తి తీరేటట్లుగా చూడడమే "తిరుంద నోక్కు" అని చెప్పవచ్చు.

★★★★★

కాయుడై నెల్లొడు కరుమ్బుమైత్తు క్కట్టి యరిశి యవలమైత్తు
వాయుడై మఱైయవర్ మన్దిరత్తాల్ మన్మతనే! యున్నై వణఙ్గుకిన్ఱేన్
తేశ మున్నళన్దవన్ తిరివిక్కిరమన్ తిరుక్కైకళా లెన్నై త్తీణ్డుమ్ వణ్ణమ్
శాయుడై వయిఱు మెన్ఱడములైయు న్దరణియిల్ తలైప్పుకழ் తరక్కిఱ్ఱియే. 7

మన్మతనే = ఓమన్మథా !, కాయ్ ఉడై నెల్లొడు = పచ్చి ధాన్యాన్ని, కరుమ్బు = చెఱుకును, అమైత్తు = మోసికొని (దానితోపాటు), కట్టి = బెల్లం ముక్కలను, అరిశి= పచ్చి బియ్యాన్ని, అవల్ = కూరలు అనే వీటిని, అమైత్తు = సిద్ధం చేసికొని, వాయ్ = చక్కని స్వరాన్ని కలవారుగా, మఱైయవర్=కామశాస్త్రంలో సామర్థ్యాన్ని కలవారుగాను ఉండే వారియొక్క, మన్దిరత్తాల్ =మంత్రంతో, ఉన్నై వణఙ్గుకిన్ఱేన్ = నిన్ను నమస్కరిస్తున్నాను, మున్ =ముల్లోకాలను మహాబలిదగ్గరనుండి గ్రహించిన కాలంలో, తేశమ్ = సకలలోకాలను, అళన్దవన్ =శ్రీచరణాలలో కొలిచినవాడు, తిరివిక్కిరమన్= త్రివిక్రముడనే తిరునామాన్ని కలవాడు అయిన శ్రీకృష్ణుడు, ఎన్నై = నా, శాయ్ ఉడై = కాంతిని కల, వయిఱుమ్ = కడుపును, మెన్ తడమ్ ములైయుమ్ = సౌకుమార్యాన్ని, విస్తీర్ణాన్ని కల స్తనాలను, తిరు కైకళాల్ = తన శ్రీహస్తాలతో, తీణ్డుమ్ వణ్ణమ్ = స్పృశించే రీతిలో చేసి, తరణియిల్ = ఈ భూమండలంలో, తలై ప్పుకழ் =స్థిరమైన కీర్తిని, తరకిఱ్ఱి = నేను పొందేటట్లు అనుగ్రహించాలి.

వ్యా :- ఏழாమ్బాట్టు. (కాయుడైయిత్యాది) రజోగుణప్రచురనాయిరుక్కైయాలే అవనుక్కు ఆమవై తేడుకిఱాళాయిఱ్ఱు. పాల్ మాఱాత పశుఙ్గాయ్ నెల్లోడేకూడ, "కరుమ్బు, కరుప్పుక్కట్టి, పచ్చరిశి, అవల్" ఎన్గిఱ ఇవఱ్ఱై చ్చమైత్తు. నల్ల స్వరత్తై యుడైయవరాయిరుక్కిఱ మఱైయవరుణ్డు - అతిల్ దేశికరాయిరుక్కుమవర్కళ్. అవర్కళుడైయ మన్త్రత్తాలే, వయిఱ్ఱిలే పిఱన్దవనెన్ఱు పారాతే, ఉన్నై ఆశ్రయిక్కిఱేన్.

(తేశ మిత్యాది) వ్రైయాతే ఎల్లారైయుమ్ అడియిలే విషయీకరిత్తవన్ తిరుక్కైయాలే ఎన్నై. (శాయుడై వయిఱు మెన్ తడములైయుమ్ తీణ్డుమ్ వణ్ణమ్) ఒళియైయుడైత్తాన వయిఱ్ఱైయుమ్, అవన్ తనక్కుమ్ ఉణ్డాఱుక్కు వొణ్ణాతపడియాన ములైయైయుమ్ తిరుక్కైకళాల్ తీణ్డుమ్ వణ్ణమ్- అవన్ స్పర్శిక్కుమ్బడి పణ్ణి. (తరణియిల్ తలైప్పుకழ் తరక్కిఱ్ఱియే) లోకత్తిలే శాల నిలై నిఱ్పతు ఒరు పుకழிతే; అత్తై త్తరవల్లైయే నాన్ పెఱుమ్బడి.

అరు :- ఏழாమ్బాట్టు. (కాయుడై యిత్యాది) "కాయుడై నెల్లు" - పశుఙ్గాయ్ నెల్లు. "కట్టి" -కరుప్పు క్కట్టి. "వాయ్" -స్వరమ్. "శాయ్'-ఒళియుమ్, అழకుమ్. మన్త్రమ్ - కామశాస్త్రమ్. వయిఱ్ఱిల్ పిఱక్కై- కృష్ణనుడైయ పిళ్ళైయాకైయాలే తనక్కుమ్ పిళ్ళై ఎన్గిఱాళ్. "తలైప్పుకழ்" -అవన్ తిరుక్కైయాల్ తీణ్డుకైయే నిలైనిన్ఱ పుకழ்.

ఏడవ పాశురం–

అవతారిక– త్రివిక్రముడు తన చేతులతో నన్ను స్పృశించే గొప్ప భాగ్యాన్ని నాకు కలిగించాలి– అని అంటున్నది.

వ్యాఖ్యానం– (కాయుడై నెల్లొడు కరుంబమైత్తు క్కట్టి అరిశి అవల్ అమైత్తు వాయుడై మఱైయవర్ మందిరత్తాల్ మన్మదనే! ఉన్నై వణంగుగిన్ఱేన్) రజోగుణాన్ని ఎక్కువగా కలిగినవాడు కనుక, అతనికి తగిన ఉపకరణాలను వెదకి ఇస్తున్నది.

(కాయుడై నెల్లొడు) పాలు మారని పచ్చి ధాన్యంతో,

(కరుంబమైత్తు) చెరకు గడలను చేర్చి,

(క్కట్టి అరిశి అవల్ అమైత్తు) బెల్లపు గడ్డలను, పచ్చి అటుకులను కలిపి వండి,

(వాయుడై మఱైయవర్ మందిరత్తాల్) చక్కని కంఠస్వరాన్ని కలిగిన, కామశాస్త్రంలో సమర్థులైనవారి మంత్రాలతో,

(మన్మదనే! ఉన్నై వణంగుగిన్ఱేన్) కాముకుల మనసులను మథించేవాడా! "నీవు నా కడుపున పుట్టినవాడవు" అని చూడకుండా నీకు నమస్కరిస్తున్నాను.

(తేశ మున్నళందవన్ తిరివిక్కిరమన్) పూర్వం ఒకానొక సమయంలో మహాబలి లోకాలను అన్నిటిని అపహరించినపుడు, ఉన్నతులు, అధములు అనే తేడా లేకుండా, అందరినీ తన శ్రీచరణంతో స్పృశించి, అనుగ్రహించినవాడు తన చేతులతో తడవి అనుగ్రహించేటట్లు చేయాలి –అని భావం.

(శాయుడై వయిఱుమ్ ఎన్ తడములైయుమ్ తీణ్డుమ్ వణ్ణమ్) ప్రకాశాన్ని కలిగిన నా ఉదరాన్ని, అతనిచే అనుభవించి ముగించడానికి సాధ్యం కాని రీతిలోని అతిశయాన్ని కలిగిన నా స్తనాలను భగవానుడు తన చేతులతో తడవి, స్పృశించేటట్లు చేసి,

(తరణియిల్ తలై ప్పుగழ் తర క్కిఱ్ఱియే) లోకంలో చిరకాలం నిలచి ఉండే గొప్ప కీర్తిని నాకు కలిగించవా? అని అంటున్నది.

★★★★★

మాశుడై యుడమ్బొడు తలై యులఱి వాయ్ప్పుఱమ్ వెళుత్తొరు పోతుముణ్డు
తేశుడై త్తిఱలుడై క్కామతేవా! నోఱ్కిన్ఱ నోన్బినై క్కుఱిక్కొళ్ కణ్డాయ్
పేశువతొన్ఱుణ్డిజ్గెమ్బెరుమాన్ పెణ్మైయై త్తలైయుడై త్తాక్కుమ్ వణ్ణమ్
కేశవనమ్బియై క్కాల్ పిడిప్పాళెన్ను మిప్పేఱెనక్కరుళ్ కణ్డాయ్ 8

తేశు ఉడై = (లోకంలో విడిపోయినవారిని తిరిగి కలపడంవల్ల కల్గిన) కీర్తిని కలవాడవు, తిఱల్ ఉడై = బలిమిని కలవాడు, ఎమ్ పెరుమాన్ = మాకు స్వామి అయిన, కామతేవా = కామదేవా!, మాశు ఉడై = మాలిన్యాన్ని కల, ఉడమ్బొడు = శరీరంతోపాటు, తలై = శిరోజాలను, ఉలఱి = విరగబోసికొని, వాయ్ ప్పుఱమ్ వెళుత్తు = తాంబూల చర్వణం లేనందువల్ల పెదవులు తెల్లనివి కాగా, ఒరు పోదు ఉణ్డు = ఒకపూటే భుజించి, (ఇటువంటి రీతిలో). నోఱ్కిన్ఱ నోన్బినై = నేను నోచే నోమును, కుఱిక్కొళ్ = నీవు ఎల్లప్పుడూ జ్ఞాపకంలో పెట్టుకో, ఇఙ్గు =ఇపుడు, పేశువతు ఒన్ఱు ఉణ్డు = చెప్పేది ఒకటి ఉన్నది, (దానిని చెబుతున్నాను విను), పెణ్మైయై = నా సత్తను, తలైయుడైత్తాక్కుమ్ వణ్ణమ్ = జీవించేటట్లు చేయడానికి వీలుగా, కేశవన్ నమ్బియై కాల్ పిడిప్పాళ్ ఎన్నుమ్ = "శ్రీకృష్ణుని శ్రీచరణాలను ఈమె సంవాహనం చేస్తుంది" అనే, ఇ పేఱు = ఈ పరమపురుషార్థాన్ని, ఎనక్కు అరుళ్ = నాకు అనుగ్రహించు ("కణ్డాయ్" -సంబోధన).

వ్యా :- ఎట్టామ్బాట్టు. (మాశిత్యాది) స్నానత్తై యొழிయ చ్చెల్లాతపడియాన ఉడమ్బు మాశేఱుమ్బడి పణ్ణి. "శురుమ్బార్ కుழల్కోతై" (నాచ్చి.తిరు-9-10) ఎన్నుమ్బడియాన మయిర్ముడియై యుడైయవళ్, అత్తై ప్పేణాతే భోగ్యద్రవ్యఙ్గళై క్కొడుత్తు, "ఇన్నమ్ ఒరుకాల్ కాణలామో ?" ఎన్నుమ్ నశైయాలే, సత్తై కిడక్కవేణ్డుమళవాయ్త్తు, ఉజ్జీవిప్పతు. ఇవ్వழிయాలే ఒరు కాల్ మీళాతే, నోఱ్కిన్ఱ నోన్బై క్కుఱిక్కొళ్ కిడాయ్. "ఋణం ప్రవృద్ధ మివ మే" (భార-ఉద్యో-47-22) ఎన్ఱు-నెఞ్జిలే ఇతు ఎప్పోతుమ్ పట్టుక్కిడక్క వేణ్డుమ్ కిడాయ్. (తేశుడై త్తిఱలుడై) "పిరిన్దారై చ్చేర్క్కవల్లై" ఎన్గిఱ ప్రసిద్ధియాల్ వన్ద పుకరైయుమ్, అవర్కళ్ విరోధియై ప్పోక్కుకైక్కీడాన మిడుక్కైయు ముడైయవనన్రో నీ !

(పేశువతొన్ఱుణ్డు ఇఙ్గెమ్బెరుమాన్) నాన్ శొల్లువతొన్ఱుణ్డు, ఎనక్కు స్వామియానవనే! (పెణ్మై యిత్యాది) ఎన్ సత్తై తలైమై పెఱువతొరు ప్రకారమ్. (కేశవన్ నమ్బి యిత్యాది) విరోధినిరసనశీలనాయ్, కల్యాణగుణఙ్గళాల్ పూర్ణనాయిరుక్కిఱవనై, (కాల్ పిడిప్పాళెన్నుమ్ ఇప్పేఱెనక్కు అరుళ్ కణ్డాయ్) నాన్ స్వరూపానురూపమాన పేఱ్ఱై ప్పెఱుమ్బడి పణ్ణుకిడాయ్. ములైయాలే యణైక్క ఎన్ఱే తాన్ ఆశప్పట్టతు! ముతలడియే పిడిత్తు అడిమై శెయ్య త్తేడుకిఱాళ్.

అరు :- ఎట్టామ్బాట్టు. (మాశిత్యాది) "మాశు"- అ*ழு*క్కు. (ఏఱువ్బుడి) -స్నానత్తై యొ*ழி*త్తు ఏఱువ్బుడి. "ఉలఱల్" -కాయ్‌తల్. "ఉలటి" - ఉతటి, విరిత్తు ఎన్లపడి. కొడుత్తు-పుఅత్తిలే కొడుత్తెన్నాయ్, తామ్బూలత్తై విట్టు. సత్తై - స్త్రీత్వమ్. "నోట్కిన్ఱ" ఎన్గిఱ వర్తమానతాత్పర్యమ్. (ఇవ్వ*ழி*యాలే ఒరుకాల్ మీళాతే) ఎన్ఱు. "తేశు"- ఒళి. 'తిఱల్" -మిడుక్కు.

ఎనిమిదవ పాశురం

అవతారిక – "స్వరూప ప్రాప్తమైన భగవంతుని శ్రీచరణాల సేవను నాకు కలిగేటట్లు చేయి" అని అంటున్నది.

వ్యాఖ్యానం– (మాశుడై ఉడంబొడు) స్నానం చేయకుండా ఉండలేని ఆచారాన్ని కలిగిన నేను, శరీరం భగవంతుని విశ్లేషంచేత స్నానం లేకుండా ఉన్నందువల్ల మలినంతో కూడుకున్నది అయినది.

(తలై ఉలటి) "శురుంబార్ కు**ழ**ల్ కోదై" (నాచ్చియార్ తిరుమొ**ழி**– 9– 10) (అందమైన కేశపాశాన్ని కలిగిన గోదాదేవి) అనే విధంగా ఉండే కొప్పును కలిగినది అయిన ఈమె తల విరగబోసుకునేటట్లు అయినది.

(వాయ్ పృఱమ్ వెళుత్తు) ఎల్లప్పుడూ తాంబూలాన్ని పెట్టుకొని, ఎర్రగా ఉండే పెదవులు తాంబూలాన్ని వదిలి పెట్టడం చేత తెల్లబడిపోయాయి.

(ఒరు పోదు ఉణ్ణుమ్) భగవంతుని విశ్లేషిస్తే, అన్నం అక్కరలేదు కనుక, అన్నాన్ని పూర్తిగా తినకుండా వదిలి పెట్టడానికి సిద్ధపడిన ఈమె, కాముని ఆశ్రయించడం వల్ల "ఒకవేళ అతనిని దర్శించే అవకాశం ఉంటుందేమో! " అనే ఆశతో ప్రాణాలను ధరించడం కోసంగా ఒక పూట భుజించేటట్లుగా అయినది.

(నోట్కిన్ఱ నోన్బినై క్కుటిక్కోళ్ కణ్డాయ్) ఈ క్రమంలో నిరంతరంగా నేను మనస్సులో పెట్టుకోవాలి. " నోట్కిన్ఱ" అనే వర్తమానకాల ప్రయోగం గోదాదేవి నిరంతరంగా నోము నోచడాన్ని తెలియజేస్తున్నది.

"గోవిందేతి యదాక్రందత్ కృష్ణా మాం దూరవాసినమ్,

ఋణం ప్రవృద్ధమివ మే హృదయాన్నాపసర్పతి"

(భారతం– ఉద్యోగపర్వం– 47– 22)

(ద్రౌపది చాలా దూరంలో ఉన్న నన్ను ఉద్దేశించి "గోవిందా! " అని ఎలుగెత్తి పిలచింది. వడ్డీతో వృద్ధి చెందిన అప్పువలె, నా హృదయంనుండి అది పోవడం లేదు) అనే విధంగా ద్రౌపది చేసిన ఆక్రందన శ్రీకృష్ణుని మనస్సును ఎల్లప్పుడూ బాధపెట్టినట్లుగానే, నా ఈ నోము కూడా నీ మనసులో ఎల్లప్పుడూ తొలగకుండా నిలచి ఉండాలి– అని భావం

(తేశుడై త్తిఱల్ ఉడై క్కామ దేవా) " విడిపోయినవారిని తిరిగి కలుపగలిగినవాడు" అనే ప్రసిద్ధి వల్ల వచ్చిన ప్రకాశాన్ని, వారి విరోధిని పోగొట్టడానికి తగిన బలాన్ని కలిగినవాడవు కదా, నీవు.

(పేశువదొన్టుణ్డు ఇంగు ఎమ్బెమాన్) నాకు స్వామి అయినవాడా! ఇప్పుడు నేను చెప్పవలసినది ఒకటి ఉన్నది.

అది ఏమి? అనేదానిని పాశురంలో మిగిలిన భాగంలో తెలుపుతున్నది.

(పెణ్మైయై త్తలైయుడైత్తాక్కుమ్ వణ్ణమ్) నా సత్త అతిశయాన్ని పొందే మార్గం అదే. స్త్రీత్వం ("పెణ్మై") అనే పదం స్త్రీకి గల విలక్షణమైన గుణమైన పారతంత్ర్యాన్ని ఇది తెలుపుతున్నది. అదే తన సత్తకు కారణం అని భావిస్తున్నది కనుక, "పెణ్మై" అనే పదానికి సత్త అని వివరింపబడింది. నా సత్త అతిశయాన్ని పొందే దారి ఏది? అని అంటే,

(కేశవ నంబియై క్కాల్ పిడిప్పాళ్ఎన్నుమ్ ఇప్పేఱు) కేశి మొదలైన విరోధులను నశింపచేసే స్వభావాన్ని కలిగినవాడై, కల్యాణ గుణాలతో నిండి ఉండేవాని యొక్క శ్రీచరణాలను సంవాహనం చేయడం అనే కైంకర్యం చేయడమనే ఈ పురుషార్థమే అది.

(ఇప్పేఱెనక్కరుళ్ కణ్డాయ్) గడచిన పాశురంలో చెప్పినట్లుగా, నా స్తనాలతో ఆలింగన చేసుకోవడాన్ని మాత్రమే నేను ఆశపడడం లేదు. మొదటి నుండి (తిరుమేనిలో మొదట ఉండే శ్రీపాదాల దగ్గర నుండి) కైంకర్యాన్ని చేసుకోవాలని నేను ఆశపడుతున్నాను. నేను నా శేషత్వస్వరూపానికి తగినది అయిన ఈ ప్రయోజనాన్ని పొందేటట్టుగా నీవు నాకు సహాయపడాలి.

★★★★★

తొழுతు ముప్పోతు మున్నడి వణఙ్గి త్తూమలర్ తూయ్ త్తొழுతేత్తుకిన్టేన్
పழுతిన్డి ప్పార్క్కడల్‌వణ్ణనుక్కే పణిశెయ్‌తు వాழப్పెఱావిడిల్ నాన్
అழுతழுతు అలమన్దమ్మా వழங్గ ఆఱ్ఱవు మతు వునక్కుఱైక్కు జ్గణ్డాయ్
ఉழுవతో రెరుత్తినై నుకఙ్గోడు పాయ్‌న్దూట్టమిన్డి త్తుఱన్దాలొక్కుమే 9

ముప్పోదుమ్ = రెండు సంధ్యలు, మధ్యాహ్నం అనే మూడు కాలాలలో, తొழுదు వణఙ్గి = ప్రణామపూర్వకంగా నిన్ను ఆశ్రయించి, ఉన్ అడి = నీ శ్రీపాదాలలో, తూ మలర్ తూయ్ = పరిశుద్ధం అయిన పుష్పాలను సమర్పించి, తొழுదు =సేవించి, ఏత్తుకిన్టేన్ = స్తుతిస్తున్నాను, పార్ కడల్ వణ్ణనుక్కే = భూమిని చుట్టి ఉండే సముద్రంయొక్క వర్ణంవంటి వర్ణాన్ని కల శ్రీకృష్ణునకే, పழுదు ఇన్డి =ఏ దోషం లేకుండా, పణి శెయ్‌తు = కైంకర్యాన్ని చేసి, నాన్=నేను, వాழ ప్పెఱావిడిల్ = ఉజ్జీవించలేకపోతే, అழுదు అழுదు = (తర్వాత నేను) పలు మార్లు రోదించి, అలమన్దు = తడబడి, అమ్మా వழங్గ = "అమ్మా !" అని ఆక్రందిస్తూ తిరుగగా, అతు = ఆవిధంగా నన్ను ఆర్తను అయేటట్లు చేసిన పాపం, ఆఱ్ఱవుమ్ = చాలా, ఉనక్కు ఉఱైక్కుమ్ = నీ తలపై పడుతుంది, (అంతే కాదు, నా మనోరథాన్ని నీవు నెఱవేర్చకపోవడం అనేది), ఉழுవతు పోర్ ఎరుత్తినై = పొలం దున్నే ఒక ఎద్దును (పని చేయించుకొని), నుకమ్ కొడు పాయ్‌న్దు = (దానికి తిండి పెట్టకుండా) ముల్లుకర్రతో కొట్టి, ఊట్టమ్ ఇన్డి = దయలేకుండా, తుఱన్దాల్ ఒక్కుమ్ = తఱిమి వేసే పాపంతో సమానం అవుతుంది.

వ్యా :- ఒన్బతామ్పాట్టు. (తొழுతు ఇత్యాది) సత్యనిష్ఠరాయిరుప్పార్, సమారాధనకాలఙ్గళిలే అవగాహనమ్ పణ్ణి, సమారాధనమ్ తలైక్కట్టిన వనన్తరమ్, తిరువడికళిలే విழுన్దు "నాన్ తొడఙ్గిన సమారాధనమ్ తలైక్కట్టినేన్; తిరువుళ్ళత్తుక్కు ప్రాఙ్గానపడియే పోతుపోక్కి యరుళవేణుమ్" ఎన్డు స్తోత్రరూపమానవఱ్ఱై విణ్ణప్పమ్ శెయ్యుమాపోలే, అవఱ్ఱై ఎల్లామ్ ఇవన్బక్కలిలే శెయ్‌కిఱాళ్.

(పழுతిన్డి) "వழுవిలా వడిమై శెయ్యవేణ్డుమ్ నామ్" (తిరువాయ్-3-3-1) ఎన్గిఱవతిల్ ఒరు పழுతిన్టిక్కే. (పార్క్కడలిత్యాది) పార్ శూழ்న్ద కడల్‌పోలే యిరుక్కిఱ వడివైయుడైయ వనుక్కే అడిమై శెయ్‌తు వాழప్పెఱాతొழிయిల్. నాన్- అழுతழுతు తడుమాఱి ఇழవోడే సఞ్చరిత్తు కాలక్షేపమ్ పణ్ణుమతు ఉనక్కు ఉఱైక్కుఙ్గిడాయ్. ఆఱ్ఱవుమ్- మికవుమ్ "ఆదాయ సుకృతం తస్య సర్వం గచ్ఛేదరక్షితః" (రామా.యుద్ధ-18-30) శరణాగతనై నోక్కావిట్టాల్ ఇవనుడైయ పాపఫలత్తై అవన్ అనుభవిత్తు, అవనుడైయ సుకృతఫలమ్ ఇవన్బక్కలిలే వరువతాక చ్చొల్లానిన్టతిఱే, అప్పడియే ఉన్నై క్కుఱిత్తు నాన్ పణ్ణిన ఆశ్రయణత్తుక్కు ఒరు ఫలమిన్టిక్కే యొழிయుమాకిల్, అతు

ఉనక్కు ప్పొల్లాతాజ్గిడాయ్. అవన్ తాన్ తన్నై ఆశ్రయిత్తార్క్కు అజ్గక్కారనాయ్ నిన్లితే అవర్కళై చ్చేర్ప్పతు; "నమ్మైయుమ్, ఉమ్మైయుమ్ శేర్త్తాన్, ఇవన్ నల్ల అజ్గక్కారనాయిరున్దాన్" ఎన్ను అవన్ కొణ్డాడ, అవనుడైయ దృష్టిదోషత్తాలేయితే ఇవన్ అనజ్గనాయ్త్తు. (ఉழுవతోరెరుత్తినై ఇత్యాది) ఎరుత్తై క్కొణ్డు తన్ జీవనార్థమాక క్కార్యజ్గొణ్డు, అనన్తరత్తిలే అత్తై ఒన్డాలే తళ్ళి, అతుక్కు జీవనమిడాతే తురత్తుమాపోలే ఇరుప్పతొన్దు కిడాయ్ నాన్ వరున్దినత్తుక్కు ఒరు ఫలమిన్తిక్కే యొழிయుమాకిల్.

అరు :- ఒన్బతామ్బాట్టు. (తొழுతిత్యాది) తొழுతు స్తోత్రమ్ పణ్ణుకిఱతు ఎప్పడి ఇరుక్కిఱతు? ఎన్న అరుళిచ్చెయ్కిఱార్ (సత్త్వనిష్ఠరిత్యాది). అవగాహనమ్- నన్దాక ప్పణ్ణుకై. "తూమలర్ తూయ్ త్తొழுతు" ఎన్గిఱవిడత్తిల్ "తొழுతు" ఎన్లతు- ఆరాధిత్తు ఎన్లపడి.

"అమ్మా" -ఇழுవాలే అమ్మా ఎన్లழைత్తు. "వழுజ్గ" -సఞ్చరిక్క "ఆற்ற"-మిక. (అజ్గక్కారన్)- ఎతిర్త్తు వెట్టియుమ్ రక్షిక్కుమ్ శూరన్. ఆనాల్ అవనుక్కు అజ్గ మిల్లైయే? ఎన్న; అరుళిచ్చెయ్కిఱార్ (అవనుడైయ దృష్టియిత్యాది). అవన్ కొణ్డాడ -రుద్రన్ కొణ్డాడ. "ఊట్టమ్" -తీని.

తొమ్మిదవ పాశురం—

అవతారిక— తనకు అనుగ్రహించకపోతే, అతనికి వచ్చే అనర్థాన్ని తెలుపుతున్నది.

వ్యాఖ్యానమ్— (తొழுదు ముప్పోదు మున్నడి వణంగి ★త్తూమలర్ తూయ్ త్తొழுదేత్తుగిన్జేన్) సాత్వికులు భగవంతుని తిరువారాధన చేసేటప్పుడు, చక్కగా శ్రద్ధతో తిరువారాధన చేసి, అది పూర్తి కాగానే, భగవంతుని పాదాలపై పడి, " నేను ప్రారంభించిన తిరువారాధనాన్ని పూర్తి చేశాను. మీ మనస్సుకు తృప్తి అయిన విధంగానే కాలక్షేపాన్ని చేసి అనుగ్రహించాలి "అని కొన్ని స్తోత్రాలను విజ్ఞాపన చేసేటట్లుగానే, ఇక్కడ గోదాదేవి కూడా వాటిని అన్నిటిని ఈ కాముని విషయంలో చేస్తున్నది. "మూడు కాలాలలోనూ మనస్సు, శరీరం, వాక్కు అనే మూడు కరణాలతోనూ నిన్ను ఆశ్రయిస్తున్నాను" అని చెబుతున్నది. "వழுవిలా అడిమై శెయ్య వేండుమ్ నామ్" (తిరువాయ్ మొழி–3–3–1) (ఎటువంటి విచ్ఛేదం లేని సేవను మేము చేయాలి) అనే విధంగా చేయవలసిన సేవలో ఏమీ కొరత లేకుండా, (ప్పార్క్కడల్ వణ్ణనుక్కే పణి శెయ్ దు వాழ ప్పెఱావిడిల్) ఈ భూమిని చుట్టి ఉండే సముద్రం వలె ఉన్న రూపాన్ని కలిగినవానికే కైంకర్యాన్ని చేసి ఉజ్జీవించ లేకపోతే,

(నాన్ అழுదழுదు అలమందమ్మావழுజ్గ) నేను నిరంతరంగా రోదించి తడబడి, అమ్మా! అని ఆక్రందిస్తూ, సంచరించి కాలాన్ని గడిపితే,

(అற்றவుమ్ అదు ఉనక్కుట్టెక్కుమ్ కణ్డాయ్) దాని ఫలం నీకు ఫలంగా ఏర్పడుతుంది సుమా– అని భావం. "ఆற்றవుమ్"– చాలా– అని అర్థం.

వినష్టం పశ్యతః తస్య రక్షిణః శరణాగతః,
ఆదాయ సుకృతం తస్య సర్వం గచ్ఛేదరక్షితః"
(రామాయణమ్ – యుద్ధకాండం –18– 30)

(రక్షకుడైనవాడు చూస్తూ ఉన్నప్పుడే అతనిచే రక్షింపబడకుండా నశించిపోయిన శరణాగతుడు ఆ రక్షకుని అన్ని పుణ్యాలను తాను తీసుకొని, పుణ్యలోకాలకు వెళ్లిపోతాడు.) అనే విధంగా, శరణు పొందినవానిని రక్షించకపోతే, అతని పాపం, ఆశ్రయింపబడినవాడు అనుభవించవలసి వస్తుంది– అని, ఆశ్రయింపబడిన పుణ్యం ఫలం శరణం పొందినవానికి వచ్చి చేరుతుంది– అని శాస్త్రాలు చెబుతున్నాయి కదా. ఆ విధంగానే, శరణు పొందిన నన్ను నీవు రక్షించకపోతే, నీకు పాపం రావడం, నీ పుణ్యం తగ్గిపోవడం అనే గొప్ప హాని నీకు ఏర్పడుతుంది– అని భావం.

ఈ విధంగా ఈమె కాముని ఉద్దేశించి ఎందుకు చెబుతున్నది? అని అంటే, తనను ఆశ్రయించినవారికి (అంగక్కారన్) ఎదిరించి విరోధులను నశింప చేసి రక్షించే శూరుడై ఉండి, ప్రేమికులను కలిపేవాడు కదా. మరి, ఇతడు ఏ విధంగా అనంగుడు, శరీరం లేనివాడు అయ్యాడు? అని అంటే, ఇతడు శివపార్వతులను చేర్చినప్పుడు, "నన్ను, నిన్ను కలిపిన ఇతడు గొప్ప అంగాలను కలిగినవాడై ఉన్నాడే!" అని శివుడు పార్వతిని చూచి, కాముని పొగడగా, అతని దృష్టి దోషం తగులడంవల్లనే కదా ఫాలనేత్రం వల్ల దహింపబడి, ఇతడు అనంగుడు అయ్యాడు.

(ఉழవదోర్ ఎరుత్తినై నుకంగొండు పాయ్ న్దు ఊట్టమిన్ఱి త్తుఱందాల్ ఒక్కుమే.) ఒకడు తన కడుపు నింపుకోవడం కోసం ఎద్దును బండికి కట్టి, దానిని శ్రమ పెట్టి, పని చేయించుకుని, పని పూర్తి అయిన తరువాత, దానికి తిండి పెట్టకుండా కర్రతో కొట్టి దానిని దూరంగా తరిమివేస్తే, ఎటువంటి పాపం అతనికి చుట్టుకుంటుందో, నేను శ్రమపడి నిన్ను పూజించి, నోము నోచిన దానికి నా కు ఫలం లేకుండా పోయినట్లయితే. నీకు అటువంటి పాపం చుట్టుకుంటుంది– అని తాత్పర్యం.

★★★★★

కరుప్పు విల్ మలర్క్కణై క్కామవేళై క్కழలిణై పణిన్దఙ్గోర్ కరి యలఱ
మరుప్పినై యొశిత్తు ప్పుళ్వాయ్ పిళన్ద మణివణ్ణఱ్కెన్నై వకుత్తిడెన్ఱు
(కడలై అడైత్తు అరక్కర్ కులంగళై ముఱ్ఱవుమ్ శెఱ్ఱ ఇలంగైయై ప్పూశల్ ఆక్కియ శేవగా!) ఇంతకు ముందు ఎవ్వరూ కూడా వారధిని కట్టని సముద్రానికి అడ్డుకట్ట కట్టి, దీనికి ముందు ఎవ్వరూ జయించడానికి సాధ్యం కాని రాక్షసుల కులాన్ని సమూలంగా నశింపజేసి, ఇంతకు ముందు ఎవ్వరూ దండెత్తి వచ్చి యుద్ధాన్ని చేయడానికి సాహసించని లంకను యుద్ధరంగం చేసిన వీర్యాన్ని కలిగినవాడా!

(ఎమ్మై వాదియేల్) మా విషయంలో యుద్ధం చేయకుండానే, శత్రువులైన పురుషులతో చేయవలసిన కార్యాన్ని ప్రేమను కలిగిన స్త్రీల విషయంలోనా చేస్తున్నావు. నీవు ఆ పనిని చేయడం సీతాదేవి క అనే ఒక స్త్రీ కోసం కదా. ఆమె విరోధులను పోగొట్టినట్లుగానే, మా విరోధులను పోగొట్టవలసి ఉండగా, మమ్ములను ఈ విధంగా బాధించవచ్చునా? ఇది మా గోష్ఠిలో చేరిన ఆమెతో యుద్ధం చేయడం వంటిదిగా కదా, ఉన్నది –అని అంటున్నారు.

★★★★★

పేత నన్గఱివార్‌కళోడివై పేశినాల్ పెరితిన్ శువై
యాతు మొన్ఱఱియాత పిళ్ళైకళోమై నీ నలిన్దెన్బయన్ ?
ఓత మాకడల్‌వణ్ణా ! ఉన్ మణవాట్టిమారొడు శూழுఱుమ్
శేతుపన్ద న్దిరుత్తినాయ్ ! ఎఙ్గళ్ శిற்றిల్ వన్దు శితైయేలే. **7**

పేతమ్ = నీ మాటలలోని వ్యత్యాసాన్ని, నన్గు అఱివర్‌కళోడు = చక్కగా తెలియ గల్గినవారిలో, ఇవై = ఈ మాటలను, పేశినాల్ = పల్కితే, పెరితు ఇన్ శువై = చాలా భోగ్యంగా ఉంటుంది; యాతు ఒన్ఱుమ్ అఱియాద = ఏ రీతిలోను భావాన్ని తెలియలేని, పిళ్ళైకళోమై = చిన్నపిల్లలం అయిన మమ్ములను, నీ నలిన్దు ఎన్ పయన్ =నీవు బాధపెట్టినందువల్ల ఏం(ప్రయోజనం ?, ఓతమ్ = కెఱటాల విజృంభణను కల, మా కడల్ = మహా సముద్రంవంటి, వణ్ణా = వర్ణాన్ని కల శ్రీకృష్ణా !, శేతు పన్దమ్ తిరుత్తినాయ్ =సేతుబంధాన్ని చేసినవాడా !, ఉన్ మణవాట్టిమారొడు శూழுఱుమ్ = నీ పత్నులపై ఆన, ఎఙ్గళ్ శిற்றిల్ వన్దు శితైయేల్ = మా ఇసుక గూళ్ళను వచ్చి చిదిమి వేయవద్దు.

వ్యా :- ఏழாమ్బాట్టు. (పేతనన్గిత్యాది) శిల వార్‌త్తైకళై చ్చొల్లుకిఱాన్- శొల్లప్పుక్క వార్త్తైయినుడైయ ఫలమ్ వేఱొన్ఱినుడైయ ఫలత్తై పలిప్పతాక చ్చొల్ల త్తొడఙ్గినాన్; నీ శొల్లుకిఱవற்றినుడైయ కరుత్తఱివారోడే శొన్నాలన్ఱో ఉనక్కు ఇత్తాల్ ప్రయోజన ముళ్ళతు; ఎఙ్గళోడే శొన్నాల్ ఎన్న ప్రయోజన ముణ్డు? (పెరితిన్ శువై) వార్‌త్తై వాశి యఱివారోడే శొన్నాలన్ఱో ఉనక్కు ప్రయోజన ముళ్ళతు; అవర్‌కళ్ ఒన్ఱుక్కు ప్పత్తాక మర్మత్తిలే శొల్లువార్‌కళే, అతు ఉనక్కు మికవుమ్ ఇనితాయిరుక్కుమితే. (యాతు మొన్ఱఱియాత ఇత్యాది) "తణ్ణీర్" ఎన్ఱాల్ తణ్ణీరే కొణ్డువరుమ్బడి బాలైకళాయిరుక్కిఱ ఎఙ్గళై నెరుక్కినాల్ ఉనక్కెన్న ఫలముణ్డు?

ఇవర్‌కళ్ ఇప్పడి తఙ్గళ్ ఈడుపాడు తోற்ற వార్త్తై శొన్నవాతే, వడివు ఇట్టు మాఱినాల్పోలే ఇరట్టిత్తతు; (ఓతమా కడల్‌వణ్ణా) "నమ్ వడివిలే తువక్కుణ్డార్‌కళ్. నామ్ శెయ్‌తతు విలక్కమాట్టార్‌కళ్" ఎన్ఱా చ్చిற்றిలై అழிక్కప్పుక్కాన్. (ఉన్ మణవాట్టిమారొడు శూழுఱుమ్) ఉనక్కు నల్లారోడు శూழுఱుమ్ కిడాయ్- ఇత్తై అழிప్పాయాకిల్. ఉనక్కు ఇతు అழிక్కవేణుమో ? పుఱమ్బే ఎత్తనై యిడమ్ కిడక్కిఱతు. ఇవర్‌కళుమ్ అవనుక్కు మర్మమ్ శొల్లుకిఱార్‌కళాయ్‌త్తు. ఏకదారవ్రతనాయిరుక్కిఱవనై 'ఉనక్కెత్తనై పేర్ కిడక్కిఱతు, ఎఙ్గళై యొழிయ" ఎన్ఱై శాల మర్మమితే. ఇప్పడి ఇవర్‌కళ్ ఆణైయిడచ్చెయ్‌తేయుమ్ అழிక్కప్పుక్కాన్. (శేతుపన్ద న్దిరుత్తినాయ్ ఇత్యాది) మిడుక్కు క్కిడాన పిఱప్పై యుడైయైయుమాయ్, ప్పరువమ్ నిరమ్బిన పిన్బు "కాన వెణ్గుమ్ కురఙ్గుమ్" (పెరి.తిరు.6-10-6) పరికరమాక క్కొణ్డు కడలిలే ఇత్తనై మణలొழுక్కప్పట్ట

పాడెల్లా మఱితియే! అవ్వోపాతి పోరాతో అబలైకళాన నాజ్గళ్ ఇతివ్బట్ట వరుత్తమ్ ! అవశ్యమ్ ఉనక్కు అఱ్ఱిక్క వేణుమాకిల్, ఉన్నుడైయ శ్రీగ్రీలై ప్పోయ్ అఱ్ఱి- ఎన్గిఱార్కళ్.

అరు :- ఏఱ్ఱామ్బాట్టు. (పేతనన్గిత్యాది). "పేతమ్ నన్గఱివార్" -అవన్ శొల్లుకిఱ వార్తైయిన్ భేదత్తై నన్నాక అఱివార్. "పేతమ్"- భేదమ్. వేఱొన్డినుడైయ- భావగర్భమాన.

ఈడుపాడు- నలివుపాడు. "ఓతమ్" - తిరై. మా -పెరుమై. శేతు- అణై. "పన్దమ్"- కట్టల్. అణైకట్టినా యెన్డపడి. (శూఱ్ఱుఱుకై)- ఆణై యిడుకై. "శేతు పన్దమ్ తిరుత్తినాయ్" ఎన్డత్తై ప్పగ్గా (ఏకదారవ్రతన్) ఎన్డతు. "శేతు పన్దమ్ తిరుత్తినాయ్" ఎన్డతు- కీఱ్ఱుక్కుమ్ మేలుక్కుమ్ శేషమాయిరుక్కిఱతు. బహువచనత్తై ప్పగ్గా అరుళిచ్చెయ్‌కిఱార్ (ఉనక్కు అఱ్ఱిక్క ఇత్యాది). (మణలొఱ్ఱుక్క) ఎన్డు ఆశువాక చ్చొన్నతు- తజ్ఞళుడైయ పెరు వరుత్తమ్ తోగ్గుకైక్కాక. అవన్ శ్రీగ్రీల్- సేతు.

ఏడవ పాశురం –

అవతారిక –

"ఒక స్త్రీ కోసం సముద్రం పై ఆనకట్ట కట్టిన నీవు మా బొమ్మరిళ్ళను పడగొట్టవచ్చునా? " అని అంటున్నారు.

వ్యాఖ్యానం –

(పేదమ్ నన్గఱివార్గళోడు ఇవై పేశినాల్ పెరిదిన్ శువై) రెండు అర్థాలు వచ్చేటట్లుగా కొన్ని మాటలను చెప్పడం శ్రీకృష్ణుడు ఆరంభించాడు. బయటకు ఒక అర్థం, తెలిసినవారికి అంతరంగంగా ఇంకొక అర్థం వచ్చేటట్లుగా ఉండే మాటలు అవి. "నీవు చెప్పే మాటల అర్థం తెలిసినవారితో వీటిని చెబితే, నీకు ప్రయోజనం ఉంటుంది. మాతో చెబితే ఏమి ప్రయోజనం ఉంటుంది?" అని గోపికలు అంటున్నారు.

(పెరిదిన్ శువై) "నీ మాటలలో ఉండే మర్మాలను అన్నిటిని తెలిసినవారి దగ్గర ఈ మాటలను చెబితే, మర్మం తెలిసినవారు ఇటువంటి పలు అర్థాలు వచ్చే

సమాధానాలను ఒకటికి పదింతలుగా తిరిగి చెబుతారు. అది నీకు చాలా ప్రియంగా, రసవంతంగా ఉంటుంది. అర్థం తెలియని మా దగ్గర అటువంటి మాటలను చెప్పి, మమ్ములను బాధించడం వల్ల ఏమి ప్రయోజనం ఉన్నది? "అని ఇకపై అంటున్నారు.

(యాదుమ్ ఒన్డఱియాద పిళ్ళైగళోమై నీ నలిందెన్ పయన్?) " చన్నీళ్లు కావాలి" అని నాయకుడు నాయకిని అడిగితే, మర్మాన్ని తెలిసిన నాయకి, నాయకుడు తన సంశ్లేషాన్ని కోరుతున్నాడు– అని గ్రహిస్తుంది. చాలా చిన్న పిల్లలం అయిన మమ్మ్ మా వంటి వారి దగ్గర "చన్నీళ్లను తీసుకొని రా "అని అంటే, మేము చన్నీళ్లనే కదా తీసుకుని వచ్చి ఇస్తాము. ఇటువంటి మా దగ్గర ఇటువంటి మర్మంతో కూడిన మాటలను చెప్పి బాధ పెట్టడం వల్ల నీకు ఏమి ప్రయోజనం వస్తుంది? చెప్పు,

వీరు ఈ విధంగా తాము శ్రీకృష్ణుని దగ్గర తాము బాధపడడం స్ఫురించేటట్లు మాటలను చెప్పగానే, సంతోషంతో, పొయ్యిలో పెట్టి కాచి పైకి తీసిన బంగారంవలె రెండు రెట్లుగా ప్రకాశాన్ని కలిగినవాడయ్యాడు, శ్రీకృష్ణుడు. దానిని ఇక తెలుపుతున్నారు.

(ఓద మాకడల్ వణ్ణా!) "కెరటాల విజృంభణను కలిగిన మహాసముద్రంవంటి వర్ణాన్ని కలిగినవాడా! "అని ఆ శ్రీకృష్ణుని రూపంలో అభినివేశాన్ని పొందుతున్నారు. " నా రూపంలో వీరు ఆసక్తి కలిగిన వారయ్యారు. నేను చేసే పనిని ఇక వీరు అడ్డుపెట్టరు. " అని భావించి, శ్రీకృష్ణుడు బొమ్మరిళ్ళను పడగొట్టడం ఆరంభించాడు. దానిని గోపికలు ఆన పెడుతూ అడ్డుకుంటున్నారు.

(ఉన్ మణవాట్టిమారొడు శూழ்ఱుమ్) "నీకు చాలా ఇష్టమైనవారు అయిన నీ ప్రియపత్నుల పైన ఆన. వీటిని పడగొట్టకు. దీనిని పడగొట్టి తీరాలి అని

లేదు కదా. "దేనినైనా పడగొట్టి తీరాలి "అని అంటే, నీవు పడగొట్టడానికి బయట ఎన్నో చోట్లు ఉన్నాయి కదా–అని అంటున్నారు.

తరువాత, "శేతుబందమ్ తిరుత్తినాయ్" అని చెప్పడాన్నిబట్టి రామునిగా భావించి పలుకుతున్నారు– అని తోచడంచేత, ఏకదారావ్రతుడైన అతనిని ఉద్దేశించి, "మణవాట్టిమారొడు" (భార్యలతో) అని మర్మమైన మాటలను చెబుతున్నట్లుగా కూడా చెప్పవచ్చు. ఒకే భార్య అనే వ్రతాన్ని కలిగినవాని దగ్గర "నీ భార్యల పైన ఆన" అని బహువచనంలో ఉన్నట్లుగా మాటను ప్రయోగించడం గొప్పదైన మర్మం కదా. ఈ విధంగా వీరు ఆనపెట్టిన తరువాత కూడా, శ్రీకృష్ణుడు బొమ్మరిళ్ళను పడగొట్టడం ప్రారంభించాడు. దానిని చూచి, గోపికలు ఇక చెబుతున్నారు, ఈ విధంగా.

(శేదు బందమ్ తిరుత్తినాయ్!) బలాన్ని జన్మతః కలిగిన క్షత్రియ జాతిలో పుట్టినవాడవై, వయస్సు పెరిగి నిండిన తరువాత, "కాన ఎజ్గుమ్ కురజ్గుమ్ ముశువుమ్ పడైయా" (పెరియ తిరుమొ*ழி*–6–10–6) అనే విధంగా కోతులను, కొండముచ్చులను మొదలైనవానిని సహాయంగా చేసుకొని, రాళ్లను, ఇసుకను ఉపయోగించి, సముద్రానికి ఆనకట్టను కట్టడానికి పడిన పాట్లను తెలిసినవాడవు కదా. అబలలం అయిన మేము సన్నని ఇసుకను తీసికొని ఈ బొమ్మరిళ్ళను కట్టడానికి పడిన పాట్లు దానికంటే తక్కువా?

(ఎంగళ్ శి*ற*్*ற*ిల్ వందు శిదైయేలే) "బలాత్కారంగా వచ్చి మా బొమ్మరిళ్ళను పడగొట్టకు. "దేనినైనా తప్పకుండా పడగొట్టాలి"– అని నీకు తోచినట్లయితే, నీ చిన్న ఇల్లు అయిన సేతుబంధానికి వెళ్లి, దానిని పడగొట్టు "అని అంటున్నారు.

★★★★★

వట్టమాయ్ చ్చిఱు తూతైయోడు శిఱుశుళకు మణలుమ్ కొణ్డు
ఇట్ట మా విళైయాడు వోజ్గళై చ్చిற்றிలీడழித్తెన్ పయన్ ?
తొట్టుతైత్తు నలియేల్ కణ్డాయ్ శుడర్చ్చక్కరమ్ కైయిలేన్దినాయ్ !
కట్టియుమ్ కైత్తాల్ ఇన్నామై యఱితియే కడల్ వణ్ణనే ! **8**

శుడర్ శక్కరమ్ = కాంతి నిండిన సుదర్శనాన్ని కైయిల్ ఏన్దినాయ్ =శ్రీహస్తంలో ధరించిన శ్రీకృష్ణా !, వట్టమ్ వాయ్ = గుండ్రని నోరును కల, శిఱు తూతైయోడు = చిన్న బానతో, శిఱు శుళకుమ్ = చిన్న చేటను, మణలుమ్ కొణ్డు = ఇసుకను తీసికొనివచ్చి, ఇట్టమా = ఇష్టంగా, ఇళైయాడు వోజ్గళై = ఆడుకొనే మా, శిற்றில் = చిన్న ఇంటిని (ఇసుకగూడును), ఈడు అழిత్తు = తిరిగి ఉపయోగపడని రీతిలో పాడు చేస్తే, ఎన్ పయన్ = ఏం ప్రయోజనం?, తొట్టి = చేతిలో తాకి, ఉతైత్తు = చేతితో గెంటి, నలియేల్ కణ్డాయ్ =హింసించవద్దు, కైత్తాల్ = మనస్సులో చేదుగాఉంటే, కట్టియుమ్ =బెల్లం ముక్కకూడా, ఇన్నామై = రుచించదు అనేది, అఱితియే = తెలియవా!.

వ్యా :- ఎట్టామ్బాట్టు. (వట్టవాయిత్యాది) ఇవற்றிనుడైయ విచిత్రసన్నివేశ మిరున్దపడి కణ్డాయే! ఇవற்றై క్కొణ్డు ఎజ్గళుడైయ ఇచ్చైక్కు ఒరువరాల్ ఒరు ప్రతిహతి పణ్ణవొణ్ణాత పడి విళైయాడుకిఱ ఎజ్గళై, ఓరవయవియాక్కి క్కాణవొణ్ణాతపడి మఱుముట్టు ప్పెఱాతపడి అழிక్కిఱ ఇత్తాల్ ఎన్న ప్రయోజనముణ్డు? నీ ఇత్తై అழిత్తాల్ పిఱర్ బుద్ధ్యధీనమాక ప్పరిహరిక్కవల్ల పరువమో ఎజ్గళతు? "ప్రయోజనత్తుక్కు ఒరు ప్రయోజనముణ్డో? ఇతుతానే యన్రో ప్రయోజనమ్" ఎన్ఱు వారా త్తొట్టాన్. "వారాయ్, ఎత్తనై పేరై త్తొట్టువన్దా యెన్ఱు తెరియాతు. నీ (నీజ్గళ్) ఎజ్గళైత్తీణ్డువతే?" ఎన్నా, శివట్కొన్డార్కళ్. "ఆకిల్ శవియుజ్గోళ్" ఎన్నా క్కాలాలే ఉతైత్తాన్. అన్ద స్పర్శత్తాలే తువళా, (నలియేల్ కణ్డాయ్) ఎన్గిఱార్కళ్.

"ఎన్నుడైయ స్పర్శమ్ ఉజ్గళుక్కు నలివాయ్విట్టతో ! నాన్ ఈశ్వరనల్లేనో?" ఎన్నా, వైశ్వరూప్యజ్గాట్టినాప్పోలే, దివ్యాయుధజ్గళై ధరిత్తు క్కాట్టి, "కూరారாழி వెణ్శజ్గేన్ది-వారాయ్" (తిరువాయ్.6-9-1) ఎన్ఱు ఎల్లారుమ్ ఆశైప్పట్టిరుక్కిఱ ఇతు ఉజ్గళుక్కు ప్పొల్లాతో?" ఎన్రాన్; అழிకితు, ఆనాలుమ్, (కట్టియుమ్ కైత్తాల్ ఇన్నామై యఱితియే కడల్వణ్ణనే) కరుప్పుక్కట్టియే యానాలుమ్ నెఞ్జు కైత్తాల్ ఇన్నా తెన్నుమిడమ్ అఱితియే ? కడల్వణ్ణనే ! "కడల్వణ్ణన్" ఎన్గిఱ ఇవ్విశేషణ మిట్టతుక్కు క్కరుత్తు- కణ్డువిడుమతుక్కు మేల్పడ చ్చెయ్యలావ తిల్లై. ఒరు కై అళ్ళి ముకత్తై క్కழுవుతల్, కుడిత్తల్ శెయ్యవొణ్ణాతే ! కడలిల్ నీర్; అప్పడియేయన్రో నీ -ఎన్రై నినైవు.

అరు :- ఎట్టామ్బాట్టు. (వట్టవాయిత్యాది) "శిఱు తూతై"-శిఱియ పానై. "శిఱు శుళకు"- ముచ్చిల్. తూతై ముతలానవై ఒన్టు పోల్ ఒన్టిరామైయాలే (విచిత్రసన్నివేశమ్) ఎన్గిఱతు. (పిఱర్) ఎన్టు అవనై చ్చొల్లి, ఉన్ బుద్ధ్యధీనమాక- ఉనక్కు ఇష్టమాక, శెయ్య త్తక్క పరువ మల్ల -ఎన్టపడి. వేఱు శిలర్ అఱియాతపడి పరిహరిక్కవల్ల పరువమో ? ఎన్టపడి. యాతు మొన్టఱియాత పిళ్ళైకళితే. "కట్టి" -కరుప్పుక్కట్టి. "కైత్తాల్" -కశన్దాల్.

ఎనిమిదవ పాశురం –

అవతారిక – "కలకండ అయినప్పటికీ, మనస్సు చేదుగా ఉంటే, అది తీయగా ఉండదు –అని తెలుసుకో "–అని అంటున్నారు.

వ్యాఖ్యానం– (వట్ట వాయ్ చ్చిఱు తూదైయోడు శిఱు శుళగుమ్ మణలుమ్ కొణ్డు ఇట్టమా విళైయాడువోంగళై చ్చిఱ్ఱిల్ ఈడఴిత్తెన్ పయన్?) మా బొమ్మరిళ్ళు విచిత్రమైన సన్నివేశం ఉండే రీతిని చూశావా? ఇసుకను తీసుకొని రావడం కోసం గుండ్రని మూతిని కల్గిన చిన్న కుండ, దాని నుండి సన్నని ఇసుక చెరిగి తీసుకోవడం కోసం ఏర్పాటు చేసుకున్న చిన్న చేట, చెరిగి వేరు చేసి తీసుకొన్న సన్నని ఇసుక – అనే ఇవి అన్ని ఎంత అందంగా ఉన్నాయో అనే విషయాన్ని చూడు. వీటితో మా ఇష్టానికి ఎవ్వరూ అడ్డు పెట్టడానికి వీలు లేని విధంగా ఉండే మా బొమ్మరిళ్ళను మళ్లీ తిరిగి నిర్మించి, చూడడానికి వీలు లేని విధంగా పూర్తిగా పాడు చేసినందున, నీకు గాని, ఇతరులకు గాని, ఏమి ప్రయోజనం ఉన్నదో చెప్పు. వీనిని నీవుపాడు చేస్తే, ఇతరుల దగ్గర చెప్పి, వారిని సహాయంగా తీసుకొని నీవు బొమ్మరిళ్ళను కూలగొట్టకుండా ఉండేటట్లు అడ్డు పెట్టగలిగిన వయస్సు వచ్చినవారమా మేము! " అని భావం.

"ప్రయోజనానికి ఇంకొక ప్రయోజనం ఉంటుందా? బొమ్మరిళ్ళను కూలగొట్టడమే నాకు స్వయం ప్రయోజనం కదా" అని అంటూ వారిని శ్రీకృష్ణుడు తాకాడు. దానిని చూచి, " ఓ కృష్ణా! నీవు ఎంతమందిని తాకి ఇక్కడకు వచ్చావో!

తెలియదు. అటువంటి నీవు మమ్ములను తాకవద్దు" అని ముఖం ఎర్రబడగా గోపికలు కోపించారు.

"మీరు నన్ను ఏమి తిట్టినా నాకు బాధ లేదు" అని వారిని కాళ్ళతో తన్నాడు. అప్పుడు వారు బాధపడి,

(తొట్టుదైత్తు నలియేల్ కణ్ణాయ్) అని అంటున్నారు. తాకడం, కాలితో తన్నడం మొదలైన తుంటరి పనులను చేయవద్దు– అని అర్థం. "నేను తాకితే మీకు బాధ కలుగుతున్నదా? నేను ఈశ్వరుడను కదా! అని పలికి, అర్జునునకు విశ్వరూపం చూపించినట్లుగా, శంఖ చక్రాలను ధరించి చూపించి, " కూరారాழிవెణ్ శంగేంది కొడియేన్ పాల్ వారాయ్" (తిరువాయ్ మొழி– 6 –9 –1) (పదునైన అంచును కలిగిన సుదర్శన చక్రాన్ని, తెల్లని వర్ణాన్ని కలిగిన పాంచజన్య శంఖాన్ని ధరించి, పాపిష్ఠివాడను అయిన నా దగ్గరకు నీవు రావాలి) అని భక్తి కలిగినవారు అందరూ చూడాలని ఆశపడే ఈ రూపం మీకు ఆనందాన్ని కలిగిస్తున్నదా?" అని అన్నాడు. శ్రీకృష్ణుడు. "బాగానే ఉన్నది. అయినప్పటికీ, మనస్సు చేదు అయితే, కలకండ కూడా చేదుగా ఉంటుంది– అని నీకు తెలియదా! " అని అంటున్నారు, గోపికలు.

(కట్టియుమ్ కైత్తాల్ ఇన్నామై అఱిదియే) బెల్లపు గడ్డ అయినప్పటికీ, మనస్సు చేదుగా ఉంటే, అది తీయగా ఉండదు– అనే విషయాన్ని నీకు తెలుసు కదా –అని అంటున్నారు. "నీవు మాకు ఆ విధంగా అయ్యావు" అనే భావం ప్రకాశించే చెట్లుగా "కడల్ వణ్ణనే" అని అంటున్నారు.

(కడల్ వణ్ణనే!) సముద్రంలోని నీటిని కంటితో చూడవచ్చునే తప్ప, అది చేతితో ఆ నీటిని గ్రహించి ముఖాన్ని కడుగుకోవడానికి కానీ, తాగడానికి కానీ సాధ్యం కాని విధంగా ఉంటుంది కదా. నీవు కూడా ఆ విధంగానే మాకు అయ్యావు –అని భావం.

★★★★★

ముఱ్ఱత్తూడు పుకున్దు నిన్ముకఙ్గాట్టి ప్పున్ ముఱువల్ శెయ్‌తు
శిఱ్ఱిలోడెఙ్గళ్ శిన్దైయుమ్ శిత్తైక్క క్కడవైయో కోవిన్దా !
ముఱ్ఱ మణ్ణిడన్దావి విణ్ణుఱ నీణ్డళన్దుకొణ్డాయ్ ఎమ్మై
ప్పఱ్ఱి మెయ్‌ప్పిణక్కిట్టక్కాల్ ఇన్దప్పక్కమ్ నిన్ఱవరెన్ శొల్లార్? **9**

కోవిన్దా = గోవిందా!, ముఱ్ఱ మణ్ ఇడమ్ తావి =ఒక శ్రీపాదంతో భూమండలాన్ని అంతటినీ తాకి, విణ్ ఉఱ నీణ్డు = పరమపదం వరకు పెరిగి, అళన్దు కొణ్డాయ్ = వేఱొక పాదంలో పై లోకాలను కొలిచినవాడా !, ముఱ్ఱత్తూడు = మేము ఏకాంతంగా ఆడుకొనే చిన్న ఇళ్ళలో, పుకున్దు = ప్రవేశించి, నిన్ ముకమ్ కాట్టి = నీ ముఖాన్ని శిన్దైయుమ్ = మా చిన్న ఇళ్ళను, వాటితోపాటు చిత్తాలను, శిత్తైక్కక్కడవైయో = చిదిమి వేయడం తగునా? (అంతటితో నిలువకుండా), ఎమ్మై ప్పఱ్ఱి = మాతో(నీకు), మెయ్‌ప్పిణక్కు ఇట్టక్కాల్ = సంశ్లేషం సంభవిస్తే, ఇన్ద పక్కమ్ నిన్ఱవర్ = దగ్గరలో నిలుచున్నవారు, ఎన్ శొల్లార్ = ఏమని అనరు? (ఏ మాట అయినా అంటారు.)

వ్యా :- ఒన్బతామ్బాట్టు. (ముఱ్ఱత్తూడు పుకున్దు) "ఇవన్ కోలుకిఱపడి శాల ప్పొల్లాతాయిరున్దతు; ఇవన్ కణ్‌వట్టత్తిలే నిఱ్కిల్ తీమ్బుశెయ్‌కై తవిరాన్; అతిఱ్కాట్టిల్ మఱ్ఱైయ నిఱ్కై నన్ఱు" ఎన్ఱు ఎల్లారుమ్ తిరణ్డు, "సమేత్య మన్త్రయిత్వా తు సర్వే సజ్గతబుద్ధయః" (రామా.అయో. 2-20) ఎన్గిఱ పడియే సమయమ్ పణ్ణి, "అతు శెయ్యుమిడత్తు, ఎల్లారుమ్ తిరళప్పోవోమాకిల్ ఇవన్ అడియొత్తిక్కొణ్డు వరుమ్" ఎన్ఱు పార్‌త్తు, ఒరువరొరువరాకప్పోయ్, పఞ్చలక్షమ్ కుడియిలుళ్ళార్ ఎల్లారైయుమ్ కొళ్వతొరు ముఱ్ఱత్తిలే పుక్కు, క్కతవుకళైయుమ్ తలైవాశల్ తొడఙ్గి యడైత్తు, కణైయఙ్గళైయుమ్ [1]ఏఱిట్టు, ఇవనుక్కు ప్పుకుర వఴి ఇల్లాతపడి పణ్ణిక్కొణ్డిరున్దార్‌కళ్; ఇవనుక్కు ప్పుకురుకైక్కు వఴి తేడవేణ్డానిఱే- ఇట్ట ఇలచ్చినై అఴియాతిరుక్క వెణ్ణెయ్ కుడిపోమాపోలే, నినైవిన్ఱిక్కేయిరుక్క త్తాఙ్గళ్ అవన్ కైయిలే అపహృతైకళానార్‌కళ్. ఇమ్ముఱ్ఱత్తిలే తఙ్గళ్ తిరళిన్ నడువే వన్దు నిఱ్క క్కణ్డార్‌కళ్. "నామ్ ఇవనై మఱైత్తుప్పోన్దో మెన్ఱిరున్దోమ్, అఴకితాయిరున్దతు; ఇవన్ నమక్కు ముఱ్పట్టుక్కొడునిన్ఱాన్, ఎన్ శెయ్‌తోమానోమ్? ఇవన్ కైయిలే అకప్పట్టోమ్. ఇని ఇవనుక్కు త్తెన్‌పట్టోమాకామల్ కఴియుమ్ విరకేతో?" ఎన్ఱు పార్‌త్తు, ఒరుపోక్కుక్కాణామల్ లజ్జిత్తు క్కవిఴ్‌తలై యిట్టార్‌కళ్.

(నిన్ ముకఙ్గాట్టి) - ఎల్లారైయుమ్ తనిత్తనియే ముకత్తై యెడుత్తు, "ఏన్ వన్దోమిఱే, పిఱ్పట్టోమే, కూడ వర ప్పెఱ్ఱిలోమే, ఎవ్వఴియే వన్దికోళ్, కాల్‌కళ్ నొన్దతిఱే !" ఎన్నాప్పోలే శిలవఱ్ఱై చ్చొన్నాన్; "నమ్ నినైవు తప్పువతే !' ఎన్ఱు తఙ్గళ్ తోల్వియై అనుసన్ధిత్తు

లజ్జిత్తార్కళ్, (పున్ ముఱువల్ శెయ్తు) అత్తై యఱిన్దు స్మితమ్ పణ్ణినాన్. "నామ్ ఇవనుక్కు త్తో*ற్ற్రు* లజ్జిత్తోమానమై అవన్ అఱియలాకాతు. పుఱమ్బే అన్యపరరానో మావోమ్" ఎన్ఱు అఙ్గే యిరున్దు శి*ற్ఱి*లి*ழై*క్క ప్పుక్కార్కళ్; "ఇఙ్గే నమ్ సన్నిధియిలే ఇరున్దు అన్యపరత్తై పణ్ణువతే" ఎన్ఱు శివిట్కెన్నా; నినైక్కైక్కు నెఞ్జుమ్ కూడాతే వ్యాపరిక్కైక్కు కైయుఙ్గాడాతపడియాక చ్చిలవ*ற్ఱై* చ్చెయ్తాన్, (శి*ற్ఱి*లోడిత్యాది) ఉనక్కు త్తాన్ పశుమేయ్క్కైయన్ఱో పణి; పెణ్గళై నలికైయుమ్ పణియో?, సవాసనమాక అ*ழி*క్కక్కడవైయో?

(ము*ற్ఱ* మణ్ణిత్యాది) ఒన్ఱై వాఙ్గప్పుక్కాల్ కొడుత్తవర్కళై క్కు*ழி*యిలే తళ్ళుమవనన్ఱో నీ క్షణత్తిలే; "ఇఱైప్పొ*ழு*తిల్ పాతాళఙ్గలవిరుక్కై, (పెరియా.తిరు.**4-9-7**) కొడుక్కు మవనిఱే. "ఇని యెన్ ప*ழி*కేట్పతు ! కెట్టోమ్, ఇతుక్కుమేల్ కేట్పతిల్లైయిఱే!" ఎన్న, పరియట్టఙ్గళైయుమ్ క*ழி*త్తు, పెణ్గళుక్కు ఉడమ్బు కొణ్డు తాయ్మార్ మున్బు నిఱ్కవొణ్ణాతపడి పణ్ణినాన్; (ఎమ్మై ప్ప*ற్ఱి* మెయ్ ప్పిణక్కిట్టక్కాల్) "ఉఙ్గళుక్కు ఇతు శాల అసహ్యమా యిరున్దతో? నమ్మోడే అణైక్కై పోల్లాతో ? ఎత్తనైయేనుమ్ యోగికళుమ్ నమ్మోడమ్బుడనే అణైయవన్ఱో ఆశైప్పడువతు! ఉఙ్గళుక్కు ప్పొల్లాతో?" ఎన్న; "ఎఙ్గళుక్కు మ*ழு*కితు, ఆనాలుమ్, (ఇన్ద ప్పక్కమ్ నిన్ఱవరెన్ శొల్లార్) అవర్కళ్ తో*ற்ఱి**ற்ற్రు* చ్చొల్లార్కళో?" ఇత్తాల్- సంశ్లేషమ్ ప్రవృత్తమానపడి శొల్లుకిఱతు. "ఆణ్ పెణ్ణాయ్ వార్త్తై శొల్లి*ற்ற్రా*కైయన్ఱిక్కే, పెణ్తనక్కే, అతుక్కుమేలే ఒరు మెన్మై పిఱన్ద వార్త్తై శొల్లుకిఱతెన్నుమిడమ్ తో*ற்ఱి*యిరుక్కిఱపడి కాణుమ్" ఎన్ఱు పిళ్ళై తాముమ్ విద్ధరా యరుళిచ్చెయ్తరుళిన వార్త్తై.

అరు :- ఒన్బతామ్పాట్టు. (ము*ற்ఱ*త్తిత్యాది) "ఊడు" -నడు. తెన్బడుకై - తో*ற்ற్రు*కై, ఇళిమ్బు పడుకైయుమ్. ప*ற்ఱి*-పిడిత్తు, "మెయ్ప్పిణక్కు" -కలవి. "ఎన్ శొల్లార్" ఎన్ఱత్తై ప్ప*ற்ఱ* అరుళిచ్చెయ్కిఱార్ (ఆణ్ పెణ్ణిత్యాది) ఆణ్ పెణ్ణానవర్కళ్- ఆ*ழ்*వార్కళ్. (మెన్మై పిఱన్దు) ఎన్గిఱతు- "ఒరునాన్ఱు తడి పిణక్కే" ఎన్ఱుమ్, "పన్దుమ్ క*ழ*లుమ్ తన్దు పోకు' ఎన్ఱాప్పోలే భావగర్భమాక త్తన్నిశైవుకళ్ కఠినమా యిరాతే, "ఇన్ద ప్పక్కమ్ నిన్ఱవరెన్ శొల్లార్" ఎన్ఱు తనక్కు సంశ్లేషత్తిలుణ్డాన ఇశైవై మార్దవమ్ తో*ற்ఱ* చ్చొల్లువతే!- ఎన్ఱపడి.

తొమ్మిదవ పాశురం –

అవతారిక– శ్రీకృష్ణునితో సంశ్లేషం ఏర్పడిన రీతిని పలుకుతున్నారు.

వ్యాఖ్యానం– (ము*ற்ఱ*త్తూడు పుగుందు) " ఇతడు, మనం చిన్న పిల్లలం అయినా, మన విషయంలో తగని సంశ్లేషాన్ని ఎదురు చూస్తున్నాడు. ఇతనికి

కనిపించేటట్లు నిలిస్తే తుంటరితనం చేయకుండా వదిలిపెట్టడు. అందుచేత ఇతడు చూచేటట్లుగా నిలవడం కంటే, చాటుగా నిలవడం మంచిది" అని అందరూ కలసి,

"సమేత్య మంత్రయిత్వా తు సర్వే సంగతబుద్ధయః,

ఊచుశ్చ మనసా జ్ఞాత్వా వృద్ధం దశరథం నృపమ్"

(శ్రీరామాయణం – అయోధ్యాకాండ –2–20)

(జనులు అందరూ కలసి ఆలోచించి, ఒకే నిర్ణయానికి వచ్చినవారై, దశరథుడు వృద్ధుడై ఉన్నాడని భావించి, తెలుసుకుని, అతనితో ఈ విధంగా అన్నారు) అనే విధంగా నిశ్చయించుకుని, ఆ విధంగా దాగి ఉండేటపుడు, అందరూ ఒక్కటిగా పోతే, ఇతడు మనలను అనుసరిస్తూ వెంటబడి వస్తాడు– అని భావించి, ఒక్కొక్కరుగా పోయి, రేపల్లెలో ఉండే ఐదు లక్షల ఇళ్ళలో ఉండే కన్యలు అందరికీ చాలినంత చోటును కలిగిన ఒక ఇంటిలో ప్రవేశించి, వాకిటి తలుపు మొదలుకొని పెరటి తలుపు వరకు ఉండే అన్ని తలుపులను మూసివేసి, తాళాలను కూడా పెట్టి, ఇతనికి లోపలకు ప్రవేశించడానికి అవకాశం లేని విధంగా చేశారు. అయితే, సర్వాంతర్యామి అయిన ఇతనికి లోపలకు ప్రవేశించడానికి ఏదైనా ఒకదారి వెతకవలసిన అక్కర లేదు కదా. పెట్టిన గుర్తు చెడిపోకుండా ఉండగానే వెన్నను దొంగిలించి గలిగినవాడు కదా, ఇతడు. ఆ విధంగానే, వీరు ఎదురు చూడకపోయినాప్పటికీ, ఇతని చేతిలో చిక్కుకున్నారు. ఈ ఇంటిలో తమ సమూహం మధ్యలోకి వచ్చి అతడు నిలచి ఉండడాన్ని చూశారు. " మనం ఇతనికి తెలియకుండా దాగి వచ్చాము –అని అనుకున్నాము. ఇతడు మనకు ముందుగానే వచ్చాడు. మనం దాగి రావడం చాలా బాగున్నదే! ఏమి పని చేశాము? ఇతని చేతిలో చిక్కుకున్నాము కదా!. ఇక, ఇతడు కంటిలో పడకుండా తప్పుకునే దారి ఏది?" అని ఆలోచించి, ఏదారీ కనపడకుండా ఉన్నందున, సిగ్గుపడి తలవంచుకొని నిలుచున్నారు. వారు ఆ స్థితిలో ఉండే సన్నివేశాన్ని "ముఱ్ఱత్తాడు పుగుందు" అని ఆరంభమయే ఈ పాశురం తెలుపుతున్నది.

(నిన్ ముగమ్ కాట్టి) ఒక్కొక్క కన్య వంచుకొని ఉండే తలను పైకెత్తి నిమిరి, ప్రత్యేకంగా ఒక్కొక్కరి దగ్గర " నేను వచ్చాను చూశారా! మీకు వెనుకబడిపోయానే! మీతో పాటు వచ్చే భాగ్యాన్ని కోల్పోయానే! ఏ దారిలో

వచ్చారు? మీరు ఇంత దూరం నడచి వచ్చినందున మీ కాళ్లు చాలా నొప్పి పుట్టి ఉంటాయే! " అని ఈ విధంగా ఒక్కొక్కరితో మాటను శ్రీకృష్ణుడు చెప్పాడు. " మనం అనుకున్నది జరగలేదు" అని తాము ఓడిపోవడాన్ని భావించి, గోపికలు సిగ్గును పొందారు.

(పున్ ముఱువల్ శెయ్ దు) ఆ విషయాన్ని గ్రహించి, శ్రీకృష్ణుడు తన విజయం తెలిసేటట్లుగా మందహాసాన్ని చేశాడు. "మనం ఇతనికి ఓడిపోయి, సిగ్గును పొందడాన్ని ఇతడు గ్రహించకూడదు. మనం ఏదో ఒక కార్యంలో లగ్నమైనట్టుగా భావిస్తూ ఉందాం" అని వారు తలచి, అక్కడనే బొమ్మరిళ్ళను కట్టడం ఆరంభించారు.

"వీరు ఇక్కడే నా ముందు ఉండి, ఇంకొక పనిని చేస్తున్నట్లుగా నటిస్తున్నారే! " అని కృష్ణుడు కోపాన్ని పొంది, బొమ్మరిళ్ళను కట్టడానికి మనస్సు సహకరించని విధంగాను, చేతులు సహకరించని విధంగాను కొన్ని చేష్టలను చేశాడు. దానిని చూసి, గోపికలు ఇక చెబుతున్నారు.

(శిఱ్ఱిలోడెంగళ్ శిందైయుమ్ ★ శిదైక్క క్కడవైయో? గోవిందా) గోవిందుడవైన నీకు పశువులను మేపడమే కదా పని. కన్యలను బాధ పెట్టడం కూడా ఇప్పుడు నీ పని అయినదా? మా బొమ్మరిళ్ళను పడగొట్టడమే కాకుండా, ఇంకా, మళ్లీ ఆ బొమ్మరిళ్ళను కట్టడానికి సాధ్యం కాని రీతిలో మా మనస్సులను కూడా చిదిమి వేయడం న్యాయమా?

(ముఱ్ఱ మణ్ణిడమ్ తావి విణ్ణుఱ నీణ్డళందు కొణ్డాయ్! ఎమ్మై) తనకు ఒక వస్తువును ఇచ్చినవారిని (తనకు సహాయం చేసినవారిని) పాడు గోతిలో తోసి వేసేవారివలె, నీకు మూడడుగుల నేలను దానం చేసిన మహాబలిని ఆ క్షణంలోనే పాతాళంలో గెంటి వేశావు కదా నీవు. " ఇఱైప్పొழுదిల్ పాతాళమ్ కలవిరుక్కై కొడుత్తుకంద ఎమ్మాన్" (పెరియాழ்వార్ తిరుమొழி – 4– 9–7) (క్షణకాలంలో పాతాళ లోకంలో మహాబలికి రాజ్యాన్ని ఇచ్చి ఆనందించిన మా స్వామి) అని చెప్పబడినవాడవుకదా, నీవు – అని అన్నారు.

"ఇక ఇంతకంటే మించిన ఏమి అపవాదును నేను వినాలి? అపవాదులోని ఉన్నత దశను పొందాను. ఇంతకుమించి చెప్పవలసిన నింద లేదు" అని శ్రీకృష్ణుడు

భావించి, వారి వస్త్రాలను దొంగిలించి, వారి శరీరాలను ఆలింగనం చేసుకొని, వారు తల్లుల ముందు నిలవడానికి వీలులేని రీతిలో చేశాడు. ఈ విషయం ఇకపై చెప్పబడుతున్నది.

(ఎమ్మ ప్పఱ్ఱి మెయ్ ప్పిణక్కిట్టక్కాల్) "మమ్ములను బలవంతంగా పట్టుకొని, శరీరాలను ఆలింగనం చేసుకుంటే"– అని అర్థం. " ఇది మీకు చాలా సహించడానికి సాధ్యం కానిదిగా ఉన్నదా? నాతో ఆలింగనం చేసుకోవడం సుఖంగా ఉన్నదా? గొప్ప మునులు అందరూ నా మేనితో ఆలింగనం చేసికోవాలి అని కదా ఆశపడుతున్నారు. మీకు అక్కరలేదా? " అని శ్రీకృష్ణుడు అన్నాడు. దానికి సమాధానాన్ని ఇక పలుకుతున్నారు.

(ఇంద ప్పక్కమ్ నిన్ఱవర్ ఎన్ శొల్లార్?) "మాకు ఇది కావలసినదే! మేము కోరుకున్నదే! అయినప్పటికీ మమ్ములను ఈ దశలో చూచే దగ్గర ఉండేవారు అపనిందను పలుకుతారు కదా! " అని అంటున్నారు. ఇందువల్ల గోపికలకు శ్రీకృష్ణునితో తమకు సంశ్లేషం సంభవించడం ఇక్కడ సూచించారు.

"పురుషులు అయిన ఆళ్వారులు నాయకీ భావాన్ని ఆరోపించుకొని పలికేటప్పుడు " ఒరు నాన్ఱు తడి పిణక్కే" (తిరువాయ్ మొழி –6–2–7) (ఒకనాడు కర్రలతో దెబ్బలాట సంభవిస్తుంది) అని, "పందుమ్ కழలుమ్ తందు పోగు" (పెరుమాళ్ తిరుమొழி –6–2–1) (నా బంతిని, గచ్చకాయలను ఇచ్చి వెళ్ళు) అని, "ఎన్ శినమ్ తీర్వన్ నానే" (నా కోపం తీర్చుకుంటాను) (పెరుమాళ్ తిరుమొழி6–8) అని నిష్ఠూరంగా మాట్లాడడం వలె కాకుండా, ఈమె సహజంగానే సౌకుమార్యం అతిశయించి ఉండే స్త్రీ కనుక, అంతకు మించి, సంశ్లేషంతో ఒక సౌకుమార్యం కలిగి ఉన్నందువల్ల చాలా మెత్తగా మాటలను పలుకుతున్నది –అనేది ఇక్కడ స్పష్టమవుతున్నది చూశారా! " అని నంబిళ్ళై ఈ సందర్భంగా ఆశ్చర్యపడి సూక్తిని అనుగ్రహించారట.

★★★★★

శీతైవా యముత ముణ్డాయ్! ఎఙ్గళ్ శిఱ్ఱిల్ నీ శితైయేలెన్ఱు
వీతివాయ్ విళైయాడు మాయర్శిఱుమియర్ మఴలై చ్చొల్లై
వేతవాయ్ త్తొఴిలార్కళ్ వాఴ్ విల్లిపుత్తూర్మన్ విట్టుశిత్తన్ తన్
కోతై వాయ్ త్తమిఴ్వల్లవర్ కుఱైవిన్ఱి వైకున్దమ్ శేర్వరే. 10

ఇరణ్డామ్ తిరుమొఴి ముఱ్ఱిఱ్ఱు

శీతై = సీతాదేవియొక్క, వాయ్ అముతమ్ = అధరామృతాన్ని, ఉణ్డాయ్ = ఆస్వాదించినవాడా!, ఎఙ్గళ్ శిఱ్ఱిల్ నీ శితైయేల్ ఎన్ఱు = మా చిన్న ఇళ్ళను నీవు చిదిమివేయవద్దు. అని, వీతివాయ్ = వీధుల్లో, విళైయాడుమ్ =ఆడుకొనే, అయర్ శిఱుమియర్ = గొల్లకులంలోని చిన్న పిల్లల, మఴలై చ్చొల్లై = తీయని పలుకులను (పురస్కరించుకొని), వేతమ్ వాయ్ =వేదాన్ని ఉచ్చరించే నోటిని కల, తొఴిలార్కళ్ = పుత్రిక, కొతై = ఆణ్డాళ్యొక్క, వాయ =సూక్తుల నుండి ఆవిర్భవించిన, తమిఴ్ = ద్రావిడపాశురాలను, వల్లవర్ = అభ్యసించగలవారు, వైకున్దమ్ శేర్వరే = వైకుంఠాన్ని చేరుతారు, నిశ్చయం.

వ్యా :- పత్తామ్బాట్టు. (శీతైవాయముత ముణ్డాయ్) "ఈషదున్నమ్య పాస్యామి రసాయన మివోత్తమమ్" (రామా.యుద్ధ-5-13) ఎన్గిఱపడియే "పరువమ్ నిరమ్బినవళోడే ఇత్తీమ్బుకళ్ శెయ్‌తాలన్ఱో ఉనక్కు ప్రయోజన ముళ్ళతు! ఉన్ నినైవఱిన్దు పరిమాఱుక్కైక్కు అళవిల్లాత ఎఙ్గళ్ శిఱ్ఱిలై వన్దు శితైయాతేకొళ్' ఎన్ఱు. (వీతి వాయిత్యాది) ఎల్లారుమ్ తిరళు మిడత్తిలే మఱైక్కవేణ్డు మవై మఱైక్క అఱియాతే పరియట్టఙ్గళై యిట్టువైత్తు, స్వైరమాక విళైయాడుకిఱ పరువమ్ నిరమ్బాత ఇడైప్పెణ్గళుడైయ నిరమ్బా మెన్ శొల్లై.

(వేతవాయిత్యాది) వాయాల్ ఉచ్చరిప్పతు అడఙ్గలుమ్ వేదశబ్దమాకైయాలే, శెయ్‌వతు అడఙ్గలుమ్ వైదికక్రియైయాయిరుక్కిఱ బ్రాహ్మణర్ వర్తిక్కిఱ శ్రీవిల్లిపుత్తూరుక్కు ప్రధానరాన పెరియాఴ్వార్ తిరుమకళుడైయ భగవదనుభవమ్ "వాచః క్రమవర్తిత్వాత్" వఴిన్దు పుఱప్పట్ట శొల్లై అభ్యసిక్కవల్లవర్కళ్. అణైత్త అనన్తరమ్ "ఇన్ద ప్పక్కమ్ నిన్ఱవరెన్ శొల్లార్" ఎన్నుతల్, అన్ఱిక్కే, కామన్ కాలిలే విఴుతల్ శెయ్యవేణ్డాతే, అణైత్త అనన్తరమ్ అరుకు నిఱ్పారు మెల్లామ్ "పణియా వమరరాన" (తిరువాయ్-8-3-6) నిత్యసిద్ధరే యామ్బడియాన దేశత్తిలే పోయ్ ప్పుక ప్పెఱువర్కళ్.

ఇరణ్డామ్ తిరుమొఴి వ్యాఖ్యానమ్ ముఱ్ఱిఱ్ఱు

అరు :- పత్తామ్బాట్టు. (శితై యిత్యాది). "పీతి" -తెరు. 'వాయ్'- ఇడమ్. 'మ*ఱు*లై'- ఇళమై. 'వాయ్'- స్వరమ్. (కోతైవాయిత్యాది). కోతైవాయాలే శొల్లప్పట్ట తమి*ఱా*న్ను విశేషిత్తు- నినైత్తు చ్చొల్లుకైయన్డిక్కే, భగవదనుభవమ్ వ*ఱి*న్ద శొల్- ఎన్దపడి.

అరుమ్బదమ్ ము*ఱ్*ఱి*ఱ్*ఱు

పదవ పాశురం –

అవతారిక – ఈ దశకాన్ని అనుసంధించినవారికి కలిగే ఫలాన్ని చెప్పి దశకాన్ని ముగిస్తున్నారు.

వ్యాఖ్యానం –

(శిదై వాయ్ అముదముణ్డాయ్!)

"కదా ను చారుబింబోష్ఠం తస్యాః పద్మ మివాననమ్,

ఈషదున్నమ్య పాస్యామి రసాయన మివోత్తమమ్"

(శ్రీరామాయణం –యుద్ధకాండ–5 –13)

(ఆ సీతాదేవి యొక్క తామర పువ్వు వంటి ముఖాన్ని కొంచెం పైకెత్తి, దొండ పండు వంటి అందమైన ఆమె అధరాన్ని గొప్పదైన రసాయనాన్ని వలె, ఏనాడు నేను పానం చేస్తానో కదా!) అనే విధంగా బాగా పరువం నిండిన సీతాదేవితో ఇటువంటి లీలను చేస్తే నీకు ప్రయోజనం ఉంటుంది. చిన్నపిల్లలం అయిన మాతో ఇటువంటి వాటిని చేస్తే ఏమి ప్రయోజనం? "అని అంటున్నారు.

(ఎంగళ్ శి*ఱ్*ఱిల్ నీ శిదైయేల్ ఎన్ఱు) " నీ అభిప్రాయాన్ని తెలుసుకొని, దానికి తగినట్లుగా ప్రవర్తించడానికి తగిన విధంగా ఉండే వయస్సు జ్ఞానం లేని మా బొమ్మరిళ్ళను పడగొట్టవద్దు" అని,

(వీది వాయ్ విళైయాడుమ్ ఆయర్ శిఱుమియర్ మழలై చ్చొల్లై) అందరూ ఊడి ఉండే వీధి మధ్యలో రహస్యంగా దాచుకోవలసిన అవయవాలను దాచుకోవడకూడా తెలియకుండా ఉండేవారు. వస్త్రాలను తారుమారుగా కట్టుకొని, ఇష్టం వచ్చినట్లు ఆడుకునేవారు, వయస్సు నిండనివారైన చిన్న గొల్ల పిల్లల మాటలను,

(వేద వాయ్ త్తొழిలార్ కళ్ వాழ ★విల్లిపుత్తూర్ మన్ విట్టుశిత్తన్ తన్ కోదై వాయ్ త్తమిழ வల్లవర్) నోటితో ఉచ్చరించేది అంతా వేదశబ్దాలు అయినందున, చేసే కార్యాలు అన్ని వైదికమైన కార్యాలై ఉండే బ్రాహ్మణులు నివసించే శ్రీవిల్లిపుత్తూరుకు నాయకులైన విష్ణుచిత్తులు అనే పెరియాళ్వారుల ప్రియ పుత్రిక అయిన గోదాదేవి యొక్క నోటినుండి క్రమక్రమంగా అవతరించినవై, భగవదనుభవం నిర్గమించగా, ఆవిర్భవించిన వాక్కులై ఉండే ఈ పది పాశురాలను అర్థంతో అనుసంధించగలిగినవారు,

(కుఱై విన్ఱి వైకుందమ్ శేర్ వరే) గోదాదేవివలె, ఆలింగనం చేసుకోగానే "ఈ వైపు ఉండేవారు ఏమంటారో!" అని భయపడి మాటలను పలకడం అనే కొరత ఏమీ లేకుండా, కాముని పాదాలపై పడవలసిన కొరత లేకుండా, ఆలింగనం చేసుకోగానే, దగ్గర ఉండేవారందరూ "పణియా వమరర్" (తిరువాయ్ మొழி– 8 –2 –6) (కైంకర్యం చేసే నిత్యసూరులు) అని అనబడే నిత్యసూరులై ఉండే విధంగా, శ్రీవైకుంఠాన్ని చేరి అనుభవించగలుగుతారు.

రెండవ దశకం వ్యాఖ్యానమ్ పూర్తి అయినది.

★★★★★

మూన్ఱామ్ తిరుమొழி – కోழி అழைప్పదన్.

అవ:- "తొట్టుతైత్తు నలియేల్ కణ్డాయ్" (నాచ్చి.తిరు-2-8) ఎన్నుమ్బడియాక వన్దు స్పర్శిత్తు. అనన్తరమ్, "ఎమ్మై ప్పఱ్ఱి మెయ్ప్పిణక్కిట్టక్కాల్" (నాచ్చి.తిరు-2-9) ఎన్నుమ్బడియే ఇరువరుమ్ ఇరణ్డు ఉడమ్బాయిరుక్కై యన్ఱిక్కే, ఓరుడమ్బేన్ఱే ప్రతిపత్తిపణ్ణలామ్బడి సంశ్లేషమ్ ప్రవృత్తమాయ్, అప్పడి వృత్తమాన సంశ్లేషన్దాన్, కాయ్న్దు పొరున్దుమాపోలే పిరిన్దు కూడావిడిల్ ఇరణ్డు ధర్మియుమ్ అழிయుమళవాక, ఇత్తై అనుసన్ధిత్తు, ఇవర్ కళుడైయ బన్ధువర్గమానతు, "శిఱుపెణ్గళై ఇழக్కవొణ్ణాతు; ఇప్పడి పిఱన్దునిన్ఱ పిన్బు ఇని ప్పోక్కడి ఎన్?" ఎన్ఱు పార్త్తు, ఇవర్కళై క్కొణ్డుపోయ్ నిలవఱైకళిలే అడైక్క; అవర్కళుమ్, పిరివాఱ్ఱమాట్టామే, "ఉపవాసకృశాం దీనామ్" (రామా-సుంద-15-19) ఎన్ఱు శొల్లుకిఱపడియే ఆఱ్ఱామై యెల్లా ముడైయరాయ్, ఇవనుమ్, "న మాంసం రాఘవో భుఙ్క్తే" (రామా.సుందర-36-41,42)ఎన్ఱుమ్, "నైవ దంశా న్న మశకాన్" ఎన్ఱుమ్ పెరుమాళ్ కడిత్తతుమ్ ఊర్న్దతుమ్ అఱియాతే యిరున్దాప్పోలే యిరున్దతు.

అతుక్కు అడి ఎన్? ఎన్నిల్, "త్వద్గతేనాన్తరాత్మనా" (రామా-సుంద-36-42) "పరకాయప్రవేశమ్ పణ్ణియిరుప్పార్క్కుమ్ ఒన్ఱు తెరియుమో?, తమక్కు ఉణర్త్తియుణ్డా కిలన్ఱో అవై అఱియవల్లరావతు" ఎన్నుమ్బడియాయ్, ఇవర్కళొరుకాల్ ఉఱఙ్గాతిరుక్కిల్, "అనిద్ర స్సతతమ్" (రామా-సుందర-36-44) ఎన్నుమ్బడియాయ్, ఇత్తలై "ఊర్ధ్వం మాసా న్న జీవిష్యే" (రామా.సుందర-38-67) ఎన్నిల్, "న జీవేయం క్షణ మపి" (రామా.సుందర-66-10) ఎన్గిఱపడియే ఒరు క్షణముమ్ జీవిక్కమాట్టాత పడియిఱే అవన్బడి.

ఇప్పడి ఇరణ్డుతలైక్కుమ్ ఆఱ్ఱామై కరైపురణ్డిరుక్క, పెణ్గళుడైయ దశైయై అనుసన్ధిత్త పిత్రాదికళ్. "ఇవర్కళై నాన్ముడియ నిరోధిక్కిల్ ఇழక్కు మత్తనై యాయిరున్దతు. నామే శేర్త్తువిట్టో మాక వొణ్ణాతు. ఇని ఇఙ్గనే ఒరు వழிయిడువోమ్. 'పెణ్గళ్ వరలాభత్తుక్కాక ప్పనినీరాడ' ఎన్ఱు ఒన్ఱుణ్డు శెయ్తు పోరువతు; అత్తై ఇవర్కళ్ శెయ్వార్కళ్. తఙ్గళ్ నినైవిలే అతువుమ్ ఫలిక్కిఱతు. నామ్ ఇతు తన్నై యఱిన్దో మాకాతొழிకిఱోమ్" ఎన్ఱు ఇవర్కళ్ తాఙ్గళ్ తఙ్గళిలే సమయమ్ పణ్ణియిరుక్క; అవనుమ్, పిరిన్దపోతు తొడఙ్గి ఇవర్కళిడైయాట్టమ్ ఆరాయుమతువేయిఱే అవనుక్కు ప్పణి. ఆకైయాలే, తాన్ పిరిన్ద పిన్బు పిఱన్దవై యడైయ పఞ్చలక్షమ్ కుడిక్కాట్టిల్ పెణ్గళుక్కుమ్ తనిత్తనియే ఆళిట్టు ఆరాయ్న్దు, ఊరిల్ పిఱన్ద విశేషఙ్గళుమ్ పిఱక్కిఱవైయుమ్, పిఱక్కప్పుకుకిఱవైయుమ్ అఱిన్దు, ఇప్పడి పనినీరాడప్పోవతాక అధ్యసిత్తిరున్దార్కళెన్ఱు కేట్టు, తానుమ్ ఒక్కప్పోవతాక క్కణిశిత్తిరుక్క;

అవర్కళుమ్, "ఇవనోట్టై సంశ్లేషన్దాన్ పొఱుక్కప్పోకాతు. అతుక్కుమేలే విశ్లేషవ్యసనన్దాన్ పొఱాఱ్ఱప్పోకాతు. సంశ్లేషమో విశ్లేషాన్తమాయల్లతిరాతు. ఆనపిన్బు, అవనోడే సంశ్లేషిత్తు, పిన్నై ప్పిరిన్దు పడుమ్ వ్యసనత్తిల్, మున్బుఱ్ఱ విరహ జ్వరత్తుక్కు ప్పరిహారమాక నీరిలే పోయ్ ముழுకి, అత్తాల్ వన్ద ఆశ్వాసత్తై ప్పెఱ్ఱిరుక్క అమైయుమ్. అతు శెయ్యు మిడత్తిల్ నాముమ్, అవనుమాయ్ మున్బు కుళిత్తుప్పోరుమ్ పొయ్కైయిలే పోకిల్ అవన్ అఱిన్దు వరుమ్. ఆనపిన్బు, అవఱియాతతొరు పొయ్కై తేడిప్పోకవేణుమ్. అతు శెయ్యుమిడత్తిల్ తిరళప్పోకిల్ అవన్ అఱియుమ్. ఆనపిన్బు, ఒరువరొరువరాకప్పోవోమ్. పోమిడత్తిలుమ్ వழி తెరియాతపడి ఇట్ట అడియై అழிత్తుక్కొణ్డు పోవోమ్" ఎన్ఱు ఎల్లారుమ్ పోనార్కళ్.

అవ్వళవిలే, ఇవనుమ్ ఇవర్కళై ప్పెఱుకైక్కు "ఎతిర్శూழல் పుక్కు" (తిరువాయ్-2-7-6) త్తిరివానొరువనిఱే. ఇవర్కళ్ నినైవై యఱిన్దు, "ఇనిత్తాన్, తిరువయోద్ధ్యై యిలుళ్ళారైప్పోలే వழிమాఱిప్పోనాల్ అఱిన్దిలోమ్" ఎన్ఱు మీళుమ్ ఇళిమ్బునన్దే. "ఇయేష పద మన్వేష్టు శ్చారణాచరితే పథి" (రామా.సుందర-1-1) ఎన్గిఱపడియే అడియొఱ్ఱినాన్; ఇవన్దాన్, "ఇరుళన్న మామేని" (పెరియతిరు-26) ఎన్గిఱపడియే ఇరుళోడే వికల్పిక్కలాయిఱే తిరుమేని యిరుప్పదు. ఆకైయాలే ఛాయావానై ఛాయై పిన్ శెల్లుమాపోలే, ఇవర్కళ్ నిழలిలే యొతుఙ్గి ప్పోయ్ ముఱ్పట్టు క్కరైయై ప్పఱ్ఱినాన్. ఇవర్కళుమ్ ఇడైప్పెణ్గళాకైయాలే పరియట్టఙ్గళైయుమ్, ఆభరణఙ్గళైయు మడైయ క్కరైయిలే యిట్టువైత్తు ప్పోయ్ జలత్తిలే అవగాహిత్తార్కళ్. అవ్వళవిల్ ఇవఱ్ఱై యడైయ వారిక్కొణ్డు పెరియ వేగత్తోడే కురున్దిన్మేలే యేఱి త్తన్నై త్తెరియాతపడి మఱైయనిన్దాన్.

ఇవర్కళుమ్, కరైయిలే యేఱి ప్పార్త్తవిడత్తిల్ అవై కాణామైయాలే, "ఇరున్దపడి యెన్ ?" ఎన్ఱు తుణుక్కెన్ఱు, "నమ్మోడన్కూడ వన్దారొరువరుముణ్డో ? ఇతు ఆకాశమ్ కొణ్డతో? దిక్కుకళ్ కొణ్డతో?, ఇక్కుళమ్ కొణ్డతో ? కృష్ణన్ కొణ్డానో ?" ఎన్ఱు ఇఙ్గనే కలఙ్గి, 'కిన్ను స్యా చ్చిత్తమోహో௨ యమ్" (రామా.సుందర-34-23) ఎన్గిఱపడియే తిరువడి మున్నే యిరున్దు వార్త్తై శొల్లానిఱ్కచ్చెయ్తేయుమ్, "ఇతు ఇన్నిలత్తిల్ సమ్భవిప్పతొన్ఱల్ల" ఎన్ఱిరున్దపడియాలే, "ఇతు చిత్తస్ఖలనమ్ పిఱన్దతో ?" ఎన్ఱుమ్, "ఉన్మాదజో వికారో వా స్యాదియం మృగతృష్ణికా" (రామా.సుందర-34-23) ఎన్గిఱపడియే "ఇతు ఉన్మాదమో? ప్రకృతివికారమ్ పిఱన్దతో? ఇతు ఇరున్దపడియెన్" ఎన్ఱు శఙ్కిత్తు ప్పిన్బు తెళిన్దాప్పోలే, ఇవర్కళుమ్ అనేకత్తై శఙ్కిత్తు; ఇవర్కళ్ ఎఙ్గుమ్ "పరకు పరకు" ఎన్న ప్పార్త్తుక్కొణ్డు వారా నిఱ్క, ఇవనై క్కురున్దిన్మేలే కణ్డార్కళ్.

కణ్డ అనన్తరమ్ “ఇవన్ నమ్మై మడిపిడిత్తు వన్దాన్, నాముమ్ ఇవనై మడిపిడిత్తు వాజ్గినోమాయ్ విరకేతో ?” ఎన్రు పార్త్తు, “ఇవనై ఇరప్పార్. ఏత్తువార్, వాౙ్త్తువార్, శీఱువాఱాయ్, ఇవనై ఇప్పడి తీమ్బు శెయ్యప్పెఱ్ఱువిట్ట తాయు మొరుత్తియే !” ఎన్రు అవళై వెఱుప్పార్, తజ్గళ్ ఆఱ్ఱామైయై అఱివిప్పారాయ్, ఇప్పడి బహుప్రకారజ్గళాలుమ్ అనుసన్ధిక్క, అవనుమ్, పరియట్టజ్గళుమ్ కొడుత్తు సంశ్లేషిత్తానాయ్ త్తలై క్కట్టుకిఱతు.

అవతారికై ముఱ్ఱిఱ్ఱు

అరు :- కోౙి ప్రవేశే. కాయ్న్దు పొరున్దుమతు - మృద్భాణ్డమాతల్; ఇరుమ్బాతల్; పొన్ ముతలానవై, అతావతు- మృద్భాణ్డమ్ మనైన్దఱుత్తవుడనే కొట్టినాల్ అౙియుమ్, కాయ్న్దు కొట్టినాల్ నీరన్ధ్రమాక ప్పొరున్దుమాపోలేయుమ్, ఇరుమ్బు ముతలానవై మౙు వెౘ్హ క్కాయ్న్దాల్ నీరన్ధ్రమాక ప్పొరున్దు మాపోలేయుమ్, ఇవర్కళుమ్ కూడినవాఱే యిరున్దాల్ ఉన్మత్తకరసమాయ్ అౙివర్కళ్; పిరిన్దు కూడినాల్ నన్ఱాక క్కూడి ధరిప్పార్కళెన్రపడి.

అతువుమ్- సంశ్లేషముమ్. కుడిసమూహత్తై ప్పఱ్ఱ “కుడిక్కాడు” ఎన్గిఱతు. పిఱన్ద విశ్లేషజ్గళావతు- నిలవరైకళిలే పెణ్గళై యడైత్తతు; పిఱక్కిఱవైకళావతు- పిత్రాదికళ్ అవర్కళై నీరాడ చ్చొన్నవైకళ్; పిఱక్క ప్పుకుకిఱవైకళ్- పెణ్గళ్ నీరాడప్పోకిఱవై. తిరువడి పిరాట్టియై త్తేడ అడి యొఱ్ఱినాప్పోలే అడియొఱ్ఱి ప్పోనాన్; అడియొఱ్ఱిప్పోనాల్ అవర్కళ్ అఱియార్కళో ? ఎన్న; అరుళిచ్చెయ్కిఱార్ (ఇవన్ తానిత్యాది).

(మడి పిడిత్తు) -చాటు. పుడైవైక్కాక వన్దానెన్రర్థమ్; శణ్డై యిడ- ధ్వని. “తొౙుతోమ్” ఎన్రత్తై ప్పఱ్ఱ (ఇరప్పార్) ఎన్రతు. “మతువిన్ తుౙాయ్ముడి మాలే” ఇత్యాదియై ప్పఱ్ఱ (ఏత్తువార్) ఎన్రతు. ‘కూత్తాడ వల్ల ఎజ్గోవే” ఎన్రైయాలే వాౙ్త్తుకై సిద్ధమ్. “కురక్కరశు’ “మౙైమైయిలీ” ఎన్రైయాలే (శీఱువార్) ఎన్రతు. “అజ్ఞ పురప్పాళ్” ఇత్యాదియై ప్పఱ్ఱ (ఇవనై) ఎన్రతు. “తడత్తవిౙ్తామరై” ఇత్యాదియై ప్పఱ్ఱ (తజ్గళాఱ్ఱామై యఱివిప్పారాయ్) ఎన్రతు. మేలిల్ తిరుమొౙియిలే విశ్లేషిత్తు క్కూడలిౙైక్కైయాలే ఇత్తిరుమొౙియిలే సంశ్లేషమ్ అర్థాత్సిద్ధమ్.

అరుమ్బదమ్ ముఱ్ఱిఱ్ఱు

మూన్రామ్ తిరుమొౙి – కోౙి అళైౙప్పదన్.

"తొట్టుదైత్తు నలియేల్ కండాయ్" (తాకి కూలగొట్టి బాధ పెట్టకుసుమా) (2–8) అని గోపికలు పలికేటట్లుగా, వారిని తాకి తరువాత "ఎమ్మై ప్పఱ్ఱి మెయ్ ప్పిణక్కిట్టక్కాల్" (2–9) (పిల్లలను ఆలింగనం చేసుకుంటే) అని

చెప్పేటట్లుగా, ఇద్దరూ వేరు వేరు శరీరాలను కలిగి ఉండే స్థితి పోయి, ఒకే శరీరం అనే భావించేటట్లు ఇద్దరికీ సంశ్లేషం ఏర్పడింది. ఈ విధంగా సంభవించినది "కూడల్" అనే సంశ్లేషం, కుమ్మరివాడు కుండను చేసేటప్పుడు ఆ కొండ యొక్క రెండు భాగాలను వేడి చేసి, ఒకటిగా చేసేటట్లుగా, కంసాలి ఇనుప పాత్రను చేసేటప్పుడు రెండు భాగాలను బాగా నిప్పులో పెట్టి వేడి చేసి, ఒకటిగా చేసేటట్లుగా, వీరిని కూడా విశ్లేషంతో తప్తం చేసి, తిరిగి కలుపకుండా, ఎల్లప్పుడూ కూడిన రీతిలోనే ఉంటే, ఆనందం తల మునకలు అవుతుంది, నాయకీ నాయకులు ఇద్దరి కూడా ప్రాణాలు కోల్పోతారు– అనే భావన చేత, వీరి బంధువులు, "ఈ కన్యలకు ఇటువంటి స్థితి ఏర్పడకుండా ఉండే దారి ఏది?" అని ఆలోచించి, శ్రీకృష్ణుని దగ్గర నుండి వీరిని విడదీయడం కోసం వీరిని తీసుకుని పోయి, తమ ఇంటి లోపల గదులలో దాచి పెట్టారు. గోపికలు కూడా శ్రీకృష్ణ విశ్లేషం సహించలేక,

"ఉపవాసకృశాం దీనాం నిఃశ్వసంతీం పునః పునః,

దదర్శ శుక్లపక్షాథౌ చంద్రరేఖా మివామలామ్"

(శ్రీరామాయణం– సుందరకాండ– 15– 19)

(ఉపవాసం వల్ల మిక్కిలి చిక్కిపోయినది, చూస్తే విచారించదగినదై ఉన్నది, మాటిమాటికి నిట్టూర్పులు విడుస్తూ ఉన్నదై ఉండే సీతాదేవిని హనుమంతుడు శుక్లపక్షం ఆరంభంలో ఏ దోషం లేకుండా వెలిగే చంద్రలేఖను వలె చూసాడు) అనే విధంగా సీతాదేవికి కలిగిన ఆర్తి అంతా కలిగినవారయ్యారు.శ్రీకృష్ణుడు కూడా,

"న మాంసం రాఘవో భుంక్తే న చాపి మధు సేవతే,

నైవ దంశాన్ న మశకాన్ న కీటాన్ న సరీసృపాన్,

రాఘవో ఒ పనయేత్ గాత్రాత్ త్వద్గతేనాంతరాత్మనా"

(శ్రీరామాయణం– సుందరకాండ– 36– 41, 42)

(అమ్మా! నీ విషయంలో అభినివేశాన్ని కలిగిన మనసును కల రాఘవుడు మాంసాన్ని భుజించడం లేదు, వధువును సేవించడం లేదు, తన శరీరాన్ని కరిచే

ఈగలను, దోమలను, కీటకాలను, పాములను శరీరం నుండి తొలగించడం లేదు) అనే విధంగా శ్రీరామునివలె తనను కరిచేవానిని, తనపై పాకేవానిని వేనిని తెలియకుండా ఉన్నాడు. ఈ విధంగా ఉండడానికి కారణాన్ని హనుమంతుడు "త్వద్గతేనాంతరాత్మనా" నీ విషయంలో మనస్సులో అవినివేశాన్ని కలిగి ఉండడం వల్ల) అని తెలియజేశాడు. పరకాయ ప్రవేశం చేసినవారికి తమ శరీరంలో చైతన్యం లేకుండా ఉండేటట్లు, నాయకికి తన మనసును వశం చేసిన నాయకునకు తన శరీరంలో ఏమి జరిగినా తెలిసే అవకాశం లేదు కదా. నాయకి ఒక సమయంలో నిద్రించలేదంటే,

"అనిద్రః సతతం రామః సుప్తోపి చ నరోత్తమః,

సీతేతి మధురాం వాణీం వ్యాహరన్ ప్రతి బుద్ధ్యతే"

(శ్రీ రామాయణం –సుందరకాండ– 36– 44)

(సీతకు దూరమైన రాముడు ఎల్లప్పుడూ నిద్ర లేనివాడుగానే ఉన్నాడు. నరశ్రేష్ఠుడైన అతడు నిద్రించినా, " సీతా "అనే అందంగా పలుకుతూ మేల్కొంటున్నాడు) అనే విధంగా ఎల్లప్పుడూ నిదురించకుండా కదా ఉంటాడు, నాయకుడు. ఈమె

"జీవితం ధారయిష్యామి మాసం దశరథాత్మజ,

ఊర్ధ్వంమాసా న్న జీవిష్యే సత్యేనాహం బ్రవీమి తే"

(రామాయణం– సుందరకాండ –38 –67)

(ఆర్యపుత్రా! నేను నా ప్రాణాన్ని ఒక నెల కాలం మాత్రమే ధరించి ఉంటాను. ఒక నెలకు నుంచి నా ప్రాణాలను నేను ధరించలేను– అని ప్రమాణం చేసి నీకు చెబుతున్నాను) అని అంటే, నాయకుడు అయిన రాముడు

"చిరం జీవతి వైదేహీ యది మాసం ధరిష్యతి,

న జీవేయం క్షణమపి వినా తామసితేక్షణామ్"

(రామాయణం –సుందరకాండ– 66 –10)

(సీత ఒక నెలపాటు ప్రాణాలను ధరించి ఉంటే, చాలా కాలం ప్రాణాలను ధరించినది కాగలదు. నల్లని అందమైన కన్నులను కలిగిన ఆమెను విడచి నేను ఒక క్షణం కాలం కూడా జీవించలేను) అని పలికేటట్టు, ఒక క్షణం కూడా ఈమైను విడచి జీవించలేని స్వభావాన్ని కలిగినవాడై ఉంటాడు కదా. ఈ విధంగా గోపికలకు, శ్రీకృష్ణునకు కలిగిన విరహక్లేశం అవధిని దాటింది. గోపికల ఈ స్థితిని గమనించిన వారి తండ్రి తల్లి మొదలైన బంధువులు, " వీరిని మనం చివరి వరకు కృష్ణునితో కలువనీయకుండా అడ్డుకున్నట్లయితే, మనం వీరిని కోల్పోవలసి వస్తుంది. మనమే కృష్ణునితో కలిపితే వీరికి చాలా అవకాశం ఇచ్చినట్లు అవుతుంది. అందుచేత ఈ విధంగా ఒక పనిని చేద్దాం. అది ఏమంటే, కన్యలు తగిలిన వరుని పొందడం కోసం చన్నీళ్లలో స్నానం చేయడం –అనే ఒక సంప్రదాయం ఉన్నది. దానిని చేయడానికి మనం వీరిని అనుమతిద్దాం. వీరు కోరినట్లు వీరికి కృష్ణ సంశ్లేషం లభిస్తుంది. దానిని మనం తెలియనివారివలె ఉందాం" అని తమలో తాను మాట్లాడుకుని వీరిని చన్నీళ్లలో స్నానం చేయడానికి అనుమతించారు.

కృష్ణుడు కూడా, గోపికలను విశ్లేషించిన సమయంనుండి రేపల్లెలో 5 లక్షల ఇళ్లలో ఉండే గోపికలను గూర్చి విచారించడమే పనిగా ఉన్నాడు. అందుచేత వారికి దూరమైన తరువాత ఈ కన్యల విషయంలో ఏమి జరిగుతున్నది ?అనే విషయాన్ని తెలుసుకోవడం కోసం తన స్నేహితులలో ఒక్కొక్కరిని ఒక్కొక్క గోపిక విషయంలో నియమించి, విచారించి, తల్లి, తండ్రి మొదలైన ఊరిలోనివారిలో కలిగిన మార్పులను, కలుగుతున్న మార్పులను, కలుగబోయే వాటిని కూడా తెలుసుకొని, గోపికలు చన్నీళ్ళలో స్నానం చేయడానికి పోవాలని నిశ్చయించుకున్న విషయాన్ని విని, తాను కూడా వారితో పాటు పోవడానికి ప్రయత్నం చేశాడు. ఆ గోపికలుకూడా "ఇతనితో సంశ్లేషించడం మనకు భరించదగినదిగా లేదు. సంశ్లేషం ఎల్లప్పుడూ విశ్లేషంతోనే ముగిసేదిగా ఉన్నది. అందుచేత అతనితో సంశ్లేషించడం, తరువాత విశ్లేషించడం, ఆ తర్వాత బాధపడడం కంటే, ఇప్పుడు ఉండే విరహతాపం తీరేటట్లుగా చల్లటి నీరు ఉండే చోటికి పోయి, చన్నీటిలో మునిగి, దానివల్ల ఊరటను పొందడం మంచిది. ఆ పని

చేసేటప్పుడు మనం, కృష్ణుడు కలసి ఇంతకుముందే అలవాటుగా స్నానం చేసి సరస్సుకు పోయినట్లయితే, అతడు తెలుసుకొని అక్కడకు వస్తాడు. అందుచేత, అతనికి తెలియని సరస్సును అన్వేషించి పోవాలి. ఆ విధంగా వెళ్లేటప్పుడు, అందరూ కలిసి సమూహంగా పోతే, అతడు తెలిసికుంటాడు. అందుచేత ఒక్కొక్కరుగా పోదాం. ఆ విధంగా వెళ్లేటప్పుడు కూడా, మన కాలు గుర్తులు తెలియని విధంగా వానిని చెరుపుకుంటూ పోదాం" అని తమలో తాము నిశ్చయించుకుని, ఆ విధంగానే అందరూ సరస్సు దగ్గరకు వెళ్లారు. "ఎదిర్ శూழ్ల్ పుక్కు ఎనైత్తోర్ పిఱప్పుమ్" (తిరువాయ్ మొழி–2–7–6) అనే విధంగా వీరిని పొందడం కోసం అనాదికాలంగా ఎదురు పన్నాగం చేస్తూ తిరిగే అతడు కూడా, వీరి స్థితిని చక్కగా తెలుసుకొనగలిగినవాడు కదా. వనవాస సమయంలో శ్రీరాముని వెంబడించి వచ్చిన అయోధ్యా పురజనులు రథాన్ని సుమంత్రునితో దారి మార్చి నడిపి శ్రీరాముని మోసం చేసినట్లే, దారి మార్చి, ఆది గుర్తులను జరుపుకుంటూ పోతే, "దారి తెలియలేదే" అని వెనకకు వచ్చేటట్లుగా, శ్రీకృష్ణుని మోసగించడం సాధ్యం కాదు కదా.

"తతో రావణనీతాయాః సీతాయాః శత్రుకర్శనః,

ఇయేష పద మన్వేష్టుం చారణాచరితే పథి"

(శ్రీ రామాయణం– సుందరకాండ –1–1)

(శత్రువులను బాధపెట్టే హనుమంతుడు చారణులు సంచరించే ఆకాశమార్గంలో రావణునిచే అపహరింపబడిన సీతను అన్వేషించడం కోసం వెళ్లాలని కోరాడు) అని చెప్పబడిన హనుమంతుని వలె ఈ గోపికలను శ్రీకృష్ణుడు అనుసరించాడు. " ఇరుళన్న మామేని" (పెరియ తిరువందాది –26) (చీకటి వలె నల్లని వర్ణాన్ని కల గొప్ప రూపాన్ని కలవాడు) అనే విధంగా చీకటితో పోలిన తిరుమేనిని కలవాడు కనుక, నడచి వెళ్లే వస్తువును దాని నీడ అనుసరించినట్లుగా వారిని నీడలో వెదుకుతూ పోయి, వీరికి ముందుగానే వెళ్ళి, తీరంలో దాగుకున్నాడు. వీరుకూడా గొల్ల కన్యలు అయినందున,, తమ వస్త్రాలను, ఆభరణాలను గట్టుమీద కలిపి పెట్టి, నీటిలో స్నానం చేయడం కోసం వెళ్లారు. శ్రీకృష్ణుడు వానిని అన్నిటిని మూటగట్టుకొని అక్కడ తీరంలో ఉండే కుందవృక్షం

పైకి ఎక్కి, తాను వారికి కనపడకుండా ఉండేటట్లు దాగుకున్నాడు. వీరు స్నానం చేసిన తర్వాత గట్టు మీదకు వచ్చి చూడగా, తమ వస్త్రాలు, ఆభరణాలు కనబడలేదు. "ఇవి ఎక్కడికి పోయాయి? "అని భయపడి "వీటిని ఆకాశం అపహరించిందా? దిక్కులు అపహరించాయా? లేక, ఈ సరస్సు అపహరించిందా? శ్రీకృష్ణుడే కొల్లగొట్టుకుపోయాడా? " అని పలు విధాలుగా కలతపడి,

"కిం ను స్యా చ్చిత్తమోహోయం భవేత్ వాతగతి స్త్వియమ్,

ఉన్మాదజో వికారోయం స్యాదియం మృగతృష్ణికా"

(శ్రీరామాయణం– సుందరకాండ– 34 –23)

(ఇది మనసులో కలిగిన మైకమా? వాయుప్రకోపమొ? పైత్యమా? నా స్వభావమే మారిపోయిందా? లేక, ఎండమావియా?) అనే విధంగా హనుమంతుడు సీతాదేవికి ముందుకు వెళ్లి విషయాలను చెప్పినప్పటికీ, " ఈ లోకంలో ఇది సంభవించడానికి సాధ్యమైనదా? అనే సందేహంతో "మనసు తడబడుతున్నదా? పైత్యం పట్టిందా? నా స్వభావం మారిపోయిందా? ఇది ఏ విధంగా జరిగింది? " అని సందేహపడి, తరువాత తెలివి తెచ్చుకున్న సీతాదేవివలె, ఈ గోపికలు కూడా కొన్ని విధాలుగా సందేహపడి, అన్ని దిక్కులలో చూస్తూ ఉండేటప్పుడు, శ్రీకృష్ణుడు కుందవృక్షం పైన కనబడ్డాడు. " ఈతడు మన కొంగును పట్టుకొని, మన వస్త్రాలను దొంగిలించడం కోసం వెంబడించి వచ్చాడు. మనంకూడా ఇతనిని అనుసరించి, మోసం చేసి, వీటిని తీసుకొని పోయే దారి ఏది? " అని ఆలోచించి, ఇతనిని ప్రార్థించారు, స్తుతించారు, మంగళాశాసనం చేశారు. " ఈ విధంగా తుంటరితనం చేసే ఇతనిని కన్నతల్లి కూడా ఒక తల్లియేనా? " అని యశోదా దేవిని కూడా నిందించారు. ఈ విధంగా తమ ఆర్తిని వ్యక్తం చేసేవారై, పలు విధాలుగా అతనిని ప్రాధేయపడ్డారు– అనే విషయాన్ని, శ్రీకృష్ణుడు కూడా వీరికి వస్త్రాలను, ఆభరణాలను మొదలైనవానిని తిరిగి ఇచ్చి వీరితో కలిశాడు –అనే విషయాన్ని తెలిపి, ఈ దశకం పూర్తి అవుతున్నది.

అవతారిక పూర్తి అయినది.

★★★★★

కోழி యழைప్పతన్మున్న ఙ్గడైన్దు నీరాడువాన్ పోన్దోమ్
ఆழியన్ శెల్వ నెழுన్దాన్ అరవణై మేల్ పళ్ళికొణ్డాయ్ !
ఏழைమై యాఱ్ఱవుమ్ పట్టో మిని యెన్డుమ్ పొయ్కైక్కు వారోమ్
తోழியుమ్ నానుమ్ తొழுతోమ్ తుకిలై ప్పణిత్తరుళాయే 1

అరవు అణైమేల్ = ఆదిశేషుడనే పడుకపై, పళ్ళి కొణ్డాయ్ = నిద్రించేవాడా !, కోழி అழைప్పతన్ మున్నమ్ = కోడి కూయడానికి ముందే, పోన్దోమ్ = ఇక్కడకు వచ్చాము, (ఇపుడు), శెల్వన్ = (శ్రీమన్నారాయణుడు తనవద్ద నిత్యవాసం చేయడం అనే) సంపదను కల, ఆழியన్ = సూర్యుడు, ఎழுన్దాన్ = ఉదయించాడు, ఆఱ్ఱవుమ్ ఏழைమై పట్టోమ్ = (మేము నీవల్ల) చాలా నైచ్యాన్ని పొందాము, ఇని =ఇకపై, ఎన్డుమ్ = ఏనాడూ, పొయ్కైక్కు = మడుగుకు, వారోమ్ =రాము, తోழியుమ్ నానుమ్ తొழுతోమ్ = సఖి, నేను నిన్ను సేవిస్తున్నాము, తుకిలై = మా వస్త్రాలను, పణిత్తరుళాయ్ = అనుగ్రహించు.

వ్యా :- ముతఱ్పాట్టు. (కోழி యిత్యాది) నాఙ్గళ్ ఒన్డై నినైత్తు వర అతు ఒన్డాయ్ ఫలిత్తపడి కణ్డాయే ! కృష్ణన్ తాన్ రాత్రిముఴుక్కెల్లామ్ పెణ్గళుడయ ములైకళోడుమ్, తోళ్కళోడుమ్ పొరుతు, ఉఱఙ్గువతు పిఱ్కాఱ్ఱిలేయాకైయాలే, "ఇక్కాలత్తిలే ఇవన్ ఉణరాన్" ఎన్డతువే పఱ్ఱాశాక వాయ్త్తు ఇవర్కళ్ పోన్దతు. ఇవర్కళ్ నినైవు ఇతువానాలుమ్, కోழி కూవినవాతే ఉణరువా నొరువనాయ్త్తు. తాఙ్గళ్ ఉఱక్క ఉఱఙ్గి, కోழி యుణర్త్త ఉణర్న్దుపోరుమ్బడియై క్కణ్డు, అన్వయవ్యతిరేకఙ్గళిరణ్డుమ్ అఱిన్దాయ్త్తు ప్పోన్దతు. (అழைప్పతన్ మున్నమ్) ఇవన్డన్నై త్తుడైతట్టి ఎழுప్పువారైప్పోలే, కోழி కూవి ఎழுప్పవేణ్డుమ్బడియాయ్త్తు నిద్రాపరవశనాయ్ క్కిడక్కుమ్బడి. "ఇప్పడి నమ్మై మఱైత్తు నామ్ ఉణరువతఱ్కు మున్నే నీఙ్గళ్ పోన్దతు ఎన్నకారియత్తుక్కు త్తాన్?" ఎన్డాన్; (కుడైన్దు నీరాడువాన్ పోన్దోమ్) "సరయూ మవగాహతే" (రామా-అర-16-30) ఎన్నుమాపోలే ఉన్నోట్టై విరహతాప మెల్లా మాఱుమ్బడి కుళిక్కప్పోన్దోమ్. ఉన్ వరవై నినైత్తు ప్పోన్దోమల్లోమ్. నీ వరువతఱ్కు మున్నే కుళిత్తు మీళ వేణు మెన్నుమ్ మనోరథత్తోడే పోన్దోమ్, "ఆనాల్ అతుక్కు వన్దతెన్? శెయ్యలాకాతో?" ఎన్డు అవనుమ్ ఒన్డై నినైత్తాన్, అతావతు- తమిழர், కలవియై "శునైయాడల్' ఎన్డు ఒరు పేరై యిట్టు ప్పోరువర్కళ్. అత్తై ప్పఱ్ఱ త్తన్నభిమతసిద్ధిక్కు ఉడలాక చ్చొన్నాన్ అవన్. "ఉనక్కు అతు శెయ్య వొణ్ణాతు కాణ్, ఉన్ నినైవై ఎణ్ణి వన్దు తోఱ్ఱినాన్గాణ్ శ్రీమానాన ఆదిత్యన్" ఎన్గిఱార్కళ్. (ఆழியన్ శెల్వ నెழுన్దాన్) కడలిలే ముழுకి ఎழுవారైప్పోలే తోఱ్ఱినాన్- ఎన్నుతల్.

అన్నిక్కే, మణ్డలత్తై చ్చొల్లుతల్, ఆదిత్యరథత్తై చ్చొల్లుతల్. (శెల్వన్) శ్రియఃపతియాన నారాయణన్. తన్బక్కలిలే పిరాట్టియోడే సన్నిధి పణ్ణుమ్బడియాన సమ్పత్తైయుడైయవన్.

"అతు పిన్నే ఆర్క్క*ళ*కు? ఉఙ్గళుడైయ అఙ్గప్రత్యఙ్గఙ్గళై అ*ళ*కితాక క్కణ్డు అనుభవిక్కైక్కు ఉడలాకిఱతు. నీఙ్గళ్తాన్ ఒరు కార్యత్తిలే ఉపక్రమిక్కుమ్బోతు అతు శెయ్తు తలైకట్టుకైక్కు వేణ్డుమ్ పోతఱిన్దన్ఱో పుఱప్పడువతు. నీఙ్గళ్ ఆరై నినైత్తు ప్పోన్దికోళ్?" ఎన్న; (అరవణైమేల్ పళ్ళికొణ్డాయ్) ఉన్ ఉఱక్కత్తై మెయ్యెన్ఱు పోన్దోమ్. "వినతై శిఱువన్ శిఱకెన్నుమ్ మేలాప్పిన్ కీ*ళ్* వరువానై" (నాచ్చి. తిరు-**14-3**) ఎన్గిఱపడియే ఇవ్వవతారన్దాన్ ఇరుపురి యూట్టి యిరుక్కైయాలే, తిరువనన్దా*ళ్*వాన్మేలే శాయ్న్దరుళిన పడియుమ్ తఙ్గళుక్కు విశదమాక చ్చొల్లి*ఱ్ఱా*కవుమామ్. అఙ్గనన్నిక్కే, తిరుప్పాఱ్కడలిల్ కణ్వాళర్న్దరుళినపడియై నినైత్తు చ్చొల్లి*ఱ్ఱా*కవుమామ్. అఙ్గు క్కణ్వాళ్వార్న్దరుళిన పడియాకిల్ "ఉన్నుడైయ రక్షణత్తై విశ్వసిత్తు ప్పోన్దోమ్" ఎన్గిఱార్కళా కిఱతు. ఇఙ్గే పళ్ళికొణ్డరుళినపడియాకిల్, 'పడుక్కైవాయ్ప్పాలే నీ యుణరాతే ఉఱఙ్గువుతి" ఎన్ను మత్తై ప్ప*ఱ్ఱి*, "ప్పోన్దోమ్"" ఎన్గిఱతు. అవన్ ఉఱఙ్గినానాకిల్ అవ్వుఱక్కత్తై అనుసన్ధిప్పార్కళ్, ఉణర్న్దానాకిల్ అత్తై అనుసన్ధిప్పార్కళ్. వేఱొన్ఱఱియార్కళే.

"నమ్ ఉఱక్కత్తై విశ్వసిత్తు ప్పోన్ద ఎఙ్గళుక్కు ఇప్పోతు వన్దతెన్ ?" ఎన్న, (ఏ*ళ*మై యా*ఱ్ఱ*వుమ్ పట్టోమ్) అ*ళ*కితాక ఇళిమ్బుపట్టోమ్, ఆకిల్, ఇని ఇతుక్కుమేల్ వరువతెన్? (ఆ*ఱ్ఱ*వుమ్) మికవుమ్. "నీ నెడునాళ్ ఎఙ్గళ్ కైయిల్ పట్టతెల్లామ్ ఒరు క్షణత్తిలే నాఙ్గళ్ ఉన్ కైయిలే పట్టోమ్"ఎన్గిఱార్కళ్. 'అకిల్, ఇని ఇతుక్కు పరిహారముణ్డో? "అవశ్య మనుభోక్తవ్య" (బ్రహ్మకైవర్తమ్ - ప్రకృతిమండలమ్-**26-90**) మన్ఱో ! అత్తై త్తప్పప్పోమో? ఇని, నీఙ్గళ్ తాన్ ఇతుక్కు ప్పోక్కడియాక నినైత్తిరున్దతెన్ ?" ఎన్ఱాన్.

"ఇతుక్కు ప్పోక్కడియ*ఱ్ఱు* ప్పోకవేణుమో ? (పాయ్కైక్కు వారోమ్) ఊరిల్తానే 'పెణ్గళ్ కిడాయ్, కృష్ణన్ కిడాయ్' ఎన్ఱు నియమిక్కైయాలే, ఉనక్కు త్తో*ఱ్ఱి*ఱ్*ఱు* చ్చెయ్యవొణ్ణాతు; పాయ్కైయిల్తానే వారోమ్; ఇత్తనైయన్ఱో ?" ఎన్ఱార్కళ్., "వారోమ్" ఎన్ఱు శొల్లియన్ఱో నీఙ్గళ్ వరువతు !" ఎన్ఱాన్; (ఎన్ఱుమ్ వారోమ్) ఎన్ఱార్కళ్. "ఎన్ఱుమ్ వారోమ్ ఎన్ఱు శొల్లియన్ఱో ఎన్ఱుమ్ వరువతు" ఎన్ఱాన్; (ఇని యెన్ఱుమ్ పాయ్కైక్కు వారోమ్) ఇవర్కళ్- "వారోమ్ -ఇని"ఎన్ఱవాఱే, "తప్ప వి*ళ*ున్దతాకాతే !" ఎన్ఱు అఙ్గే 'నమ్మైయుమ్ ఇవర్కళైయుమ్ శేరవిడువారారో ?" ఎన్ఱు పార్త్తాన్. "ఇరణ్డు తలైయుమ్ శేరవిడుకైక్కు ప్పరికరమ్ కైకణ్డు వైత్తోమ్. 'ఇని నమ్మైయుమ్, ఇవర్కళైయుమ్ శేరవిడుకైక్కు అఞ్జలి యల్లతిల్లై ఎన్ఱఱియుమే. అతు పార్త్తుక్కొళ్ళుకిఱోమ్. నీఙ్గళ్ ఎన్నై యఱియామల్ పోన్దతుక్కు ప్పరిహారమాక క్కుమ్బిడుఙ్గోళ్' ఎన్ఱాన్. ఎన్ఱవాఱే,

ఒరు కైయాలే కుమ్బిట్టార్‌కళ్. "అతు ఒణ్ణాతు, ఇరణ్డు కైయాలుమ్ కుమ్బిడుజ్గోళ్" ఎన్ఱాన్. ఆనాల్, (తోழியుమ్ నానుమ్ తొழுతోమ్) "అతు పోరాతు, నాలుకైయాలుమ్ తొழవేణుమ్" ఎన్ఱాన్. (తోழியుమ్ నానుమ్ తొழுతోమ్). ఇవర్‌కళ్ తొழచ్చెయ్‌తేయుమ్ కొడాతే, "ఆనృశంస్యమ్ కొణ్డాడియిరుప్పార్‌పక్కలన్ఱో ఇతు ఫలిప్పతు ! ప్రణయిని విషయత్తిల్ వన్దాల్ నమ్ అభిమతమ్ పెఱ్ఱన్ఱో కొడుప్పతు !" ఎన్ఱు పిన్నెయుమ్ ఒరు నిలై నిన్ఱాన్. అన్ద ప్రణయిత్వత్తై విడాయ్; అఞ్జలిక్కు ఫలసిద్ధి యుణ్డు కాణ్. ఎజ్గళ్ తుకిలై త్తన్దరుళ్. ఉన్ నినైవొழியవుమ్ ఫలిప్పతొన్ఱన్ఱో అతు. "అఞ్జలిః పరమా ముద్రా" (భరద్వాజసంహితా) ఎన్నక్కడవతిఱే.

అరు :- ముతల్పాట్టు. (కోழி ఇత్యాది). (ఒన్ఱాయ్) ఎన్ఱతు- వేఱొన్ఱాయ్ ఎన్ఱపడి. ఇవర్‌కళ్ నినైత్తతేతు? ఫలిత్తతేతు? ఎన్న; అరుళిచ్చెయ్‌కిఱార్ (కృష్ణన్ఱానిత్యాది). 'కోழி యழైప్పతఱ్కు మున్నే నీరాడ ప్పోకవేణుమ్" ఎన్ఱు నినైత్తు పుఱప్పట్టార్‌కళాకిల్. ఇవన్ పిన్నై వన్దపడి ఎన్? ఎన్న; అరుళిచ్చెయ్‌కిఱార్ (ఇవర్‌కళిత్యాది). అతావతు- ఇవర్‌కళ్ ఇప్పడి నినైత్తు పుఱప్పట్టార్‌కళేయాకిలుమ్, ఉడనే కోழியుమ్ కూవి, అవనుమ్ ఉణర్న్దు వన్దానెన్ఱు తాత్పర్యమ్. ఉఱజ్గుకైయుమ్, ఉణరుకైయుమ్ అఱిన్దపడి ఎప్పడి ? ఎన్న; అరుళిచ్చెయ్‌కిఱార్ (తాజ్గళుఱక్క ఇత్యాది). నీ ఉణరువతఱ్కు మున్నమ్ ఎన్నాతే, "కోழி యழైప్పతన్ మున్నమ్" ఎన్ఱు విశేషిత్తపోతే- కోழி కూవువతఱుక్కు మున్బు ఇవనుక్కు ఉఱక్క ముణ్డాకైయుమ్, కోழி కూవినాలుమ్ ఉణరు మెన్ఱపడియాయ్‌త్తే. ఇతఱిన్ద పడి ఎన్? ఇవర్‌కళెన్న; అరుళిచ్చెయ్‌కిఱార్ (తాజ్గళుఱక్క ఇత్యాది). తాజ్గళుఱక్క- తజ్గళోడే కూడియిరుక్కిఱపోతు ఉఱజ్గుకై. అన్వయమ్ -ఉఱుజ్గుకై; వ్యతిరేకమ్- ఉణరుకై. "కుడైన్దు"- ఉళ్ పుక్కు.

"ఆழியన్ శెల్వన్"- ఆదిత్యన్. (అతు పిన్నై ఆర్క్కழுకు) ఎన్ఱతు-ఆర్క్కు నల్లతు ఎన్ఱపడి. (ఒరు కార్యత్తిలే ఉపక్రమిక్కుమ్బోతు) ఎన్ఱతు- నమ్మై అఱియామల్ నీరాడ ఎన్ఱు ఉపక్రమిక్కుమ్బోతు ఎన్ఱపడి. (పోతఱిన్దన్ఱో పుఱప్పడువతు) ఎన్ఱతు. ఏఱ్కవే పుఱప్పడ వేణ్డావో? ఎన్ఱపడి. అతావతు- కోழி కూవువతఱ్కు మున్నే పుఱప్పడుకిఱో మెన్నాతే, అతుక్కు మున్నే పుఱప్పడవేణ్డావో? ఎన్ఱపడి. ఆరై నినైత్తు - ఎత్తై నినైత్తు. కృష్ణనుక్కు త్తిరువనన్దాழ்వా నుణ్డో? ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (ఇవ్వవతార మిత్యాది). (ఇరు పురి)- మనుష్యత్వే పరత్వమ్. (ఉన్నుడైయ రక్షణత్తై విశ్వసిత్తు ప్పోన్దోమ్) ఎన్ఱతు- "ఆశ్రితరక్షణత్తిలే దీక్షిత్తిరుక్కిఱవనన్ఱో! నమ్మై నలియప్పోకిఱానో" ఎన్ఱు విశ్వసిత్తు ప్పోన్దో మెన్ఱపడి. ఇత్తాల్ - అవనుఱక్కత్తోడు, ఉణర్త్తియోడు వాశి యఱ త్తజ్గళుక్కు రక్షకమెన్ఱిరుప్పార్‌కళ్ ఎన్ను మత్తై స్వాపదేశమాక అరుళిచ్చెయ్‌కిఱార్ (అవనుఱజ్గినాలాకిలిత్యాది) "ఆఱ్ఱవుమ్"- మికవుమ్. "ఎన్ఱుమ్ వారోమ్" ఎన్ఱతు- ఒరు నాళుమ్ వారో మెన్ఱపడి. అతు - వారాతతు. "తొழுతోమ్" -ఆళిలే ఒరు కైయాక త్తొழுకై. అవన్ నినైవొழியయ త్తిరునామత్తుక్కు పుడైవై శురన్దాప్పోలే, అఞ్జలిక్కుమ్ ఫలిక్కు మెన్ఱపడి.

మొదటి పాశురం

అవతారిక – తాము అనుభవించే నైచ్యాన్ని పలుకుతూ, చేతులను జోడించి, తమ వస్త్రాలను తమకు ఇవ్వమని గోపికలు శ్రీకృష్ణుని ప్రార్థిస్తున్నారు.

వ్యాఖ్యానమ్ – (**కోழி అழைప్పదన్ మున్నమ్ కుడైందు నీరాడువాన్ పోందోమ్**)

"కోడి కూయడానికి ముందే నిద్రలేచి స్నానం చేసి వచ్చినట్లయితే, ఆ సమయంలో శ్రీకృష్ణుడు నిద్రపోతాడు కనుక, అతని వల్ల మనకు కష్టాలు రావు" – అని భావించి వచ్చాము. అది విపరీతం అయినదే! అని తాత్పర్యం. ఇంతకు ముందే శ్రీకృష్ణునితో కలసి ఉండేటప్పుడు, పూర్వం రాత్రి అంతాఅతడు కన్యలను ఆలింగనం చేసుకొని, తెల్లవారే సమయంలోనే అతడు నిద్రపోవడం అతనికి అలవాటు కనుక, ఆ అలవాటును అనుసరించి ఇతడు ఉదయ కాలంలో నిద్రపోతాడు– అని భావించి రావడం తప్పైపోయింది కదా! అని భావం. ఆ విధంగా అయితే, శ్రీకృష్ణుడు ఏ విధంగా నిద్ర లేచి వచ్చాడు? అని అంటే, వీరు వెళ్లిన వెంటనే కోడి కూయడాన్ని విని అతడు ఆ ధ్వనులను విని, నిద్రలేచి, వేగంగా వీరిని వెంబడించి వచ్చాడు. అందుచేత, ఎల్లప్పుడూ తాము నిద్రపోయేటట్లుగా చేస్తే, నిద్రపోయి, కోడి కూసిన వెంటనే ఆ ధ్వనిని విని నిద్ర లేస్తాడు, శ్రీకృష్ణుడు – అనే విషయాన్ని అన్వయవ్యతిరేకాలు రెండిటితోనూ తెలుసుకొని, కోడి కూయడానికి ముందే ఈ గోపికలు స్నానం చేయడం కోసం బయలుదేరారు.

(**అழைప్పదన్ మున్నమ్**) ఇతనిని తొడను తట్టి నిద్రలేపేవారి వలె, " కోడి కూసి నిద్రనుండి లేపవలసినట్టుగా నిద్రకు వశమై ఉండేవాడు ఇతడు" అనే విషయాన్ని తెలిసినవారు, వీరు.

"ఈ విధంగా నాకు తెలియకుండా, నేను నిద్ర లేవడానికి ముందే మీరు బయలుదేరడం మీరు ఏ పని చేయడం కోసం? "అని శ్రీకృష్ణుడు అడిగాడు. దానికి సమాధానాన్ని గోపికలు ఇక పలుకుతున్నారు.

(కుడైందు నీరాడువాన్ పోందోమ్)

"అత్యంత సుఖసంవృద్ధః సుకుమారః సుఖోచితః,

కథం న్వపరరాత్రేషు సరయూ మవగాహతే"

(శ్రీరామాయణం అరణ్యకాండ –16–30)

(చాలా సుఖంగా పెరిగినవాడు, సుకుమారుడు, సుఖాలను అనుభవించడానికి యోగ్యతను కలిగినవాడు అయిన భరతుడు ఏ విధంగానో కదా అపరరాత్రులలో సరయూనదిలో స్నానం చేస్తున్నాడు?) అని చెప్పబడిన భరతునివలె, నిన్ను విశ్లేషించిన విరహతాపం అంతా తీరేటట్లుగా స్నానం చేయాలని బయలుదేరాము. నీవు రావాలి అనే భావంతో వెళ్లలేదు. నీవు రావటానికి ముందే స్నానం చేసి తిరిగి రావాలి– అనే భావంతో బయలుదేరి వచ్చాము" అని అన్నారు.

"ఆ విధంగా అయినట్లయితే, ఇప్పుడు కూడా బయలుదేరవచ్చుగదా. ఎందుకు మీరు ఆలస్యం చేస్తున్నారు? " అని శ్రీకృష్ణుడు అడిగాడు. దీని భావం ఏమంటే– ద్రావిడదేశంలోనివారు నాయకీనాయకులు ఇరువురు కలసి ఉండడాన్ని (శునైయాడల్" సరస్సులో అవగాహనం) అని పేరుతో వ్యవహరిస్తారు. ఈ సంప్రదాయాన్ని పురస్కరించుకుని వీరు కూడా సరస్సులో స్నానం చేసిన తరువాత, తనతో కలవడం అనే "శునైయాడల్" ను చేయడం కోసం ఆలస్యాన్ని చేస్తున్నారు– అనేది శ్రీకృష్ణుని భావం. " ఇది నీ భావమే తప్ప , మా అభిప్రాయం కాదు. నీ అభిప్రాయాన్ని నెరవేర్చడానికి వీలుకాని విధంగా శ్రీమంతుడైన సూర్యుడు ఉదయించాడు సుమా! " అని అంటున్నారు, ఇక గోపికలు.

(ఆழியన్ శెల్వన్ ఎழுన్దాన్) "ఆழியన్" అనే శబ్దం సూర్యుని తెలియజేస్తుంది. ఏ విధంగా అంటే, "ఆழி" అనే పదం సముద్రాన్ని చెబుతుంది. కనుక, సముద్రంనుండి ఉదయించిన సూర్యుని "ఆழியన్ " అని చెప్పవచ్చు. సముద్రంలో మునిగి పైకి వచ్చేవానివలె కనిపిస్తున్నాడు –అని ఇక్కడ భావం. లేక,

"ఆళ్లి" అనే పదం మండలాన్ని, అంటే, వర్తులాకారాన్ని చెబుతుంది కనుక, "ఆళ్లియన్" అని గుండ్రంగా ఉండే సూర్యుని చెబుతున్నట్లుగా కూడా చెప్పవచ్చు. "ఆళ్లి "అనే పదం రథానికి ఉండే చక్రాన్ని తెలుపుతుంది. "ఆళ్లియన్" అనే పదం "తనియాళ్లి త్తేర్" (శిఱియ తిరుమడల్) అని చెప్పబడే, ఒకే చక్రాన్ని కలిగిన రథాన్ని కల సూర్యుని చెబుతున్నదని చెప్పవచ్చు.

(శెల్వన్) "ధ్యేయ స్సదా సవితృ మండల మధ్యవర్తీ నారాయణః" అని పురాణాలలో, దానికి మూలంగా ఛాందోగ్యోపనిషత్తులో చెప్పబడినట్లుగా , పుండరీకాక్షుడైన శ్రీమన్నారాయణడు లక్ష్మీదేవితో కూడా తనలో అధివసించి ఉండే విధంగా ఉండే సంపదను కలిగినవాడు సూర్యుడు.

దీనిని విన్న శ్రీకృష్ణుడు "సూర్యుడు ఉదయించడం నాకు మంచిదే కదా. మీ కన్నులు, చేతులు మొదలైన అవయవాలను, వేళ్ళు మొదలైన ప్రత్యంగాలను నేను చాలా బాగా చూచి ఆనందించటానికి సౌకర్యంగా ఉంటుంది. మీరు కూడా స్నానం చేయడానికి సరస్సుకు రావడానికి ఆరంభించేటప్పుడు, మీరు స్నానం చేసి ముగించేలోగా సూర్యుడు ఉదయిస్తాడు–అని తెలిసి కదా, బయలుదేరి వచ్చారు. లేకపోతే, మధ్య రాత్రిలోనే బయలుదేరి వచ్చి, కోడి కూయడానికి ముందే మీరు తిరిగి వెళ్ళిపోయి ఉండవద్దా! లేకపోతే, సూర్యుడు ఉదయించిన తరువాత మీ అందాన్ని ఎవరు చూడడం కోసంగా ఆలస్యంగా వచ్చారు? " అని అనగా, ఇక దానికి సమాధానాన్ని గోపికలు పలుకుతున్నారు.

(అరవణై మేల్ పళ్ళి కొణ్డాయ్!) ఆదిశేషుని పైన శయనించి ఉండే నీ నిద్రను "నిజమైన నిద్ర "అని నమ్మి,, మేము ఇక్కడకు వచ్చాము తప్ప, ,నీవు వస్తావు –అని భావించి రాలేదు.

"ఇతడు ఆదిశేషునిపై శయనించి ఉన్నాడు" అనే విషయాన్ని వీరు ఏ విధంగా తెలుసుకున్నారు? అని అంటే, " వినతై శిఱువన్ శిఱకెన్నుమ్ మేలాప్పిన్ కీళ్ వరువానై", (నాచ్చియార్ తిరుమొళ్లి– 14–3) (గరుత్మంతుని రెక్కలు అనే

మేల్కొట్టు కింద వచ్చేవానిని) అని చెప్పిన విధంగా ఈ అవతారం మనుష్యత్వంతో కూడిన పరత్వం కలసి ఉన్న అవతారంగాను, గరుడునకు స్వామిగాను తెలిసినట్లే, ఆదిశేషునిపై శయనించి ఉండేవాడు–అనే విషయం కూడా వీరు తెలియడంలో ఏ అడ్డు లేదు. లేక, " పాఱ్కడలుళ్ పైయ త్తుయిన్ద పరమన్" (తిరుప్పావై –2) (పాలసముద్రంలో ఆదిశేషునిపై శయనించి ఉండేవాడు) అని చెప్పిన విధంగా, క్షీరాబ్దినాథుడే శ్రీకృష్ణుడుగా అవతరించాడు– అనే విషయాన్ని బట్టి కూడా చెప్పవచ్చు. ఈ విధంగా గ్రహించేటప్పుడు పాల సముద్రంలో పరుండి ఉండి సర్వ రక్షకుడవై ఉండే నీవు మమ్ములను రక్షిస్తావు– అని నమ్మి వచ్చాము. ఈ విధంగా పడరాని పాట్లను పెడతావు– అని మేము భావించలేదు" అని భావం.

ఇక్కడ, ఆదిశేషుని పైన పరుండి ఉన్నట్లుగా చెప్పే మొదటి అర్థంలో "పడుకలోని మెత్తదనం మొదలైన గొప్పతనాలతో నీవు మేల్కొనకుండా, నిద్రపోతూ ఉంటావు –అని తలచి మోసపోయాము "అని భావం.

(పళ్ళి కొణ్డాయ్!) అతడు నిద్రపోయినవాడైతే, ఆ నిద్రను ఈ గోపికలు భావించి, పరవశించి పలుకుతారు. మేల్కొన్నట్లయితే, దానిని భావించి కీర్తిస్తారు. ఏ స్థితిలో అయినా, ఆ స్వామిని తప్ప వేరొక విషయాన్ని తెలియనివారు, వీరు. "నేను నిద్రపోతున్నాను– అని నమ్మి ఇక్కడకు వచ్చిన మీకు ఇప్పుడు ఏమి కొరత వచ్చింది? " అని శ్రీకృష్ణుడు ప్రశ్నించగా, దానికి బదులు గోపికలు పలుకుతున్నారు.

క్కొతితు" (తిరువాయ్-9-6-6) ఎన్నుమాపోలే పిడిత్త పిడియిలే అనన్యార్హమామ్బడి పిడిత్తు. (తన్నోడుమ్ కూట్టు మాకిల్) నాన్ తన్ కరస్పర్శత్తాలే తువణ్డు స్తబ్ధైయాయ్ నిఱ్క, అణైత్తు ఏటిట్టు క్కొళ్ళుమాకిల్. (నీ కూడిడు కూడలే) అవన్బక్కల్ కుఱైయిల్లై, ఉన్ తలై తులుక్కుకై కిడాయ్ వేణ్డువతు.

అరు :- ఇరణ్డామ్బాట్టు. (కాట్టిలిత్యాది) "కాడు" ఎన్గతుక్కు క్కరుత్తెన్ ? ఎన్న అరుళిచ్చెయ్కిఱార్ (పరమపదత్తిలిత్యాది). "ఓట్టరా వన్దు" ఓడి వన్దు. ఓడి వరుకై కూడుమో ? ఎన్న అరుళిచ్చెయ్కిఱార్ (ఓరడి క్కుழఞ్జు మణ్ణిత్యాది వాక్యద్వయత్తాలే). "బాల్యే బాలేన త్వయా పీడితః పాణిః -త్వయా న ప్రమాణీకృతః" ఇత్యన్వయః. యద్వా, "త్వయా అఙ్గీకృతః పాణిః బాల్యే బాలేన పీడితః" ఎన్గరుళిచ్చెయ్వర్. కై ప్పఱ్ఱినాల్ తానే కూడలాయిరాతో ? అవనే కూట్టవేణుమో ? ఎన్న (నానిత్యాది). "కూట్టు మాకిల్" ఎన్గతు- కూట్టువానాన పిన్బు- ఎన్గపడి. అవన్ ఎతిర్ శూழల్ పుక్కు త్తిరిన్దాలుమ్, ఇవన్ మనస్సుమ్ ఇழైయ వేణు మెన్గపడి. (తలై తులుక్కు). ఇశైవు; నీ కూడుకై- ఎన్గపడి.

రెండవ పాశురం –

అవతారిక – "భగవంతుడు వేంకటాచలంలోనూ, తిరుక్కణ్ణపురంలోనూ నన్ను పొందడానికి సాధనానుష్ఠానం చెయ్యాలని ఆరంభించినవానివలె ఉన్నాడు. దాని ఫలంగా అతడు పరిగెత్తుకొని వచ్చి, నా పాణిగ్రహణం చేసేటట్లుగా నీవు చేయగలవా? " అని కూడిక దేవతను గోదాదేవి ప్రార్థిస్తున్నది.

వ్యాఖ్యానమ్ – (కాట్టిల్ వేంగడమ్) అరణ్యంలో ఉండే వేంకటాచలం అని కానీ, అరణ్యాన్ని ఇల్లుగా –అంటే, ఉండే స్థానంగా కల వేంకటాచలం – అని కానీ అర్థం చెప్పవచ్చు.

(కాట్టిల్ వేంగడమ్ కణ్ణపుర నగర్) శ్రీదండకారణ్యంలో ఋషులతోపాటు ఉండి వనవాసరసాన్ని శ్రీరాముడు అనుభవించినట్లే, ఆ రసాన్ని శ్రీవేంకటేశ్వరుడుగా తిరుమలలో ఉండి అనుభవిస్తున్నాడు. శ్రీరాముడు అయోధ్యలో ఉండి అనుభవించిన నగరవాసరసాన్ని తిరుక్కణ్ణ పురంలో శౌరిరాజ

స్వామిగా ఉండి అనుభవిస్తున్నాడు– అని అర్థం. లేక, శ్రీకృష్ణుడు బృందావనం అనే వనంలో ఉండి అనుభవించిన ఆనందాన్ని వేంకటాచలంలో శ్రీవేంకటేశ్వరుడుగా ఉండి, రేపల్లెలో ఉండి అనుభవించిన ఆనందాన్ని తిరుక్కణ్ణ పురంలో శౌరిరాజ ప్పెరుమాళ్ గా ఉండి అనుభవిస్తున్నాడు– అని కూడా చెప్పవచ్చు.

(కాట్టిల్ వేంగడమ్) పరమపదంలో నిత్యసూరులకు తనను అనుభవించేటట్లుగా అనుగ్రహించేవాడే కదా "**కానముమ్ వానరముమ్ వేడుముడై వేంగడమ్**" (నాన్ముగన్ తిరువందాది– 47) (వానరాలు, వేటగాళ్లు నివసించే వేంకటాచలం) అని చెప్పిన విధంగా చాలా తక్కువవారికి కూడా దర్శనాన్ని అనుగ్రహిస్తూ తిరుమలలోకి వచ్చి నిలుచున్నాడు.

(వాట్టమిన్ఱి) "పరమపదంలో నిత్య సూరులకు దర్శనాన్ని అనుగ్రహించే నేను ఆ స్థానాన్ని విడచిపెట్టి, వీరి మధ్యలో ఉండవలసివచ్చినదే! " అని మనసులో ఏ విధమైన సంకోచం లేకుండా వేంచేసి ఉన్నాడు. సంకోచం లేకుండా ఉండడం మాత్రమేనా,

(మకిழ்న్దు) నిత్య సూరుల మధ్యలో బ్రహ్మానందం కలిగినవాడై ఉండడం వలె అంతు లేని ఆనందాన్ని కలిగినవాడై ఉన్నాడు.

(ఉఱై) "విభవావతారాలవలె ఒక కాలంలో ముగిసిపోవడం అనేది లేకుండా, "సంసారంలో అందరూ తరిస్తే తప్ప, నేను ఇక్కడ నుంచి వెళ్ళను" అనే విధంగా ఇక్కడ నిత్యవాసాన్ని చేస్తున్నాడు.

(వామనన్) తన సొత్తు అయిన ఈ జగత్తును పొందడానికి మహాబలి దగ్గర తాను యాచకుడైనవాడు ఈ విధంగా ఆనందంగా నివసించి ఉంటాడు– అనేది చెప్పవలసి ఉన్నదా?

(ఓట్టరా వందు) వేగంగా పరిగెత్తుకొని వచ్చి– అని అర్థం. ఒక అడుగు పరిమితిని గల నేలను పొందడం కోసం వేగంగా వచ్చి యాచించినవాడు ఈమెను పొందడానికి వేగంగా రావడంలో ఆశ్చర్యం ఉన్నదా? ఆసురస్వభావాన్ని కలిగిన మహాబలి ముందు ఒక అడుగు పరిమితిని గల నేల కోసం పరిగెత్తి వచ్చినవాడు

తాను పొందవలసినది పెరియాళ్వార్లు పెంచిన గోదాదేవి అయితే, ఇక ఊరికే ఉంటాడా? పరిగెత్తుకొని రాడా?

(ఓట్టరా వందు ఎన్ కై ప్పఱ్ఱి)

"న ప్రమాణీకృతః పాణిః బాల్యే బాలేన పీడితః"

(శ్రీరామాయణం– యుద్ధకాండ –119– 16)

(నా చిన్న వయస్సులో చిన్నవాడవైన నీ చేత గట్టిగా పట్టుకోబడిన ఆ చేయి ఇప్పుడు ప్రమాణీకరింపబడలేదు) అని సీతాదేవిని పట్టుకొన్న రీతిలోనే తనను కూడా అతడు వచ్చి పాణిగ్రహణాన్ని చేయాలి– అని ఆశపడుతున్నది. **"అమ్ కణ్ణన్ ఉండ ఎన్ ఆరుయిర్ క్కోదిదు"** (తిరువాయ్ మొழி –9 –6 –6) (నామీద వ్యామోహంతో మిక్కిలి చపలుడైన స్వామి భుజించగా, సారం లేని ఈ నా ఆత్మ)అని చెప్పిన విధంగా పట్టుకున్న పట్టులో వేరొకరికి చెందకుండా ఉండేటట్లుగా పట్టుకొని– అని భావం.

(తన్నొడుమ్ కూట్టుమాగిల్) అతడు తన చేతితో పట్టుకున్న పట్టులో పారవశ్యాన్ని పొంది, నేను ఇక దేనిని తెలియలేకుండా ఉండేటట్లుగా నన్ను దగ్గరకు తీసుకొని, తనతో ఒకటిగా చేసుకున్నట్లయితే,

(నీ కూడిడు కూడలే!) నీవు అంగీకరించి కూడినట్లయితే, అతడు నన్ను సంశ్లేషించడం నిశ్చయం.

స్వాపదేశంలో– "కూడల్" అనేది మనసును నిర్దేశిస్తుంది. భగవంతుడు నిర్హేతుకంగా జీవుని తనకు దాసునిగా చేసుకోవడానికి ఎన్నో విధాలయిన ఎదురు పన్నాగాలను చేసి తిరిగినప్పటికీ, ఫలాన్ని పొందడానికి జీవుడు తన మనసులో దానికి అంగీకరించాలి– అని తెలుపుతున్నది.

★★★★★

పూమకన్ పుకழ் వానవర్ పోற்றుత-
ఱ్ఱామక నణి వాళుతల్ తేవకి
మామకన్ మికు శీర్ వశుతేవర్తమ్
కోమకన్ వరిఱ్ఱ్కూడిడు కూడలే ! **3**

పూ మకన్ = తామరపూవులో ఉండే బ్రహ్మ, వానవర్ = నిత్యసూరులు, పుకழ் పోற்றుతఱ్ఱు = కీర్తిని పాడి స్తుతించడానికి, ఆమ్ = తగిన, మకన్ = పురుషోత్తముడై, ఆణి వాళ్ నుతల్ తేవకి = చాలా అందమైన ఫాలభాగాన్ని కల దేవకియొక్క, మా మకన్ = గొప్పపుత్రుడు, మికు శేర్ వశుతేవర్తమ్ = మిక్కలి గొప్ప గుణాలను కలవాడు అయిన వసుదేవుని, కో మకన్ = గొప్పతనానికి తగిన పుత్రుడైన శ్రీకృష్ణుడు, వరిల్ = వస్తే, కూడలే = నీవు కూడాలి.

వ్యా :- మూన్ఱామ్పాట్టు. (పూమకన్) ఇన్ద విభూతి. (పుకழ்వానవర్) "లక్ష్మీసమ్పన్నః" (రామా. బాల.18-28) పోలే అజ్ఞళ్వార్. (పోற்றుతఱ్ఱామకన్) "నావేవ యాన్త ముభయే హసన్తే" (తైత్తి.కాఠ-1, ప్ర-6,అను-12, పం-3) ఇరణ్డు కరైయిలుళ్ళారుమ్ నడువు పోకిఱ ఓడత్తై అழைక్కుమాపోలే. (అణియిత్యాది) అழుకియ ఒళియై యుడైత్తాయ్, వేఱోరాభరణమ్ మిகైయాన నుతలైయుడైయ దేవకిక్కు. (మామకన్) అవళ్ వళర్త్త శెరుక్కాలే మకనల్ల; ఉడన్ పిఱన్దా నెన్నలామ్పడి మిక్క మకన్. తాయ్వழியాల్ వన్ద ఏற்றమొన్ఱుమేయో ఉళ్ళతు? ఎన్న; (మికు శీర్ వశుతేవర్తమ్ కోమకన్) కోవాన మకన్. చక్రవర్తిక్కుప్పోలే నియామ్యనల్లన్, ఇవర్ తమ్మైయుమ్ నియమిక్కుమ్ మకన్. అవరై నియమిక్కైయావతు- కంసభయత్తాలే 'ఇవనుక్కేన్ వరుకిఱతో ?" ఎన్ఱు వయిఱు పిడిత్తాల్, "అప్పరే ! నీర్ ఏన్ భయప్పడుకిఱీర్, అఞ్జాతే, నాన్ శొన్నత్తై కేట్టు సుఖమే యిరుమ్" ఎన్ఱాప్పోలే నియమిక్కై. (వరిల్) ఇరణ్డు పిఱప్పాలుముళ్ళ ఇరువర్ శాయైయుమ్ తోற்ற నడైయిలే నడన్దువరు మాకిల్; (కూడిడు కూడలే) నీ కూడి ఎన్నైయుమ్ అవనైయుమ్ కూట్టు.

అరు :- మూన్ఱామ్పాట్టు. (పూమక నిత్యాది) "పూమకన్" ఎన్ఱు- బ్రహ్మావాయ్, అత్తాలే- ఇన్ద విభూతియై చ్చొల్లుకిఱతు. (ఆమ్మకన్) మకన్- పురుషనాయ్, ఆమెన్ఱు- తకుతియాయ్, తకుతియాన పురుషన్; పురుషోత్తమన్ ఎన్ఱపడి. విభూతిద్వయత్తిలుళ్ళారుమ్ ఏత్తుమతుక్కు ప్రమాణ మరుళిచ్చెయ్కిఱార్ (నావేవేత్యాది) నావ మివ ఎన్ఱపడి. (హవన్తే) "హు - దానా దానయోః" ఎన్గిఱ ధాతువిలే అదానమెన్ఱు - కొళ్ళుకైయాయ్, అత్తాల్- అழைక్కై ఎన్ఱపడి. (అழைక్కుమాపోలే) "ఇరణ్డు విభూతియిలుళ్లారాలుమ్ పోற்றప్పడుమవన్" ఎన్ఱు పూరిప్పతు. "పోற்றుతఱ్ఱామ్ మకన్"- పోற்றుమ్పడియిరుక్కిఱ మకన్ ఎన్ఱపడి. "అణి"- అழుకు. "వాళ్"- ఒళి. "నుతల్"- నెற்றి. "కో"- రాజా. ఇరణ్డు పిఱప్పు- దేవకిక్కుమ్ వసుదేవర్క్కుమ్ పిఱక్కై.

మూడవ పాశురం –

అవతారిక – "ఉభయవిభూతి నాథుడై, శ్రీకృష్ణుడుగా అవతరించినవానిని నీవు నాతో కలపాలి" అని ఇందులో కూడిక దైవాన్ని గోదాదేవి వేడుతున్నది.

వ్యాఖ్యానమ్ – (పూమగన్) నాభీకమలంలో పుట్టిన బ్రహ్మ– అని అర్థం. ఇక్కడ బ్రహ్మను చెప్పడం ఎందుకంటే, అతనిచే సృష్టింపబడిన ఈ లీలా విభూతిలో ఉన్నవారికి ఇది ఉపలక్షణం.

(పుగழ் వానవర్)

"సర్వప్రియకర స్తస్య రామస్యాపి శరీరతః,
లక్ష్మణో లక్ష్మిసంపన్నో బహిఃప్రాణ ఇవాపరః"
(శ్రీరామాయణం– బాలకాండ –18 –28)

(కైంకర్యలక్ష్మిని కలిగిన లక్ష్మణుడు రామునకు శరీరం కంటే కూడా అన్ని విధాలైన ప్రియాలను చేసేవాడుగాను, బయట ఉండే ఇంకొక ప్రాణంగాను ఉన్నాడు) అనే విధంగా కైంకర్య సంపద మిక్కిలిగా కలవాడై కీర్తింపబడే లక్ష్మణునివలె కీర్తింపబడే నిత్య సూరులు– అని అర్థం. దీనివల్ల నిత్యవిభూతిలో ఉండేవారు చెప్పబడ్డారు.

(పోற்றுదఱ్కామగన్) "నావేవ యాంత ముభయే హవంతే" (తైత్తిరీయ సంహిత, ఒకటవ కాండం, ఆరవ ప్రశ్న, 12వ అనువాకం) (నదిలో పడవలో పోయేవానిని రెండు తీరాలలో ఉండేవారు పిలిచినట్లుగానే, పరమపురుషుని ఉభయ విభూతులలో ఉండేవారు పిలుస్తున్నారు) అనే విధంగా, రెండు తీరాలలో ఉండేవారు కూడా మధ్యలో నదిలో ఒక చోట పోయేవానిని పిలిచేటట్లుగా ఉభయ విభూతులలో ఉండేవారు పిలిచి కీర్తించడానికి తగిన పురుషోత్తముడు.

(అణి వాణుదల్ దేవకి) అందమైన కాంతిని కలిగినదై, తనకు ఒక ఉపమానం అక్కరలేని లలాటాన్ని కలిగి ఉండే దేవకికి.

(మామగన్) ఆ శ్రీకృష్ణుడు ఈమె గారాబం చేసి పెంచిన కొడుకు అయినందు వల్ల ఏర్పడిన గర్వంతో చూసేవారికి "ఇతడు కుమారుడు కాడు, సహోదరుడు" –అని చెప్పేటట్లుగా రూపంతోను, అధికార ధోరణితోనూ మించి ఉండే కుమారుడు. ఈ విధంగా తల్లి ద్వారా వచ్చిన గొప్పతనం మాత్రమేనా ఉన్నది? అని అంటే,

(మిగు శీర్ వశుదేవర్ తమ్ కోమగన్) తండ్రికి తగిన ప్రేమ చేత వసుదేవుని కూడా నియమించగలిగిన కుమారుడు కనుక, "వశుదేవర్ తమ్ కోమగన్". దశరథ చక్రవర్తికి శ్రీరాముడు నియానేమ్యుడై, అంటే, నియమించదగినవాడై ఉన్నట్టుగా ఉండేవాడు కాడు, ఇతడు. వసుదేవుని కూడా నియమించేవాడు అని అర్థం. ఇతనిని నియమించడం అంటే, మిక్కిలి ప్రేమను కలిగిన వసుదేవుడు అయినందువల్ల శ్రీకృష్ణుని విషయంలో ఉండే ప్రేమచేత కంసుని వద్ద భయపడి "శ్రీకృష్ణునకు కంసుని వల్ల ఏమి ప్రమాదం వస్తుందో! " అని ఇతడు పుట్టిన వెంటనే భయపడినప్పుడు, " అయ్యో! నీవు ఎందుకు భయపడుతున్నావు? కంసుని నేను గమనిస్తాను. భయపడకుండా నేను చెప్పిన మాటలలో నమ్మికతో నీవు ఇక్కడే సుఖంగా ఉండు" అని మొదలైన మాటలను చెప్పి, పుట్టిన వెంటనే వసుదేవుని నియమించాడు కదా.

(వరిల్) వసుదేవుని కుమారుడుగాను, నందగోపాలుని కుమారుడుగాను– ఈ విధంగా ఇద్దరికీ కుమారుడు కనుక, ఇద్దరి పోలికలు నడకలో కనిపించేటట్లు వచ్చినట్లయితే,

(కూడిడు కూడలే) " ఓ కూడిక దైవమా! నీవు కూడి, నీవు నన్ను ఆ శ్రీకృష్ణుని కలుపు.

★★★★★

ఆయ్చ్చిమార్కళు మాయరు మఞ్జిడ
పూత్త నీళ్ కడమ్బేఱి పుక పాయ్న్దు
వాయ్త్త కాళియన్మేల్ నడమాడియ
కూత్తనార్ వరిల్ కూడిడు కూడలే! 4

ఆయ్చ్చియర్కళుమ్ = గోపికలు, ఆయరుమ్ = గోపాలురు, అఞ్జిడ = భయపడేటట్లుగా, పూత్త నీళ్ కడమ్బు ఏఱి = పూచినది, ఎత్తైనది అయిన కదంబవృక్షంపైకి ఎక్కి, పుక పాయ్న్దు =అక్కడనుండి లోపలకు దుమికి, వాయ్త్త కాళియన్ మేల్ నడమ్ ఆడియ = భాగ్యశాలి అయిన కాళియుని తలపై నాట్యం చేసిన, కూత్తనార్ వరిల్= నాట్యశాస్త్రప్రవీణుడైన శ్రీకృష్ణుడు వస్తే, కూడలే కూడిడు = ఓ కూడిక దైవమా! నీవు కూడాలి.

వ్యా :- నాలామ్బాట్టు. (ఆయ్చ్చిమారిత్యాది) భయమే స్వభావమానవర్కళుమ్. (ఆయరుమ్) భయమ్ వ్యుత్పత్తి పణ్ణి అఱియాతవర్కళుమ్. (అఞ్జిడ) అతువే "పోర్క్కళమాకవిఱే నృత్తమ్" (నాచ్చి. తిరు-12-5) శెయ్తతు. (పూత్త నీళ్ కడమ్బు) విషదగ్ధమాన కడమ్బు, తిరువడికళ్ పట్టవాఱే పూత్తతు. అఙ్గోలతైలత్తుక్కుళ్ళ శక్తియుమ్ ఇఙ్గిల్లై యన్ఱో? కల్లు ప్పెణ్ణానాల్ కడమ్బు పూక్క చ్చొల్లవేణుమో? (నీళ్ కడమ్బు) ఇలక్కువాయ్క్కైక్కాక ఉయర ఏఱిప్పాయ్న్దాన్. (పుకప్పాయ్న్దు) కాలాழக్కుళిక్క. (వాయ్త్త కాళియన్) తన్ ములైకళిలే ఇవళ్ కణిశిక్కుమ్ నడమడైయ అవన్తలైయిలే పెற்றాన్. పెణ్ణాయ్ ప్పిఱవాఱే కాళియనాయ్ ప్పిఱన్దేనాకిల్ ఇతెల్లామ్ పెఱలాయ్త్తే! విషమ్ పొతిన్దవన్ తలైయాక ప్పెற்றాన్; అమృతమ్ పొతిన్ద ములైకళ్ పెఱాతొழிవతే ! (నడ మాడియ) నృత్తశాస్త్రత్తుక్కు సూత్రమిఱే. (కూత్తనార్ వరిల్) ఆడిన ఒశివోడే వన్దు అణైయవేణుమ్. (కూడిడు కూడలే) ఉన్ ఇశైవుకొణ్డు పెఱవిరుక్కిఱేన్ నాన్.

అరు :- నాలామ్బాట్టు. (ఆయ్చ్చిమారిత్యాది) స్త్రీపురుషవ్యక్తియై ప్పற்ற- భయముణ్డు ఎల్లై ఎన్గిఱతు. భయప్పడవేణ్డువా నెన్ ? ఎన్న; "కాళియన్ మేల్" ఎన్ఱత్తై ప్పற்ற అరుళిచ్చెయ్కిఱార్ (అతువే పోరిత్యాది). అవన్ తలై యుద్ధభూమియాక- ఎన్ఱపడి. దగ్ధమాన కడమ్బు పూక్క క్కూడుమో? ఎన్న; అరుళిచ్చెయ్కిఱార్ (అఙ్గోల మిత్యాది). అమ్; కోలెన్ఱు-విల్లాయ్, అழகియ విల్లైయుడైయ చక్రవర్తిత్తిరుమకన్. అఙ్గోలతైలత్తుక్కుళ్ళ శక్తియావతు- అழிఞ్జిల్ పழమ్ అమ్మరత్తిన్ కీழே ఉతిర్న్దు కిడన్దాల్, ఆకాశత్తిలే మిన్నినాల్, అక్షణత్తిలే అన్ద ప్పழమ్ మరత్తిలే పழైయపడియే ఒట్టుమ్; అన్ద క్షణత్తిలే అప్పழత్తై వాఙ్గి తైల మాక్కి, ఒరు మావిరైయిలే తడవి, తరైయిలే నట్టాల్ అప్పోతే ములైత్తు ప్పెరియ మరమాయ్ క్కాయ్త్తు ప్పழுక్కు మెన్ఱాప్పోలే శొల్లువర్కళ్. (కాలాழ క్కుళిక్క) తిరువడికళ్ అవన్ ఫణత్తిలే అమిழவాతల్, కొప్పళిక్క వాతల్. శ్రీభాష్యత్తుక్కు సూత్రమ్బోలే, నృత్తశాస్త్రత్తుక్కుమ్ ఇవన్ ఆడినతు సూత్ర మెన్ఱపడి.

నాలుగవ పాశురం –

అవతారిక – "తన కాళ్లతో కాళీయుని మర్దించినవాడైన శ్రీకృష్ణుడు తన చేతులతో నా వక్షోజాలను మర్దించేటట్లుగా నీవు కూడాలి" –అని ఇందులో కూడిక దైవంతో అంటున్నది.

వ్యాఖ్యానమ్ – (ఆయ్ చ్చి మార్గళుమ్ ఆయరు మంజిడ) భయమే స్వభావంగా కలిగిన గోపికలు, "ఉందు మదకళిற்றన్ ఓడాద తోళ్ వలియన్" (తిరుప్పావై –18) (మదగజాలను కలిగినవాడు, ఏనాడూ అపజయాన్ని తెలియని బాహుబలాన్ని కలిగినవాడు) అనే నందగోపాలునివలె భయం అంటే ఇటువంటిది అని తెలియని గోపాలురు అందరూ భయపడేటట్లుగా– అని అర్థం. " పోర్ కల మాగ నిరుత్తమ్ శెయ్ ద పొయ్ గై క్కరై" (నాచ్చియార్ తిరుమొழி–12–5) (ఆ సరస్సు యుద్ధ రంగం అయ్యేటట్లుగా నృత్యం చేసిన మడుగు తీరంలో) అనే విధంగా శ్రీకృష్ణుడు కాళీయుని తలపైన ఎక్కిన విషయాన్ని విన్న వెంటనే ఉన్న చోటలోనే గోపాలురు గోపికలు అందరూ నిశ్చేష్టులై, విగత జీవులు అయినట్లుగా అయినందువల్ల. రేపల్లె, సరస్సుతీరం, శవాలతో నిండినదిగా, యుద్ధరంగంగా కనిపించింది.

(పూత్త నీళ్ కడంబు) కాళీయుని విషంవల్ల మండి ఎండిపోయిన కదంబ వృక్షం అమృతధారలను కురిపించేటట్లు శ్రీకృష్ణుని పాదాలు పడగానే పూచి, విస్తరించి–అని అర్థం. అంతకు ముందు మండి ఎండిపోయిన ఆ వృక్షం శ్రీకృష్ణుని పాదాలు సోకగానే పూచి, విస్తరించి పెరుగుతుందా? అని అంటే, అంకోల తైలాన్ని పూసిన మామిడి విత్తును నేలలో విత్తితే, అది అప్పుడే మొలచి పెద్ద వృక్షమై కాచి పండుతుంది– అని చెప్పబడుతున్నది. " విష్ణోః పదే పరమే మధ్వ ఉత్సః " (ఋగ్వేదం– అష్టకం– 2– 2–24) (విష్ణువు యొక్క గొప్పదైన పాదంలో అమృతం ప్రవహిస్తున్నది) అని వేదంలో అమృత ప్రవాహం ప్రవహిస్తున్నదని చెప్పబడగా,, భగవంతుని పాదం పడిన చెట్టు చిగురిస్తుంది అని చెప్పవలసి

ఉన్నదా? శ్రీరాముని పాదంతో రాయి స్త్రీగా అయినప్పుడు, కృష్ణుని పాదంతో మాడిపోయిన కదంబ వృక్షం పూయకూడదా?

(నీళ్ కడంబు) కాళీయుని తలపై దూకడానికి వీలుగా కదంబ వృక్షం చెట్టు పైకి ఎక్కి దూకాడు.

(ప్పుగ ప్పాయ్ న్దు) ఎత్తుగా ఉన్నదై, శ్రీకృష్ణుడు వేగంగా దూకడంచేత శ్రీకృష్ణుని పాదంతో కూడిన కాళీయుని తల నీటిలో ప్రవేశించి మునిగేటట్లు అయినది.

(వాయ్ త్త కాళియన్) తన తలపై భగవంతుని పాదాలు పలుమార్లు ఎక్కి తొక్కేటట్లుగా ఉండే గొప్ప భాగ్యాన్ని పొందిన కాళీయుడు –అని అర్థం. తన స్తనాలలో అతని చేయి నాట్యం చేయాలి– అని ఆశపడే ఈ గోదాదేవి మనోరథం నెరవేరలేదు. శ్రీకృష్ణుని శ్రీపాదాలు తన తలపై నడయాడాలి– అని ఆశపడని ఆ కాళీయుడు ఆ భాగ్యాన్ని పొందాడు. స్త్రీగా జన్మించి ఈ విధంగా ఆశపడినా ఆశ తీరలేదు. కాళీయుడై పుట్టి ఆశయే లేకుండా ఉన్నప్పటికీ, భాగ్యాన్ని పొందేటట్లుగా అయినది– అని ఇక్కడ గోదాదేవ అభిప్రాయం. విషాన్ని కలిగి ఉన్న కాళీయుని తల గొప్ప భాగ్యాన్ని పొందింది. అందరికీ జ్ఞానాన్ని కలిగించే చైతన్యస్థానం అయిన అమృతాన్ని పొందికగా కలిగి ఉండే తన స్తనాలు ప్రాప్యాన్ని పొందలేకపోయాయే! అనేది ఇక్కడ వ్యాఖ్యాత రసోక్తి.

(కాళియన్ మేల్ నడమాడియ) కృష్ణుడు కాళీయునిపై ఆడిన నాట్యాన్ని సూత్రంగా గ్రహించే భరతముని మొదలైనవారు భాష్యం, వృత్తి వంటి నాట్య శాస్త్రాలను రచించారు సుమా.

(కూత్తనార్ వరిల్) "కాళీయునిపై నాట్యాన్ని ఆడి అలసిపోయిన శరీరంతో వచ్చిన తనను ఆలింగనం చేసికోవాలి" అని గోదాదేవి ఆశపడుతున్నది.

(కూడిడు కూడలే) అతనికోసం ఎదురుచూచే నేను ఇప్పుడు కూడిక దేవత అనే నీ అంగీకారంతో పొందగోరుతున్నాను.

★★★★★

మాడమాళిகై శూழ் మతురైప్పతి
నాడి నన్దెరువిన్ నడువే వన్దిట్టు
ఓడై మామతయానై యుతైత్తవన్
కూడుమాకిల్ నీ కూడిడు కూడలే ! 5

ఓడై = ఫాలపట్టాన్ని కల్గినది, మా మతమ్ = గొప్ప మదాన్ని కల్గినది అయిన, యానై = కువలయాపీడం అనే ఏనుగును, ఉతైత్తవన్ = అణచి (మర్దించి) వధించిన శ్రీకృష్ణుడు, మాడమ్ మాళిகై శూழ் మదురా పతి = అంతస్తులను (మిద్దెలను) కల హర్మ్యాలతో చుట్టుకొని ఉండే మధురానగరంలో, నాడి = మన ఇంటిని వెదకికొని, నమ్ తెరువే వన్దిట్టు = మన వీథికి వచ్చి, కూడుమ్ ఆకిల్ = మనతో కలిస్తే, కూడలే నీ కూడిడు = ఓకూడిక దైవమా! నీవు కూడు.

వ్యా :- అఙ్గామ్బాట్టు. (మాడ మాళిகై శూழ் మతురైప్పతి నాడి) అవన్ "విల్ విழవుక్కు" ఎన్ఱు కోడిత్తాన్; ఇవళ్ "ఇవన్ వరవుక్కు" ఎన్ఱిరున్దాళ్. (నాడి) నేరే వన్దు పుకురవొణ్ణాతు; "ఇన్నాళ్ వీడు ఏతు, ఇన్నాళ్ వీడు ఏతు" ఎన్ఱు ఊర్ ఇరియలిడ త్తేడివిట్టు, విడాయెల్లాన్దోఱ్ఱి, "ముదా యుక్తౌ మాలాకారగృహం గతౌ" (వి.పు.5-19-17) మాలాకారరుక్కు ముడుక్కు త్తెరువిలేయితే అకమ్. పెరున్దెరువెల్లాన్దేడి ముడుక్కు త్తెరువిలే కణ్డుకొణ్డానితే; (ప్రసాదపరమౌ) ప్రసాదమే విఙ్జేయిరుప్పతు; (నాథౌ) ఇతు ధర్మ మైనైక్కు ఒరు ధర్మి యుణ్డిత్తనై; (మమ గేహ ముపాగతౌ) నాథత్వమ్ మిక్కిరుక్కిల్ అழైత్తన్ఱో కాణ్బతు! (ధన్యోஉహమ్) ఆరుమ్ తేడి ప్పెఱాత నిధియై, ఇరున్దవిడత్తే ఎడుత్తుక్కొళ్ళ ప్పెఱ్ఱేన్. (అర్చయిష్యామి) స్వరూపానుగుణమాక ప్పెఱ్ఱ నిధియై అழిత్తు భుజిప్పేన్. (ఇతి) ఇప్పాశురమ్ ఆర్ శొన్నార్ ? ఎన్నిల్; (మాల్యోపజీవనః) భోగ్యత్తై విఱ్ఱు ఉణ్గిఅవన్. భార్యైయై విఱ్ఱు ఉణ్బారైప్పోలే; ముకత్తై త్తిరియవైత్తితే మాలైకట్టువతు, ఇతిలే శాణ్మాలై యழియామైక్కాక. (ఆహ) "ఇవ్వరవు-ఇవనై ఇప్పడియాక్కి చ్చొల్లువిప్పతుమ్ శెయ్తతు" ఎన్గిఱాన్.

ఇవళ్తానుమ్ ఒరు మాలైక్కారర్మకళితే. (నన్దెరువు) తిరువాయ్ప్పాడి అడైయ త్తన్నతానాప్పోలే ఇఙ్గు మొరు తిరుమాళిகై యుణ్డు. ఉకన్దరుళినవిడమెఙ్గుమ్. "దేవత్వే దేవదేహేయం మనుష్యత్వే చ మానుషీ" (వి.పు.1-9-145), "ఓరో తిరుమాళిகై యుణ్డు, ఇన్నాళకత్తుక్కు" ఎన్ఱు ముకమ్ తెరియాతపడి అకత్తళవుమ్ తెరువిన్ నడువే వరవేణుమ్. (ఓడై) ముకప్పడముమామ్; పట్టముమామ్. (మా మతయానై) కళిప్పిత్తార్కళ్. మదద్రవ్యఙ్గళాలే మదత్తాలే శెరుక్కి త్తిమిర్త్తు నిన్దతు; తిరువడికళాలే ఉతైత్తవన్. (కూడు మాకిల్) విరోధి పోయ్త్తు; నీ కూట్టి త్తరు మిత్తనై.

అరు :- అఙ్గామ్బాట్టు. (మాడ మిత్యాది) ఇరియ లిడ - ఆరవారమ్ పణ్ణి. (తేడివిట్టు) ము*ఱ్ఱు*చ్చొల్లు. తేడిప్పోన విడ ముణ్డో? ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (ముదా ఇత్యాది). (నాథ త్వమ్) ఎన్టు ధర్మిమాత్రత్తిలే ఒతుక్కువానెన్ ? ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (నాథ త్వ మిత్యాది). (అ*ఱ్ఱి*త్తు భుజిక్కై)- అర్చనాదికళాలే అనుభవిక్కై. (మాలై య*ఱ్ఱి*క్కై) అతిలే అల్పమాకిలుమ్ తానాశ్పైడుకై. మాలై విఱ్కిఱవన్ 'ధన్యోఽహమ్" ఎన్న క్కూడుమో? ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (ఇవ్వరవిత్యాది). (ఎన్గిఱాన్) ఎన్టతు. "ఇత్యాహ" ఎన్టత్తై ప్ప*ఱ్ఱి*.

అఙ్గే పూవుక్కాక ప్పోకిఱాన్, ఇఙ్గే వరక్కూడుమో ? ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (ఇవళ్ తాను మిత్యాది). (ముకమ్ తెరియాత పడి) - మున్నడి తో*ఱ్ఱా*తపడి; త్వరిత్తు- ఎన్టపడి. (ముక పడమ్) - ముకత్తై మఱైక్కుమ్ శోడు.

ఐదవ పాశురం –

అవతారిక – విరోధులను నిరసించడం అనేదానిని స్వభావంగా కలిగినవాడు నా దగ్గరకు వచ్చేటట్లయితే, కూడమని ఇందులో కూడిక దైవంతో గోదాదేవి పలుకుతున్నది.

వ్యాఖ్యానమ్ – (మాడ మాళిగై శూழ் మదురై ప్పది) కంసుడు ధనుర్యాగం అనే ఒక కార్యక్రమాన్ని పురస్కరించుకొని మధురానగరంలో ఉండే సౌధాలను, మాళిగలను అన్నిటిని నిర్మించి, దానిని విస్తరింప చేశాడు కదా, గోదాదేవి. దానిని తన ప్రేమతో శ్రీకృష్ణుడు తనను అన్వేషిస్తూ రావడం కోసం చేయబడినది– అని భావిస్తున్నది.

(నాడి) అన్వేషించి వచ్చి–అని అర్థం. నేరుగా వచ్చి, నా ఇంటిలో ప్రవేశించడంలో స్వారస్యం లేదు. మధురానగరంలో ఉండే ఒక్కొక్క వీథిలోను "ఈమె ఇల్లు ఎక్కడ ఉన్నది? ఈమె ఇల్లు ఏది? అని అన్వేషించి, ఊరంతా "ఈమె శ్రీకృష్ణునకు ప్రియురాలు"– అని అందరికీ తెలిసేటట్లుగా తనను అన్వేషించి, దానివల్ల ఏర్పడిన ఆయాసం అంతా తన తిరుమేనిలో కనబడేటట్లుగా రావాలి– అని ఆశపడుతున్నది.

"కృష్ణరామౌ ముదా యుక్తౌ మాలాకారగృహం గతౌ, ––––

ప్రసాదపరమౌనాథౌ మమ గేహ ముపాగతౌ,

ధన్యో ఽ హమర్చయిష్యామీత్యాహ మాల్యోపజీవినః"

(విష్ణు పురాణం –5 –19 – 17)

(బలరామకృష్ణులు ఇద్దరు చాలా సంతోషంతో మాలాకారుని ఇంటికి వెళ్లారు. –––– "మిక్కిలి అనుగ్రహాన్ని కలిగినవారు, స్వాములై ఉండే ఈ ఇద్దరూ నా ఇంటికి వచ్చారు. నేను ధన్యుడను అయ్యాను. వారిని అర్చిస్తాను– అని మాలాకారుడు సంతోషంతో అన్నాడు) అనే విధంగా మాలాకారుడు ఉండే చాలా ఇరుకు సందును అన్వేషించి శ్రీకృష్ణుడు వెళ్ళాడు, "ముదా యుక్తౌ మాలాకాగృహం గతౌ" –ప్రీతితో మాలాకారుని ఇంటికి వెళ్ళాడు. అని అన్నందున ప్రీతితో మధురానగరంలో పెద్ద పెద్ద వీథులను అన్నిటిని వెదకి,, వాటిలో చూడలేక, ఒక చిన్న వీథిలో ఉండే మాలాకారుని ఇంటిని వెదకి చూచి అక్కడకు వెళ్లాడు –అని తెలుస్తున్నది.

"ప్రసాదపరమౌనాథౌ" అని అన్నందున బలరామకృష్ణులు ఇద్దరిలో పరత్వం, సౌలభ్యం అనే రెండు ఉన్నప్పటికీ, పరత్వం కంటే సౌలభ్యమే మించి ఉన్నది –అనేది, వీరు తనను వెదకి వచ్చిన అధికమైన ప్రీతిని బట్టే తెలుస్తున్నది– అని మాలాకారుడు అన్నాడు. "నాథౌ" నాథులై ఉన్నారు– అని అన్నందున పరత్వం వీరిలో విడచి ఉండడానికి సాధ్యం కాదు కనుక, వీరి స్వరూపంలో కలసి ఉన్నది– అని వ్యక్తం అవుతున్నది. సౌలభ్యం కంటే ప్రీతి మించి ఉన్నది– అనేది, పరత్వం స్వరూపనిరూపకమై స్వరూపంలో అణగి ఉన్నది అనేది ఏ విధంగా తెలుస్తున్నది? అని అంటే, " నా గుడిసెకు వచ్చారు" అని మాలాకారుడు పలికిన వాక్యం వల్ల ఇది తెలుస్తున్నది. పరత్వం మించి ఉన్నట్లయితే, మాల కారుని తాము ఉండే చోటుకు రప్పించుకొని కదా చూచి ఉంటారు. ఆ విధంగా కాకుండా, ఆ మాలాకారుడు ఉండే చోటును వీరు వెదకి వెళ్లడం వల్ల వీరికి అనుగ్రహమే ఎక్కువగా ఉన్నది– అనే విషయం స్పష్టమవుతున్నది– అని తాత్పర్యం. " నేను ధన్యుడను అయ్యాను "

అని మాలాకారుడు చెప్పినందువల్ల, పెద్దవారు అందరూ అన్వేషించిన పొందడానికి వీలుకాని దానిని మార్గంలో ఉన్నచోటనే ఉండి కనుగొన్న భాగ్యశాలిని అయిన నేను– అని అంటున్నాడు. " నేను అర్చిస్తాను" అని అన్నందు వల్ల స్వరూపానికి తగినట్లుగా తానే అన్వేషించి వచ్చిన సంపదను తాను తగిన విధంగా వినియోగించుకొని, అర్చనం, వందనం, దాస్యం మొదలైన ప్రకారాలలో అనుభవిస్తాను– అని అంటున్నాడు. "ఇతి" అని ప్రయోగించిన పదం ద్వారా– ఈ విధంగా చెప్పినవాడు ఎవరు? అనేది ఇకపై తెలుపబడబోవడాన్ని మహర్షి సూచిస్తున్నారు. "మాల్యోపజీవినః" (పూలమాలికలను అమ్మి జీవించే మాలాకారుడు) అనే ప్రయోగానికి తాను అనుభవించదగిన భార్యను అమ్ముకొని జీవించేవారివలె, తాను అలంకరించుకొని అనుభవించదగిన మాలను అమ్మి పొట్టను గడుపుకునే ఒకనినికూడా ఇటువంటి పాట్లను పెట్టింది కదా, భగవంతుని గుణం వైభవం– అని తాత్పర్యం. మాలను కట్టేవారు తమకు అందులో ఆశ కలిగి, ఒకవేళ తాము ఆ మాలను ధరిస్తామేమో! అని భయపడి, ముఖాన్ని పక్కకు తిప్పుకొని, దాని అందం గమనించకుండా మాలను కడతారు–అనే విషయం ప్రసిద్ధం కదా. "ఇత్యాహ మాల్యోపజీవినః" అని అన్నందున శ్రీకృష్ణుని ఆగమనం మాలాకారుని కూడా ఈ విధంగా చేసి, ఇటువంటి మాటను చెప్పేటట్లుగా చేసింది– అని ఋషి పలుకుతున్నారు. ఈ గోదాదేవి కూడా ఒక మాలాకారులు అయన పెరియాళ్వారుల ప్రియ పుత్రిక అయినందున, "నాడి నమ్ తెరువిన్ నడువే వందిట్టు" (వెదకి, మన వీథిలోకి వచ్చి) పూలమాలిక కోసం మాలాకారుని అన్వేషించి, వచ్చినట్లుగా తనను కూడా అన్వేషించి వస్తాడు– అని భావిస్తున్నది.

(నమ్ తెరు) గోదాదేవి రేపల్లెను తన ఊరిగా అభిమానించినట్లుగా, మధురా నగరాన్ని కూడా తనకు ఒక నిలయంగా అభిమానిస్తున్నది.

"దేవత్వే దేవదేహేయం మనుష్యత్వే చ మానుషీ,

విష్ణోః దేహానురూపాం వై కరోత్యేషాత్మన స్తనూమ్"

(విష్ణు పురాణం –1–9–145)

(భగవంతుడు దేవుడై అవతరించినప్పుడు, ఈ లక్ష్మీదేవి దేవ రూపాన్ని కలిగినదై అవతరిస్తుంది. అతడు మానవ రూపాన్ని పొందినప్పుడు ఈమె మానవరూపాన్ని పొందుతుంది. విష్ణువు దేహానికి తగినట్లుగా తన దేహాన్ని ఈమె మార్చుకుంటుంది) అని చెప్పినట్లుగా అతడు అవతరించేటప్పుడు అంతా ఒక దివ్యదేహాన్ని తాను పరిగ్రహించే స్వభావం కలిగిన ఈమె అతడు అభిమానించిన ప్రదేశాలలో ఒక నిలయాన్ని కలిగి ఉండాలని ఆశపడడంలో ఆశ్చర్యం లేదు కదా.

(నడువే వందిట్టు) "తాను నివసించే వీథిలో వచ్చేటప్పుడు తన ఇంటికి తాను వస్తాడు" –అని, ఎవరూ తెలియని విధంగా తన గృహాన్ని చేరేవరకు దారి మధ్యలో వచ్చి, అందరూ ఆశ్చర్యపడేటట్లుగా చటుక్కున తన ఇంటి లోపల ప్రవేశించాలి– అని ఆశపడుతున్నది.

(ఓడై) ఏనుగులకు అలంకరించే ముఖపట్టాన్ని కాని, ముఖపటాన్ని ఈ పదం తెలుపుతుంది.

(మా మదయానై) ఏనుగుకు మదం కలిగేటట్లుగా మదద్రవ్యాలను కంసుడు దానికి బాగా తినిపించాడు– అని దీనివల్ల తెలుపబడుతున్నది.

(మద యానై ఉదైత్తవన్) మదంతో పిచ్చి పట్టి, తిమ్మిరి ఎక్కిన కువలయా పీడం అనే ఏనుగుకు గర్వం, తిమ్మిరి దాని ప్రాణంతో పాటు పోయేటట్లుగా వధించినవాడు.

(కూడుమాగిల్ నీ కూడిడు కూడలే!) విరోధులను నిరసించడమే స్వభావంగా కలిగిన అతడు మనం అతనిని పొందడానికి అడ్డుగా ఉండే కువలయాపీడం అనే ఏనుగును వధించాడు. నీవు కూడా అతనిని నాతో కలిసేటట్లుగా చేయడం నీ బాధ్యత సుమా–అని భావం.

★★★★★

అ<u>ఱ్ఱ</u>వన్ మరుత ముఱియ నడై
క<u>ఱ్ఱ</u>వన్ కఞ్జనై వఞ్జనైయిల్
శె<u>ఱ్ఱ</u>వన్ తికழுమ్ మతురైప్పతి
కొ<u>ఱ్ఱ</u>వన్ వరిల్ కూడిడు కూడలే ! 6

అ<u>ఱ్ఱ</u>వన్ = (ఇంతకుముందే) ఆరితేరినవాడు, మరుతమ్ ముఱియ = మద్దిచెట్లు (యమాళార్జునాలు) విఱిగిపడేటట్లుగా, నడై క<u>ఱ్ఱ</u>వన్ = దోగాడుతూ పోవడం నేర్చిన వాడు, కఞ్జనై = కంసుని, వఞ్జనైయిల్ =వంచనతో, శె<u>ఱ్ఱ</u>వన్ = చంపినవాడు అయిన, తికழுమ్ మతురా పతి కొ<u>ఱ్ఱ</u>వన్ = ప్రకాశించే మధురానగరానికి ప్రభువు అయిన శ్రీకృష్ణుడు, వరిల్ =వస్తే, కూడలే నీ కూడిడు = ఓకూడిక దైవమా! నీవు కూడాలి.

వ్యా :- ఆఱామ్బాట్టు. (అ<u>ఱ్ఱ</u>వన్) మున్బే తనక్కు అ<u>ఱ్ఱ</u>వన్. ఇవళుక్కాకక్కాణుమ్ పిఱన్దతు. "సాధూనా" (గీత-4-8) మన్ఱో. తన్నై యఱియాత పరువత్తే విరోధియై పోక్కినపడి. (మరుత మిత్యాది) "యమళార్జునా" (వి.పు.5-6-16) ఇత్యాది. (వఞ్జనైయిల్) ధర్మయుద్ధమే వేణు మెన్ఱు పెరుమాళైప్పోలే యిరున్దానాకిల్, అవన్ వఞ్చనమే తలైక్కట్టుమే! అవన్ నినైత్త వఞ్చనత్తై అవన్ఱన్నోడే పోక్కినపడి. (తికழுమ్ మతురై ప్పతిక్కొ<u>ఱ్ఱ</u>వన్) రాజ్యత్తుక్కు ఉగ్రసేననై వైత్తానేయాకిలుమ్, "ఇవనే రాజా" ఎన్ఱు ఇవళ్ పక్షమ్. (వరిల్ కూడిడు కూడలే) రాజాక్కళుక్కు ప్రేరకన్ [1]వేణుమో?

అరు :- ఆఱామ్బాట్టు. (అ<u>ఱ్ఱ</u>వనిత్యాది). మేలుక్కు అవతారికై (తన్నై యిత్యాది). "మరుత ముఱియ" - ముఱియ ఎన్నుతల్, ఉరియ ఎన్నుతల్. ఉగ్రసేనన్ రాజావాయిరుక్క. కృష్ణనై "మతురైప్పతి కొ<u>ఱ్ఱ</u>వన్" ఎన్న క్కూడుమో? ఎన్న అరుళిచ్చెయ్కిఱార్ (రాజ్యత్తుక్కిత్యాది). "ఉగ్రసేననై రాజావాక వైత్తవన్ ఇవనాకైయాలే"- ఎన్ఱు తాత్పర్యమ్.

ఆరవ పాశురం –

అవతారిక – "నాకోసమే ఇక్కడకు వచ్చి అవతరించినవాడు నాతో కలిసేటట్లయితే, కూడిక దైవమా! నీవు నన్ను శ్రీకృష్ణునితో కలపాలి" అని అంటున్నది.

వ్యాఖ్యానమ్ – (అఱ్ఱవన్) పూర్వమే నాకు విధేయుడై ఉండేవాడు – అని అర్థం. ఇతడు అవతరించడమే ఈమె కోసం కదా.

"పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్,
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే" (గీత– 4–8)

(మంచివారిని రక్షించడంకోసం, దుర్మార్గులను నశింప చేయడంకోసం, ధర్మాన్ని సుస్థాపించడంకోసం నేను ప్రతియుగంలోనూ అవతరిస్తాను) అని ఇతడే చెప్పాడు కదా.

(మరుద ముఱియ నడై కற்றవన్) తనను తాను తెలియకుండా దోగాడుతూ వెళ్లే కుర్రవాని పరువంలోనే రెండు మద్ది చెట్ల రూపంలో వచ్చిన అసురులను నశింపజేసినవాడు కనుక,, విరోధులను గూర్చి భయపడవలసిన అవసరం లేదు.

"వ్యగ్రాయా మథ తస్యాం స కర్షమాణ ఉలూఖలమ్,
యమలార్జునయోః మధ్యే జగామ కమలేక్షణః,
కర్షతా వృక్షయోర్మధ్యే తిర్యగ్గత ములూఖలమ్,
భగ్నా వుత్తుంగశాఖాగ్రౌ తేన తౌ యమలార్జునౌ"
(విష్ణు పురాణం –5 –6 –16)

(ఆ యశోద తన కార్యంలో ఆసక్తిని కలిగినదై ఉండగా, తామర పూల వంటి నేత్రాలు కలిగిన శ్రీకృష్ణుడు రోలును ~~ఈ~~డ్చుకుంటూ, జంట మద్ది చెట్ల మధ్య నుండి దోగాడుతూ వెళ్ళాడు. ఆ చెట్లకు మధ్యగా ఆ రోలును లాగుకుంటూ అతడు వెళ్లేటప్పుడు, రోలు దొర్లుకుంటూ వెళ్ళింది. ఎత్తైన శాఖలను, అగ్రాలను కలిగిన ఆ రెండు మద్ది చెట్లు ఆ రోలుతో భగ్నం అయ్యాయి) అని చెప్పబడింది కదా.

(కంజనై వంజనైయిల్ శற்றవన్) చెడ్డ బుద్ధిని కలిగిన కంసుడు అయినందువల్ల అతనిని వంచనతో వధించాడు. ధర్మబద్ధమైన యుద్ధంతోనే వధించాలి– అని భావించే శ్రీరాముని వలె ఉంటే, వంచకుడైన ఇతని దగ్గర అది పనికిరాదు– అని తలచి వంచనతో వధించాడు. అతడు ఇతని గూర్చి భావించిన వంచన అతనితో నశించేటట్లు చేశాడు.

(తిగழ்మ్ మదురై ప్పది కొற்றవన్) మిద్దెలతో, మేడలతో చుట్టబడి ఉండే ప్రకాశించే మధురానగరానికి ప్రభువు– అని అర్థం. ఉగ్రసేనుడు కదా మధురా నగరానికి రాజుకదా! అని అంటే, యయాతి శాపం చేత యాదవ కులం రాజ్య పట్టాభిషేకానికి అర్హత లేకుండా పోయింది– అనే భావంతో శ్రీకృష్ణుడు

ఉగ్రసేనుని మధురకు రాజుగా పట్టాభిషేకం చేసినవాడైనప్పటికీ, ఉగ్రసేనునకు రాజ్యాం లభించినది శ్రీకృష్ణుని వల్లనే కనుక, ఇతడు మధురకు ప్రభువు –అని ఈమె భావిస్తున్నది.

(వరిల్ కూడిడు కూడలే!) ఆ స్వామి వచ్చేటట్లుగా, ఓ కూడిక దైవమా! నీవు కూడాలి. రాజులను ఒకరు ప్రేరేపించవలసిన అవసరం లేదు. ఒకవేళ, ఆ విధంగా ఆవశ్యకత ఉన్నప్పటికీ, నీవు అతనిని ఇక్కడకు వచ్చేటట్లు ప్రేరేపించాలి –అని భావం.

★★★★★

అన్టిన్నాతన శెయ్ శిశుపాలనుమ్
నిన్ర నీళ్ మరుతు మెరుతుమ్ పుళ్ళుమ్
వెన్టివేల్ విఱల్కఞ్జనుమ్ వీழ మున్
కొన్టవన్ వరిల్ కూడిడు కూడలే ! 7

అన్టు = అపుడు (పూర్వం), ఇన్నాతన శెయ్ శిశుపాలనుమ్ = గర్హించదగిన పనులను శిశుపాలుడు, నిన్ర నీళ్ మరుతమ్ = దారిలో మధ్యలో అడ్డంగా నిలచిఉండే పెద్ద జంట మద్దిచెట్లు, పుళ్ళుమ్ = బకాసురుడు, వెన్టి వేల్ విఱల్ కఞ్జనుమ్ = జయాన్ని కల్గించగల వేలాయుధాన్ని, దానిని పట్టుకోగల బలాన్ని కల కంసుడు, వీழ= (చచ్చి) పడేటట్లుగా, మున్ = అందఱి కళ్ళముందు, కొన్టవన్ = చంపిపడవేసిన శ్రీకృష్ణుడు, వరిల్ = వచ్చేటట్లయితే, కూడలే నీ కూడిడు = ఓ కూడిక దైవమా! నీవు కూడాలి.

వ్యా :- ఏழామ్బాట్టు. (అన్టిన్నాతన) కూడల్ కూడాత ఇన్టు పోలే, స్వయంవరత్తుక్కు ప్రతిబన్ధకనాన అన్టుమ్ ఇఖ్యాట్టరవుక్కు ఇన్నాతన శెయ్ శిశుపాలన్. (నిన్ర ఇత్యాది) అవన్టనక్కే తనియే ఇన్నాతన శెయ్త విడజ్గళ్ పోరాతే ఇవనై క్కణ్డు నిన్రతు. (నీళ్ మరుతుమ్) శాయ్న్దాల్ పిழைక్కవిడాతు; (ఎరుతుమ్) ఇవనై నలియనిన్ర ఏழுరుతుమ్. (పుళ్ళుమ్) బకాసురనుమ్, వెన్టియై త్తరువతాన వేలైయుడైయనాయ్, అతువుమ్ మికైయామ్బుడియాన మిడుక్కైయుడైయనాన కంసన్. (కఞ్జనుమ్) కీழ் శొన్న వర్గముక్కుడియాన అవన్టన్నైయుమ్. (కొన్టవన్) ఏకప్రయోగత్తే విరోధికళై యడైయప్పోక్కి, అవసరప్రతీక్షనాయ్ నిన్రాన్. ఇని నీ కూడు మిత్తనై.

అరు :- ఏழామ్బాట్టు. (అన్టిత్యాది) "అన్టుమ్" ఎన్రతు- అన్టు అవళుక్కు ప్రతికూలనాన శిశుపాలనై ప్పోక్కినాప్పోలే, ఇన్టుమ్ ఎన్ విరోధియై ప్పోక్కి సంశ్లేషిక్కవేణు మెన్టు తాత్పర్యమ్. 'కఞ్జనుమ్" ఎన్ర విడత్తిల్ చకారమ్- ప్రాధాన్యత్తిలే. విరోధికళెల్లావర్గత్తైయుమ్ శొల్లి, 'కొన్టవన్" ఎన్రైయాలే- (ఏకప్రయోగత్తై) ఎన్గిఱతు. (కూడల్ కూడాత ఇన్టు) ఇత్యాదివాక్యమ్- కఠినమ్.

ఏడవ పాశురం –

అవతారిక– విరోధులను అందరినీ నిరసించిన శ్రీకృష్ణుడు వచ్చేటట్లయితే కూడమని కూడిక దైవంతో ఇందులో గోదాదేవి పలుకుతున్నది.

వ్యాఖ్యానమ్–

(అన్షిన్నాదన శెయ్ శిశుపాలనుమ్) రుక్మిణి దేవి స్వయంవరానికి ఆటంకం కలిగి , అది జరుగకుండా ఉండాలి– అని తగని పనులను చేసిన శిశుపాలుని వల్ల ఏర్పడిన ఆటంకాలు తొలగినట్టుగానే, ఈనాడు కూడా కూడిక దేవత కూడకుండ ఉండే ఈ ఆటంకాన్ని తీర్చాలి– అని అభిప్రాయం.

(నిన్ష నీళ్ మరుదుమ్) కంసుడు శ్రీకృష్ణునకు హానిని కలిగేటట్లుగా వేరు వేరుగా పలువురు అసురులను పంపడమే కాకుండా, ఇక్కడ ఇద్దరు అసురులను రెండు జంట మద్ది చెట్లుగా నిలిపి, శ్రీకృష్ణుడు దోగాడుతూ వచ్చేటప్పుడు అతనిని చంపాలని నియమించాడు కదా. ఇద్దరుగా చేరి ఆ శ్రీకృష్ణునకు హాని కలిగించి ఉంటే ఏమి అయి ఉండేది? అని గోదాదేవి భయపడుతున్నది. శాపంతో నలకూబరులు మద్ది చెట్లుగా మారారు అనే పురాణ కథ ఉన్నప్పటికీ, " పొయ్మ్మాయ మరుదాన అశురరై" (పెరియాழ்వార్ తిరుమొழி–3–1–3) (మారు రూపంలో ఉండే మద్ది చెట్లలోని అసురులను) అని వీటిలో అసురుల ఆవేశం ఉన్నది అని పెరియాళ్వార్లు అనుగ్రహించారు కదా.

(నీళ్ మరుదమ్) పైన పడినట్లయితే ఎవరికి బతకడానికి సాధ్యం కాని విధంగా పెద్దగా ఉండే రెండు మద్ది చెట్లు.

(ఎరుదుమ్) నీళాదేవిని పొందడం కోసం వీరశుల్కంగా నిర్ణయింపబడిన ఏడు ఎద్దులను– అని అర్థం. మద్ది చెట్లు అయితే రెండే, ఇక్కడ అసురావేశం కలిగిన ఏడు ఎద్దులు కదా బాధించడానికి వచ్చాయి.

(పుళ్ళుమ్) కొంగ రూపంలో వచ్చిన బకాసురుడు– అని అర్థం ఇక్కడ కొంతమందిని చెప్పడం కంసుడు మాటిమాటికి పంపించిన అసురులు అందరికీ ఉపలక్షణం.

(వెన్షి వేల్ విఱల్ కంజనుమ్) అంతవరకు జయం తప్ప, అపజయం తెలియని వేలాయుధాన్ని కలిగినవాడై, ఆ వేలాయుధం కూడా అక్కర లేని విధంగా ఉండే బలాన్ని కలిగినవాడైన కంసుడు,

(కంజనుమ్) ఇంతకు ముందు చెప్పబడిన అసురులు అందరినీ శ్రీకృష్ణుని చంపడం కోసం పంపించినవాడై, వారికి నాయకుడైన కంసుడు—అని అర్థం.

(వీళ్ల మున్ కొన్డవన్) మాటిమాటికి వచ్చిన ఈ అసురులు అందరూ వెనువెంటనే నశించిన వేగాన్ని చూసినప్పుడు, ఒకే దెబ్బతో వీరిని అందరినీ పడగొట్టినట్లుగా ఉన్నది.

(వరిల్ కూడిడు కూడలే) అడ్డుగా ఉండే ఇంతమందిని కూడా వధించి, "నన్ను పొందాలి" అని ఎదురు చూచి, సిద్ధంగా ఉండేవాడు, అతడు కూడేటట్లుగా. నీవు కూడినట్లయితే, ఓ కూడిక దైవమా! కార్యం సిద్ధిస్తుంది.

★★★★★

ఆవలన్బుడైయార్తమ్ మనత్తన్ని
మేవలన్ విరైశూழ் తువరాపతి
క్కావలన్ కన్రు మేయ్త్తు విళైయాడుమ్
కోవలన్ వరిల్ కూడిడు కూడలే ! 8

ఆవల్ అన్బు ఉడైయార్తమ్ = ఆసక్తిని, భక్తిని కలవారియొక్క, మనత్తు అన్రి మేవలన్ = మనస్సును తప్ప ఇంకొక చోట పొందికగా ఉండలేనివాడు, విరై శూழ் తువరావతి కావలన్ = చక్కని సువాసనతో వ్యాప్తమైన ద్వారకానగరికి ప్రభువు, కన్రు మేయ్త్తు విళైయాడుమ్ కో వలన్ = గోవులను మేపి, క్రీడించే గోపాలుడు అయిన శ్రీకృష్ణుడు, వరిల్ = వస్తే, కూడలే నీ కూడిడు = కూడికదైవమా ! నీవు కూడాలి.

వ్యా :- ఎట్టామ్బాట్టు. (ఆవల్) ఆవలుడైయార్తాన్- గుణాధ్యవసాయముమ్ కిడక్కచ్చెయ్తే, నోన్బు నోఱ్పతు, కామనై ఆరాధిప్పతు, శిఱ్ఱిల్ ఇழైప్పతు, పని నీరాడువతు, కూడల్ ఇழైప్పతాన ఇవై. ఆవలావతు. (అన్బు) "మల్లాణ్డ తిణ్డోళ్ మణివణ్ణా! ఉన్ శెవ్వడి శెవ్వి తిరుక్కాప్పు" (తిరుపల్లాణ్డు) ఎన్బతు, "ఉఅకలుఅకల్" (పెరియా-తిరు-5-2-9) ఎన్బదాన తమప్పనారుడైయ - అన్బు. తజ్గళ్ కుడియిలుళ్ళార్ మనత్తోడల్లతు మేవానెన్గిఱాళ్. (విరై శూழ்త్యాది) ఆవలిల్లాతారోడుమ్ పొరున్దుమవన్ కిడీర్ ! "షోడశస్త్రీసహస్రాణి" (వి.పు.31-17,18) ఇత్యాది. అవ్వూరిలుళ్ళ మణమ్ పోరామే స్వర్గత్తిలుళ్ళ మణముమ్ కూట్టిక్కొడుత్తానిఱే! "మట్టేఱు కఱ్పకత్తై మాతర్క్కాయ్ వణ్డు వరై నట్టాన్" (పెరి.తిరు.6-8-7) ఎన్నక్కడవతిఱే. జగద్వ్యాపార లీలై పణ్ణి. "కన్రు మేయ్త్తు విళైయాడుమ్" (తిరునెడు-16) "సర్వస్య జగతః పాలౌ వత్సపాలౌ బభూవతుః" (వి.పు.5-6-35) (కోవలన్) రాజ్యమ్ పణ్ణామైక్కాకవుమామ్.

అరు :- ఎట్టామ్బాట్టు. (ఆవలిత్యాది) "ఆవల్"- అభినివేశమ్. "విరై"- పరిమళమ్. కుడియిల్- సన్తానత్తిల్. "తువరాపతి' ఎన్నాతే, "విరై శూఝ్" ఎన్ఱు విశేషిత్తతెన్ ? ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (అవ్వారిలుళ్ళ ఇత్యాది). "తువరాపతి" ఎన్ఱు -ద్వారకైక్కు నిర్వాహక నెన్ఱపడియాయ్, "కావలన్"ఎన్ఱు- జగద్వ్యాపారలీలైకళై ప్పణ్ణుమవన్, కన్ఱు మేయ్‌త్తు విళైయాడుకైక్కాక క్కోవలనానాన్ ఎన్ఱు పదభేదేన యోజిత్తుక్కొళ్వతు. కోవలనానతుక్కు ప్రయోజనాన్తరమ్ (రాజ్య మిత్యాది). రాజ్యమ్పణ్ణుకై అసహ్యమాయ్, కోవలనాన్ ఆనాన్ ఎన్ఱాకవుమామ్.

ఎనిమిదవ పాశురం –

అవతారిక– "స్వామి విషయంలో నా ఆర్తికి, ప్రేమకు ఏ కొరత లేదు. అతని దగ్గర రక్షకత్వ సౌలభ్య గుణాలకు ఏ కొరత లేదు. కూడిక దైవమా! నువ్వు కూడకపోవడమే లోటు అయినది" అని ఇందులో పలుకుతున్నది.

వ్యాఖ్యానమ్– (ఆవల్ అన్బుడైయార్) అభినివేశం కలవారు ఎవరు? అంటే, భగవంతుని కల్యాణ గుణాలతో నిండి ఉండేవారు. ఆశ వల్ల మనలను స్వీకరించి తీరుతాడు, అతడు వచ్చేవరకు వేచి ఉండడమే మనకు తగినది– అనే సీతాదేవివలె ఉపాయాధ్యవసాయం ఉన్నప్పటికీ, భగవంతుని పొందాలి అనే ప్రేమలోని ఆధిక్యంచేత అతనిని పొందడం కోసం నోమును నోచడం, కాముని ఆశ్రయించడం, బొమ్మరిల్లు కట్టడం, చన్నీళ్ళలో స్నానం చేయడం, కూడిక దైవాన్ని ప్రార్థించడం మొదలైన, స్వరూపానికి తగని కార్యాలను చేసేవారు.

(అన్బుడైయార్) "మల్లాండ తిండోళ్ మణివణ్ణా! ఉన్ శేవడి శెవ్వి తిరుక్కాప్పు" (తిరుప్పల్లాండు–1) (చాణూర ముష్టికులు అనే మల్లయుద్ధ వీరులను జయించిన, బలమైన బాహువులను కలిగిన మణివర్ణా! అందమైన ఎర్రని నీ పాదాల సౌందర్యానికి మంగళం) అని తాము కూడా అస్థానే భయ శంకతో మంగళాన్ని పాడడం, "ఉఱగల్ ఉఱగల్" (పెరియాఝ్వార్ తిరుమొఝి– 5–2–9) (మేలుకొని ఉండండి, మేలుకొని ఉండండి) అని అంటూ ఏ నాడు నిద్రపోని నిత్యసూరులను కూడా నిద్రపోకుండా భగవంతుని రక్షించమని

ప్రార్థించడం మొదలైన పొంగిన ప్రేమతో చేసే కార్యాలను చేసే పెరియాళ్వారులవంటివారు ప్రేమను కలిగినవారు.

(తమ్ మనత్తన్టి మేవలన్) అభినివేశాన్ని, ప్రేమను కల్గిన ఆళ్వారులు కులంలో ఉన్నవారి మనసులో తప్ప, వేరొక చోట పొందికగా ఉండలేనివాడు. ఆ కులంలో జన్మించినందువల్ల తాను కూడా అభినివేశాన్ని, ప్రేమను కలిగినది కనుక, తన విషయంలో ఏ కొరత లేదు– అని తెలుపుతున్నది.

ఇక, రక్షణ సౌలభ్యాలను కలిగినవాడు అయినందున అతని వద్ద ఏ లోటు లేదు– అని ఇకపై తెలుపుతున్నది.

(విరై శూழ் తువరాపది క్కావలన్) సహజమైన సువాసనను ఎక్కువగా కలిగిన పదహారు వేలమంది ఉత్తమ స్త్రీలను పరిగ్రహించి, ద్వారకలో వారిని రక్షించినవాడు.

"తాః కన్యాః నరకేణాసన్ సర్వతో యా సమాహృతాః,
ఏకస్మినేవ గోవిందః కాలే తాసాం మహామునే!,
జగ్రాహ విధివత్పాణీన్ పృథగ్గేహేషు ధర్మతః"
(శ్రీవిష్ణు పురాణం –5– 31– 16, 17)

(మునివరా! నరకునిచేత పట్టుకొనబడి, బంధింపబడిన 16 వేల నూరు మంది కన్యలను ఒకే కాలంలో వేరు వేరుగావవారి వారి ఇళ్లలో ఆ యా రూపాలను ధరించి, శ్రీ కృష్ణుడు వివాహం చేసుకున్నాడు) అని చెప్పబడుతున్నది కదా. సువాసన అతిశయించి ఉండే ఉత్తమ స్త్రీలై ఉన్నప్పటికీ, నా అవధికి ప్రేమ లేనటువంటి 16 వేల మంది స్త్రీలతో కలిసినవాడు నాతో చేరుతాడని చెప్పాలా?

(విరై శూழ் తువరాపది) ఆ ఊరిలో ఉండే సువాసన ఉండగా, స్వర్గంలో ఉండే పారిజాతవృక్షంలోని సువాసనను కూడా ఇక్కడకు తీసుకొనివచ్చి చేర్చాడు కదా. " మట్టేఱు కఱ్పగత్తై మాదర్ క్కాయ్ వణ్ తువరై నట్టాన్" (పెరియ తిరుమొழி –6–8–7) (సువాసనను నిండుగా కలిగిన పారిజాత కల్పవృక్షాన్ని తీసుకొని వచ్చి సత్యభామ కోసం అందమైన ద్వారకా నగరంలో నాటినవాడు) అని

చెప్పబడింది కదా. "తువరాపతి" అంటే, ద్వారకకు రక్షకుడు– అని అర్థం. "కావలన్" అని లోకం అంతటినీ లీలగా సృష్టించి, పాలించి, లయం చేసి, రక్షించేవాడు– అనే అర్థాన్ని కూడా చెప్పవచ్చు.

(క్కావలన్ కన్ఱు మేయ్ త్తు విళైయాడుమ్ కోవలన్)

"కాలేన గచ్ఛతా తౌ తు సప్తవర్షౌ మహావ్రజే,

సర్వస్య జగతః పాలౌ వత్సపాలౌ బభూవతుః"

(శ్రీవిష్ణుపురాణం– 5–6–35)

(రేపల్లెలో కాలం గడిచే కొద్దీ, ఏడు సంవత్సరాల వయస్సు నిండిన బలరామకృష్ణులు సర్వలోకపాలకులై ఉన్నప్పటికీ, లేగ దూడలను పాలించేవారు అయ్యారు) అనే విధంగా తమ కార్యాన్ని తాము నిర్వహించుకోగలిగిన సామర్థ్యాన్ని కలవారిని రక్షించడం కంటే, తమ కార్యాన్ని తాము నిర్వహించుకోలేని లేగదూడలను రక్షించడంలో ఆనందాన్ని పొందేవాడు. "తివత్తిలుమ్ పశునిరై మెయ్ ప్పు ఉవత్తి" (తిరువాయ్ మొழி– 10 –3 –10) (పరమపదంలో కంటే పశువులను మేపడంలోనే ఆనందాన్ని పొందేవాడవు నీవు) అనే విధంగా నిత్యసూరులను దర్శించడం కంటే, పశువులను రక్షించడాన్ని మిక్కిలి ఆనందిస్తాడు. " కన్ఱు మెయ్ త్తు ఇనిదు ఉకంద కాళాయ్!)" (తిరు నెడుమ్ దాండగమ్– 16) (లేగ దూడలను మేపి, ఆనందించిన వృషభంవంటివాడా!) అనే విధంగా లేగ దూడలను మేపడంలో చాలా ఆనందించేవాడు– అని అళ్వార్లు అనుగ్రహించారు కదా.

(కోవలన్) మధురా నగరంలోనుండి రాజ్యభారాన్ని వహించడం కోరకుండా, లేగ దూడలను మేపి, లీలారసాన్ని అనుభవించడం కోసం గోపాలుడై రేపల్లెకు రావడానికి ఈ పదం తెలుపుతున్నదని చెప్పవచ్చు

(వరిల్ కూడిడు కూడలే!) ఈ విధంగా నా విషయంలో అభినివేశానికి, ప్రేమకు లోటు లేదు. అతని విషయంలో సౌలభ్యానికి లోటు లేదు. అందుచేత ఓ కూడిక దైవమా! నీవు కూడి నన్ను స్వామితో కలపాలి.

★★★★★

కొణ్డ కోల క్కుఱళురువాయ్ చ్చెన్ఱు
పణ్డు మావలితన్ పెరు వేళ్వియిల్
అణ్డముమ్ నిలను మడి యొన్ఱినాల్
కొణ్డవన్ వరిల్ కూడిడు కూడలే ! **9**

పణ్డు = పూర్వకాలంలో, కోలమ్ కొణ్డు కుఱళ్ ఉరువాయ్ = (యజ్ఞోపవీతం కృష్ణాజినం, పవిత్రదండం మొదలైన) అలంకారాలను ధరించిన వామనరూపియై, మా వలితన్ పెరు వేళ్వియిల్ శెన్ఱు = మహాబలియొక్క గొప్ప యాగభూమికి వేంచేసి, అణ్డముమ్ = పైలోకాలను, నిలనుమ్ =భూలోకాన్ని, అడి ఒన్ఱినాల్ = ఒక్కొక్క పాదంతో, కొణ్డవన్ = కొలిచి, గ్రహించిన త్రివిక్రముడు, వరిల్ = వచ్చేటట్లయితే, కూడలే నీ కూడిడు = కూడిక దైవమా ! నీవు కూడాలి.

వ్యా :- ఒన్బతామ్బాట్టు. (కొణ్డ కోల క్కుఱళురువాయ్) యజ్ఞోపవీతముమ్, కృష్ణాజినముమ్, పవిత్రముమ్, తణ్డుమ్. పరమపదత్తిల్ ఒప్పనైయిలుమ్ అழకితా యిరున్దపడి. (పెరు వేళ్వియిల్) కూడల్ తలైక్కట్టియుమ్ పెఱాతిరుక్క, వేళ్వియిన్ నడువే ఇవనై క్కాణ ప్పెఱ్ఱ వేళ్వి. అణ్డమ్ ఓరడియుమ్, నిలమ్ ఓరడియుమ్. అవన్ తన్నుడైమై విడాన్, నీ కూడుకైయే కుఱై. "త్రీణి పదా విచక్రమే" (యజు.అష్ట. 2-4-61) ఎన్ఱుమ్- 'మూన్ఱడి నిమిర్త్తు' (పెరియా-తిరు- 4-7-10) ఎన్ఱుమ్ ఉణ్డాయిరానిన్ఱతు. ఇతిరుక్కుఱపడి యెన్ ?" ఎన్ఱు భట్టరై క్కేట్క, "పరో మాత్రయా తనువా వృధాన, న తే మహిత్వ మన్వశ్నువన్తి, ఉభే తే విద్మ రజసీ పృథివ్యాః, విష్ణో దేవ త్వమ్ పరమస్య విత్సే' (యజు.అష్ట.2-8-16) ఎన్ఱు- వేదపురుషన్దానే 'ఇరణ్డడియాల్ అళన్ద విడమ్ ఎల్లారు మఱియుమ్; నీ మూన్ఱడియాల్ అళన్ద విడమ్ ఉనక్కే తెరియు మత్తనై' ఎన్ఱు కాణామల్ విట్టాన్. "అవన్ అళన్దమై యుణ్డు; అవనుక్కే తెరియు మత్తనై" ఎన్ఱు అరుళిచ్చెయ్‌తార్- ఎన్ఱు జీయర్ అరుళిచ్చెయ్‌వర్.

అరు :- ఒన్బతామ్బాట్టు. (కొణ్డ ఇత్యాది) (ఇతిరుక్కుఱపడి ఎన్) ఎన్దతు- ఇరణ్డడి యాలే అళన్దానెన్ఱు ఇరుక్కుఱపడి ఎన్? ఎన్దపడి. "పరః త్వం, అతిమాత్రయా తన్వా, వృధాన-వర్ధితవానసి, తే మహిత్వం, న- అన్వశ్నువన్తి- ఈదృక్తయా ఇయత్తయా నానుభవన్తీత్యర్థ. పృథివ్యా-- తే ఉభే- రజసీ- విదుః. పృథివీశబ్దేన లోక ఉపలక్షితః; రజసీ- చరణౌ; 'లోకవిక్రాన్తచరణౌ' ఇతి యావత్; ఏతావదేవ విద్మః, అస్య పరమ్ త్వ మేవ విత్సే- జానాసి".

తొమ్మిదవ పాశురం –

అవతారిక – తన సొత్తు అయిన లోకాన్ని కొలిచినవాడు, స్వామి అయిన శ్రీకృష్ణుడు నన్ను స్వీకరించేటట్లు చేయమని ఇందులో కూడిక దైవాన్ని గోదాదేవి వేడుతున్నది.

వ్యాఖ్యానమ్ – (కొండ కోల క్కుఱళురువాయ్) యజ్ఞోపవీతం, జింక చర్మం, మౌంజీ, పవిత్రం, పాలాశ దండం అనే వీటిని ధరించిన అలంకారాన్ని కలిగిన వామన బ్రహ్మచారియై దర్శనం ఇచ్చేటప్పుడు ఆభరణాలతోనూ, దివ్యాయుధాలతోనూ అలంకరింపబడిన పరమపదనాథుని కంటే అందంగా ఉన్నాడు.

(శెన్ఱు) దారిలో ఉండేవారు అందరూ నడచి వెళ్లే అందంలో ఆకర్షింపబడేటట్లుగా నడచి వెళ్లి,

(పండు) వామనుడు తన పాదాలతో లోకంలో ఉండేవారిని అందరిని తాకే గొప్ప భాగ్యాన్ని పొందిన ఆ కాలం కూడా ఒక గొప్ప కాలం కదా– అని ఆ కాలాన్ని కీర్తిస్తున్నారు.

(మావలి తన్ పెరు వేళ్వియిల్) కూడిక దైవాన్ని ప్రార్థించిన తరువాత కూడా పొందకుండా ఉండే ఈ సమయం వలె కాకుండా, యాగంలో మధ్యలోనే –అని అర్థం. యాగఫలం అయిన ఇతనిని అందరూ దర్శించగలగడం అనేది ఒక సాటి లేని యాగం.

(అణ్డముమ్ నిలనుమ్ అడి ఒన్ఱినాల్ కొండవన్) పై లోకాలను అన్నిటిని ఒక పాదంతోను, భూమి మొదలైన కింద లోకాలను అన్నిటినీ ఒక పాదంతోను– అని అర్థం. ఈ విధంగా రెండు పాదాలతో లీలా విభూతిని, నిత్యవిభూతిని అంతటినీ తన సొత్తు అనే కారణంచేత కొలిచి, గ్రహించినవాడు,

(వరిల్ కూడిడు కూడలే!) అతడు తన సొత్తును విడువనివాడు కనుక, నన్ను అంగీకరించడంలో అడ్డు లేదు. నీవు కూడకుండా కూడి ఉండడం అనే లోటే మిగిలి ఉన్నది.

"త్రీణి పదా విచక్రమే " (యజుర్వేదం– అష్టకం 2, ప్రశ్న 1) (మూడు పాద విన్యాసాలతో లోకాన్ని ఆక్రమించిన త్రివిక్రముడు) అని, " మూన్ఱడి నిమిర్ త్త

పోదు" (పెరియాళ్వార్ తిరుమొళి –4 –7 –10) (మూడు పాదాలతో కొలిచిన సమయంలో) అని భగవంతుడు త్రివిక్రముడై మూడు పాదాలతో లోకాలను కొలిచాడు– అని వేదాలు, ఆళ్వారులు చెప్పేటప్పుడు, ఇక్కడ రెండు పాదాలతో లోకాలను కొలిచినట్లుగా చెప్పడం ఏ విధంగా సరిపోతోంది? అని భట్టర్ ను నంజీయర్ ప్రశ్నించారట.

"పరో మాత్రయా తనువా వృధాన న తే మహిత్వ మన్వశ్నువంతి,

ఉభే తే విద్మ రజసీ పృథివ్యా విష్ణో! దేవ! త్వం పరమస్య విత్సే"

(యజుర్వేదం– అష్టకం– 2, ప్రశ్న–8)

(ఓ విష్ణుదేవా! గొప్పవాడైన నీవు చాలా గొప్ప రూపంతో పెరిగావు. అప్పుడు నీ గొప్పతనాన్ని ఇంత అని లెక్క కట్టి అనుభవించినవారు ఎవరూ లేరు. భూమిలోను, ఆకాశంలోనూ నీవు పెట్టిన రెండు పాదాలనే మేము తెలుసుకుంటున్నాము. దీనికి మించిన, మూడవది అయిన పాదవిన్యాసాన్ని గూర్చి నీవే తెలియాలి) అని అంటూ వేద పురుషుడు కూడా రెండు పాదాలతో నీవు క్రింద లోకాలను, పై లోకాలను కొలిచావు అనే విషయం అందరికీ తెలుసు. మూడవది అయిన పాదంతో నీవు దేనిని కొలిచావు? అనే విషయం నీకు తప్ప వేరే ఎవరికీ తెలియదు – అని ఈ విషయం తనకే తెలియదు– అని చెప్పాడు. అయినా, మూడు పాదాలతో లోకాలను కొలిచినట్లు ప్రమాణాలు చెబుతున్నందున, మూడవ పాదంతో కూడా అతడు కొలిచి ఉంటాడు. దేనిని అతడు కొలిచాడు? అనే విషయం అతనికే తెలియాలి– అని అంటూ భట్టర్ సమాధానాన్ని చెప్పారు –అని నంజీయర్ అన్నారు –అని చెప్పబడే ఐతిహ్యం ఇక్కడ అనుసంధించదగినది.

"ద్వే ఇదస్య క్రమణే స్వర్దృశోఽభిఖ్యాయ మర్త్యో భురణ్యతి,

తృతీయమస్య నకిరా దధర్షతి వయశ్చన పతయంతః పతత్త్రిణః"

(ఋగ్వేదం– అష్టకం –2–2–24–154–11)

(ఈ స్వర్గాన్ని చూచేవాడవైన నీ రెండు పాదవిన్యాసాలనే మానవులు బాగా తెలుసుకొని పూజిస్తున్నారు. ఈ విష్ణువు యొక్క మూడవ పాదవిన్యాసాన్ని

ఏ నాడు ఎవరు తెలియగలిగినవారు కారు. అంతటా ఎగిరే పక్షులు కూడా తెలియలేవు) అని విష్ణుసూక్త మంత్రంలో కూడా ఈ విషయం చెప్పబడింది.

ఈ విధంగా ఎవ్వరూ తెలియని ఈ మూడవ పాదవిన్యాసం ఏమై ఉంటుంది? అనే ప్రశ్నకు రెండు విధాలుగా సమాధానాలను చెప్పవచ్చు. అవి ఏమంటే,

1) రెండు పాదాలతో లోకాలను కొలిచిన తరువాత వామనుడు మహాబలి తలపై కాలును పెట్టి, అతనిని పాతాలలోకంలోకి అణచివేసి, అక్కడ అతనికి గొప్ప సంపదను సృష్టించి ఇచ్చి, తానే అతనకు ద్వారపాలకునిగా అయ్యాడు –అని ఇతిహాస పురాణాలలో ప్రసిద్ధి ఉన్నది. "ఉదారాః" అని తన మనస్సుతో భక్తుడైన మహాబలి తలపైన పెట్టిన పాద విన్యాసాన్నే క్రింద లోకం, పై లోకంతో పాటు, ఒక స్థితిలో ఉంచి, దానిని మూడవ పాదవిన్యాసంగా భావిస్తున్నాడు, ఈ ఔదార్యగుణం ఎవరికి సాధ్యం కాదు కనుక, దీనిని మానవులు, పక్షులు తెలియలేరు అనేది ఒక నిర్వాహం.

2) ఆ విధంగా కాకుండా, " తావి అన్ఱులకమెల్లామ్ తలైవిళా క్కొండ ఎందాయ్" (తిరుమాలై –35) , " సహస్రశీర్షా పురుషః సహస్రాక్షః సహస్రపాత్, స భూమిం విశ్వతో వృత్వా అత్యతిష్ఠ ద్దశాంగులమ్" (పురుషుడు అనబడే నారాయణుడు లెక్కలేనన్ని తలలను, లెక్కలేనన్ని కన్నులను అనంతమైన పాదాలను కలిగినవాడు అతడు భూమిని అంతట బయట వ్యాపించి, ఆ తరువాత కూడా అనంత యోజనాలు వ్యాపించాడు) అనే విధంగా రక్షకుని రక్షించాలనే ఆశ రక్ష్యవస్తువు యొక్క పరిమితికి మించినది కనుక, మహాబలి చేత అపహరింపబడిన లోకాలను తిరిగి గ్రహించి ఇవ్వడానికి ఆరంభించిన స్వామికి ఈ విభూతి అంతా ఉండే రెండు పాద విన్యాసాలకు సరిపోయినందున, మహాబలి చేత అపహరింప బడడానికి ప్రసక్తి లేని నిత్యవిభూతిని కూడా మూడవ పాదంతో కొలిచాడు –అని చెప్పవచ్చు. ఈ నిర్వాహం "తృతీయమస్య నకిరా దధర్షతి వయశ్చ న పతయంతః పతత్రిణః" అనే మంత్రానికి చాలా పొసగి ఉన్నది. బ్రహ్మ రుద్రాదులు నుండి ఆరంభించి ఎవరికీ దర్శించడానికి సాధ్యం కానిది కదా, పరమపదం.

★★★★★

పఴుకు నాన్మఱైయిన్ పొరుళాయ్ మత
మొఴుకు వారణ ముయ్య వళిత్త ఎమ్
అఴుకనా రణియాయ్చ్చియర్ శిన్దైయుళ్
కుఴుకనార్ వరిల్ కూడిడు కూడలే ! 10

పఴుకు నాల్ మఱైయిన్ పొరుళాయ్ = అనాది అయిన నాల్గు వేదాల అంతరార్థమై ఉన్నవాడు, మతమ్ ఒఴుకు వారణమ్ ఉయ్య అళిత్త =మదజలం స్రవించే గజేంద్రుని ఆర్తిని తీర్చి, అతడు ఉజ్జీవించేటట్లు అనుగ్రహించినవాడు, ఎమ్ అఴుకనార్ = మనలను వశీకరించుకోగల అందాన్ని కలవాడు, అణి ఆయ్చ్చియర్ = అందమైన గోపికల, శిన్దై యుళ్ కుఴుకనార్ = మనసులలో దూరి నిత్యవాసం చేసేవాడు అయిన శ్రీకృష్ణుడు, వరిల్ = వచ్చేటట్లయితే, కూడలే నీ కూడిడు = ఓ కూడిక దైవమా ! నీవు కూడాలి.

వ్యా :- పత్తామ్పాట్టు. (పఴుకు నాన్మఱైయిన్ పొరుళాయ్) అపౌరుషేయమాన వేదఙ్గళిన్ అర్థమ్ ఇవనే యితే ! అల్లాతవై ఏకవిజ్ఞాన న్యాయసిద్ధమ్. (మత మొఴుకు వారణమ్) శమదమాద్యుపేత మన్ఱు. అకప్పట్ట ఇడరిల్ నిన్ఱుమ్ ఉయ్య. (ఎమ్మఴుకనార్) "ప్రగృహ్యాపాప్మర మయథాయథం దధానః" (శ్రీరంగ.ఉత్త. 2-59) (అణియాయ్చ్చి యరిత్యాది). "తఙ్గ మేల్" (నాచ్చి.తిరు.8-7) ఎన్ఱిరుక్కుమవళ్. అప్పోతే ఇవన్ ఉతవావిట్టాల్ ఇనిప్పితగ్గ్రామైయుమ్. వరిలుమ్ ముకఙ్గొడుప్పతిల్లై- ఎన్ఱిరున్దవర్ కళ్ నెఞ్జిల్ మఱ మాఱుమ్పడి వార్త్తైకళ్ శెయ్తుమ్, తార్త్తైకళ్ శొల్లియుమ్ కలన్దవర్కళోడే కలక్కవల్లవన్. అప్పడి ఎన్ ఇన్నాప్పై త్తీర్త్తు క్కలక్కుమాకిల్ కూడిడు.

అరు :- పత్తామ్పాట్టు. (పఴుకిత్యాది) వేదార్థమ్ ఇవన్ తానేయో? చేతనాచేతనఙ్గళు మిల్లైయో? ఎన్న, అరుళిచ్చెయ్కిఱార్ (అల్లాతవై యిత్యాది). ఏక విజ్ఞానన్యాయ మావతు-కారణవిజ్ఞానా త్కార్యవిజ్ఞాన మెన్గిఱ న్యాయమ్. "యథా సోమ్యైకేన మృత్పిణ్డేన సర్వం మృణ్మయం విజ్ఞాతం స్యాత్" ఎన్నక్కడవతిఱే. ఒన్ఱై అఱియవే ఎల్లా మఱిన్దతామ్; అప్పడియే ఈశ్వరనై చ్చొన్నపోతే ఎల్లామ్ శొన్నతా మెన్ఱపడి, బ్రహ్మజ్ఞానత్తాలే సకలజ్ఞానము ముణ్డాకై యాలే, శమదమాద్యుపేతనాయ్క్కొణ్డు చేతనాచేతనఙ్గళై త్తనిత్తనియే అఱియవేణ్డువతిల్లై; ఆకైయాలే, చేతనాచేతనజ్ఞానమ్ శమదమాద్యుపేత మన్ఱు - ఎన్గిఱతు.

పదవ పాశురం –

అవతారిక – "శమదమాదులు లేని గజేంద్రుని కూడా రక్షించినవాడు మనలను రక్షించడంలో ఏ కొరత లేదు. కూడికదైవమా! అతడు వచ్చేటట్లయితే నీవు కూడు" అని ఇందులో పలుకుతున్నది.

వ్యాఖ్యానమ్ – (పఴగు నాన్మఱైయిన్ పొరుళాయ్) అనాదికాలంగా ఆచార్యుడు ఉచ్చరించగా, శిష్యుడు అనూచ్చారణం, చేయగా, శబ్దోక్తిక్రమంలోనే పరంపరగా

అనాదిగా కొనసాగుతూ వచ్చే వేదాల అర్థమయి ఉండేవాడు ఇతడే కదా. "వేదైశ్చ సర్వై రహమేవ వేద్యః" (భగవద్గీత –15– 15) (వేదాలు అన్నిటిచేత తెలియబడేవాడను నేనే) అని కదా భగవానుడు కూడా అన్నాడు. వేదాలకు అర్థం అతడే అంటే, చేతనా చేతనాలను వేదాలు చెప్పడం అనేది పొసగదు కదా– అని అంటే, అవి రెండూ కూడా ఆ భగవంతుని విడచి వేరుగా చూడడానికి వీలు లేని విధంగా శరీరమై, అతనిని తెలిసినట్లయితే వీటిని కూడా తెలిసినట్లు అవుతుంది– అని చెప్పదగినట్లు ఉన్నందువల్ల ఏ లోటు లేదు. "యథా సౌమ్యైకేన మృత్పిండేన సర్వం మృణ్మయం విజ్ఞాతం భవతి" (ఛాందోగ్యం– 6–1–4) (నాయనా! ఒక మట్టి ముద్దను గూర్చి తెలుసుకుంటే, ఆ మట్టి ముద్దనుండి పుట్టిన కుండ, చట్టి, బాన మొదలైన అన్ని తెలిసినవి అయినట్లుగానే, బ్రహ్మాన్ని గూర్చి తెలిస్తే, దాని నుండి పుట్టే లోకం అంతా తెలియబడినది అవుతుంది) అని ఉపనిషత్తు చెప్పిన రీతిలో, బ్రహ్మం ఒక్కదానిని తెలిస్తే దానిని విడిచి ఉండలేని శరీరమై ఉండే జగత్తు అంతా తెలియబడినదిగా అవుతుంది కనుక, వేదాల అర్థం పరతత్త్వమైన నారాయణుడు ఒక్కడే– అని చెప్పడంలో ఏ లోటు లేదు.

(మదమొழுగు వారణమ్) శమదమాది గుణాలు నిండి ఉండే ఒక వస్తువునా, భగవంతుడు రక్షించాడు. ఇంద్రియ నిగ్రహం లేనిది అయిన, మదజలం జలం కారే గజాన్ని కదా ఉజ్జీవింప చేశాడు. ఎంతటి సౌలభ్యం! ఎంతటి సౌలభ్యం! అని భావం.

(ఉయ్య) మొసలి నోటిలో చిక్కుకున్న బాధ నుండి విడుదలను పొంది ఉజ్జీవించేటట్లుగా– అని అర్థం. లేక, భగవంతుని పాదాలలో తాను కోసిన పువ్వును సమర్పించలేకపోయానే! అని గజేంద్రుడు బాధను పొందాడు కనుక, ఆ బాధ తీరి ఉజ్జీవించేటట్లుగా– అని కూడా చెప్పవచ్చు.

(అళిత్త ఎమ్ అழగనార్) ఈ విధంగా బాధను తీర్చడమే కాకుండా, తన సౌందర్యాన్ని దర్శింపజేసి కూడా అతడు రక్షించాడు.

"శ్రీరంగేశయ శరణం మమాసి వాత్యా వ్యాలోలత్ కమలతటాకతాండవేన,

స్రగ్భూషాంబర మయథాయథం దధానో ధిజ్మామిత్యనుగజగర్జ మాజగంధ"

(శ్రీరంగ రాజస్తవం –ఉత్తర శతకం– 59)

(శ్రీ రంగనాథా! గజేంద్రుని ఆక్రందన నీ చెవిలో పడగానే, అయ్యో! అయ్యో! అని నిన్ను నొచ్చుకుంటూ పలికి, పూలమాలలు, ఆభరణాలు, వస్త్రం మొదలైన వీటిని క్రమంలో కాకుండా తారుమారుగా ధరించి, పెద్ద గాలితో అల్లల్లాడే తామర పూల తటాకం వలె అందంగా ఉండేవాడవై వచ్చావు. ఇటువంటి నీవే నాకు శరణం) అనే విధంగా పూలమాల దివ్యభరణాలు వస్త్రాలు మొదలైనవాటిని తాను తారుమారుగా ధరించిన అందాన్ని చూపిస్తూ కదా, ఇతడు గజేంద్రుని రక్షించాడు.

(అణి ఆయ్ చ్చియర్ శిందైయుళ్ కుழగనార్) అందాన్ని కలిగిన గోపికల హృదయాలను మథించేవాడు.

(అణి ఆయ్ చ్చియర్) అందాన్ని కలిగిన గోపికలు– అని అర్థం. వీరి అందం ఏమంటే, "కొంగై మేల్ కుంకుమత్తిన్ కుழమ్బుழియ ప్పుగుందు ఒరునాళ్ తంగుమేల్ ఎన్నావి తంగుమ్ ఎన్నురైయీరే" (నాచ్చియార్ తిరుమొழி– 8– 7) (నా స్తనాలపై పూయబడిన కుంకుమ పంకం చెరిగిపోయేటటుగా నా నాథుడు ఏదైనా ఒకనాడు నా దగ్గరకు వచ్చి నాతో సంశ్లేషిస్తే, అప్పుడే నా ప్రాణం నిలుస్తుంది– అని అతనితో చెప్పండి) అని చెప్పిన విధంగా అతనితో సంశ్లేషించకపోతే నిలువ లేకపోవడం, అతడు అప్పుడే అనుగ్రహించకపోతే అతనిని ఉద్దేశించి మడల్ ఎత్తడం మొదలైన అతిప్రవృత్తులను చేయడం, అతడు వచ్చినప్పటికీ ముఖాన్ని చూపించను– అనే నిశ్చయంతో ఉండడం మొదలైనవి.

(శిందైయుళ్ కుழగనార్) ఇటువంటి నిశ్చయంతో ఉండే వీరి మనస్సులోని కోపం తీరేటట్లుగా అందమైన పాదాన్ని, అత్యంత సుందరమైన తామర పువ్వు వంటి చేతిని వీరి తలల పైన పెట్టడం మొదలైన ఉజ్జీవనాలను చేసి, "అడియేన్, కుడియేన్" అని వినయభాషణలను పలికి, మనసును ద్రవీకరింపచేసి, కలసి విడిపోయిన వారితోనే మళ్లీ కలువగలిగినవాడు.

(కుழగనార్) గోపికల మనసులను ద్రవీకరింప చేసేవాడు– అని చెప్పవచ్చు.

(వరిల్ కూడిడు కూడలే!) గోపికలు దుఃఖాన్ని తీర్చినట్లుగానే, నా బాధను కూడా తీర్చి కలిసేవాడైతే, కూడిక దైవమా! నీవు కూడాలి –అని అంటున్నారు.

★★★★★

ఊడల్ కూడ లుణర్తల్ పుణర్తలై
నీడు నిన్ఱ నిఱై పుకழ்ాయ్చ్చియర్
కూడలై క్కుழలాళ్కోతై మున్ కూఱియ
పాడల్ పత్తుమ్ వల్లార్క్కిల్లై పావమే. 11

నాలాన్దిరుమొழి ముఱ్ఱిఱ్ఱు.

ఊడల్ కూడల్ = ప్రణయరోషాన్ని కల్గి ఉండడం, ఉణర్ తల్ = లోపాలను తెలియజేయడం, పుణర్తల్ = సంశ్లేషించడం- అనే ఇటువంటి కార్యాలలో, మున్ = ఆది కాలంగా, నీడు నిన్ఱ = నిలకడగా పొందికగా ఉండి, నిఱై పుకழ் ఆయ్చ్చియర్ కూడలై = పూర్ణమైన కీర్తిని కల గోపికలు గీచిన "కూడల్"ను గూర్చి, కుழల్ కోతై = అందమైన కేశపాశాన్ని కల గోదాదేవి, కూఱియ = అనుగ్రహించిన, పాడల్ పత్తుమ్ = పది పాటలను, వల్లార్క్కు = అభ్యసించగల్గినవారికి, పావమ్ ఇల్లై = భగవానుని విశ్లేషించి దుఃఖించేటట్లుండే పాపం ఉండదు.

వ్యా :- పతినోరావ్బాట్టు. (ఊడల్ కూడల్ ఉణర్తల్ పుణర్తలై) ఊడలోడే కూడుకై- ఊడల్ కూడల్. ఊడియిరుప్పార్కళితే పెణ్గళ్. ఇవన్ఱన్ కుఱైకళై అవర్కళ్ ఉణర్త్తుమ్బడియుమ్, అవన్ పిన్బు క్షామణమ్ పణ్ణి ప్పుణరుమ్ పడియుమ్. (నీడు నిన్ఱు నిఱైపుకழ்ాయ్చ్చియర్) ఇవనోడే ఊడువతు, కూడుతాయ్ ఇతువే యాత్రైయాన పుకழైయుడైయ తిరువాయ్ప్పాడియిల్ పెణ్గళ్ ఇత్తనైవరుడైయ పాశురత్తైయుమ్. "నిఱై పుకழ்ాయ్చ్చియర్" ఎన్గిఱతుక్కు- ఎమ్బార్, "ఇవర్కళుక్కు నిఱై పుకழావతు- కృష్ణనై ఇన్నాళ్ నాలు పట్టిని కొణ్డాళ్, ఇన్నాళ్ పత్తు ప్పట్టిని కొణ్డాళ్- ఎన్నుమ్ పుకழ் కాణ్!" ఎన్ఱు అరుళిచ్చెయ్వర్. (కుழలిత్యాది), ఇవళ్ మయిర్ముడియాలే అవనై క్కూడలిழைప్పిక్క వల్లవళ్. (పావమ్-ఇల్లై) ఇవళైప్పోలే ఇప్పడి పడవేణ్డా, శొన్న ఇత్తై అభ్యసిక్కవల్లార్క్కు క్కూడలిழைక్కవేణ్డా.

నాలాన్దిరుమొழి వ్యాఖ్యానమ్ ముఱ్ఱిఱ్ఱు.

అరు :- పతినోరావ్బాట్టు. (ఊడలిత్యాది) ఊడలోడే కూడుకై- ఊడియిరుక్కై; ఇత్తై అరుళిచ్చెయ్కిఱార్ (ఊడియిరుప్పారిత్యాది). ఉణర్త్తుకై- ఎజ్గళై యొழியు ప్పూముడిత్తా యెన్ఱై. క్షామణమ్ పణ్ణుకై- ఉజ్గళుక్కాక చ్చెయ్తే నెన్ఱై. "కూడలై"- కూడలిழைక్కైయై చ్చొన్న పాశురత్తై.

అరుమ్బుదమ్ ముఱ్ఱిఱ్ఱు

పదకొండవ పాశురం –

అవతారిక – ఈ దశకాన్ని అభ్యసించినవారికి కలిగే ప్రయోజనాన్ని పలికి దశకాన్ని ముగిస్తున్నది.

వ్యాఖ్యానమ్ – (ఊడల్ కూడల్) ఊడల్ అనే ప్రణయ రోషంతో కూడి ఉండడం,

(ఉణర్ తల్) "మమ్ములను విడచిపెట్టి బాధ పెట్టావు" అని అతని దోషాన్ని చెప్పడం. "ఉణర్ త్తల్" అనే పదం "ఉణర్ దల్" అని అయినది.

(పుణర్ దల్) " నీ ప్రేమను పెంచడం కోసమే మిమ్ములను విశ్లేషించాను అని సమాధానం చెప్పి, మన్నించమని వేడి, అతడు వీరిని సంశ్లేషించడం.

మొదటి రెండు గోపికలకు సంబంధించినవి, మూడవది కృష్ణునకు సంబంధించినది.

(మున్ నీడు నిన్ఱ నిఱై పుగళ్ ఆయ్ చ్చియర్ కూడలై) ఈ విధంగా గోపికలతో ప్రణయరోషాన్ని పొందడం సంశ్లేషించడం అని ఇదే జీవనయాత్రగా ఉండడం– అనే కీర్తిని కలిగిన రేపల్లెలో ఉండే గోపికల కూడికదైవాన్ని ప్రార్థించడాన్ని తెలియజేసే పాశురాలను. ఈ గోపికలకు కల నిండయిన కీర్తి ఏమంటే, "శ్రీకృష్ణునునకు ముఖం చూపించకుండా ఒక గోపిక అతనిని ఉపవాసం చేసేటట్లు చేసింది, ఇంకొక గోపిక పది దినాలు అతడు ఉపవాసం ఉండేటట్లు చేసింది "–అనే కీర్తి అని ఎంబార్ అనుగ్రహించేవారట.

(కుళ్లళక్కోదై మున్ కూఱియ) ఈ గోదాదేవి తన కేశపాశంతో అతనిని కూడికదైవాన్ని ప్రార్థించేటట్లు చేయగలిగినదై ఉండగా, ఆ విధంగా కాకుండా, అతనిని గూర్చి కూడిక దైవాన్ని ప్రార్థిస్తూ పాడిన,

(పాడల్ పత్తుమ్ వల్లార్క్కు ఇల్లై పావమే) ఈ పది పాశురాలను అభ్యసించగలిగినవారికి ఈ గోదాదేవి వలె కూడిక దైవాన్ని ప్రార్థించి బాధపడవలసిన అక్కరలేదు. ఈ దశకాన్ని అభ్యసించడం వల్లనే ఈ గోదాదేవి పొందిన కృష్ణ సంశ్లేషం అనే ఫలాన్ని పొందగలరు.

నాలుగవ దశకం వ్యాఖ్యానం అనువాదం పూర్తి అయినది.

ఐందామ్ తిరుమొళి – మన్ను పెరుమ్ పుగళ్

(గడచిన దశకంలో "నీ కూడిడు కూడలే! నీ కూడిడు కూడలే" అని అంటూ పలు మార్లు పల్కినా, "కూడగలను'' అని కాని, 'కూడను' అని కాని ఏవిధమైన బదులును ఆ కూడికదైవం పల్కలేదు. ఎందుకంటే అది అచేతనంకదా !, ఈ సంగతిని గమనించిన ఆణ్డాళ్ (గోపికలు) తరువాత, తన సమీపంలో ఉండే ఒక కోయిలను చూచింది, శ్రీకృష్ణుడు, తాను కలిసిఉండే సమయంలో ఆ కోయిల తమ దగ్గరగా ఉండి, తీయని మాటలను చెప్పిన అలవాటువల్ల "ఓ కోయిలా ! నన్ను, స్వామిని నీవు కలుపలేవా ? ఏ విధంగా అయినా అతడు నా దగ్గరకు వచ్చేటట్లుగా నీవు కూయాలి సుమా !'' అని పలు మార్లు అంటూ, ఆ కోకిల కాళ్ళపై పడి ప్రార్థించడం -ఇందులోని ప్రమేయం.)

అవ :- "నీ కూడిడు కూడలే" ఎన్ఱ విడత్తిల్ కూడేనెన్నుతల్, కూడువన్" ఎన్ఱారు మఱుమాఱ్ఱమ్ శొల్ల క్కేట్టిలళ్. మున్బు తానుమ్ అవను మాయిరున్దపోతు, వార్తై కేట్టాల్ ప్రతివచనమ్ పణ్ణిప్పోన్ద వాసనైయాలుమ్, చైతన్యత్తిలుఱైప్పాలుమాక "కుయిల్ పొరున్ద విడవఱ్ఱు" ఎన్ఱు పార్త్తు, "ఎన్నైయుమ్ అవనైయుమ్ నీ శేరవిడవల్లైయే !" ఎన్ఱు కుయిలిన్ కాలిలే విழுకిఱాళ్. శొన్న వార్తైక్కు ప్రతివచనమ్ పణ్ణు మెన్ను మితువే యాయ్త్తు, అతిన్బక్కలిల్ పఱ్ఱాశాక నినైక్కిఱతు. రావణనై ప్పార్త్తు "నీ ఎన్నైయుమ్ అవనైయుమ్ శేర్క్కవల్లైయే" ఎన్నుమవర్కళ్, ఇత్తై ప్పెఱ్ఱాల్ విడార్కళిఱే. "మిత్ర మౌపయికం కర్తుం రామస్థానం పరీప్సతా, వధఞ్చానిచ్ఛతా" ఘోరం త్వయాஉసౌ పురుషర్షభః" (రామా.సుంద-21-19). "విదితః" (రామా.సుంద-21-20).

అవతారికై ముఱ్ఱిఱ్ఱు

అరు :- మన్ను పెరుమ్బుకழ் ప్రవేశే. "అతిశక్త్యా పతత్రిషు" ఎన్ఱత్తై ప్పఱ్ఱ (చైతన్యత్తిలుఱైప్పాలుమ్) ఎన్ఱతు. ఆనాలుమ్ తిర్యక్కై క్కుఱిత్తు, "ఎన్ కార్యమ్ శెయ్" ఎన్నక్కూడుమో? ఎన్న; అరుళిచ్చెయ్కిఱార్ (రావణనై యిత్యాది) "పెరుమాళోడే తోழமై కొళ్" ఎన్ఱపోతే తన్నైచ్చేర్క్క చ్చొన్నతుమ్ అర్థాత్సిద్ధ మెన్ఱు కణ్డుకొళ్వతు. "మిత్ర మాపయికమ్" ప్రాప్త మెన్ఱు క్రియై.

అరుమ్బదమ్ ముఱ్ఱిఱ్ఱు

ఐందామ్ తిరుమొళ్ళి – మన్ను పెరుమ్ పుగళ్ళ్

శ్రీకృష్ణ భగవానుని రాకను తెలియజేయమని గోదాదేవి ఈ దశకంలో కోకిలలను ప్రార్థిస్తున్నది. గోదాదేవి తన ఉద్యానవనాలలో చిలుకలు, గోరువంకలు మొదలైన పక్షులను పోషిస్తూ, వాటికి భగవద్గుణాలను నేర్పుతున్నది. ఆ పక్షులలో చాలా మధురంగా కూయగలిగిన ఒక కోకిలను చూచి, " ఓ కోకిలా! శ్రీవేంకటేశ్వరుడు, శ్రీరామచంద్ర మూర్తి, గరుడధ్వజుడు, లోకాలను ఆక్రమించిన శ్రీచరణాలను కలవాడు, శ్రీవిల్లి పుత్తూరు నగరానికి నాయకుడు, శంఖచక్రగదాపాణి, క్షీరసాగరంలో పరుండి ఉండేవాడు, శ్రీశార్ ఙ్గం అనే ధనుస్సును ధరించినవాడు. నారాయణుడైన నా స్వామి తొందరగా నా దగ్గరకు వచ్చేటట్లు మధురంగా నీవు కూస్తే, నీ విషయంలో నేను చాలా కృతజ్ఞతను కలిగి ఉంటాను. నీవు ఆ విధంగా చేయకపోతే నిన్ను ఇప్పుడే ఉద్యానవనం నుండి తరిమి వేస్తాను. ఓ కోకిలా! నీ మధురమైన ధ్వనులతో నా ప్రియుడైన శ్రీకృష్ణుడు ఇక్కడకు వచ్చినప్పుడు, నేను అతనితో జరిపే ఆలోకనం నీకు పరమ ప్రయోజనంగా ఉంటాయి. నీవు గొప్ప ధర్మాన్ని చేసినదానివి కాగలవుసుమా! " అని అంటూ చాలా అందంగా కోకిలను ఉద్దేశించి గోదాదేవి సంభాషించడం ఈ దశకంలోని ప్రమేయ సారాంశం.

ఇక్కడ ఒక సందేహం కలుగవచ్చు. పక్షులకు మన భాషను అర్థం చేసుకునే శక్తి గాని, తిరిగి సమాధానం చెప్పే సామర్థ్యం గాని లేనప్పుడు, అటువంటి పక్షులలో ఒక పక్షి అయిన కోకిలను చూచి గోదాదేవి ఈ విధంగా పలకడం ఏ విధంగా సమంజసం? గొప్ప వివేకాన్ని కలిగిన గోదాదేవి కోకిల కూసిన

మధుర ధ్వనులను విని, భగవంతుడు తన వద్దకు వస్తాడని ఏ విధంగా భావించింది? అనేది ఆ సందేహం. ఈ విధంగా భావించనక్కరలేదు. ఎందుకంటే,

"ఉభాభ్యామేవ పక్షాభ్యాం ఆకాశే పక్షిణాం గతిః,

తథైవ జ్ఞాన కర్మభ్యాం ప్రాప్యతే పురుషోత్తమః

"(పక్షులు తమ రెండు రెక్కలతో ఆకాశంలో ఎగురగలిగేటట్లు, జ్ఞానులనే పక్షులు కూడా జ్ఞాన కర్మలనే రెండు రెక్కల ద్వారా పురుషోత్తమ ప్రాప్తిని పొందుతున్నారు)" అనే మహర్షి సూక్తి ఒకటి ఉన్నది కదా. ఆ విధంగా జ్ఞానం, అనుష్ఠానం అనే రెండిటిని చక్కగా కలిగిన ఆచార్యులు మనలను భగవంతుని సన్నిధి దగ్గరకు చేర్చగల సమర్థులని ఆళ్వార్లు తమ ప్రబంధాల్లో మనకు ఉపదేశించారు. ఆళ్వారులు చేసిన దూతప్రేషణ రూపమైన దశకాలను వివరించేటప్పుడు మన పూర్వాచార్యులు కూడా ఈ అభిప్రాయాన్నే. వ్యక్తం చేశారు. నాయనార్ అనేవర్యులు ఆచార్య హృదయం అనే గ్రంథంలో దీనిని సప్రమాణంగా తెలియజేశారు. అందుచేత ఇక్కడ గోదాదేవి కోకిలను ప్రార్థించడం అంటే –ఆచార్యులను గాని, శిష్యులను గాని ప్రార్థించడం– అని భావించాలి.

"నీ కూడిడు కూడలే" (ఓ కూడిక దైవమా! భగవంతుడు నన్ను అనుగ్రహించేటట్లయితే నీవు కూడు) అని గడచిన దశకంలో భగవంతుని పొందడం అనే ప్రాప్యంలోని తొందరవల్ల అచేతనమైన కూడల్ యంత్రాన్ని గోదాదేవి శరణాగతి చేసినది. కానీ, అది జ్ఞానశూన్యం కనుక, "కూడుతాను" అని కానీ, "కూడను" అని కానీ, ఏ బదులు చెప్పలేదు. అందుచేత "అచేతనం కాలిలో పడడంలో ఏ ప్రయోజనం లేదు" అని భావించి, చైతన్యాన్ని కలిగిన కోకిలను శరణాగతి చేస్తున్నది, ఈ దశకంలో. దీనిని శరణాగతి చేస్తూ, ఏమి చేయమని చెప్పబోతున్నది? అని అంటే, స్వామితో కలిసి ఉండేటప్పుడు, మాటలను వింటే వాటికి బదులును చెప్పే అలవాటును కలిగినది, " అతిశక్యా పత్త్రిషు" (పక్షులలో

చాలా దూరం ఎగిరేది, జ్ఞానం మొదలైన శక్తులను కలిగినది) అనే విధంగా "జ్ఞానం అధికంగా కలిగినది కనుక, ఇది భగవంతునితో నన్ను చేరుస్తుంది" అని భావించి, కోకిల కాలిలో గోదాదేవి పడుతూ, " నీవైనా నన్ను స్వామితో చేర్చు"అని కోరుతున్నది. అడిగిన దానికి కోకిల తిరిగి సమాధానం చెప్పగలదు –అనేది మాత్రమే కూడల్ కంటే కోకిలకు కల ఆధిక్యం. దీనిని ఆధారంగా చేసికొని, గోదాదేవి ప్రార్థిస్తున్నది, ఈ దశకంలో.

"మిత్ర మౌపయికం కర్తుం శత్రు స్థానం పరీప్సతా,

వధం చానిచ్ఛతా ఘోరం త్వయాసౌ పురుషర్షభ! "

(రామాయణం– సుందరకాండ –21 –18)

(రావణా! నీవు బతకాలని అనుకుంటే, ఘోరమైన చావు తప్పించుకోవాలని అనుకుంటే, ఈ పురుషోత్తముడైన శ్రీరాముని స్నేహితునిగా చేసుకోవడం తగినది) అని,

"విదితః స హి ధర్మజ్ఞః శరణాగత వత్సలః,

తేన మైత్రీ భవతు తే యది జీవితు మిచ్ఛసి"

(రామాయణం –సుందరకాండ– 21 –20)

(రావణా! శ్రీరాముడు ధర్మాన్ని తెలిసినవాడై, తనను శరణు పొందినవారి విషయంలో వాత్సల్యాన్ని కలవాడుగా ప్రసిద్ధుడు. నీవు ప్రాణాలతో జీవించాలి– అని అనుకుంటే, అతనితో నీకు స్నేహం కలగాలి) అనే విధంగా ప్రతికూలుడైన రావణునితో కూడా " నీవు రామునకు మిత్రుడవై, నన్ను అతనిని కలిపి, మంచిగా కాలక్షేపం చేయవచ్చు కదా! "అని పలికేవారు అటువంటి ప్రాతికూల్యం లేని కోకిలను ఈ విధంగా ప్రార్థించడంలో ఆశ్చర్యం లేదు కదా.

అవతారిక ఆంధ్రానువాదం పూర్తి అయినది

★★★★★

మన్ను పెరుమ్బుకழ் మాతవన్ మామణివణ్ణన్ మణిముడి మైన్దన్
తన్నై యుకన్దతు కారణమాక వెన్ శఙ్గిழక్కుమ్ వழక్కుణ్డో?
పున్నై కురుక్కత్తి నాழల్ శెరున్ది ప్పోతుమ్బినిల్ వాழுఙ్గుయిలే !
పన్ని యెప్పోతు మిరున్దు విరైన్దు ఎన్పవళవాయన్ వర క్కూవాయ్. 1

పున్నై = పొన్నచెట్లు, కురుక్కత్తి = కురుక్కత్తి వృక్షాలు, నాழల్ = కోజ్జువృక్షాలు, శెరున్ది = శెరున్దివృక్షాలు (ఈ మొదలైన పలు వృక్షాలు నిండుగా ఉండే), పొతుమ్బినిల్= ఉద్యానవనాలలో, వాழுమ్ =నివసించే, కుయిలే = ఓ కోకిలా!, మన్ను పెరుమ్ పుకழ்= నిత్యంగా, అంతు లేని కీర్తిని కలవాడై, మాతవన్ = శ్రియఃపతియై, మా మణి వణ్ణన్= నీలమణివంటి వర్ణాన్ని కలవాడై, మణి ముడి =నవరత్నాలు పొదిగి నిర్మించిన కిరీటాన్ని కలవాడై, మైన్దన్ తన్నై = బలిమిని కలవాడైన స్వామిని, ఉకన్దతు కారణమ్ ఆక = ఆశపడడమే కారణంగా, ఎన్ శఙ్గు ఇழక్కుమ్ వழక్కు = నా చేతి గాజులు జారిపోయే రీతి లోని న్యాయం, ఉణ్డో = (ఎక్కడైనా) ఉంటుందా!, (చెప్పండి. ఇది చాలా అన్యాయంగా కన్పడుతున్నది), ఎన్ పవళమ్ వాయన్ = పగడంవంటి ఎఱ్ఱని అధరాన్ని కలవాడైన నా నాథుడు, వర = నా దగ్గరకు వచ్చి చేరేటట్లు, ఎప్పోతుమ్ = ఎల్లప్పుడు, (రాత్రి,పగలు), పన్ని ఇరున్దు = (అతని తిరునామాలను) అభ్యసిస్తూ ఉండి, విరైన్దు కూవాయ్ = శీఘ్రంగా కూయాలి.

వ్యా :- ముతల్పాట్టు. ఎల్లా ప్పదార్థఙ్గళైయుమ్ ముటైయిల్ నిఱుత్తక్కడవ అవన్, ముటై శెయ్యావిట్టాల్ పొరున్దవిడుకై ఉనక్కు భరమన్టో ! ఎన్గిఱాళ్.

(మన్ను పెరుమ్బుకழ் మాతవన్ మామణి వణ్ణన్ మణిముడి మైన్దన్తన్నై ఉకన్దతు కారణమాక) ఇత్తలైయిల్ కుఱైయుణ్డాయిழక్కిఱేనో? తన్పక్కల్ కుఱై యుణ్డాయిழక్కిఱేనో? (మన్ను) ధర్మియుణ్డాయ్, గుణఙ్గళ్ నడైయాడాత తొరుపోతుణ్డాయ్ నానిழక్కిఱేనో? (పెరుమ్బుకழ்) గుణఙ్గళుక్కు అవధి యుణ్డెన్నుమ్, అతు ఎన్బక్కలేటిప్పాయాతెన్నుమ్ నానిழక్కిఱేనో? (పుకழ்) అన్టిక్కే, హేయగుణఙ్గళుమ్ కలశి త్తాన్ నానిழక్కిఱేనో ? "స్వాభావికానవధికాతిశయా సఙ్ఖ్యేయకల్యాణగుణగణ" (శరణాగతి గద్య) ఎన్టాప్పోలే యిరుక్కిఱతాయ్త్తు. (మాతవన్) ఇప్పోతు ఇగ్గుణఙ్గళిన్టిక్కే యొழிక; అరుకే యిరున్దు "న కశ్చిన్నాపరాధ్యతి" (రామా.యుద్ధ-116-44) ఎన్టు శేర్ప్పారిల్లామై తాన్ ఇழక్కిఱేనో? "శ్రీవల్లభ" (శరణాగతి గద్య) ఎన్టాప్పోలే యిరుక్కిఱతు. (మాతవన్ మామణివణ్ణన్) తనక్కాక వడివు పడైత్తిరుప్పా నొరువనాయ్త్తా నిழక్కిఱేనో ? ఇழక్కలామ్ వడివాయ్త్తాన్ ఇழక్కిఱేనో ? "న తే రూపమ్" (జితంతే-

1-5) ఇత్యాది. (మణిముడి మైన్దన్) ఇత్తనైయు ముణ్డానాలుమ్ ఎన్నైప్పోలే పిఱర్ కై పార్త్తిరుప్పా నొరువనాయ్‌త్తా నిழுక్కిఱేనో? స్వతన్త్రనావతు- రక్షణత్తిలే దీక్షిత్తిరుప్పా నొరువనావతు. (మైన్దన్) రక్షణత్తై ఏఱిట్టుక్కొణ్డాలుమ్ ప్రయోజన మిల్లైయిఱే- అశక్తనాయిరుక్కుమాకిల్. "మైన్దు" ఎన్ఱు- వలియాయ్, వలియైయుడైయవ నెన్ఱపడి.

(తన్నై యుకన్దతు కారణమాక) అప్రాప్తవిషయత్తై ఆశైప్పట్టేనో ? ఇழுప్పేన్ నానో? తన్ తిరువడికళిలే శిలర్ తలై శాయ్‌త్తాల్ అనుభావ్యఙ్గళ్ పిన్నై అవర్‌కళ్ అనుభవిప్పార్‌కళో! తాననుభవిత్తల్, పరిహరిత్తల్ శెయ్యుమత్తనైయన్ఱో! "పార్థం సఞ్చాద్య మాధవః" (భార-ద్రోణ-29-18) (వழுక్కుణ్డే) ఎన్నార్త్తియై క్కణ్డు ఓరమ్ పణ్ణ చ్చొల్లుకిఱేనో ? మధ్యస్థబుద్ధియాలే పార్‌క్క చ్చొల్లుకిఱే నత్తనై. "న వాసుదేవభక్తానా మశుభం విద్యతే క్వచిత్" (సహస్రనామ-ఉత్తరపీఠికా) ఎన్ఱుమ్ "న మే భక్తః ప్రణశ్యతి" (గీత-9-31) ఎన్ఱుమ్ శొల్లక్కడవతిఱే. (కౌన్తేయ ప్రతిజానీహి) అర్జునా ! ఇవ్వర్థత్తిల్ నిన్ఱుమ్ నమ్మై విశ్వసిత్తు ప్రతిజ్ఞై పణ్ణు. (న మే భక్తి ప్రణశ్యతి) నమ్మై ప్పఱ్ఱినార్‌క్కు ఒరుకాలముమ్ అనర్థమ్ వారాతు కాణ్.

(పున్నై యిత్యాది) "ఎన్నుడైయ శోకత్తుక్కు అడియాన అగ్గుణప్పరప్పోపాతియుమ్ పోన్దిరున్దతీ, ఉన్ కళిప్పుక్కు అడియాన పడుక్కై వాయ్‌ప్పుమ్ ! నాన్ తరైక్కిడై క్కిడక్క నీ పడుక్కైయిలే పోరున్దువతే? ఎనక్కు "మెన్మలర్ప్పళ్ళి వెమ్బళ్ళి" (తిరువాయ్-9-9-4) యాయిరుక్క. నీ పడుత్త పడుక్కై ప్పరప్పిరున్దపడియే? "ఇత్తై విట్టు ఉనక్కు చ్చెయ్యవేణ్డుమత్తై చ్చొల్లలాకాతో" ఎన్న; (పన్ని-ఇరున్దిత్యాది) ఒరుకాల్ శొల్లివిడుకై యన్ఱిక్కే, ఇవన్ తిరువుళ్ళత్తిలే పడుమ్బడి పల కాలమ్ శొల్లి, ఒరుకాలన్ఱిక్కే పలకాలు మిరున్దు. అవై ఇడర్‌పట్ట మడువిన్ కరైయిలే అరై కులైయ తలై కులైయ వన్దు విழுన్దాప్పోలే విరైన్దు వన్దు, ఎన్నోడే కలన్దుపోకిఱ సమయత్తిల్ అణైత్తు స్మితమ్బణ్ణి వరు మళవుమ్ జీవిత్తిరుక్కుమ్బడి. విళై నీరడైత్తు ప్పోనపోదై చ్చెవ్వియోడుమ్, అధరత్తిల్ పழுప్పోడుమ్ వన్దు అణైక్కుమ్బడియాక క్కావ ప్పారాయ్ ఎన్గిరాళ్.

అరు :- ముతల్పాట్టు. "మణి ముడి మైన్దన్" ఎన్ఱత్తై ప్పఱ్ఱ అవతారికై అరుళిచ్చెయ్‌కిఱార్ (ఎల్లా పదార్థఙ్గళైయు మిత్యాది). "ఉకన్దతు" ఎన్ఱత్తై ప్పఱ్ఱ అరుళిచ్చెయ్‌కిఱార్ (ఇత్తలైయల్ కుఱై యిత్యాది). ఇత్తలైయిలెన్ఱతు- ఈశ్వరన్బక్కలిలే ఎన్ఱపడి. "ఉకన్దతు" ఎన్ఱిరుక్కైయాలే. తన్బక్కలిలే ఎన్ఱుమ్ శొల్లలామ్. పెరుమైక్కు మూన్ఱు తాత్పర్యమ్. నిస్సీమమాతల్, నిస్స్పృహమాతల్, శ్లాఘ్యతైయాతల్. ఇన్ద మూన్ఱు అర్థత్తైయుమ్ పఱ్ఱ అరుళిచ్చెయ్‌కిఱార్ (గుణఙ్గళుక్కిత్యాది వాక్యద్వయత్తాలే). గద్యమ్ (స్వాభావికేత్యాది). "మా" ఎన్ఱతుక్కు త్తాత్పర్య మరుళిచ్చెయ్‌కిఱార్ (ఇழுక్కలా మిత్యాది). "తనక్కాక" ఎన్ఱ

వాక్యత్తిల్ అర్థత్తుక్కు ప్రమాణమ్ (న తే రూపమిత్యాది). "మణిముడి" ఎన్దతుక్కు ఇరణ్డు తాత్పర్యమ్; అధిరాజ్య సూచకమాకైయాల్ వన్ద స్వాతన్త్ర్యమాతల్; రక్షణసూచకమాతల్. (నానో) - ఉకన్ద నానో? "కారణమాక' ఎన్దత్తై ప్ప్రள் అరుళిచ్చెయ్‌కిఱార్ (తన్ తిరువడికళిత్యాది). "మున్ను పెరుమ్బుకழ்" -నిత్యమాయ్, అపరిచ్ఛిన్నమాన పుకழ். "నాழల్" - ఫలినీ. పూఙ్గొడి. అతావతు- కొడిపువ్వుక్కళుక్కు ప్పేర్. "పొతుమ్బు" -పొన్దు. "పన్నల్"- శొల్లల్. 'పవళవాయన్' ఎన్దతుక్కు తన్నోట్టై క్కలముణ్డాక శివప్పాతల్, స్వాభావికమాన శివప్పాతల్. శెవ్వి -శివప్పు.

మొదటి పాశురం –

అవతారిక – "బలవంతులు బలహీనులను బాధించకుండా ఉండేటట్లు, ఆ యా వస్తువులను అవి ఉండవలసిన స్థితిలో నిలిపి రక్షించే స్వామి నన్ను రక్షించకపోతే, అతనితో నన్ను చేర్చి రక్షించడం నీకే బాధ్యత కదా" అని అంటున్నది. స్వాపదేశంలో కోకిలలు మొదలైన పక్షులు జీవుని భగవంతునితో చేర్చే ఆచార్యులను సూచిస్తాయి –అనే విషయాన్ని ఇక్కడ గమనించాలి.

వ్యాఖ్యానమ్ – (మన్ను పెరుమ్ పుగழ் మాదవన్ మామణివణ్ణన్ మణిముడి మైందన్ తన్నై ఉగందదు కారణమాగ ఎన్ శంగిழక్కుమ్ వழக్కుణ్డో?) భగవంతుని చూస్తే, కీర్తిని కలిగిన లక్ష్మీపతి గాను, నీలమణివంటి వర్ణాన్ని కలిగినవాడుగాను, సర్వలోక చక్రవర్తి అని వ్యక్తం అయ్యే కిరీటాన్ని అలంకరించుకున్నవాడుగాను, లోకాలను అన్నిటిని రక్షించగలిగిన బలాన్ని కలిగినవాడుగాను ఉన్నాడు. నాకు అతనిని పొందాలి అనే ఆశలో ఈ కొరత లేదు. ఈ విధంగా ఈ ఇద్దరిలోనూ ఏ లోటు లేకుండా ఉండేటప్పుడు, నేను భగవంతునకు దూరమై, శరీరం కృశించి, నా గాజులను నేను చేజార్చుకోవాలా? అని పాశురంలోని మొదటి భాగంలోని తాత్పర్యం.

(మన్ను) నిలకడగా ఉండే కళ్యాణ గుణాలను కలిగిన వాడు– అని అర్థం. ఇతని స్వరూపంలో గుణాలు వ్యక్తం కాని కాలం ఉంటే, అప్పుడు నేను

కోల్పోవడానికి అవకాశం ఉన్నది. ఇతడు నిలకడగా నిలచి ఉండే గుణాలను కలిగినవాడై ఉన్నందున నేను ఇతనిని కోల్పోయే అవకాశం లేదు– అని భావం.

(పెరుమ్ పుకళ్) అంతు లేనివై, లెక్కలేనివై, చాలా గొప్పవి అయిన కళ్యాణ గుణాలను కలవాడు– అని అర్థం. గుణాలకు లెక్క, ఒక్కొక్క గుణానికి అంతం ఉంటే, లేని కొన్ని గుణాల వలననో ఆ గుణాలు నా విషయంలో నా వరకు ప్రవహించే అవధిలో లేకపోవడం అనే కారణం వల్లనో నేను స్వామిని పోగొట్టుకోవచ్చు. కానీ, ఆ విధంగా లేదు.

(పుకళ్) పూర్తిగా కళ్యాణ గుణాలే నిండి ఉండేవాడు. తక్కువ గుణాలు కూడా కలిసి ఉంటే, వాటి వల్ల నేను పోగొట్టుకొని ఉండవచ్చు. ఆ విధంగా కాకుండా, అతని గుణాలు అన్నీ చాలా గొప్ప కళ్యాణ గుణాలై ఉన్నందున నేను పోగొట్టుకునే అవకాశం లేదు.

(మన్ను పెరుమ్ పుగళ్) ఇదికూడా "ఉయర్ వఱ ఉయర్ నలమ్ ఉడైయవన్" (సాటి మేటి లేని గొప్ప ఆనంద గుణాన్ని కలవాడు) (తిరువాయ్ మొళి–1–1–1) అనే ఆళ్వారుల శ్రీసూక్తిని అనుసరించియే. "స్వాభావికానవధికాతిశయాసంఖ్యేయకళ్యాణగుణగణః" (శరణాగతి గద్యమ్5) (సహజమైనవి అంతు లేని గొప్పతనాన్ని కలిగినవి అయిన లెక్కలేనన్ని మంగళ గుణాలను కలిగినవాడా!) అని శ్రీరామానుజులు కూడా అనుగ్రహించారు కదా.

(మాదవన్) నిరంకుశ స్వాతంత్ర్యంతో ఇప్పుడు ఈ గుణాలను లేనివాడుగా ఉన్నప్పటికీ కూడా, ఇతని స్వాతంత్ర్యాన్ని, నిగ్రహాన్ని మార్చి, నన్ను ఇతనితో చేర్చివారు లేకపోతే, నేను కోల్పోయి ఉండవచ్చు.

"పాపానాం వా శుభానాం వా వధార్హాణాం ప్లవంగమ!,
కార్యం కరుణ మార్యేణ న కశ్చిన్నాపరాధ్యతి"

(శ్రీరామాయణం– యుద్ధకాండ– 116–44)

(వానరా! పాపం చేసినవారైనా, పుణ్యం కలవారైనా, వధించదగినవారై ఉన్న గుణాన్ని కలిగినవారి విషయంలో కరుణను తప్పక చూపించాలి. అపరాధాన్ని చేయనివారు ఈ లోకంలో ఎవ్వరూ లేరు) అనే విధంగా నన్ను అతనితో చేర్చే లక్ష్మీదేవి స్వామి సమీపంలో ఉండేటప్పుడు, నేను కోల్పోవచ్చునా? మాదవన్ "అనే ఈ ప్రయోగాన్ని అనుసరించియే రామానుజులు "శ్రీవల్లభ!" అని ని శరణాగతి గద్యలో అనుగ్రహించారు

(మాదవన్ మామణి వణ్ణన్) లక్ష్మీదేవి అనుభవించే గొప్ప మణివర్ణాన్ని కలిగిన తిరుమేని కలిగినవాడు. ఇతని తిరుమేని తనకోసం పరిగ్రహించిన తిరుమేని అయినప్పుడు నేను కోల్పోవచ్చు. గొప్పతనాన్ని కలిగినది కాకపోయినది అయినప్పటికీ, కోల్పోవచ్చు. గొప్ప మణివంటి వర్ణాన్ని కలిగినది అయినందున చాలా గొప్పదై,

"న తే రూపం న చాకారో నాయుధాని న చాస్పదమ్,

తథాపి పురుషాకారో భక్తానాం త్వం ప్రకాశసే"

(జితంతే స్తోత్రం –1–5)

(నీ దివ్యాత్మ స్వరూపం నీకోసం కాదు. స్వతంత్రమైన ఆది ఆశ్రితుల కోసం పరతంత్రంగానూ అవుతున్నది. నీ దివ్య మంగళ విగ్రహంకూడా నీకోసం కాదు. దివ్యాయుధాలు నీకోసం లేవు. నీవు ఉండే నివాసమైన వైకుంఠం మొదలైనవి కూడా నీ కోసం కాదు. ఇవి అన్ని నీ భక్తులకోసమై ఉన్నాయి భక్తుల సొత్తు అయిన నీవు ఈ విధంగా ఆశ్రిత పరార్థమైన స్వరూపరూప గుణవిభూతులను కలిగినవాడవై ఉన్నప్పటికీ, పురుష సూక్తంలో చెప్పబడిన సర్వాధికుడవై ఉండే స్వభావాన్ని కలిగినవాడవై ప్రకాశిస్తున్నావు) అనే విధంగా భక్తుల కోసమే ఏర్పడిన రూపాన్ని కలిగినవాడై ఉండగా కోల్పోవచ్చునా?

(మణిముడి మైందన్) సర్వలోక చక్రవర్తి అనేది వ్యక్తం అయ్యేటట్లుగా నవరత్నఖచితమైన కిరీటాన్ని ధరించిన యువకుడు, శక్తిశాలి. పూర్వం తెలిపిన

గొప్పతనాలు అన్ని ఉన్నప్పటికీ, నావలె ఒకనికి పరతంతుడై, అతడు ఒకని కోసం ఎదురు చూచేవాడైతే, నేను కోల్పోవచ్చును. ఆ విధంగా అతడు ఎవరికి పరతంత్రుడై ఉండకుండా, స్వతంత్రుడై అందరినీ రక్షించే వ్రతాన్ని చేపట్టినవాడై ఉన్నందున నేను కోల్పోయే అవకాశం లేదు.

(మైందన్) బలాన్ని కలిగినవాడు– అని అర్థం. అందరిని రక్షించడం కోసం వ్రతాన్ని కలిగినవాడై ఉన్నప్పటికీ శక్తి లేనివాడై ఉంటే, రక్షించ లేకుండా ఉండవచ్చు. "మైందు" అనబడే బలాన్ని కలిగినవాడు కనుక, ఆ విధంగా రక్షించలేకపోవడానికి అవకాశం లేదు.

(తన్నై ఉకందదు కారణమాక) తగని విషయాన్ని ఆశపడి ఉంటే కోల్పోవచ్చు. ప్రాప్త విషయమైన భగవంతుని ఆశపడి కోల్పోవచ్చునా? నన్ను పొంది అనుభవించేవాడు తానై ఉండగా, నేను కోల్పోయే అవకాశం ఉన్నదా? నిజానికి కోల్పోయేవాడు అతడే కదా. తన చరణాలలో కొందరు గతి లేనివారై ఆశ్రయిస్తే, వారు ముందు చేసిన పూర్వపాలను అనుభవించవలసి ఉన్నదా?. "సర్వపాపేభ్యో మోక్షయిష్యామి" (భగవద్గీత– 18 –66) (అన్ని పాపాల నుండి విముక్తిని కలిగిస్తాను) అని చెప్పినట్లుగా ఆ పాపాలను పోగొట్టడం,

"విసృష్టం భగదత్తేన తదస్త్రం సర్వఘాతుకమ్,
ఉరసా ధారయామాస ప్రార్థం సంఛాద్య మాధవః"

(భారతం– ద్రోణపర్వం– 29 –18)

(భగదత్తుని చేత ప్రయోగింపబడినది, అందరిని వధించగలిగినది అయిన ఆ అస్త్రాన్ని అర్జునుని ఆవరించి, మాధవుడైన శ్రీకృష్ణుడు తన వక్షస్సులో ధరించాడు) అని చెప్పిన విధంగా, అర్జునుని లక్ష్యం చేసుకుని ప్రయోగించిన ఆయుధాన్ని శ్రీకృష్ణుడు తన వక్షస్సులో ధరించి, అతనిని రక్షించినట్లుగా, వాటిని (కర్మలను) తాను అనుభవించడం చేయవద్దా?

(ఎన్ శంగిழக్కుమ్ వழக్కుణ్డే?) ఈ విధంగా అన్నీ ఉండేటప్పుడు, నేను నా గాజులను కోల్పోవడం న్యాయమేనా? నా బాధపడదగిన స్థితిని చూచి పక్షపాతంగా ప్రవర్తించమని చెప్పలేదు. మధ్యస్థంగా నిలచి, విచారించి చూచి, న్యాయంగానే ప్రవర్తించమని చెబుతున్నాను.

"న వాసుదేవ భక్తానా మశుభం విద్యతే క్వచిత్" (సహస్రనామాధ్యాయం)

(వాసు దేవుని భక్తులకు ఎక్కడా కూడా అమంగళాలు కలుగవు) అని మధ్యస్థులు,

"క్షిప్రం భవతి ధర్మాత్మా శశ్వచ్ఛాంతిం నిగచ్ఛతి,
కౌన్తేయ! ప్రతిజానీతి న మే భక్తః ప్రణశ్యతి" (భగవద్గీత –9–31)

(నన్ను పొందినవాడు శీఘ్రంగా ధర్మాత్ముడు అవుతున్నాడు. శాంతి అయిన మోక్షాన్ని పొందుతున్నాడు. అర్జునా! నా భక్తుడు నశించబోడు అని నీవు ప్రతిజ్ఞ చేయి) అని తన వ్రతం అసత్యం అయినప్పటికీ, తన భక్తుని వచనం అసత్యం కాదు కనుక, భగవంతుడు తానే అర్జునుని ఉద్దేశించి ప్రతిజ్ఞను చేయమని చెప్పి, భగవంతుని భక్తులకు ఏనాడు హాని కలుగదు– అని నిశ్చయించిన విషయం కదా, ఇది.

(పున్నై కురుక్కత్తిఞ్ఞాழల్ శెరుంది పొదుంబినిల్ వాழుమ్ కుయిలే!) పొన్న, కురుక్కత్తి, కొంగు, శెరుంది మొదలైన పలు వృక్షాలు నిండిన తోటలలోని వృక్షాల గూళ్ళలో ఉండే కోకిలలారా! అని అర్థం. కోకిల అనేది ఆ యా కాలాలకు తగిన రీతిలో, ఒక్కొక్క చెట్టు గూటిలో సుఖంగా నివసిస్తుంది. అని, భగవంతుని "మన్ను పెరుమ్ పుకழ்" అని కీర్తింపబడే నిత్యమై, వ్యాపించి ఉండే గుణాలు నా ఆర్తికి కారణం అయినట్లుగానే, ఈ విధంగా విరిసి విస్తరించి ఏర్పడి ఉండే నీ పడుక అందం నీ ఆనందానికి కారణమై ఉన్నది– అనే అర్థం ఇక్కడ చెప్పబడుతున్నది.

"నేను భగవంతుని విశ్లేషించిన దశలో ఉండి బాధపడేటపుడు, నీవు చక్కగా ఉండే పడుకలో పొందికగా ఆనందిస్తున్నావా? " మెన్ మలర్ పళ్ళి వెంబళ్ళియాలో!" (తిరువాయ్ మొழி– 9– –9 –4) (మెత్తని పూల పడుక

నాకు అగ్నిశయ్యవలె ఉన్నది, అయ్యో!) అనే విధంగా నాకు పూల పడుక చాలా బాధాకరంగా ఉండగా, నీవు మాత్రం పూలతోటలో, అందమైన గూటిలో సుఖంగా నిద్ర పోతున్నావా? అని హార్ద భావం.

"ఈ విధంగా నీ స్థితిని, నా స్థితిని గూర్చి చెప్పడాన్ని విడచిపెట్టు. నీకు నేను ఏమి చేయాలి? అనే విషయాన్ని చెప్పు" అని కోకిల భావంగా భావించి, ఇకపై పలుకుతున్నది.

(పన్ని ఎప్పోదు మిరుందు విరైందు క్క్వాయ్) నాకు దూతగా వెళ్లే నీవు ఒకసారి చెప్పడం చాలదు. అనేక పర్యాయాలు స్వామి ముందు నిలచి చెప్పి, అతడు నా దగ్గరకు వచ్చేటట్లు నీవు మాటను చెప్పాలి.

(విరైందు వర క్క్వాయ్)

"అతంత్రితచమూపతిప్రహితహస్త మస్వీకృత
ప్రణీత మణిపాదుకం కిమితి చాకులాంతఃపురమ్,
అవాహన పరిష్క్రియం పతగరాజ మారోహతః
కరిప్రవర బృంహితే భగవతః స్వరాయై నమః"

(శ్రీరంగరాజస్తవం –ఉత్తర శతకం– 57)

(గజేంద్రుడు చేసిన ఆక్రందన చెవి పడగానే, విష్వక్సేనుడు ఇచ్చిన కైదండను గమనించకుండా, తీసుకుని రాబడిన రత్నపాదుకలను ధరించకుండా, ఇదేమి తొందర! ఇదేమి తొందర! అని దివ్యపత్నులు తికమక పడుతూ ఉండగా, వాహనాలంకారాలు ఏమీ లేకుండా గరుడునిపై ఆరోహించే భగవంతుని త్వరకు నమస్కారం) అని చెప్పిన విధంగా గజేంద్రుడు బాధను పొందిన సరస్సు తీరంలోకి మహా వేగంగా పరిగెత్తుకుని వచ్చినట్లుగా, నా దగ్గరకు వచ్చేటట్లు నీవు చెప్పాలి.

(ఎన్ పవళవణ్ణన్ వర క్క్వాయ్) నాతో కలసి తరువాత విశ్లేషించిన కాలంలో నన్ను ఆలింగనం చేసుకొని, నేను తిరిగి వచ్చేవరకు దీనిని భావిస్తూ, నేను ప్రాణాలను ధరించి ఉండేటట్లుగా, ఎండిన పంటకు నీరు ప్రవహింప చేసేవారి వలె చిరునవ్వును నవ్వి, వెళ్లేటప్పుడు ఆ స్వామి ముఖంలో నూతనంగా ఏర్పడిన శోభ, తిరువదనానికి సహజంగా ఉండే శోభ, రెండు కలసిన ఆ పగడపువంటి పెదవిని కలవాడు వచ్చి నన్ను ఆలింగనం చేసుకునేటట్లుగా నీవు కూయాలి– అని అంటున్నది.

★★★★★

వెళ్ళైవిళి శెజ్గిడజ్జైయిఱ్కొ్ణ్డ విమల నెనక్కు్రు క్కాట్టాన్
ఉళ్ళమ్బుకున్దు ఎన్నై నైవిత్తు నాళు ముయిర్ పెయ్తు కూత్తాట్టు క్కాణుమ్
కళ్ళవిழ் శెణ్బకప్పూమలర్కోతి క్కళిత్తిశై పాడుజ్గుయిలే !
మెళ్ళ విరున్దు మిழ்ழ்ற்றி మిழ்ழ்ற்றாతు ఎన్ వేజ్గడవన్ వర క్కూవాయ్. 2

కళ్ అవిழ் = తేనె స్రవించే, శెణ్బకమ్ పూ = సంపెంగ పూవులో, మలర్ కోతి = అసారం అయిన అంశాన్ని తీసి వేసి, సారమైన అంశాన్ని అనుభవించి, కళిత్తు = అందువల్ల ఆనందాన్ని పొంది, ఇశై పాడుమ్ కుయిలే = ఆ ఆనందానికి వ్యక్తీకరణ రూపంగా (పరీవాహరూపంగా) రాగాలను ఆలపిస్తున్న ఓ కోయిలా !, వెళ్ళై విళి శజ్గు ఇడమ్ కైయిల్ కొణ్డ = శుద్ధ స్వభావాన్ని కల్గినదై, కైంకర్యరుచిని కలవారిని తన ధ్వనితో ఆహ్వానించే శ్రీపాంచజన్యాన్ని ఎడమ చేతిలో గ్రహించిన, విమలన్ = పవిత్రుడైన పరమపురుషుడు, ఉరు = తన దివ్యమంగళవిగ్రహాన్ని, ఎనక్కు కాట్టాన్ = నాకు సాక్షాత్కరింపజేయకుండా ఉన్నాడు (అంతే కాదు), ఉళ్ళమ్ = నా హృదయంలోకి, వన్దు = వచ్చి ప్రవేశించి, ఎన్నై నైవిత్తు = నన్ను బాధపడేటట్లు చేసి, అపుడు నేను ముగిసిపోయే సమయంలో, ఇంకా నన్ను హింసించడం కోసంగా నన్ను చావనివ్వకుండా చేసి, నాళుమ్ ఉయిర్ పెయ్తు = ప్రతిదినం ప్రాణాలను ధరించేటట్లు చేసి, కూత్తాట్టు కాణుమ్ = నన్ను తల్లడిల్లేటట్లు చేసి, దానిని వేడుకగా చూస్తున్నాడు (నీవు చేయవలసినది ఏమంటే), ఇరున్దు = నాదగ్గర ఉండి, మెళ్ళ మిழ்ழ்ற்றி మిழ்ழ்ற்றாతు = నీ తీయని మాటలను పల్కి, విలాసచేష్టితాలను చేయకుండా, ఎన్ వేజ్గడవన్ వర = నా కోసం వేంకటాద్రిపైకి వచ్చి వేంచేసి ఉండే స్వామి ఇక్కడకు వచ్చేటట్లు, కూవాయ్ = కూయాలి.

అవ :- ఇరణ్డామ్బాట్టు. కీழ் నిన్ఱ నిలైయై అటివిక్కవేణు మిఱే! మేల్ అతుక్కు ప్పరిహారమ్ పణ్ణుమ్బోతు. ఇతుకాణ్ ఎన్ నిలై యిరుక్కిఱపడి- ఎన్గిఱాళ్.

వ్యా :- (వెళ్ళై విழி శజ్గు) శ్యామమాన తిరుమేనిక్కు ప్పరభాగమాన వెణ్మైయుడైత్తాయ్, పిఱ్పాడరై "అడిమై శెయ్య వారుజ్గోళ్" ఎన్ను అழைప్పారైప్పోలే యిరుక్కిఱ ధ్వనియై యుడైత్తాన శ్రీపాఞ్చజన్యత్తై. (ఇడజ్జైయిఱ్కొణ్డ) ఇడక్కైయిలే ధరిత్త. వలక్కైయిలే యాకిల్; "వలక్కై యాழி యిడక్కై చ్చజ్గమ్" (తిరువాయ్-6-4-9) ఎన్బర్. ఇల్లైయాకిల్ "ఇడజ్జై వలమ్బురి నిన్ఱార్ప్ప" (ఇరణ్డామ్.తిరు-71) ఎన్గిఱాళ్. ఏతేనుమాక ఇరున్దపడి ఆదరిక్కుమవర్కళే. రాజపుత్రన్ కైయిల్ అఱుకాழிక్కు త్తోற்றிరుప్పారైప్పోలే, కైయుమ్ శ్రీపాఞ్చజన్యముమాన అழகుకుక్కుప్పోలే కాణుమ్ ఇవళ్ తోற்றிరుప్పతు. (విమలన్) విగ్రహజ్గళుమ్, దివ్యాయుధజ్గళుమ్ పిఱర్క్కాక క్కణ్డతెన్ఱు

ఇరుక్కుమవన్. "న చాకారో నాయుధాని- భక్తానామ్" (జితంతే-1-5) ఎన్గిఱే ఇరుప్పతు. "పిఱర్క్కాక నమ్ వడివు కణ్డతు" ఎన్రిరుక్కుమవన్.

(ఎనక్కు) ఆశైయిన్ ఎల్లైయిలే నిఱ్కుం ఎనక్కు. (ఉరుక్కాట్టాన్) ఎనక్కు క్కాట్టాతే యారుక్కు క్కాట్ట ఇరుక్కిఱాన్? మీనుక్కు త్తణ్ణీర్ వార్ప్పారైప్పోలే, నిత్యసూరికళుక్కు క్కాట్ట ఇరుక్కిఱానో; వడివిన్ వాశి యఱియాత సంసారికళుక్కు క్కాట్ట ఇరుక్కిఱానో? (కాశి నాళియిల్ తికழుమ్ వణ్ణజ్గాట్టీర్) (పెరి.తిరు.4-9-4) పోన్ఱ్పలే తికழానిన్షుళ్ళ వడివై ఎనక్కు క్కాట్టుకిఱీలీర్. (ఎమ్బెరుమాన్ వాశి వల్లీర్) ఉమ్ముడైయ వడివిన్ వీఱుమ్, పెఱుకిఱ ఎజ్గళుడైయ శిఱుమైయుమ్ నేరాక క్కణక్కిడవల్లీర్. (ఇన్దళూరీర్ వాழ్న్దే పోమ్ నీరే) వాశి యఱియాతే- తరమిడాతే, తరవన్ద విడత్తే వాశి ప్పార్త్తిరాకిల్ ఉమ్ముడైయ ఉడమ్బై నీరే కట్టిక్కొణ్డు కిడన్దు వాழ్న్దుపోమ్. (ఉరు క్కాట్టాన్) విడాయ్త్తార్క్కు త్తణ్ణీర్ వారాతారైప్పోలే.

(ఉళ్ళమ్ పుకున్దు) వడివై మఱన్దు పిழైక్కవు మొట్టుకిఱిలన్. ఎన్ హృదయత్తిలే వన్దు పుకున్దు. (ఎన్నై నైవిత్తు) హృదయత్తిలే పుకున్దాల్ నైనోడే తలైక్కట్టియల్లతు నిల్లాతితే. "నినై తొఱుమ్" (తిరువాయ్-9-6-2) ఎన్నుమ్; "నినైన్దు నైన్దు" (తిరువాయ్-1-5-2) ఎన్నుమ్ శొల్లుకిఱపడియే. (నాళు ముయిర్ ప్పెయ్తు కూత్తాట్టు క్కాణుమ్) నెఞ్జిలే పుకున్దు మఱక్కవొణ్ణాతపడి పణ్ణుమ్ సన్నిహితరైప్పోలే, ప్రకాశిత్తవాతే అణైక్క క్కై నీట్టి, కైక్కుళ్ అకప్పడామైయాలే నోవు పట్టు, పిన్నైయుమ్ ముడిన్దు పిழைక్కవుమ్ పెఱాతే క్షణికపదార్థమ్బోలే ముడిన్దతు జీవిప్పతాయ్ క్కొణ్డు ఉరువ నోవుప్పట్టు చ్చెల్లానిఱ్కు మాయ్త్తు. ఇప్పడి తుడిక్క విట్టు. ఇతుతానే పోతుపోక్కా యిరానిన్తాన్. (కళ్ళవిழిత్యాది) నాన్ ఇప్పడి నోవుపడానిఱ్క, ఉన్నవస్థై యిరున్ద పడియెన్! మధు విరియానిన్షుళ్ళ శెణ్బక ప్పూవిల్ బుజీషమాన అంశత్తై క్కழித్తు మలరై క్కోతి నాన్ పూక్కాణ వెరువ, నీ కళిత్తు అన్ద హర్షమ్ వழిన్దాప్పోలేయిరుక్క ఇశై పాడుకిఱ కుయిలే! (మెళ్ళ) అరుకే యిరున్దు నిరమ్బా మెన్ శొఱ్కళై చ్చొల్లి, విలాసచేష్టితజ్గళై ప్పణ్ణాతే. (ఎన్ వేఙ్గడవన్ వర క్కూవాయ్) శ్రీమిథిలైయిల్ పుఱచ్చోలైయిలే పిరాట్టియై క్కైప్పిడిక్కైక్కాక వన్దువిట్టు క్కొణ్డిరున్దాఱ్పోలే, ఎనక్కాక త్తిరుమలైయిలే యిరున్దాన్. నాలడియుమ్ వరుమ్బడియాక నీ కూవ వల్లైయే! "పరమపదత్తై విట్టు త్తిరుమలైయిలే వన్దు నిఱ్కిఱ నిలై, తన్నుడైయ స్వయంవరత్తుక్కాక" ఎన్రిరుక్కిఱాళ్.

అరు :- ఇరణ్డామ్బాట్టు. (వెళ్ళై ఇత్యాది). ఇరక్కిఱవళ్ తన్నవస్థైయై చ్చొల్లువానెన్? ఎన్న అరుళిచ్చెయ్కిఱార్ (కీழ్ నిన్ద ఇత్యాది). విళిత్తల్-శబ్దిత్తల్. శ్రీపాఞ్చజన్యత్తై మున్నే శొల్లువానెన్? ఎన్న; తనక్కు ప్రకాశిత్తపడియే- ఎన్గిఱార్ (వలక్కైయిత్యాది). అతావతు- ఇప్పాట్టిల్ తిరువాழிయై చ్చొల్లావిట్టాలుమ్ స్థలాన్తరజ్గళిలే ఒక్క ఎడుక్కైయాలే అతుక్కుమ్ ఉపలక్షణ మెన్దపడి. అన్రియే, తాన్ తోఱ్రపడియే శొల్లుకిఱాళ్- ఎన్గిఱార్ (రాజపుత్ర

నిత్యాది). ఉరు-వడివుమ్, అழகుమ్. "ఎనక్కు" ఎన్రతుక్కు- ఇరణ్డు తాత్పర్యమ్ తోన్ఱుకిఱతు. "పిఱర్క్కాక నమ్ వడివు కణ్డాతు" ఎన్నిరుక్కుమవన్, "ఎనక్కు ఉరు క్కాట్టాన్" ఎన్రపోతే తన్నుడమ్బై క్కట్టిక్కొణ్డిరుక్కిఱా నెన్ఱు వివక్షిత్తు. అతుక్కు ప్రమాణమ్ (కాశినాళియినిత్యాది). (ఉయిర్ ప్పెయ్‌తు) పెయ్‌క్కై- ఇడుకైయాయ్, నాళ్‌తోఱుమ్ ఉణ్డాక్కుకై. ఋజీషమ్- కోతు. కళ్-తేన్. అవిழ்తల్- వీழ்తల్.

రెండవ పాశురం –

అవతారిక– తాను ఇప్పుడు ఉండే స్థితిని తెలిపినప్పుడే కోకిలకు దానికి తగిన పరిహారాన్ని అన్వేషించడానికి వీలుంటుంది కనుక, తన స్థితిని గోదా దేవి ఇందులో పలుకుతున్నది.

వ్యాఖ్యానమ్– (వెళ్ళై విళి శంగు) నీలవర్ణాన్ని కలిగిన తిరుమేనికి పరభాగ శోభను కలిగించే తెల్లని వర్ణాన్ని కలిగినది. దాస్యాన్ని చేయడానికి దాసులుగా ఉండేవారిని " స్వామి దాస్యాన్ని చేయడానికి రండి" అని పిలుస్తున్నట్లుగా ఉండే ధ్వనిని కలిగిన పాంచజన్య శంఖాన్ని.

(ఇడంగైయిల్ కొణ్డ) ఎడమ చేతిలో ధరించిన– అని అర్థం ఇది కుడి చేతిలో చక్రాన్ని ధరించడానికి కూడా ఉపలక్షణం. " వలక్కై ఆழி ఇడక్కై చ్చంగమ్" (తిరువాయ్ మోழி– 6 –4 –9) (కుడిచేతిలో చక్రం, ఎడమ చేతిలో శంఖం), " ఇడంగై వలంబురి నిన్నార్ ప్ప ఎరికాన్ఱు అడంగార్ ఒడుంగవిత్తదాழி" (ఇరండామ్ తిరువందాది– 71) (ఎడమ చేతిలో పాంచజన్య శంఖం నిలచి ధ్వనించగా, కుడి చేతిలో ఉండే చక్రం అగ్నిని కురిపించింది) అని అళ్వార్లు కూడా రెండు చేతులలో ఉండే రెండు దివ్యాయుధాలను కలిపి అనుభవించారు కదా. రాజపుత్రుని రక్షించే స్త్రీలు అతని చేతిలో ఉండే ఉంగరాలకు ఆకర్షింపబడినట్లే, ఈమె కూడా స్వామి చేతిలో పాంచన్యజన్యం ఉన్నప్పుడు ఉండే అందానికి ఆకర్షింపబడుతున్నది.

(విమలన్) తన తిరుమేనులు, దివ్యాయుధాలు అనేవి తనకోసం కావు – అని భావించే భావశుద్ధిని కలిగినవాడు.

న తే రూపం న చాకారో నాయుధాని న చాస్పదమ్,
తథాపి పురుషాకారో భక్తానాం త్వం ప్రకాశసే" (జితంతే స్తోత్రం –1–5)

(నీ దివ్యాత్మ స్వరూపం నీకోసం కాదు. స్వతంత్రమైన ఆది ఆశ్రితుల కోసం పరతంత్రంగానూ అవుతున్నది. దివ్యమంగళ విగ్రహం కూడా నీకోసం కాదు. దివ్యాయుధాలు నీకోసం లేవు. నీవు ఉండే నివాసమైన వైకుంఠం మొదలైనవి కూడా నీ కోసం కాదు. ఇవి అన్ని నీ భక్తులకోసమై ఉన్నాయి. భక్తుల సొత్తు అయిన నీవు ఈ విధంగా ఆశ్రిత పరార్థమైన స్వరూపరూప గుణవిభూతులను కలిగినవాడవై ఉన్నప్పటికీ పురుష సూక్తంలో చెప్పబడినట్లుగా, సర్వాధికుడవై ఉండే స్వభావాన్ని కలిగినవాడవై ప్రకాశిస్తున్నావు) అని భగవంతుడు తనకు సంబంధించినవానిని అన్నిటినీ తన భక్తుల కోసం గానే కలిగి ఉంటాడు– అని చెప్పబడుతున్నది కదా.

(ఎనక్కు) ఆశలోని పరమావధిలో నిలచిన నాకు– అని అర్థం.

(ఉరుక్కాట్టాన్) దర్శించకపోతే నిలువ లేని నాకు తన రూపాన్ని, అందాన్ని చూపకుండా ఎవరికి చూపించాలని అనుకుంటున్నాడు? చన్నీటిలో నివసించే చేపకు నీటిని ధర్మం చేయడంవలే, తనను ఎల్లప్పుడూ అనుభవిస్తూ ఉండే నిత్యసూరులకు చూపించాలని అనుకుంటున్నాడా? ఈ దివ్య మంగళ రూపంలోని గొప్పతనాన్ని తెలియనందు వల్ల దానిని చూడాలని ఆశపడని సంసారులకు చూపించాలని అనుకుంటున్నాడా? ఈ సందర్భంగా "కాశినొళ్ళియిల్ తికళ్ళుమ్ వణ్ణమ్" (పెరియ తిరుమొళ్ళి– 4 –9– 4) అని ఆరంభం అవుతున్న తిరుమంగై అళ్వార్ల శ్రీసూక్తి అనుభవించదగినది. (ఈ పాశుర వివరణం ఇప్పుడు తెలుపబడుతున్నది)

(కాశినొళియిల్ తిగళ్ళుమ్ వణ్ణమ్ కాట్టార్) బంగారం వలె ప్రకాశిస్తున్న నీ తిరుమేనిని దానిని చూడాలని ఆశపడే నాకు చూపించను– అని అంటున్నావే!

(ఎంబెరుమాన్ వాశివల్లీర్) నీ తిరుమేనిలోని గొప్పతనాన్ని దానిని దర్శించాలని ఆశపడే, మా చిన్నతనాన్ని సమానంగా లెక్కపెట్టగలిగినవాడా!

(ఇందళూరీరే వాళ్ళి న్దే పోమ్ నీరే) చిన్నవారు, పెద్దవారు అనే తేడా చూడకుండా, వారి వారి చిన్నతనానికి పెద్దదనానికి తగిన విధంగా అనుగ్రహాన్ని ప్రదర్శించడం అనే నియమం లేకుండా అందరికీ ధూళిదానంగా భూరిదానంగా తిరుమేని అనుగ్రహించడానికి వచ్చిన చోటు అర్చావతారం. ఈ చోట మా

చిన్నతనాన్ని చూచి నీ తిరుమేనిని దర్శింప చేయకుండా ఉన్నట్లయితే, నీ రూపాన్ని నీవే చూచుకుంటూ ఆనందిస్తూ ఉండు– అని అన్నారు కదా, తిరుమంగై అళ్వార్లు.

(ఉరుక్కాట్టాన్) దాహం కలిగినవారికి చన్నీరు ఇవ్వనివారివలె, నీ తిరుమేనిని చూడాలని ఆశపడిన మాకు దానిని చూపడం లేదు. చూపించకుండా ఉన్నప్పటికీ, నెమ్మదిగా ఉండనీయడం లేదే –అని అంటున్నది, ఇకపై.

(ఉళ్ళమ్ పుకుందు) ఈ దివ్యమంగళ రూపాన్ని మరచిపోయి, బతుకుదామని ఉన్నా, దానిని సాధ్య పడనీయకుండా, నా మనసులోకి వచ్చి ప్రవేశించాడు.

(ఎన్నై నైవిత్తు) హృదయంలో ప్రవేశిస్తే, దానిని అనుభవించాలని ఆశపడే ఈమెకు బాధపడి, బాధపడి ద్రవించకుండా ఉండడం సాధ్యం కాదు కదా. " నినై తొఱుమ్ శొల్లుమ్ తొఱుమ్ నెంజు ఇడిందుగుమ్" (భావించినప్పుడు అంతా, చెప్పినప్పుడు అంతా మనసు భగ్నమై ద్రవిస్తుంది) (తిరువాయ్ మొழி –9–6–2) అని, " నినైందు నైందు ఉళ్ కరందు ఉరుగు" (తిరువాయ్ మొழி– 1–5–2) (భావించి భావించి మనస్సులో కరగి ద్రవించి) అని అళ్వార్లు అన్నారు కదా,

(నాళుమ్ ఉయిర్ప్పెయ్ దు కూత్తాట్టు క్కాణుమ్) చిత్రవధను చేసేవారు వధింపబడేవారికి ప్రాణం పోయే స్థితి కలిగేటట్లు బాధించి, మళ్లీ ప్రాణం నిలబడడానికి కావలసిన వస్తువులను ఇచ్చి, ప్రాణాన్ని నిలిపి, మళ్లీ బాధ పెట్టి, ఈ విధంగానే పడరాని పాట్లను పెడతారు. ఈ విధంగానే ఇతడు కూడా నా మనసులో ప్రవేశించి, నేను అతనిని మరిచిపోవడానికి వీలులేని విధంగా చేస్తున్నాడు. ఈ విధంగా దగ్గరగా ఉండేవాని వలే మనసులో తోచిన వెంటనే, నేను అతనిని సంశ్లేషించాలని భావించి చేతులను చాపాను. కానీ, అతడు మనసులోనే ఉన్నందువల్ల, చేతులకు అందకుండా పోయి బాధ పెడుతున్నాడు. ఒక్క దెబ్బతో ప్రాణాన్ని వదిలి ఈ సుఖదుఃఖాల నుండి బ్రతికి బయటపడడానికి వీలు లేని విధంగా మాటిమాటికి మనస్సులో సాక్షాత్కరించి, ప్రాణాన్ని నిలిపి, సంశ్లేశేషించడానికి ఆశను కలిగించి, అది సాధ్యం కాకుండా చేసి, నన్ను

చిత్రవధను చేయడం వల్ల క్షణకాలం మాత్రమే జీవించే వస్తువు వలె, కాలం కూడా ప్రాణాన్ని కలిగించేదిగాను, ఎల్లప్పుడూ బాధించడమే, బాధను పొందడమే జీవితం అనేటట్లుగాను అయినది నాకు. ఈ విధంగా పడరాని పాట్లను పెట్టి, దీనినే తన కాలక్షేపంగా గ్రహించి నేను బాధపడడానికి చూచి అతడు సంతోషిస్తున్నాడు.

(కళ్ళవిழ் శెణ్బగ ప్పూమలర్ కోది క్కళిత్తిశై పాడుమ్ కుయిలే!) కోకిలా! నేను ఈ విధంగా బాధపడేటప్పుడు నీవు ఆనందంలోని పరమావధిలో ఉన్నావే! ఇది తగునా? తేనె స్రవించే సంపెంగ పువ్వులో ఉండే దోషాంశాన్ని తొలగించి, ఆ పూవులోని సారమైన భాగాన్ని అనుభవించి, దానివల్ల ఆనందించి, ఆ ఆనందానికి పరివాహ రూపంగా సంగీతం పాడే ఓ కోకిలా! నేను పువ్వును చూడగానే నా ఉనికి పోయేటప్పుడు, నీవు పువ్వును ఆస్వాదించి, ఆనందించి పాడడం ధర్మమా?

(మెళ్ళ ఇరుందు మిழற்றி మిழற்றாదు) నా సమీపంలో ఉంటూ, మధురమైన ధ్వనులను పలికి, నీ పెంటి పక్షితో కలసి ఉండడం మొదలైన ఆనంద కార్యాలను చేసి, నన్ను చిత్రవధ చేయకు "అని నా గురించి దోషం చెప్పకుండా, నేను నీకు చేయవలసిన సహాయాన్ని ఏమిటో చెప్పు"– అని కోకిలకు అభిప్రాయంగా తలుస్తూ ఇకపై పలుకుతున్నది.

(ఎన్ వేంగడవన్ వర క్కూవాయ్) అయోధ్య నుండి విశ్వామిత్రునితో వచ్చి, మిథిలా నగరంలో ఉండే బాహ్యోద్యానంలో సీతాదేవిని పాణిగ్రహణం చేసుకోవడం కోసం విడిది చేసినట్లుగానే, నన్ను వివాహం చేసుకోవడం కోసం పరమపదం నుండి వచ్చి, తిరుమలలో విడిది చేసి ఉన్నాడు. నాకోసం చాలా దూరం వచ్చినవాడు మిగిలిన నాలుగు అడుగులు వేసి వచ్చేటట్లుగా నీవు కూయాలి. పరమ పదాన్ని విడచిపెట్టి, భగవంతుడు తిరుమలకు వచ్చి నిలుచున్న సన్నివేశం ఎందుకంటే, అతడు ఆశపడిన నన్ను పరిగ్రహించడం కోసం" అని గోదాదేవి భావిస్తున్నది.

★★★★★

మాతలితేర్ మున్బు కోల్ కొళ్ళ మాయనిరావణన్మేల్ శరమారి
తాయ్తలై అఱ్ఱఱ్ఱు వీழ త్తొడుత్త తలైవన్ వర ఎఙ్గుఙ్గాణేన్
పోతలర్ కావిల్పుతు మణమ్ నాఱ ప్పొటి వణ్డిన్ కామరఙ్గేట్టు ఉన్
కాతలియోడుడన్ వాழ் కుయిలే ! ఎన్ కరుమాణిక్కమ్ వర క్కూవాయ్ **3**

పోతు అలర్ కావిల్ = చక్కని పూలు విరిసే తోటలలో, పుతు మణమ్ = నూతనమైన పరిమళం, నాఱ = వీచగా, పొటి వణ్డిన్ = అందమైన తుమ్మెద పాడే, కామరమ్ = కామరమ్ అనే రాగాన్ని, కేట్టు = విని, ఉన కాతలియోడు ఉడన్ = ని వెంటి తుమ్మెదలతోపాటు, వాழ் కుయిలే = నివసించే ఓ కోయిలా !, మాతలి = మాతలి అనేవాడు (ఇంద్రరథసారధి), తేర్ మున్బు = రావణుని రథంముందు, కోల్ కొళ్ళ = ముల్లుకర్ర తీసికొని తన రథాన్ని నడపగా, మాయన్ ఇరావణన్ మేల్ = మాయావి అయిన రావణునిపై, శరమ్ మారి = బాణవర్షాన్ని, తాయ్ నిలై అఱ్ఱు అఱ్ఱు వీழ తొడుత్త = ఆ రావణుని ప్రధానం అయిన శిరస్సులను పలు మార్లు ఖండించి, ఖండించి కింద పడేటట్లుగా ప్రయోగించిన, తలైవన్ = స్వామియొక్క, వరవు = రాకను, ఎఙ్గుమ్ = ఏ దిక్కులోను, కాణేన్ = దర్శించలేకున్నాను, (అందువల్ల), ఎన్ =నాయొక్క, అనుభవానికి తగినవాడై, కరు మాణిక్కమ్ = నీలరత్నంవంటి తిరుమేనిని కల ఆ స్వామి, వర = వచ్చేటట్లుగా, కూవాయ్ = నీవు కూయాలి.

వ్యా :- మూన్ఱామ్పాట్టు. **(మాతలితేర్ మున్బు కోల్ కొళ్ళ)** ఇన్ద్రన్ ఎన్ఱుమొక్క ముతుకు కాట్టిప్పోరుకైయాలే ఒరు నాళుమ్ మున్నిన్ఱు అఱియానాయ్త్తు. పెరుమాళుమ్ రావణనుమాక ప్పోరుతవన్ఱాయ్త్తు మున్నిన్ఱు సారథ్యమ్ పణ్ణప్పెఱ్ఱతు. **(మాయనిరావణన్)** శెప్పై ప్పూశల్ పోర వఱియామల్, ఎన్ఱు మొక్క వఞ్చనత్తాలే పోరు మవనాయ్త్తు. "త్వం నీచశశవత్స్మృతః" (రామా.సుందర-32-16) ఎన్ఱాళిరే పిరాట్టి ! కోழైయాయ్, రాజపుత్రర్కళై మతిత్తురున్దపడియాలే అవర్కళై అకఱ్ఱి త్తనియిరుప్పిలే కొడుపోరక్కడవ నీయే ఇవ్వార్త్తై శొల్లుకిఱా యెన్గిఱాళ్. "యదన్తరం సింహసృగాలయోర్వనే" (రామా.ఆర-47-45) "సింహసృగాలయోః" ఎన్ఱవాఱే, తన్నై "సింహమాక చ్చొన్నోమ్" ఎన్ఱు పైయల్ భ్రమిక్కవుమ్కూడు మెన్ఱు "త్వం నీచశవత్" ఎన్ఱాళిఱే. పిరిత్తు క్కొణ్డుపోన్ద తనియిరుప్పు ఇరుత్తి ఇవన్మన్నేయిఱే ఇవ్వార్త్తై శొల్లుకిఱతు ! అవనై మతియాత వీరపత్నియాకైయాలే. **(మాయనిరావణన్మేల్)** వఞ్చకనాన రావణన్మేలే.

(శర మారి) "శరవర్షం వవర్ష హ" (రామా.యుద్ధ-9-18) ఎన్గిఱపడియే పాట్టమ్ పాట్టమాక. **(తాయ్తలై యఱ్ఱఱ్ఱువీழ త్తొడుత్త)** ప్రధానమాన తలై అఱ్ఱు వీழ. తిరుచ్చరఙ్గళ్ పణ్ణిన భాగ్యత్తాలే అఱుక్క అఱుక్క ముళైత్తతాయ్త్తు. పిన్నై అతుతానే

పోతుపోక్కాక నిన్ఱు కొణ్డానాయ్‌త్తు. అప్పడి ముళైత్తతిల్లై యాకిల్, తిరుచ్చరఙ్గళిన్ వరవు ఇవనాల్ అడక్కప్పోకాతే. (తలైవన్) ధీరోదాత్తనాయకన్. (వర ఎఙ్గుఙ్గాణేన్) "ప్రతిబన్ధక మెన్ఱొన్ఱు కిడప్పతిల్లై" ఎన్ఱు వరుమ్ వఴియై క్కణ్ మఱైయ పార్త్తునిన్ఱాళ్ పోలేకాణుమ్.

(పోతలరిత్యాది) పరప్పుమాఱ పూత్త శోలైయిలే అప్పోతలర్న్ద శెవ్వి యుఴియాత అరిమితియాన పరిమళమానతు కముఴ. రసాయనసేవై పణ్ణినాప్పోలే దర్శనీయమాన వణ్ణానతు "కామరమ్" ఎన్గిఱ పణ్ణై ప్పాడ, అతుక్కు చ్చెవి తాఴ్త్తు. (ఉన్ కాతలియోడుడన్ వాఴ్ కుయిలే) మేల్ విళైవతఱిన్ఱు విడాతే వర్త్తిక్కిఱాయన్ఱో నీ! తన్నై ప్పిరిన్ఱు నాన్ కిడక్కుమ్బడి పణ్ణిప్పోనవనై ప్పోలన్ఱిక్కే, ఉన్ పేడైయుడనే శేర వర్త్తిక్కిఱ కుయిలే! (ఎన్ కరుమాణిక్కమ్ వర క్కూవాయ్) తన్ వడివై క్కాట్టి ఎన్నై అనన్యార్హమాక్కినవన్ వర క్కూవా యెన్గిఱాళ్. (ఎన్ కరుమాణిక్కమ్ వర క్కూవాయ్) నల్ల అఙ్గక్కారనా యిరున్దాన్, అవన్ వరుమ్బడి కూవు.

అరు:- మూన్ఱామ్బాట్టు. (మాతలి ఇత్యాది) మాతలియానవన్, రావణన్ మున్బే తేరై నడత్త. మాతలి- ఇన్ద్రనుడైయ తేర్ ప్పాకన్. వఞ్చకనో? ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (త్వం నీచేత్యాది). క్షుద్రనాకైయాలే (వఞ్చకన్) ఎన్గిఱతు. "రాజపుత్రర్‌కళై మతిత్తిరున్దపడియాలే- శొల్లుకిఱాళ్" ఎన్ఱు అన్వయమ్. అవన్ కోఴై ఎన్నుమతుక్కు నియామకవచనమ్ (యదన్తర మిత్యాది). "సింహసృగాలయోః" ఎన్గిఱ వచనత్తిల్, సింహసృగాలతారతమ్యమ్బోలే పెరుమాళుక్కుమ్, ఉనక్కు మెన్ఱాల్ వాశితోన్ఱుగ్రామైయాలే, రావణాభిప్రాయత్తాలే శఙ్కిత్తు; తత్పరిహారత్వేన ద్విరదశశసామ్యమ్ శొల్లి, విశేషోపపాదనమ్ పణ్ణి, "త్వ న్నీచశశవత్" ఎన్ఱతై వ్యవహితమానాలుమ్ ఎడుక్కిఱాళెన్ఱు తాత్పర్యమ్. సృగాలమ్-నరి. "మారి" - మఴై. "తాయ్ తలై" -మెయ్యాన తలై. కణ్ మఱైయ- కణ్‌పూచ్చి పూక్క. "పోతు" -పుష్పమ్. "కా"-శోలై. "పాఱి"-వరి, అఴకుమ్. "కామరమ్"- శిఖరమాన పణ్. "కాతలి" - మనైవి. (అఙ్గక్కారన్) చాటు; నల్ల వడివైయుడైయువన్ ఎన్ఱు అర్థమ్; వాతుక్కు వెట్టుకిఱవన్- ధ్వని; సమర్థ నెన్ఱపడి.

మూడవ పాశురం –

అవతారిక – "మన విరోధులను పోగొట్టి, పరమ భోగ్యమైన తన తిరుమేనిని మనకు అనుభవింపజేసేవాడు వచ్చేటట్లుగా నీవు కూయాలి" అని ఇందులో అంటున్నది.

వ్యాఖ్యానమ్ – (మాతలి తేర్ మున్బు కోల్ కొళ్ళ) ఇంద్రుని రథసారధి అయిన మాతలి ఇంద్రునిచే పంపబడి, రామరావణ యుద్ధంలో శ్రీరాముని రథంలో కూర్చోపెట్టుకొని, రావణుని ముందు రథాన్ని నడపగా, రావణునితో ఇంద్రుడు యుద్ధం చేసేటప్పుడు ఎల్లప్పుడూ వెన్నుచూపి పరుగెత్తినందున, ఏనాడు మాతలి రావణునకు ముందు నిలచి రథాన్ని నడిపి తెలియదు. శ్రీరాముడు, రావణుడు ఇద్దరు కలసి యుద్ధం చేసేటప్పుడే మాతలి రావణునకు ముందు నిలచి తన రథాల గుఱ్ఱాలను నడిపే అదృష్టాన్ని పొందాడు.

(మాయన్ ఇరావణన్) ధర్మ యుద్ధాన్ని చేయడమే తెలియకుండా, ఏనాడు మాయా యుద్ధాన్ని చేయడమే స్వభావంగా కలిగిన రావణుడు

"యథా దృప్తశ్చ మాతంగః శశశ్చ సహితో వనే,

తథా ద్విరదవత్ రామః త్వం నీచశశవత్ స్మృతః"

(రామాయణం– సుందరకాండ– 32 –16)

(గర్వాన్ని కలిగిన ఏనుగు, కుందేలు అరణ్యంలో కలసి నివసించేటట్లుగా శ్రీరాముడు ఏనుగు వంటివాడు. నీచుడవైన రావణా! నీవు కుందేలు వంటివాడివి) అని సీతాదేవి కూడా రావణుని నీచమైన కుందేలువంటివాడు అని, "శ్రీరాముని, లక్ష్మణుని చూచి భయపడి, వారిని విడదీసి, నేను ఒంటరిగా ఉండే సమయంలో నన్ను దొంగతనంగా తీసుకుని వచ్చిన నీవు వారిని తక్కువ చేసి పలుకుతున్నావా?" అని చెప్పినది కదా.

యదంతరం సింహసృగాలయోః వనే యదంతరం స్యందినికాసముద్రయోః,

సురాగ్రసౌవీరకయోః యదంతరం తదంతరం వై తవ రాఘవస్య చ"

(శ్రీరామాయణం– అరణ్యకాండ –47 –45)

(అరణ్యంలో ఉండే సింహానికి, నక్కకు మధ్య ఎంత తేడా ఉన్నదో, ఎంగిలి నీటికి, పవిత్రమైన సముద్రానికి మధ్య ఎంత తేడా ఉన్నదో, గొప్పదైన మధువుకు, కలియబెట్టిన కడుగునీళ్ళకు మధ్య ఎంత తేడా ఉన్నదో, నీకు,

రామునకు మధ్య అంత తేడా ఉన్నది) అని శ్రీరాముని, రావణుని మనస్సులో పెట్టుకొని, మీ ఇద్దరికీ మధ్య సింహానికి, నక్కకు మధ్య ఉన్నంత తేడా ఉన్నది– అని అన్నట్లుగా సీతాదేవి మాట పలికితే, తనను సింహంగా చెప్పినట్లుగా రావణుడు భ్రాంతి పడతాడు– అని మన మనసులో భావించి, "నీచుడా! నీవే కుందేలు వంటివాడివికదా" అని అన్నది కదా. "యదంతరమ్" అని ఆరంభం అవుతున్న వాక్యం, "సింహస్సృగాలయోః తవ రాఘవస్య చ" అని పలుకుతున్న సీతాదేవి వీరుడైన రాముని పత్నియై, రావణుని లెక్క పెట్టనిది. తనను తన భర్త అయిన శ్రీ రాముని దగ్గర నుండి విడదీసి తీసుకొని వచ్చి, ఒంటరిగా బందీగా పెట్టిన రావణుని ఉద్దేశించి చెప్పే మాట అయినందువల్ల బుద్ధిస్థ క్రమంగా " శ్రీరాముడు సింహం వంటివాడు, నీవు నక్కవంటివాడవు– అనే అర్థం వస్తుంది కదా.

(మాయన్ ఇరావణన్ మేల్) వంచకుడైన రావణుని పైన– అని అర్థం. "మోసగాడు "అనే శబ్దం ఇక్కడ ఆశ్చర్యకరమైన వంచనను చేసే వంచకుడు – అనే అర్థం ఇస్తున్నది.

(శరమారి)

"తతో రామో మహాతేజా ధనురాదాయ వీర్యవాన్,
ప్రవిశ్య రాక్షసం సైన్యం శరవర్షం వవర్ష హ"

(శ్రీరామాయణం– యుద్ధకాండ –94– 18)

(ఆ తరువాత మహా తేజస్సును కలవాడు, వీర్యాన్ని కలవాడైన రాముడు విల్లును తీసుకొని, రాక్షస సైన్యంలోకి ప్రవేశించి, బాణవర్షాన్ని కురిపించాడు) అని చెప్పినట్లుగా బాణ వర్షాన్ని శ్రీరాముడు కురిపించాడుకదా.

(తాయ్ త్తలై అఱ్ఱఱ్ఱు వీఴ త్తొడుత్త)

"సర్వస్య గాత్రస్య శిరః ప్రధానమ్" (శరీరం అంతటిలోనూ శిరస్సు ప్రధానమైనది) – అనే విధంగా శరీరం అంతటిలోనూ ప్రధానంగా ఉండే రావణుని తలను పలుమార్లు ఖండించగా, శ్రీరాముని బాణాలు చేసిన భాగ్యం వల్ల, ఖండించగా ఖండించగా, తలలు మళ్ళీ మళ్ళీ మొలుస్తూ వచ్చాయి. అదే కాలక్షేపంగా గ్రహించి, చాలా సేపు తన వీర్యాన్ని ప్రదర్శించి క్రీడించి, ఆ తరువాత

కదా శ్రీరాముడు రావణుని సంహరించాడు. రావణుని తలలు వరబలంతో ఈ విధంగా మొలుస్తూ ఉండలేదు అంటే, ఇంకా ఇంకా బాణాలను శ్రీరాముని చేత మళ్లీ ప్రయోగించటానికి వీలు లేకుండా ఉండేది కదా.

(తలైవన్) కావ్య నాయకులలో గొప్పవాడైన ధీరోదత్త నాయకుడైన స్వామి,

(వరవెంగుమ్ కాణేన్) అన్ని దిక్కులను మాటిమాటికి చూచి, ఇతడు రావడానికి ఎక్కడా ఆటంకం ఏమీ లేదే? అని వచ్చే దారిని నేత్రాలు నొప్పి పెట్టేవరకు చూస్తూ నిలచినట్లుగా ఉన్నది.

(పోదలర్ కావిల్ పుదు మణమ్ నాఱ ప్పొఱి వణ్డిన్ కామరమ్ కేట్టు) అంతటా పుష్పించిన తోటలో అప్పుడే వ్యాపించినదై, గొప్పతనం తగ్గనిదై, తుమ్మెదలను ఆకర్షించేది అయిన పరిమళం పరిమళించగా, మధుపానం చేసినవారి వలె అందమైన తుమ్మెద కామరం అనే స్వరాన్ని పాడగా, దానిని ఆలకించి,

(ఉన్ కాదలియోడుడన్ వాழ் కుయిలే!) ప్రేయసిని విశ్లేషిస్తే, ఆ ఆడ కోకిల ఇటువంటి పాట్లు పడుతోంది –అనే విషయాన్ని తెలిసికొని, ప్రేయసిని విశ్లేషించలేక. కూడి సంతోషిస్తున్నావు కదా, నీవు. నాయకుని విశ్లేషించి ఈ దశలో నేను బాధపడేటట్లుగా చేసిన నా నాయకుని వలె కాకుండా, నీ పెంటిపక్షితో కూడి ఆనందించే కోకిలా!,

(ఎన్ కరుమాణిక్కమ్ వర క్కూవాయ్.) తన నీలమణి వంటి తిరుమేని దర్శింప చేసి, నన్ను తనకే అధీనంగా చేసికొన్నవాడు వచ్చేటట్లుగా నీవు కూయాలి –అని అర్థం.

(ఎన్ కరుమాణిక్కమ్ వర క్కూవాయ్) నా నాయకుడు చక్కని అంగక్కారుడై (అందమైన అంగాలను కలవాడై, శూరుడై) ఉన్నాడు. అతడు వచ్చేటట్లుగా నీవు కూయాలి.

★★★★★

ఎన్బురుకి ఇనవేల్ నెడుజ్గణ్గళ్ ఇమైపొరున్దా పలనాళుమ్
తున్బక్కడల్ పుక్కు వైకున్దనెన్బతోర్ తోణి పెఱాతు ఉழల్కిన్ఱేన్
అన్బుడైయారై ప్పిరివుఱు నోయతు నీయు మఱితి కుయిలే !
పొన్పురై మేని క్కరుళక్కొడియుడై ప్పుణ్ణియనై వర క్కూవాయ్ **4**

కుయిలే = ఓ కోయిలా !, ఎన్బు ఉరుకి = ఎముకలు కఱగి పోవడమే కాకుండా, ఇనమ్ మేల్ నెడు కణ్గళ్ ఇమై పొరున్దా = గొప్ప వేలాయుధంవంటి విశాలం అయిన (నా) కన్నులు మూసికోవడం లేదు, పల నాళుమ్ = చాలా దినాలుగా, తున్బమ్ కడల్ పుక్కు = విశ్లేషదుఃఖం అనే సముద్రంలో మునిగి, వైకున్దన్ ఎన్బతు ఓర్ తోణి పెఱాతు = శ్రీవైకుంఠనాథుడనే తెప్పను పొందలేక, ఉழల్ కిన్ఱేన్ = ఆ సముద్రంలోపల చిక్కుకొని అలమటిస్తున్నాను, అమ్బు ఉడైయారై పిరివుఱుమ్ నోయ్ అతు = బాణాలను విడువడంవల్ల కలిగే బాధను, నీయుమ్ అఱితి = నీవు కూడా తెలిసినదానవేకదా !, పొన్ పురై మేని = బంగారంవంటి మేనిని కలవాడై, కరుళ కొడి ఉడై = గరుడుని ధ్వజచిహ్నంగా కలవాడైన, పుణ్ణియనై = "ధర్మం మూర్తీభవించినవాడు" అని అనబడే శ్రీకృష్ణుని, వర కూవాయ్ = వచ్చేటట్లు కూయాలి.

వ్యా :- నాలామ్బాట్టు. (ఎన్బురుకి) తోల్పురైయే పోకై యన్ఱిక్కే, ఎలుమ్బానతు ఉరుకి. (ఇనవేల్ నెడుజ్గణ్గళిత్యాది) "అనిద్ర స్సతతం రామః" (రామా.సుంద-36-44) ఎన్ఱు- అవన్ పడక్కడవ పాట్టై క్కిడీర్ నాన్ పడుకిఱతు. ఇక్కణ్ణుక్కు ఇలక్కానార్ పడువతై త్తాన్ పడానిన్ఱాళాయ్త్తు. (రామః- అనిద్రః) శెల్వపిళ్ళైకళాయిరుప్పార్, పాతిపోతు నిద్రైయోడేయాయ్త్తు ప్పోతు పోక్కువతు. ఇప్పడి యిరుక్క నిద్రై యిల్లైయాయ్త్తు. శిఱితు పోతు ఉఱజ్గి, చ్చిఱితు పోతు ఉణర్న్దుతానిరుప్పారో? ఎన్నిల్; "సతతం అనిద్ర స్సుప్తోఽపి చ". అనాల్ ఇతెన్ శొల్లిగ్గిఱాకిఱతు? ఎన్నిల్, ఉఱన్దిరుక్కచ్చెయ్తే ఉణర్త్తియగ్గిరుక్కుమ్బడియై చ్చొల్లిగ్గిఱాకిఱతు. పరాగర్ధానుసన్ధానుభావ మిరున్దపడి. (నరోత్తమః) అభిమతవిషయత్తై ప్పిరిన్దాల్ ఇప్పడి [1]నిద్రై యగ్గిఱు నోవు పడుకైపోలే కాణుమ్ పురుషోత్తమత్వ మావతు. "న చ తేన వినా నిద్రాం లభతే పురుషోత్తమః" (రామా. బాల-19-29) (సీతేతి) ఇత్యాది. అనేకమ్ వేల్కళై ఒరు ముఖమాక చ్చేర్త్తువైత్తాప్పోలే ఓరాలు మొరు నోక్కుమ్ నేరాయ్ అవ్వాళవల్లాత పరప్పై యుడైత్తాన కణ్గళ్ ఇమైయోడు ఇమై పొరున్దుకిఱవిల్లై.

(పల నాళుమ్ తున్బక్కడల్ పుక్కు) పిరివాగ్గిఱామైయిలుణ్డాన దుఃఖసాగరత్తిలే అழన్దు. (వైకున్దనెన్బతోర్ తోణి పెఱాతుழల్కిన్ఱేన్) ఉకన్దరుళిన నిలజ్గళిలే పుక్కు

అనుభవిక్క క్కోలి, అఙ్గు అణైన్దల్, వార్తై శొల్లుతల్ శెయ్య క్కాణామైయాలే అప్పడి ప్పరిమాఱిన అవతారఙ్గళిలే పోయ్, అవై తీర్థమ్ ప్రసాదిత్తు ప్పోకైయాలే పరత్వత్తిళవిలే శెన్ఱు, అవ్విరుప్పు త్తానుమ్ పెరుఙ్గడలుక్కు ఒరు మరత్తోణిపోలేయాప్పడియాక అభినివేశమానతు కరై పురణ్డు. అతినుడైయ అలాభత్తాలే పడుకిఱ అలమాప్పిరుక్కిఱపడి.

(అమ్బుడైయా రిత్యాది) పిరివాఱ్ఱామైయాల్ పడుకిఱ వ్యసనమ్ నీ అఱియామై యిల్లైయిఱే ! శేర విరుక్కచ్చెయ్తే "నీయు మఱితి" ఎన్నుమ్బడి ఎఙ్గనే ? ఎన్నిల్, సంశ్లేషమాకిల్ విశ్లేషాన్తమా యల్లతిరాతెన్ఱిరుక్కు మవళాకైయాలే శొల్లుకిఱాళ్. తనక్కు త్తున్బక్కడలై విళైత్తానిఱే అవన్ ! (పొన్ పురై మేని) తన్నోడు కలన్దపోతు పోన్బోలే తికழுకిఱ వడివుమ్ తానుమాక నిన్ఱ నిలై - పిరిన్దపోతుమ్ వడివు అప్పడి యిరుక్కుమెన్ఱు ఇరుక్కిఱాళ్. పిరిన్ద పోతు అవనిరుక్కుమ్బడి తాన్ అఱియాళే. "పిరివాఱ్ఱామైయాలే నొన్దు వివర్ణనాయిరున్దానాకిల్, కుయిలిన్ కాలిలే విழுప్పార్ త్తిరుక్కుమో ? వారానో" ఎన్ఱిరుక్కిఱాళ్. (కరుళ క్కొడి యుడై) ఆర్తరక్షణత్తుక్కు ధ్వజఙ్గట్టి యిరుక్కిఱవన్.

(పుణ్ణియన్) "ఆనృశంస్యం పరో ధర్మః" (రామా.సుంద-38-41) "నీరుమ్ నానుమాయ్ ఒడ మేఱ్ఱి క్కాలికొళ్ళుమళవా యిరుక్కచ్చెయ్తే ధర్మఙ్గళిల్ నీర్ విరుమ్బియిరుప్పతెన్ ?" ఎన్ఱు కేట్టేన్, "పిఱర్ నోవుపడ ప్పొఱుక్కమాట్టేన్, పిఱర్ నోవు పడ ప్పొఱుక్క మాట్టాత ఇతువే కాణ్, నామ్ వెళియు కழிన్ద ధర్మమాక నినైత్తిరుప్పతు!" ఎన్ఱరుళిచ్చెయ్తీర్. "త్వత్త ఏవ మయా శ్రుతః" ఇతుతాన్ ఉమ్ముడైయ ఆళాన తిరువడివాయిలే ఇట్టు నీట్టుకై యన్ఱిక్కే, ఉమ్ముడైయ వాయాలే అరుళిచ్చెయ్య, నాన్ శెవియాలే కేట్టేన్. "ఇతుతాన్ పిఱర్ మేలే ఏఱిట్టు, నీర్ నమ్మై ప్పిరిన్దు నోవుపడ విట్టీర్, ఓఙ్గాణ్" ఎన్ఱు శొన్నారానార్ అవర్. పిరిన్దు నోవుపడ విట్టిరున్దా నెన్నుమత్తై ప్పఱ్ఱ, అత్తై చ్చొల్లుకిఱాళాయ్త్తు ఇవళ్. (పుణ్ణియనై వర క్కూవాయ్) "పిఱర్ నోవుపడ ప్పొఱుక్క మాట్టాతవన్ నెఞ్జు తిరుత్తవేణ్డా; నీ శెన్ఱు కిఱుక్కవమైయుఙ్గాణ్ అవన్ వరుకైక్కు" ఎన్గిఱాళ్.

అరు :- నాలామ్బాట్టు. (ఎన్బురుకి యిత్యాది) "ఇనవేల్"- వేలొழுఙ్గు. "ఇమై పొరున్దా"- ఉఱఙ్గా. 'తోణి"-మరక్కలమ్. పకల్ నిద్రై యిల్లామైయాలే (అనిద్రః)- ఎన్గిఱతు. (సతతమ్) ఎన్నైయాలే- రాత్రియు మిల్లైయాయ్, నిత్యాగ్నిహోత్రవ్యావృత్తి. (పెరుఙ్గడలుక్కు ఒరు మరత్తోణిపోలే) ఎన్ఱతు- మరత్తోణియానతు కడలిలే అకప్పట్టవనుక్కు క్కైక్కెట్టినాప్పోలే యిరుక్క నழுవి ప్పోమాపోలే, అభినివేశమాకిఱ కడలిలే ఆకప్పట్ట ఇవళుక్కు మానసాను భవత్తాలే కిట్టినాప్పోలవుమ్, బాహ్యానుభవ మిల్లామైయాలే కిట్టాతాప్పోలవుమ్ మిరుక్కైయాలే, వైకున్దనై "తోణి" ఎన్గిఱతు.

(తనక్కు) ఇత్యాది వాక్యమ్ తాత్పర్యమాతల్. "వేఙ్గడవన్" "తొడుత్త తలైవన్" ఎన్ఱైయాలే- అర్చావతారమ్ ఎన్గిఱతు. అన్బుడైయారై ప్పిరివుఱుకై- నోయెన్ఱపడి. విశ్లేషసమయత్తిల్ వివర్ణమా యన్ఱో ఇరుప్పతు, 'పొన్ పురై మేని' ఎన్నక్కూడుమో ? ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (తన్నోడిత్యాది). 'పురై'-ఒప్పు; ఆకైయాలే (పిరిన్దపోతుమ్ ఇత్యాది). ఆనాల్ విశ్లేషదశైయిల్. "నైవ దంశాన్" ఎన్ఱన్ఱో ఇరుప్పతు? ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (పిరిన్దపోతు అవనిత్యాది). విశ్లేషదశైయిల్ "పొన్ పురై మేని" ఎన్నలామో ఎన్ఱ శఙ్కైక్కు, సంశ్లేషదశైయిల్ కణ్డతు కొణ్డు విశ్లేషదశైయిలుమ్ అప్పడి ఇరుక్కుమెన్ఱార్- కీழ்; సంశ్లేషదశైయిలిరుక్కుమ్బడియై క్కణ్డపడియాలే శొల్లుకిఱాళెన్నవేణుమో ? విశ్లేషసమయత్తిలుమ్ పొన్ పురై మేని యాయిరుక్కు మెన్ఱు వెఱుప్పాలే శొల్లుకిఱాళెన్గిఱార్ (పిరివాற்றா మైయాల్ ఇత్యాది). ఇన్ద వాక్యమ్ శఙ్కైయిన్మేలే అర్థాన్తరమ్. "కరుళన్" -గరుడన్.

(కూలి కొళ్ళుకై) అనుభవమ్ విఞ్జిన దశై. అప్పోతు పెరుమాళ్ శొన్నతుక్కుమ్, ఇప్పోతు పిరాట్టి శొన్నతుక్కుమ్ కరుత్తెన్? ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (ఇతుతాన్ పిఱరిత్యాది). (పిఱర్మేలే ఏఱిడుకై) పిఱర్ దుఃఖప్పడవిట్టిరో మెన్గిఱ వ్యాజత్తాలే, ఉన్నై విట్టిరో మెన్ఱపడి. (ఇతుతాన్) ఎన్ఱతు- ఆనృశంస్యత్తై. (అత్తై చ్చొల్లుకిఱాళ్)ఎన్ఱతు- అన్ద ఆనృంశస్యత్తై చ్చొల్లుకిఱాళ్- ఎన్ఱపడి. (కిఞుక్క)- శబ్దిక్క. అతావతు- అల్పమ్ సూచిప్పిక్క- ఎన్ఱపడి.

నాలుగవ పాశురం –

అవతారిక – "భక్తులను రక్షించడం కోసం పతాకాన్ని నిలిపినవాడై, మోక్షోపాయరూపుడై ఉండే వైకుంఠుడు ఇక్కడకు వచ్చేటట్లు నీవు కూయాలి" అని ఇందులో అంటున్నది.

వ్యాఖ్యానమ్ – (**ఎన్బురుగి**) నాకు కలిగిన ఈ ప్రేమవ్యాధి శరీరం పైన మాత్రమే బాధను కలిగించే చిన్న వ్యాధి కాదు, ఎముకలను కూడా ద్రవింపచేసేది.

(**ఇనవేల్ నెడుకణ్ గళ్ ఇమై పొరుందా**) అందమైన వేలాయుధం వంటి నా విశాలమైన కన్నులు రెప్పపాటు వేయకుండా, నిద్ర లేకుండా ఉన్నవి.

"అనిద్రః సతతం రామః సుప్తో ఽ పి చ నరోత్తమః,
సీతేతి మధురాం వాణీం వ్యాహరన్ ప్రతిబుధ్యతే"

(శ్రీరామాయణం –సుందరకాండ –36– 44)

(సీతాదేవికి దూరమైన రాముడు ఎల్లప్పుడూ నిద్ర లేనివాడుగానే ఉన్నాడు. నరశ్రేష్ఠుడైన అతడు ఒకవేళ నిద్ర పోయినా, సీతా! అని మధురంగా మాటను పలుకుతూ నిద్రలేస్తున్నాడు) అని చెప్పిన విధంగా భగవంతుడు నిద్ర లేకుండా ఉండవలసిన పాట్లను కదా నేను పడుతున్నాను. ఈ కంటికి లక్ష్యం అయిన అతడు పడవలసిన పాట్లను ఈ కళ్ళు, ఈ కన్నులను కలిగిన నేను పడుతున్నానే!

"అనిద్రః సతతం రామః" అని ఆరంభం అవుతున్న ప్రమాణంలో "రాముడు నిద్ర లేనివాడయ్యాడు "అని వాల్మీకి మహర్షి అన్నాడు. దీని భావం ఏమంటే– ధనవంతులకు కుమారులై ఉండేవారు రాత్రి, పగలు అనే తేడా లేకుండా పగటి కాలంలో కూడా కొంత కాలం నిద్ర పోతారు. చక్రవర్తి కుమారుడు కనుక, ధనవంతుని కుమారుడై ఈ విధంగా ఉండవలసిన రామునకు నిద్ర అనేదే లేకుండా పోయింది. "ఎల్లప్పుడూ నిద్ర లేకుండా ఉండేవాడై" అని పలికిన తరువాత, " నిద్రపోయినప్పటికీ" అని వాల్మీకి మహర్షి అన్నాడు. కొంచెం సేపు నిద్రపోయి, కొంచెం సేపు మేల్కొని ఉంటే కదా, ఇది పొసగుతుంది. "రామునకు ఏ సమయంలోనూ నిద్ర లేదు" అని చెప్పిన తరువాత, ఈ విధంగా పలకడం ఏ విధంగా సరిపోతుంది? అని అంటే రాముడు మేల్కొని ఉండే సమయంలోనే, బాహ్య జ్ఞానం లేకుండా వ్యామోహాన్ని పొంది స్థితిలో ఉండడాన్ని ఇక్కడ "నిద్రపోయినప్పటికీ" అని అనడం ద్వారా తెలియజేశారు, కనుక, పొసగుతుంది. బాహ్య వస్తువులను అనుసంధించే స్థితిలో లేకుండా ఉన్నాడు, రాముడు– అని భావం. ఆ విధంగా ఉండే రాముని " నరోత్తమః "అన్నాడు. వాల్మీకి. ప్రేయసికి దూరమైతే ఈ విధంగా నిద్ర లేకుండా బాధపడడమే పురుషోత్తముని లక్షణం– అని ఇక్కడ భావం.

"న చ తేన వినా నిద్రాం లభతే పురుషోత్తమః,

మృష్ట మన్న ముపానీత మశ్నాతి న హి తం వినా"

(శ్రీరామాయణం– బాలకాండ– 19– 29)

(పురుషోత్తముడైన రాముడు కూడా లక్ష్మణుడు తోడుగా లేకపోతే నిద్రపోడు. తనకోసం తీసుకొని వచ్చిన రుచికరమైన భోజనాన్ని కూడా లక్ష్మణుడు లేకుండా భుజించడు) అని తనకు చాలా ఇష్టమైన తమ్ముడు అయిన లక్ష్మణుడు దూరమైతే, శ్రీరామునకు నిద్ర రాదు. ఎందుకంటే, అతడు పురుషోత్తముడు కనుక– అని అన్నాడు, వాల్మీకి మహర్షి. ఇంతకు ముందు ప్రస్తావించిన "న చ తేన వినా నిద్రామ్" అనే ప్రమాణంలో " సీతా! " అని మధురంగా మాటను పలుకుతూ రాముడు మేల్కొంటున్నాడు– అని వాల్మీకి అన్నాడు. సీత యొక్క వేలాయుధం వంటి కన్నులకు లక్ష్యం అయినందువల్లనే రామునకు ఇటువంటి దశ ఏర్పడింది. కనుక, మేల్కొనిన వెంటనే ఆమె పేరే రాముని నోటి నుండి వస్తున్నది –అని భావం.

ఈ విధంగా రాముడు పడే పాట్లను నేను పడుతున్నాను– అని ఇక గోదాదేవి అంటున్నది.

(ఇనవేల్ నెడుకణ్ గళ్ ఇమై పొరుందా) పలు వేలాయుధాలను ఏకముకంగా చేర్చి పెట్టినట్లుగా ఉన్నవి– అని అర్థం. వేలాయుధం దెబ్బ తగిలినట్లయితే, దెబ్బ తగిలి పడిపోయినట్లుగా, ఈ కన్నుల చూపులకు లక్ష్యం అయినవాడు వీటికి జతుడై పడిపోవాలి. వేలాయుధం పొడుగుగా ఉండడానికి ఉపమానం అవుతుందే తప్ప, ఈ కన్నుల వైశాల్యానికి అది ఉపమానం కాలేదు. " ఇటువంటి కన్నులకు లక్ష్యం అయిన అతడు నిద్ర లేకుండా ఉండవలసి ఉండగా, నా కంటి రెప్పలు మూసుకొని నిద్ర రావడం లేదు– అని అంటున్నది.

(పల నాళుమ్ తున్బ క్కడల్ పుక్కు) విరహాన్ని సహించలేనందువల్ల కలిగిన దుఃఖసముద్రంలో పలు దినాలుగా నేను మునిగి ఉన్నాను.

ఈ సముద్రం నుండి బయటపడి తీరాన్ని చేరడానికి ఏదైనా ఒక తెప్ప దొరకలేదా? అని అంటే,

(వైకుందన్ ఎన్బదోర్ తోణి పెఱాదుఴల్ కిన్టేన్) ఏదైనా ఒక తెప్ప దొరుకుతుందా? అని అంతటా వెతికాను. దివ్యక్షేత్రాలైన అర్చావతార స్థలాలలో ప్రవేశించి, భగవంతుని అనుభవించి తీరాన్ని చేరవచ్చు- అని చూస్తే, ఆ స్వామిని సంశ్లేషించడం, అతనితో మాటలను పలకడం మొదలైనవానిని చేయలేనందువల్ల నాకు దుఃఖ సముద్రం నుండి తీరాన్ని చేరడానికి సాధ్యం కాలేదు. అందువల్ల సంశ్లేషించడం, మాటలను పలకడం మొదలైన వానని చేసిన విభవావతారాలను తెప్పగా చేసుకొని తీరాన్ని చేరవచ్చునా? అని చూస్తే, అవి చాలా కాలం ముందు పూర్తి అయినవి అయినందువల్ల, వాటిని పురస్కరించుకొని తీరాన్ని చేరడం సాధ్యం కాలేదు. ఇందువల్ల, ఈ అన్ని తిరుమేనులకు మూలమూర్తి అయిన పరత్వం అనే ద్రోణిగా సహాయంగా చేసుకొని తీరాన్ని చేరవచ్చు- అని చూస్తే, వైకుంఠుడు అనే ద్రోణికూడా మహాసముద్రానికి ఒక కొయ్యి తెప్ప వలె అయ్యేటట్లుగా, నా ప్రేమ తీరాలను మించి ప్రవహిస్తున్నందున ఆ ద్రోణి కూడా లభించనిదిగాను, ప్రయోజనం లేనిదిగాను అయినది. అందువల్ల నేను దుఃఖాన్ని అనుభవిస్తున్నాను- అని అంటున్నది.

(అన్బుడైయారై ప్పిరివుఱు నోయ్ అదు నీయుమ్ అఱిది) కోకిలా! విశ్లేష దుఃఖాన్ని భరించలేకపోవడం వల్ల కలిగే బాధను నీవు కూడా తెలియగలవు కదా. " కాదలియోడుడన్ వా**ఴ్** కుయిలే! " (నీ ప్రియ సహచరితో కూడి ఉండే కోకిలా!) అని ఇంతకు ముందు పాశురంలో చెప్పినట్లు కలసి ఉండేటప్పుడు, విడిపోయినప్పుడు కలిగే బాధను నీకు కూడా తెలుసు- అని చెప్పడం ఏ విధంగా పొసగుతుంది? అని అంటే, " సంయోగాః విప్రయోగాంతాః" (రామాయణం {కాండ -105- 16) (ప్రేయసితో కలసి ఉండడం అనేది విడిపోవడంతో పూర్తి అవుతుంది) అనే విషయాన్ని తెలిసినది కనుక, కోకిల కూడా దాన్ని తెలిసి ఉంటుంది-అని భావించి పలుకుతున్నది. తనకు నాయకుడు దుఃఖ సముద్రాన్ని కలిగించడాన్ని అనుభవించి తెలిసినది కదా, ఈమె.

"ఇక ఇపుడు నేను చేయవలసినది ఏమి? " అని కోకిల అభిప్రాయంగా భావించి, ఇక గోదాదేవి పలుకుతున్నది.

(పొన్ పురై మేని) తనతో కలసి ఉండేటప్పుడు బంగారం వలె ప్రకాశించే రూపంతో కూడి ఉండడాన్ని గుర్తుగా పలుకుతున్నది. ఇప్పుడు విడిపోయిన సమయంలో కూడా అతని రూపం ఆ విధంగానే ఉంటుంది– అని భావిస్తున్నది.

"ఉపవాసకృశాం దీనాం నిఃశ్వసంతీం పునః పునః,

దదర్శ శుక్లపక్షాథౌ చంద్ర రేఖామివామలామ్"

(శ్రీరామాయణం – సుందరకాండ– 15 –19)

(ఉపవాసం వల్ల కృశించి ఉన్నది, మాటిమాటికి నిఃశ్వాసాన్ని విడుస్తున్నది అయిన సీతాదేవిని శుక్లపక్షం ఆరంభంలో కలంకం లేకుండా వెలిగే చంద్రకళనువలె హనుమంతుడు చూసాడు) అనే విధంగా తనను విడిచి ఉండేటప్పుడు అతడు పడే బాధను చూచి తెలిసినది కదా. విరహాన్ని సహించలేక పోవడం చేత నావలె బాధను పొంది, శరీర కాంతి కోల్పోయి ఉన్నవాడైతే, నేను కోకిల కాలిలో పడేవరకు అతడు ఆలస్యం చేస్తాడా? నేరుగా వచ్చి ఉండడా? అని భావించి, "పొన్ పురై మేని" అని నిష్ఠూరంగా పలుకుతున్నది– అని కూడా చెప్పవచ్చు.

(కరుళక్కొడి యుడై) గరుడుడు అనే ధ్వజాన్ని కలిగినవాడు– అని అర్థం. బాధను పొందినవారిని రక్షించడం కోసంగా ధ్వజాన్ని కట్టుకొని నిలిపి ఉన్నవాడు కనుక, నీవు కూసినట్లయితే తప్పకుండా అతడు వస్తాడు –అని భావం.

(పుణ్ణియన్)

"ఆనృశంస్యం పరో ధర్మః త్వత్త ఏవ మయా శ్రుతః"

(రామాయణం –సుందరకాండ– 38 –41)

(జాలి అనేది గొప్పదైన ధర్మం –అని నీ వల్లనే నేను తెలుసుకున్నాను) అనే విధంగా జాలినే ముఖ్యమైన ధర్మంగా కలవాడు కదా, అతడు.

ఈ ప్రమాణంలో "జాలి గొప్ప ధర్మం" అని నీ దగ్గర నుండే విన్నాను– అని సీతాదేవి చెబుతున్నది. ఈ వాక్యంలో " తెప్ప ఎక్కినవానిని నది మధ్యలో కూలిని అడిగితే అతనికి ఇవ్వకుండా ఉండడానికి సాధ్యం కానట్లు, నీవు నేను కూడి, సంతోషం అనుభవిస్తూ ఉండేటప్పుడు, "ధర్మాలలో గొప్పదిగా నీవు ఇష్టపడేది ఏది? " అని నేను అడిగాను. ", ఇతరులు బాధపడడాన్ని చూచి నేను సహించలేను. దయ అని, జాలి అని, కరుణ అని చెప్పబడే ఈ గుణాన్ని నేను గొప్ప సారమైన ధర్మంగా భావిస్తున్నాను" అని బదులు నీవు చెప్పావు. ఈ మాట, నీ దూత అయిన హనుమంతుని నోటి ద్వారా ఇప్పుడు నీవు పంపించే శాస్త్రాలలో వ్రాయబడిన మాటవంటిది కాదు. నీ నోటితోనే నీవే చెప్పగా, నేను నా చెవుల ద్వారా విన్నమాట, ఇది. "ఈ మాటను ఇతరులు ఆచరించాలి "అనే అభిప్రాయంతో నీవు చెప్పావే తప్ప, నీవు ఆచరించడం కోసంగా చెప్పలేదు– అనే విషయాన్ని ఇప్పుడు నన్ను విడిచిపెట్టి, నన్ను బాధపడేటట్లుగా చేయడాన్ని బట్టి తెలిసికుంటున్నాను –అని శ్రీరాముడు తనను విశ్లేషించి చేశాడు –అనే బాధతో సీతాదేవి హనుమంతుని దగ్గర శ్రీరాముని గూర్చి ఈ మాటను పలికింది కదా. " పుణ్ణియన్" అని అనడం ద్వారా ఆ మాటల అర్థాన్ని గోదాదేవి ఇక్కడ తెలియజేస్తున్నది.

(కుయిలే! ప్పుణ్ణియనై వర క్కూవాయ్) ఇతరులు దుఃఖాన్ని పొందడానికి చూచి సహించలేనివాడే, అతడు. కరుణ లేనివాడు కాదు. అందుచేత అతని మనసును నీవు ఉపదేశంతో సంస్కరించవలసిన ఆవశ్యకత లేదు. నీవు అతడు ఉండే చోటకు వెళ్ళి, నీ మధురమైన స్వరంతో నా స్థితిని కొంచెం తెలియజేసినట్లయితే, అతడు వెంటనే వచ్చి తీరుతాడు– అని అంటున్నది.

★★★★★

మెన్నడై యన్నమ్ పరన్దు విళైయాడుమ్ విల్లిపుత్తూరుఱైవాన్తన్
పొన్నడి కాణ్బతోరాశైయినా లెన్ పొరు కయల్కణ్ణిణై తుఞ్జా
ఇన్నడిశిలొడు పాలముతూట్టి ఎడుత్త ఎన్ కోలక్కిళియై
ఉన్నొడు తోழமై కొళ్లువన్ కుయిలే ! ఉలకళన్దాన్ వర క్కూవాయ్ 5

మెల్ నడై అన్నమ్ = మందగమనాన్ని కల హంసలు, పరన్దు = అంతటా వ్యాపించి, విళైయాడుమ్ = క్రీడించడానికి తగిన చోటు అయిన, విల్లిపుత్తూర్ = శ్రీవిల్లిపుత్తూర్‌లో, ఉఱైవాన్ తన్ = వేంచేసి ఉండే భగవానుని, పొన్ అడి = బంగారు వలె స్పృహణీయాలైన పాదాలను, కాణ్బతు ఓర్ ఆశైయినాల్ = దర్శించడంలో ఉండే ఆశచేత, పొరు కయల్ ఎన్ కణ్ ఇణై = పరస్పరం స్పర్ధించే రెండు కోర మీనులవంటి నా నేత్రాలు, తుఞ్జా = నిద్రించడం లేదు, కుయిలే = ఓ కోయిలా!, ఉలకు అళన్దాన్ = (త్రివిక్రముడై) లోకాలను కొలిచిన స్వామి, వర = వచ్చేటట్లుగా, కూవాయ్ = నీవు కూయాలి (ఆ విధంగా నీవు కూస్తే), ఇన్ అడిశిలొడు పాల్ అముతు ఊట్టి ఎడుత్తు ఎన్ కోల క్కిళియై = బెల్లపు పాయసాన్ని, పాలపాయసాన్ని తాగించి పెంచిన నా అందమైన పెంపుడు చిలుకను, ఉన్నొడు = నీతో, తోழమై కొళ్ళువన్ = స్నేహం చేసేటట్లు చేస్తాను.

వ్యా :- అఙ్జామ్బాట్టు. (మెన్నడై యన్నమ్ పరన్దు విళైయాడుమ్) ఊరాక త్తన్నినమే పెరుత్తిరుక్కుమాయ్‌త్తు. పరమపదత్తిలే నిత్యసూరికళ్ ఓలక్కమ్ కొడుక్క విరుక్కిఱవన్, అత్తై విట్టు ఎన్నోడు సజాతీయపదార్థఙ్గళ్ కణ్డు పోతుపోక్కుకైక్కాక వన్దో ఇఙ్గు వన్దు నిఱ్కిఱతు! "వైకున్ద నెన్బతోర్ తోణి పెఱా తుழల్ కిన్ఱేన్" ఎన్ఱై ప్రాప్తమ్; అతు దూరస్థమాకైయాలే. తనక్కాక వన్దు నిఱ్కిఱ విడత్తిలే కాణప్పెఱాతే నోవుపట్టు క్కణ్ణుఱఙ్గాతే యిరున్దాళ్ ఎన్ఱాల్, ఇతు శేరుమ్బడి ఎఙ్ఙనే ?" ఎన్ఱు నాన్ జీయరై క్కేట్టేన్. "ఉళ్ళు పుక్కాల్ కుటి యழియామే నమ్మైప్పోలే పోరవల్లవళల్లళ్. శ్రీభరతాழ్వానైప్పోలే మోహిప్పాళొరుత్తియాయ్‌త్తు. ఉళ్ళే కొడు పుకిల్, అన్ద శీలగుణత్తై క్కణ్డవాఱే ఇవళ్ మోహిత్తు క్కిడక్కుమ్, పిన్నై "ఇవళై యిழక్కవొణ్ణాతు" ఎన్ఱరుళిచ్చెయ్‌వర్. (ఇழై కొళ్ శోతి)ఇత్యాది. "పరిహారమ్ శొల్లుకిఱవర్‌కళ్ తాఙ్గళే పడుకులై యడిత్తికోళ్. నీఙ్గళ్ కొడుపుక్కు క్కాట్టి క్కొడుత్తికోళ్" ఎన్నుమ్బడియిఱే యిరుప్పతు. పిఱర్‌క్కు క్కాట్టుకైక్కాక వన్దు నిఱ్కిఱవన్ తిరువడికళ్ కాణ వేణు మెన్ను మాశైయినాలే.

(ఎన్ పొరు కయల్ కణ్ణిణై తుఞ్జా) ఇక్కణ్ణుక్కు ఇలక్కానవన్ పడుమత్తై త్తాన్ పడానిన్ఱాళాయ్‌త్తు. పొరానిన్ఱుళ్ళ కయల్ పోలేయాయ్, ఒన్ఱుక్కొన్ఱు ఒప్పాన కణ్గళానవై ఉఱఙ్గా. (ఇన్నడిశిలిత్యాది) పిఱరోడు తోழమై కొళ్ళుకైక్కు అవకాశ మిల్లాతపడి శ్లాఘిత్తు క్కొణ్డు పోరుకిఱ ఎన్ కిళియై, ఇప్పడి నాన్ ఉపలాలనమ్ పణ్ణిక్కొణ్డు పోరుకిఱ కిళియై,

ఉన్నోడు తోழమై కొళ్ళువిప్పన్. అతుక్కు క్కడవాళ్ తానే. (ఉలకళన్దానిత్యాది) ఇత్తోడే తోழమైకొళ్ళుకై యాకిఱ ఏழ்ழ మునక్కు; ప్పేఱు ఎనక్కు కైప్పడుమ్. ఎల్లారోడుమ్ వరైయాతే పొరున్దుమవన్ వర క్కూవుకై ఉనక్కు కార్యమ్. గుణాగుణనిరూపణమ్ పణ్ణాతే, వసిష్ఠచణ్డాళవిభాగ మఱ ఎల్లారోడుమ్ పొరున్దుమవన్ వరుమ్బడి కూవ ప్పారాయ్.

అరు :- అఞ్జామ్బాట్టు. (మెన్నడై యిత్యాది) అన్న నడైయాకైయాలే అన్నజ్గళై (తన్నినమ్) ఎన్గిఱతు. తాత్పర్యాన్తర మరుళిచ్చెయ్కిఱార్ (పరమపదత్తి లిత్యాది). (వన్దు నిఱ్కిఱతు) అతు ఇప్పోతు కాణ్గిఱిలో మెన్దు వెఱుప్పు. ఉళ్ళే కొణ్డుపోనాల్ ఈడుపడుత్తుమో? ఎన్న; అరుళిచ్చెయ్కిఱార్ (ఇழైకొళిత్యాది) "పొన్"- అழకు. "తాழమై కొళ్ళువన్"- తోழమై క్కొళ్విప్పన్. (పిఱరోడు తోழమై కొళ్ళుకైక్కు అవకాశ మిల్లాతపడి) ఎన్గతు- ఇజ్గే ఒరు కుఱై ఉణ్డానాలిఱే శిలరోడు తోழమై కొళ్ళుకైక్కు అవకాశ ముళ్ళతు- ఎన్టపడి. కుయిలోడే తోழమై కొళ్విక్కైయావతు- తన్ కార్యమ్ శెయ్తాల్ తానుమ్ శేషమాయ్, తన్నుడై మైయైయుమ్ అతుక్కు శేషమాక్కుకై ఎన్దు స్వాపదేశమ్. 'కొళ్ళు" (కొళ్ళువన్) ఎన్నాతే, "కొళ్విప్పన్' ఎన్బానెన్? ఎన్న, అరుళిచ్చెయ్కిఱార్ (అతుక్కు ఇత్యాది). (అతుక్కు క్కడవాళ్ తాన్) ఎన్టతు. ఫలితమ్. అతావతు- అన్ద క్కిళియైప్పోలే ఉన్నైయు ముపలాలిప్ప నెన్టపడి. సాధనత్వశజ్కా నివృత్త్యర్థమ్ (ఎల్లారోడు మిత్యాది). కార్యమ్- అల్పమ్, పేఱు- అధికమ్, అతావతు. కూవుకై అల్పమాయ్, సంశ్లేషమ్ అధికమాయిరుక్కుమ్ - ఎన్టపడి.

అయిదవ పాశురం –

అవతారిక – "వటపత్ర శాయిని నేను దర్శించేటట్లు నీవు కూయాలి" అని ఇందులో గోదాదేవి అంటున్నది.

వ్యాఖ్యానమ్ – **(మెన్నడై అన్నమ్ పరందు విళైయాడుమ్)** ఊరంతా పూర్తిగా హంసల సమూహమే వ్యాపించి ఉన్నది. హంసల నడకల వంటి అందమైన నడకలను కలిగిన గోదాదేవి అవతరించిన తరువాత,

(విల్లిపుత్తూర్ ఉఱైవాన్ తన్) పరమపదంలో నిత్య సూరులను చూచి ఆనందించేవాడు, దానిని విడచి పెట్టి, నా వంటి నడకల అందాన్ని కలిగిన హంసలను చూసి కాలక్షేపం చేయడం కోసం ఆ హంసలు అంతటా వ్యాపించి క్రీడించే ఈ ఊరిలో వటపత్ర శాయి రూపంలో వచ్చి వేంచేసి ఉన్నాడు.

(విల్లిపుత్తూర్ ఉఱైవాన్ తన్ పొన్నడి కాణ్బదోర్ ఆశైయినాల్) వటపత్ర శాయి స్వామి యొక్క అందమైన శ్రీచరణాలను దర్శించాలి– అనే సాటి లేని ఆశతో "వైకుందన్ ఎన్బదోర్ ★తోణి పెఱాదుழల్ కిన్దేన్" అని అనడం తగి

ఉన్నది. పరమపదం చేతికి అందనంత దూరంలో ఉన్నందువల్ల, ఈమెకు దర్శనం ఇవ్వడం కోసం వటపత్ర శాయి శయనించి ఉండేటప్పుడు, ఆ స్వామిని చూడలేక దుఃఖాన్ని పొంది నా కన్నులు మూతబడకుండా ఉన్నాయి" అని గోదాదేవి ఏ విధంగా పొసగుతుంది? " అని నమ్బిళ్ళై నంజీయర్ అనే ఆచార్యులను ప్రశ్నించగా, దానికి నంజీయర్ " ఈమె కోవెల లోపలకు ప్రవేశిస్తే, మనవలె ఏ వికారం లేకుండా తిరిగి రాగలిగినది కాదు కదా. ఈమె, శ్రీరాముని చూసిన భరతునివలె, వ్యామోహం పొంది పడిపోయే స్థితిని కలిగినది కదా. ఈమెను కోవెల లోపలకు తీసుకుని వెళ్లకుండా, ఆ స్వామి యొక్క సౌలభ్య గుణాన్ని చూచి ఈమె మోహించి పడిపోవడాన్ని చూసి, ఈమెను కోల్పోవలసి వస్తుందో! ఏమో! అని భయపడిన ఈమెకు చెందిన బంధువులు ఈమెను కోవెల లోపలకు వెళ్ళనివ్వకుండా అడ్డుకునేవారు అయినందున, ఈ విధంగా ఈమె అనడం చాలా పొసగుతుంది– అని అన్నారు –అనే ఒక ఐతిహ్యం అనుసంధించదగినది.

ఈ సందర్భంగా "కుழையుమ్ వాన్మకత్తేழైయై త్తొలైవిల్లి మంగలమ్ కొండు పుక్కు, ఇழைకొళ్ శోది శెందామరై కట్పిరాన్ ఇరుందమై కాట్టినీర్" (తిరువాయ్ మొழி – 6–5–5) ॥ భగవంతుని గుణాలలో కరిగిపోయే, ప్రకాశించే ముఖాన్ని కలిగిన ఈ బేలను తులవిల్లి మంగలం అనే క్షేత్రానికి తీసుకుని పోయి, గొప్ప ఆభరణాల కాంతిని కలవాడు, పుండరీకాక్షుడు అయిన స్వామి కూర్చుని ఉండే సన్నివేశాన్ని మీరే చూపించారు) అనే పాశురంలో పరాంకుశ నాయకి– నాకు ప్రేమవ్యాధి వస్తే, దానికి పరిహారం చెప్పవలసిన తల్లులు అయిన మీరే, తులవిల్లి మంగలం అనే క్షేత్రానికి తీసుకొని పోయి, అక్కడ ఉండే స్వామి నేత్రసౌందర్యాన్ని, ఆ స్వామి కూర్చుని ఉండే అందాన్ని నాకు చూపించి, నాకు ఆ స్వామి విషయంలో మోహాన్ని కలుగజేశారు. మీరే కోవెలకు తీసుకుని పోయి నన్ను చూపించి, నన్ను ఆ స్వామికి అధీనం చేశారు కదా– అని పలికిన విషయం కూడా ఇక్కడ అనుసంధించదగినది.

(ఉట్రైవాన్ తన్ పొన్నడి కాణ్బదోర్ ఆశైయినాల్) ఇతరులకు చూపించడం కోసమే వచ్చి, పడరాని పాట్లను పడుతున్న బంగారంవలె అందమైన ఆ స్వామి శ్రీచరణాలను దర్శించాలి– అనే ఆశతో,

(ఎన్నొరుకయల్కణ్ణిణై తుంజా) పరస్పరం తగవులాడుకొనే రెండు చేపలవలె ఉన్నవై, ఆ స్వామిని చూడడం కోసం మిక్కిలిగా తహతహలాడుతున్నవై, ఒకదానితోఆ ఇంకొకటి పోలి ఉండే నా రెండు కళ్ళు నిద్ర లేకుండా ఉన్నాయి. ఈ నేత్రాలు అనే బాణాలతో కొట్టబడిన అతడు పడవలసిన పాట్లను ఈమె పడుతున్నది కదా.

(ఇన్నడిశిలొడు పాల్ అముదూట్టి ఎడుత్త ఎన్ కోల క్కిళియై ఉన్నొడు తోழமై కొళ్ళువన్ కుయిలే!) నీకు చాలా కాలంగా ఒక కొరత ఉన్నది– అని నాకు తెలుసు. తీయని అన్నాన్ని, పాలును తినిపించి, నాచే పెంచబడి, నాతో తీయని పలుకులను పలుకుతూ, వేరెవరి దగ్గర స్నేహాన్ని చేయడానికి సమయం లేకుండా ఉండే నేను పెంచే చిలుకతో స్నేహాన్ని చేయాలి– అని చాలా కాలంగా నీవు ఆశపడుతున్నట్లుగా నాకు తెలుసు. ఆ చిలుకకు నాయకి అయిన నేనే దానిని నియమించి, నీతో స్నేహాన్ని చేసేటట్లుగా చేసి, నీ ఆశను తీరుస్తాను –అని అర్థం.

స్వాపదేశంలో– కోకిల ఆచార్యుని తెలుపుతుంది కనుక, "నీతో స్నేహాన్ని చేయిస్తాను" అనకుండా, " నీతో స్నేహాన్ని కలిగిస్తాను" అని అనడం ఎందుకంటే, "నేనే ఆచార్యులకు దాసినై, నా దాసులనుకూడా అతనికి దాసులుగా చేస్తాను" అని అరుదైన అర్థం ధ్వనించడం కోసం. ఆ చిలుకకు చేసే ఉపచారాలు అన్నీ నీకు చేస్తాను– అనే అర్థం కూడా ఇక్కడ ధ్వనిస్తున్నది.

(ఉలగళందాన్ వర క్కూవాయ్) గుణంలో ఉన్నతులు, తక్కువవారు –అనే తేడా ఏమీ చూడకుండా, తాకినట్లయితే పవిత్రంగా చేసే ఉత్తమ బ్రాహ్మణులు, తాకడానికి తగనివారైన చండాలురు– అనే తేడా లేకుండా, అందరినీ, ఏ క్రమాన్ని చూడకుండా, తన శ్రీపాదాలతో స్పృశించినవాడైన త్రివిక్రముడు వచ్చి నన్ను ఆలింగనం చేసుకునేటట్లు నీవు కూయాలి. నాకు ఈ భాగ్యం కలిగేటట్లుగా నీవు చేస్తే, నేను చిలుకతో స్నేహాన్ని పొందే భాగ్యాన్ని నీకు కలిగేటట్లు నేను చేస్తాను. నీవు చేయవలసినది కూయడం– అనే ఒక చిన్న కార్యం. నాకు, నీకు లభించే లాభం చాలా గొప్పది. అతడు, అందరితో ఏ తేడా లేకుండా కలసి ఉండేవాడు కనుక, నీవు కూసినట్లయితే, కార్యం తప్పకుండా నెరవేరుతుంది –అని భావం.

★★★★★

ఎత్తిశైయు మమరర్ పణిన్దేత్తు మిరుడికేశన్ వలి శెయ్య
ముత్తన్న వెణ్ముఱువల్ శెయ్య వాయు ములైయుమ్ అ*ழ*క*ழி*న్దేన్ నాన్
కొత్తలర్ కావిల్ మణిత్తడమ్ కణ్పడై కొళ్ళు మిళఙ్గుయిలే! ఎన్
తత్తువనై వర క్కూకి*ற்றி*యాకిల్ తలైయల్లాల్ కైమ్మాఱిలేనే. 6

కొత్తు = పూల గుత్తులు, అలర్ = వికసించే చోటు అయిన, కావిల్ = తోటలో, మణి తడమ్ = అందమైన ఒకచోట, కణ్ పడై కొళ్ళుమ్ = నిద్రపోతున్న, ఇళమ్ కు యిలే = చిన్న కోయిలా!, ఎత్తిశైయుమ్ =అన్ని దిక్కులలోను, అమరర్ పణిన్దు ఏత్తుమ్= దేవతలు స్తుతించి, నమస్కరించేట్లుండే గొప్పతనాన్ని కల, ఇరుడీకేశన్ = చూచినవారి ఇంద్రియాలను అన్నిటినీ కొల్లగొట్టగల భగవానుడు, వలి శెయ్య = (తనను నాకు దర్శింపజేయకుండా) మాయలను చేయగా (అందువల్ల), నాన్ = నేను, ముత్తు అన్న వెణ్ ముఱువల్ = ముత్యాలవంటి తెల్లని చిఱునవ్వు, శెయ్య వాయుమ్ = ఎఱ్ఱని అధరం, ములైయుమ్ =స్తనాలు (అనే వీని), అ*ழ*కు అ*ழி*న్దేన్ = అందం అంతా పోయేటట్లుగా వికారాన్ని పొందాను, ఎన్ తత్తువనై = నా ఔన్నత్యాన్ని తిరిగి పొందడానికి మూల కారణం అయిన ఆ భగవానుని, వర కూకి*ற்றி* ఆకిల్ = ఇక్కడకు వచ్చేటట్లు నీవు కూయగల్గినట్లయితే, తలై అల్లాల్ = నేను జీవించి ఉన్నంతకాలం, నా తలను నీకాలిపై పెట్టడం తప్ప, కైమ్మాఱు ఇలేన్ = ఇంకొక ప్రత్యుపకారం దేనినీ (నీకు) చేయలేను.

వ్యా :- ఆఱామ్పాట్టు. (ఎత్తిశైయు మిత్యాది) పార్త్త ప్పార్త్త విడ మెఙ్గుమ్ దుర్మానికళాయిరుక్కక్కడవ బ్రహ్మాదికళ్, తన్దాముడైయ అభిమానఙ్గళ్ ముఱిన్దు తిరువడికళిలే వి*ழு*న్దు జితరానమై తో*ற்ற* స్తోత్రాదికళ్ పణ్ణానిఱ్పర్కళాయ్‌త్తు. ఇప్పడి సర్వసమాశ్రయణీయనా యిరుక్కిఱవన్. ఎన్ సర్వేన్ద్రియఙ్గళైయుమ్ అపహరిత్తు త్తన్నై ఎనక్కు క్కాట్టాతే మిఱుక్కుక్కళై ప్పణ్ణ, ముత్తు ప్పోన్ఱ ముఱువలుమ్, శివన్ద అధరముమ్ ఓరిడు శివప్పు వేణ్డాత ములైయుమ్ అ*ழ*క*ழி*న్దేన్ నాన్. ఎన్నై మిఱుక్కుక్కళ్ పణ్ణుకైక్కాక త్తన్ జీవనత్తైయుమ్ అ*ழி*యానిన్ఱాన్. 'ఈషదున్నమ్య పాస్యామి' (రామా.యుద్ధ.5-13) ఎన్బాళ్ ఇవళన్టే.

(కొత్తలరిత్యాది) అవన్ విభూతి అ*ழி*యానిఱ్క, నోక్కాతే నీ కిడన్దు ఉఱఙ్గుమ్బడియాయన్టో ఉన్ శెరుక్కు ఇరుక్కిఱతు! నాన్ ఇప్పడి నోవు పడానిఱ్క ప్పడుక్కైయిలే పొరున్దుమ్బడియా యిరుక్కిఱతన్టో ఉన్ దశై. (ఎన్ తత్తువనై వరక్కూ, కి*ற்றி*యాకిల్) ఎనక్కు సత్తాహేతువానవన్ వరుమ్బడి కూవవల్లై యాకిల్. ఇతు కూవి

యఴైక్కవేణ్డుమ్బడి అవన్ వరవు తాఴ్క్కచ్చెయ్తేయుమ్, తన్ సత్తై అవనెన్ఱిరుక్కిఱాళ్ కాణుమ్. "రావణన్ మాయా శిరస్సై క్కాట్టిన పోతుమ్, 'సార్వభౌమనా యిరుప్పానొరువన్ కైప్పిడిక్క క్కడవన్' ఎన్ఱాఱ్పోలే 'జ్యోతిర్విత్తుక్కళ్ శొన్నవైయుమ్ పలిక్కక్కణ్డిలేన్' ఎన్ఱు ఇఙ్గనే శిలవఱ్ఱైచ్చొల్లి, ఇక్కాలత్తిల్ స్త్రీకళ్ పొయ్యే కణ్ణనీరై విఴవిట్టిరుక్కుమాపోలే, ఇవళుమ్ ధరిత్తిరుక్కైక్కు అడియెన్ ?" ఎన్ఱు నాన్ జీయరై క్కేట్క; 'జ్ఞాన మన్ఱు ఇవళ్ జీవనత్తుక్కు హేతు, పెరుమాళ్ సత్తై యాయ్త్తు. అవర్ ఉళరాకైయాలే ఇరున్దాళ్ కాణుమ్" ఎన్ఱరుళిచ్చెయ్తార్. తాన్ ఉళనాకిల్ నాన్ ఉళేనామ్బడి యాయిరుక్కిఱవన్ వరుమ్బడి కూవవల్లైయాకిల్.

(తలై యల్లాల్ కైమ్మాఱిలేన్) పెఱ్ఱి- కిఴక్కుక్కు ప్పోనవిడత్తిలే "ఇతుక్కు ప్పొరుళెన్' ఎన్ఱు ఎన్నై చ్చిలర్ కేట్టార్గళ్. "నమ్ ఇవన్ వరుమ్బడి కూవవల్లైయాకిల్ ఉనక్కు ప్రత్యుపకారమాక ఎన్ తలైయై త్తరుమత్తనైయిఱే. ఎన్ఱు శొల్లుకిఱాళ్" ఎన్ఱు శొన్నేన్; "ఇవ్వఴివాక మాట్టాతు ఇతుక్కు ప్పొరుళ్' ఎన్ఱిరున్దేన్, "ఇవ్విడత్తుక్కు జీయర రుళిచ్చెయ్యుమ్బడి ఎన్" ఎన్ఱు కేట్టార్; "నీ పణ్ణిన ఉపకారత్తుక్కు ఇత్తలైయాల్ శెయ్వతొన్ఱుణ్డో !" ఎన్ఱు ఎన్తలైయై ఉనక్కాక్కి, "కాల మెల్లామ్ ఉన్ కాలిలే వణఙ్గి వర్త్తిక్కుమత్తనై- ఎన్గిఱాళ్ -"ఎన్ఱరుళిచ్చెయ్వర్" ఎన్ఱేన్. పోరక్కొణ్డాడి అరుళి, "నాన్ పతినోరురు తిరువాయ్మొఴి కేట్టేన్. తిరుమొఴి కేట్టు ప్పెఱ్ఱిలేన్. పోన విడఙ్గళిలే ఎన్నై చ్చిలర్ కేట్టాల్ అరుళిచ్చెయ్యుమతువే ఎనక్కుత్తోఱ్ఱి నానుమ్ శొల్లుమ్బడి ప్రసాదిక్కవేణుమ్" ఎన్ఱు వేణ్డిక్కొణ్డేన్, అవరుమ్ అప్పడి ప్రసాదిత్తరుళినార్. "ఒరు వరలాభత్తాలే ఇవై అఱియప్పోకాతు, శ్రవణఙ్గొణ్డే యఱియవేణుమ్" ఎన్ఱు అరుళిచ్చెయ్తార్"- ఎన్ఱరుళిచ్చెయ్వర్.

అరు :- ఆఱామ్బాట్టు. (ఎత్తిశైయు మిత్యాది) "ముఱువల్" -పల్. ఇవళ్ అవయవమ్ అవనుక్కు జీవనమో? ఎన్న; అరుళిచ్చెయ్కిఱార్ (ఈషదున్నమ్యేత్యాది) (అవన్ విభూతి అఴియానిఱ్క) ఎన్ఱతు- "ముత్తన్న వెణ్ ముఱువల్" ఇత్యాదియై. "మణి" -అఴకు. "తడమ్"- పెరుమై, "కణ్పడై"- ఉఱక్కమ్. "తత్తువన్"- మెయ్యన్. "తలై" -అఞ్జలి. "కైమ్మాఱు"- ప్రత్యుపకారమ్. తత్వమ్- స్వరూపమాయ్, సత్తాహేతువాన ఆత్మావై చ్చొల్లుకిఱతు. (సత్తై) ఉణ్మై. అవన్ ఇవళుక్కు సత్తై ఎన్నుమతుక్కు సంవాదమ్ అరుళిచ్చెయ్కిఱార్ (రావణ నిత్యాది). "తలై యల్లాల్" ఎన్గిఱ పదత్తుక్కు సంవాదముఖేన అర్థ మరుళిచ్చెయ్కిఱార్ (పెఱ్ఱి యిత్యాది). (తలైయై త్తరుమ్) ఎన్ఱతు- తలైయాలే వణఙ్గుకై- ఎన్ఱు పెఱ్ఱిక్కు వివక్షై. పెఱ్ఱి తామ్ అరుళిచ్చెయ్త అర్థమ్ తమ్ తిరువుళ్ళత్తుక్కు పొన్దిరామైయాలే, నమ్బిళ్ళైయై, "నఞ్జీయర రుళిచ్చెయ్యుమ్ సమ్ప్రదాయమాన అర్థ మేదు ?"

ఎన్లు కేట్క, అవరరుళిచ్చెయ్‌తపడి- (తలైయై ఉనక్కాక్కి) ఎన్దతు- "సర్వస్య గాత్రస్య శిరః ప్రధానమ్" ఎన్గిఅపడియే "అవయవవిశిష్టనాన ఎన్నై ఉనక్కు శేషమాక్కి, కాల మెల్లామ్ అడిమై శెయ్‌కై యెుழிయ వేఱు ఉపకార మిల్లై" ఎన్దరుళిచ్చెయ్‌తార్. (శ్రవణమ్ కొణ్డే అఱియవేణుమ్) ఎన్దైయాలే- భట్టరుక్కు ఆழ்వాన్ ప్రసాదిత్తరుళినదాకవేణుమ్.

ఆరవ పాశురం –

అవతారిక – "నేను ప్రాణాలను ధరించి నిలుపుకోవడానికి కారణమైన అతడు ఇక్కడకు వచ్చేటట్లు నీవు కూసినట్లయితే, నేను జీవించినంత కాలం నా తలను నీ కాలిలో పొందికగా ఉండేటట్లు చేస్తాను (తలతో నమస్కరిస్తాను)" అని అంటున్నది, ఈ పాశురంలో.

వ్యాఖ్యానమ్ – (**ఎత్తిశైయుమ్ అమరర్ పణిందేత్తుమ్ ఇరుడీకేశన్ వలి శెయ్య ముత్తన్న వెణ్మురువల్ శెయ్య వాయుమ్ ములైయుమ్ అழகழிన్దేన్ నాన్**)

(**ఎత్తిశైయుమ్ అమరర్ పణిందేత్తుమ్**) అందరినీ నమస్కరించే అలవాటు లేని దురహంకారాన్ని కలిగిన బ్రహ్మ, శివుడు, ఇంద్రుడు మొదలైన దేవతలు, చూసిన చోట అంతటా, అన్ని దిక్కులలోనూ భగవంతుని చూచిన వెంటనే, తమ అహంకారాలను విడచిపెట్టి, ఆ స్వామి శ్రీపాదాలలో పడి, తాము అతనికి జితులై ఉండడాన్ని వ్యక్తం అయ్యేటట్లుగా స్తుతి మొదలైనవాటిని చేస్తారు.

(**ఇరుడీకేశన్ వలి శెయ్య**) ఈ విధంగా అందరి చేత ఆశ్రయించదగినవాడై ఉండేవాడు నా ఇంద్రియాలను అన్నిటిని అపహరించి, తనను నాకు కనబడకుండా నన్ను హృషీకేశుడు. బాధ పెట్టగా, అంటే, హృషీకాలు అనే ఇంద్రియాలను నియమించే ఈశ్వరుడు. బాధించగా,

(**ముత్తన్న వెణ్మురువల్ శెయ్య వాయుమ్ ములైయుమ్ అழகழிన్దేన్ నాన్**) ముత్యం వలె తెల్లని నా దంతాలు, ఎర్రని ఆధరాలు, కృత్రిమాలు అయిన అంగరాగాలను అపేక్షించకుండా సహజంగానే అందంగా ఉండే స్తనాలు అందాన్ని కోల్పోయే స్థితిని నేను పొందాను. నా చిరునవ్వు, అధరం, స్తనాలు ఆ స్వామికి ధారకపోషక భోగ్యాలై ఉండగా, నన్ను బాధించడం కోసం వాటిని కూడా పాడు చేస్తున్నాడు.

"కదా ను చారుబింబోష్ఠం తస్యాః పద్మ మివాననమ్,
ఈషదున్నమ్య పాస్యామి రసాయన మివోత్తమమ్"

(రామాయణం– యుద్ధకాండ– 5 –13)

(ఆ సీతాదేవి యొక్క తామర వంటి ముఖాన్ని కొంచెం పైకెత్తి, దొండ పండు వంటి అందమైన ఆధరాన్ని గొప్ప రసాయనాన్ని వలె ఏనాడు నేను పానం చేస్తాను?) అనే విధంగా పలికినవాడు శ్రీరాముడే కానీ, సీతాదేవి కాదు కదా.

(కొత్తలర్ కావిల్ మణిత్తడమ్ కణ్ణడై కొళ్ళుమ్ ఇళంకుయిలే!) పూలు గుత్తులు గుత్తులుగా వికసించే తోటలలో అందమైన ఒకచోట నిద్రించే చిన్న కోకిలా! అతని సంపదలు అయిన ఇవి నశించి పోతూ ఉండగా, వాటిని రక్షించకుండా, బాధ లేకుండా నిద్రించేటట్లుగా కదా నీ గర్వం ఉన్నది. నేను ఈ విధంగా బాధపడేటప్పుడు నీవు సుఖంగా నిద్రపోవడం న్యాయమేనా?

(ఎన్ తత్తువనై వర క్కూశిற்றி యాగిల్) నా సత్తకు కారణమైనవాడు వచ్చేటట్లు నీవు కూయగలిగినట్లయితే– అని అర్థం. “తత్తువన్” అనే పదం దానికి కారణమైనవానిని సూచిస్తుంది. ఈ కోకిల కూసి పిలువవలసినట్లుగా అతడు ఆలస్యం చేస్తూ ఉన్నప్పటికీ, ఆ స్వామి విషయంలో ప్రణయ రోషాన్ని పొందిన ఈ దశలో కూడా అతడే తన సత్తాకారణం అనే వాస్తవాన్ని ఈమె తెలుపుతున్నది. ఈ సందర్భంగా, ఈ క్రింద ప్రస్తావించబడే ఐతిహ్యం అనుసంధించదగినది.

రావణుడు సీతాదేవి దగ్గర శ్రీరాముని మాయా శిరస్సును చూపించి, రాముడు మరణించాడు –అనే దృశ్యాన్ని కల్పించినప్పుడు, “సర్వలోక చక్రవర్తియై ఉండేవాడు ఈ సీతను చేబట్టబోతాడు” అని జ్యోతిష్యులు చెప్పి మాట కూడా అసత్యమైనదే” అనడం వంటి కొన్ని మాటలను పలికి, ఈ కాలంలో ఉండే ప్రాకృత స్త్రీలు భర్తలు మరణించినప్పుడు అయథార్థంగా కన్నీరు విడచి రోదించినట్లుగానే, సీతాదేవి కూడా రోదించింది తప్ప, తన పతి వ్రతా స్వభావానికి తగినట్లుగా “భర్త మరణించాడు” అనే మాటను విన్న వెంటనే ప్రాణాలు విడువలేదే! ఈమె ఉత్తమ స్త్రీగా ఉండడానికి కారణమేమి? అని నంబిళ్ళై నంజీయర్ ను ప్రశ్నించారు.

“సీతాదేవి ప్రాణాలను ధరించి ఉండడానికి “శ్రీరాముడు ప్రాణాలతో ఉన్నాడు”– అనే జ్ఞానం కారణం కాదు. రాముని సత్తయే సీత ప్రాణాలను ధరించి ఉండడానికి కారణం. రాముడు నిజంగా ప్రాణాలను విడచి ఉంటే, ఈమె ప్రాణాలు కూడా పోతాయి తప్ప, కేవలం మాయా శిరస్సును చూపించినందువల్ల ఆమె ప్రాణాలు పోవు. శ్రీరాముడు ప్రాణాలతో ఉన్నందువల్లనే ఈమె కూడా ప్రాణాలతో ఉన్నది” అని నంజీయర్ సమాధానం చెప్పారు అనేది ఈ ఐతిహ్యం.

ఇక్కడ గోదాదేవి "తత్తువన్"అనడం కూడా "తాను ఉన్నట్లయితే నేను ఉండేటట్లుగా ఉండేవాడు" అని ఇదే అర్థాన్ని కలిగినది.

(తలై అల్లాల్ కైమ్మాఱిలేనే) నా తలను నీ పాదాలలో ఎల్లప్పుడు పొందికగా ఉండేటట్లు పెట్టి నమస్కరించడమే తప్ప నాకు ఇంకొక ప్రతిపకారం కనబడడం లేదు– అని అర్థం. ఈ సందర్భంగా ఈ క్రింది ఐతిహ్యం అనుసంధించదగినది.

నంజీయర్ శిష్యులలో ఒకరు అయిన పెఱ్ఱి అనేవారు శ్రీరంగానికి తూర్పున ఉండే ఒక చోటుకు ఒక పని కోసం వెళ్ళినపుడు "తలై యల్లాల్ కైమ్మాఱిలేనే" అనే గోదాదేవి పలికిన సూక్తికి అర్థం ఏమి? అని వారిని కొందరు అడిగారు. దానికి వారు" నీవు భగవంతుడు వచ్చేటట్లుగా కూసినట్లయితే, నీకు ప్రత్యుపకారంగా నా తలనే ఖండించి ఇస్తాను– అని గోదాదేవి చెబుతున్నది" అని అన్నారు. అయితే, ఆ అర్థం ఎంత మాత్రం పొసగలేదే– అనే సందేహం వారికి కలిగింది. వారు నంబిళ్ళై దగ్గరకు వచ్చి, " ఈ ప్రయోగానికి నంజీయర్ ఏమని అర్థం అనుగ్రహించారు? " అని ప్రశ్నించారు. " నీవు చేసిన ఉపకారానికి నేను ఏ విధమైన ప్రత్యుపకారం చేయడం సాధ్యం కాదు కనుక, నా తలను నీకు సంబంధించినదిగా చేసి, అన్నివేళలా నీపాదాలలో నమస్కరించి ఉజ్జీవిస్తాను అని అంటున్నది– అని నంజీయర్ అర్థాన్ని అనుగ్రహించారు– అని నమ్బిళ్ళై అనుగ్రహించారు. దీనిని విన్న పెఱ్ఱి నంజీయర్ ను చాలా కీర్తించి, " నేను నంజీయర్ దగ్గర పలు మార్లు తిరువాయ్ మొழி ప్రబంధానికి అర్థాన్ని విన్నాను. తిరుమొழிకి వారి దగ్గర అర్థాన్ని వినలేకపోయాను. నేను బయట ఊరికి వెళ్లేటప్పుడు తిరుమొழிకి ఎవరైనా అర్థం అడిగితే, నంజీయర్ అనుగ్రహించిన అర్థాలే నాకు తోచి, నేను చెప్పేటట్లుగా మీరు నాకు తిరుమొழிకి అర్థాన్ని అనుగ్రహించాలి" అని నమ్బిళ్ళైను ప్రార్థించారు. వారు కూడా ఆ విధంగానే వారికి అర్థాన్ని చెప్పారు. దానిని విన్న పెఱ్ఱి "తపస్సు చేసి వరాన్ని పొందినా, ఈ అర్థాలను ఎవరూ కూడా తెలియడానికి సాధ్యం కాదు. ఆచార్య సన్నిధిలో ఆలకించే తెలియాలిసుమా! – అని అనుగ్రహించారు" అనేది ఈ ఐతిహ్యం.

★★★★★

**పొఙ్గియ పాల్కడల్పళ్ళికొళ్వానై ప్పుణర్వతోరాశైయినాల్ ఎన్
కొఙ్గై కిళర్న్దు కుమైత్తు క్కుతుకలిత్తు ఆవియై యాకులమ్ శెయ్యుమ్
అఙ్గుయిలే! ఉనక్కెన్న మఱైన్దుఱైవు ఆழியుమ్ శఙ్గు మొణ్ తణ్డుమ్
తఙ్గియ కైయవనై వర క్కూవిల్ నీ శాల త్తరుమమ్ పెఱుతి.** **7**

అమ్ కుయిలే = అందమైన కోయిలా !, పొఙ్గియ పాల్ కడల్ = అలల పొంగును కల పాలసముద్రంలో, పళ్ళికొళ్వానై = పరుండి ఉండే భగవానునితో, పుణర్వతు ఓర్ ఆశైయినాల్ = సంశ్లేషించాలి అనే ఆశతో, ఎన్ కొఙ్గై = నా స్తనాలు, కిళర్న్దు =వృద్ధిచెంది (పెరిగి), కుతుకలిత్తు = మిక్కిలి ఉత్సాహాన్ని పొంది, ఆవియై = నా ప్రాణాన్ని, కుమైత్తు ఆకులమ్ శెయ్యుమ్ = కరగించి, వ్యాకులపెడుతున్నాయి, కుయిలే = ఓ కోయిలా !, మఱైన్దు ఉఱైవు = నా కళ్ళకు కనబడకుండా నీవు మఱుగున ఉండడంవల్ల, ఉనక్కు ఎన్న = నీకు ఏం ప్రయోజనం ? ఒణ్ ఆழியుమ్ శక్కరముమ్ తణ్డుమ్ తఙ్గియ కైయవనై వర = శ్రీసుదర్శనం, పాంచజన్యం, కౌమోదకి అనే గద ధరించి ఉండే శ్రీహస్తాలను కల భగవానుడు ఇక్కడకు వచ్చేటట్లు, నీ కూవిల్ = నీవు కూస్తే, శాల = చాలా, తరుమమ్ పెఱుతి = ధర్మాన్ని చేసినదానవు కాగలవు.

వ్యా :- ఏழாమ్పాట్టు. (పొఙ్గియ ఇత్యాది) పరమపదమ్ ఇరుప్పిడమాయిరుక్క, అత్తై విట్టువన్దు, స్వసన్నిధానత్తాలే తిరైక్కిళప్పత్తై యుడైత్తాన తిరుప్పాల్కడలిలే పళ్ళికొణ్డరుళుకిఱవనై. ఒరు చన్ద్రదర్శనత్తిలే కిళరక్కడవతాన కడల్, "నఖచ్ఛద్మనాఽశ్రిత్య నిత్యసద్వృత్తోఽభూత్స తు దశగుణః పుష్కళో నిష్కళఙ్కః" (వరదరాజస్తవం-60) ఎన్గిఱపడియే, నిష్కళఙ్కరాన చన్ద్రర్కళ్ ఒరు ముహూర్తత్తిలే ఒరువనడియిలే తోன்றు క్కణ్డాల్ కిళర చ్చొల్లవేణ్డావితే ! అతుతానే అడియాక కిళరుమితే ! ఇతు చన్ద్రనుక్కు త్తన్ తిరువుళ్ళత్తిల్ తణ్ణళియిలే శిఱి తూట్టినమాత్రమితే యుళ్ళతు. "చన్ద్రమా మనసో జాతః" (పురుషసూక్తం) ఎన్ఱు- అవనై క్కణ్డు కిళరక్కడవతానాల్, తానే వన్దు పడుకాడు కిడన్దాల్ శొల్ల వేణ్డావితే. (పుణర్వతోరాశైయినాల్) అవనుడనే కలక్క వేణు మెన్గిఱ ఆశైయాలే. (ఎన్ కొఙ్గై ఇత్యాది) ఆశైయుణ్డాయిరుక్క చ్చెయ్తేయుమ్ స్త్రీత్వత్తై నోక్కి క్కొణ్డిరుక్కవేణు మెన్ఱిరుక్కిఱ ఎన్నైప్పోలే ఇరుక్కిఱనవన్టే ములైకళ్ ! (కిళర్న్దు) అవనుక్కు వీఙ్గా నిన్ఱన. ఎన్నై ప్పోలే ఆఱియిరుక్కుమ్బడియో నాన్ ములై పడైత్తతు! ఇవళుక్కు నెఞ్జడైయా యిరుక్కుమే ఇవై.

(కుమైత్తు) అఙ్గు ఇరై పెఱావిట్టవాఱే తన్ ముతుకిలే ఇడానిన్ఱతాయ్త్తు. (కుతుకులిత్తు) తన్ దశైయైయే పార్త్తువన్దా నెన్ఱు ఎతిర్ కొళ్ళ ప్పుఱప్పడువారైప్పోలే

కౌతూహలమ్ పణ్ణానిన్దతాయ్‌త్తు. (ఆవియై ఆకులమ్ శెయ్యుమ్) హృదయత్తై నలికిఱపడి ఒరు మహాభారతత్తుక్కు ప్పోరుమ్.

(అఙ్గుయిలే ! ఉనక్కెన్న మఱైన్దుఱైవు)నాన్ ఇఙ్గనే క్లేశప్పడా నిఱ్క, ఉనక్కు వెయ్యిల్ కాణామలిరుక్కప్పోమో ? (అ*ழ*ియు మిత్యాది) "ఎప్పోతుమ్ కైక*ழ*లా నేమియాన్" (పెరియతిరువ-87) ఎన్గిఱపడియే వినైయుణ్డాన పోతాక త్తేడవొణ్ణాతెన్ఱు, ఆశ్రితరక్షణత్తుక్కాక ఎప్పోతుమ్ ధరిత్తు క్కొణ్డిరుక్కిఱవన్ వరుమ్బడి కూవుతియాకిల్. "వాచా ధర్మ మవాప్నుహి" (రామా.సుంద-39-10) ఎన్ సత్తై పెఱుకిఱతు ఉనక్కు ఓరుక్తియే నేరవేణ్డువతు. ఒరు వాయ్‌చ్చొల్లాలే తణ్ణీర్ ప్పన్దలామ్. ఆఱియిరాతే ఇత్తనైయుమ్ శెయ్.

(నీ శాల త్తరుమమ్ పెఱుతి) సేశ్వరమాన జగత్తై రక్షిత్తా యెన్నుమ్ ఏ*ற்ற*మ్ పెఱుతి. ప*ழ*ైయత్తై ప్పుతియతాక్కినాయావుతి. పణ్డుమ్ ఒరు పక్షియిఱే తన్నై య*ழ*ియమాఱి శరణాగతనై రక్షిత్తతు; ఇఙ్గు ఉన్నై నలియమాఱవేణ్డా. ఓరుక్తియే నేరవేణ్డువతు. ఇవళ్ ఇల్లైయాకవే అవనిల్లైయామ్, పిన్నై ఉభయవిభూతియు మిల్లైయా మిత్తనైయిఱే. "తరుమమ్ పెఱుతి" ఎన్నాతే, "శాల త్తరుమమ్ పెఱుతి" ఎన్గిఱతు- అఙ్గు నిషాద నొరువనుమ్, ఇఙ్గు ఉభయవిభూతియుమ్. "ధర్మతః పరిరక్షితా" (రామా.యుద్ధ.1-12).

అరు :- ఏ*ழ*ామ్బాట్టు. (పాఴియ ఇత్యాది) కడల్ చన్దనై క్కణ్డాలొ*ழ*ియ ఇవనై క్కణ్డాల్ కిళమ్బుక్కాడుమో ! ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (ఒరు చన్దదర్శనత్తిలే ఇత్యాది). (అడియాక)- చాటు. తిరువడికళిలేయుణ్డాక-అర్థమ్. హేతు-ధ్వని. అన్ఱిక్కే, (అవన్) కుళిర్త్తిక్కుమ్ ఇవన్ హేతుభూతనాకైయాలే ఈశ్వరస్వభావత్తాలుమ్ కిళరు మెన్గిఱార్ (చన్దన్దనుక్కిత్యాది). (నెఞ్జై)- చాటు. బాధకమ్- అర్థమ్; మార్పై యఱ్ఱైక్కె- ధ్వని. (అఙ్గు) ఎన్ఱతు- వీఴ్గిన విడత్తిలు మెన్ఱపడి. (ముతుకిలే యిడుకై)- చాటు; త్వరిక్కై; ప్రహరిక్కై. 'పుణర్‌తల్"-కలత్తల్. 'కుతుకలిత్తల్- సస్రమ్భమిత్తల్. "ఆవి"- ప్రాణన్. "శాల" -మికవుమ్. "శాల త్తరుమమ్"- మిక్క ధర్మమ్. పక్షియాన ఎఙ్గళుక్కు రక్షణధర్మముణ్డో ? ఎన్న; అరుళిచ్చెయ్‌కిఱార్ (ప*ழ*ైయత్తై ఇత్యాది). ఇవళై రక్షిత్తాల్ సేశ్వరమాన జగత్తై రక్షిత్తతామో? ఎన్న; అరుళిచ్చెయ్‌కిఱార్ (ఇవళిల్లైయాక ఇత్యాది). ఇవళై రక్షిక్కవే ఉభయవిభూతియుమ్ రక్షిత్తతా మెన్ఱతుక్కు ప్రమాణమ్ (ధర్మతః పరిరక్షతా ఇత్యాది). శ్లోక మెల్లామ్ వివక్షితమ్.

ఏడవ పాశురం –

అవతారిక– "నేను పడే పాట్లను చూసి జాలిపడి, అతడు వచ్చేటట్లు నీవు కూసినట్లయితే, నీవు గొప్ప ధర్మాన్ని చేసినట్లు అవుతుంది" అని అంటున్నది.

వ్యాఖ్యానమ్ – **(పొంగియ పాఱ్కడల్ పళ్ళి కొళ్వానై)** ఇతనికి నివాసం పరమపదమై ఉండగా, ఇక్కడ ఉండేవారిని వశీకరించుకోవడం కోసం ఆ పరమ పదాన్ని విడచి పెట్టి, తనకు దగ్గరలో ఉన్నందువల్ల పొంగే కెరటాలను కలిగిన పాలకడలిలో శయనించి ఉండేవానిని,

"శంభోరంభోరుహముఖసఖా సన్ సహాంగ శ్శశాంకః
కుర్వన్ సేవాం వరద వికలో వృత్త హీనః సువక్రః,
త్వత్పద్మాబ్జే ప్రియమఖ నఖచ్ఛద్మనాశ్రిత్య నిత్యం
సద్వృత్తో ఽ భూత్ స తు దశ గుణః పుష్కలో నిష్కలంకః"

(వరదరాజస్తవం– 60)

(తామర పువ్వువంటి ముఖాన్ని కలిగినవాడవై, యజ్ఞప్రియుడవైన భగవన్! (ఇంతకు ముందే) పాపాన్ని కలిగినవాడైన – (కలంకాన్ని కలిగినవాడైన) ఆ చంద్రుడు, రుద్రునకు స్నేహితుడై ఉండి (అతని తలకు అలంకారమై) సేవ చేసి, విద్యను లేనివాడై– మునియై –మంచి వర్తనాన్ని లేనివాడై– గుండ్రని రూపాన్ని కోల్పోయినవాడై, నీ నఖాలు అనే నెపంతో నీ చరణకమలాలను ఎల్లప్పుడూ ఆశ్రయించి, మచ్చను పోగొట్టునుకున్నవాడై (పాపాన్ని తీర్చుకున్నవాడై) పూర్ణుడై, (జ్ఞానం కలిగినవాడై), గుండ్రని రూపాన్ని పొందినవాడై (చక్కని ప్రవర్తనను కలిగినవారై) పదింతలుగా పెరిగినవాడు అయ్యాడు) అని కూరేశులు పలికినట్లుగా, దోషాన్ని కలిగిన చంద్రుని చూస్తేనే పొంగే సముద్రం, ఈ భగవంతుని పాదాలలో ఉండే గోళ్ళు అనే పది చంద్రులు ఒకే సమయంలో ఆవిర్భవించడానికి చూస్తే పొంగుతుంది– అనే విషయాన్ని చెప్పాలా? అదే మూలంగా (కారణంగా, చరణాలలో) పొంగుతుంది కదా, సముద్రం.

"చంద్రమా మనసో జాతః చక్షోః సూర్యో అజాయత" (పురుష సూక్తం)

(చంద్రుడు భగవంతుని మనస్సు నుండి పుట్టాడు. సూర్యుడు కంటి నుండి పుట్టాడు) అనే విధంగా తన మనస్సు నుండి పుట్టినవాడు అయినందున, చంద్రునకు అందులో ఉండే చల్లదనంలో ఒక చిన్న భాగాన్ని భగవంతుడు అనుగ్రహించాడు. అతనిని చూచే పొంగే స్వభావాన్ని కలిగిన సముద్రం ఆ

భగవంతుడు తానే వచ్చి శయనించి ఉండేటప్పుడు పొంగుతుందని ఇక వేరే చెప్పాలా?

(ప్పుణర్వదోర్ ఆశైయినాల్) ఆ స్వామితో సంశ్లేషించాలి– అనే ఆశతో,

(ఎన్ కొంగై కిళర్ న్దు కుమైత్తు క్కుతుగలిత్తు ఆవియై ఆకులమ్ శెయ్యుమ్) గొప్ప ప్రేమ ఉన్నప్పటికీ, స్త్రీత్వానికి తగిన అణకువతో ఉండాలి– అనే నా వలె, నా స్తనాలు అణగి ఉండడానికి అంగీకరించడం లేదు.

(కిళర్ న్దు) బంగారం కోసం పెరిగే ఆశ– అనే వ్యాధి కలిగేటప్పుడు కొన్ని అవయవాలు పెరిగేటట్లుగానే, బంగారంవంటి ఇతనిని ఆశపడి ఇవి వృద్ధి చెందుతున్నాయి. నావలె అణగి ఉండే విధంగానా, నేను, నా స్తనాలను కలిగి ఉన్నాను! – అని అంటున్నది. ఈమెకు మనసు బాధించేదై (హృదయ భారం అధికమై) ఉండేవి కదా ఇవి (స్తనాలు)

(కుమైత్తు) చిన్న బిడ్డలు అన్నాన్ని పెట్టని తల్లిని నడుములో గుద్దేటట్లుగానే, పెరిగిన తరువాత కూడా అతని హృదయం అనే ఎరను పొందనందు వల్ల, నడుములో గుద్దినట్లుగా ఈమెనే బాధపెడుతున్నవి.

(కుతుకలిత్తు) అతడు రాకుండా ఉన్నప్పుడే, "వచ్చాడు" అని భ్రమపడి, నేను పడే పాటున చూచి, వచ్చిన అతనికి స్వాగతం చెప్పడం కోసం ఎదురు వెళ్లే వారివలె చాలా ఉత్సాహాన్ని చూపించినవి.

(ఆవియై ఆకులమ్ శెయ్యుమ్) నా మనస్సును ఇవి పెట్టే పాట్లను వివరించడం ఆరంభిస్తే, అవి ఒక మహాభారతమే కాగలవు.

(అమ్ కుయిలే! ఉనక్కెన్న మఱైన్దుఱైవు?) నేను ఈ విధంగా బాధపడేటప్పుడు, నీవు ఎండ పడకుండా నీడలో సుఖంగా ఉండడం తగినదేనా?

(ఆఴియుమ్ శంగుమ్ ఒణ్ తణ్డుమ్ తంగియ కైయవనై వర క్కూవిల్) "ఎప్పోదుమ్ కైకఴలా నేమియాన్" (పెరియ తిరువందాది –87) (ఎల్లప్పుడూ చేతిలో పరిభ్రమించే సుదర్శనాన్ని కలిగినవాడు) అనే విధంగా భక్తులను రక్షించడం కోసం అవసరమైనప్పుడే ఆయుధంకోసం అన్వేషించడం సాధ్యం కాదు– అని ఎల్లప్పుడూ చేతిలోనే పంచాయుధాలను ధరించి ఉండేవాడు వచ్చేటట్లుగా నీవు కూసినట్లయితే,

(శాల త్తరుమమ్ పెఱుది)

"జీవంతీం మాం యథా రామః సంభావయతి కీర్తిమాన్,
తత్తదా హనుమన్ వాచ్యో వాచా ధర్మమవాప్నుహి"

(శ్రీరామాయణం– సుందరకాండ– 39– 10)

(కీర్తిని కలిగినవాడైన శ్రీరాముడు ప్రాణంతో ఉండే నన్ను గౌరవించే విధంగా నీవు మాటను చెప్పాలి. మంచి మాటను చెప్పి నీవు పుణ్యం కట్టుకో) అనే సీతా దేవి హనుమంతుని చూచి చెప్పినట్లుగా, చెబుతున్నది. నీవు ఒక మాటను చెప్పడం వల్ల నేను ప్రాణాన్నే ధరించగలుగుతాను. ఒక నోటి మాటతోనే చలువ పందిరిని వేసిన ధర్మం నీకు కలుగుతుంది. ఆలస్యం చేయకుండా ఈ పనిని నీవు తప్పక చేయాలి.

(**నీ శాల త్తరుమమ్ పెఱుది**) నన్ను రక్షిస్తే, నన్ను విశ్లేషించి ప్రాణాలను భరించలేని అతనిని రక్షించినట్లు అవుతుంది. అతనిని రక్షిస్తే, అతడు లేకుండా సత్తను పొందలేని లోకాన్ని రక్షించినట్లు అవుతుంది. అనాదికాలంగా ఈశ్వరునితో కూడిన లోకాన్నే రక్షించిన పుణ్యం నీకు కలుగుతుంది. పూర్వకాలంలో ఒక పావురం తన పెంటి పక్షిని పట్టుకొని, వర్షంలో బాధపడి, తాను నివసించి ఉండే వృక్షమూలం దగ్గరకు వచ్చిన వేటగానిని శరణాగతునిగా భావించి, తన ప్రాణాన్నే ఇచ్చి రక్షించినదని కపోతోపాఖ్యానం చెబుతున్నది. ఇక్కడ ఆ పావురం వలె, నీవు నిన్ను బలి చేసుకోనక్కరలేదు. ఒక మాటను చెబితే చాలు. ఆ పావురం ఒక వేటగానిని రక్షించింది. ఇక్కడ, నేను లేకపోతే అతడు లేకుండా పోయి, రెండు విభూతులు కూడా లేకుండా పోతాయి కనుక, నన్ను రక్షిస్తే, నీవు రెండు విభూతులను రక్షించిన గొప్ప పుణ్యాన్ని పొందవచ్చు –అని అంటున్నది.

అహం చ రఘువంశ శ్చ లక్ష్మణ శ్చ మహాబలః,
వైదేహ్యా దర్శనేనాద్య ధర్మతః పరిరక్షితాః"

(రామాయణం –యుద్ధకాండ –1– 12)

(నేను, రఘుకులంలో పుట్టిన భరతుడు, మహాబలవంతుడైన తమ్ముడు లక్ష్మణుడు, నీవు సీతను చూచినందు వల్ల ప్రత్యుపకారాన్ని ఎదురు చూడకుండా ధర్మంతో రక్షింపబడినవారం అయ్యాము) అని రాముడు హనుమంతుని చూచి చెప్పిన రీతిలోనే ఈమె చెబుతున్నది కదా.

★★★★★

శార్ఙ్గమ్ వళైయ వలిక్కుమ్ తడక్కైచ్చతురన్ పొరుత్తముడైయన్
నాఙ్గళెమ్మిలిరున్దొట్టియ కచ్చఙ్గమ్ నాను మవను మఱితుమ్
తేఙ్గని మామ్బొ*ఴి*ల్ శెన్దళిర్ కోతుమ్ శిఱుకుయిలే ! తిరుమాలై
ఆఙ్గు విరైన్దొల్లైక్కూకి*ఱ్ఱి*యాకిల్ అవనై నాన్ శెయ్వన కాణే. 8

తేమ్ కని = తీయని పళ్ళను కల, మా పొ*ఴి*ల్ =మామిడి తోటలలో, శెమ్ తళిర్ కోతుమ్ = ఎఱ్ఱని చిగుళ్ళను నోటిలో కొఱికే, శిఱు కుయిలే = చిన్న లేత కోయిలా!, శార్ఙ్గమ్ = శార్ఙ్గమనే తన వింటిని, వళైయ వలిక్కుమ్ = వంచి సంధించే బలాన్ని కల, తడ కై = పెద్ద శ్రీహస్తాన్ని కలవాడై, శతురన్ =సకలవిధ సామర్థ్యాన్ని కలవాడైన భగవానుడు, పొరుత్తమ్ ఉడైయవన్ = ప్రణయరీతులలోకూడా సామర్థ్యాన్ని కలవాడు, నాఙ్గళ్ = అతడు, నేను- అనే మేమిద్దరం, ఇరున్దు = కలసి ఉండి, ఎమ్మిల్ ఒట్టియ = మాలో రహస్యంగా చేసికొన్న, కచ్చఙ్గమ్ = సంకేతాన్ని, నానుమ్ అవనుమ్ అఱిన్దుమ్= నేను అతడు- మాకిద్దరకే తెలుసు తప్ప, ఇంకొకరు తెలియరు, అఙ్గు తిరుమాలై = దూరంలో ఉండే శ్రియఃపతిని, ఒల్లై విరైన్దు = చాలా శీఘ్రంగా, కూకి*ఱ్ఱి* ఆకిల్ = (వచ్చేటట్లు) నీవు కూయగల్గినట్లయితే, అవనై = (తరువాత అతడు ఇక్కడకు వచ్చిన తరువాత) అతని విషయంలో, నాన్ శెయ్వన = నేను చేయ(పెట్ట)బోయే శిక్షలను, కాణ్ = చూడు.

వ్యా :- ఎట్టామ్పాట్టు. (శార్ఙ్గ మిత్యాది) "రామచాపాశ్రయాం వనే" (రామా.అర-**37-30)** ఎన్గిఱపడియే విట్పిడిత్త పిడియిలుమ్, విల్ వళైత్త పడియిలుమ్ తో*ఱ్ఱి*రు ప్పాళొరు వీరపత్నిపోలే కాణుమ్ ఇవళ్తాన్ ! "చాపఞ్చ ముమోచ" (రామాయుద్ధ - **59-139) (పొరుత్తముడైయన్)** వీరవాశియిలుఙ్గాట్టిల్ కిడీర్ ప్రణయిత్వత్తిల్ నిఱ్కుమ్ నిలై; వీరత్తిలుమ్ కొత్తై యిల్లై. ప్రణయిత్వత్తిలుమ్ కొత్తై యిల్లై.

(నాఙ్గళిత్యాది) పిఱర్క్కు త్తెరివతొన్ఱల్లకాణ్ ఎఙ్గళ్ నిలై! అతాకిఱతు- ఇన్దియమై యాపై. "ఒరువరై యొ*ఴి*య ఒరువర్ ఉళోమాకోమ్" ఎన్ఱు, ఎఙ్గళిల్ నాఙ్గళ్ పణ్ణివైక్కుమ్ సమయమ్ నాను మవనుమ్ అఱియు మత్తనై. అతు నిర్వహిక్కై ఉనక్కు భరమా యిరుక్కచ్చెయ్తే, ఆఱియిరానిన్దాయ్. అతు పిన్నై సమయమ్ పణ్ణిన విడమ్ ఇతువో? ఎన్నిల్; ఇరువరుమానపోతు, "నాన్ ఉన్నై యొ*ఴి*య జీవియేన్, నాన్ ఉన్నై యొ*ఴి*య జీవియేన్" ఎన్ఱితే ఇరువర్క్కు వార్తై. దూతర్క్కుళ్ పడ చ్చొల్లక్కడవ అవర్కళ్ శేరవిరున్దాల్ శొల్లాతిరుప్పరో ?

నేను అతడు- మాకిద్దరకే తెలుసు తప్ప, ఇంకొకరు తెలియరు, అజ్గు తిరుమాలై = దూరంలో ఉండే శ్రియఃపతిని, ఒల్లై విరైన్దు = చాలా శీఘ్రంగా, కూకిౘ్ౘి ఆకిల్ = (వచ్చేటట్లు) నీవు కూయగల్గినట్లయితే, అవనై = (తరువాత అతడు ఇక్కడకు వచ్చిన తరువాత) అతని విషయంలో, నాన్ శెయ్వన = నేను చేయ(పెట్ట)బోయే శిక్షలను, కాణ్ = చూడు.

వ్యా :- ఎట్టామ్పాట్టు. (శార్ఙ్గ మిత్యాది) "రామచాపాశ్రయాం వనే" (రామా.అర-37-30) ఎన్గిఱపడియే విట్పిడిత్త పిడియిలుమ్, విల్ వళైత్త పడియిలుమ్ తోౘ్ౘిరు ప్పాళారు వీరపత్నిపోలే కాణుమ్ ఇవళ్తాన్ ! "చాపఞ్చ ముమోచ" (రామాయుద్ధ -59-139) (పొరుత్తముడైయన్) వీరవాశియిలుఙ్గాట్టిల్ కిడీర్ ప్రణయిత్వత్తిల్ నిఱ్కుమ్ నిలై; వీరత్తిలుమ్ కొత్తై యిల్లై. ప్రణయిత్వత్తిలుమ్ కొత్తై యిల్లై.

(నాజ్గళిత్యాది) పిఱర్క్కు త్తెరివతొన్ఱల్లకాణ్ ఎజ్గళ్ నిలై! అతాకిఱతు- ఇన్ద్రియమై యాపై. "ఒరువరై యొౘ్ౘియ ఒరువర్ ఉళోమాకోమ్" ఎన్ఱు, ఎజ్గళిల్ నాజ్గళ్ పణ్ణివైక్కుమ్ సమయమ్ నాను మవనుమ్ అఱియు మత్తనై. అతు నిర్వహిక్కై ఉనక్కు భరమా యిరుక్కచ్చెయ్తే, ఆఱియిరానిన్ఱాయ్. అతు పిన్నై సమయమ్ పణ్ణిన విడమ్ ఇతువో? ఎన్నిల్; ఇరువరుమానపోతు, "నాన్ ఉన్నై యొౘ్ౘియ జీవియేన్, నాన్ ఉన్నై యొౘ్ౘియ జీవియేన్" ఎన్ఱితే ఇరువర్క్కు వార్తై. దూతర్క్కుళ్ పడ చ్చొల్లక్కడవ అవర్కళ్ శేరవిరున్దాల్ శొల్లాతిరుప్పరో ?

(తేజ్గని యిత్యాది) ఎన్ కార్యమ్ శెయ్తు తలైక్కట్టవేణ్డుమ్బడియన్ఱో ఉన్నళవు ఇరుక్కిఱతు. తేమామ్బౘత్తై భుజిత్తు, అతు తేక్కిట్టు. రసాన్తరత్తై యిట్టు మాౘ్ౘవేణు మెన్ఱు శూౘ్న్ద పొౘిలిలుణ్డాన శివన్ద తళిర్ కోతుకిఱ శిఱుకుయిలే ! (తిరుమాలై ఇత్యాది) నీ అత్తలైయిలే శెన్ఱఱివిక్కు మత్తనైయే వేణ్డువతు; నమ్ కుౘ్ౘజ్గళై ప్పొఱుప్పిత్తు, ప్పతఱి నడన్దు వరప్పణ్ణువార్ అరుకే యుణ్డు. అవన్ పతఱి నడన్దు వరుమ్బడి శడక్కైన క్కూవవల్లైయాకిల్.

(అవనై ఇత్యాది) ఇవళ్ పడుకిఱ క్లేశత్తుక్కు ఒరు ప్రయోజన మిల్లై- ఎన్ఱితే నీ ఇరుక్కిఱతు ! అవన్ వన్దు కిట్టినవాఱే అవన్ పిరిన్దు నెడునాళ్ ఎన్నై ప్పడుత్తిన పాట్టై యెల్లామ్ ఉన్ సన్నిధియిలే నాన్ అవనై ప్పడుత్తుమ్బడి పారాయ్. అతు కాణ్గైయే పోరుమిఱే ఉనక్కు ఫలమ్. ఇవళ్తాన్ అవనై ఎన్నెన్బతు శెయ్వతు? ఎనిల్; ముకత్తై మాఱవైక్క త్తీరుమే అవన్ కార్యమ్. నెడునాళ్ పట్టిని కిడన్దవన్ మున్నే శోౘ్ౘై ఇట్టువైత్తు, ఉణ్ణాతపడి తకైన్దాల్ కిడన్దు క్లేశిక్కుమాపోలే, ఇవనుమ్ కిడన్దు తుడిక్కు మత్తనై. ఇవళ్ ముకత్తాలేయితే

అవనుక్కు ఊణ్. "మణనోక్క ముణ్డా"నితే. (పెరి.తిరు.8-10-1)

అరు :- ఎట్టామ్బాట్టు- (శార్‌ఙ్గ మిత్యాది) "శార్‌ఙ్గమ్" -విల్. "తడమ్"- పెరుమై. అల్లాత ఆయుధఙ్గళిరుక్క, విల్లై చ్చొల్లువానెన్ ? ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (రామచాపాశ్రయ మిత్యాది). "శార్‌ఙ్గమానతు వళైయుమ్బడి వలిక్కుమ్" ఎన్టపోతే, పిడిత్తతుమ్, వలిత్తతుమ్ సిద్ధమితే. "శతురన్" ఎన్టతుక్కు తాత్పర్యమ్ (చాపఙ్చ ఇత్యాది). కీఴ్-ప్రణయిత్వాతిశయమ్ శొల్లి, సామ్య మరుళిచ్చెయ్‌కిఱార్ (వీరత్తిలు మిత్యాది). "కచ్చఙ్గమ్"- వ్యవస్థై; ప్రతిజ్ఞై. (ఇన్టియమైయామై) ఒరువరై యొఴియ ఒరువర్ ధరియామై. ఇతు శొల్లుకిఱతుక్కు తాత్పర్యమ్ (అతు నిర్వహిక్కై యిత్యాది). (అతు పిన్నై) ఎన్టతు- ఆనాల్ పిన్నై ఎన్టపడి. (సమయమ్ పణ్ణిన విడమితువో? ఎన్నిల్) ఎన్టతు- సమయమ్ పణ్ణిన వార్తై ఇతువాక వేణుమో ? వేఱొన్టానాలో? ఎన్టపడి. (ఇతువో) ఇప్పడి పిరిన్దిరుక్కైయో ? ఎన్టు వ్యఙ్గ్యమ్. పిరియిల్ తరియో మెన్నక్కూడుమో? ఎన్న అరుళిచ్చెయ్‌కిఱారన్ (దూతర్‌క్కిత్యాది) "న జీవేయం క్షణ మపి". "ఊర్ధ్వం మాసా న్న జీవిష్యే" ఎన్టు శొల్లక్కూడవ అవర్‌కళ్ ఎన్టపడి.

"తేమ్"- ఇనిమై. 'కని"-పఴమ్. (ఉన్నళవు) వివేకత్తాల్ వన్ద పెరుమై. ఇన్ద ప్పాట్టుక్కు అవతారికై కణ్డుకొళ్వతు; అతావతు- నాఙ్గళ్ శొన్నాల్ అవన్ వరుమో ? ఎన్టు అవఱ్ఱుక్కు క్కరుత్తాక, "తడక్కై చ్చతురన్" ఎన్టు వీరశ్రీయుమ్, "పొరుత్త ముడైయన్" ఎన్టు- ప్రణయిత్వము ముణ్డాకైయాలే వరుకైయిల్ తాఴ్చ్చి యిల్లై, శొల్లుఙ్గోళ్ ఎన్గిఱాళ్. (శార్‌ఙ్గ మిత్యాది). "కూకిఱ్ఱియాకిల్' -కూవవల్లైయాకిల్. అవధారణార్థమ్ (అతు కాణ్డైయే ఇత్యాది).

ఎనిమిదవ పాశురం –

అవతారిక – "మేము కూస్తే మాత్రం స్వామి వస్తాడా? " అని కోకిలకు అభిప్రాయమని భావించి, "వీర్యగుణంలోనూ అందరిని మించి ఉండేవాడు, అతడు. అతడు ఇక్కడకు వచ్చేటట్లు చేయగలిగిన లక్ష్మీదేవి కూడా అతని దగ్గరలో ఉన్నది. అందుచేత అతడు రావడంలో ఏ అడ్డు లేదు. కనుక, నువ్వు కూయాలి" అని ఇందులో అంటున్నది.

వ్యాఖ్యానమ్ – (శార్ ఙ్గమ్ వళైయ వలిక్కుమ్ తడక్కై చ్చదురన్) తన విల్లును వంచి, బాణాలను ప్రయోగించే శక్తిని కలిగిన గొప్ప బాహువులను కలిగినవాడై, మిక్కిలి సామర్థ్యాన్ని కలిగినవాడు.

"అప్రమేయం హి తత్తేజః యస్య సా జనకాత్మజా,
న త్వం సమర్థః తాం హర్తుం రామచాపాశ్రయాం వనే"
(శ్రీరామాయణం– అరణ్యకాండ –37 –38)

(ఏ శ్రీరాముడు జనకుని కుమార్తె అయిన సీతాదేవిని కలిగి ఉన్నాడో, ఆ శ్రీరాముని తేజస్సు లెక్క కట్టడానికి సాధ్యం కాలేదు కదా. అరణ్యంలో రాముని విల్లును ఆశ్రయించి ఉండే ఆమెను అపహరించడానికి నీవు సమర్థుడవు కావు) అనే విధంగా, విల్లును పట్టుకున్న పట్టులోనూ, దానిని వంచిన వీర్యంలోనూ జయింపబడి ఉండే వీరపత్ని ఈమె– అని వ్యక్తం అవుతున్నది.

(శతురన్)

"యో వజ్రపాతాశనిసన్నిపాతాత్ న చుక్షుభే నాపి చచాల రాజా,
స రామబాణాభిహతో భృశార్తః చచాల చాపం చ ముమోచ వీరః"

(శ్రీరామాయణం –యుద్ధకాండ –59 –139)

(ఏ రావణుడు, వజ్రాయుధం దెబ్బ చేత కానీ, పిడుగు పడినా గాని కలత చెందకుండా, చలించకుండా ఉన్నాడో, ఆ వీరుడు రామ బాణాల చేత కొట్టబడినవాడై, చాలా బాధను పొంది తల్లడిల్లాడు. వింటిని కూడా విడచి పెట్టాడు) అనే విధంగా శత్రువులు తాము వింటిని విడచి పెట్టేటట్లుగా వింటిని పట్టుకోగలిగిన మహావీరుడు, ఇతడు –అని భావం.

(పొరుత్తమ్ ఉడైయన్) వీర్యం కంటే ప్రేమలో ఇతడు ప్రవర్తించడం అనేది మించి ఉంటుంది. అందుచేత వీర్యం కంటే ప్రేమతో వర్తించడంలో కూడా ఏ కొరత లేనివాడు– అని చెప్పబడినట్లయినది.

(నాంగళ్ ఎమ్మిల్ ఇరుందు ఒట్టియ కచ్చంగమ్ నానుం అవనుమ్ అఱిదుమ్) మేము ఇద్దరం ఒకరికి ఒకరు చేసుకున్న సంకేతాన్ని మేము ఇద్దరమే తెలియగలం. అది ఇతరులకు తెలిసేది కాదు సుమా– అని భావం. "కచ్చంగమ్"– సంకేతం అని అర్థం. అంటే, పరస్పరం తప్పకుండా "ఒకరు లేకపోతే ఇంకొకరు ప్రాణాలను ధరించి ఉండలేము" అని మాలో మేము చేసుకొన్న సంకేతాన్ని నేను, అతడు మాత్రమే తెలియగలం. ఆ సంకేతాన్ని అతడు మీరి ప్రవర్తించినప్పుడు, అతనికి న్యాయాన్ని తెలుపవలసినది మమ్ములను చేర్చే నీకు బాధ్యత అయి ఉండగా, నీవు మాట్లాడకుండా ఉండవచ్చునా?

ఈ కోకిల ఉండే చోట ఈ విధంగా సంకేతం చేసుకొంటే కదా అది దీనిని తెలియగలదు? " మాలో మేమిద్దరం కలసి చేసుకున్నా సంకేతం "అని తాము

ఇద్దరే ప్రత్యేకంగా ఉన్నప్పుడు ఈ సంకేతాన్ని చేసుకొన్నట్లుగా కదా ఈమె చెబుతున్నది. అందుచేత, కోకిల దీనిని తెలుసుకొని ఏ విధంగా అతనికి తెలుపడానికి వీలవుతుంది?. అని అంటే, దూతగా వెళ్లే ఈ కోకిల ఇద్దరితో పరిచయాన్ని కలిగినది. ఒంటరిగా ఉండేటప్పుడు మిగిలినవారు లేకపోతే తాను ప్రాణాన్ని ధరించలేము– అనే విషయాన్ని ఈ ఇద్దరు ఈ కోకిల దగ్గర చెప్పి ఉంటారు. అందుచేత వీరి ఈ రహస్య సంకేతం ఇదే –అని ఈ కోకిలకు తెలియడంలో అడ్డు లేదు.

"చిరం జీవతి వైదేహీ యది మాసం ధరిష్యతి,
న జీవేయం క్షణమపి వినా తామసితేక్షణామ్"

(రామాయణం –సుందరకాండ –66 –10)

(సీతాదేవి ఒక మాసంకాలం ప్రాణాలను ధరించి ఉండగలిగినది అయితే, ఆమె చాలా కాలం జీవించగలిగినది అవుతుంది. నల్లని కన్నులను కలిగిన ఆమెను విడచిపెట్టి ఒక్క క్షణం కూడా నేను జీవించలేను) అని చెప్పిన విధంగా, ఒంటరిగా ఉండేటప్పుడు శ్రీరాముడు దూత అయిన హనుమంతుని దగ్గర "సీతాదేవిని విడచి ప్రాణాలతో జీవించలేను" అని చెప్పాడు.

"జీవితం ధారయిష్యామి మాసం దశరథాత్మజ!,
ఊర్ధ్వం మాసాన్న జీవిష్యే సత్యేనాహం బ్రవీమి తే"

(రామాయణం –సుందరకాండ –38– 67)

(ఆర్య పుత్రా! నేను నా ప్రాణాలను ఒక నెల కాలం మాత్రం ధరించి ఉండగలను. ఒక మాసానికి తరువాత, నేను ప్రాణాలను ధరించి ఉండలేను– అని ప్రతిజ్ఞ చేసి నీకు తెలియజేస్తున్నాను) అని అశోకవనంలో సీత కూడా ఈ విధంగానే రామునకు హనుమంతుని ద్వారా చెప్పి పంపించింది. ఈ విధంగా దూతల దగ్గరే చెప్పి పంపే వీరు, ఒంటరిగా ఉండేటప్పుడు ఈ విధంగా ఒకరికి ఇంకొకరు చెప్పుకోకుండా ఉండి ఉంటారా? అందుచేత ఇదే ఇక్కడ "ఎమ్మిల్ ఇరుందు ఒట్టియ కచ్చంగమ్" అని చెప్పబడినది– అని చెప్పడం తగివున్నది.

(తేంగని మాంపొழிల్ శెంతళిర్ కోదుమ్ శిఱు కుయిలే!) తీయని పండ్లను కలిగిన మామిడి తోటలలో ఎర్రని మామిడి చిగురులను తినే ఓ లేత

కోకిలా! మిక్కిలి మధురమైన మామిడి పండ్లను ముక్కుతో కొరికి తిని, దానివల్ల పూర్తి అయిన తృప్తి కలిగినందున, వేరు రసం మారడం కోసం మామిడి తోటలలో ఉండే లేత ఎఱ్ఱని చిగుళ్ళను భుజించి, వేరొక రసాన్ని ఆస్వాదించే కోకిలా! ఇంతటి వివేకాన్ని కలిగిన నీవు నా కార్యాన్ని నెరవేర్చవద్దా? అని భావం.

(తిరుమాలై ఆంగు విరైందొల్లై కూగిற்றி ఆగిల్) నీవు అతడు ఉండే చోటుకు వెళ్లి తెలియజేసేది ఇంత మాత్రమే. అతనిని విడచి పెట్టి ఉండలేక లక్ష్మీదేవి అతనితో కూడి ఉన్నందువల్ల, అతడు మన దోషాలను సహించేటట్లు చేసి, వేగంగా వచ్చేటట్లుగా ఆమె చేస్తుంది. ఈ విధంగా భగవానుడు పరుగెత్తి వేగంగా వచ్చేటట్లుగా నీవు కూసినట్లయితే,

(అవనై నాన్ శెయ్ వన కాణే) ఈమె పడుతున్న బాధకు ఒక ప్రయోజనం లేదు– అని కదా నీవు భావిస్తున్నావు. ఇందువల్ల నీకు గొప్ప ప్రయోజనం కలుగబోతున్నది. అతడు మా దగ్గరకు వచ్చి కలసిన తరువాత, చిరకాలం విశ్లేషించిన నన్ను పెట్టిన పాట్లను అన్నిటిని నీముందే అతడు పడేటట్టు చేస్తాను. ఆ అరుదైన దృశ్యాన్ని చూడడమే నీకు గొప్ప ప్రయోజనం కదా. ఆ విధంగా ఈమె అతనిని ఏమి చేయబోతున్నది? అని అంటే, చిరకాలం విశ్లేషించిన అతడు ఈమెతో సంశ్లేషించాలనే ఆశతో వచ్చేటప్పుడు, ఈమె అతనిని సంశ్లేషించడంలో కోరికను చూపకుండా ముఖాన్ని పక్కకు తిప్పుకుంటే, ఈమె పడిన పాటలు అన్నీ అతడు పడి తీరాలి కదా. చాలా దినాలుగా ఉపవాసం చేసినవాని ముందు అన్నాన్ని పెట్టి, తిననీయకుండా చేతులను కట్టివేస్తే, అతడు బాధపడేటట్లుగా, భగవంతుడు కూడా బాధపడతాడు. ఈమె ద్వారానే కదా (1. ఈమె వల్లనే కదా, 2. ఈమె ముఖాన్ని చూడడం వల్ల కదా) అతని ఉపవాసం తీరుతుంది. " వండార్ పూమా మలర్ మంగై మణనోక్క ముండాన్" (పెరియా తిరుమొழி–8–10–1) (తుమ్మెదలు నిండుగా ఉండే తామర పువ్వులో నివసించే లక్ష్మీదేవి యొక్క సువాసన కలిగిన కటాక్షాలను భుజించేవాడు, అంటే, జీవనాధారంగా కలిగిన వాడు) అని తిరుమంగై ఆళ్వారులు కూడా అనుగ్రహించారు కదా.

★★★★★

పైజ్గిళి వణ్ణన్ శిరీతరనెన్బతు ఓర్ పాశత్తకప్పట్టిరున్దేన్
పొజ్గొళి వణ్డిరెక్కుమ్ పొழிల్ వాழ் కుయిలే ! కుఱిక్కొణ్డితు నీ కేళ్
శజ్గొడు శక్కరత్తాన్ వర క్కూవుతల్ పొన్వళై కొణ్డు తరుతల్
ఇజ్గుళ్ళ కావినిల్ వాழக్కరుతిల్ ఇరణ్డత్తొన్ఱైల్ తిణ్ణమ్ వేణ్డుమ్ 9

పొజ్గు ఒళి వణ్డు = మిక్కిలి మధురమైన శబ్దాన్ని కల తుమ్మెదలు, ఇరైక్కుమ్ పొழிల్ = (మధుపానంవల్ల కల్గిన మైకం చేత) రాగాలను పాడే తోటలో, వాழ் = ఆనందిస్తూ నిరసించే, కుయిలే = ఓ కోయిలా !, ఇదు = నేను చెప్పే దీనిని, నీ కుఱి క్కొణ్డు కేళ్ = నీవు పరాకుపడకుండా సావధానంగా విను, నాన్ = నేను, పైజ్కిళి వణ్ణన్ శిరీతరన్ ఎన్బతు ఓర్ పాశత్తు = పచ్చని చిలుకవంటి వర్ణాణ్ని కలవాడైన శ్రియఃపతి అనే ఒక వలలో, అకప్పట్టు ఇరున్దేన్ = చిక్కుకొని పడి ఉన్నాను, ఇజ్గు ఉళ్ళ కావినిల్ =ఈ తోటలో, వాழ కరుతి యేల్ = నీవు ఉండాలని అనుకుంటే, శజ్గొడు శక్కరత్తాన్ వర క్కూవుతల్ = శ్రీసుదర్శనాన్ని, పాంచజన్యాన్ని కలవాడైన భగవానుడు ఇక్కడకు వచ్చేటట్లు కూయడం, పొన్ వళై కొణ్డు తరుతల్ = (నేను విరహంలో కోల్పోయిన) బంగారు రాజులను తీసికొని వచ్చి ఇవ్వడం (అనే), ఇరణ్డత్తు ఒన్ఱు = ఈ రెండిటిలో దేనినైనా ఒక పనిని, తిణ్ణమ్ వేణ్డుమ్ =నీవు తప్పక చేసి తీరాలి.

వ్యా :- ఒన్బతామ్పాట్టు. (పైజ్గిళి యిత్యాది) ఎన్రాల్ పరిహరిత్తుక్కొళ్ళలామ్ నోయన్ఱుకాణ్ నాన్ కొణ్డ నోయ్! అవన్ వడివழకిలుమ్, ప్రణయిత్వత్తిలుమ్ తోற்ற క్కాల్ నడైయాడాతే, ఇరున్ద విడత్తే ఇరుక్కుమ్పడియన్ఱో ఎన్ దశై యిరుక్కిఱతు ! (శిరీతర నెన్బతోర్ పాశత్తకప్పట్టిరున్దేన్) శ్రీధరనాకిఱ వలైయిలే- ఎన్నుతల్; శ్రీధరవిషయమాకిఱ స్నేహత్తిలే- ఎన్నుతల్. (పొజ్గొళి యిత్యాది) ఎన్ ఆర్తధ్వని శెవిప్పడుమ్పడియన్ఱిటే ఉన్శెరుక్కిరుక్కిఱతు ! మిక్క ఒళియై యుడైత్తాన వణ్డుకళ్ మధుపానమత్తమాయ్ క్కొణ్డు ధ్వనియానిన్ఱుళ్ళ పొழிలిలే, అతు కేట్టు, ప్పోతుపోక్కుమ్పడియాయిటే ఉన్ శెరుక్కిరుక్కిఱతు. ఎన్ ఆర్తధ్వని శెవిప్పడుమళవల్ల ఉన్ నిలై. ఆకిలుమ్- ఉన్ నెజ్జిలే పడుమ్పడి అవధానమ్ పణ్ణి, ఇత్తనైయుమ్ కేళ్. (శజ్గిత్యాది) ఎన్నాభరణమ్ ఎన్కైయిలే తొజ్గుతల్, అవన్ కైయిలాభరణమ్ ఎన్ కైయిలే తొజ్గుతల్ శెయ్యుమ్పడి పణ్ణు. ఒరు కార్యత్తాలే ఇరణ్డుమ్ తలైక్కట్టుమిటే. అవన్ కిట్టినవాటే ఇవళ్[1] కైయిలాభరణమ్ అవనతామ్; అవన్ వన్దవాటే అవన్కైయిలాభరణమ్ ఇవళతామ్. నాన్ ఉకన్దతు పెఱుతల్, ఎన్నుడైమై పెఱుతల్ శెయ్యుమ్పడి పణ్ణు. (ఇజ్గిత్యాది) నీ తాన్ ఇచ్చోలైయిలే ఇరున్దు జీవిక్కవేణుమే మున్దుఱ మన్నమ్! ఎన్నార్తధ్వని శెవిప్పడానిల్కుచ్చెయ్తే జీవిప్ప తొరు జీవనముణ్డో? అతు కిడక్క, నాన్ ముడిన్దాల్

ఇచ్చోలై ప్పరప్పు ఉనక్కు నోక్కిత్తరువార్ ఆర్? "వానవర్ నాట్టై" (తిరువాయ్-3-9-9) అవన్ నోక్కివైత్తు క్కొడుక్కుమాపోలేకాణుమ్, ఇవற்றுక్కు ఇవళ్ నోక్కి క్కొడుక్కుమ్బడి.

అరు :- ఒన్బతామ్బాట్టు. (పైఙ్గిళి ఇత్యాది)"పై" - అழகుమ్; పశుమైయుమ్ "పాశమ్"- నేశముమ్; కయిఱుమ్. "ఓర్ పాశమ్" ఎన్గతుక్కు తాత్పర్యమ్ (ఎన్నాల్ పరిహరిత్తు ఇత్యాది). (ఒరు కార్యత్తాలే) ఒరు కార్యమ్- అవన్ వరుకై. వివరణమ్ (అవన్ కిట్టినవాతే ఇత్యాదియుమ్) -ఇత్తాల్ ఎన్న అతిశయమ్ శొన్నతాయ్త్తు? ఎన్న (నానుకన్దతిత్యాది). నానుకన్దతు- అవన్ కైయిలాభరణమ్. ఇవై ఇరణ్డుమ్ ప్రణయిత్వత్తాలే మాఱాడుమ్. "పొఙ్గల్"-మికుతి. "ఇరైత్తల్"- శబ్దిత్తల్. "కా" -శోలై. "వాழ క్కరుతియేల్" -వాழ ఇచ్ఛిత్తాయాకిల్. కీழ் శొన్న ఇరణ్డిలే ఒన్ఱు అవశ్యమ్ శెయ్యవేణుమ్. తాత్పర్యాన్తరమ్ (అతు కిడక్క ఇత్యాది). వేఱు నోక్కువారిల్లైయో? ఎన్న; అరుళిచ్చెయ్కిఱార్ (వానవర్ నాడిత్యాది).

తొమ్మిదవ పాశురం –

అవతారిక – మెల్లిగా చెప్పి చూచినా కోకిల వినకపోవడంచేత, ఇందులో, దానిని, తన ఆర్తి కారణంగా గోదాదేవి భయపెడుతున్నది.

వ్యాఖ్యానమ్ – (**పైంగిళి వణ్ణన్ శిరీదరన్ ఎన్బదోర్ పాశత్తగప్పట్టు ఇరుందేన్**) నా ప్రేమవ్యాధి నేనే పోగొట్టుకొన గలిగినది కాదు సుమా. అతని రూప సౌందర్యంలోనూ, ప్రేమ పూర్వకమైన ప్రవర్తనలోనూ జయింపబడి, నడవలేక ఉన్నచోటనే ఉండే విధంగా కదా, నా స్థితి ఉన్నది. ఇటువంటి విలక్షణమైన స్థితిని కలిగిన వ్యాధి తనది– అనే విషయాన్ని గోదాదేవి ఇక్కడ "ఓర్ పాశమ్" అని తెలుపుతున్నది.

(**శిరీదరన్ ఎన్బదోర్ పాశత్తగప్పట్టు ఇరుందేన్**) శ్రీధరుడు అనే వలలో చిక్కుకొని ఉన్నాను. శ్రీధరుని విషయంలోని ప్రేమ నోటికి చిక్కుకొన్నాను– అని కూడా చెప్పవచ్చు. "పాశమ్" అనే పదం వలను, ప్రేమను తెలుపుతుంది.

(**పొంగొళి వణ్డిరైక్కుమ్ పొழిల్ వాழ் కుయిలే!**) మిక్కిలి కాంతిని కలిగిన తుమ్మెదలు పూలలో ఉండే తేనెను తాగి, మత్తును పొంది, దాని వల్ల కలిగిన మైకంతో పాడే తోటలలో కాలక్షేపం చేసే గర్వాన్ని కలిగిన నీకు, నా కంఠస్వరం చెవికి సోకదు కదా– అని భావం.

(**కుఱిక్కొణ్డు ఇదు నీ కేళ్**) నీ స్థితి ఇటువంటిదై ఉన్నప్పటికీ, నీ మనసులో పడేటట్లుగా గమనికతో నా మాటను నీవు విని తీరాలి. ఆ విధంగా 'ఏమి

ఆవశ్యకత ఉన్నది? అనే విషయాన్ని పాశురంలోని తరువాతి భాగంలో వివరిస్తున్నది.

(శంగొడు శక్కరత్తాన్ వర కూ్కావుదల్ పొన్వళై కొణ్డు తరుదల్ ఇంగుళ్ళ కావినిల్ వాళ్ల క్కరుదిల్ ఇరణ్డత్తొన్రేల్ తిణ్ణమ్ వేణ్డుమ్) భగవంతుని విశ్లేషించి కృశించి, నేను కోల్పోయిన గాజులు నా చేతిలో నిలిచేటట్లుగా అయినా నీవు చేయాలి. లేక, భక్తులకు ఆభరణం వలే దర్శనాన్ని అనుగ్రహించే శంఖ చక్రాలను ధరించిన అతడు ఇక్కడకు వచ్చేటట్లుగా నీవు కూయడం ద్వారా అతని చేతిలో ఆభరణాలు అయిన శంఖ చక్రాలు నా చేతిలో చిక్కుకునేటట్లుగా అయినా నీవు చేయాలి. నీవు చేసే కూయడం అనే ఒక పనితో నేను కోరే ఈ రెండు కార్యాలు నెరవేరుతాయి కదా ఏ విధంగా అంటే, కోకిల కూసి, ఆ తరువాత అతడు రాగానే, నా శరీరం కృశించడం నిలిచిపోతుంది. బంగారు గాజులు అనే ఈమె ఆభరణం కూడా ఏమి చేతిలో నిలుస్తుంది. అతడు రాగానే అతనికి చేతిలో ఉండే ఆభరణాలవంటివి అయిన శంఖచక్రాలు కూడా ఈమెకు వశం అవుతాయి. అందువల్లనే మిక్కిలి సామర్థ్యంతో నేను అభిమానించిన అతని చేతిలో ఆభరణాలను అయినా మాకు తీసుకొని వచ్చి ఇవ్వు. నేను కోల్పోయిన నా ఆభరణాన్ని అయినా నేను పొందేటట్లుగా చెయ్యి" అని అంటున్నది.

(ఇంగుళ్ళ కావినిల్ వాళ్ల క్కరుదిల్ ★ఇరణ్డత్తొన్రేల్ తిణ్ణమ్ వేణ్డుమ్) నీకు పరమ భోగ్యంగా ఉండే ఈ తోటలో నీవు నివసించవద్దా? నా రోదన ధ్వని నీ చెవిలో పడుతూ ఉంటే నీకు ఇక్కడ సుఖం ఉంటుందా? మనసులో ఆర్ద్రత లేకుండా నా రోదన స్వరాన్ని నీవు వింటూ ఉన్నప్పటికీ, విశ్లేషదుఃఖంచేత నేను లేకుండా పోతే, నీకు తోటను రక్షించి ఇచ్చేది ఎవరు? దానిని భావించి అయినా, రెండిటిలో ఒక పనిని నీవు చేసి తీరాలి. " వానవర్ నాట్టైయుమ్ నీ కండుకొళ్ ఎన్రు వీడు తరుమ్ నిన్రు నిన్రే" (తిరువాయ్ మొళి– 3 –9 –9) ("పరమ పదాన్ని కూడా నీవు పొందు" అని పరమపదాన్ని స్థిరంగా అనుగ్రహిస్తాడు) అనే విధంగా నిత్య సూరుల దేశమైన పరమ పదాన్ని అతడు రక్షించి తన భక్తులకు ఇచ్చేటట్లుగానే, ఈమె కూడా ఈ తోటను రక్షించి, ఈ కోకిల సుఖంగా జీవించేటట్లుగా ఇస్తున్నది –అని ఏర్పడుతున్నది.

★★★★★

అన్రులకమళన్దానై యుకన్దు అడిమైక్కణ్ అవన్ వలి శెయ్య
తెన్ఱలుమ్ తిజ్గళు మూడఱుత్తెన్నై నలియు ముఱైమై యఱియేన్
ఎన్రు మిక్కావిలిరున్దిరున్దు ఎన్నై త్తతర్త్తాతే నీయుజ్గుయిలే !
ఇన్రు నారాయణనై వర క్కూవాయేల్ [1]ఇజ్గుత్తై నిన్రుమ్ తురప్పన్ 10

అన్రు = మహాబలి బలవంతంగా స్వర్గాన్ని చేజిక్కించుకున్న ఆ కాలంలో, ఉలకమ్ అళన్దానై = ముల్లోకాలను కొలిచినవాడైన భగవానుని విషయంలో, ఉకన్దు = నేను కైంకర్యాన్ని ఆశపడగా, అవన్ = ఆ భగవానుడు, అడిమై క్కణ్ = ఆ కైంకర్యంలో, వలి శెయ్య = వంచనను చేయగా, (అపుడు నేను బాధపడిన సమయంలో), తెన్ఱలుమ్= మలయమారుతం, తిజ్గళుమ్ = పూర్ణచంద్రుడు, ఎన్నై = నన్ను, ఊడు అఱుత్తు నలియుమ్ ముఱైమై = లోపల బద్దలుచేసి ప్రవేశించి హింసించే రీతిని, అఱియేన్ = ఇద మిత్థంగా తెలియలేని, కుయిలే = ఓ కోకిలా !, నీయుమ్ = (నా క్షేమాన్ని కోరేదానివి అయిన) నీవుకూడా, ఎన్రుమ్ = ఏ నాడుకూడా, ఇక్కావిల్ = ఈ ఉద్యానవనంలో, ఇరున్దు = వదలి పెట్టకుండా ఉండి, ఎన్నై = (ఇంతకుముందే కృశించి ఉన్న) నన్ను, తతర్త్తాతే = హింసించకుండా ఉండు, ఇన్రు = ఇపుడు, నారాయణనై వర కూవాయేల్ = శ్రీమన్నారాయణుడు ఇక్కడకు వచ్చేటట్లుగా అతనిని నీవు పిలువకపోతే, ఇజ్గుత్తై నిన్రుమ్ = ఈ ఉద్యానవనంనుండి, తురప్పన్ = నిన్ను గెంటివేస్తాను. (జాగ్రత్త)

వ్యా :- పత్తామ్పాట్టు. (అన్రులకమళన్దానై ఉకన్దు) తన్బక్కల్ అభిముఖ్యమ్ పణ్ణాతార్ తలైయిలుమ్ తిరువడికళై క్కొణ్డువన్దు వైక్కుమవనై ఆశై ప్పట్టు. ఉఱజ్గుకిఱ ప్రజైక్కు ములై కొడుక్కుమ్ తాయైప్పోలే ఇవై యఱియాతిరుక్క త్తానే అవఱ్ఱిన్ తలైయిలే తిరువడికళై వైత్తవనై ఉకన్దు. (అడిమై క్కణ్ అవన్ వలి శెయ్య) పెఱవుమాయ్, ఇழక్కవుమానత్తైయో నా నాశైప్పట్టతు? పెఱ్ఱల్లతు సత్తైయిల్లాత ప్రాప్తిఫలమాన కైజ్కర్యత్తై నా నాశైప్పడ, అవ్వడిమై యిడైయాట్టత్తిలే అవన్ మిఱుక్కు అడిక్క.

(తెన్ఱలిత్యాది) అతిల్ వాశి అఱియాతవర్కళ్ ఎన్నై నలియుమ్ ముఱైమై అఱికిఱిలేన్. అడిమైయిల్ వాశి అవై అఱియావిఱే. అవనళన్ద కాల్ వాశియుజ్గాడ అఱియాతవైయిఱే! రావణన్ నడువే పుకున్దు నలిన్దాప్పోలే, తెన్ఱలుమ్ చన్ద్రనుమ్ నడువే వన్దు ఎన్నై నలిక్కైక్కీడా యిరుప్ప తోరు ముఱైయుణ్డాక అఱికిఱిలేన్. తజ్గళుక్కు క్కడవార్క్కు క్కడవారై చ్చేర్క్క ముఱైయుణ్డిత్తనైయల్లతు, నలిక్కైక్కు ముఱై యిల్లైయిఱే ! తన్ పుత్రనుక్కుణ్డాన పరివిల్ కాఱ్ఱుక్కు మిల్లై కాణుమ్ ఇక్కాఱ్ఱుక్కు. (ఎన్నై నలియుమ్ ముఱైమై యఱియేన్) "ధన్యా లక్ష్మణ సేవన్తే పమ్పోపవనమారుతమ్" (రామా.కి.1-105) ఎన్రు- అవనుమ్

కాల్ కణ్డ మాత్రత్తిలే పడుమతఱియానే. "కారేఱుழక్క వుழక్కుణ్డు తళర్న్దుమ్ ముఱిన్దు కిడక్కు" (నాచ్చి.తిరు.13-4) మాపోలే యిఱే, అవన్ కాలాలే తుకై యుణ్ణుమ్బడి.

(ఎన్లు మిత్యాది)అవై నలికిఱ నలివు కాదాచిత్కమిఱే ! ఎన్లు మొక్క ఇచ్చోలైయిలే యిరున్దు ఎన్నై నోవుపడుత్తాతే. ఏకదేశవాసిత్వత్తాల్ వన్ద బాన్దవమే హేతువాక నోవుపడుత్తాతే. (నీయుమ్ కుయిలే. ఇన్లు నారాయణనై వర క్కూవాయేల్) ఇత్తై యుడైయవనాయ్, ఉడైమైతాన్ అచిత్సంస్పృష్టమాయ్త్తెన్లు కాఱ్కాడైక్కొళ్ళాతే, అழుక్కుకప్పారైప్పోలే అతుతన్నోడే విరుమ్బుమ్బడియా యిరుక్కిఱవనై వరుమ్బడి కూవాయాకిల్. (ఇఙ్గుత్తై నిన్లుమ్ తురప్పన్) ఓట్టువన ఓట్టి, యిరుత్తువన ఇరుత్తి చ్చెయ్కిఱాళల్లవిఱే ఇవళ్. ఆనాల్ ఎన్ శొల్లుకిఱతు? ఎన్నిల్- నాన్ ముడివన్; పిన్నై ఇఙ్గు నిన్లుమ్ పుఱప్పట్టు పోమిత్తనైకిడాయ్ ! నానుళేనాయ్ చ్చోలై నోక్కి త్తరవేణుమే! నాన్ ముడిన్దాల్ పిన్నై ఉనక్కు ఇరుప్పిల్లై కిడాయెన్గిఱాళ్.

అరు :- పత్తామ్బాట్టు. (అన్టిత్యాది) "ఉలకమ్" ఎన్లత్తై ప్పఱ్ఱ అరుళిచ్చెయ్కిఱార్ (తన్బుక్కలిత్యాది)"అళన్దు" ఎన్లత్తై ప్పఱ్ఱ అరుళిచ్చెయ్కిఱార్ (ఉఱఙ్గుకిఱ ఇత్యాది). "ఉలకమ్" ఎన్గిఱ అచేతనసమాధిక్కు త్తాత్పర్యమ్ (ఇవై అఱియాతిరుక్క ఇత్యాది). "తెన్లలుమ్ తిఙ్గళుమ్" ఎన్ల చ శబ్దార్థమ్ (అతిల్ వాశి ఇత్యాది). "అతిల్ వాశి యఱియాత" ఎన్లత్తిన్ వివరణమ్ (అడిమైయిలెన్లు). వాశి యఱియాతమాత్రమన్టిక్కే, అవన్ చేష్టితవాశియుమ్ అఱియాతు ఎన్గిఱార్ (అవనళన్ద కాలిత్యాది). తాత్పర్యమ్ శొల్లిఱ్ఱు- కీழ్; శబ్దార్థ మరుళిచ్చెయ్కిఱార్ (రావణ నిత్యాది). "ఊడు"- నడువు. "నలియుమ్ ముఱైమై" ఎన్ల ఉఱైప్పైప్పఱ్ఱ అరుళిచ్చెయ్కిఱార్ (తఙ్గళుక్కిత్యాది). తఙ్గళుక్కు క్కడవార్- ఈశ్వరన్, అవనక్కు క్కడవార్- పిరాట్టి. (కడవారై చ్చేర్క్క ముఱైయుణ్డిత్తనై) ఎన్లత్తాల్- అప్పడి చ్చెయ్త తిరువడిక్కుణ్డాన ఆకర మిల్లై- ఎన్గిఱార్ (తన్ పుత్రనుక్కు) ఎన్లు. "అడిమైయిల్ వాశి యఱియా" ఎన్లతుమ్. "పుత్రనుక్కుణ్డాన పరివిల్ కాల్కూఱు మిల్లై" ఎన్లతుమ్- ఏకతాత్పర్యమాయే ఫలిక్కుమ్. (పుత్రన్) తిరువడి. 'ఎన్నై" ఎన్లైయాలే- అవనై యొழియ ఎన్నై నలియక్కూడాతెన్టాయ్, అవనైయుమ్ నలియుమో ? ఎన్న; అరుళిచ్చెయ్కిఱార్ (ధన్యా ఇత్యాది). సమాసద్వయత్తై పఱ్ఱ అరుళిచ్చెయ్కిఱార్ (ఇత్తై యుడైయవనాయ్ ఇత్యాది). (ఓట్టి ఇరుత్తువన్) ఓట్టి విడువనెన్లపడి. (ఇరుత్తిచ్చెయ్కిఱాళల్ల) ఇరున్దు శెయ్కిఱాళల్ల- ఎన్లపడి.

పదవ పాశురం –

అవతారిక – సామ దాన భేదాలనే మూడు ఉపాయాలు కోకిల విషయంలో ఫలించకపోగానే, "ఈ తోటనుండి నిన్ను తరిమి వేస్తాను" అని దండోపాయాన్ని ఉపయోగించడానికి ఇందులో ప్రయత్నిస్తున్నది.

వ్యాఖ్యానమ్– (**అన్బులగమ్ అళందానై ఉగందు**) అన విషయంలో ప్రేమను వ్యక్తం చేయనివారు తలలపై కూడా తన చరణాలను తానే తీసుకొని వచ్చి పెట్టేవాడు– అనే కారణంచేత కదా నేను అతనిని పొందాలని ఆశపడ్డాను. నిద్రించే బిడ్డకు స్తన్యాన్ని ఇచ్చే తల్లి వలె, ఈ చేతనులు ఎంత మాత్రం తెలియకుండా ఉన్నప్పటికీ, తానే వారి తలలపై తన శ్రీపాదాలను పెట్టినవానిని కదా ఆశపడ్డాను.

(**అడిమైక్కణ్ అవన్ వలి శెయ్య**) పొందినా పొందవచ్చు, పొందకపోయినా పొందకపోవచ్చు– అని ఉండవలసిన విషయాన్నా నేను ఆశపడ్డాను? అతనిని చేరి పొందే గొప్ప ప్రాప్యమై ఉన్నదై, పొందితే తప్ప ప్రాణాన్ని నిలుపుకోవడం సాధ్యం కానిది అయిన అతని కైంకర్యాన్ని కదా, నేను ఆశపడ్డాను.

(**అవన్ వలి శెయ్య**) ఆ కైంకర్యం విషయంలో కదా, అతడు వంచనను చేశాడు. "దెబ్బ తగిలిన కాలికే మళ్ళీ దెబ్బ తగులుతుంది "అనే విధంగా నేను అనుభవించే మిగిలిన దుఃఖాలను గూర్చి విను– అని అంటున్నది, ఇకపై.

(**తెన్నలుమ్ తింగళుమ్ ఊడఱుత్తు ఎన్నైనలియుమ్ ముఱైమై అఱియేన్**) ఆ కైంకర్యంలోని గొప్పతనాన్ని తెలియని ఈ పిల్ల తెమ్మెర, చంద్రుడు నా లోపల ప్రవేశించి, బ్రద్దలు చేసి బాధ పెట్టే ఈ బాధ ఏ న్యాయంలో చేరుతుంది? అనే విషయం నాకు తెలియడం లేదు. ఈ రెండు అతని విషయంలోని కైంకర్యంలోని గొప్పతనాన్ని తెలియకపోవడంతో పాటు, అతడు కొలిచిన పాదంలోని వాసిని కూడా (పరిమితిని కూడా, లేక, గొప్పతనాన్ని కూడా) తెలియలేనివి కదా. శ్రీరాముడు, సీతాదేవి జనస్థానంలో కలసి ఉండేటప్పుడు, రావణుడు మధ్యలో ప్రవేశించి, వారిని బాధించినట్లుగా, ఈ మలయమారుతం, చంద్రుడు అనే వీరు

మా మధ్యలో ప్రవేశించి, నన్ను బాధించడం ఏ రీతిలో చేరినది? అని నేను తెలియలేకున్నాను. ఈ చంద్రుడు, మలయమారుతం భగవంతునిచే సృష్టింపబడినవి అయినందున, అతనికి పుత్రస్థానంలో ఉన్నవి. అతనికి నాయకి స్థానంలో ఉన్నందున నేను అతనికి చాలా కావలసిన దానను. ఈ విధంగా పుత్రస్థానంలో ఉండే ఇవి తండ్రి అయిన అతనిని, తల్లి స్థానంలో ఉండే నన్ను కలపడం న్యాయం తప్ప, బాధించడం అనేది న్యాయం కాదు కదా. మలయ మారుతం అనే వాయువు యొక్క కుమారుడైన హనుమంతుడు మిక్కిలి ప్రీతితో శ్రీరామునకు, సీతాదేవికి మధ్య దూతగా వెళ్ళాడు. పుత్రుడైన అతనికి ఉన్న ప్రేమలో నాలుగవ భాగం కూడా ఈ మలయ మారుతానికి లేదే!.

(ఎన్నై నలియుమ్ ముఱైమై అఱియేన్)

"పద్మసౌగంధికవనం శివం శోకవినాశనమ్,

ధన్యా లక్ష్మణ! సేవంతే పంపోవనమారుతమ్"

(రామాయణం –కిష్కింధకాండ –1 –105)

(లక్ష్మణా! తామరల, ఎర్ర తామర పూల సువాసనను తీసుకొని వచ్చేది, మంగళకరమైనది, శోకాన్ని పోగొట్టేది అయిన పంపా సరస్సు తీరంలో ఉండే తోటల నుండి వచ్చే గాలిని అదృష్టవంతులు అనుభవిస్తారు) అనే శ్రీరాముడు సీతాదేవికి దూరంగా ఉండేటప్పుడు లక్ష్మణునితో చెప్పినట్లుగానే, శ్రీరాముడు అనే అతడు కూడా గాలిని చూసినంతమాత్రంలోనే పడరాని పాట్లు పడ్డాడు కదా. " కారేఱుழక్క వழக్కుండు తళర్ న్దుమ్ ముఱిన్దుమ్ కిడప్పేనే" (నాచ్చియార్ తిరుమొழி–13– 4) (ఒక నల్లని వృషభం వంటి శ్రీకృష్ణుడు దుఃఖాన్ని పొదింపబడినదాననై, బాధను పొంది, పలు విధాలైన క్లేశాలను పొందిన నన్ను) అని నేను భగవంతుని వద్ద పడే పాట్లను అన్నిటిని ఆ భగవంతుడు కాలుతో (వాయు వల్ల, పాదం వల్ల) పడ్డాడు కదా.

(ఎన్నుమ్ ఇక్కావిల్ ఇరుందిరుందు ఎన్నైత్తదర్త్తాదే నీయుమ్ కుయిలే!) మలయ మారుతం ఎప్పుడైనా వస్తుంది. చంద్రుడు రాత్రిలో కొన్ని సమయాలలో వస్తాడు. అందుచేత అవి నన్ను బాధించడం అనేది కొన్ని సమయాలలోనే. నీవైతే, రాత్రి, పగలు ఈ తోటలోనే ఉంటూ, నన్ను వాదిస్తున్నావు. నేను నీవు ఒకే తోటలో నివసిస్తున్నాము– అనే సంబంధమే కారణంగా గ్రహించి, నీవు నన్ను బాధించడం అనేది ఇక విడచి పెట్టు.

(నీయుమ్ కుయిలే! ఇన్ను నారాయణనై వర క్కూవాయేల్) కోకిల అనే నీవు, నార సమూహాలు అనే చేతనాచేతనాలను కలిగినవాడై, చేతనవస్తువులైన మనవంటివారు, ఆచిత్తు అయిన దేహంతో కూడి ఉన్నాము –అని ఉపేక్షించకుండా, నాయకుడు నాయకి యొక్క దోషాన్నికూడా ఆదరించేటట్లే, ఈ మురికి శరీరంతోనే మనలను కోరే వాత్సల్యగుణంతో కూడిన నారాయణుడు వచ్చేటట్లుగా కూయకుండా నీవు ఉన్నట్లయితే,

(ఇంగుற்று నిన్నుమ్ తురప్పన్) ఈ తోట నుండి నిన్ను తరిమి వేస్తాను. "తరిమి వేయవలసినవానిని తరిమి కొట్టి, ఉండవలసినవారిని ఉంచే కార్యం చేసే బలం విశ్లేషంతో బాధపడే ఈమెకు లేదు. అందుచేత "కర్ర, రాయి మొదలైన వానినితో తరిమి కొడతాను" అని ఇక్కడ అర్థం చెప్పడం కుదరదు. ఆ విధంగా అయితే "ఓట్టువన్" అనేదానికి ఏమి అర్థం? అని అంటే, " నేను నన్నే ముగించుకోవడం ద్వారా నిన్ను ఇక్కడ నుండి తరిమి వేస్తాను –అనేదే ఈమె స్థితికి తగిన అర్థం. నేను బ్రతికి ఉండి, ఈ తోటను రక్షించి కాపాడితే కదా, నీవు ఇక్కడ నివసించడానికి వీలవుతుంది. నన్ను లేకుండా చేసుకోవడం ద్వారా ఈ తోటను కూడా పాడుచేసి, నిన్ను దీని నుండి తరిమి కొడతాను. ఈ క్రమంలో నిన్ను దండించడానికి కూడా నాకు మార్గం ఉన్నది కనుక, నీవు నాయకుని వచ్చేటట్లుగా కూసి తీరాలి" అని భావం.

★★★★★

విణ్ణుఱ నీణ్డడి తావియ మైన్దనై వేఱ్కణ్ మడన్దై విరుమ్బి
క్కణ్ణుఱ ఎన్కడల్వణ్ణనై కూవు కరుఙ్గుయిలే ! ఎన్ఱ మాఱ్ఱమ్
పణ్ణురు నాన్మఱైయోర్ పుతువై మన్నన్ పట్టర్పిరాన్ కోతై శొన్న
నణ్ణుఱు వాశకమాలై వల్లార్ నమో నారాయణాయ వెన్బారే. 11

అణ్ణామ్‌తిరుమొழி ముఱ్ఱిఱ్ఱు

వేల్ కణ్ = వేలాయుధంవంటి కన్నులను కల్గినది, మడన్దై = స్త్రీత్వానికి తగిన గుణాలను నిండుగా కల్గినది, పణ్ ఉఱు నాల్ మఱైయోర్ పుతువై మన్నన్ పట్టర్ పిరాన్ కోతై = స్వరప్రధానాలైన నాల్గు వేదాలను అధ్యయనం చేసే శ్రీవైష్ణవులు నిత్యవాసం చేసే శ్రీవిల్లిపుత్తూర్‌కు నాథులైన పెరియాழ்వార్ల కుమార్తె అయిన ఆణ్డాళ్, అడి విణ్ ఉఱ నీణ్డు తావియ మైన్దనై = శ్రీచరణం పరమాకాశంవరకు పోయి వ్యాపించేటట్లు దీర్ఘంగా వృద్ధిచెంది లోకాలను వ్యాపించిన బలిమిని కలవాడైన భగవానుని, విరుమ్బి= ఆశపడి, కరుమ్ కుయిలే !, ఎన్ కడల్ వణ్ణనై కణ్ ఉఱ కూవు ఎన్ఱ మాఱ్ఱమ్ = "ఓ నల్లని కోయిలా! సముద్రంవంటి నల్లని వర్ణాన్ని కలవాడైన నా ప్రియుని నేను సేవించేటట్లుగా నీవు కూయాలి'' అని నియమించిన పాశురాలను, శొన్న= అనుగ్రహించిన, నణ్ణుఱు వాశకమ్ మాలై = భోగ్యమైన ఈ శ్రీసూక్తిమాలను, వల్లార్= అధ్యయనం చేయగలవారు, నమో నారాయణాయ ఎన్బార్ = భగవానునకు అంతరంగకైంకర్యాన్ని చేయగల్గినవారు అవుతారు.

అవ :- నిగమత్తిల్, ఇత్తిరుమొழி అభ్యసిత్తవర్కళ్, స్వరూపానురూపమాన పురుషార్థత్తై ప్పెఱువర్ -ఎన్గిఱాళ్.

వ్యా :- (విణ్ణుఱ నీణ్డడి తావియ మైన్దనై) ఒరువర్పక్కలిలే ఒన్ఱై క్కొళ్ళ నినైత్తాల్, అవర్కళుక్కు ప్పిన్నై ఒన్ఱుమ్ శేషియాతపడి కొళ్ళుమవనై. (వేల్కణ్ మడన్దై విరుమ్బి) అవనై ఇప్పాడు పడుత్తుమ్ ఇప్పురికరముడైయవళ్ తాన్ ఆదరిత్తు. వేల్కళ్ ఒరు ముకమ్ శెయ్‌తు నిఱ్కచ్చెయ్‌తేకిడీర్ తాన్ ఈడుపట్టతు అవనుక్కు ! (కణ్ణుఱ) అవన్ఱన్నై వేలుక్కిరైయాక త్తేడుకిఱాళ్. ఎన్ కణ్ణుక్కు విషయమామ్బడి శ్రమహరమాన వడివై యుడైయవన్ వరుమ్బడి. (కూవు కరుఙ్గుయిలే ఎన్ఱ మాఱ్ఱమ్) ఉన్ వడివై క్కాట్టి, అవన్ వడివుక్కు స్మారకమాన నీ "ఎన్నైయుమ్, అవనైయుమ్ శేర్క్క వేణుమ్" ఎన్ఱు శొన్న పాశురమాయ్‌త్తు.

(పణ్ణుఱు నాన్మఱైయోర్) స్వరప్రధానమాన నాలు వేదఙ్గళుమ్ కైవన్దిరుక్కుమవర్కళ్. (పుతువై యిత్యాది) శ్రీవిల్లిపుత్తూర్‌క్కు నిర్వాహకరాన పెరియాழ்వార్ తిరుమకళ్ శొన్న.

(నణ్ణుఱు వాశకమాలై వల్లార్) "యతో వాచో నివర్తన్తే' (తైత్తి.ఆనం-9-1) ఎన్ఱు మీణ్డ వేదమ్బోలన్ఱిక్కే, విషయత్తై మఱుపాడురువుమ్బడి అరుళిచ్చెయ్‌త ఇత్తై అభ్యసిక్కవల్లార్‌కళ్. (నమో నారాయణాయ వెన్బారే) "నమో నారాయణాయ ఎన్ఱు పల్లాణ్డుమ్ పరమాత్మనై చ్చూழ்న్దిరున్దేత్తువర్ పల్లాణ్డు" (పల్లాణ్డు-12) ఎన్ఱిటే తమప్పనార్ వార్తై.

ఇక్కుడిక్కాక ఉళ్ళతోరాశైయిటే ఇతు. అతువే ఫలమాక ప్పెఱువార్. పల్లాణ్డెన్ఱు నవిన్ఱు- పల్లాణ్డెన్ఱురైప్పార్- నమో నారాయణాయవెన్ఱు- పల్లాణ్డుమ్- ఏత్తువరిటే. తత్క్రతున్యాయత్తాలే (ఛాందో-3-1-14) పేఱాకైయాలే, కాదాచిత్కమాకై తవిరుకైయే యుళ్ళతు; ప్రాప్యభూమియిలే పుక్కిరున్దు ఇప్పాశురమ్ శొల్లి అనుభవిక్కప్పెఱువర్.

అఙ్జామ్తిరుమొழి వ్యాఖ్యానమ్ ముఱ్ఱిఱ్ఱు

అరు :- పదినోరామ్పాట్టు నిగమత్తిల్. (విణ్ణుఱ ఇత్యాది). "కణ్ణుఱ"- కణ్ కాణ. "మాఱ్ఱమ్"- శొల్. 'వణ్'-స్వరమ్. "నణ్ణుఱు"- నణ్ణుఱుకై- కిట్ట వుఱుకై. "నమో నారాయణాయ ఎన్బారే" ఎన్ఱు ఇత్తై ఫలమాక చ్చొల్లువానెన్? ఎన్న; (నమో నారాయణాయ ఇత్యాది). "నమో నారాయణాయ" ఎన్ఱు పరమపదత్తిలే పల్లాణ్డు పాడువారెన్ఱు శబ్దార్థమ్. ఇతువే ఫలమాక చ్చొన్న పేరుణ్డో? ఎన్న; అరుళిచ్చెయ్‌కిఱార్ (నమో నారాయణాయ ఎన్ఱు పల్లాణ్డు మిత్యాది). అతావతు- అత్తలైక్కు మఙ్గళాశాసనమ్ పణ్ణుకై ఇష్టమాకైయాలే అతు తోఱ్ఱ చ్చొల్లుకిఱాళ్ ఎన్ఱపడి. ఆనాల్ తమప్పనారైప్పోలే తానుమ్ శొల్లవేణుమో? ఎన్న (ఇక్కుడిక్కాక) ఎన్ఱతు. (ఇతు) ఎన్ఱతు- మఙ్గళాశాసనమ్; మఙ్గళాశాసనమ్ పణ్ణుకిఱతుణ్డే! అఙ్గు ప్పోకవేణ్డుకిఱతెన్? ఎన్న (పల్లాణ్డెన్ఱు ఇత్యాది)- "పల్లాణ్డు మేత్తువరిటే. ఆకైయాలే కాదాచిత్కమాకై తవిరుకైయే ఉళ్ళతు" ఎన్నుతల్. అన్ఱిక్కే, తత్క్రతున్యాయత్తాలే పేఱాకైయాలే, ప్రాప్యభూమియిలే పుక్కిరున్దు ఇప్పాశురమ్ శొల్లి అనుభవిక్కప్పెఱువరెన్నుతల్. ఆనాల్, ఇఙ్గు మఙ్గళాశాసనమ్ నిత్యమాక ఇల్లైయో? ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (తత్క్రతున్యాయేత్యాది) తత్క్రతున్యాయ మావతు. "యథాక్రతు రస్మిన్ లోకే పురుషో భవతి తథేతః ప్రేత్య భవతి" ఎన్గిఱ శ్రుతి. క్రతుః - సఙ్కల్పః. యాతొరుపడి ఇఙ్గే సఙ్కల్పిత్తాన్; అప్పడియే ఇఙ్గు నిన్ఱుమ్ పుఱప్పట్టు ప్పోయ్, ఇఙ్గే సఙ్కల్పిత్త ఫలత్తై అఙ్గే అనుభవిక్కు మెన్ఱు అర్థమ్.

అరుమ్బదమ్ ముఱ్ఱిఱ్ఱు

పదకొండవ పాశురం –

అవతారిక – ఈ దశకాన్ని తాత్పర్య సహితంగా అధ్యయనం చేయగలిగినవారు తమ స్వరూపానికి తగిన కైంకర్యం అనే ఫలాన్ని పొందుతారు –అని అంటున్నది.

వ్యాఖ్యానమ్ – (విణ్ణుఱ నీణ్డడి తావియ మైందనై) త్రివిక్రముడై పెరిగి, రెండు పాదాలతో మూడు లోకాలను కొలిచిన శక్తిని కలవాడైన భగవంతుని–అని అర్థం.

మైందు– బలిమి –అని అర్థం. ఒకరి దగ్గర నుండి ఒక వస్తువును గ్రహించాలి– అని ఇతడు భావించినట్లయితే, ఆ వస్తువులో కొంచెం కూడా వారికి చెందని విధంగా పూర్తిగా గ్రహిస్తాడు, ఇతడు– అని భావం.

(వేల్కణ్ మడందై విరుమ్బి) విశాలమైన తన చూపులో అతనిని జయించి వశం చేసుకొన గలిగిన వేలాయుధం వంటి కన్నులను కలిగిన ఉత్తమ స్త్రీ అయిన ఈ గోదాదేవి అతనికి పరాజితురాలై, అతనిని కోరినది. "వేల్కణ్ ఒరు ముకమ్ శెయ్ దు" (ఒకటిగా కలసి, ఒక రూపంతో ఏర్పడి) ఉన్నప్పటికీ నేను అతనికి ఓడిపోయాను– అని అంటున్నది. (వేలాయుధం వంటి అందమైన కన్నులను కలిగి ఉన్నా అతనికి ఓడిపోయానని, అందమైన నేత్రాలు అనే వేలాయుధాలను కలిగి ఉన్నా, ఓడిపోయానని ఇక్కడ చమత్కారమైన అర్థం)

(కణ్ణుఱ) కన్నులు చూచేటట్లుగా– అని అర్థం. అతనిని తన కన్నులు అనే వేలాయుధానికి ఎరగా చేయడానికి చూస్తున్నది.

(కణ్ణుఱ ఎన్ కడల్ వణ్ణనై) దర్శించినవారి శ్రమ అంతా తీర్చే రీతిలోని, సముద్రం వంటి స్వభావాన్ని కలిగిన తిరుమేనిని కలవాడైనవానిని నా కన్నులు దర్శించేటట్లుగా,

(క్కూవు కరుమ్ కుయిలే! ఎన్ఱ మాఱ్ఱమ్) "నీ రూపాన్ని చూపించి, అతని రూపాన్ని నాకు స్మరింప చేసిన నీవు నేను అతడు కలిసిటట్లుగా కూయాలి" అని పలికిన పాశురాలు, ఈ దశకం.

(పణ్ణుఱు నాన్మఱైయోర్) ఉదాత్తం, అనుదాత్తం మొదలైన స్వరాలను ముఖ్యంగా కలిగిన నాలుగు వేదాలలోనూ సమర్థులైనవారు నివసిస్తున్న,

(పుదువై మన్నన్ పట్టర్ పిరాన్ కోదై శొన్న) శ్రీవిల్లి పుత్తూరుకు నాథులైన పెరియాళ్వారుల పుత్రిక అయిన గోదాదేవి పలికిన,

(నణ్ణుఱు వాశగ మాలై వల్లార్) భగవంతుని గూర్చి చక్కగా పలికిన ఈ పలుకుల మాలికను అర్థంతో నేర్వగలిగినవారు,

"యతో వాచో నివర్తంతే అప్రాప్య మనసా సహ, ఆనందం బ్రహ్మణో విద్వాన్ న బిభేతి కుతశ్చ నేతి" (తైత్తిరీయపనిషత్– ఆనందవల్లి–9–1)

(ఏ పరమాత్మ నుండి మనస్సుతో కూడిన వాక్కులు ఆ పరమాత్మను పరిచ్ఛేదించి తెలియలేక వెనుకకు తిరుగుతున్నాయో, నా పరమాత్మ యొక్క

ఆనందాన్ని తెలిసినవాడు దేనివల్ల భయపడడు) అని అతనిని గూర్చి పలుక లేక, వెనుకకు తిరిగిన వేదం వలె కాకుండా, ఆ స్వామిని గూర్చి పరిపూర్ణంగా పలికిన గొప్పతనాన్ని కలిగిన ఈ పది పాశురాలు –అని భావం.

(నమో నారాయణాయ ఎన్బారే) ద్వయమంత్రంలోని వాక్యంలో చెప్పబడిన పరమ పురుషార్థమైన పరార్థకైంకర్యాన్ని పరమపదంలోకి చేరి పొందగలరు. " నమో నారాయణాయ ఎన్ఱు పల్లాండుమ్ పరమాత్మ నై శూழ்న్దిరుందేత్తువర్ పల్లాండే" (తిరుప్పల్లాండు– 12) (నమో నారాయణాయ అని అంటూ, పరమపదనాథునకు ప్రదక్షిణం చేస్తూ మంగళాశాసనాన్ని చేస్తారు) అని కదా పెరియాళ్వార్లు కూడా పరమపదానికి వెళ్లి అతనికి సంతోషం కలిగేటట్లుగా పల్లాండు ఫలంగా తెలియజేశారు. పల్లాండు పాడే (అస్థానే భయ శంకను పొందే) ఆళ్వారుల కులంలో పుట్టిన అందరూ ఆశపడేది కదా, ఈ ప్రయోజనం. అస్థానే భయ శంకతో భగవంతునకు మంగళాశాసనాన్ని చేసే నిత్య సూరుల సంతతియై పుట్టిన ఈ గోదాదేవి కూడా ఈ దశకాన్ని అభ్యసించినవారు అందరూ ఇటువంటి ఫలాన్ని పొందుతారు అని చెబుతున్నది. " నల్లాండెన్ఱు నవిన్ఱు –––పల్లాండెన్ఱు ఉరైప్పార్––– నమో నారాయణాయ ఎన్ఱు పల్లాండుమ్ ఏత్తువర్" అని తిరుప్పల్లాండు పలశ్రుతి పాశురం అన్వయం.

"యథాక్రతురస్మిన్ లోకే పురుషో భవతి తథేతః ప్రేత్య భవతి"

(ఛాందోగ్యం– 3–1 –14)

(ఈ లోకంలో ఉపాసకులు ఏ విధంగా ఉపాసిస్తున్నారో, ఆ విధంగానే పై లోకంలోకి వెళ్లిన తరువాత ఫలాన్ని అనుభవిస్తారు) అనే తత్క్రతున్యాయం ద్వారా ఈ లోకంలో భగవంతునకు ప్రేమతో పల్లాండు పాడేవారు పరమపదంలోకి వెళ్లిన తరువాత కూడా ఆ భగవంతుని ప్రేమతో పల్లాండు పాడే ఆ ఫలాన్ని పొందుతారు– అనేది నిశ్చయం. ఆకలి, వ్యాధి ముసలితనం మొదలైన దుఃఖాలతో కూడిన ఈ లోకంలో కొన్ని సమయాలలోనే పల్లాండు పాడడానికి వీలవుతుంది. ఈ క్లేశాలు లేని పరమపదంలో సదా సర్వకాలం పల్లాండు పాడవచ్చు. అటువంటి పరమ ప్రాప్యమైన పరమపదంలోకి వెళ్లి, "నమో నారాయణాయ" అనే ఈ పాశురాన్ని పలికి, పల్లాండు పాడి, భగవంతుని అనుభవించగలరు– అని భావం.

ఐదవ దశకం వ్యాఖ్యానం అనువాదం పూర్తి అయింది.

ఆణ్డాళ్ తిరుమొఴి - వారణమాయిరమ్

అవ:- కుయిలై ప్పార్త్తు, "నీ అఴైత్తు త్తరవేణుమ్" ఎన్ఱ విడత్తిల్ అతు అప్పడియే శెయ్యక్కణ్డిలళ్. అవనైక్కడుకక్కిట్టిక్కొడునిఱ్క క్కణ్డిలళ్. కడుకక్కిట్టవేణ్డుమ్పడియాయ్త్తు, ఇవవళుక్కు ప్పిఱన్ద దశై. అప్పోతే కిట్టప్పెఱామైయాలే మికవుమ్ అవసన్నైయానాళ్.

అవన్దాన్-ఇవళ్ దశైక్కేఱాక వన్దు ముకజ్గాట్టిఱ్ఱిలన్. ఇత్తలైయిల్ అవస్థై యఱియాతానొరువనల్లవితే. ఇన్నముమ్, ఓరళవై ప్పిఱప్పిత్తు ముకజ్గాట్టుకిఱోమ్ ఎన్ఱిరున్దాన్. "మయర్వఱమతినల మరుళిన" (తిరువాయ్-1-1-1) పోతే "మునియే నాన్ముకనా" (తిరువాయ్-10-10) యిరాతే, మయర్వఱ్ఱపోతే పెఱవేణ్డుమ్పడియాన ఆఱ్ఱామై యుణ్డాయిరుక్కచ్చెయ్తేయుమ్, పరమభక్తిపర్యన్తమాక నడువుణ్డాన అవస్థైకళై ప్పిఱప్పిత్తితే కొడుత్తతు ఆఴ్వార్క్కు ! వెళుత్త పుడైవైక్కు వాశజ్గొళుత్తువారోపాతియాక, ఇవ్వరుకే పరమభక్తిపర్యన్తమాక ప్పిఱన్దాలితే అజ్గు ప్పోయ్ అనుభవిక్కుమ్ అనుభవమ్ సాత్మిప్పతు! ముతలడియిలే ఇతుణ్డానాలుమ్ కాలమ్ శెన్ఱవాఱే పిఱప్పిప్పతుమ్ ఒరు పాకముణ్డితే!

పిరాట్టిక్కు ప్పెరుమాళై ప్పిరిన్దపోతే కూడవేణు మెన్నుమ్ ఆశై ఉణ్డా యిరుక్కచ్చెయ్ తేయితే, "ఊర్ధ్వం మాసా న్నజీవిష్యే" (రామా-సుంద-38-67) ఎన్బతు; అవర్తామ్, "న జీవేయం క్షణ మపి" (రామా-సుంద-66-10) ఎన్బతాయ్త్తు. (స్వప్నేఽపి యద్యహం వీరమ్) (రామా.సుంద-34-21) స్వప్నత్తిలే కణ్డాలుమ్ దుఃఖనివర్తకరాకవల్లరాయ్త్తు. (రాఘవం సహ లక్ష్మణమ్) పిరికిఱ పోతు ఇరువరైయుమ్ కూడ ప్పిరికైయాలే, కాణు మిడత్తిలుమ్ ఇరువరైయుమ్కూడ క్కాణవేణు మెన్ఱితే ఆశైప్పడువతు! అప్పోతు, ఇరువరుమ్ పిరికైయాలే "తజ్గళిల్ కూడినార్కళో? ఇల్లైయో?" ఎన్ను మతిశజ్గై పణ్ణియిరుక్కుమే. (పశ్యేయం యది జీవేయం స్వప్నోఽపి మమ మత్సరీ) ఎన్నవస్థైఅఱిన్దు ముకమ్ కాట్టామైక్కు అవరే యన్ఱిక్కే, ఇతువుమ్ ఎన్నై నలియవేణుమో?" ఎన్దాళితే.

తాన్ కాణప్పెఱాతపోతుమ్ పిఱర్ కణ్డు శొల్లక్కేట్టు ధరిత్తిరున్దాళితే అవళ్. త్రిజటాదికళ్ శొల్ల క్కేట్టు ధరిత్తిరున్దాప్పోలే యిరుక్కవల్లవళల్లళాయ్త్తు- ఇవళ్. ఇవళ్తన్నై యుణ్డాక్కి అనుభవిక్కవేణు మెన్ఱిరుక్కుమే. స్వప్నత్తిలే యాకిలుమ్ అనుభవిప్పిత్తు ధరిప్పిప్పోమెన్ఱు పార్త్తాన్. ఇజ్జన్తుక్కళ్ కిడన్దు ఉఱజ్గానిఱ్కచ్చెయ్తే, సర్వేశ్వరన్దాన్ ఉణర్న్దిరున్దు కర్మానుగుణమాక చ్చిల పదార్థజ్గళై సృష్టిత్తు, స్వప్నత్తిలే అనుభవిప్పిక్కు మెన్ఱు శొల్లానిన్ఱతితే. అప్పోతువాన నిలైయన్ఱిక్కే, తన్నై అనుభవిక్క వేణు మెన్ఱు

ఇరుక్కిఱాళాకైయాలే, ఇవళ్ అనుభవిక్కవేణు మెన్ఱు పారిత్తిరున్దపడికళిల్ ఒన్ఱుమ్ కుఱైయాతపడి పాణిగ్రహణ పర్యన్తమాక స్వప్నత్తిలే అనుభవిప్పిక్క అనుభవిత్తు, తాన్ అనుభవిత్తప్పడియై తోழிక్కు చ్చొల్లి ధరిక్కిఱాళాయిరుక్కిఱతు.

అవతారికై ముఱ్ఱిఱ్ఱు

అరు :- వారణమ్ ప్రవేశమ్. ఆనాల్ ఆఱియిరుక్కిఱతుక్కేన్ ? ఎన్న; అరుళిచ్చెయ్కిఱార్ (కడుక క్కిట్ట ఇత్యాది)- అవసన్నైయానాళ్ ఎన్నుమళవుమ్. కీழ் త్తిరుమొழியిల్ ప్రమేయమాయ్, అవసన్నైయాన ఇవళ్ సత్తైయై ధరిప్పిప్పానాక త్తన్విషయమాన స్వప్నానుభవత్తై క్కాట్టి ధరిప్పిక్కిఱానెన్ఱు ఇత్తిరుమొழிక్కు ప్రమేయ మరుళిచ్చెయ్య క్కోలి, ఇప్పడి అవసన్నైయాన ఇవళుక్కు వన్ద ముకజ్గాట్టవొణ్ణామైక్కు హేతు ఇన్నతెన్ఱు అరుళిచ్చెయ్వారాక అడికొణ్డు ఎழுన్దిరుక్కిఱార్ (అవన్తానిత్యాది). ఇవழ் దశై యఱియానో? ఎన్న; అరుళిచ్చెయ్ కిఱార్ (ఇత్తలై యిత్యాది). (అవస్తై యఱియాతానొరువనల్లవితే). "ఇప్పడి యిరుక్క ముకజ్కాట్టా తొழிకిఱానెన్?" ఎన్నిల్ - ఎన్ఱు శఙ్కైయై ప్పూరిప్పతు (అళవై ప్పిఱప్పిత్తు) ఎన్గతు- పరమభక్తిపర్యన్తమాన పాశత్తై ప్పిఱప్పిత్తు- ఎన్ఱపడి. ఆనాల్ అన్ద అవస్తైయై ఉడనే ఉణ్డాక్కలాకాతో? ఎన్న అరుళిచ్చెయ్కిఱార్ (మయర్వఱ మతినల మిత్యాది). క్రమత్తిలే శెయ్త తెజ్గే? ఎన్న అరుళిచ్చెయ్కిఱార్ (మయర్వఱ్ఱపోతే ఇత్యాది). పరమభక్తి యుణ్డాక్కవేణువాన్? ఎన్న అరుళిచ్చెయ్కిఱార్ (వెళుత్త పుడైవై ఇత్యాది). ఇవళుక్కు భక్తిరూపాపన్న జ్ఞానమన్ఱో అడియిలే యుణ్డాక్కిఱ్ఱు. భక్తి యుణ్డే ! ఎన్న అరుళిచ్చెయ్కిఱార్ (ముతలడియిలే ఇత్యాది).

ఆశై యుణ్డాయిరుక్క, కాలపాకత్తాలే భక్తి ముఱ్ఱిన విడ ముణ్డో ? ఎన్న అరుళిచ్చెయ్కిఱార్ (పిరాట్టిక్కిత్యాది). "అవన్, పాకమ్ పిఱక్కున్దనైయుమ్ ముకజ్గాట్టవొణ్ణా తెన్ఱు వరవు తాழ்క్క, అతు పఱ్ఱామల్ ఇవళ్ కిడన్దు అలమాక్క, అత్తై క్కణ్డ ఈశ్వరన్ 'నామ్ కడుక క్కిట్టిక్కొడునిఱ్కిల్ ఉడైకులై ప్పడుమ్" ఎన్ఱు స్వప్నముఖేన అనుభవిప్పిత్తు ధరిప్పిత్తు, అనన్తరమ్ అనుభవిప్పో మెన్ఱు విచారిత్తు, స్వప్నత్తిలే వన్దు అనుభవిప్పిక్క, అనుభవిత్త ప్రకారత్తై చ్చొల్లుకిఱతు." ఎన్ఱు కూట్టి యోజిప్పతు. ఇప్పడి స్వప్నమ్ ధారకమామో? ఎన్న; ధారకమాకైయాలే పిరాట్టి ప్రార్థిత్తాళ్ ఎన్గిఱార్ (స్వప్నేஉపీత్యాది). "సహ లక్ష్మణమ్" ఎన్గతు- ఇరువరైయుమ్ కాణవేణు మెన్నుతల్; ఇరువరుమ్ కూడినార్కళో ? ఎన్నుతల్; ఇత్తై అరుళిచ్చెయ్కిఱార్ (అప్పోతిరువరు మిత్యాది).

తాన్ కాణావిట్టాల్ స్వప్నత్తిలే ధరిత్తపడి ఎప్పడి ? ఎన్న; (తాన్ కాణప్పెఱాత ఇత్యాది). పిఱర్ కాణ్గై- త్రిజటై కాణ్గై. అప్పడియే ఇవళుక్కుమ్ పిఱర్ ముఖేన స్వప్నత్తై క్కాట్టి

ధరిప్పిక్కలాకాతో ? ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (త్రిజటాదికళిత్యాది). ఆకైయాలే (ఇవళ్ తన్నై ఉణ్డాక్కి) ఎన్ఱు- కూట్టువతు. ఆనాల్ లోకవ్యావృత్తమాక ప్రాణిగ్రహణపర్యన్తమాక స్వప్నన్దన్నై అవళుక్కుణ్డాక్కుమో? ఎన్న; అరుళిచ్చెయ్‌కిఱార్ (ఇజ్జన్మత్తుక్కళిత్యాది). (శొల్లానిన్రతితే) "ఏషు సుప్తేషు" ఇత్యాదియాలే ఎన్ఱపడి. (అప్పాతువాన నిలైయన్రిక్కే) ఎన్ఱ విడత్తిలే, "స్వప్నేఽపి కేశవాదన్యం న పశ్యతి మహామతిః స్వప్నేఽపి తస్య నాయాతి పురుషార్థవిరోధినీ" ఎన్ఱత్తై అరుళిచ్చెయ్‌వర్. ఇత్తాల్- ఈశ్వరన్ స్వప్నానుభవమ్ పణ్ణి వరుమిడత్తిల్, సామాన్యర్‌విషయత్తిల్ కర్మానుగుణమాకవుమ్, ఆశ్రితర్ విషయత్తిల్ అవర్‌కళ్ రుచ్యనుగుణమాకవుమ్ అనుభవిప్పిక్కు మెన్ఱు ఫలిక్కిఱతెన్ఱు అరుళిచ్చెయ్‌వర్.

అరువ్పదమ్ ముఱ్ఱిఱ్ఱు

ఆఱామ్ తిరుమొழி - వారణమాయిరమ్

గడచిన దశకంలో, గోదాదేవి కోకిలను చూచి, "నీవు భగవంతుడు నా దగ్గరకు వచ్చేటట్లు కూయాలి" అని ప్రార్థించిన తరువాత కూడా, అది ఆ విధంగా చేయలేదు. ఆ విధంగా చేసి ఉంటే, అతడు వెంటనే వచ్చి ఉండేవాడు కదా. భగవానుడు వేగంగా రావడం కనిపించనందున, కోకిల అతడు వచ్చేటట్లు కూయ లేదు– అని గోదాదేవి తెలుసుకున్నది. "అతడు వచ్చినప్పుడు రానీ! " అని సహించి ఉండే స్వభావాన్ని కలిగినది కాదు కదా, ఈమె. స్వామి వేగంగా రాకపోయినట్లయితే, ప్రాణం ధరించలేని స్థితిని పొందినది కనుక, అతనిని వెంటనే పొందలేనందు వల్ల చాలా బాధను పొందింది. అతడు కూడా ఈమె స్థితికి తగినట్లుగా వేగంగా వచ్చి తన దర్శనాన్ని అనుగ్రహించలేదు. అయితే, ఈమె పడే బాధను అతడు తెలియనివాడు –అని చెప్పలేము, " ఈమె ఆర్తి ఇంకా వృద్ధి చెందిన తరువాత వచ్చి దర్శనాన్ని అనుగ్రహిద్దాం" అని అతడు భావించాడు. నమ్మాళ్వార్లను కూడా అతడు ఈ విధంగానే కదా అనుగ్రహించాడు. "మయర్వఱ మదినలమ్ అరుళినన్" (ఏ దోషం లేని భక్తిరూపంగా పరిణమించిన జ్ఞానాన్ని అనుగ్రహించాడు (1–1–1) అని తిరువాయిమొழி ప్రబంధంలో ఆరంభంలోనే అజ్ఞానం కొంచెం కూడా లేని జ్ఞాన భక్తులను అనుగ్రహించినప్పటికీ, "మునియే! నాన్ముగనే! " (10–10–1) అని చివరి దశకంలో"అవా వఱ్ఱు వీడు పెఱ్ఱ కురుకూర్ శడకోపన్" (10–10–10) (కోరిక తీరి, పరమపదాన్ని పొందిన

నమ్మాళ్వార్లు) అనే చోట పొందిన ప్రాప్యాన్ని ప్రారంభంలోనే పొందలేదుకదా. ఆరంభంలోనే "భగవంతుని పొందాలి" అనే ఆర్తి ఉన్నప్పటికీ, ఆ ఆర్తి క్రమక్రమంగా వృద్ధి చేసికొని, పర భక్తి –పరజ్ఞానం– పరమభక్తి అనే దశలను పొందిన తరువాతకదా పరమపురుషార్థాన్ని భగవంతుడు అనుగ్రహించాడు. తెల్లని వస్త్రానికి కొంచెం కొంచెం ఛాయను కలిగించినట్లుగా, ఈ లోకంలో పరమభక్తివరకు దశలు ఏర్పడిన తరువాత కదా, పరమపదానికి చేరి అనుభవించే అనుభవం జీవునకు వంట పట్టేదిగా ఉంటుంది. సాక్షాత్తు భూదేవి యొక్క అవతారమైన ఈ గోదా దేవికి జన్మనుండే పరమ భక్తి ఉన్నది కదా! అందువల్ల నమ్మాళ్వార్లకు వలె ఈమె విషయంలో కాలం తామసించనక్కరలేదే! అని అంటే, మొదటిలోనే పరమ భక్తి ఉన్నప్పటికీ, కాలం గడవగా గడువగా, ఆర్తి వృద్ధి చెందుతుంది కదా. లక్ష్మీదేవి యొక్క అవతారమైన సీతా దేవికి కూడా శ్రీరామచంద్రుని విశ్లేషించినప్పుడే అతనితో సంశ్లేషించాలి" అనే ఆశ ఉన్నప్పటికీ, "ఊర్ధ్వం మాసా న్న జీవిష్యే" (ఒక మాసానికి మించి శ్రీరాముని విడచి నేను జీవించలేను) అని ఒక అవధిని పెట్టినది కదా. " న జీవేయం క్షణమపి" (ఒక్క క్షణం కూడా నేను సీతను విడిచి ఉండలేను) అని శ్రీరామచంద్రుడు పలికినట్లు పలుకలేదే. అందుచేత, ఆశ ఉన్నప్పటికీ, కాలక్రమంలో పరమ భక్తిదశ వరకు భక్తి వృద్ధి చెందిన తరువాత ప్రాప్యాన్ని ఇవ్వాలి– అనే నియమం భూదేవి అవతారమైన ఈమె విషయంలో కూడా పొసగుతుంది. భగవానుడు రాకుండా ఆలస్యం చేశాడు. ఈమె ఆలస్యాన్ని సహించలేక చాలా క్లేశాన్ని పొందినది. దానిని చూచిన భగవంతుడు " నేను నేరుగా వెళ్లి దర్శనాన్ని అనుగ్రహిస్తే, ఆ ఆనందాన్ని ఈమె తట్టుకోలేదు. ఇందుచేత, కలలో కనిపించి, ఈమెను వివాహాన్ని చేసుకుంటున్నట్లుగా ఒక అనుభవాన్ని కలిగించి, ఈమెకు సమాశ్వాసాన్ని కలిగిస్తాను. కాలక్రమంలో ప్రాప్యాన్ని ఇస్తాను" అని భావించి, ఆ విధంగానే స్వప్నంలో గోదాదేవికి భగవంతుడు ఆమెను వివాహం చేసికొన్న అనుభవాన్ని కలిగించాడు. ఆ అనుభవాన్ని ఆమె ఈ దశకంలో తెలుపుతున్నది. ఈ విషయంలో సీతాదేవి కంటే గోదాదేవికి వైలక్షణ్యం ఉన్నది. "కలలో అయినా

శ్రీరామచంద్రుని దర్శించి ప్రాణాలను ధరించవచ్చు "అని ఆశపడిన సీతాదేవికి భగవంతుడు ఆ స్వప్నానుభవాన్ని అనుగ్రహించలేదు.

"స్వప్నే ౽ పి యద్యహం వీరం రాఘవం సహ లక్ష్మణమ్,
పశ్యేయం యది జీవేయం స్వప్నో ౽ పి మామ మత్సరీ"

(రామాయణం– సుందరకాండ –34 –21)

(కలలో అయినా నేను లక్ష్మణునితో కూడిన వీరుడైన రామచంద్రుని చూడగలిగితే, ప్రాణాలను ధరిస్తాను. అయితే, స్వప్నం కూడా నాకు కలుగడం లేదు, విరోధి అయినది) అని ఆమె పలికింది కదా. "కలలో చూసినా తన దుఃఖాలను పోగొట్టగలిగిన వీరుడు శ్రీరాముడు" అనే అర్థాన్ని వీరశబ్దంతో ఆమె తెలియజేసింది. విశ్లేషించేటప్పుడు లక్ష్మణుడు, శ్రీరాముడు– అనే ఇద్దరినీ విశ్లేషించినందున, కలలో చూచేటప్పుడు కూడా ఇద్దరినీ కలిపి దర్శించాలని ఆమె ఆశపడింది. విశ్లేషించేటప్పుడు మాయలేడి అయిన మారీచుడు శ్రీరాముని, లక్ష్మణుని విశ్లేషింపజేసినందున, వారు ఇద్దరూ మళ్లీ ఒకటిగా కలసి ఉన్నారా? లేదా? అనే సందేహం తీరేటట్లుగా కలలో ఇద్దరిని కలిపి దర్శించాలని ఆశపడుతున్నది. నేను పడే పాట్లను తెలుసుకొని, ప్రాణాలను ధరించేటట్లు శీఘ్రంగా తన దర్శనాన్ని ఇవ్వకుండా, అతడు బాధ పెట్టడం చాలదు అన్నట్లు, ఈ కల కూడా నా విషయంలో విరోధం కలిగి, నా దగ్గరకు రాకుండా బాధ పెడుతున్నది –అనే భావాన్ని ముందు ప్రస్తావించిన శ్రీరామాయణ వాక్యంలో సీతాదేవి తెలిపినందున, ఆమెకు భగవంతుడు స్వప్నానుభవాన్ని కలిగించలేదు –అని తెలుస్తున్నది. ఆ విధంగా అయితే, సీతాదేవి ఏ విధంగా ప్రాణాలను ధరించి ఉన్నది? అని అంటే, తాను కలను కనకపోయినా, మిగిలినవారు చెప్పగా విని ప్రాణాలను ధరించింది. ఆ విధంగా ఒకరు చెప్పగా విని ధరించగలిగిన స్వభావం కలిగినది కానందున, ఈ గోదాదేవి తన ప్రాణాలను ధరించి నిలువలేదు– అని భావించి, ఈమెకు స్వప్నానుభవం కలిగించాలి –అని, తలచి, ఒక విలక్షణమైన

స్వప్నానుభవాన్ని కలిగించి, తన ఆమె ప్రాణాలను ధరించేటట్లు భగవంతుడు చేసిన రీతి ఈ దశకంలో చెప్పబడుతున్నది.

ఉపనిషత్తులలో, బ్రహ్మసూత్రాలలో సంధ్యాధికరణంలో సంసారి జీవులు నిద్రించేటప్పుడు "ఏష సుప్తేషు జాగర్తి కామం కామం పురుషో నిర్మిమాణః" (కఠవల్లి–2– 5– 8) (ఈ జీవులు నిద్రించేటప్పుడు, పరమ పురుషుడు, వీరిని స్వప్నంలో అనుభవింపజేయడం కోసం పదార్థాలను తన సంకల్పానుసారంగా సృష్టిస్తూ మేల్కొని ఉంటాడు) అనే విధంగా భగవంతుడు తాను మేల్కొని ఉండి, వారి వారి కర్మలకు అనుగుణంగా స్వప్నంలో పదార్థాలను సృష్టించి, అనుభవింప చేస్తాడు –అని చెప్పబడింది. గోదాదేవికి భగవంతుడు ఇక్కడ కలిగించిన అనుభవం మిగిలిన జీవులకు కలిగే అనుభవం వలె కర్మానుగుణమైన అనుభవం కాదు. "భగవంతుని పరిపూర్ణంగా అనుభవించాలి" అనే ఆశపడిన ఈమెకు భగవంతుడు నిర్హేతుకంగా కలిగించే అనుభవం కనుక, ఈమె అనుభవించాలి అని ఆశపడిన స్వభావాలలో ఏదీ కొరత లేకుండా ఉండేటట్లు, పాణిగ్రహణం చేయడం, సన్నికల్లును తొక్కడం మొదలైన అన్ని వివాహ వైభవాలను ఈమె నేరుగా అనుభవించినట్లే, పరిపూర్ణంగా అనుభవింపజేయగా అనుభవించి, దానిని గోదాదేవి తన చెలికత్తె ఈ దశకంలో తెలియజేస్తున్నది.

"స్వప్నేఽపి కేశవాదన్యం న పశ్యతి మహామతిః,

నిద్రాపి తస్య నాయాతి పురుషార్థవిరోధినీ"

(మహా బుద్ధిశాలి అయిన అతడు స్వప్నంలో కూడా కేశవుడైన భగవంతుని కంటే వేరొకరిని చూడలేదు. భగవంతుని అనుభవం అనే పరమ పురుషార్థానికి ఆటంకం కనుక, నిద్ర కూడా, అంటే, స్వప్నానుభవం కూడా అతనికి కలుగలేదు) అనే ప్రమాణంలో భక్తి కలిగినవారి విషయంలో భగవంతుడు వారి కర్మకు అనుగుణంగా కాకుండా, భక్తుల రుచికి తగినట్లుగా స్వప్నానుభవాన్ని కలిగిస్తాడు– అని పలకడం ఇక్కడ అనుసంధించదగినది.

అవతారిక అనువాదం పూర్తి అయినది

★★★★★

వారణ మాయిరమ్ శూ*ழ*వలమ్ శెయ్‌తు
నారణ నమ్బి నడక్కి న్ఱానెన్ఱెతిర్
పూరణ పొఱ్కుడమ్ వైత్తు ప్పుఱ మెఙ్గుమ్
తోరణమ్ నాట్ట క్కనా క్కణ్డేన్ తో*ழ*ీ ! నాన్ **1**

తో*ழ*ీ = నా ప్రాణసఖీ!, నమ్బి = సకలకల్యాణగుణ పూర్ణుడైన, నారణన్ = శ్రీమన్నారాయణుడు, ఆయిరమ్ వారణమ్ శూ*ழ* = వేయి ఏనుగులు చుట్టి రాగా, వలమ్ శెయ్‌తు నడక్కిన్ఱాన్ ఎన్ఱు = ప్రదక్షిణంగా వేంచేస్తున్నాడు- అని మంగళవాద్య ఘోషలవల్ల నిశ్చయించుకొని, ఎతిర్ = ఎదురుగా, పొన్ పూరణ కుడమ్ వైత్తు = బంగారుతో చేయబడ్డ పూర్ణకుంభాలను పెట్టి, పురమ్ ఎఙ్గుమ్ = నగరంలో అంతటా, తోరణమ్ నాట్ట =తోరణ స్తంభాలు నాటగా (ఈ సన్నివేశాన్ని), నాన్ కనా కణ్డేన్ = నేను స్వప్నంలో దర్శించాను.

అవ :- ముతఱ్పాట్టు. (వారణ మిత్యాది) వన్దు పుకున్దాల్ అనుభవిక్కైయన్ఱిక్కే, “వారానిన్ఱాన్” ఎన్ఱు, ఊరిలే వార్త్తై యానవాఱే తొడఙ్గి అనుభవిక్క [1]వేణు మెన్ఱాప్పోలే- పాఠ్యం పోలే కాణుమ్ ఇవళ్‌తాన్ ఆశైప్పట్టిరుప్పతు. అవనుడైయ గతిచిన్తనై పణ్ణుకిఱాళాయ్‌త్తు.

వ్యా :- (వారణ మాయిరమ్ శూ*ழ* వలమ్ శెయ్‌తు) “ఉన్దు మతకళి*ఱ్ఱ*న్ పిళ్ళై” (తిరుప్పావై-18)యిఱే. [2][శ్రీనన్దగోపరుమ్ ఆనై యేఱియిఱే తిరివతు! శ్రీవసు దేవరుమ్, నన్దగోపరుమ్ తఙ్గళిల్ మిత్రరాయ్ “ఏకం దుఃఖం సుఖఞ్చ నౌ” (రామా.కి.5-18) ఎన్ఱిరుక్కిఱపడియాలే, ఇఙ్గుత్తై గోసమృద్ధి- అవరతాయ్, అఙ్గుత్తై యానై కుతిరై ఇవరతాయ్, ఒన్ఱాయ్ ప్పరిమాఱియిఱే పోరువతు. ఇని, దత్తపుతర్‌కళుక్కు ఇరణ్డిడత్తిలుమ్ అంశ ముణ్డాయిఱే యిరుప్పతు. ఆకైయాలే, యానైక్కు క్కుఱై యిల్లైయిఱే]. “ఆయిరమ్” ఎన్ఱ నిర్బన్ధత్తుక్కు క్కరుత్తెన్? ఎన్నిల్; “తన్నేరాయిరమ్ పిళ్ళైకళుమ్” (పెరియ.తిరు.3-1-1) తానుమాక ఇరుమ్బోతు అవర్‌కళై త్తన్నిల్ తా*ழ*్వాకవొట్టానే! ఆకైయాలే, “ఆయిరమ్” ఎన్గిఱతు. “తమ్మైయే నాళుమ్ వణఙ్గి త్తొ*ழ*ువార్‌క్కు త్తమ్మైయేయొక్క అవరుళ్” (పెరి.తిరు.11-3-8) శెయ్‌తిఱే వైప్పతు.

(నారణన్ నమ్బి) ఉభయవిభూతియుక్తన్ వరుమాపోలే యిరుక్కుమ్బోలేకాణుమ్, శ్రీమధురైక్కుమ్ తిరువాయ్‌ప్పాడిక్కుమ్ కడవార్ వరుమ్బోతు. (నమ్బి) ఉభయ విభూతియోగత్తాల్ వన్ద గుణఙ్గళ్ శొల్ల క్కేట్టు ప్పోమిత్తనైయిఱే! అగ్గుణఙ్గళ్ పూర్ణమాక అనుభవిక్కలావతు అవతారఙ్గళిలేయిఱే. కుఱైవాళర్‌క్కు ముకఙ్గొడుత్త విడత్తిలేయిఱే సౌలభ్య మనుభవిక్కలావతు. తా*ழ*్న్దార్‌క్కు ముకఙ్గొడుత్త విడత్తిలేయిఱే ఇగ్గుణఙ్గళ్

స్ఫుట మావతు. శెవ్వై క్కే(డర్ పక్కలిలే అవనుడైయ ఆర్జవగుణజ్గళ్ కాణలామ్.

(నడక్కి(న్దానెన్ఱు) "కుశస్థలే నివసతి స చ ప్రాత రిహేష్యతి" (భార-అద్యో-73-1) ఇన్న విడత్తిలే వన్దు విట్టాన్, అణిత్తాక వన్దు విట్టా వెన్నుమ్ అతు తానుమ్ ధరిప్పుక్కు(డలా యిరుక్కుమిఱే. "శాపా దపి శరా దపి" ఎన్నుమ్ విశ్వామిత్రాదికళై క్కొ(డువరవుమ్ వేణ్డావిఱే ఇఙ్గు. (ఎతిర్ పూరణ పొఱ్కు(డమ్ వైత్తు) ఎతిరే పూర్ణకుమ్భఙ్గళై వైత్తు. (పుఱ మిత్యాది) 'తోరణమ్ నిరైత్తెఙ్గుమ్ తొழுతనర్" ఎన్నక్క(డవతిఱే- ఇఙ్గుళ్ళార్ అఙ్గు ప్పోమ్బోతు. అతుక్కుమ్ అడియానవర్కళ్ వరవుక్కు(డలాక అలఙ్కరిక్కిఱపడి శొల్లుకిఱతిఱే ఇఙ్గు. (కనా క్క(ణ్డేన్) కతిరిల్లిపోలే ఇరుక్కిఱ బాహ్యేన్ద్రియఙ్గళాలే అనుభవిక్కిఱ జ్ఞానఙ్గొణ్డనుభవిక్కైయన్ఱిక్కే, నేరే హృదయత్తాలే ఒరు ముకమ్ శెయ్తు అనుభవిక్క ప్పెఱ్ఱేన్కాణ్! అనుకూల్యముడైయార్ శొల్లుతల్. నీ శొల్లుతల్ శెయ్య క్కేట్కైయన్ఱిక్కే, నాన్ ఉనక్కు చొల్లలామ్బడి అనుభవిత్తేన్ కాణ్!

అరు :- ముతఱ్పాట్టు. (వారణ మిత్యాది) కృష్ణన్ పిన్నై నారాయణనో? ఎన్న; అరుళిచ్చెయ్కిఱార్ (ఉభయవిభూతియుక్త నిత్యాది). అతావతు - [1]ఇవ్విరణ్డారుక్కుమ్ కడవనానత్తై ఉభయవిభూతిక్కుమ్ కడవనానవోపాతియాక నినైత్తిరుక్కుమాయ్త్తు అవన్-ఎన్నపడి. "నమ్బి' ఎన్నతు- ఇవ్వూర్కళుక్కు నిర్వాహకనాకైయాలే వన్ద పూర్తి. అన్ఱిక్కే, "నారణన్" ఎన్నతు- కృష్ణనైయాయ్, "నమ్బి' ఎన్ఱు- నారాయణత్వ ప్రయుక్తమాన గుణపూర్తియేయాయ్, ఆనాల్ నారాయణత్వప్రయుక్తమాన స్వామిత్వాది గుణపూర్తి యుళ్ళతు పరత్వత్తుక్కన్ఱో, అవతారతుక్కుణ్డో? ఎన్న; (ఉభయవిభూతీత్యాది). "నమ్బి" ఎన్నత్తుక్కు సౌలభ్యాది గుణపూర్తి-ఎన్ఱు తాత్పర్యాన్తర మరుళిచ్చెయ్కిఱార్ (కుఱైవాళర్ క్కిత్యాది). సౌలభ్యమ్- సౌశీల్యార్జవఙ్గళై చ్చొల్లుకిఱతు. (తాழ்న్దార్) తన్ గుణఙ్గళుక్కు విషయమాన సంసారికళ్. నిత్యసూరికళిడఙ్గళిలే గుణమ్ ప్రకాశియాతో? ఎన్న; అరుళిచ్చెయ్ కిఱార్ (శెవ్వైక్కే(డరిత్యాది).

"నడక్కిన్దాన్" ఎన్నతుక్కుమ్, "వన్దు పుకున్దాల్" ఎన్న అవతారికావాక్యత్తుక్కుమ్, "కుశస్థలే నివసతి" ఇత్యాది వాక్యత్తుక్కుమ్ ఈషద్భేదముణ్డాకిల్ కణ్డుకొళ్వతు. ఏకనాక వరలామో? ఘటకరుమ్ వేణ్డావో? ఎన్న అరుళిచ్చెయ్కిఱార్. (శాపాదపీత్యాది). శాపమ్- విశ్వామిత్ర నుక్కాయ్, శరమ్ పెరుమాళుక్కాకవుమామ్. అన్ఱిక్కే, అస్త్రశిక్షై పణ్ణువిక్కైయాలే ఇరణ్డుమ్ విశ్వామిత్రన్దనుక్కే యాకవుమామ్. ఇత్తాల్- పెరుమాళైప్పోలే ఘటకరై క్కూట్టి వరవేణ్డాతే, గుణపూర్ణనాకైయాలే తానే వన్దాన్- ఎన్నపడి. "శాపా దపి శరాదపి" ఎన్న ఇరణ్డాలుమ్ సంహరిక్కిఱే నెన్ఱు పరశురామాழ்వాన్ తన్మిడుక్కాలే శొల్లుమ్ వార్తై. (అడియానవర్కళ్) ఎన్నతు- "అతుక్కడియానవన్" ఎన్ఱు ఏకవచనమాక చ్చొల్లామల్ పూజ్యావాచి. కతిరిల్లి యావతు- ఇల్లియిల్ కతిర్ ఎన్నాయ్. జాలకరన్ధ్రత్తిల్ కతిర్- ఎన్నపడి. (కతిరిల్లి)- సూక్ష్మద్వార మెన్ఱుమామ్. "పుఱమ్"- ఊర్ ప్పుఱమ్.

మొదటి పాశురమ్ –

అవతారిక– శ్రీకృష్ణుడు వచ్చిన తరువాత అనుభవించడం అనేది చాలదు కనుక, గోదాదేవి "వివాహం చేసుకోవడం కోసం శ్రీకృష్ణుడు వస్తున్నాడు" అని ఊరిలో మాట వినబడే క్షణంనుండి అనుభవించాలని ఆశపడుతున్నది. అందువల్ల, కలలో కూడా, అతడు నడచి వచ్చే చోటుకు చేసే అలంకారాలను అన్నిటిని దర్శిస్తున్నది.

వ్యాఖ్యానమ్– (**వారణమాయిరమ్ శూழ వలమ్ శెయ్ దు**) రేపల్లెలో లేగ దూడలు, పశువులు తప్ప, ఏనుగులు ఉండే అవకాశం లేదు కదా? అని అంటే, "ఉందు మదకళిற்றన్" (తిరుప్పావై– 18) (మదజలం స్రవించే గజాలను కలిగినవాడు) అని శత్రువులను ఎదిరించడం కోసం ఏనుగుల బలాన్ని కూడా నందగోపాలుడు కలవాడు –అని ఈ గోదాదేవే చెప్పినందువల్ల, ఆ నంద గోపాలుని కుమారుడైన శ్రీకృష్ణుడు కూడా వేలాది ఏనుగులతో పరివృతుడై రావడంలో ఏ లోటు లేదు. శ్రీనందగోపాలుడు కూడా ఏనుగును ఎక్కి సంచరించేవాడు – అనే ప్రసిద్ధి ఉన్నది. రేపల్లెకు నాయకుడైన నందగోపాలుని దగ్గర ఏనుగుల బలం ఏ విధంగా ఉన్నది? అని అంటే,

"త్వం వయస్యో ఽ సి మే హృద్యో హ్యేకం దుఃఖం సుఖం చ నౌ,
సుగ్రీవం రాఘవో వాక్య మిత్యువాచ ప్రహృష్టవత్"
(శ్రీరామాయణం– కిష్కింధాకాండ –5 –18)

(నీవు నా మనసునకు ఇష్టమైన మిత్రుడవైనావు. మనకు ఇద్దరకు సుఖదుఃఖాలు రెండు సమానమే– అని శ్రీరాముడు సుగ్రీవునితో మిక్కిలి ఆనందంతో చెప్పాడు) శ్రీరాముడు సుగ్రీవుని దగ్గర చెప్పిన రీతిలో కూడా వసుదేవుడు, నందగోపాలుడు చాలా దగ్గరగా ఉండే స్నేహాన్ని కలిగినవారై ఉన్నందువల్ల, నందగోపాలుని గోసంపద వసుదేవునిదిగాను, ఆ వసుదేవుని గజ సంపద ఈ నందగోపాలునిదిగాను ఈ విధంగా ఇరువురు ఒకరి సంపదను ఇంకొకరు పంచుకోవడం అనేది ఉన్నందున, వసుదేవుడు చెరలో ఉండేటప్పుడు అతని గజసంపద నందగోపాలుని దగ్గర ఉండి ఉండడంలో ఏ అడ్డం లేదు. ఇంతే కాక, దత్తపుత్రులకు పుట్టిన చోట ఉన్న సంపదలోనూ, దత్తత వెళ్ళిన చోట ఉండే సంపదలోనూ సంబంధం కలిగి ఉండడం అనేది ఉన్నది కదా. ఆ విధంగా చూసినప్పటికీ, శ్రీకృష్ణుడు వసుదేవుని గజసంపదను కలిగి ఉండడంలో అడ్డు లేదు. "వారణమ్ ఆయిరమ్" అని సంఖ్యను నిర్దేశించడంలో అభిప్రాయం ఏమి?

అని అంటే, "తన్నేరాయిరమ్ పిళ్ళైకళోడు తళర్ నడై యిట్టి వరువాన్" (పెరియాழ் వార్ తిరుమొழி -3 -1-1) (తనతో సమానమైన వయస్సును కలిగిన చిన్న పిల్లలతో కలసి బుడిబుడి నడకలను నడుస్తూ వచ్చేవాడు) అనే విధంగా తన స్నేహితులైన వేయి మంది తనకంటే తక్కువవారుగా ఉండడం శ్రీకృష్ణుడు సహించలేడు కనుక, వారు ఒక్కొక్కరు కూడా తన వలె ఏనుగుల పైన ఎక్కి వచ్చేటట్లుగా వేయి ఏనుగులు కావాలి కదా. అందువల్ల కూడా "వారణమాయిరమ్" అని అంటున్నది. " తమ్మైయే నాళుమ్ వణంగి త్తొழுవార్క్కు తమ్మైయే యొక్క అరుళ్ శెయ్ వర్" (పెరియ తిరుమొழி- 11 -3 -5) (తనను నిత్యం నమస్కరించి ఆరాధించేవారికి భగవంతుడు తనతో పరమసామ్యాన్ని అనుగ్రహిస్తాడు) అని చెప్పినట్లుగా, తనను చేరినవారికి తనతో సమానమైన గొప్పతనాన్ని కలిగించే స్వభావాన్ని కలిగినవాడు కదా భగవంతుడు.

(నారణన్ నంబి) శ్రీమధురానగరానికి, రేపల్లెకు నాయకుడైన శ్రీకృష్ణుడు వచ్చేటప్పుడు ఉభయ విభూతినాథుడైన నారాయణుడు వచ్చేటట్లుగా కదా ఉంటుంది.

(నంబి) కళ్యాణ గుణాలతో నిండి ఉండేవాడు- అని అర్థం. పరత్వంలో రెండు విభూతులను కలిగినవాడై ఉన్నందువల్ల గుణాలతో నిండినవాడై ఉంటాడు- అని శాస్త్రాలు చెప్పగా విని వింటున్నామే తప్ప, నేరుగా దానిని అనుభవించడానికి సాధ్యం కాదు ఆ గుణాలు పూర్తిగా అనుభవించేటట్లుగా ఉండేది అవతారాలలోనే కదా. గొప్పవారైన నిత్యులకు, ముక్తులకు తనను అనుభవించేటట్లుగా చేసే పరమపదంలో సౌలభ్యం, సౌశీల్యం, ఆర్జవం మొదలైన గుణాలు వ్యక్తం కావు. చీకటి గదిలో దీపంవలె, తక్కువవారైన సంసారులకు తనను అనుభవించేటట్లుగా అనుగ్రహించే ఈ లీలావిభూతిలోనే ఈ గుణాలు అన్ని చాలా స్పష్టంగా ప్రకాశిస్తాయి. ఋజుత్వాన్ని లేని వారి విషయంలోనే భగవంతుని ఋజుత్వం మొదలైన గుణాలు దర్శించడానికి సాధ్యమవుతాయి. పరమపదంలో ఋజుత్వం లేనివారు ఉండరు కదా. అందుచేత "నంబి అని అవతారంలో ఉండే గుణపూర్తి. తెలియజేయబడుతున్నది.

(నడక్కిన్ఱాన్ ఎన్ఱు) "కుశస్థలే నివసతి స చ ప్రాతరిహేష్యతి" (భారతం -ఉద్యోగపర్వం -73-1) (భగవానుడైన శ్రీకృష్ణుడు ఇప్పుడు కుశస్థలంలో ఉన్నాడు. రేపటి ఉదయానికి ఇక్కడకు వస్తాడు) అనే విధంగా భక్తిని కలిగినవారికి

ఇతన రాకను గూర్చిన వార్తలు వారు ప్రాణాలను ధరించడానికి హేతువులు అవుతాయి కదా).

"శాపాదపి శరాదపి" (శాపంతోనూ, బాణాలతోనూ కార్యాన్ని సాధించినట్లుగా) అనే విధంగా, ఏ రీతిలో అయినా కార్యాన్ని పూర్తి చేయగలిగిన విశ్వామిత్రుడు సీత దగ్గరకు శ్రీరాముని తీసుకొని రావలసి వచ్చింది. ఇక్కడ ఆటువంటివారు ఎవరు అక్కర లేకుండా, శ్రీకృష్ణుడే స్వయంగా గోదాదేవిని ఉద్దేశించి వచ్చిన గొప్పతనం ఉన్నది.

(ఎదిర్ పూరణ పొఱ్కుడమ్ వైత్తు) ఎదురుగా జలంతో నిండిన పూర్ణకుంభాలను నిలిపి,

(ప్పురమెంగుమ్ తోరణమ్ నాట్ట) "తోరణమ్ నిఱైందెంగుమ్ తొழுదనర్" (తిరువాయ్ మొழி– 10 –9 –2) అనే విధంగా ఎక్కడ ఉండేవారు పరమపదానికి వెళ్లేటప్పుడు, అక్కడ ఉండేవారు తోరణాలను కట్టినట్లుగానే ఆ పరమపదానికి నాథుడు ఇక్కడకు వచ్చేటప్పుడు ఇక్కడ ఉండేవారు తోరణాలను కట్టడం చెప్పబడుతున్నది. పురం– పట్టణం అని అర్థం. "పుఱమ్"– అనే పాఠం కూడా ఉన్నది. అది–ఊరికి బయట ఉండే బాహ్యోద్యానాలను చెబుతుంది.

(కనాక్కండేన్) సూర్యకిరణాలు ప్రసరించడం కోసం గృహాలలో నిర్మించబడిన రంధ్రాలవలె ఉండే బాహ్యేంద్రియాలతో అనుభవించేటపుడు బాహ్య విషయాలు ప్రకాశించడంచేత ఏకముఖంగా ఉండే అనుభవం లభించదు. ఆ విధంగా కాకుండా, స్వప్నంలో దర్శించడం వల్ల నేరుగా మనస్సుతో ఏకముఖంగా అనుభవించగలిగాను.

(కండేన్) ప్రీతిని కల్గిన తల్లులు మొదలైనవారు చెప్పి గాని, లేక, చెలికెత్తె అయిన నీవు చెప్పి గాని, వినడం కాకుండా, నేను నీకు చెప్పేటట్లుగా సాక్షాత్తుగానే అనుభవించాను. సుమా.

★★★★★

నాళై వతువై మణ మెన్టు నాళిట్టు
ప్పాళై కముకు పరిశుడై ప్పన్దల్కీழ్
కోళరి మాతవన్ కోవిన్ద నెన్బానోర్
కాళై పుకుత క్కనా క్కణ్డేన్ తోழీ ! నాన్ 2

నాళై = రేపటికి, వతువై మణమ్ ఎన్టు నాళ్ ఇట్టు = వివాహమహోత్సవం అని ముహూర్తం నిశ్చయించి, పాళై కముకు పరిశు ఉడై పన్దల్ కీழ் = గెలలతో కూడిన పోకచెట్లు అనే అలంకారాలను కల మండపంకింద, కోళరి మాతవన్ = నరసింహుడని, మాధవుడని, కోవిన్దన్ ఎన్బాన్ ఓర్ కాళై = గోవిందుడని తిరునామాలను కల ఒక యువకుడు, పుకుత = ప్రవేశించగా, తోழீ నాన్ కనా కణ్డేన్ = సఖీ ! నేను స్వప్నంలో దర్శించాను.

వ్యా :- ఇరణ్డామ్బాట్టు. (నాళై యిత్యాది) నాళ్ నెడుకవిట్టాల్ ఆఱ్ఱమాట్టాళ్; “ఇన్టు” ఎన్నిల్, వాయ్ పుకునీరాయ్ త్తరిక్కమాట్టాళ్. (ప్రహర్షేణావరుద్ధా సా వ్యాజహార న కిఞ్చన) (రామా.యుద్ధ-116-15) తిరువడి, రామవిజయత్తై విణ్ణప్పమ్ శెయ్య క్కేట్టపోతు, పిరాట్టి హర్షత్తాలే విక్కి వార్త్తై శొల్లమాట్టాతే యిరున్దాళ్. అవళుక్కు ఓడుకిఱ ప్రీతియిలే శిఱితు అకమ్ శురిప్పడుత్త వేణు మెన్టు, “కిం త్వం చిన్తయసే దేవి” (రామా.యుద్ధ-116-16) ఎన్టాన్. “నాన్ విణ్ణప్పమ్ శెయ్త రామవిజయమ్ ఇఞ్గుత్తైక్కు అనభిమతమో ? ఒరు మఱు మాఱ్ఱ మరుళిచ్చెయ్యాతిరున్దతీ ?” ఎన్న, ‘ఓడిన ప్రీతి అఱైయాఱు పట్టు హర్షమ్ మిడఱడైక్క, వార్త్తై శొల్లాతిరున్దేనత్తనై కాణ్ !’ ఎన్టాళితే. నాళై వివాహమఙ్గళ మెన్టు నాళిట్టు. ఇరణ్డు తలైక్కుమ్ పొరున్దుమ్బడి నాళిట్టు. నిలైయుడనే కొడువన్దు నట్ట కముకైయుడైత్తాన పన్దలిన్ కీழ్. పరిశు- పెరుమైక్కుమ్, అழకుక్కుమ్ పేర్. వేఱొరిడత్తి నిన్టుమ్ కొడునన్దు నట్టాఱ్పోలేయిరాతే. అవ్విడత్తే ముళైత్తెழுన్ద శోలైపోలే అழకితాయిరుక్కై.

(కోళరి)- “యస్య సా జనకాత్మజా- అప్రమేయం హి తత్తేజః” (రామా.అర-37-38) ఎన్గిఱ పెరుమై ఎల్లామ్ తోఱ్ఱ మేనాణిప్పోడే వన్దపడి. (మాతవన్) పరమరసిక నెన్టు తోఱ్ఱ నడన్దు వన్దపడి. (కోవిన్దన్) “వివాహమాయిరానిన్ఱతు; ఆరాలే ఎన్న విఘ్నమ్ వరుమ్” ఎన్టఱియామైయాలే, ఎల్లార్క్కుమ్ కైయాళాయ్ ముకఙ్గొడుత్తు క్కొడు వన్దపడి. (కాళై) ఇవై యొన్టు మిల్లైయానాలుమ్ మేల్ విழவేణ్డుమ్ పరువ మిరున్దపడి. తోழிమార్, బన్దుక్కళ్, మఱ్ఱుముళ్ళార్ పరువ మిల్లై యెన్నవొణ్ణాతే ! (కనా క్కణ్డేన్ తోழீ నాన్) అవన్ పరువమ్ ఎన్నెఞ్జిలే పడుత్త, నీ పడుమ్ పాడఱితియే ! అత్తలై ఇత్తలైయాయ్, నాన్ ఉనక్కు చ్చొల్లవేణ్డుమ్బడియాయ్త్తుక్కాణ్.

అరు :- ఇరణ్డామ్బాట్టు. (నాళై యిత్యాది) "నాళిట్టు" -ముహూర్త మిట్టు. "ఇన్టు" ఎన్టాల్-హర్షాతాతిశయత్తాలే వాయ్ పుకు నీరాయ్ ధరిక్కమాట్టాళెన్టు శగ్రీగ్రు క్కాట్టిక్కొళ్వతు; అప్పడి హర్షాతిశయమ్ ధరిప్పుక్కుడలాక క్కణ్డ పేరుణ్డో? ఎన్న; అరుళిచ్చెయ్‌కిఱార్ (ప్రహర్షేణేత్యాది). అకమ్ శురిప్పడుత్తుకైయావతు- నెల్లు ముతలానవై కూడైకళిలే కొట్టి, అన్ద క్కూడైకళై క్కులుక్కినాల్ నిరమ్బున నెల్లు ఉళ్ళే అముఙ్గుమ్; అత్తై చ్చొల్లుకిఱతు. "వతువై" -కన్యకై. "మణమ్" - వివాహమ్. "పరశు"-అగ్రకుమ్. పెరుమైయుమ్, ఇరణ్డాలుమ్ ఫలితమ్- అగ్రకు. "కోళ్"- మిడుక్కుమ్, ఒళియుమ్ (పడుత్త నీ పడుమ్ పాడు)- ఎన్నెణ్ణైలే నీ ఏఱిడ ప్పడుమ్బాడు.

రెండవ పాశురం –

అవతారిక – "పెళ్లి పందిరి కింద శ్రీకృష్ణుడు ప్రవేశించిన రీతిని కలగన్నాను "అని ఇందులో తన చెలికత్తెతో గోదాదేవి పలుకుతున్నది.

వ్యాఖ్యానమ్ – (**నాళై వదువై మణమెన్టు నాళిట్టు**) "రేపటికి వివాహ మహోత్సవం జరుగుతుంది "అని సమయాన్ని నిశ్చయించి– అని అర్థం. "ఈనాడే" అని కానీ, " నాలుగు దినాలు గడిచిన తరువాత" అని కానీ చెప్పకుండా, "నాళై" (రేపు) అని అన్నందు వల్ల ఏమి అభిప్రాయం? అని అంటే, చాలా కాలం గడచిన తరువాత– అని అంటే, గోదాదేవి ఆ కాలయాపనను సహించలేదు. "ఈనాడే" –అని అంటే, ఆనందాతిశయంచేత దాహం కలిగినవాడు వేగంగా కచన్నీటిని తాగితే, పొలమారి, ప్రాణం పోయే విధంగా, ప్రాణాలను ఆమె ధరించలేదు.

> **"ప్రహర్షేణావరుద్ధా సా వ్యాజహార న కించన,**
> **అబ్రవీచ్చ హరిశ్రేష్ఠః సీతా మప్రతి జల్పితమ్,**
> **కిం త్వం చింతయసే దేవి! కిన్నుమాం నాభిభాషసే"**
>
> **(రామాయణం– యుద్ధకాండ– 116– 15, 16)**

(రామవిజయాన్ని వినగానే చాలా గొప్ప ఆనందంతో నిండిన సీతాదేవి ఏమీ మాట్లాడలేకపోయింది. సమాధానం చెప్పకుండా ఉండే సీతాదేవిని చూచి హనుమంతుడు "సీతాదేవీ! నీవు ఏమి ఆలోచిస్తున్నావు? నాతో ఏ మాటను పలుకడం లేదే! అని అన్నాడు). " రాముడు రావణుని జయించి విజయాన్ని పొందాడు– అని విన్నపం చేయగా, ఆ విజయ వార్తను విన్న సీతాదేవి ఆనంద పారవశ్యం చేత ఉక్కిరి బిక్కిరియై, ఏ మాటను మాట్లాడ లేకుండా ఉండి పోయింది. ఆ ఆ ఆనందాన్ని కొంచెం తగ్గిస్తేనే ఆమెకు ప్రాణాలను ధరించడానికి సాధ్యం అవుతుంది– అనే అభిప్రాయంతో రాముడు విజయాన్ని పొందాడు– అని నేను చెప్పిన మాట నీకు ఇష్టం లేదా? " అని హనుమంతుడు అనగానే, సీతాదేవి యొక్క ఆనందమహా ప్రవాహం కొంచెం తగ్గినట్లుగా సంకోచించి, ధరించటానికి సాధ్యం కాగా, "ఆనందం నా కంఠాన్ని అడ్డుకున్న దానివల్ల మాటను చెప్ప లేకుండా ఉన్నాను" అని అన్నది కదా, సీతాదేవి.

(నాళిట్టు) మొదట శుభదినం నిశ్చయింపబడితే కదా, మిగిలిన వివాహ కార్యాలను చేయడానికి వీలవుతుంది. ఇద్దరి నక్షత్రాలను చూసి, రెండిటికి పొందికగా ఉండేటట్లు శుభదినాన్ని నిశ్చయించారు– అని భావం.

(పాళై కముగు పరిశుడై ప్పందర్కీழ்) గెలలతో కూడిన పోక చెట్లను కలిగిన అందమైన పందిరి కింద,

(పరిశుడై ప్పందల్) "పరిశు" అనే పదం గొప్పతనాన్ని, అందాన్ని చెబుతుంది. వేరొక చోట నుండి తీసుకుని వచ్చి నాటినట్లుగా కాకుండా, అక్కడే ఆ ప్రదేశంలోనే మొలిచి పెరిగిన తోట వలె అందంగా ఉండే రీతిని తెలుపుతున్నది.

(కోళరి) బలాన్ని కలిగిన సింహం వలె శ్రీకృష్ణుడు వచ్చిన రీతిని ఈ పదం తెలుపుతున్నది.

"అప్రమేయం హి తత్తేజః యస్య సా జనకాత్మజా,

న త్వం సమర్థః త్వాం హర్తుం రామచాపాశ్రయాం వనే"

(రామాయణం –అరణ్యకాండ– 37– 38)

(ఏ రాముని దగ్గర జనకని కుమార్తె అయిన సీతాదేవి ఉన్నదో ఆ రాముని తేజస్సు అంతు లేనిది. అరణ్యంలో రాముని వింటిని ఆశ్రయించి ఉన్న ఆ సీతాదేవిని నీవు అపహరించలేవు) శ్రియః పతి అనే గొప్పతనం అంతా వ్యక్తం అయ్యేటట్లుగా బలంతో వచ్చాడు– అని భావం.

(మాదవన్) లక్ష్మీదేవికి నాథుడు– అని అర్థం. ఆమెతో కలసి వర్తించేవాడు కనుక, గొప్ప రాసిక్యం వ్యక్తం అయ్యేటట్లుగా నడచి వచ్చాడు– అని తాత్పర్యం.

(గోవిందన్) గొల్లలతోనూ, పశువులతోనూ కలసి మెలసి వర్తించేవాడు వివాహ సమయంలో ఎవరి వల్ల ఏమీ అడ్డు వస్తుందో! అని తెలియనందువల్ల, అందరితోనూ కలసి ఉండి దర్శనాన్ని అనుగ్రహిస్తూ వచ్చాడు– అని భావం.

(ఎన్బాన్) ఈ గొప్పతనాలు అన్ని లోకం తెలిసిన నామాలై కదా ఉన్నాయి– అని భావం.

(ఓర్ కాళై) ముందు పలికిన గొప్పతనాలు ఏమీ లేకపోయినాప్పటికీ, అభినివేశాన్ని పొందేటట్లుగా సాటి లేని యువవృషభం వయస్సుతో వచ్చాడు. స్నేహితులు, బంధువులు, తల్లులు మొదలైనవారు. " పెళ్ళికొడుకు పెండ్లి కూతురుకు తగిన వయస్సును కలిగినవాడు కాడు "అని చెప్పడానికి సాధ్యం కాదు.

(కాళై పుగుద క్కనా క్కణ్డేన్ తోழ்ழீ! నాన్) నాకు ఆ భగవానుని విషయంలో ఉండే ప్రేమను పెంపొందించడం కోసం అతని యవ్వన పరువాన్ని నా మనసులో పడేటట్లుగా మాటను చెప్పడానికి ఇంతకు ముందు అంతా నీవు పడరాని పాట్లను పడేదానవు కదా. ఆ పాట్లను ఇప్పుడు నేను పడేటట్లే ఐ, అతని పరువాన్నిగూర్చి నీకు చెప్పేటట్టుగా అయినది కదా –అని అంటున్నది.

★★★★★

ఇన్దిరనుళ్ళిట్ట తేవర్కుழா మెల్లామ్
వన్దిరున్దు ఎన్నై మకట్పేశి మన్దిరిత్తు
మన్దిరక్కోడి యుడుత్తి మణమాలై
అన్దరి శూట్ట క్కనా క్కణ్డేన్ తోழீ ! నాన్ 3

ఇన్దిరన్ ఉళ్ళిట్ట తేవర్ కుழாమ్ ఎల్లామ్ =ఇంద్రుడు మొదలైన దేవ సమూహాలన్నీ, వన్దు ఇరున్దు = (ఈ ప్రదేశంలో) వచ్చి, ఎన్నై మకళ్ పేశి = నన్ను వివాహవధువుగా మాట్లాడి, మన్దిరిత్తు = ఆ తరువాత వియ్యంకులు ఒకరితో ఇంకొకరు చేసికొనవలసిన ఏర్పాట్ల విషయంగా ఆలోచించి, నిశ్చయించి (పిమ్మట), అన్దరి = దుర్గ అనే ఆడపడుచు, మన్దిర క్కోడి ఉడుత్తు = పెళ్ళిచీరను నాకు కట్టి, మణమ్ మాలై శూట్ట = పరిమళం మెండుగా ఉండే పరిణయ పూలమాలను నాకు అలంకరించగా, తోழீ నాన్ కనా కణ్డేన్ = సఖీ! నేను కలలో దర్శించాను.

వ్యా:- మూన్ఱామ్పాట్టు. (ఇన్దిరనిత్యాది) "ఆత్మానం మానుషం మన్యే" (రామా. యుద్ధ-120-11) ఎన్ఱు- శూழ்త్తు క్కొండుక్కుమ్ అవతారమల్లామైయాలే, ఇంద్రాదికళుమ్ వరువర్కళితే. శరభఙ్గభగవాన్ ఆశ్రమత్తిల్ పెరుమాళై క్కణ్డవన్, "ఇవర్ మనిచ్చై యేటిట్టుక్కొణ్డిరుక్కచ్చెయ్తే నాన్ ముకఙ్గాట్టుకిఱతెన్ ?" ఎన్ఱు తరైయిలే కాల్ పావాతే పోనానితే, "రావణవధాన్తరత్తిలే ముకఙ్గాట్టుకిఱో" మెన్ఱు. ఇఙ్గనన్ఱిక్కే, ఈశ్వరత్వమ్ కలన్ద పరిమాఱు మవతారమాకైయాలే ఇన్ద్రాదికళ్ వన్దు అఙ్గోడిఙ్గోడాయ్, ప్రాజాపత్యమ్ పణ్ణి త్తిరియానిన్ఱార్కళాయ్త్తు. ఇన్ద్రాదిదేవర్కళుమ్ తిరళాక వన్దు తరైయిలే కాల్ పావి, నఱ్ఱరిక్క విరున్ద ఇక్కార్యమ్ తలైక్కట్టినాలల్లతు ఎழுన్దిరుప్పతిల్లై యెన్ఱిరున్దు.

(ఎన్నై మకళ్ పేశి) బ్రహ్మ తొడఙ్గి ఇక్కులత్తిల్ ఉణ్డాన నమ్మైకళెల్లామ్ పేశి, పెణ్ పేశి. (మన్దిరత్తు) తిరళిల్ నిన్ఱుమ్ ఎழுన్దిరున్దు పోయ్ రహస్యమాక ఇరున్దు, ఇత్తలైక్కుమ్ అత్తలైక్కుమ్ వేణ్డువన ఆరాయ్న్దు తఙ్గళిలే అఱుతియిట్టు. (మన్దిరక్కోడి ఉడుత్తి) అఱుతియిట్టపోతే ఒరు విఘ్నమ్ పిఱప్పతఱ్కు మున్నే తలైక్కట్టవేణు మెన్ఱు ఎల్లారుమ్ కుఱైవఱుత్తు క్కొణ్డుపోలే కాణుమ్ వన్దతు. (మన్దిరక్కోడి ఉడుత్తి) మన్త్రవాసస్సై ఉడుత్తి. (మణమాలై అన్దరి శూట్ట) నాత్తనాయ్, ఇతుక్కెల్లామ్ కడవాళాయ్ అభిమానిత్త, దుర్గైయాయ్త్తు మాలైకళుమ్, మధువుమ్ శూట్టి ఒప్పిత్తాళ్. ఇవళుడైయ స్పర్శన్దానొన్ఱు తఙ్గి అవనోడే అణైన్దాఱ్పోలే ఇరుక్కిఱతు కాణుమ్ ఇవళుక్కు. అవనుడన్ పిఱన్దాళ్ ఎన్నై స్పర్శిక్క ప్పెఱ్ఱేన్కాణ్ ! "తం బ్రహ్మలఙ్కారేణా లఙ్కుర్వన్తి" (కౌషీతకి-1-34) ఇరుక్కిఱపడి.

అరు :- మూన్ఱామ్బాట్టు. (ఇన్దిరనిత్యాది) గోపసజాతీయనాయ్ అవతరిత్తవిడత్తిలే ఇన్ద్రాదికళ్ వరువర్కళో ? ఎన్న; అరుళిచ్చెయ్కిఱార్ ("ఆత్మానం మానుషం మన్యే" ఇత్యాది). "ఆత్మానం మానుషమ్" ఎన్ఱవోపాతి "అహం వో బాన్ధవః" ఎన్ఱతుణ్డానాలుమ్, ఈశ్వరత్వమ్ కలన్దు పరిమాఱు మవతారమితే ఎన్ఱు తాత్పర్యమ్. (పెరుమాళై క్కణ్డవన్)- ఇన్ద్రన్. (ప్రాజాపత్యమ్ పణ్ణుకై)- ఆధిపత్యమ్ పణ్ణుకై. "మకళ్ పేశి" -పెణ్ పేశి. "మన్దిరిత్తు"- విచారిత్తు. 'ఉడుత్తి'- మన్త్రవాససు ఉట్పడ ఉడుత్తి అలఙ్కరిత్తార్కళ్. "అన్దరి" -అన్తరత్తిలే, ఆకాశత్తిలే సఞ్చరిక్కిఱ దుర్గైక్కు ప్పేర్.

మూడవ పాశురం –

అవతారిక – తాను వివాహ మహోత్సవ చీరను ధరించి, కళ్యాణమాలికను అలంకరించుకొన్న వైభవాన్ని నేను కలలో అనుభవించాను –అని ఇందులో పలుకుతున్నది.

వ్యాఖ్యానమ్ – (ఇందిరన్ ఉళ్ళిట్ట దేవర్ కుழாమెల్లామ్ వందిరుందు)

"అబ్రవీత్ త్రిదశ శ్రేష్ఠాన్ రామో ధర్మభృతాం వరః,

ఆత్మానం మానుషం మన్యే రామం దశరథాత్మజమ్"

(రామాయణం –యుద్ధకాండ– 120– 11)

(నేను, నన్ను మానవునిగాను, దశరథుని కుమారునిగాను భావిస్తున్నాను– అని ధర్మాలలో గొప్ప ధర్మం అయిన రాముడు దేవతా శ్రేష్ఠులను ఉద్దేశించి పలికాడు) అని తనను మానవునిగా అనే నిశ్చయించుకుని, ఆ విధంగానే ప్రవర్తించిన రామావతారం కానందు వల్ల, శ్రీకృష్ణునకు గోదాదేవికి జరిగే ఈ కళ్యాణ మహోత్సవానికి ఇంద్రుడు మొదలైన అందరు దేవతలు వచ్చారు. ఇదే ఇంద్రుడు, శరభంగ మహర్షి ఆశ్రమంలో శ్రీరాముని చూడగానే " ఇతడు మానవునిగానే తనను ప్రదర్శించుకుంటూ ఉన్నప్పుడు, మనం కనిపించడం తగదు" అనే అభిప్రాయంతో భూమి పైకి దిగకుండానే వెళ్ళిపోయాడు కదా.

"రావణ వధ పూర్తి అయిన తరువాత కలుద్దాం" అని ఇంద్రుడు భూమిపైకి దిగకుండానే వెళ్లిపోయాడు ఈ విధంగా కాకుండా, మానవ స్వభావంతో పాటు ఈశ్వర స్వభావాన్ని కూడా కలిపి ప్రదర్శించే అవతారం కనుక, ఇంద్రుడు మొదలైన దేవతలు అందరూ వచ్చి అక్కడ ఇక్కడ సంచరించి వివాహ కార్యాలను నిర్వహించడం ప్రారంభించారు.

(**దేవర్ కుழாమెల్లామ్ వందిరుందు**) ఇంద్రుడు మొదలైన అందరూ దేవతలు గుంపులు గుంపులుగా వచ్చి, తాము తమ స్వభావాన్ని కూడా అతిక్రమించి, భూమిపై కాళ్ళను నిలపి, దృఢంగా నిలచి, " ఈ వివాహ కార్యం పూర్తి అయితే తప్ప ఇక్కడ నుండి వెళ్ళకూడదు" అని నిశ్చయించుకున్నారు.

(**ఎన్నై మగళ్ పేశి**) నన్ను పెండ్లి కూతురుగా నిశ్చయించి పలికి–అని అర్థం. బ్రహ్మ మొదలైనవారి దగ్గర నుండి పెరియాళ్వారుల వరకు ఈ కులానికి ఉండే గొప్పతనాన్ని గూర్చి పలికి.

(మందిరత్తు) చేయవలసిన కార్యాలను ఆలోచించి, నిర్ణయం చేసి. వివాహ సభలో ఉండి లేచి వెళ్లి, రహస్యంగా కూర్చుని వధువుకు, వరునకు చేయవలసినవానినిగూర్చి అందరూ కలసి విచారించి, నిర్ణయించి.

(మందిర క్కోడి ఉడుత్తి) విచారించి నిర్ణయం చేసిన తరువాత వివాహాన్ని కొన్ని దినాలు తరువాత చేస్తే, " శ్రేయాంసి బహు విఘ్నాని" (మంచి కార్యాలకు అనేక విఘ్నాలు వస్తాయి) అని చెప్పబడే లోక రీతిలో ఏదైనా అడ్డంకి ఏర్పడుతుందో ఏమో! అని భయపడి, "అడ్డం రావటానికి ముందే వివాహాన్ని పూర్తి చేస్తాం "అని కళ్యాణ చీర, కళ్యాణమాల మొదలైన వానిని సిద్ధం చేసుకుని అందరూ వచ్చారు– అని దీనివల్ల ఏర్పడుతున్నది.

(మందిర క్కోడి ఉడుత్తి) వేదమంత్రాలతో పవిత్రం చేయబడిన పెండ్లి చీరను పెండ్లి కూతురు అయిన నాకు కట్టి,

(మణ మాలై అందరి శూట్ట) శ్రీ కృష్ణావతారంలో యశోదకు కుమార్తె అయి జన్మించినందువల్ల పెండ్లి కుమార్తె అయిన నాకు ఆడపడుచు సహోదరుని వివాహ కార్యాలను తానే ముందుండి నిర్వహించాలి– అని అభిమానించి వచ్చిన దుర్గా దేవియే మకరందం స్రవించే సువాసనను కలిగిన కల్యాణమాలికను నాకు అలంకరించినది. అతని సహోదరి యొక్క స్పర్శ కనుక, ఈమె స్పర్శ కూడా అతని స్పర్శకు తరువాత మధురంగా గోదాదేవికి అనిపిస్తున్నది. అతనితో కూడా పుట్టిన ఆడపడుచు దుర్గాదేవి నన్ను ముట్టుకొని పెండ్లి పూలమాలికను అలంకరించే భాగ్యాన్ని పొందాను సుమా! అని చెలికత్తెతో చెబుతున్నది. "అందరి" అనేది అంతరం అయిన ఆకాశంలో సంచరించే దుర్గాదేవిని తెలుపుతుంది.

"తం పంచశతాన్యప్సరసాం ప్రతిధావంతి శతమాలా హస్తా శతమంజన హస్తాః శతం చూర్ణహస్తాః శతం వాసో హస్తాః శత మాభరణహస్తాః, తం బ్రహ్మాలంకారేణాలంకుర్వంతి" (కౌషీతకి –1– 34) (ఆ ముక్త పురుషుని దగ్గరకు 500 మంది అప్సరసలు వేగంగా వస్తారు. నూరు మంది పూలమాలికలను తీసుకొని వస్తారు. నూరు మంది కాటుకను తీసుకొని వస్తారు. నూరు మంది సుగంధపు పొడిని తీసుకొని వస్తారు. నూరు మంది వస్త్రాలను తీసుకుని వస్తారు. నూరు మంది ఆభరణాలను తీసుకొని వస్తారు. వీటితో వారు ఆ ముక్త పురుషుని బ్రహ్మాలంకారాన్ని చేస్తారు అని పరమపదానికి ముక్తాత్మ వెళ్ళేటప్పుడు అప్సరసలు అయిన నిత్య సూరులు అతనిని అలంకరించేటట్లే, శ్రీకృష్ణుని గోదాదేవి వివాహం చేసుకునేటప్పుడు దుర్గాదేవి అలంకరించినది.

(క్కనా క్కణ్డేన్ తోழீ! నాన్) "ఈ విధంగా వివాహ కార్యాలలో ఏమీ లోటు లేకుండా అనుభవించాను "అని చెలికత్తెకు గోదాదేవి చెబుతున్నది.

★★★★★

నాఱ్ఱిశై త్తీర్త్తమ్ కొణర్న్దు ననినల్కి
ప్పార్ప్పన చ్చిట్టర్కళ్ [1]పల్లారెడుత్తేత్తి
ప్పూప్పునై కణ్ణి ప్పునితనోడెన్ఱన్నై
క్కాప్పు నాణ్ కట్ట క్కనా క్కణ్డేన్ తోఴీ ! నాన్ **4**

తోఴీ ! = సఖీ !, పార్ప్పనర్ శిట్టర్కళ్ పల్లార్ = శిష్టులైన పలువురు బ్రాహ్మణులు, నాల్ త్తిశై = నాల్గు దిక్కులలోఉంటూ, తీర్త్తమ్ = పుణ్య తీర్థాలను, కొణర్న్దు = తీసికొనివచ్చి, నని నల్కి = ఎక్కువగా ఇచ్చి, ఎడుత్తు ఏత్తి = ఉచ్చైః స్వరంతో మంగళాశాసనాన్ని చేసి, పూ పునై, కణ్ణి పునితనోడు = (పలు రీతుల్లోని) పుష్పాలను కూర్చిన మాలికలను ధరించేవాడై, పరమపావనుడైన శ్రీకృష్ణునితో, ఎన్ఱన్నై = నన్ను కలిసి, కాప్పు నాణ్ కట్ట = కంకణం కట్టగా, నాన్ కనా కణ్డేన్ = నేను కలలో చూచాను.

వ్యా :- నాలామ్పాట్టు. (నాఱ్ఱిశై త్తీర్త్తమ్ కొణర్న్దు) పెరుమాళుడైయ తిరువభిషేకత్తుక్కు శ్రీవానరవీరర్కళ్ నాలుసముద్రత్తిలుముళ్ళ జలఙ్గళైయుమ్ కొణ్డువన్దాప్పోలే, నాలు దిక్కిలుముళ్ళ తీర్థఙ్గళై క్కొణ్డువన్దు. (నని నల్కి) మికవుమ్ నల్కి. పోర నీరై త్తెళిక్కవే ఆయుస్సుతొడక్కమాన నన్మైకళెల్లా ముణ్డా మెన్ఱిరుప్పర్కళితే. (పార్ప్పన రిత్యాది) జాతిమాత్రమాయిరుక్కైయన్ఱియే, ఒత్తు అఴకితాక ప్పోయ్, శిష్టర్కళెన్ఱు వ్యపదేశ్యరాయ్, శడఙ్గుకళ్ అఴకితాక క్కైవన్దిరుక్కుమ్ బ్రాహ్మణా గ్రేసరరెల్లారుమ్ తిరణ్డు ఉదాత్తమాక ఇరణ్డు తలైక్కుమ్ మఙ్గళాశాసనమ్ పణ్ణి.

(పూప్పునై కణ్ణి ప్పునితనోడు) వివాహసమయత్తిల్ అవళ్ పేరొప్పనైపోలన్ఱిక్కే, ఒరు తనిమాలైయై ఇట్టు స్నానమ్ పణ్ణి, కైయుమ్ పవిత్రముమాయ్, తీణ్డినారుణ్డాకిల్ ముకత్తై ప్పొల్లాతాక ప్పణ్ణి. కున్ది నడన్దు, పుడైవై యొతుక్కి, వినీతవేషత్తోడే వన్దపడి. పెరియాఴ్వార్ పెణ్పిళ్ళైయై ఆచారవైకల్యముణ్డానాల్ కొడార్కళితే! (ఎన్ తన్నై క్కాప్పు నాణ్ కట్ట) నాన్ తొడుమతొఴియ త్తొట్టారై త్తొడుమళవాయ్త్తుక్కాణ్. పరబుద్ధియాలే కిట్టప్పెఱ్ఱేన్కాణ్. (తోఴీ నాన్) పేఱ్ఱిల్ ఇని ఇతుక్కవ్వరుకిల్లై, ఇతు పఱ్ఱాశాక, తోఴీ ! పెఱువతు కాణ్.

అరు :- నాలామ్పాట్టు. (నాఱ్ఱిశై యిత్యాది) "నని"- మికుతి. "శిట్టర్"- శిష్టర్. "ఎడుత్తేతి" -ఉచ్చమాక ఏత్తి. "పునైతల్"- కట్టల్. "కణ్ణి" - మాలై. "పూప్పునై కణ్ణి ప్పునితన్" ఎన్ఱు పూక్కళాలే పునైయప్పట్ట మాలైయై యుడైయవనుమాయ్ పవిత్రనానవ నెన్నైయాలే, తాత్పర్యమ్ (వివాహసమయత్తిల్) ఎన్ఱు. వినీతవేషత్తోడే సాచారనాయ్ వన్దానెన్ఱాక వేణుమో? ఎన్న; అరుళిచ్చెయ్కిఱార్ (పెరియాఴ్వారిత్యాది). (తొట్టారై) ఎన్ఱతు. ఈశ్వరనై త్తొట్ట బ్రాహ్మణనై- ఎన్ఱపడి. వివరణమ్ (పరబుద్ధీత్యాది) అతావతు- పరసమ్మతియు ముణ్డాయ్త్తు- ఎన్ఱపడి. ఉపాధ్యాయర్ కట్టుకైయాలే, తొట్టారై త్తొడు మళవాయ్త్తు- ఎన్ఱపడి. సంశ్లేషమ్ వేణ్డావో? ఎన్న (ఇతు పఱ్ఱాశాక) ఎన్ఱు. ఇతు పఱ్ఱాశాక- కాప్పునూలడియాక.

నాలుగవ పాశురం –

అవతారిక– పెళ్లి ఆరంభంలో కంకణ ధారణ వైభవాన్ని కలలో అనుభవించగలిగాను– అని అంటున్నది.

వ్యాఖ్యానమ్– (**నాఱ్ఱిశై త్తీర్త్తమ్ కొణర్ న్దు**) శ్రీరాముని పట్టాభిషేకానికి వానరవీరులు నాలుగు సముద్రాలలో ఉండే జలాలను తీసుకొని వచ్చినట్లుగానే, నాలుగు దిక్కుల నుండి తీర్థాలను తీసుకొని వచ్చి,

(**నని నల్గి**) చక్కగా తేటపరచి –అని అర్థం. శాస్త్రాలలో చెప్పినట్లుగా జలాలను చక్కగా తేటపరిచినట్లయితే ఆయుస్సు మొదలైన హితాలు అన్నీ కలుగుతాయి– అని తెలిసికొన్నవారి చేత తీర్థప్రోక్షణాన్ని చేయిస్తారు.

(**పార్ప్పన చ్చిట్టర్ కళ్. పల్లార్ ఎడుత్తేత్తి**) జాతివల్ల మాత్రమే బ్రాహ్మణులుగా కాకుండా, వేదాన్ని చక్కగా అధ్యయనం చేసినవారై, చక్కని ప్రవర్తనను కలిగినవారు– అని అందరి చేత కీర్తింపబడేవారై, వివాహం మొదలైన వైదిక కార్యాలను చక్కగా నిర్వహించగలిగిన బ్రాహ్మణులు అందరూ ఉచ్చైః స్వరంలో పెండ్లి కుమారునకు, పెండ్లి కూతురునకు మంగళాశాసనాలను చేసి. "పల్లాండెడుత్తేత్తి" అని పాఠాంతరం ఉన్నది.

(**పూప్పునై కణ్ణి ప్పునిదనోడు ఎందన్నై**) వివాహ సమయంలో పెండ్లి కూతురు అయిన గోదాదేవికి అన్ని ఆభరణాలను పెట్టి అలంకరించి, అలంకారం చేయడమే కాకుండా, పెండ్లి కుమారుడు అయిన ఈ శ్రీకృష్ణుడు ఒక ప్రత్యేకమైన పూలమాలికను అలంకరించుకొని, స్నానం చేసి, చేతిలో పవిత్రాన్ని ధరించి, దగ్గరకు వచ్చేవారిని "నన్ను తాకకండి" అని కోపించి, ఎవరూ తనను అంటకుండా ఉండేటట్లు ఒదిగి నడచి, వస్త్రాన్ని ముడుచుకొని, మిక్కిలి ఆచారంతో మిక్కిలి పరిశుద్ధుడై వచ్చిన రీతిని ఇది తెలియజేస్తున్నది. శ్రీకృష్ణునకు ఇటువంటి ఆచారం ఉన్నదా? అని అంటే, ఆచారంలో ఏదైనా కొరత ఉన్నట్లయితే పెరియాళ్వారుల పుత్రిక అయిన గోదాదేవిని పెండ్లి కూతురుగా ఇవ్వరు కనుక, ఇంతటి ఆచారాలను ఆరోపించుకొని వచ్చాడు– అని తోస్తున్నది.

(ఎందన్నై కాప్పు నాణ్ కట్ట) "అతనిని తాకాలి" అని నేను ఆశపడినది లభించకపోయినప్పటికీ, ఇద్దరికీ కంకణం కట్టేటప్పుడు అతనిని తాకిన ఉపాధ్యాయుని నేను తాకే లాభాన్ని పొందాను. పరుడైన భగవంతుని అభిప్రాయం చేత కంకణాన్ని కట్టబడినప్పుడే అతనిని సమీపించాను.

(తో*ழீ*! నాన్) అతని సంకల్పం కంటే గొప్పదైన ప్రాప్యం ఇంకొకటి లేదు. అతని సంకల్పం ఏర్పడిన తరువాత, ఓ చెలీ! నేను పొందడం అనేది సిద్ధం కదా. పాప్యప్రాపకాలు అతని సంకల్పమే– అని భావం.

కతిరొళి తీపమ్ కలశ ముడనేన్ది
చ్చతిరిళమఙ్గైయర్ తామ్ వన్దెతిర్కొళ్ళ
మతురైయార్ మన్న నడినిలై తొట్టెఙ్గుమ్
అతిర ప్పుకుత క్కనా క్కణ్డేన్ తో*ழீ* ! నాన్ 5

తో*ழீ* ! = చెలీ!, శతిర్ ఇళ మఙ్గైయర్ తామ్ = అందమైన, చిన్న వయస్సులోని కన్యలు, కతిర్ ఒళి తీపమ్ = సూర్యుని కాంతివంటి కాంతిని కల మంగళదీపాన్ని, కలశమ్ = బంగారు కలశాలను, ఉడన్ ఏన్ది = చేతిలో ఎత్తి ధరించి, వన్దు ఎతిర్ కొళ్ళ = ఎదురేగి రాగా, మతురైయార్ మన్నన్ = మధురలో ఉండేవారికి ప్రభువైన శ్రీకృష్ణుడు, అడి నిలై తొట్టు= పాదుకలను ధరించి, ఎఙ్గుమ్ అతిర = భూమి అంతటా అదిరేటట్లు, పుకుత = వేంచేయగా, నేన్ కనా కణ్డేన్ = కలలో నేను దర్శించాను.

వ్యా :- అఞ్జామ్బాట్టు. (కతిరొళి తీపమ్ కలశ ముడ నేన్ది) ఇతుక్కు ఒరు విచ్ఛేదమ్ వరిల్ మఙ్గళత్తుక్కు క్కుఱైయా మెన్ఱు ఆదిత్యప్రభైపోలే ఇరుక్కిఱ దీపమ్, అప్పడియే యిరుక్కిఱ పొఱ్కలశఙ్గళ్- ఇవ*ற்றை* ధరిత్తు. (శతిరిళమఙ్గైయర్) "మతి ముక మడన్దైయర్' (తిరువాయ్-10-9-10) ఎన్నక్కడవతిఱే. తఙ్గళ్ పరువత్తాలుమ్, వడివ*ழ*కాలుమ్ తఙ్గళైయే ఎల్లారుమ్ కటాక్షిక్కుమ్బడి యిరుక్కిఱవర్కళ్, తాఙ్గళ్ కవి*ழ்*న్దు మున్నడియై ప్పార్త్తుక్కొణ్డువన్దు ఎతిర్ కొళ్ళ.

(మతురైయార్ మన్నన్) పరమపదత్తై విట్టు ప్పోన్దు విరుమ్బిన ఊరుక్కు నిర్వాహకనిఱే. పరమపదత్తిలిరుప్పుక్కు మేలే ఓరే*ற்ற*మ్బోలే కాణుమ్ అవ్వూరుక్కు క్కడవనెన్ను మతు. "మన్ను వడమతురై మైన్దనై" (తిరుప్పావై-5) ఎన్ఱు ఇవళ్ తాన్ ఆదరిప్పతుమ్ అఙ్గేయిఱే. ఒరువన్ ఒరు పిళ్ళైయై ఉకన్దరుళ ప్పణ్ణి, "ఇవర్క్కు ఎన్న తిరునామమ్ శాత్తువోమ్" ఎన్నిరుక్కచ్చెయ్తే, "అతువే ఇతువే" ఎన్న*ழை*యాతే, "ఎన్నై

మతురైమన్నన్ ఎన్గఴై” ఎన్ఱు స్వప్నత్తిలే అరుళిచ్చెయ్‌తారామ్. (అడినిలై యిత్యాది) తిరువడినిలైకళై క్కొడుత్తు. (ఎఴ్గు మతిర ప్పుకుత) మహాబలియజ్ఞవాటత్తిలే నడన్ద పోతు భూమి నెళిన్దతెన్ఱు ఒరు గ్రన్దత్తిల్ కిడన్దతాయ్, “ఇతుక్కు ప్పొరుళెన్” ఎన్ఱు కేట్టవాఱే, “సర్వేశ్వరనన్ఱో, శొల్లవేణుమో ?” ఎన్ఱార్‌కళాయ్, ఇత్తై జీయర్ కేట్టరుళి, భట్టరై క్కేట్క; “ఇరప్పిల్ పతఱ్ఱత్తాలే అడియిట్ట పడి కాణుమ్” ఎన్ఱరుళిచ్చెయ్‌తారామ్. ఒరు భూమిక్కాక ఇప్పడి ప్పతఱి వరుమవన్ ఇవై ప్పెఱ్ఱు విడుకిఱానో? (తోழீ! నాన్) ఉకప్పాయ్ నీ యిఱే.

అరు :- అజ్ఞామ్బాట్టు. (కతిరొళి ఇత్యాది) “మతురైయార్ మన్నన్” ఎన్ఱతు- అతిశయ మన్ఱే ఎన్న (పరమపదత్తై ఇత్యాది). మధురైయై ఇట్టు నిరూపిక్కిఱతు ఉకప్పెన్ను మతుక్కు ఓరైతిహ్య మరుళిచ్చెయ్‌కిఱార్ (ఒరువనిత్యాది). (పిళ్ళై) కృష్ణవిగ్రహమ్. “కతిర్” -శెన్నెఱ్కతిర్. “కలశమ్” - కరకమ్. “కతిర్” - అழకు. “అడి నిలై” -పాదుకై. “అతిర” -నెళియ. (ఒరు గ్రన్దత్తిల్ కిడన్దతాయ్) ఎన్గిఱ విడత్తిలే, “యస్మిన్ ప్రయాతే సురభూభృతోఽధ్వరం న నామ ఖేదా దవని స్వసాగరా, స వామన స్సర్వ జగన్మయ స్సదా మమాస్తు మాఙ్గల్యవివృద్ధయే హరిః” ఎన్ఱతు అనుసన్ధేయమ్.

అయిదవ పాశురం –

అవతారిక – పెళ్లి మండపం లోపల దీపాలతో, పూర్ణకుంభాలతో ఎదురు రాగా, భగవంతుడు వేంచేయడాన్ని నేను కలలో దర్శించాను– అని అంటున్నది.

వ్యాఖ్యానమ్– (కదిరొళి దీపమ్ కలశమ్ ఉడన్ ఏంది) మంగళద్రవ్యాలు అయిన మంగళ దీపానికి పూర్ణకుంభానికి ఏదైనా కొరత కలిగితే వివాహ మంగళడానికి కొరత ఏర్పడుతుంది– అని భావించి, సూర్యుని కాంతి వలె ఆరిపోకుండా వెలిగే మంగళ దీపాలను, ఆ విధంగానే ప్రకాశించే కొరత లేని వస్తువులు అయిన పూర్ణకుంభాలను తీసుకొని వచ్చారు. వచ్చినవారు ఎవరు? అని అంటే,

(శదిర్ ఇళమంగైయర్) “నిఱై కుడ విళక్కముమ్ మదిముక మడందైయర్ ఏందినర్ వందే” (తిరువాయ్ మొழి– 10 –9 –10) (చంద్రుని

వంటి ముఖాన్ని కలిగిన వనితలు పూర్ణకుంభాలను, దీపాలను తీసుకొని వచ్చారు) అని పరమపదంలో ముక్తాత్మను స్వాగతించేవారి వలె, ఇక్కడ ఉండేవారు కూడా పరమాత్మకు స్వాగతం పలికారు– అని అంటున్నది.

(తామ్ వందెదిర్ కొళ్ళ) తమ వయస్సుతోను, రూప సౌందర్యంతోనూ తమను అందరూ చూచేటట్టుగా ఉండేవారు, తాము జాగ్రత్తగా సిగ్గుతో తలవంచుకొని, ముందడుగును చూస్తూ వచ్చి, ఎదురేగగా,

(మదురైయార్ మన్నన్) పరమపదాన్ని విడచి వచ్చి, అంతకంటే, తాను కోరిన "ఉత్తర మధురానగరానికి నిర్వాహకుడు" అనే ఇది పరమపదనాథుడు అనేదాని కంటే గొప్పది కదా. " మన్ను వడ మధురై మైందనై " (తిరుప్పావై –5) అని కదా ఈమె తిరుప్పావై ప్రబంధంలో కూడా ఆదరించి పలికింది. ఈ తిరునామాన్ని భగవంతుడుకూడా చాలా ఆదరించాడు –అనేది ఈ క్రింద ప్రస్తావింపబడే ఐతిహ్యాన్ని బట్టి తెలుస్తున్నది.

ఒక శ్రీవైష్ణవుడు ఒక వెన్న ముద్ద కృష్ణుని విగ్రహాన్ని ప్రతిష్ఠ చేసి, "ఈ స్వామికి ఏమని పేరు పెట్టాలి? " అని ఆలోచిస్తూ ఉండగా, " అతడు, ఇతడు "అని పిలువకుండా, నన్ను మధురైమన్నన్ అని పిలు" అని అతనికి స్వప్నంలో ఆ స్వామి సాక్షాత్కరించి పలికాడట.

(అడి నిలై తొట్టు) పాదుకలను ధరించి,

(ఎంగుమ్ అదిర పుగుంద) పెళ్లి పందిరిలో అన్ని చోట్ల అదిరేటట్టుగా రాగా,

"యస్మిన్ ప్రయాతే సురభూభృతోధ్వాం ననామ ఖేదాదవనిః ససాగరా,

స వామనః సర్వజగన్మయః సదా మామాస్తు మాంగల్య వివృద్ధయే హరిః"

(విష్ణుధర్మం –43– 31)

(ఏ భగవానుడు, అసుర ప్రభువు అయిన మహాబలి యొక్క యాగానికి వెళ్లేటప్పుడు, సముద్రంతో కూడిన భూమి ఖేదంతో వంగినదో, సర్వ జగన్మయుడైన ఆ వామనుడు ఎల్లప్పుడూ నాకు మంగళాలను వృద్ధి చేయాలి) అనే చోట మహాబలి యజ్ఞంలో వామనుడు నడచి వెళ్ళినపుడు భూమి వంగినది– అని వ్రాయబడడాన్ని చూసి కొందరు పండితులు దీనికి ఏమి అర్థం? అని మరికొందరు పండితులను అడిగారట దానికి ఆ పండితులు "ఇతడు సర్వేశ్వరుడు అయినందువల్ల, ఇతడు యాచకుడై వెళ్లడాన్ని చూచి భూమి బాధపడుతుందని చెప్పవలసి ఉన్నదా?" అని సమాధానం చెప్పారట. దీనిని విన్న నంజీయర్ అనే ఆచార్యులు ఈ అర్థం సరియైనదేనా? అని తమ ఆచార్యులు అయిన భట్టర్ ను ప్రశ్నించగా, "ఎల్లప్పుడూ ఇవ్వడమే అలవాటు పడినవాడు ఇప్పుడు యాచించటానికి వచ్చినవాడు అయినందున వేగంగా అడుగులు పెడుతూ భూమి అదిరేటట్లు వచ్చాడు –అన్నదే దీనికి అర్థం" అని చెప్పారట. మూడు అడుగుల నేల కోసం ఈ విధంగా తత్తర పడి వచ్చినవాడు, గోదాదేవిని పొందడానికి భూమి అదిరేటట్లుగా పాదాలను మోపి రావడంలో ఆశ్చర్యం లేదు కదా.

(క్కనా క్కణ్డేన్ తోழీ! నాన్) ఈ విధంగా కల కన్నది నేను అయినప్పటికీ, దానికి నాకంటే ఆనందించేదానవు, సఖీ! నీవే కదా– అని భావం.

★★★★★

మత్తళ జ్కొట్ట వరి శజ్గమ్ నిన్నూత
ముత్తుడై త్తామమ్ నిరైతాழ்న్ద పన్దఱ్కీழ்
మైత్తునన్ నమ్బి మతుశూతన్ వన్దెన్నై
క్కైత్తలమ్ పఱ్ఱ క్కనా క్కణ్డేన్ తోழీ ! నాన్. 6

తోழీ = చెలీ !, మత్తళమ్ కొట్ట = మద్దెలను వాయించగా, వరి శజ్గమ్ నిన్ఱు ఊత = పురులను కల శంఖాలను ఊదగా, మైత్తునన్ నమ్బి = మేనత్తకొడుకు వరుసను కలవాడై, కల్యాణగుణపూర్ణుడైన శ్రీకృష్ణుడు, ముత్తు ఉడై తామమ్ నిరై తాழ்న్ద పన్దల్ కీழ் వన్దు = ముత్యాలు కల మాలల సమూహాలు వేలాడ దీసిన పందిరికింద ఉండి, ఎన్నై కై త్తలమ్ పఱ్ఱ = నా పాణిని పరిగ్రహించగా, నాన్ కనా కణ్డేన్ = నేను కలలో దర్శించాను.

వ్యా :- ఆఱామ్బాట్టు. (మత్తళ మిత్యాది) రాజకులముడైయరాయిరుక్కుమవర్కళ్ వివాహమ్ పణ్ణప్పుక్కాల్ శెయ్యుమాపోలే, మజ్గళవాద్యజ్గళ్ మాఱాతే నిన్ఱు ముழజ్గ. సాన్దీపినియోడే ఓతువతుక్కు మున్నేపోలే కాణుమ్ ఇవళై వివాహమ్ పణ్ణిఱ్ఱు ! తిరువాయ్ప్పాడియిలే నెడుజ్గాలమ్ వళర్న్దు, పిన్బితే అజ్గు ప్పోయ్త్తతు. ముత్తుమాలై నిరైకళానవై తలైయిలే వన్దు తాழ்న్ద పన్దలిన్ కీழే.

(మైత్తునన్ నమ్బి) నప్పిన్నైప్పిరాట్టియోడుణ్డాన సమ్బన్ధమ్ తన్నోడుమ్ ఉణ్డెన్నిరుక్కిఱాళ్కాణుమ్. (మతుశూతనన్) మఱ్ఱుమ్ మైత్తునమై ముఱైయుణ్డెన్ఱు ఆరేనుమ్ వన్దు కైప్పిడిక్కప్పార్క్కిల్, అవర్కళైయు మழియచ్చెయ్తు తానే స్వీకరిక్కవల్లవనాయ్త్తు. తన్నుడైమైయై, పిఱర్ "ఎన్నతు" ఎన్నుమ్బోతు, అవర్కళై అழியచ్చెయ్తు కైక్కొళ్ళవల్లనాయ్త్తు. (వన్దెన్నై క్కైత్తలమ్ పఱ్ఱ) "అవన్దానే వన్దు కైప్పిడిక్కై ముఱై" ఎన్ఱిరుప్పాళొరుత్తియిఱే ఇవళ్తాన్. (కైత్తలమ్ పఱ్ఱ) (న ప్రమాణీకృతః పాణిర్బాల్యే బాలేన పీడితః) (రామా-యుద్ధ-119-16) ఎన్నై అటియావిట్టాల్ తమ్మై యటియాతొழியవేణుమో ? తామ్ పరువమ్ నిరమ్బాతిరుక్క త్తామ్ ఎన్నై క్కైయై ప్పిడిత్తతు మఱన్దారో? "పాణిగ్రహణమ్" ఎన్ఱు ఒరు పదత్తాల్ శొల్లాతే, 'పీడితః' ఎన్బానెన్?" ఎన్ఱు ఎమ్బారై చ్చిలర్ కేట్టార్కళ్. "అజ్గణ్ణనుణ్ణ ఎన్నారుయిర్ క్కోతితు" (తిరువాయ్-9-6-6) ఎన్గిఱపడియే "పిడిత్త పిడియిలే అనన్యార్హైయామ్బడి పిడిత్తు" ఎన్నారామ్.

(ఇయం సీతా) (రామా-బాల-73-26) పిఱన్ద ఉమక్కు ప్పిఱవామైయాల్ వన్ద ఏఱ్ఱముడైయార్ తేట్టమే. (మమ సుతా) నీర్ అర్తరక్షణత్తిలే దీక్షిత్తాల్ ఉమక్కు మున్నే

పోయ్ క్కైచ్చిఱైయా యిరుక్కవల్లవళ్. (ప్రతీచ్ఛ చైనామ్) కరుమ్బుతిన్న క్కూలియన్నో; ఇవళై క్కైక్కొళ్ళ మెన్టన్నో ఉమ్మై నాన్ కాల్ పిడిక్కిఱతు ! (భద్రం తే) "వడివాయ్నిన్ వలమార్పినిల్ వాழ்కిన్ఱ మఙ్గైయుమ్ పల్లాణ్డు" (తిరుప్పల్లాణ్డు) ఎన్గిఱపడియే. "ఐయరుమ్, ఊరిలుళ్ళారుమ్ వారాతిరుక్క, నాన్ కైక్కొళ్ళుకైయావతెన్?" ఎన్ఱు తమ్ముడైయ వైదగ్ధ్యమ్ తోற்றిరాయ్త్తు నిన్ఱార్; అతు వేణ్డా కాణుమ్, ఉమ్ముడైయ కైయాలే ఇవళ్కైయై పిడియీర్. "ప్రతీచ్ఛ" ఎన్నచ్చెయ్తే, "పాణిం గృహ్ణీష్వ" ఎన్ఱానితే.

అరు:- ఆఱామ్పాట్టు. (మత్తళ మిత్యాది) రాజకులముడైయనాయిరుక్క మవర్ కళెన్నానెన్ ? రాజావన్నో ! ఎన్న, అరుళిచ్చెయ్కిఱార్ (సాన్దీపని ఇత్యాది). క్షత్రియనుక్కొழியఅధ్యయనమ్ పణ్ణ వొణ్ణామైయాలే అప్పోతాయ్త్తు రాజత్వమ్ తోற்றிற்று ఎన్ఱపడి. (ఓతువతుక్కు)- అధ్యయనత్తుక్కు. "ఉన్ మైత్తునన్ పేర్ పాడ" ఎన్ఱు- నప్పిన్నైప్పిరాట్టిక్కన్నో మైత్తునన్ ముఱై యుళ్ళతు; పెరియాழ்వార్ పెణ్పిళ్ళైయాన తనక్కు చ్చొల్లలామో ? ఎన్న; అరుళిచ్చెయ్కిఱార్ (నప్పిన్నై ఇత్యాది). అతావదు- తానుమ్ గోపికై ఎన్ఱిరుక్కైయాలే- ఎన్ఱపడి. (కైత్తలమ్ పఱ్ఱ) ఇతుక్కు సంవాదమాక ప్రమాణద్వయ మరుళిచ్చెయ్కిఱార్ (న ప్రమాణీకృత ఇత్యాది) న ప్రమాణీకృతః- ప్రామాణికమాక వన్దిక్కే, వలియ ప్పిడిక్కై. 'పీడితః' ఎన్నానెన్? ఎన్ఱు శఙ్కాభిప్రాయమ్. "కైత్తలమ్ పఱ్ఱ" ఎన్ఱు- కైయై ప్పిడిత్త మాత్రత్తుక్కు ప్రమాణమ్. (ఇయం సీతేత్యాది). అగ్నిసాక్షికమాకైయాలే నెకిழவొణ్ణాతు ఎన్ఱపడి. "సీతా లాఙ్గలపద్ధతిః" ఎన్గిఱత్తై యుట్కొణ్డు (పిఱవామైయాల్ వన్ద ఏఱ్ఱమ్) ఎన్ఱతు; "సహధర్మచరీ తవ" ఎన్ను మళవుక్కుమ్ తాత్పర్యమ్ (నీర్ అర్తరక్షణేత్యాది). పెరుమాళ్ ఇఱాయ్త్తతుక్కు జ్ఞాపకమే తెన్న; అరుళిచ్చెయ్కిఱార్ (ప్రతీచ్ఛ ఎన్న చ్చెయ్తే ఇత్యాది).

ఆఱవ పాశురం –

అవతారిక – మధుసూదనుడు నన్ను పాణిగ్రహణం చేసికొన్న రీతిని నేను కలలో కన్నాను– అని అంటున్నది.

వ్యాఖ్యానమ్ – (**మత్తళమ్ కొట్ట వరి శంగమ్ నిన్నూద**) రాజకులంలో పుట్టినవారి వివాహ జరిగేటప్పుడు చేసేటట్లుగా మద్దెల, శంఖం మొదలైన మంగళ వాద్యాలు నిరంతరంగా మోగేటట్లుగా– అని అర్థం. " వేదమంత్రాలను చెప్పి పాణిగ్రహణాన్ని" చేశాడు అని చెప్పకుండా, మధ్యలో వాద్యాలు మోగగా పాణిగ్రాహనం చేశాడు

—అని వేదం అధ్యయనం చేయనివారి వివాహం వలె చెప్పవచ్చునా? అని అంటే, " సాందీపని ముని దగ్గర వేదం అధ్యయనం చేయడానికి ముందే ఇతడు ఈమెను వివాహం చేసుకున్నాడు కాబోలు! " అనేది పెరియవాచ్చాన్ పిళ్లై వ్యాఖ్యానం. రేపల్లెలో చిరకాలం పెరిగి ఆ తరువాత, సాందీపని దగ్గర వేదం అధ్యయనం చేయడానికి వెళ్ళాడు— అనేది చరిత్ర. గోప బాలుడుగా తనను అభిమానించిన గోదాదేవిని వేదం అధ్యయనం చేయడానికి ముందే పాణిగ్రహణం చేసుకున్నాడు— అని అనడం తగినదే కదా.

(**ముత్తుడై త్తామ్ నిఱై తాழ்న్ద పందఱ్కీழ்**) ముత్యాల మాల వరుసలు తలపై వచ్చి తగిలేటట్లుగా వేలాడగట్టిన పందిలి కింద,

(**మైత్తునన్ నంబి**) వివాహం చేయడానికి తగిన సంబంధం కలిగిన శ్రీకృష్ణుడు అనే స్వామి నీళాదేవి వలె, అతనితో సంబంధ క్రమాన్ని కలిగిన గోపబాలికగా తనను చేసుకొన్నది కదా, గోదాదేవి.

(**మదుశూదన్**) మధువు మొదలైన విరోధులను నశింపచేసినవాడు— అని అర్థం. గోప బాలిక అయిన ఈ గోదాదేవిని వివాహం చేసుకోవడానికి తగిన వరుసను కలిగి ఉండి, వేరు ఎవరైనా వచ్చినా, వారిని కాదని, వారిని నశింపజేసి, తానే పాణిగ్రహణం చేసుకోగలిగినవాడు— అని తాత్పర్యం. తన సొత్తును ఇంకొకడు ఆక్రమించేటప్పుడు మధువును నశింప చేసినట్లుగానే వారిని నశింప చేసి, తన సొత్తును తాను చేజిక్కించుకోగలిగినవాడు కదా, ఇతడు.

(**వందెన్నై కైత్తలమ్ పఱ్ఱి**) "సొత్తుదారుడు అయిన అతడే కదా వచ్చి సొత్తు అయిన మనలను గ్రహించడం— అనేది క్రమం— అని

ఉపాయాధ్యవసాయంతో ఉండే పెరియాళ్వారుల పుత్రిక కదా, ఈమె. అందువల్ల, అతడే వచ్చి తనను పరిగ్రహించాడు– అని అంటున్నది.

(కైత్తలమ్ పఱ్ఱ)

"న ప్రమాణీకృతః పాణిః బాల్యే బాలేన పీడితః"

(రామాయణం– యుద్ధకాండ –119 –16)

(నా చిన్న వయసులో చిన్న బాలుడవైన నీచే గట్టిగా పట్టుకొనబడిన ఆ చేయి ఈనాడు ప్రమాణీకరింపబడలేదు) అని సీతాదేవి నన్ను మరచిపోయిన తనను మరచిపోవచ్చునా? రాను 12 ఏళ్ళ వయస్సులో ఉన్నప్పుడు నా చేయి పట్టుకున్న విషయాన్ని కూడా మరచిపోయాడా?? అని హనుమంతుని దగ్గర తనను పాణిగ్రహణాన్ని చేసిన విషయాన్ని గుర్తు చేసింది కదా పాణిగ్రహణం అనే పదంతో చెప్పకుండా, పైన తెలిపిన ప్రమాణంలో "పీడితః" (చేతిని గట్టిగా పట్టుకోవడం జరిగింది) అని ఎందుకు చెప్పడం జరిగింది? అని ఎంబార్ అనే ఆచార్యులను కొందరు అడిగారు. " అమ్ కణ్ణనుండ ఎన్నారుయిర్ కోదిదు" (తిరువాయ్ మొழி– 9–6–6) అనే విధంగా, పట్టుకున్న పట్టులో తనకే అయ్యేటట్లుగా భగవానుడు పట్టుకోవడాన్ని ఈ పదం చెబుతున్నది– అని ఆ ఆచార్యులు బదులు పలికారు.

"ఇయం సీతా మమ సుతా సహధర్మచరీ తవ,

ప్రతీచ్ఛ చైనాం భద్రం తే పాణిం గృహ్ణీష్వ పాణినా"

(రామాయణం –బాలకాండ –73 – 26)

(ఈ సీత నా కుమార్తె. నీకు సహధర్మచారిణిగా అంగీకరించు. నీకు మంగళం కలుగుగాక. నీ చేతితో ఈమె చేతిని పట్టుకో) అనే సీత కన్యాప్రదాన శ్లోకం ఇక్కడ అనుసంధించదగినది.

(ఇయం సీతా) నీవు 12 నెలల కాలం కౌసల్యాదేవి గర్భంలో ఉండి పుట్టిన వాడవు. ఒక తల్లి గర్భం నుండి పుట్టకుండా "సీతా లాంగల పద్ధతిః"

(అమర కోశం, 2 –9 –14) (నాగటి చాలుకు సీత అని పేరు) అనే విధంగా యాగ భూమిలో నాగలి దున్నిన దారిలో అయోనిజగా అవతరించినందున సీతా అనే పేరును ఈమె పొందడం నీకు గొప్పతనమే కదా.

(మమ సుతా సహధర్మచరీ తవ) ప్రజలను రక్షించడమే ధర్మంగా కలిగిన నా కుమార్తె అయినందువల్ల, నీవు బాధపడే వారిని రక్షించడానికి వ్రతంగా కలిగిన వాడవు అయినందున, నీకంటే కూడా ముందడుగు వేసి, దేవతాస్త్రీలను రక్షించడం కోసం లంకకు వెళ్లి చెరలో ఉండగలిగినది.

(ప్రతీచ్ఛ చైనాం) చెరకును తినడానికి కూలిని ఇచ్చేవారి వలె ఈమెను పరిగ్రహించు– అని కదా నిన్ను నేను కాళ్ళను పట్టుకుంటున్నాను.

(భద్రం తే) "వడివాయ్ నిన్ వలమార్బినిల్ వాழ்கిన్ఱ మంగైయుమ్ పల్లాండు" (2) (నీ తిరుమేనిలో కుడివైపున ప్రకాశిస్తున్న లక్ష్మీదేవికి మంగళం) అనే విధంగా ఇద్దరూ కలసి ఉండే చేరికకు పల్లాందు పాడుతున్నాడు. . శివధనస్సును విరచినప్పుడు, జనకుడు తన కుమార్తెను కన్యాదానం చేయడం కోసం రాగా, "నా తండ్రిగారు, నా ఊరిలో ఉండేవారు రాకుండా ఉండేటప్పుడు నేను ఏ విధంగా ఈమెను వివాహం చేసుకోవడం సాధ్యం అవుతుంది? అని తన గుణాతిశయం వ్యక్తం అయ్యేటట్లుగా శ్రీరాముడు నిరాకరించాడు. " అప్పుడు నిరాకరించడం సరే. నీ తండ్రి మొదలైన అందరూ వచ్చిన ఇప్పుడు నీవు నీ చేతితో ఈమె చేతిని పరిగ్రహించు" అని అంటున్నాడు, జనక చక్రవర్తి. " ప్రతీచ్ఛ" (ఈమెను అంగీకరించు), " పాణిం గృహ్ణీష్వ" (చేతిని పరిగ్రహించు) అనే ఈ పదాలకు" ఇంతకు ముందు వలె నిరాకరించకుండా, పాణిగ్రహణం చెయ్యి "అని ఇదే అర్థమని చెప్పాలి కదా.

★★★★★

వాయ్ నల్లార్ నల్ల మఱైయోతి మన్దిరత్తాల్
పాశిలై నాణల్పడుత్తు ప్పరితి వైత్తు
క్కాయ్శిన మాకళిఅన్నా నెన్ కై ప్పఱ్ఱి
త్తీవలమ్ శెయ్య క్కనా క్కణ్డేన్ తోழீ ! నాన్ **7**

తోழீ = చెలీ ! వాయ్ నల్లార్ = చక్కగా అధ్యయనం చేసిన వైదికులు, నల్ల మఱై ఓతి = గొప్ప వేదవాక్యాలను ఉచ్చరించగా, మన్దిరత్తాల్ = ఆ యా క్రియలకు తగిన మంత్రాలను పురస్కరించుకొని, పాశు ఇలై నాణల్ పడుత్తు = పచ్చదనాన్ని కల ఆకులను కల్గిన పలాశదండాలను పరిస్తరణలుగా అమర్చి, పరితి వైత్తు = సమిత్తులు సమర్పించి, కాయ్ శినమ్ మా కళిఱు అన్నాన్ = మిక్కిలి కోపాన్ని కల మత్తగజంవలె గర్వాన్ని కల్గిన శ్రీకృష్ణుడు, ఎన్ కై పఱ్ఱి = నా చేతిని పరిగ్రహించి, తీ వలమ్ శెయ్య = అగ్నికి ప్రదక్షిణం చేయగా, నాన్ కనా కణ్డేన్ = నేను కలలో దర్శించాను.

వ్యా :- ఏழாమ్పాట్టు. (వాయ్ నల్లార్) అழகియతాక స్వరత్తిలే ఉచ్చరిక్క వల్లవర్కళ్. (నల్ల మఱై యోతి) ఆరాధన విషయమాక ప్పరస్తవై యన్టిక్కే, ఆరాధ్యనుడైయ స్వరూపత్తిలే పరస్తవఱ్ఱై చ్చొల్లి, శ్రీపురుషసూక్తాదికళై చ్చొల్లి. (మన్దిరత్తాల్) అతుక్కుళ్ళే ఎల్లా ముణ్డాయిరుక్కచ్చెయ్తే అవ్వో క్రియైక్కు అనురూపమాన మంత్రత్తాలే. (పాశిలై నాణల్పడుత్తు) పశుత్త ఇలైయై యుడైత్తాన నాణలై, అగ్నియై చ్చూழప్పడుత్తు-పరిసరిత్తు. (పరితి వైత్తు) పరిధికళై యిట్టు.

(కాయ్శినమాకళిఅన్నా ఎన్ కైప్పఱ్ఱి) ఒరు మత్తగజమ్పోలే మేన్మైయోడే వన్దు. (తీయిత్యాది) అగ్నియై చ్చూழవరుకిఱపోతు పిశుకి నడన్దపడి. "ఏక మిషే" (యజు.అష్ట. 3-7-89) తొడగ్గి, "సఖా సప్త పదా భవ" వళవుమ్ నడన్దపడి. వన్దు కైప్పిడిత్తపోతు ఒరు మత్తగజమ్ శిఱైప్పట్టాప్పోలే యాయ్త్తు. (తీ వలమ్ శెయ్య) తాన్ నెకిழుమన్టుమ్ నాన్ నెకిழవొణ్ణాత పడియాకవుమ్ పెఱ్ఱతుకాణ్.

అరు :- ఏழாమ్పాట్టు. (వాయిత్యాది) 'నల్ల మఱై' ఎన్ఱైక్కు, మఱైయిలే ఇరణ్డు విధ ముణ్డో? ఎన్న; అరుళిచ్చెయ్కిఱార్ (ఆరాధనేత్యాది). "పాశిలై నాణర్"- పచ్చై ఇలైయై యుడైత్తాన నాణప్పుల్లు. "పరితి"- సమిత్తు. "ఇష ఏకపదీ భవ" ఎన్టు స్మార్తక్రియై, ఓరడి తొడగ్గి ఏழడి యళవాక- ఎన్టపడి, "కాయ్శిన మాకళిఅన్నాన్" ఎన్టతుక్కు తాత్పర్యాన్తరమ్ (వన్దు కైప్పిడిత్తపోతు ఇత్యాది). (శిఱై ప్పడుకై)- ఇవన్ కైయిలే అకప్పడుకై. అగ్నిసాక్షిక మాకైయాలే నెకిழవొణ్ణాతు ఇరువర్క్కుమ్.

ఏడవ పాశురం –

అవతారిక – అగ్ని ప్రదక్షణాన్ని చేయడం కూడా నేను కలలో అనుభవించాను– అని అంటున్నది.

వ్యాఖ్యానమ్ – (వాయ్ నల్లార్) అందంగా స్వరాలతో వేదాన్ని ఉచ్చరించగలిగినవారు,

(నల్ల మఱై ఓది) "నల్ల మఱై" అనే ఈ విశేషణానికి వేదంలో రెండు విధాలయిన ఉన్నాయా? అని అంటే, వేదంలోని పూర్వభాగాలు ఇంద్రుడు మొదలైన దేవతలకు అంతర్యామిగా ఉండే భగవంతుని ఆరాధన అయిన యాగాలను గూర్చి చెబుతున్నాయి. పురుష సూక్తం మొదలైన ఉత్తర భాగాలు భగవంతుని స్వరూపరూప గుణాలను నేరుగా చెబుతున్నాయి. పూర్వభాగాల కంటే ఉత్తర భాగాలు ఇటువంటి గొప్పతనాన్ని కలిగి ఉండడాన్నిబట్టి, "నల్లమఱై" అని ప్రయోగింపబడింది. శ్రీపురుష సూక్తం మొదలైనవానిని దీని ద్వారా తెలియజేసినట్లయినది.

(మందిరత్తాల్) పురుష సూక్తంలోనే భగవంతుని గొప్పతనాలు అన్నీ ఉన్నప్పటికీ, దర్భలను అగ్నికి చుట్టూ పెట్టడం పరిస్తరణాలను, సమిత్తులను సమర్పించడం, అగ్నిప్రదక్షిణంచేయడం మొదలైన ఆ యా క్రియలకు గృహ్యా సూత్రాలలో విధింపబడిన ఆ యా మంత్రాలతో,

(పాశిలై నాణల్ పడుత్తు) పచ్చని ఆకులను కలిగిన దర్భలను అగ్నికి చుట్టూ పెట్టడం అనే పరిస్తరణాలను పెట్టి,

(పరిది వైత్తు) సమిధలను పరిధులుగా పెట్టి,

(కాయ్ శిన మా కళిఱున్నాన్ ఎన్ కై ప్పఱ్ఱి) మిక్కిలి కోపాన్ని కలిగిన మదగజం వలె గర్వంతో నడిచి వచ్చిన కృష్ణుడు నా చేతిని పట్టుకొని,

(తీ వలమ్ శెయ్య –––కళిఱున్నాన్) అగ్ని చుట్టూ ప్రదక్షిణం చేసేటప్పుడు, ఏనుగువలె మందంగా నడచి వెళ్ళడానికి చెప్పబడింది.

"ఏకమిషే విష్ణు స్త్వాన్వేతు, ద్వే ఊర్జే విష్ణు స్త్వాన్వేతు, సఖాయ సప్తపదా అభూమ"

(యజుర్వేదం– అష్టకం–3, ప్రశ్న– 7)

(పెళ్ళికొడుకు పెళ్ళికూతురును తన చేతితో పట్టుకొని "భగవంతుడైన విష్ణువు నిన్ను ఒక అడుగు తీసుకొని వెళ్ళనీ---- ఏడు అడుగులు నడచి నాతో సహచారిణివి అగుగాక! "అని ఉచ్చరిస్తూ అగ్నిని ప్రదక్షిణం చేసే మంత్రం ఇది) అని సప్తపది మంత్రాన్ని ఉచ్చరిస్తూ అగ్నిని ప్రదక్షణం చేసిన రీతిని చెబుతున్నది.

(**కై ప్పఱ్ఱి**) మదాన్ని కలిగిన గజం వంటి అతడు వచ్చి ఈమె చేతిని గ్రహించినట్లు అయినది.

(**తీవలమ్ శెయ్య**) అగ్నిసాక్షిగా పాణిగ్రహణాన్ని చేసినందువల్ల అతడు ఈమె చేతిని విడవడం సాధ్యం కాదు, ఈమె కూడా అతని చేతిని విడువడం సాధ్యం కాదు– అని తాత్పర్యం.

★★★★★

ఇమ్మైక్కుం ఏழ్ఏழ్ పిఱవిక్కుమ్ పఱ్ఱావాన్
నమ్మై యుడైయవన్ నారాయణన్ నమ్బి
శెమ్మైయుడైయ తిరుక్కైయాల్ తాళ్ పఱ్ఱి
అమ్మి మితిక్క క్కనా క్కణ్డేన్ తోழீ ! నాన్ 8

తోழீ = సఖీ !, ఇమ్మైక్కుమ్ = ఈ జన్మలోను, ఏழ் ఏழ் పిఱవిక్కుమ్ = పైన రాబోయే జన్మలు అన్నింటిలోను (ఏడేడు జన్మలలోను), పఱ్ఱు ఆవాన్ = శరణ్యుడై ఉన్నవాడై, నమ్మై ఉడైయవన్ = మనకు శేషి అయినవాడై, నమ్బి = సకల కల్యాణగుణపూర్ణుడై, నారాయణన్ = నారాయణుడైన శ్రీకృష్ణుడు, శెమ్మై ఉడైయ తిరు కైయాల్ = ఎఱ్ఱని తన శ్రీహస్తంతో, తాళ్ పఱ్ఱి = (నా) కాలును పట్టుకొని, అమ్మి మితిక్క = అశ్మారోహణాన్ని చేయించగా (సన్నికల్లును తొక్కించగా), నాన్ కనా కణ్డేన్ = నేను కలలో చూచాను.

వ్యా :- ఎట్టామ్పాట్టు. (ఇమ్మైక్కు మిత్యాది) అగ్నితానే నెకిழ్ప్పార్క్కుమన్ఱుమ్ నెకిழవిడానాయ్త్తు. "ఇవనుడైయ అనుభవమ్ మాఱాతే శెల్లుమాకిల్, ఎన్ఱుమ్ పిఱన్దాలాకాతో!" ఎన్గిరుక్కిఱాళ్. (ఏழ్ఏழ్ పిఱవిక్కుమ్) "ఉత్తన్నోడుఱ్ఱో మే యావోమ్" (తిరుప్పావై-29) ఎన్ఱు ప్రార్థిక్కుమవళితే. వృష్ట్యాదికళుక్కీడాక యత్నిత్తాల్ వర్షిత్త అనన్తరమ్ మఱుత్తప్పోకానిఱ్కుమ్ భగవద్విషయత్తై ప్పఱ్ఱినాల్ కాలతత్త్వ ముళ్ళతనైయుమ్ అనుభవిత్తే నిఱ్క మత్తనైయాయ్త్తు. "కుఱ్ఱమిల్ శీర్ కఱ్ఱు వైకల్ వాழ்తల్ కణ్డీర్ కుణమ్" (తిరువాయ్-9-1-7) ఎన్గిఱపడియే. (నమ్మై

యుడైయవన్) ఫలమిన్టిక్కే యొழிన్దాల్ తాన్ పుఱమ్బు ఎజ్గే పోవతు ? సర్వస్వామి. అవనుడైమైయై "ఎన్నతు" ఎన్టిరుక్కుమతితే కళవావతు. "చోరేణాత్మాపహారిణా" (భార-ఉద్యో-42-35) ఎన్గిఱపడియే. (నారాయణన్ నమ్బి) స్వామిత్వత్తుక్కుమ్, గుణజ్గళుక్కుమ్ వాచకమాన తిరునామమితే. (నమ్బి) కల్యాణగుణజ్గళాల్ పూర్ణన్.

(శెమ్మై యుడైయ తిరుక్కైయాల్ తాళ్ పఱ్ఱి) పిళ్ళై ఉఱవు ముఱైయార్ వేణ్డా ఎన్బర్కళ్; పెణ్బిళ్ళై ఉఱవుముఱైయార్ వేణుమ్ ఎన్నానిఱ్పర్కళ్. ఇప్పడి ఇరణ్డుతలై యిలుళ్ళారుమ్ వార్త్తై శొల్లానిఱ్కచ్చెయ్తే, తానే వన్దు కాలై ప్పిడిక్క క్కణిశియాతిరుక్కుమాయ్త్తు. అతావతు- ఆశ్రితర్ కాల్ పిడిక్క ఎన్టాల్ ఇఱాయాత కైయాయ్త్తు. ఉపదేశకాలత్తిఱ్పోలన్టితే పరిమాఱ్ఱత్తిలిరుప్పతు. ఉపదేశిప్పతు- అవన్ కాల్ పిడిక్కక్కడవతాక; పరిమాఱ్ఱత్తిల్ వన్దాల్ అవన్టాన్ పిడిక్కుమ్బడియాక వాయ్త్తిరుప్పతు. (అమ్మి మితిక్క క్కనా క్కణ్డేన్) అశ్మారోహరణమ్ పణ్ణ క్కనా క్కణ్డేన్. "అవ్వమ్మియిల్ ఇవన్ ఓరడి యిడిల్ శెయ్వతెన్?" ఎన్టు తుణుక్కు త్తుణుక్కెన్టిరున్దాళ్ కాణుమ్. అడి యిట్టానాకిల్ అతువు మొరుపెణ్ణామే. (తోழி నాన్) నీ ఎన్ కాల్ పఱ్ఱి ప్పోరుమ్బడి యెల్లా మఱితియే. అవన్ ఎన్ కాల్ పఱ్ఱుమ్బడియాయ్త్తు క్కాణ్. అవన్ స్వభావమ్ నీ శొల్లక్కేట్ట పడియే అనుభవిక్కప్పెఱ్ఱేన్.

అరు :- ఎట్టామ్పాట్టు. (ఇమైక్కు మిత్యాది) త్యాజ్యమాన జన్మత్తై ఉద్దేశ్యమాక చ్చొల్లువానెన్ ? ఎన్న; అరుళిచ్చెయ్కిఱార్ (ఇవనుడైయ ఇత్యాది). ఏతద్వివరణమ్ (ఏழ్ఏழ் పిఱవిక్కు మిత్యాది) ఒరుకాల్ స్వీకరిత్తాల్ ఎఱ్ఱైక్కుమ్ నిఱ్కుమో? ఎన్న; అరుళిచ్చెయ్ కిఱార్ (పృష్ట్యాదిళుక్కిత్యాది) పుఱమ్బు పుకలిల్లావిట్టాల్ తనక్కా యిరుక్కలాకాతో? ఎన్న; తనక్కాయిరుక్కై కళవా మెన్టు కణ్డుకొళ్వతు. ఇతు కళవో? ఎన్న; అరుళిచ్చెయ్కిఱార్ (అవనుడైమై ఇత్యాది). స్వామిత్వత్తుక్కుమ్ గుణజ్గళుక్కుమెన్టతు- "పఱ్ఱావాన్", "ఉడైయవన్" ఎన్టత్తై ప్పఱ్ఱ. 'నమ్బి' ఎన్టు- అనుక్తమాన కల్యాణగుణజ్గళాల్ పూర్ణ నెన్టపడి.

"పఱ్ఱి" ఎన్టతుక్కు త్తాత్పర్య మరుళిచ్చెయ్కిఱార్ (పిళ్ళై యిత్యాది). శెమ్మైక్కు త్తాత్పర్యమ్ (ఆశ్రితరిత్యాది). ఇవన్ బన్ధుక్కళ్ ముతలానార్ అవన్టన్ కాలై ప్పిడిక్క ఎన్టన్టో ! ఉపదేశిప్పతు; ఇప్పడి మాఱాట్ట మాకలామో ? ఎన్న; అరుళిచ్చెయ్కిఱార్ (ఉపదేశేత్యాది). ఉపదేశకాలమ్- ఆశ్రయణకాలమ్. అతావతు. తన్ వ్యామోహత్తాలే అవన్ తలై తడుమాఱాక చ్చెయ్యు మెన్టపడి. హార్దభావమ్ (అవ్వమ్మియిలిత్యాది). తాత్పర్యాన్తరమ్ (అవన్ స్వభావ మిత్యాది).

ఎనిమిదవ పాశురం –

అవతారిక – అగ్నిని ప్రదక్షిణంచేసిన తరువాత సన్నికల్లును తొక్కడం అనే అశ్మారోహణక్రియను కూడా నేను కలలో చూచి ఆనందించాను– అని అంటున్నది.

వ్యాఖ్యానమ్ – (**ఇమ్మైక్కుమ్ ఏழ்ழ் పిఱవిక్కుమ్ పற்றாవాన్**) గడచిన పాశురంలో చివర అగ్నిసాక్షికంగా పాణిగ్రహణం చేయడం చేత, ఇద్దరూ ఒకరినొకరు విడువడం వీలు కాదు– అని అన్నది. ఇక్కడ సాక్షి అయిన అగ్నియే విడదీయాలని చూసినప్పటికీ చేతిని వదిలిపెట్టనివాడు, ఇతడు– అని అంటున్నది. ఈ జన్మలోనే మాత్రం కాదు, ఎన్ని జన్మలు ఎత్తినప్పటికీ మనకు ఆశ్రయమై ఉండేవాడు ఇతడే కదా.

(**ఏழ்ழ் పిఱవిక్కుమ్**) "ఇతనిని నిరంతరంగా అనుభవించేటట్లు పొందేవారం అయితే, ఎన్ని జన్మలు ఎత్తినా లోటు లేదు" అనే అర్థంలో చెప్పబడింది. "ఏழ்ఴ పిఱవిక్కుమ్ ఉందన్నోడు ఉற்றோமే యావోమ్" (ఏడేడు జన్మలుగా నీతో సంబంధాన్ని కలిగినవారం అవుతాము) (తిరుప్పావై–29) అని తిరుప్పావై ప్రబంధంలో కూడా ఈమె ప్రార్థించింది కదా.

(**ఏழ்ழ் పిఱవిక్కుమ్ పற்றாవాన్**) వర్షం మొదలైన ప్రయోజనాలను పొందడానికి కారీరి మొదలైన యాగాలను ఆచరిస్తే, దాని ఫలంగా ఒకసారి వర్షం కురవగానే పూర్తి అవుతుంది. "సకృదేవ ప్రపన్నాయ" (శ్రీరామ చరమ శ్లోకం) అనే విధంగా ఒకసారి భగవంతుని ఉపాయంగా ఆశ్రయిస్తే, కాలతత్వం ఉన్నంత కాలం భగవంతుని అనుభవం కొనసాగుతుంది. ఆ విషయాన్ని "ఏழ்ழ் పిఱవిక్కుమ్" అని తెలియజేస్తున్నది. "కుற்ற మిల్

శీర్ కఱ్ఱు వైకగల్ వాழ్ందల్ కండీర్ గుణమే" (తిరువాయ్ మొழి–9–1–7) అనే పాశురంలో "వైగల్" అనే పదంతో నమ్మాళ్వారులు దీనిని తెలియజేశారు.

(నమ్మై ఉడైయవన్) మనకు స్వామి అయి ఉండేవాడు –అని అర్థం. ముందు తెలిపిన విధంగా, కాలం అంతా అనుభవించే ఫలం లేకపోయినప్పటికీ, మనకు అందరికీ స్వామి అయిన ఇతనిని విడచి వేరు ఎక్కడికి పోగలము? మనకు వేరొక చోట ఎక్కడా ఆశ్రయం లేకపోయినా, " మనకు మనం ఉన్నాము కదా" అని అనుకోవడానికి లేదు కదా.

"యో ఽ న్యథా సంత మాత్మానం యోన్యథా ప్రతిపద్యతే,

కిం తే న కృతం పాపం చోరేణాత్మాపహారిణా"

(భారతం –ఉద్యోగపర్వం 42 –35)

(భగవంతుని సొత్తుగా ఉండే ఆత్మను ఎవడు తనకు సొంతం అని భావిస్తున్నాడో, ఆత్మను అపహరించేవాడైన ఆ దొంగ ఏ పాపాన్ని చేయలేదు?) అనే విధంగా భగవంతుని సొత్తు అయిన మన ఆత్మ ను నాది అని భావించడం చాలా పెద్ద దొంగతనం కదా.

(నారాయణన్) మనలను సొత్తుగా కలవాడు– అని అనుసంధింపబడే గుణాలకు వాచకమైన తిరునామం కదా, ఇది.

(నంబి) లెక్కలేనన్ని కళ్యాణ గుణాలను నిండుగా కలిగినవాడు.

(శెమ్మై ఉడైయ తిరుక్కైయాల్ తాళ్ పఱ్ఱి) సన్నికల్లును తొక్కేటప్పుడు ఎర్రని రంగును, ఆశ్రిత పారతంత్ర్యం అనే కళ్యాణ గుణాన్ని కలిగిన చేతితో నా కాలును పట్టుకొని –అని అర్థం. ప్రాప్తస్వామి అయిన ఇతని శ్రీచరణాన్ని పట్టుకోవడంలో అనాదికాలంగా ఆసక్తిని లేకుండా ఉండే మనవలె కాకుండా, భక్తుని పాదాన్ని పట్టుకోవడంలో గొప్ప ఆసక్తిని కలిగిన ఇతని ఆశ్రిత పారతంత్ర్యం

ఇక్కడ "శెమ్మై" అనే పదంతో తెలుపబడుతున్నది. వివాహ సమయంలో వరుని బంధువులు "వధువు కాలును కొట్టుకోకు "అని అంటారు. వధువు బంధువులు "ఆమె కాలును పట్టుకొని తీరాలి" అని అంటారు. ఈ విధంగా రెండు వైపులా ఉండేవారు వివాదాన్ని చేస్తూ ఉండేటప్పుడు, తానే వచ్చి నా కాలును చదువుకున్న పట్టుకోవడంలో గొప్ప ఆసక్తిని కలిగినవాడై ఉన్నాడు –అనే విషయాన్ని "శెమ్మై" అనే పదం ద్వారా తెలియజేస్తున్నది. భక్తులకు ఉపదేశించేటప్పుడు "మామేకం శరణం వ్రజ" అని తన పాదాన్ని పట్టుకోమని ఉపదేశించినప్పటికీ, అతనిని పొంది అనుభవించేటప్పుడు, ఆమె కాలును పట్టుకోవడంలో గొప్ప ఆసక్తిని కలిగిన పరమ ప్రణయి కదా, ఇతడు.

(అమ్మి మిదిక్క క్కనా క్కణ్డేన్) "అశ్మేవ త్వం స్థిరో భవ" (ఈ రాయి వలె నాకు శేషమై ఉండడంలో స్థిరంగా ఉండు) అని అచిత్తువలె ఉండే పారతంత్ర్యాన్ని ఉపదేశించే వేదమంత్రాన్ని చెప్పి, నన్ను అతడు సన్నికల్లును తొక్కే కార్యాన్ని కలలో చూచాను.

(అమ్మి మిదిక్క) ఇతడు తన పాదాన్ని సన్నికల్లుపై పెట్టేటప్పుడు ఏమి అవుతుందో! ఏమో! అని ఈమె భయపడింది కాబోలు! పెడితే ఏమి? అని అంటే, ఈ రాయి కూడా అహల్యవలె ఇంకొక స్త్రీగా మారిపోతుందికదా,

(తోழీ! నాన్) సఖీ! పూర్వం నీవు నా కాలును పట్టుకొని, వాటి మెత్తదనం మొదలైన గొప్పతనాలను తెలిసినదానవు కదా. అతడు నా కాలును పట్టుకొని, వాటిని తెలుసుకొనేటట్లుగా అయినది సుమా! అని అర్థం. లేక, నీవు చెప్పిన అతని ఆశ్రితపారతంత్ర్యాన్ని నేను విన్న విధంగానే అనుభవించాను సుమా –అని అంటున్నది– అని కూడా చెప్పవచ్చు.

★★★★★

వరిశిలై వాణ్ముక త్తెన్నమార్తామ్ వన్దిట్టు
ఎరి ముకమ్ పారిత్తు ఎన్నై మున్నే నిఱుత్తి
అరిముక నచ్చుతన్ కైమేల్ ఎన్కై వైత్తు
పొరి ముకన్దట్ట క్కనా క్కణ్డేన్ తోழீ ! నాన్ 9

తోழீ ! = చెలీ !, వరి శిలై వాళ్ ముకమ్ = అందమైన విల్లువంటి కనుబొమలను, కాంతి నిండిన ముఖాన్ని కలవారైన, ఎన్ ఐమార్ తామ్ = నా అన్నలు, వన్దిట్టు = వచ్చి, ఎరి ముకమ్ పారిత్తు = ఆ అగ్నిని చక్కగా ప్రజ్వలింపజేసి, మున్నే ఎన్నై నిఱుత్తి= ఆ అగ్నికి ముందుగా నన్ను నిలిపి, అరి ముకన్ = హిరణ్యుని వధించడంకోసం సింహముఖాన్ని కలవాడై, అవతరించిన, అచ్చుతన్ = శ్రీకృష్ణునియొక్క, కైమేల్ = శ్రీహస్తంపై, ఎన్ కై వైత్తు = నా చేతిని పెట్టి, పొరి = లాజలను, ముకన్దు అట్ట = చేతులలో తీసికొని సమర్పించగా, నాన్ కనా కణ్డేన్ = నేను కలలో చూచాను.

వ్యా :- ఒన్బతామ్పాట్టు. (వరిశిలై యిత్యాది) "ఎన్నుడైయ భ్రాతాక్కళానవర్కళే ఇతుక్కెల్లామ్ అభిమానికళ్" ఎన్ను మిడమ్ తఙ్గళ్ ముఖత్తిలొళియిలే కాణుమ్పడియాక వన్దు అగ్నిముకత్తై ప్పారిత్తు, నాన్ వ్రీళైయాలే ఇఱాయ్క్క, ఎన్నై ఎడుత్తు మున్నే నిఱుత్తి. (అరి ముకనిత్యాది) మైత్తునమై ముఱైయుడైయార్ ఇవనై ఇళిమ్బు పడుత్తి చ్చిరిక్కవేణు మెన్ను శిలవిలాస చేష్టితఙ్గళ్ పణ్ణ క్కోలినాల్, అవర్కళుక్కు క్కణిశిక్క వొణ్ణాతపడి అనభిభవనీయనాయిరున్ద ఇరుప్పు. (అచ్చుతన్) అవర్కళ్ పొరి యట్టి విట్టాలుమ్ తాన్ కైవిడాతవన్.

అరు :- ఒన్బతామ్పాట్టు. (వరిశిలై వాణ్ ముకమ్) వరి- అழకు; అழకియ విల్లుప్పోలే యిరుక్కిఱ పురువత్తైయుమ్, ఒళియైయుడైయ ముకత్తైయు ముడైయవర్కళాన ఎన్భ్రాతాక్కళెన్ను శబ్దార్థమ్. విల్లై చ్చొన్నతు- పురువత్తుక్కుమ్ ఉపలక్షణమ్. "పొరి ముకన్దు"- పొరియై అళ్ళి, "అట్ట" - అతిలే పరిమాఱ ఎన్నపడి.

తొమ్మిదవ పాశురం –

అవతారిక – వివాహ ప్రక్రియలో లాజహోమం అని చెప్పబడే వైదిక కార్యాన్ని చేయడం కూడా నేను కలలో చూశాను– అని అంటున్నది.

వ్యాఖ్యానమ్ – (**వరిశిలై వాళ్ ముగత్తు ఎన్నైమార్ తామ్**) నా సహోదరులు అందరూ "ఈ లాజహోమాన్ని చేయడానికి అర్హతను కలిగినవారు తామే "అనేది

తమ ముఖంలో ఉండే కాంతిలోనూ, కనుబొమల కదలికలలోను ఇతరులకు కనిపించేటట్లుగా వచ్చారు– అని భావం.

(వందిట్టు ఎరి ముగమ్ పారిత్తు) వివాహం జరిగే చోటుకు వచ్చి, అగ్నిని చక్కగా ప్రజ్వలింప చేసి,

(ఎన్నై మున్నే నిఋత్తి) స్త్రీలకు తగిన సిగ్గుచేత నేను ముందుకు రావడానికి సందేహిస్తూ ఉండగా, నన్ను బలవంతంగా ఎత్తి ముందు నిలబెట్టి,

(అరిముకన్) సింహంవంటి ముఖాన్ని కలిగినవాడు– అని అర్థం. బావమరుదులు అయిన నా సహోదరులు మొదలైనవారు "ఇతనిని వేళాకోళం చేసి నవ్వాలి" అని వేడుక పనులను చేయడానికి ప్రయత్నించకుండా, వారికి తనను చూడడానికి, దగ్గరకు రావడానికి సాధ్యం కాని విధంగా గొప్ప గౌరవంతో ఉండే భగవంతుని స్థితిని తెలుపుతున్నది.

(అచ్చుతన్) చేయి విడువని వాడు– అని అర్థం వారు లాజలను అగ్నిలో సమర్పించిన తరువాత కూడా నా చేతిని విడువని వాడు. ఇందువల్ల ఏనాడు నన్ను విడువనివాడు –అని తెలుస్తున్నది.

(కైమ్మేల్ ఎన్ కై వైత్తు) అతని చేతికి పైన నా చేతిని పెట్టి– అని అర్థం. భక్తులకు అభయం ఇచ్చే భగవంతుని చేయికంటే ఈమె చేయి గొప్పది– అనేది "కైమెల్ ఎన్ కై" అనే ప్రయోగం తెలుపుతున్నది.

(పొరి ముగందట్ట క్కనా క్కణ్డేన్ తోழீ! నాన్) అని అంటూ అగ్రజులు లాజలను తీసుకొని మా చేతులలో పోసి, అగ్నిలో సమర్పింప చేయడాన్ని నేను నా కలలో చూచాను.

(తోழீ! నాన్) నా చేతి మార్దవం నీకు తెలుసు కదా. దానిని అతడు కూడా తెలిసే రీతిలోని ప్రయోజనాన్ని పొందాను.

★★★★★

కుఙ్గుమ మప్పి క్కుళిర్ శాన్దమ్ మట్టిత్తు
మఙ్గల వీతి వలమ్ శెయ్తు మణనీర్
అఙ్గవనోడు ముడన్ శెన్ఱఙ్గానై మేల్
మఙ్జన మాట్ట క్కనా క్కణ్డేన్ తోழீ ! నాన్ 10

తోழீ ! = చెలీ !, కుఙ్కుమమ్ = కుంకుమపంకాన్ని, అప్పి = ఒంటిలో అంతటా పూసి, కుళిర్ శాన్దమ్ = చల్లని చందనాన్ని, మట్టిత్తు = బాగా ఘనంగా రాసి, ఆనైమేల్= మత్తగజంపై, అవనోడుమ్ ఉడన్ శెన్ఱు = ఆ శ్రీకృష్ణునితో కలసి బయలుదేరి పోయి, మఙ్గలమ్ వీతి = వివాహనిమిత్తం అయిన అలంకారాలు ప్రకాశించే వీథులలో, వలమ్ శెయ్తు = ఊరేగింపుగా వచ్చి, మణమ్ నీర్ = వసంతజలంతో, మఙ్జనమ్ ఆట్ట = మా ఇద్దఱిని తిరుమంజనాన్ని చేయించినట్లుగా, నాన్ కనా కణ్డేన్ = నేను స్వప్నంలో దర్శించాను.

వ్యా :- పత్తామ్బాట్టు. (కుఙ్గుమ మిత్యాది) కాప్పు క్కట్టుకైక్కు త్తనిమాలైయుమ్ శాన్దుమాక మట్టమాక (మట్టాక) ఒప్పిత్తాన్ఱెన్ఱతు. అవ్వళవన్ఱిక్కే, వివాహసమయత్తిల్ మాలైకళుమ్, అఙ్గరాగఙ్గళుమ్ పోరక్కొణ్డు పేరొప్పనైయాకవిఱే ఒప్పిప్పతు. అవఱ్ఱై ఎల్లామ్ కழித్తు. అగ్నిముఖత్తిలే ఇరున్దతు పాఱాతిఱే సౌకుమార్యత్తాలే; అతుక్కు ప్పరిహారమాక క్కుళిర్న్ద కుఙ్గుమత్తై త్తిరుమేని ఎఙ్గుమ్ అప్పి. పழక పుప్పైత్తు ఆఱిన శాన్దై మట్టిత్తు, తిరుమఙ్జనత్తుక్కీడాక చ్చమైన్దవఱ్ఱై క్కొణ్డు ఊరై వలమాక వన్దు. అఱ్ఱై వీథియిలే తానుమ్ తోழన్మారుమాక ఆనై యేఱి వన్దాన్ ఎన్ఱతిఱే. ఇప్పోతు తాను మవనుమాక అఙ్గే అనైక్కழుత్తిలే పుక్కు వలమాక వన్దు. (మఙ్జన మాట్ట క్కనా క్కణ్డేన్) ఇరువరైయుమ్ కూడవైత్తు ఉడన్మణ నీరాట్టినార్కళాయ్త్తు.

అరు :- పత్తామ్బాట్టు. (కుఙ్గుమ మిత్యాది) "మట్టిత్తు"- మర్దిత్తు. (మట్ట మాక ఒప్పిత్తాన్ఱెన్ఱతు) ఎన్ఱతు- 'పూప్పువై కణ్ణి ప్పునితనోడు" ఎన్ఱు కీழై క్కటాక్షిత్తు. "మణనీరై- మఙ్గల వీతి వలమ్ శెయ్తు- అఙ్గానైమేల్- అవనోడు ముడన్ శెన్ఱు" ఎన్ఱు అన్వయిత్తు అరుళిచ్చెయ్కిఱార్ (తిరుమఙ్జనత్తుక్కిత్యాది). (శమైన్దవఱ్ఱై) పరిమళద్రవ్యఙ్గళోడేకూడిన తిరుమఙ్జనత్తై. "వారణ మాయిరమ్ శూழ వలమ్ శెయ్తు" ఎన్ఱ ఇడత్తుక్కుమ్ ఇతుక్కుమ్ వాశి ఎన్? ఎన్న (అఱ్ఱై వీతియిలే యిత్యాది). (అఱ్ఱై వీతి) అన్ద వీధి. (అఱ్ఱై వీతియిలే - కొణ్డు ఊరై వలమాక వన్దు) ఎన్ఱు- వాక్యత్తై అన్వయిప్పతు. (ఎన్ఱతిఱే) ముతల్పాట్టిల్ ఎన్ఱు పూరిప్పతు. ఉడన్మణ నీరాట్టుకై యావతు- దమ్పతికళిరువరుమ్ ఒరు పుడైయై యుడుత్తు నీరాడుకై.

పదవ పాశురం –

అవతారిక – "ఏనుగుపై స్వామితోఎక్కి, ఊరిలో ఊరేగినట్లు, ఆ తరువాత, మంగళ స్నానం చేసినట్లు నేను కలగన్నాను"– అని అంటున్నది.

వ్యాఖ్యానమ్ – (కుంకుమమప్పి క్కుళిర్ శాందమ్ మట్టిత్తు) రక్షాబంధనం చేయడానికి ప్రత్యేకమైన మాలికను, చందనాన్ని సంగ్రహంగా అలంకారంచేసుకున్నాడు –అనే విషయం నాల్గవ పాశురంలోనే "పూప్పునై కణ్ణి ప్పునిదనోడు ఎందన్నై కాప్పు నాణ్ కట్ట" అని చెప్పబడింది. దానికి తరువాత పాశురాలు వివాహాన్ని తెలియజేస్తున్నవిగా ఉన్నందువల్ల, ఆ సమయంలో పలు మాలికలను ధరించి, గొప్ప అలంకారంతో ఉంటాడు. ఈ గొప్ప అలంకారంతో అగ్నికి ముందు ఉండడం మిక్కిలి మార్గవాన్ని కలిగిన తిరుమేని సహించలేదు కదా. అందువల్ల ఆ గొప్ప అలంకారాలను అన్నిటిని తీసివేసి, అగ్ని ముందు ఉండే వేడిమికి పరిహారంగా చల్లని కుంకుమను మేనికి. అంతటికి పూసి, చల్లని చందనాన్ని తిరుమేనిలో అంతట దట్టంగా అద్దిన ఉపచారాలను ఇది తెలుపుతున్నది.

(అంగు మణ నీర్ మంగలవీది వలమ్ శెయ్ దు) తిరుమంజనానికి కావలసినవానిని తీసుకుని వచ్చి, వివాహానికి ఆవశ్యకమైన మంగళకరమైన అలంకారాలు నిండిన ఆ వీథులలో ఊరేగి,

(అంగు ఆనైమేల్ అవనోడుమ్ ఉడన్ శెన్టు) " వారణమాయిరమ్ శూళ్ వలమ్ శెయ్ దు" అనే మొదటి పాశురంలో తన స్నేహితులతో పాటు వివాహానికి ముందు తన ఏనుగు పై ఎక్కి వీథులలో ప్రదక్షిణంగా వచ్చాడు– అని చెప్పబడింది. వివాహం అయిన తర్వాత, తాను, అతడు కలసి కళ్యాణోత్సవం ఊరేగింపుగా ఏర్పాటు చేయబడిన ఏనుగుపై ఎక్కి వీథులలో ప్రదక్షిణంగా రావడం ఇప్పుడు చెప్పబడుతున్నది.

(మంజనమాట్ట క్కనా క్కణ్డేన్) వివాహంలో కలిగిన శ్రమ అంతా తీరేటట్టుగా మమ్ములను ఇద్దరినీ కూడా కలిపి కూర్చోబెట్టి, నా చీరను, అతని వస్త్రాన్ని కలిపి ముడివేసి, ఒకటిగా చేసి, స్నానం చేయించడమనే కార్యక్రమాన్ని జరిపించినట్లుగా కూడా కలగన్నాను.

(తోళీ! నాన్) కలలో చూచినది కనుక, ఈ దృశ్యాలన్నీ నేను చూశాను. నీవు చూడలేదే! చూడలేకపోయావే! అని భావం.

★★★★★

ఆయనుక్కాక త్తాన్ కణ్డ కనావినై
వేయర్ పుక*ழ்* విల్లిపుత్తూర్క్కోన్ కోతై శొల్
తూయ తమి*ழ்*మాలై యీరైన్దుమ్ వల్లవర్
వాయు నన్మక్కళై ప్పెర్*ఱు* మకి*ழ்*వ్వరే. **11**

ఆజామ్ తిరుమొ*ழி* ము*ర్ఱిర్ఱు*

వేయర్ పుక*ழ்* = వేయర్ కులంలో కీర్తిని గడించినవారై, విల్లి పుత్తూర్ కోన్ శ్రీవిల్లిపుత్తూర్‌కు నాయకులైన పెరియా*ழ்*వ్వార్ల పుత్రిక అయిన, కోతై = ఆణ్డాళ్, తాన్ ఆయనుక్కు ఆక కణ్డ కనావినై =తనను గోపాలకృష్ణునకు ఇచ్చి పరిణయం జరిపినట్లుగా కలను కన్న రీతిని గూర్చి, శొల్ = అనుగ్రహించిన, తూయ = పరిశుద్ధం అయిన, తమి*ழ்* మాలై ఈర్ ఐన్దుమ్ = ద్రావిడమాలిక అయిన, ఈ ప్రబంధంలోని పది పాశురాలను, వల్లవర్ = అభ్యసించగల్గినవారు, వాయుమ్ = చక్కని గుణాలను కల్గిన, నల్ మక్కళై పెర్*ఱు* = విలక్షణులు అయిన పుత్రులను పొంది, మకి*ழ்*వర్ = ఆనందిస్తారు.

వ్యా :- నిగమత్తిల్, (అయనుక్కిత్యాది) అవనుక్కు అనన్యార్హైయాక త్తాన్ కణ్డ కనావినై- ఎన్నుతల్; అవన్ పే*ర్ఱు*క్కు ఉఱుప్పాక త్తాన్ కణ్డ- ఎన్నుతల్. “న జీవేయమ్” (రామా.సుంద-66-10) ఎన్బారతితే పేఱు; తిజ్గళ్ పుక్కిరుప్పారతన్తే. (వేయ రిత్యాది) ఆప్తిక్కు బ్రాహ్మణరాలే స్తుతిక్కప్పట్టిరుక్కిఱ శ్రీవిల్లిపుత్తూర్‌క్కు నిర్వాహకరాన పెరియా*ழ்*వ్వార్ తిరుమకళ్ శ్రీసూక్తియాన.

(తూయ తమి*ழ்*మాలై) అనుభవత్తుక్కు ప్పాశుర మిట్ట ఇత్తనై యల్లతు, నెఞ్జోడే కూడ క్కవిపాడి*ర్ఱ*ల్లవాయ్‌త్తు. (వాయుమ్ నన్మక్కళై ప్పె*ర్ఱు* మకి*ழ்*వ్వరే) ఇవళోడొత్త తరత్తిల్ పెణ్గళ్ ఇత్తై అభ్యసిత్తార్‌కళాకిల్, కృష్ణనైప్పోలే యిరుక్కుమ్ వరనై ప్పెఱువర్‌కళ్; పురుషర్‌కళ్ అభ్యసిత్తార్‌కళాకిల్, పెరియా*ழ்*వ్వారైప్పోలే భగవత్ప్రవణరాన పుత్రర్‌కళై ప్పె*ర్ఱు* హృష్టరావర్‌కళ్. “మాయన్ మణివణ్ణన్ తాళ్ పణియుమ్ మక్కళై ప్పెఱువర్‌కళ్” (పెరియా. తిరు.1-7-11) ఎన్టారితే తామ్ కైక్కణ్డవరాకైయాలే.

ఆజామ్ తిరుమొ*ழி* వ్యాఖ్యానమ్ ము*ర్ఱిర్ఱు*

అరు:- [1]నిగమత్తిల్; (అవన్ పే*ర్ఱు* క్కుఱుప్పాక) ఎన్నైక్కు అవనతో పేఱు! తమ్మతన్తో? ఎన్న; అరుళిచ్చెయ్‌కిఱార్ (న జీవేయ మిత్యాది). (తిజ్గళ్ పుక్కు) ఎన్నతు మాసాదూర్ధ్వ మెన్నపడి; గర్భిణి- ధ్వని. అనుభవత్తాలే శొల్లుకైయాల్ వన్ద తూయ్‌మై (కృష్ణనైప్పోలే) ఎన్నతు- వడివ*ழ*కాయిరుక్కిఱ నల్ల భర్తాక్కళై ప్పెఱువర్‌కళెన్నపడి. (భగవత్ప్రవణరాన పుత్రర్‌కళై)

ఎన్టతు- శిష్యర్కళైయాయ్, ఆణ్డాళుక్కుమ్ ఉపలక్షణమా మెన్టు కణ్డుకొళ్ళ్వతు, మేలిల్ వాక్యత్తుక్కేడాక.

అరుమ్బదమ్ ముఱ్ఱిఱ్ఱు

పదకొండవ పాశురం –

అవతారిక – చివరి పాశురమైన ఇందులో ఈ దశకాన్ని అనుసంధించినందువల్ల కలిగే ఫలాన్ని పలుకుతూ ముగిస్తున్నది.

వ్యాఖ్యానమ్ – (ఆయనుక్కాగ త్తాన్ కణ్డ కనావినై) గోపాలుడు అయిన శ్రీకృష్ణునకే సంబంధించిన పత్నిగా తాను అయిన కలను– అని అర్థం. లేక, "ఉనక్కే నామ్ ఆట్చెయ్ వోమ్" (తిరుప్పావై– 29) (నీకే మేము సేవను చేస్తాము) అని చెప్పిన విధంగా, తాను కన్న కలను –అని కూడా చెప్పవచ్చు.

"చిరం జీవతి వైదేహీ యది మాసం ధరిష్యతి,

న జీవేయం క్షణమపి వినా తా మసితేక్షణామ్."

(శ్రీరామాయణం –సుందరకాండ –66 –10)

(సీతాదేవి ఒక నెల కాలం పాటు ప్రాణాన్ని ధరించి ఉన్నది అయినట్లయితే, చిరకాలం జీవించి ఉంటుంది. నల్లని కన్నులను కలిగిన ఆమెను విడచిపెట్టి ఒక క్షణకాలం కూడా నేను జీవించి ఉండలేను) అని చెప్పినట్లు, ఒక్క క్షణం కూడా జీవించి ఉండలేని భగవంతునిది కదా ప్రాప్యం.

"జీవితం ధారయిష్యామి మాసం దశరథాత్మజ!,

ఊర్ధ్వం మాసాన్న జీవేయం సత్యేనాహం బ్రవీమి తే"

(రామాయణం– సుందరకాండ– 38– 67)

(ఆర్యపుత్రా! నేను నా ప్రాణాలను ఒక నెల కాలం పాటు ధరించి ఉండగలను. ఒక మాసానికి తరువాత ప్రాణాలను నిలుపుకోలేను– అని ప్రతిజ్ఞ చేసి

నీకు చెబుతున్నాను) అని ఒక మాసం కాలం పాటు జీవించగలిగిన సీతాదేవివిది కాదు కదా.

(వేయర్ పుగழ் విల్లిపుత్తూర్ క్కోన్ కోదై శొల్) "ఉన్నది ఉన్నట్లుగా చెప్పే పరమాప్తులు" అని గొప్ప బ్రాహ్మణులైన వేయర్ కులంలో ప్రసిద్ధిని పొందినవారు, శ్రీవిల్లిపుత్తూరుకు నాథులైన పెరియాళ్వార్ల పుత్రిక అయిన గోదాదేవి శ్రీసూక్తులైన,

(తూయ తమిழ் మాలై) తాను మానస సాక్షాత్కారం అనే కలలో దర్శించి అనుభవించి, ఆ అనుభవం బహిర్గతమైన పవిత్రమైన ద్రావిడ పాశురమాల. మిగిలిన కవిత్వాల వలె మనస్సుతో పదాలను గూర్చి ప్రయత్నం చేసి పాడబడినది కాదు.

(ఈరైందుమ్ వల్లవర్ వాయు నన్మక్కళై ప్పెఱ్ఱు మగిழ்వరే) ఈ పది పాశురాలను అర్థంతో అనుసంధించగలవారు ఈ గోదాదేవి వలె పరువంలో కలిగిన కన్యలై ఉంటే, శ్రీకృష్ణునివంటి రూప సౌందర్యాన్ని కలిగినవారిని భర్తగా పొందగలరు. వివాహమైన కన్య వధువులు, పురుషులు పెరియాళ్వారులవలె భగవద్భక్తిని కలిగిన సంతానాన్ని, శిష్యులను పొంది ఆనందిస్తారు. " మాయన్ మణివణ్ణన్ తాళ్ పణియుమ్ మక్కళై ప్పెరువర్ కళే" (పెరియాழ்వార్ తిరుమొழி– 1– 7 –1) (ఆశ్చర్య చేష్టితుడైన, మణివర్ణుడైన భగవంతుని శ్రీపాదాలను సేవించే సంతానాన్ని పొందగలరు) అని అనుభవ పూర్వకంగా పెరియాళ్వార్లు అనుగ్రహించారు కదా.

ఆరవ దశక వ్యాఖ్యానం అనువాదం సంపూర్ణం.

ఏழாమ్ తిరుమొழி – కరుప్పూరమ్ నాఱుమో

అవ :- (కరుప్పూర మిత్యాది) ఆణ్డాళుడైయ భాగ్యమిరున్దపడి, పుతియ తౌరు కురఙ్గై ప్పార్త్తు. “కథ మూరూ కథం బాహూ” (రామా.సుంద-35-4) ఎన్నాతే దేశికరై క్కేట్క్క ప్పెఱ్ఱాళితే. ఒరు స్వప్నానుభవత్తై చ్చొన్నవళవన్ఱిక్కే సంశ్లేషముమ్ వృత్తమాయ్త్తుప్పోలే. ఇల్లైయాకిల్, “వాగమృత మిరుక్కుమ్బడియెన్ ?” ఎన్ఱు కేట్కక్కూడాతితే. స్వప్నానుభవమాకైయాలే మిన్మిని పఱన్దాప్పోలే ఇరుక్కుమత్తనై యల్లతు నెఞ్జిల్ పట్టిరాతు; రస్యతైయాలే నెఞ్జిల్ పడాతిరాతు. సంశ్లేషత్తిల్ ఉపక్రమత్తిలే తానిழన్దాళ్. తనక్కుమైత్త అంశత్తై శ్రీపాఞ్చజన్యత్తై క్కేట్కిఱాళ్.

అవనై క్కేట్పానెన్? ఎన్నిల్, తిరై వళైత్తాల్ అతుక్కుళ్ళే వర్తిక్కుమ్ కూనర్, కుఱళరైప్పోలే అవనై క్కైవిడాతే అన్తరఙ్గనా యిరుక్కైయాలుమ్, తాఙ్గళనుభవిక్కుమ్ తుఱైయిలే ఇழిన్దు అనుభవిక్కుమ్ నిలవనాయిరుక్కైయాలుమ్, తఙ్గళైప్పోలే కాదాచిత్కమన్ఱిక్కే నిత్యసంశ్లేషమ్ పణ్ణివర్తిప్పా నొరువనాకైయాలుమ్. ఇని, వినై యుణ్డానాల్ తిరువాழிయాழ்వాన్ తిరుక్కైయై విట్టుప్పోయ్ వ్యాపరిక్కుమ్, ఇవన్ వినై ముడుక ముడుక త్తిరుప్పవళత్తిలే యణైయు మిత్తనై. ఇని, ఉకవాత కంసాదికళ్ కాణామైక్కితే. “ఉపసంహర” ఎన్నతు. ఉకన్ద పెణ్గకళుక్కు క్కాట్చి కొడుప్పతుమ్ ఇవఱ్ఱోడే కూడవాయ్ ఇరుక్కుమితే. వాయ్క్కరైయిలే పోయిరున్దు ఆర్ప్పరవమ్ పణ్ణి, అవ్వార్ప్పరవత్తిలే ఎతిరికళ్ కెడుమ్బడి ఇరుప్పానుమాయ్, ఇని, ఉకవాత కంసాదికళ్ కాణాతపడి “ఉపసంహర” (వి.పు.5-3-11) ఎన్ఱాల్ అప్పోతే కైకరన్దు నిఱ్పానుమాయ్, ఉకన్ద పెణ్గళుక్కు క్కాట్చికొడుప్పతుమ్ ఇవఱ్ఱోడే కూడవాయిరుక్కుమితే !

ఇవర్కళ్తాన్ శ్యామమాన తిరుమేనియై అనుభవిత్తాల్ అతుక్కు ప్పరభాగమాన పెణ్మైయై ఉడైయవనాకైయాలే శేర అనుసన్ధిక్కవేణ్డియిరుక్కుమితే. ఇవన్తాన్ అతిధవళనుమా యిరుక్కుమితే! “తా ముకక్కుమ్ తమ్కైయిల్ శఙ్గమే పోలావో” (నాచ్చి.తిరు. 11-1) ఎన్ఱుమ్, “వెళ్ళై విళి శఙ్గిడఙ్గైయిఱ్కొణ్డ విమలన్” (నాచ్చి.తిరు-5-2) ఎన్ఱుమ్, ‘పాలన్న వణ్ణత్తున్ పాఞ్జశన్నియమే పోల్వన శఙ్గఙ్గళ్” (తిరుప్పావై-26) ఎన్ఱుమ్, ఇవళ్ తాన్ భావిత్తిరుప్పతుమ్ ఇత్తై యితే. ఇని, ఇవన్ వార్త్తై కేట్టాల్ అవన్ వార్త్తై కేట్టాప్పోలే ఇనియతుమా యిరుక్కుమే. [1][“అత్తై నిత్యానుభవమ్ పణ్ణుకైయాలే ఉనక్కు త్తెరియుమితే. అవనుడైయ వాగమృతమిరుక్కుమ్బడి యెన్? నీ శొల్లవల్లైయే! ఎన్ఱు క్కేట్కిఱాళా యిరుక్కిఱతు”.]

అవతారికై ముఱ్ఱిఱ్ఱు

అరు:- కరుప్పూరమ్ ప్రవేశమ్. శ్రీపాఞ్చజన్యత్తై క్కేట్ట్కైక్కు సంశ్లేషమ్ ప్రవృత్తమాయ్త్తో? ఎన్న; అరుళిచ్చెయ్‌కిఱార్ (ఒరు స్వప్నేత్యాది) సంశ్లేషమ్ ప్రవృత్తమానాల్ కేట్కైఅతెన్? ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (స్వప్నానుభవ మిత్యాది). రస్యత్తై నెఞ్జిలే పట్టాల్ కేట్కవేణ్డువానెన్? ఎన్న; అరుళిచ్చెయ్‌కిఱార్ (సంశ్లేషత్తిలిత్యాది). (ఉపక్రమత్తిలే ఇఴక్కై)- స్వప్నత్తిలే ఇఴక్కై. (ఉవమై)- దృష్టాన్తమ్. (ఉవమై యమైక్కైయావతు)- పచ్చై యిడుకై. నాయకన్ పచ్చై యిట్టు అంశత్తై ఎన్నపడి. అన్నిక్కే, "తనక్కు ఆమైత్త అంశత్తై' ఎన్నుమ్ పాఠమ్.

ఆక, ఇత్తాల్- కీఴిల్ తిరుమొఴియిలే స్వప్నానుభవమ్ పణ్ణిన ఇవళ్ ఇత్తిరుమొఴియిల్ శ్రీపాఞ్చజన్యత్తై వాగమృతచ్చువడు కేట్కైక్కు హేతు- "సంశ్లేషమ్ వృత్తమాకైయాలుమ్, స్వప్నత్తిలే అనుభవిక్కైయాలే విశదమాయిరుక్కైయాలుమ్, సంశ్లేషత్తిల్ ఉపక్రమత్తిలే ఇఴిన్దాళాకైయాలుమ్" ఎన్ను మూన్నాక క్కణ్డుకొళ్వతు. తిరువాఴి ముతలానవఱ్ఱై విట్టు శ్రీపాఞ్చజన్యత్తై వాగమృతచ్చువడు కేట్కైక్కు హేతు సప్తవిధమాయ్, అతిల్ నాలామ్ హేతు "అవనుక్కు ప్పురివనాకైయాలుమ్" ఎన్ను వివక్షిత్తు, అన్ద ప్పురివై "ఇని" ఎన్ను తొడఙ్గి "కరన్దు నిఱ్పానుమాయ్" ఎన్నుమళవాక ఇరణ్డు విధమాక క్కాట్టి, "పెణ్గళుక్కు క్కాట్చి కొడుప్పతుమ్ ఇవఱ్ఱోడే ఆకైయాలుమ్" ఎన్ను అఞ్జామ్ హేతువై క్కాట్టి, "శ్యామమాన తిరుమేనిక్కు ప్పురభాగమాన ఆకారత్తై ప్పఱ్ఱ త్తాన్ ఎప్పోతు మిత్తైయే భావిత్తిరుక్కైయాయాలుమ్" ఎన్ను ఆఱామ్ హేతువై క్కాట్టి, "ఇని ఇవన్ వార్త్తై" ఇత్యాదియాలే ఏఴామ్ హేతువై క్కాట్టుకిఱారెన్ను క్రోడీకారః.

ఇప్పడి పల హేతుక్కళ్ అరుళిచ్చెయ్‌కిఱార్ (తిరై వళైత్తాల్ ఇత్యాది). 'తిరై వళైత్తు' ఎన్నైయాలే- నిత్యసూరికళైయుమ్, "తాఙ్గళనుభవిక్కుమ్ తుఱై"ఎన్నైయాలే- తిరువాఴియాఴ్వానైయుమ్, "నిత్యసంశ్లేషమ్" ఎన్నైయాలే- పిరాట్టిమారైయుమ్ వ్యావర్త్తిక్కిఱతు. (కూనర్)- వృద్ధర్. (కుఱళర్)- ఎక్కడికళ్. (తిరై వళైత్తు) ఇత్యాది వాక్యత్తుక్కు త్తాత్పర్యాన్తరమ్- తాను మవనుమాన శేర్త్తియిల్ భోగత్తై యఱియుమవనా కైయాలు మెన్నపడి. (కరన్దు నిఱ్పానుమాయ్) "ఇప్పడి పరివనాయిరుక్కుమితే, అత్తాలుమ్" ఎన్ను కూట్టి నిర్వహిప్పతు. తఙ్గళ్ తుఱైయాన వాగమృతత్తుక్కు దేశికనాన మాత్రమన్నిక్కే అవనై అనుభవిక్కు మిడత్తిల్ ప్రధానానుభావ్యనాకైయాలుమ్ ఇవనై క్కేట్కిఱార్కళ్ ఎన్గిఱార్ (ఇవర్కళ్ తానిత్యాది). ఇవనై ప్రధానమాక అనుభవిత్త విడ ముణ్డో? ఎన్న; అరుళిచ్చెయ్‌కిఱార్ (తాముకక్కు మిత్యాది) ఇవన్ వార్త్తై అనవ్ వార్త్తై పోలిరుక్కైయాలుమ్ కేట్కిఱాళ్- ఎన్గిఱార్ (ఇని ఇవన్ వార్త్తై ఇత్యాది). ఆక, కేట్కైక్కు ప్రధాన హేతు మూన్ను. (అత్తై) వాగమృతత్తై.

అరుమ్బదమ్ ముఱ్ఱిఱ్ఱు

ఏళ్లాగామ్ తిరుమొళ్లి – కరుప్పూరమ్ నాఱుమో

అవతారిక –

సీతాదేవి కంటే గోదాదేవికి కల భాగ్యం విలక్షణమైనది. సీతాదేవి ఇంతకు ముందు తనకు పరిచయం లేని వానరజాతికి చెందిన హనుమంతుని చూచి, "కీదృశం తస్య సంస్థానం? రూపం రామస్య కీదృశమ్?, కథ మూరూ? కథం బాహూ? లక్ష్మణస్య చ శంస మే" (రామాయణం–సుందరకాండ– 35 –4) (ఆ శ్రీరాముని శరీర సన్నివేశం ఎటువంటిది? రూపం ఎటువంటిది? అతని ఊరువులు ఎటువంటివి? బాహువులు ఎటువంటివి? లక్ష్మణునకు కల ఈ లక్షణాలను కూడా నాకు తెలియజేయి) అని అడిగింది. గోదా దేవి అయితే, ఈ దశకంలో భగవంతుని పొందడానికి పురుషకారమై, అతనిని అనుభవించడానికి దారి చూపే దేశికుడై ఉండే పాంచజన్యాళ్వాన్ ను చూచి, "కరుప్పూరమ్ నాఱుమో? కమల ప్పూ నాఱుమో? (స్వామి అధరం కర్పూరం వలె పరిమళిస్తుందా? లేక, తామర పువ్వువలె పరిమళిస్తుందా?) అని అడిగే గొప్పతనాన్ని పొందినది కదా! గడచిన దశకంలో భగవంతుడు తనను వివాహం చేసుకున్నట్లుగా కల కనడంతో నిలువకుండా, గోదాదేవి భగవంతునితో కలిసింది కూడా– అనే విషయం ఈ దశకం వల్ల స్పష్టమవుతున్నది. లేకపోతే, "మరుప్పొశిత్త మాధవన్ తన్ వాయ్ చ్చువైయుమ్ నాற்றముమ్ విరుప్పుற்று క్కేట్కిన్షేన్" (కువలయాపీడం అనే ఏనుగు దంతాన్ని విరిచిన మాధవుని అధరం రుచిని, పరిమళాన్ని తెలుసుకోవాలని అడుగుతున్నాను) అని ఇక్కడ గోదాదేవి పలకడం పొసగదు కదా. గడచిన దశకంలో లభించిన అనుభవం కలలోని అనుభవం కనుక, మిణుగురు పురుగు కాంతివలె చాలా అల్పంగా ఉన్నది తప్ప, ఆమె మనసులో స్థిరంగా నిలువలేదు. అయినా, భగవంతుని విషయాన్ని గూర్చిన స్వప్నం కనుక, మనసులో పడకుండాను ఉండదు. తరువాత సంభవించిన సమాగమంలో కూడా, ఈమె ఆర్తిని అధికం చేసేటట్లుగా భగవంతుడు ప్రారంభంలోనే దానిని కోల్పోయేటట్లు

చేశాడు. అందుచేత తాను పొందవలసిన అనుభవాన్ని గోదాదేవి శ్రీపాంచజన్యాన్ని ఉద్దేశించి ఇక్కడ ప్రశ్నించడంలో ఏ లోటు లేదు. గరుడుడు, విష్వక్సేనుడు మొదలైన మిగిలినవారు కూడా ఉండేటప్పుడు, శ్రీ పాంచజన్యాళ్వాన్ ను మాత్రమే అడగడం ఎందుకు? అని అంటే,

1) చక్రవర్తి నాయకితో ఏకాంతంగా తెర లోపల ఉండేటప్పుడు, వయస్సు ముదిరిన గూనివాళ్ళు, మరుగుజ్జులువంటి కొందరికి అక్కడ ఉండే అనుమతి ఉంటుంది, వారివలె పాంచజన్యం కూడా భగవంతుని చేతిని ఏనాడు విడవకుండా అంతరంగుడై ఉంటాడు.

2) భగవంతుని అధరామృతాన్ని పానం చేసే నాయకి అయిన తనవలె స్వామి నోటిలోనే ఉండి, అతని అధరం రుచిని ఆస్వాదించడంలో పాంచజన్యం సమర్థుడై ఉంటాడు.

3) అప్పుడప్పుడు మాత్రమే భగవంతునితో సంశ్లేషాన్ని పొందే తనవలె కాకుండా, ఎల్లప్పుడూ భగవంతుని సంశ్లేషాన్ని కలవాడు, ఇతడు.

4) శ్రీసుదర్శనం ఇతని వలె భగవంతుని చేతిని ఏనాడూ విడవని అంతరంగ సేవకుడు అయినా, ఒక కార్యం ఏర్పడితే, "కరుదు మిడమ్ పొరుదు కైన్నిన్ట శక్కరత్తన్" (తిరువాయ్ మొళి −10− 6− 8) (తాను తలచిన చోటుకు వెళ్లి, శత్రువులతో పోరాడేవాడు, తన చేతిలో ఎల్లప్పుడూ నిలచి ఉండే సుదర్శనం అనే చక్రాన్ని కలవాడు) అనే విధంగా ఆ కార్యాన్ని పూర్తి చేయడం కోసం భగవంతుని చేతిని విడచి వెళ్లి, ఆ కార్యాన్ని నిర్వహిస్తాడు. పాంచజన్యం మాత్రం, ఎల్లప్పుడూ భగవంతుని చేతిలోనే ఉండే ప్రేమను కలిగినవాడై, ఏదైనా కార్యం ఏర్పడితే, చేతిలోనే ఉండి, నోటితో అధరాన్ని స్పృశించి, ఆ అధరాన్ని పానం చేయడం ఆరంభిస్తాడు. " ఉపసంహర సర్వాత్మన్! రూపమేతత్ చతుర్భుజమ్, జనాతు మావతారం తే కంసో ఽ యం దితిజన్మనః" (శ్రీవిష్ణు పురాణం−5−3−11) (ఓ సర్వాంతర్యామీ! నాలుగు చేతులను కల ఈ రూపాన్ని నువ్వు ఉపసంహరించుకో. అసురుడైన ఈ కంసుడు నీ అవతారాన్ని గూర్చి తెలియవద్దు) అని పాంచజన్యం భగవంతుని చేతిని విడచి అంతర్దానం కావడం శత్రువైన కంసుడు మొదలైనవారి

వల్లనే జరిగింది. తన విషయంలో ప్రేమను కల కన్యలకు శంఖచక్రాలతో కూడినవాడై భగవంతుడు సాక్షాత్కరిస్తాడు. ఆధరంలో చేరి నిలచి, పెద్ద ధ్వనిని చేసి, ఆ ధ్వనితోనే శత్రువులు అదిరిపడేటట్లు చేసేవాడై, " ఉపసంహర" అని ఇంతకు ముందు ప్రస్తావించిన ప్రమాణం ప్రకారం, భక్తిని కలవారు "శత్రువులైన కంసుడు మొదలైనవారు చూడకుండా ఉండేటట్లు నీ చతుర్భుజత్వాన్ని ఉపసంహరించుకోవాలి" అని తనను ప్రార్థిస్తే, అప్పుడు అంతర్ధానమై, చేతిలో శంఖం ధరించిన భగవంతుని సన్నివేశాన్ని దర్శించాలని ఆశపడే కన్యలకు అతని చేతిలో నిలచి, తన దర్శనాన్ని పాంచజన్యం అనుగ్రహిస్తాడు

6) భక్తులు భగవంతుని నల్లని తిరుమేని దర్శించేటప్పుడు, దానికి శోభను కలిగించే తెల్లని వర్ణాన్ని పాంచజన్యం కలిగినవాడు అయినందున, భగవంతునితో చేర్చి ఇతనిని అనుసంధించడం తగినది. ఇతడు మిక్కిలి తెల్లదనాన్ని కల శుద్ధస్వభావం కలిగిన వాడు కదా! "తాముగక్కుమ్ తమ్ కైయిల్ శంగమే పోలావో? " (నాచ్చియార్ తిరుమొழி –11–1) (తాను అభిమానించి, చేతిలో ధరించే పాంచజన్య శంఖంతో సాటి వస్తుందా?) అని, " వెళ్ళై విళి శంగు ఇడక్కైయిల్ కొండ విమలన్" (నాచ్చియార్ తిరుమొழி–5–2) (తెల్లని, ధ్వనించే పాంచ జన్య శంఖాన్ని ఎడమ చేతిలో ధరించిన పరిశుద్ధ స్వభావుడు) అని, " పాలన్న వణ్ణత్తు పాంజశన్నియమే పోల్వన శంగంగళ్" (పాలవంటి వర్ణాన్ని కలిగిన, పాంచజన్యం వంటి శంఖాలు) (తిరుప్పావై– 26) అని గోదాదేవి ఎల్లప్పుడు భావించేది కూడా ఈ పాంచజన్య శంఖాన్నే కదా.

7) ఈ పాంచజన్యం యొక్క ధ్వనిని వింటే, భగవంతుని మాట విన్నట్లు ఉన్నందున, మధురంగా ఉంటుంది.

ఈ విధంగా ఉండే కారణాలవల్ల వేరొక నిత్యసూరిని ప్రశ్నించకుండా, గోదాదేవి ఈ పాంచజన్యాన్నే అడుగుతున్నది.

అవతారిక అంధ్రానువాదం సంపూర్ణం.

★★★★★

కరుప్పూరమ్ నాఱుమో ? కమలప్పూ నాఱుమో ?
తిరుప్పవళచ్చెవ్వాయ్‌తాన్ తిత్తిత్తిరుక్కుమో
మరుప్పొశిత్త మాతవన్టన్ వాయ్‌చ్చువైయుమ్ నాఱ్ఱముమ్
విరుప్పుఱ్ఱు క్కేట్కిన్టేన్ శొల్లాழி వెణ్‌శజ్గే ! 1

ఆழி వెణ్ శజ్గే = గంభీరమై, (లోతును కల్గినదై), తెల్లగా ఉండే ఓ పాంచజన్యమా!, మరుప్పు ఒశిత్త మాతవన్‌తన్ = కువలయాపీడం అనే ఏనుగుయొక్క దంతాలను విఱిచిన శ్రీకృష్ణుని, వాయ్ = అధరం యొక్క, శువై = భోగ్యతను (రసాన్ని), నాఱ్ఱముమ్ = పరిమళాన్ని గూర్చి, విరుప్పుఱ్ఱు= ఆశతో, కేట్కిన్టేన్ = అడుగుతున్నాను, తిరు పవళమ్ శెమ్ వాయ్ తాన్= ఆ భగవానుని అందమైన, పగడంవలె ఎఱ్ఱని అధరం, కరుప్పూరమ్ = పచ్చకర్పూరంవలె, నాఱుమో = పరిమళిస్తుందా? (లేక), కమలమ్ పూ = తామరపూవువలె, నాఱుమో = పరిమళిస్తుందా ?, తిత్తిత్తిరుక్కుమో= తీయని రసాన్ని కల్గి ఉంటుందా?, శొల్ = ఏవిధంగా ఉంటుందో నాకు చెప్పు.

వ్యా:- ముతల్పాట్టు. (కరుప్పూరమ్ నాఱుమో కమలప్పూ నాఱుమో) ఎఱిచ్చు వెట్టితాయిరుక్కుమ్ కర్పూరనాఱ్ఱమ్. ఆఱి క్కుళిర్న్దు నిఱైనిన్టిరుక్కుమ్ కమలప్పూ వినుడైయ నాఱ్ఱమ్. ఇరణ్డుమే యాయిఱాతిటే; "సర్వగన్ధః" (ఛాందో-3-14-2) ఎన్గిఱ వస్తువాకైయాలే. ఎల్లామ్ అనుభవవిషయమాయిరుక్కచ్చెయ్‌తే ఒన్టై యిరణ్డై క్కేట్కిఱాళిత్తనైయాయ్‌త్తు. "ఇతిల్ ఉనక్కుత్తాన్ ఏతేనుమ్ తెరిన్దిరుక్కుమాకిల్ నీతాన్ శొల్లవల్లైయే!" ఎన్గిఱాళ్.

(తిరుప్పవళచ్చెవ్వాయ్‌తాన్ తిత్తిత్తిరుక్కుమో) అత్తై త్తప్పి ఉళ్ళే యిழிన్దాల్ అనుభవిక్కుమ్బడి కేట్కిఱాళ్. "సర్వగన్ధః" ఎన్గిఱ ఇతుపోల్ "సర్వరసః" ఎన్గిఱ ఇతు-వికల్పవిషయమా యిరుక్కిఱతిల్లైపోలే కాణుమ్ ! తేన్ పోలే, కన్నల్ పోలే ఇరుక్కుమో ? ఎన్టు వికల్పిత్తు క్కేట్కమాట్టుకిఱిలళాయ్‌త్తు- వాయ్ పుకు నీరాయ్ ఆழ்గాలా యిరుక్కైయాలే. (తిరుప్పవళచ్చెవ్వాయ్) కణ్ణుక్కిలక్కానపోతే పిడిత్తు అవ్వరుకు ఒన్టిల్ ఇழிయ వొట్టుకిఱతిల్లైయాయ్‌త్తు. సర్వేన్ద్రియజ్గళుక్కుమ్ విషయముణ్డాయిరుక్కిఱపడి.

(మరుప్పొశిత్త మాతవన్టన్ వాయ్‌చ్చువైయుమ్ నాఱ్ఱముమ్) అళవుడైయార్ ఇழிన్దు ఆழ்గాల్ పడుమ్ తుఱైయాయ్‌త్తు. "భర్తారం పరిషస్వజే" (రామా.ఆర-30-40) ఎన్గిఱపడియే- కువలయాపీడత్తై త్తళ్ళిన అనన్తరమ్ అణైత్తు అనుభవిక్కుమాయ్‌త్తు. (వాయ్‌చ్చువైయుమ్ నాఱ్ఱముమ్) అనుభవసమయత్తిల్ నాఱ్ఱమ్ ముఱ్పట్టతేయాకిలుమ్, అనుభాషిక్కిఱవిడత్తిల్, రసమ్ ముఱ్పట్టు గన్ధమ్ పిఱ్పట్టిరుక్కిఱతు కాణుమ్.

(విరుప్పుఱ్ఱు క్కేట్కిన్టేన్) - "అనసూయవే" (గీత-9-1) ఎన్నుమ్ విళమ్బము

మిల్లై. "న చ మాం యోఽభ్యసూయతి" (గీత-18-6-7) ఎన్న వేణ్డావితే ఇవళుక్కు; అడియానాకైయాలే నియమిత్తుక్కేట్కలామే; అవనుక్కు శేషభూతనాకైయాలే ఇవళుక్కుమ్ అడియానాయిరుక్కుమితే; భర్తృభార్యైకళ్ ఇరువర్క్కుమ్ పొతువాయితే దాసదాసికళిరుప్పతు. (ఆழி) ఉన్ అళవుడైమై పోలే యిరుక్కవేణ్డావో పరిమాఱ్ఱముమ్ ! అన్టిక్కే, పిఱప్పై చ్చొల్లుతల్. (వెణ్ శఙ్గే) ఉన్ నిఱత్తిల్ వెణ్మై నెఞ్జిలే పట్టాప్పోలే ఉన్ వార్త్తైయుమ్ నెఞ్జిలే పడుమ్బడి శొల్లవేణుమ్. (వెణ్ శఙ్గే) కైవిడాతే అనుభవియా నిఱ్కచ్చెయ్‌తే ఉడమ్బు వెళుక్కుమ్బడియితే ఇవనుడైయ ఆఱ్ఱామై.

అరు :- ముతల్పాట్టు. (కరుప్పూర మిత్యాది) (ఎటిక్కై) ప్రకాశిక్కై. (వెట్టితు)- ఉట్రైప్పు. కరుప్పూరమ్ పోలవుమ్, కమలమ్ పోలవుమ్ ఎన్నలామ్, అతువో, ఇతువో- ఎన్టు సంశయిప్పానెన్? ఎన్న (ఇరణ్డుమే యిత్యాది). సర్వగన్ధవిషయమానాల్ ఎల్లావఱ్ఱైయుమ్ శొల్లవేణ్డావో? ఒన్టిరణ్డై క్కేట్పానెన్ ? ఎన్న; అరుళిచ్చెయ్‌కిఱార్ (ఎల్లా మిత్యాది). అతావతు- నీచ్చు నీరుమ్ నిలై నీరు మాకైయాలే -ఎన్టపడి.

(అత్తై త్తప్పి) పరిమళత్తై త్తప్పి; రసత్తైయుమ్ వికల్పిక్కవొణ్ణాతో ? ఎన్న; అరుళిచ్చెయ్ కిఱార్ (సర్వగన్ధ ఇత్యాది). ఉక్తోపపాదనమ్ (తేన్ పోలే ఇత్యాది). (వాయ్‌పుకు నీర్)- చాటు. తన్‌వాయిలే పుకుకిఱ రస మెన్టర్థమ్. ఆழమ్- ధ్వని. "శెవ్వాయ్" ఎన్టతుక్కు త్తాత్పర్యమ్ (కణ్ణుక్కిత్యాది). (సర్వేన్ద్రియవిషయమ్) నాఱ్ఱమ్, రసమ్, శివప్పు, ఇమ్మూన్టుమ్- మఱ్ఱై యిరణ్డుక్కుమ్ ఉపలక్షణమ్. అవ్వరుకు ఇழియ వొట్టామైక్కు హేతు వేతు ? ఎన్న, అరుళిచ్చెయ్‌కిఱార్ (సర్వేన్ద్రియఙ్గళుక్కు మిత్యాది).

(అళవుడైయార్) ఎన్టతు- పిరాట్టియై. (శువై)- రసమ్. (నాఱ్ఱమ్)- గన్ధమ్. కీழ్చొన్నపడియే నాఱ్ఱమ్ మున్నాక అనుభాషియా తిరుప్పానెన్ ? ఎన్న, అరుళిచ్చెయ్‌కిఱార్ (అనుభవసమయత్తిలిత్యాది). అవగాహనాతిశయత్తాలే రస్యతై పిన్నాట్టిఱ్ఱు- ఎన్టపడి. "(అనుభవసమయత్తిల్) ఎన్టతు- అనుభవోపక్రమసమయత్తిల్- ఎన్టపడి" ఎన్టరుళిచ్చెయ్‌వర్. ఇత్తాల్ తాత్పర్యమ్- అనుభవోపక్రమసమయత్తిలే గన్ధగ్రహణమ్ ప్రథమభావియాయ్, రసమ్ పశ్చాద్భావియానాలుమ్, అనుభవవేళైయిల్ రసమే ప్రధానమా యిరుక్కైయై ప్పఱ్ఱ అనుభాషిక్కిఱవిడత్తిల్ రసమ్ మున్నాక చ్చొల్లుకిఱాళ్- ఎన్టపడి. ఉపక్రమసమయత్తై ప్పఱ్ఱ క్కీழ் చ్చొల్లిఱ్ఱు; అనుభవసమయత్తిలిరుక్కుమ్బడియై ప్పఱ్ఱ ఇఙ్గు ఇప్పడి అనుభాషిక్కిఱతు- ఎన్టపడి. "విరుప్పు" -ఆదరమ్. "విరుప్పుమ్" ఎన్టతుక్కు- ఈశ్వరన్బక్కలిలే విరుప్పుఱ్ఱు- ఎన్టాయ్, ఇతుక్కు త్తాత్పర్యమ్ (అనసూయవే ఇత్యాది). అన్టిక్కే, "విరుప్పుఱ్ఱు" ఎన్టతుక్కు- ఉన్ పక్కలిలే ఆదరత్తై యుడైయేనాయ్ క్కేట్కితే నెన్టాక్కి, తాత్పర్యమ్ (అడియానాకైయాలే ఇత్యాది). (కేట్కలామే) "ఆయిరుక్కవుమ్ విరుప్పుఱ్ఱు క్కేట్కిన్టేన్ ఎన్టాళితే శెల్లామై" ఎన్టు వాక్యశేషమ్ అధ్యాహార్యమ్. కేట్కలాన

పడి ఎప్పడి? ఎన్న; అరుళిచ్చెయ్‌కిఱార్ (అవనుక్కి-త్యాది). పిఱప్పై చ్చొన్న పక్షత్తిల్; సముద్రమ్ పదార్థజ్గళుక్కు ధారకమామాపోలే, నీయుమ్ ఎనక్కు ధారకమాక వేణ్డావో!- ఎన్దపడి. తాత్పర్యాన్తరమ్ (కైవిడాతే ఇత్యాది).

మొదటి పాశురం –

అవతారిక – "భగవంతుని నోటిలో ఉండి, ఎల్లప్పుడూ దాని రుచిని, అనుభవించేవాడవు నీవే అయినందున, అతని అధరం రుచిని, నోటి పరిమళాన్ని తెలిసినవాడవు నీవే. అవి ఏ విధంగా ఉంటాయి? అనే విషయాన్ని నీవు నాకు తెలియజేస్తావా?" అని అంటూ గోదాదేవి శ్రీపాంచజన్యాళ్వాన్ ను ఈ పాశురంలో అడుగుతున్నది.

వ్యాఖ్యానమ్ – (**కరుప్పూరమ్ నాఱుమో? కమలప్పూ నాఱుమో?**) మండి, ఘాటుగా ఉండే కర్పూరంలోని సువాసనలోని స్వభావాన్ని, వగరుగా ఉండే తామర పువ్వులోని సుగంధాన్ని కలిగి ఉండడం కాకుండా ఎల్లప్పుడూ గొప్పగా చల్లగా ఉండే, భగవంతుని పగడం వలె ప్రకాశించే ఎర్రని పెదవిలోని సుగంధం ఈ కొరతలు ఏమీ లేకుండా, వీటిలో ఉండే సుగుణాలను పలు. రెట్లు కలిగి ఉంటుంది. "సర్వగంధః సర్వరసః" (అన్ని సుగంధాలను, అన్ని మధుర రసాలను కలిగినవాడు, భగవంతుడు) అని కీర్తింపబడే అన్ని విధాలైన సుగంధాలను కలిగినవాడుగా వేదంలో చెప్పబడే భగవంతుని పెదవి కదా, దీని గొప్పతనం అంత గొప్పతనం దేనికి లేదు కనుక, ఏవో కొన్ని,గొప్పతనాలను కలిగిన ఒకటి రెండు వస్తువులను ఉదాహరణగా చెప్పినప్పటికీ, వాటిలో ఉండే కొరతలు ఏమీ వీటికి లేనందు వల్ల, అనుభవించకుండా ఉండ లేకుండా మిక్కిలి అభినివేశాన్ని పొందే దివ్యాంగం కదా ఇది. (భగవంతుని అధరం)

(**వాయ్ చ్చువైయుమ్ నాற்றముమ్**) అనుభవించేటప్పుడు మొదటి రెండు పాదాలలో, మొదట సువాసనను గూర్చి పలికి, తరువాత మాధుర్యాన్ని చెప్పినప్పటికీ, ఆ అనుభవం పొంది, తిరిగి దానిని పలికేటప్పుడు, బుద్ధిస్థక్రమంలో మొదట రుచిని చెప్పి, తరువాత సువాసనను చెబుతున్నది.

"ఇదం తు తే గుహ్యతమం ప్రవక్ష్యామ్యనసూయవే,

జ్ఞానం విజ్ఞాన సహితం యద్ జ్ఞానం మోక్ష్యసే ఽ శుభాత్" (భగవద్గీత–9–1)

(చాలా రహస్యమైనది, విశేషజ్ఞానంతో కూడినది అయిన భక్తిరూపమైన ఈ జ్ఞానాన్ని అసూయను లేనివాడవు అయిన నీకు ఉపదేశిస్తున్నాను. దీనిని తెలిసినట్లయితే, అన్ని విధాలైన అశుభాల నుండి నీవు విముక్తుడవు అవుతావు) అని చెప్పిన విధంగా, మొదట అసూయ లేకపోవడాన్ని కలిగి, ఆ తరువాత ఆశ కలుగవలసిన ఆలస్యం అనేవి కూడా ఈ విషయంలో లేవు.

"ఇదం తు తే నాతపస్కాయ నాభక్తాయ కదాచన,

న చాశ్రూషవే వాచ్యం న చ మాం యో ఽ భ్యసూయతి" (భగవద్గీత –18 –67)

(నేను నీకు ఉపదేశించిన ఈ శాస్త్రం తపస్సు చేయనివానికి, నా విషయంలో, నీ విషయంలో భక్తి లేనివానికి, వినడంలో ఆశ లేనివానికి, నన్ను ఎవడు ద్వేషిస్తాడో అతనికి, ఏ సమయంలోనూ ఉపదేశించకూడదు) అని అర్జునుని ఉద్దేశించి శ్రీకృష్ణుడు చెప్పినట్లుగా, గొప్ప ప్రేమను కలిగిన ఈమెకు చెప్పాలి కదా. లేక, పాంచజన్యాన్ని చూసి, "నీ విషయంలో మిక్కిలి ఆశతో నేను దీనిని అడుగుతున్నాను." అని కూడా అర్థాన్ని చెప్పవచ్చు. అతనిని అడిగి, తరువాత నేను, దాసుడవు అయిన నిన్ను నియమించివలసి ఉన్నప్పటికీ, నేను, ఆభినివేశం కారణంగా, ఆగలేక, నిన్ను ప్రార్థించి వినగోరుతున్నాను. శ్రీపాంచజన్యం భగవంతునకు దాసుడు కనుక, ఈమెకు కూడా దాసుడే కదా. భర్తకు, భార్యకు సమానంగా దాసులు ఉంటారు కదా.

(ఆழி శంగే!) సముద్రం వలె వైశాల్యాన్ని మనసులో కలిగిన ఓ శంఖమా! నీ మనసులోని వైశాల్యానికి తగినట్లుగా నీవు విశాలంగా ప్రవర్తించవద్దా? అని తాత్పర్యం. లేక, "ఆழி" అనే సముద్రంలో పుట్టిన ఓ శంఖమా! అని కూడా అర్థం చెప్పవచ్చు. అప్పుడు, నీ పుట్టుకకు చోటు అయిన సముద్రం అన్నిటికీ ధారకంగా ఉన్నట్లుగానే, నీవు కూడా నా ప్రశ్నకు బదులు చెప్పి, నన్ను ధరించేటట్లు చేయాలి– అని తాత్పర్యం

(శొల్ వెణ్ శంగే!) నీ రంగు అయిన తెల్లదనం నా మనసులో పడినట్లుగానే, నీ మాట కూడా నా మనస్సులో పడాలి –అని అర్థం, లేక. భగవంతుని చేయి విడవకుండా, ఆ స్వామి అధరాన్ని అనుభవిస్తూ ఉన్నా, శరీరం తెల్లబడి ఉండే ఆర్తిని కలిగిన నీవు, నా ఆర్తిని కూడా తెలుసుకొన్నవాడవు కనుక, నాకు చెప్పాలి– అని అంటున్నది –అని కూడా చెప్పవచ్చు.

★★★★★

కడలిల్ పిఱన్దు కరుతాతు పఞ్జశనన్
ఉడలిల్ వళర్న్దు పోయ్ ఊழியాన్ కైత్తల-
త్తిడరిల్ కుడి యేఱి త్తీయ వశురర్
నడలై ప్పడ ముழఙ్గుమ్ తోఱ్ఱత్తాయ్ నఱ్చఙ్గే ! 2

నల్ శఙ్గే = అందమైన ఓ పాంచజన్యమా!, (నీవు) కడలిల్ = సముద్రంలో, పిఱన్దు = పుట్టి, (అక్కడనుండి), పఞ్జశనన్ ఉడలిల్ పోయ్ వళర్న్దు = పంచజనుడనే అసురుని శరీరంలోకిపోయి పెరిగి, కరుతాతు = (ఈవిధంగా జన్మించిన చోట, పెరిగిన చోటకూడా నిలువకుండా), ఊழியాన్ = భగవానునియొక్క, కై తలమ్ తిడరిల్ = కరతలం అనే ఉన్నతమైన స్థానంలో, కుడి ఏఱి = నివాసంగా ప్రవేశించి, తీయ అశురర్ = క్రూరులైన అసురులు, నడలై పడ = క్లేశపడేటట్లుగా, ముழఙ్గుమ్ తోఱ్ఱత్తాయ్= ధ్వనించేటట్లుగా ఉండే మహిమను కల్గిన దానవై ఉన్నావు. (నీ మహిమ సామాన్యమా!)

అవ :- ఇరణ్డామ్పాట్టు. నీ ఉకవాత్తారై అழியచ్చెయ్యుమాపోలే ఉకప్పారై వాழ்விక్కవేణుఙ్గాణ్. నీ పిఱన్దు వళర్న్దాప్పోలే ఇరుక్కవేణుఙ్గాణ్ కార్యఙ్గళుమ్.

వ్యా :- (కడలిలిత్యాది) కడలిలే పిఱన్దు అకవాయిలుళ్ళతు ద్వేషమేయా యిరుక్కిఱ అసురనుడైయ ఉడలుక్కుళ్ళే వళర్న్దత్తై నినైయాతే, పిన్నై ప్పోయ్, కాలశేషమాన జగత్తుక్కు నిర్వాహకనాయిరుక్కిఱ సర్వేశ్వరనుడైయ కైత్తలత్తిలే కుడి యేఱి; (తీయ అశురర్ నడలై ప్పడ ముழఙ్గుమ్ తోఱ్ఱత్తాయ్) అవన్ పడి అడఙ్గ ఉణ్డా యిరున్దతీ ఉనక్కు. అవన్ యదుకులత్తిలే పిఱన్దు, శత్రువాన కంసనుక్కుళ్ళాయ్ ఇటై యిఱుత్తిక్కిఱ తిరువాయ్ప్పాడియిలే వళర్న్దు, కాలయవనజరాసన్ధాదికళుక్కాక ప్పోయ్ శ్రీమద్ద్వారకైయై ప్పడైవీడాకచ్చెయ్తు అఙ్గే కుడి యేఱి, పిన్నై దుర్యోధనాదికళై మణ్ణుణ్ణుమ్పడి వన్దు-ఇప్పడి శెయ్తానిఱే అవనుమ్. (నల్ శఙ్గే) ఇరుకరైయరా యిరుప్పార్కళ్ ఉనక్కు ఒప్పావర్కళో! (ఒప్పావర్కళో) కుఱ్ఱత్తైయుమ్, గుణత్తైయుమ్ కణక్కిట్టుచ్చెయ్యుమవర్కళ్ ఉనక్కొప్పాక మాట్టార్కళిఱే; కర్మానుగుణమాక సృష్టిక్కుమవనిఱే అవన్.

(కడలిల్ పిఱన్దిత్యాది) నఞ్జీయర్ సన్యసిత్తరుళిన కాలత్తిలే అనన్దాழ்వాన్ కణ్డు, మున్బుత్తై ఐశ్వర్య మఱియుమవనాకైయాలే, "ఒరు పూవై చ్చూడి వెఱ్ఱిలైయై త్తిన్ఱు, చన్దనత్తై ప్పూశిప్పోరానిన్ఱచ్చెయ్తే ఎమ్బెరుమానే రక్షక నెన్ఱిరున్దాల్ పరమపదత్తిల్ నిన్ఱుమ్ ఇழியత్తళ్ళువర్కళో! ఇఙ్గనే శెయ్తతాకాతు" ఎన్ఱు పోర వెఱుత్తవాఱే; కూడ నిన్ఱవర్కళుమ్; "ఇఙ్గనే శెయ్వతే!" ఎన్ఱు వెఱుత్తార్కళాయ్, "ఇవర్తామ్ శెయ్వతెన్!" ఎన్ఱు విట్టు, "తిరుమన్త్రత్తిలే పిఱ" ఎన్ఱు ముక్కాల్ శొల్లి, "తిరుమన్త్రత్తిలే పిఱన్దు, ద్వయత్తిలే వళర్న్దు-

ద్వయైకనిష్ఠనాప్పుడియాయ్ త్తలైక్కట్టువతు ఉన్ కారియమ్" ఎన్ను ప్రసాదిత్తాన్. "తిరుమన్త్రత్తిల్ శొల్లుకిఱపడియే స్వరూపజ్ఞానముణ్డాయ్, ద్వయత్తిల్ శొల్లుకిఱపడియే ఉపాయపరిగ్రహముణ్డాక వేణుమ్" ఎన్ను ప్రసాదిత్తాన్.

అరు :- ఇరణ్డామ్బాట్టు. (కడలిత్యాది). ఉన్ పిఱప్పు పరార్థమానాప్పోలే ఉన్ కార్యముమ్ పరార్థమాక వేణుమెన్ను ఇరణ్డామ్ అవతారికైక్కు త్తాత్పర్యమ్. "అశురర్ నడలై ప్పడ" ఎన్ఱతుక్కు త్తాత్పర్యమ్ (నీ యుకవాతారై ఇత్యాది). (నీ పెఱన్దు వళర్న్దాప్పోలే యిరుక్కవేణుమ్) ఎన్ఱతుక్కు త్తాత్పర్యమ్- సర్వోపకారకమాన కడలిలే పిఱన్దాప్పోలవుమ్, పఞ్చజననుడలిలే అవన్ దోషమ్ దర్శియామల్ వళర్న్దాప్పోలవు మిరుక్కవేణు జ్ఞాణెన్ఱపడి. "కరుతాతు"- నినైయాతు. (పఞ్చశనన్)- అసురన్. కరుతాతు- భగవానై క్కరుతాతు ఎన్దాయ్ అత్తాల్- ద్వేషమే యాయిరుక్కిఱ పఞ్చజనన్ ఎన్ఱపడి. (కాలశేషమాన) ఎన్ఱతు- ఎల్లా పదార్థఙ్గళుమ్ సంహృతమాయ్, కాలమే శేషిత్త- ఎన్ఱపడి. "ఊழియాన్"- కాలనిర్వాహకన్. (నడలై) దుఃఖమ్. కర్మానుగుణమాక క్కుற்றఙ్గళైయుమ్, గుణఙ్గళైయుమ్ పార్క్కైయాలే ఈశ్వరనై ఇరు కరైయ నెన్గిఱతు. అవన్ కుற்றత్తైయుమ్ గుణమాక క్కొళ్ళుకిఱ ఉనక్కొవ్వాన్- ఎన్ఱపడి.

ఇవనై ప్పోలే పిఱన్దు వళర్న్దు విరోధినిరసనమ్ పణ్ణి క్కైయిలే వాழுకైక్కు సంవాదమాక ఓరైతిహ్య మరుళిచ్చెయ్కిఱార్ (నఞ్జీయరిత్యాది). "తిరుమన్త్రత్తిలే పిఱ" ఎన్ను ముక్కాల్ శొన్నతుక్కు త్తాత్పర్యమ్- ప్రథమ- మధ్యమ -చరమ పర్వక్రమత్తై ప్పற்ற. (శెయ్వతెన్ ? ఎన్ను విట్టు) ఎన్ఱతు- ఇవరై వెఱుక్కిఱత్తై విట్టెన్ఱపడి. "కడలిల్" ఇత్యాది ఎన్ను పునః పదోపాదానమ్ పణ్ణినతుక్కు త్తాత్పర్యమ్- వైష్ణవనుక్కు త్తిరుమన్త్రోత్పత్త్యాదికళుణ్డెన్ను, సన్న్యాసత్తిల్ ఉపాయత్వబుద్ధి పణ్ణవేణ్డా- ఎన్ఱపడి. తోற்றమ్- కాట్చియుమ్, అழకుమ్.

రెండవ పాశురం –

అవతారిక – భగవంతుని వద్ద భక్తి లేనివారిని నశింప చేసేటట్లే, నీవు అతని విషయంలో ప్రేమను కల నా వంటివారిని ఉజ్జీవింపజేయాలి– అని అంటున్నది. లేక, నీ జన్మ, పెరుగుదల ఇతరుల కోసమే ఉన్నట్లే, నీవు చేసే కార్యాలు కూడా ఇతరుల కోసమే కావాలి –అని అంటున్నది అని కూడా చెప్పవచ్చు.

వ్యాఖ్యానమ్ – (కడలిల్ పిఱందు కరుదాదు పంజశనన్ఉడలిల్ వళర్ న్దుపోయ్ ఊழியాన్ కైత్తలత్తిడరిల్ కుడి ఏఱి) ఉప్పు సముద్రంలో పుట్టి, మనస్సు పూర్తిగా భగవంతుని గూర్చి ద్వేషంతో ఉండే పంచజనుడు అనే అసురుని శరీరంలోపల పెరిగి, ఈ విధంగా పుట్టి పెరిగిన చోట్లలో ఉండే తక్కువదనాన్ని లెక్కపెట్టకుండా, అన్ని వస్తువులు సంహరింపబడి, కాలం ఒక్కటే మిగిలి ఉన్న లయకాలంలో సర్వసంహారకుడై, సమస్తమైన లోకాన్ని తన లోపల ఇముడ్చుకొని ఉండే సర్వేశ్వరుని శ్రీహస్తాన్ని తన నివాసంగా చేసుకొని నిలచి– అని అర్థం. "కడలిల్ పిఱందు" అనే తక్కుదనాన్ని చెబుతున్నది– అని కాకుండా, లెక్కలేనన్ని జీవరాసులకు నివాస స్థానంగా ఉండే ఉపకారాన్ని చెప్పేదిగా భావించి, ఈ విధంగా అందరికీ ఉపకారం చేసే సముద్రంలో పుట్టిన నీవు నా వంటి వారికి ఉపకారం చెయ్యాలి– అని చెబుతున్నట్లుగా కూడా చెప్పవచ్చు.

(కరుదాదు పంజశనన్ ఉడలిల్ వళర్ న్దు) అసురుని శరీరంలో, అతని దోషాన్ని చూడకుండా పెరిగిన నీవు, మాలో కూడా దోషాలను చూడకుండా ఉపకారం చేయాలి– అని భావం.

(తీయ వశురర్ నడలై ప్పడ ముழఙ్గుమ్ తోఱ్ఱ త్తాయ్) క్రూరులైన అసురులు దుఃఖం పొందేటట్లుగా భగవంతుడు చేసే యుద్ధంలో ధ్వనించే గొప్పతనాన్ని కలిగినవాడవై ఉన్నావు. అతని స్వభావం అంతా నీకు ఉండడంలో ఏమి ఆశ్చర్యం? అతడు యదుకులంలో జన్మించినట్లుగానే, నీవు కూడా సముద్రంలో పుట్టావు. అతడు అసుర స్వభావాన్ని కలిగిన కంసుని పాలనలో ఉండే రేపల్లెలో పెరిగినట్లుగానే, నీవు కూడా అసురుని శరీరంలో పెరిగావు. అతడు కాలయవనుడు, జరాసంధుడు మొదలైనవారి దండయాత్రలనుండి తప్పుకోవడం కోసం శ్రీ ద్వారకను రాజధానిగా గ్రహించి నివసించినట్లుగానే, నీవు కూడా

భగవంతుని శ్రీహస్తాన్ని నివాసంగా చేసుకున్నావు. అతడు దుర్యోధనుడు మొదలైనవారిని నశింప చేసినట్లే నీవు కూడా, " స ఘోషో ధార్తరాష్ట్రాణాం హృదయాని వ్యదారయత్" (భగవద్గీత –1– 19) (ఆ పాంచ జన్య ధ్వని ధృతరాష్ట్రపుత్రుల మనసులను బ్రద్దలు చేసింది.), " యస్య నాదేన దైత్యానాం బలహాని రజాయత" (విష్ణు పురాణం –5 – 21 –29) (ఏ పాంచజన్యం చేసిన ధ్వని వల్ల అసురుల బలం నశించిపోయిందో) అనే విధంగా అసురులు అందరూ నశించేటట్లు ధ్వనించినవాడవై– అని కాత్పర్యం.

ఈ విధంగా భగవంతునితో సామ్యమే కాదు, అతని కంటే గొప్పతనం కూడా నీకు ఉన్నది – అని ఇకపై చెబుతున్నది.

(నల్ శంగే!) కర్మలను అనుసరించి లోకాన్ని సృష్టించేవాడు కనుక, దోషాన్ని గుణాన్ని లెక్క కట్టి, దోషాలకు దండనను, గుణాలకు తగిన విధంగా కృపను అనుగ్రహించే రెండు విధాలైన రీతులను కలిగిన సర్వేశ్వరుని కంటే, గొప్పతనాన్ని కలిగినవాడవై, దోషాన్ని గుణంగానే గ్రహించే నా శంఖమా! నీకు భగవంతుడు కూడా సరి కాలేడు కదా.

ఒక చోట పుట్టి, ఇంకొక చోట పెరిగి, ఒక కార్యాన్ని చేసేవాడు– అని ఇక్కడ పాంచజన్య శంఖాన్ని చెప్పడం అనేది స్వాపదేశంలో– ఒక్కొక్క శ్రీవైష్ణవుడు తిరు మంత్రంలో పుట్టి, ద్వయంలో పెరిగి, చరమ శ్లోకంలో నిలకడగా ఉండాలి– అనే విషయాన్ని తెలుపుతున్నది–అనే ఈ అర్థాన్ని తెలియజేసే ఒక ఐతిహ్యాన్ని ఇక్కడ పెరియ వాచ్చాన్ పిళ్ళై తమ వ్యాఖ్యానంలో ప్రస్తావించారు. అది ఏమంటే– చాలా గొప్ప ఐశ్వర్యాన్ని కలిగినవారై, మేల్నాడులో భోగభాగ్యాలను అనుభవిస్తూ ఉండేవారై, వేదాంతి అని కీర్తిని పొందిన అద్వైతి అయిన మాధవాచార్యులవారు పరాశరభట్టర్ చేత జయింపబడ్డారు. వారికి శిష్యులై, కొంత కాలం అయిన

తరువాత శ్రీరంగంలో భట్టర్ తో కలసి ఉండి, వారికి కైంకర్యాన్ని చేయాలి – అని ఆశపడి, తమకు ఉండే ఐశ్వర్యాన్ని అంతటిని వదిలిపెట్టి, బంధువులను కూడా వదిలిపెట్టి, సన్న్యాసాన్ని పరిగ్రహించారు. భట్టర్ చేత నంజీయర్ అని అభిమానింపబడ్డారు. భగవద్రామానుజుల శిష్యులైన అనంతార్యులు నంజీయర్ సన్న్యాసం పరిగ్రహించడాన్ని చూచి, ఇంతకు ముందే వీరికి ఉన్న గొప్ప సంపదను అంతటినీ తెలిసినవారు అయినందున, "ఓ జీయర్! పూలు, తాంబూలం, చందనం మొదలైన భోగ్యవస్తువులను అనుభవిస్తూ, గృహస్థాశ్రమంలో ఉండి, ఆ భగవంతుని రక్షకుడు అని భావిస్తూ ఉంటే, మీరు పరమ పదానికి పోవడానికి అడ్డుపడేవారు ఎవరైనా ఉన్నారా? మరి ఎందుకు సన్యాసాన్ని గ్రహించారు?" అని చాలా బాధను చూపించారు. అక్కడ ఉన్న మిగిలిన శ్రీవైష్ణవులు కూడా దీనిని చూచి ఆనందించారు. అయినప్పటికీ, "ఆచార్య నిష్టతో గృహస్థాశ్రమంలో వైరాగ్యాన్ని పొంది వీరు దీనిని చేశారు" –అని ఒక విధంగా తేటపడ్డారు. అప్పుడు అనంతార్యులు "గృహస్థాశ్రమాన్ని విడచిపెట్టి, సన్న్యాసాశ్రమాన్ని స్వీకరించే నూతన జన్మ గొప్ప జన్మ కాదు. తిరుమంత్రంలోని మూడు పదాల అర్థాన్ని చక్కగా తెలుసుకోవడంతో పాటు, వైష్ణవుడై జన్మించే జన్మ మాత్రమే నిజమైన జన్మ అవుతుంది" అని తోచేటట్లుగా "తిరుమంత్రంలో జన్మించు" అనే మూడు సార్లు చెప్పారు. "తిరుమంత్రంలో పుట్టి, ద్వయమంత్రంలో పెరిగి, ద్వయంలో అర్థంలో ఊనికను కలిగి ఉండడమే మీరు చేయవలసినది" అని అన్నారు. దీనికి వివరణంగా "తిరుమంత్రంలో చెప్పబడిన విధంగా స్వరూప జ్ఞానం మీకు కలిగి, ద్వయంలో చెప్పబడే విధంగా భగవంతుడే ఉపాయంగా మీరు ఆశ్రయించాలి –అనే వాక్యాన్ని అనుగ్రహించారు" అనేది ఆ ఐతిహ్యం.

★★★★★

తడవరైయినీ్మతే శరత్కాల శన్దిరన్
ఇడైయువావిల్ వన్దెழுన్దాలే పోల్ నీయుమ్
వడమతురైయార్ మన్నన్ వాశుతేవన్ కైయిల్
కుడి యేఱి వీற்றిరున్దాయ్ కోల ప్పెరుమ్ శఙ్గే ! 3

కోలమ్ పెరు శఙ్గే = అందమైన ఓ శంఖమా!, శరత్కాలమ్ శన్దిరన్ = శరత్కాలంలోని చంద్రుడు, ఉవా ఇడైయిల్ = పౌర్ణమినాడు, తడ వరైయిన్ మీతు వన్దు ఎழுన్దాలే పోల్ = గొప్ప ఉదయగిరి పైకి వచ్చి ఉదయించినట్లు, నీయుమ్ = నీవుకూడా, వడ మతురైయార్ మన్నన్ వాశుతేవన్ కై మేల్ = ఉత్తరదిక్కులోని మధురానగరానికి ప్రభువైన శ్రీకృష్ణుని శ్రీకరంలో, కుడి ఏఱి = నివాసంగా అధిరోహించి, వీற்றిరున్దాయ్ = నీ గౌరవం అంతా తెలిసేటట్లుగా ఉన్నావు.

వ్యా :- మూన్ఱామ్బాట్టు. (తడవరై యిత్యాది) ఉదయగిరియిన్మేలే శరత్కాలత్తిల్ ఎల్లా క్కలైకళుమ్ నిరమ్బిన పూర్ణచన్ద్రన్ వన్దు తోற்றినాప్పోలే. "తడవరైత్తోళిఱే". (**పెరియా.తిరు.5-4-4**) (**నీయుమ్ వడమతురైయార్ మన్ననిత్యాది**) ఉన్నైశ్వర్య మిరున్దపడి యెన్? శ్రీమదురైయిలుళ్ళార్క్కు నిర్వాహకనాయ్, శ్రీవసుదేవర్ తిరుమకనా యిరుక్కిఱవనుడైయ తిరుక్కైయిలే ఒరు కాలముమ్ పిరియాతపడియాక క్కుడియేఱి, ఉన్ ఐశ్వర్యవ్యావృత్తియెల్లామ్ తోற்றుమ్బడియా యిరున్దాయ్. (**కోల ప్పెరుమ్ శఙ్గే**) ఉన్నழకుక్కుమేలే అవనుక్కుమ్ ఉన్నాలే అழకామ్బడి యిరున్దతీ ! ఉన్నేற்றమ్.

అరు :- మున్ఱామ్బాట్టు. (తడవరై ఇత్యాది) "శరత్కాలత్తిల్ -ఉవా -ఇడైయిల్- తడవరైయినీ్మతే తోற்றిన -శన్దిరనై ప్పోలే" ఇత్యన్వయః. (ఇడై యువా) "ఇడై" ఎన్ఱు- నడువాయ్, చతుర్దశిక్కుమ్, ప్రథమైక్కుమ్ నడువాన పర్వత్తిలే- ఎన్నుతల్; ఉవావినిడైయిల్ ఎన్ఱాయ్, పర్వత్తిలే ఎన్నుతల్. ఎల్లా ప్పాట్టుక్కళుక్కుమ్ క్రియై "శొల్లாழి వెణ్ శఙ్గే" ఎన్ఱతు. అన్ఱియే, పాట్టు త్తోఱుమ్ కొణ్డాట్టమాతల్.

మూడవ పాశురం –

అవతారిక –శరత్కాలంలో ఉదయగిరి పైన పున్నమి చంద్రుడు ఉదయించినట్లుగా ఉండే, వాసుదేవుని చేతిలో శంఖం ప్రకాశించే రీతిని కీర్తిస్తున్నది.

వ్యాఖ్యానమ్ – **(తడ వరైయిన్ మీదే శరత్కాల శందిరన్ ఇడైయువావిల్ వందు ఎழுన్దాలే పోల)** ఉదయ పర్వతంపై శరత్కాలంలో పౌర్ణమి నాడు 16 కళలు నిండుగా ఉండే పూర్ణచంద్రుడు వచ్చి ప్రకాశించినట్లుగా,

(తడవరై) "తడవరైత్తోళ్" (పెరియాళ్వార్ తిరుమొழி–5–4–4) (విశాలమైన పర్వతం వంటి బాహువులను కలవాడు) అని ఈమె తండ్రిగారు కూడా భగవంతుని బాహువులను గూర్చి పలికినది కదా. ఆ బాహువులపై శంఖం వేంచేసి ఉండడం ఉదయ పర్వతంపై పూర్ణచంద్రుడు ఉదయించినట్లుగా ఉన్నది–అని భావం.

(శరత్కాల చశందిరన్) శరత్కాలంలో ఆకాశం మేఘాలచేత ఆవరింపడకుండా నిర్మలంగా ఉండేటట్లు, మిక్కిలి తెల్లదనాన్ని కలిగిన శంఖానికి శరత్కాల చంద్రుని ఉపమానంగా చేస్తున్నది.

(ఇడై యువావిల్ వందు ఎழுన్దాలే పోల) "ఉవా" అంటే అమావాస్య, పౌర్ణమి – అనే ఈ రెండిటిని నిర్దేశిస్తుంది. ఇక్కడ శంఖానికి దృష్టాంతంగా చంద్రుని చెప్పినందువల్ల, ఈ ఉవా అనే పదం పౌర్ణమిని నిర్దేశిస్తున్నది. "ఇడై యువావిల్" అనే ప్రయోగానికి– పౌర్ణమి మధ్యలో, పౌర్ణమితిథిలో –<అని అర్థం.

(నీయుమ్ వడమదురైయార్ మన్నన్ వాశుదేవన్ కైయిల్ కుడి ఏటి వీற்றிరుందాయ్) నీవు కూడా ఉత్తర మధురా నగరానికి ప్రభువై శ్రీవసుదేవుని కుమారుడైన శ్రీకృష్ణుని శ్రీహస్తంలో ఏ సమయంలోనూ విడవని రీతిలో నివసిస్తూ, ఈ గొప్పతనం అంతా ప్రకాశించేటట్లు ఉన్నావు. నీ సంపద ఉండే అతిశయాన్ని ఏమని చెప్పను? " వడ మదురైయార్ మన్నన్" (ఉత్తర మధురా నగరానికి ప్రభువు) అని పరత్వం, " వాశుదేవన్" అని సౌలభ్యం " కైయిల్ " అని రూప సౌందర్యం అనే వీటిని తెలుపుతున్నది. ఇటువంటి ఆళ్వార్లు భగవంతుని విషయంలో మాటిమాటికి ఈ ఆకారత్రయాన్ని అనుభవిస్తూ కీర్తిస్తారు కదా.

(కోల ప్పెరుమ్ శంగే!) అందంలో గొప్పతనాన్ని కలిగిన శంఖమా! నీ అందానికి మించి, భగవానునకు కూడా నీవల్ల అందం కలిగేటట్లుగా ఉన్నది నీ గొప్పతనం– అని ఇక్కడ తాత్పర్యం.

★★★★★

శన్దిరమణ్డలమ్బోల్ తామోతరన్ కైయిల్
అన్దర మొన్నిన్ఱి యేఱి యవన్ శెవియిల్
మన్దిరజ్గొళ్వాయే పోలుమ్ వలమ్బురియే !
ఇన్దిరను మున్నోడు శెల్వత్తు క్కేలానే 4

వలమ్ పురియే = ఓ దక్షిణావర్తశంఖమా !, తామోతరన్ కైయిల్ = శ్రీకృష్ణుని శ్రీహస్తంలో, శన్దిర మణ్డలమ్ పోల్ = చంద్రమండలం వలె, అన్దరమ్ ఒన్ఱు ఇన్ఱి ఏఱి = ఎడతెగకుండా ఉంటూ, అవన్ శెవియిల్ = అతని చెవిలో, మన్దిరమ్ కొళ్వాయ్ పోలుమ్ = ఏదో ఒక రహస్యాన్ని మాటలాడుతున్నట్లున్నావు, ఇన్దిరనుమ్ =(సంపదలో సాటి లేనివాడని పేరుపొందిన) ఇంద్రుడుకూడా, శెల్వత్తుక్కు = ఐశ్వర్యం విషయంలో, ఉన్నోడు ఏలాన్ = నీతో సరితూగడు.

వ్యా :- నాలామ్బాట్టు. (శన్దిర నిత్యాది) శెరుక్కరాయిరుక్కుమవర్కళ్ కైయిలే కుళిరిక్కుడమ్ పిడిత్తుక్కొణ్డిరుక్కుమాపోలే. (తామోతరన్ కైయిల్) అవనై క్కణ్డాల్ వయిఱ్ఱిల్ తழுమ్బాలే "ఒరు తాయార్క్కు భవ్యనాయ్ వళర్న్దాన్" ఎన్ఱు తెరియుమాపోలే, ఉన్నై క్కణ్డాల్ ఇవనుమ్ భవ్యనెన్ఱు తోఱ్ఱుమ్బడి ఇరుక్కవేణ్డావో ? (అన్దర మొన్నిన్ఱి) అవన్ విరుమ్బియిరుప్పార్ పలరు ముణ్డిఱే; అవర్కళైప్పోలే ఒరు విచ్ఛేద మిన్ఱిక్కే. ఓరాపత్తు వన్దవాఱే కైవిట్టుప్పోవారై ప్పోలన్ఱిక్కే (అవన్ శెవియిల్ మన్దిరమ్ కొళ్వాయే పోలుమ్) "ఉమ్మై ప్పిరిన్ద ఆఱ్ఱామాట్టాతార్ పలరు ముణ్డు" ఎన్ఱు తిరుచ్చెవియిలే శొల్లుకిఱాప్పోలే యిరుక్కిఱతు. అవన్ శెవియిలే రహస్యత్తై చ్చొల్లువాన్పోలేయిరుక్కై. కొళ్ళుకై-కొడుక్కై. (వలమ్బురియే) అల్లాతవై ఎల్లామ్ ఇడత్తిలే పురిన్దు, నీ వలత్తి పురిన్దాప్పోలే, కారియత్తిలుమ్ వేఱుపట్టిరుక్కవేణుజ్గాణ్.

(ఇన్దిరను మున్నోడు శెల్వత్తు క్కేలానే) తాన్ నినైత్తపోతు వర్షిప్పిత్తు, అల్లాత పోతు తవిర్న్దుపోరుకైయాలే ఐశ్వర్య ముళ్ళతు ఇన్ద్రనుక్కెన్ఱాయ్త్తు ఇవర్కళిరుప్పతు; ఇడైచ్చికళాకైయాలే. "ఇన్దిరనుక్కెన్ఱాయర్కళెడుత్త ఎழிల్ విழవు" (పెరి.తిరు-2-3-4) ఎన్నక్కడవతిఱే. అన్ఱిక్కే, పెరియాழ்వార్ పెణ్పిళ్ళైయాకైయాలే ఇన్ద్రప్రాణాదిశబ్దజ్గళుమ్ భగవద్వాచకజ్గళెన్నుమ్ వాసనైయాలే శొల్లిఱ్ఱాతల్. అవనుడైయ స్వాతన్త్ర్యలక్ష్మి ఉన్నుడైయ పారతన్త్ర్యలక్ష్మిక్కు ప్పోరాతాయిరున్దతీ ! ఒరువన్ అనుకూలిత్తవాఱే అழிయుమతిఱే. "లక్ష్మణో లక్ష్మిసమ్పన్నః" (రామా-బాల-18-28) ఎన్ఱు నిలైనిన్ఱతాయ్త్తు. ఇతు. "సర్వాత్మనా పర్యనునీయమానో యదా న సౌమిత్రి రుపైతి యోగమ్" (రామా-యుద్ధ-131-93) ఎన్ఱు- ఒరు వడియాలుమ్ ముడిశూడేనెన్ఱవరైయిఱే లక్ష్మిసమ్పన్నర్

ఎన్గతు. "పూర్వజస్యానుయాత్రార్థే ద్రుమచీరై రలఙ్కృతః" (రామా-సుంద-33-28) పెరుమాళ్ ముడి తవిర్న్దార్; ఇళైయపెరుమాళ్ వకుత్త ముడి శూడినార్.

అరు :- నాలామ్పాట్టు. (శన్దిర నిత్యాది) కుళిరిక్కుడమ్- పనినీర్కుప్పి. (తోఱ్ఱుమ్బడి ఇరుక్కవేణ్డావో) తోఱ్ఱుమ్బడి ఇరుక్కిఱాయే ఎన్ఱు కొణ్డాట్టమాతల్; తోఱ్ఱుకిఱాయిల్లై ఎన్ఱు వెఱుప్పాతల్. 'ఒన్ఱిన్ఱి" ఎన్గతుక్కు త్తాత్పర్యమ్ (ఓరాపత్తు వన్దవాఱే) ఎన్ఱు. తిరువాయ్మొழியైప్పోలన్ఱిక్కే- ఎన్గపడి. (మన్దిరమ్ కొళ్ళుకై) అవన్ కైయిలే తాన్ కొళ్ళుతల్; తాన్ అవనుక్కు క్కొడుత్తల్. ఇడైచ్చికళ్ ఇన్దనుక్కే ఐశ్వర్య మెన్ఱిరుప్పర్కళో ? ఎన్న; అరుళిచ్చెయ్కిఱార్ (ఇన్దిరనుక్కిత్యాది). [1](ఆక క్కొళ్ళవెన్ఱాతల్; ఆరాధిత్తాళెన్గపడి). "లక్ష్మిసమ్పన్నః" ఎన్ఱాల్ పారతంత్ర్యసమ్పత్తాక వేణుమో ? ఎన్న; అరుళిచ్చెయ్కిఱార్ (సర్వాత్మనా ఇత్యాది) శేషత్వమే ఐశ్వర్య మెన్గతుక్కు ప్రమాణాన్తరమ్ (పూర్వజన్మత్యాది) 'మన్దిరమ్'- రహస్యమ్. 'ఏలాన్'- ఒవ్వాన్. "కొళ్వాయ్" ఎన్గతు- మున్ఱుచ్చొల్లు. మున్దిన పొరుళ్. ఇన్దనే పరనెన్గపడి.

నాల్గవ పాశురమ్ –

అవతారిక – "భగవంతుని చెవిలో రహస్యార్థాలను చెప్పగలిగిన నీవు నా గూర్చి అతనికి తెలియజేయాలి" –అని ఇందులో పలుకుతున్నది.

వ్యాఖ్యానమ్ – (**శందిర మణ్డలమ్ పోల్ దామోదరన్ కైయిల్ ఏఱి**) దామోదరుని బాహువుల్లో చంద్రమండలం ఉన్నట్లుగా ఉన్నది, నీవు ఆ స్వామి చేతిలో ఉండడం. చాలా గొప్ప సంపదను కలిగిన రాజకుమారుడు తమ చేతిలో చల్లని నీటికుప్పెను తనకు శైత్యోపచారం చేయడం కోసం ధరించినట్లుగా ఉన్నది, నిన్ను భగవంతుడు తన చేతిలో ధరించి ఉండడం.

(**దామోదరన్ కైయిల్**) భగవంతుని దర్శించేవారికి అతని ఉదరంలో ఉండే దారాన్ని గ్రహించి, తల్లి యశోద దారంతో కట్టేటట్లుగా ఆమెకు అధీనుడై పెరిగాడు – అని వ్యక్తం అయ్యేటట్లుగా, నిన్ను చూస్తే ఈ పాంచజన్యం కూడా భ "భగవంతునకు, అతని భక్తులకు అధీనుడై ఉండేవాడు "అని వ్యక్తం అయ్యేటట్లుగా ఉండి, మా కార్యం సఫలం అయ్యేటట్లు చేయవద్దా! అని భావం.

(**దామోదరన్**) యశోద చేత ముడులు వేసిన దారంతో బంధింపబడినవాడు –అనే విషయం వ్యక్తం అయ్యేటట్టుగా నడుములో ఆ దారం కట్టినప్పుడు ఏర్పడిన కాయలను (గుర్తులను) కలిగి ఉండేవాడు.

(అందరమొన్నిష్టి ఏటి) ఆ భగవంతునిచే కోరబడిన దివ్యదేవేరుల వలె, ప్రతి సమయంలోను అతనిని విడచి ఉండకుండా నీవు నిరంతరంగా అతని బాహువులలో ఉన్నావు కదా –అని ఆశ్చర్యాన్ని ప్రకటిస్తున్నది–< అని చెప్పవచ్చు. లేక, చక్కగా ఉండేటప్పుడు సంబంధాన్ని తెలియజేసి వ్యవహరించి, ఒక ఆపద రాగానే విడిచిపెట్టి వెళ్లిపోయే బంధువుల వలె కాకుండా, ఎల్లప్పుడూ అతని చేతిని విడిచి ఉండకుండా ఉన్నావు కదా నీవు – అని పొగడుతున్నట్లుగా కూడా చెప్పవచ్చు. ఇంకొక ఆయుధం అయిన సుదర్శన చక్రం కూడా యుద్ధ సమయంలో "కరుదు మిడమ్ పొరుదు కైన్నిన్ఱ శక్కరత్తన్" (భగవంతుడు తలచిన చోటుకు వెళ్లి శత్రుసంహారాన్ని చేసే, బాహువులో ఉండే సుదర్శన చక్రాన్ని కలవాడు) (తిరువాయ్ మొழி – 10 –6– 8) అనే విధంగా అతని చేతిని విడచిపెట్టి వెళ్ళవలసి ఉన్నది. నీకు ఆ దుర్విధి లేదు కదా. యుద్ధ సమయంలో కూడా నీవు భగవంతుని బాహువును విడచి ఉండకుండా, అతని చేతిలోనూ, నోటిలోనూ కూడి ఉంటావు కదా– అని భావం.

(అవన్ శెవియిల్ మందిరమ్ కొళ్వాయే పోలుమ్) భగవంతుని చెవిలో రహస్యమైన మంత్రాలు చెప్పేవారి వలె ఉన్నావు. నిన్ను విడచి ధరించలేని నాయకులు అనేకులు ఉన్నారు– అని చెవిలో నీవు చెప్పేటట్లుగా ఉన్నది, నన్ను గూర్చి అతని చెవిలో పడేటట్లుగా చెప్పు –అని తాత్పర్యం. " మందిరమ్ కొళ్ళుకై" అనే ప్రయోగానికి "ఆలోచనను ఇవ్వడం" అని అర్థమై, మంత్రాలోచనను చెప్పడాన్ని తెలియజేస్తుంది.

(వలంపురియే!) మిగిలిన శంఖాలు అన్ని అప్రదక్షిణమైన సుడులను కలిగినవిగా ఉన్న "ఇడంపురి" అని వేరు పొందినవై ఉండగా, నీవు మాత్రం ప్రదక్షిణ క్రమంలోని సుడులను కలిగివాడవై, "వలంపురి" అనే పేరును పొంది వైలక్షణ్యాన్ని కలిగి ఉన్నట్లే, కార్యంలో కూడా నీవు గొప్పతనాన్ని కలిగినవాడవై ఉండాలి. ఏ ఆశ్రయం లేని నావంటి వారిని అతనితో చేర్చాలి– అని తాత్పర్యం.

(ఇందిరనుమ్ ఉన్నోడు శెల్వత్తుక్కేలానే.) చాలా గొప్పదైన సంపదను కలిగిన దేవేంద్రుడు కూడా ఐశ్వర్యం విషయంలో నీకు సాటి రాడు. తాను

తలచినపుడు మేఘాలను వర్షం కురిసేటట్టుగా చేసి తనకు అభిప్రాయం లేనప్పుడు వర్షం కురవకండా చేయగలుగుతున్నందున, ఐశ్వర్యం కలిగి ఉండేవాడు ఇంద్రుడే "–అని భావించే గోపిక కనుక, ఇంద్రుని గొప్ప సంపదను కలిగినవానినిగా ప్రస్తావిస్తున్నది. " ఇందిరనుక్కెన్రు ఆయర్ కళ్ ఎడుత్త విழవు" (పెరియాழ்వార్ తిరుమొழி–2–3–4) (ఇంద్రుని కోసంగా గొల్లలు సంకల్పించిన ఉత్సవం) కానీ ఇంద్రుని ఆరాధ్యదైవంగా కలిగి ఉండి అతనికే ఉత్సవాన్ని చేసేవారు కదా గొల్లలు– అని అర్థం. లేక, " వేదాంత విழுప్పొరుళిన్ మేలిరుంద విళక్కు" (పెరియాழ்వార్ తిరుమొழி –4–3–1) (వేదాంతంలోని గొప్ప అర్థాలలో ప్రకాశించే దీపంవంటివాడు) అనే విధంగా పరమ వేదాంతి అయిన పెరియాళ్వారుల ప్రియ పుత్రిక అయినందున, ఇంద్రప్రాణాధికరణం (బ్రహ్మసూత్రాలు– 1–1 11) మొదలైనవాటిలో నిష్కర్షించినట్లుగా, ఇంద్రుడు, ప్రాణుడు మొదలైన శబ్దాలు నేరుగా అనే ఆయా దేవతలకు అంతర్యామి అయినా రీతిలోనూ భగవంతుని నిర్దేశిస్తాయి– అని గోదాదేవి తెలిసినది కాబట్టి, భగవంతుని ఇంద్రుడు అని నిర్దేశిస్తున్నట్లుగా కూడా చెప్పవచ్చు. భగవంతుని స్వాతంత్ర సంపద, నీ సంపదకు, అంటే, పాంచజన్యం యొక్క పారతంత్ర్య సంపదకు సాటి రాదు– అని తాత్పర్యం. అది ఏవిధంగా? అంటే, చేతనునకు అనాదికాలంగా ఏర్పడి ఉండే ప్రతికూల్యం తొలగి, అనుకూల్యం ఏర్పడిన తరువాత, భగవంతుని స్వాతంత్ర్యాన్ని తెలుసుకుంటాడు. జీవుని పారతంత్ర్యం ఎల్లప్పుడూ నశించకుండా నిలచి ఉండేది. అందుచేత, ఒక సమయంలో నశించే భగవత్ స్వాతంత్రం కంటే కూడా ఎప్పటికీ నిలకడగా నిలచి ఉండే పాంచజన్యంయొక్క పారతంత్ర్యం గొప్పది– అని చెప్పడంలో ఏ లోటు లేదు.

"సర్వ ప్రియకరః తస్య రామస్యాపి శరీరతః,
లక్ష్మణో లక్ష్మీసంపన్నో బహిః ప్రాణ ఇవాపరః"

(శ్రీరామాయణం– బాలకాండ– 18– 28)

(కైంకర్య లక్ష్మిని కల లక్ష్మణుడు శ్రీరామునకు శరీరం కంటే కూడా చాలా అన్ని విధాలయిన ప్రియాలను చేసేవాడుగాను బయట ఉండే ఇంకొక ప్రాణంవంటివాడుగాను ప్రకాశించాడు)

అనే విధంగా జీవుని పారతంత్ర్యం నిలకడగా ఉండే సంపద అని తెలుస్తున్నది కదా.

"సర్వాత్మనా పర్యనునీయమానో యదా న సౌమిత్రి రుపైతి యోగమ్,
నియోజ్యమానో ఽ పి చ యౌవరాజ్యే తదా ఽ భ్యషించద్భరతం మహాత్మా"
(శ్రీరామాయణం –యుద్ధకాండ –131– 93)

(అన్ని విధాలుగాను అడిగినప్పటికీ కూడా నియమింపబడినప్పటికీ కూడా, లక్ష్మణుడు యౌవరాజ్య పటాభిషేకానికి సమ్మతించలేదు. అప్పుడు మహాత్ముడైన శ్రీరాముడు భరతునకు యౌవరాజ్య పట్టాభిషేకాన్ని చేశాడు) అని ఎంతగా నిర్బంధించినప్పటికీ, "నేను యువరాజ్య పట్టాభిషేకం ఎంత మాత్రం చేసుకోను"– అని చెప్పాడు కదా, కైంకర్య లక్ష్మిని కలిగిన లక్ష్మణుడు.

"ప్రాగేవ తు మహాభాగః సౌమిత్రిః మిత్రనందనః,
పూర్వజస్యానుయాత్రార్థే ద్రుమచీరై రలంకృతః"
(శ్రీరామాయణం– సుందరకాండ– 33 –28)

(మహాభాగ్యాన్ని కలిగినవాడు, అనుకూలురను ఆనందింప చేసేవాడు, సుమిత్ర పుత్రుడైన లక్ష్మణుడు తన అన్న అయిన శ్రీరాముని అనుసరించడం కోసం ముందుగానే నార బట్టలను అలంకరించుకున్నాడు) అని చెప్పిన విధంగా శ్రీరాముడు పట్టాభిషేకాన్ని తిరస్కరించినప్పటికీకూడా, లక్ష్మణుడు తనకు ఏర్పడిన పారతంత్ర్య రాజ్య పటాభిషేకాన్ని చేసుకున్నాడు కదా. అందుచేత వదలడానికి వీలైన భగవంతుని స్వాతంత్ర్య అనే సంపద కంటేకూడా, వదలడానికి సాధ్యం కాని పాంచజన్యం యొక్క పారతంత్ర్య సంపదయే గొప్పది– అని స్పష్టపడుతున్నది.

★★★★★

ఉన్నోడుడనే ఒరు కడలిల్ వాழ்వారై
ఇన్నా రినైయారెన్ఱు ఎణ్ణువారిల్లై కాణ్ !
మన్నాకి నిన్ఱ మతుశూతన్ వాయముతమ్
పన్నాళు ముణ్గిన్ఱాయ్ పాఞ్జశన్నియమే ! 5

పాఞ్జశన్నియమే = ఓ పాంచజన్యమా !, ఒరు కడలిల్ = ఒకే సముద్రంలో, ఉన్నోడు ఉడనే = నీతోపాటుగా, వాழ்వారై = ఉజ్జీవించడం. పుట్టిన ఇంకా పలువురిని, ఇన్నార్ ఇనైయార్ ఎన్ఱు ఎణ్ణువార్ ఇల్లై కాణ్ = ఒక పదార్థంగాకూడా లెక్కించేవారు లేరుసుమా !, (నీవు ఒక్కడవుమాత్రం), మన్ ఆకి నిన్ఱాయ్ = సర్వస్వామిగా ఉన్నావు, మతుశూదన్ = శ్రీకృష్ణునియొక్క, వాయ్ అముదమ్ = అధరామృతాన్ని, పల్ నాళుమ్= పలు దినాలుగా, ఉణ్గిన్ఱాయ్ = ఆస్వాదిస్తున్నావు (అందువల్ల నీవే భాగ్యశాలివి).

వ్యా :- అఞ్జామ్బాట్టు. (ఉన్నోడిత్యాది) ఉన్నోడు సజాతీయ పదార్థఙ్గళై యిట్టు ఎణువారిన్ఱిక్కే, నీ ఒరువన్ వాழ்న్దపడి యెన్ ?, ఒరు దేశత్తిలే యున్నోడే శేరవర్త్తిక్కిఱ వర్కళై, అవర్కళ్ స్వరూపమాతల్, ప్రకారమాతల్; ఇన్ఱు ఎణ్ణక్కడవారిల్లై కాణ్. (మన్నాకి నిన్ఱ)- “రాజాధిరాజః” (భార-ఆశ్వ-43-13) ఎన్గిఱపడియే నిర్వాహకనాయ్ నిన్ఱ. (మతుశూతన్) ఇతుతాన్ ఒరు నామమాత్రమాయిరాతే, ఆశ్రితర్క్కు క్కళై యఱుత్తు క్కొడుక్కుమవనాయ్త్తు; అవనుడైయ వాగమృతత్తై. (పన్నాళుమ్ ఉణ్గిన్ఱాయ్) నాఙ్గళ్ అనుభవిక్కుమత్తై కాదాచిత్కమాక్కి, నిత్యానుభవమ్ పణ్ణానిన్ఱాయ్. (పాఞ్జశన్నియమే) “పిఱప్పు” ఎన్ఱు ఒన్ఱిల్లైయాకాతే; పెరియాழ்వార్ వయిற்றిల్ పిఱన్దు ఉన్నై క్కాల్కట్టానిన్ఱేన్. నీ అశురన్ వయిற்றిలే పిఱన్దు నిత్యానుభవమ్ పణ్ణానిన్ఱాయ్.

అరు:- అఞ్జామ్బాటు. (ఉన్నోడిత్యాది). “ఇన్నార్ ఇనైయార్” ఎన్ఱతుక్కు భేదమ్ (అవర్కళిత్యాది).

ఐదవ పాశురం –

అవతారిక – “మధుసూదనుని అధరామృతాన్ని ఎల్లప్పుడూ పానం చేసే నీకు, లోకంలోని మిగిలిన శంఖాలు ఏమీ సమానంగా కావు” –అని పొగడుతున్నది.

వ్యాఖ్యానమ్ – (**ఉన్నోడు ఉడనే ఒరు కడలిల్ వాழ்వారైఇన్నార్ ఇనైయార్ ఎన్ఱు ఎణ్ణువార్ ఇల్లై కాణ్**) ఒకే సముద్రంలో నీ తోటి కూడి ఉండే, నీ జాతికి చెందిన మిగిలిన శంఖాలను ఒక పేరు పెట్టి కలిపి లెక్కబెట్టడానికి ఏ వ్యక్తి లేకుండా

ఉండగా, నీవు సాటి లేనివాడవై ప్రకాశించే రీతి ఏమి? ఒకే చోట నీతోటి కూడా ఉండేవారిని "వీరు, ఇటువంటివారు "అని వారి స్వరూపాన్ని గాని, "ఇటువంటి స్వభావాన్ని కలిగినవారు" అని స్వభావాన్ని గాని గమనించి లెక్క కట్టి చూచేవారు ఎవరూ లేరు– అని భావం.

(మన్ ఆగి నిన్ఱ)

"రాజాధిరాజః సర్వేషాం విష్ణుః బ్రహ్మమయో మహాన్,

ఈశ్వరం తం విజానీమః స పితా స ప్రజాపతిః "

(భారతం– అశ్వమేధ పర్వం– 43 –13)

(ప్రభువులందరికీ గొప్ప ప్రభువైన, బ్రహ్మస్వరూపియై గొప్పవాడై, ప్రకాశించేవాడు విష్ణువే. అతనిని ఈశ్వరుడని తెలిసికొందాం. అతడే తండ్రి, అతడే ప్రజాపతి) అనే విధంగా లోకానికి అన్నిటికీ నాయకుడై నిలచి ఉండే,

(మదుశూదన్) మధువు అనే అసురుని సంహరించినవాడు. ఇది కేవలం పేరు మాత్రం కాదు. భక్తులకు ఏర్పడే ఆటంకాలను తీర్చడాన్ని స్వభావంగా కలిగినవాడు–< అనే అర్థాన్ని తెలుపుతున్నది.

(వాయముదమ్) ఇటువంటి గొప్పతనాన్ని కలిగినవాని అధరామృతాన్ని,

(పన్నాళుమ్ ఉణ్గిన్ఱాయ్) దేవేరులం అయిన మేము ఎల్లప్పుడూ అనుభవించదగిన అధరామృతాన్ని మా అనుభవాన్ని ఎప్పుడైనా లభించేటట్లుగా చేసి, నీవు ఎల్లప్పుడూ అనుభవిస్తున్నావు.

(పాంజశన్నియమే!) పంచజనుడు అనే అసురుని కడుపులో పుట్టిన శంఖమా! పెరియాళ్వార్ల కడుపులో పుట్టిన నేను నీ కాలిలో వాలుతున్నాను. అసురుని కడుపులో పుట్టిన నీవు ఎల్లప్పుడూ అనుభవాన్ని పొందుతున్నావు. "ఉన్నతమైన కులంలో పుట్టడం ఔన్నత్యాన్ని కలిగిస్తుంది, తక్కువ కులంలో పుట్టడం తక్కువదనాన్ని కలిగిస్తుంది" అనే లోకంలోని పరిపాటి అర్థం లేనిదిగా అయినదే!

★★★★★

పోయ్ త్తీర్త్తమాడాతే నిన్ఱ పుణర్మరుతమ్
శాయ్త్తీర్త్తాన్ కైత్తలత్తే యేఱి క్కుడికొణ్డు
శేయ్త్తీర్త్తమాయ్ నిన్ఱ శెఙ్గణ్మాల్ తన్నుడైయ
వాయ్ త్తీర్త్తమ్ పాయ్న్దాడవల్లాయ్ వలమ్ పురియే ! 6

వలమ్ పురియే = ఓ దక్షిణావర్తశంఖమా !, పోయ్ = చాలా దూరం నడచిపోయి, తీర్త్తమ్ = గంగ మొదలైన పుణ్యతీర్థాలలో, ఆడాతే = స్నానం చేయడం అనే కష్టాలు పడవలసిన అవసరం లేకుండా, నిన్ఱ = నారదశాపంవల్ల చెట్టుగా నిలచి ఉండే, పుణర్ మరుతమ్ = జంట మద్దిచెట్లను, శాయ్న్దు ఈర్న్దాన్ = విఱిచిపడదోసిన శ్రీకృష్ణుని, కై త్తలత్తు ఏఱి = శ్రీహస్తాన్ని అధిరోహించి, కుడి కొణ్డు = అక్కడ నిత్యవాసం చేస్తూ, శెయ్ తీర్త్తమ్ ఆయ్ నిన్ఱ = లోకోత్తరమైన తీర్థం అయిన, శెమ్ కణ్ మాల్ తన్నుడైయ= పుండరీకాక్షుడైన శ్రీకృష్ణుని, వాయ్ తీర్త్తమ్ పాయ్న్దు = నోటిలో ఉండే తీర్థంలో, పాయ్న్దు = స్నానం చేసి, ఆడ వల్లాయ్ = నీరాడే భాగ్యాన్ని పొందావు.

వ్యా:- ఆఱాయిరప్పడి. **(పోయ్ త్తీర్త్తమాడాతే)** ఆయిరక్కాతమ్, ఐఞ్జాఱుక్కాతమ్ పోయ్ చ్చరకూఱలిలే ముழுకి త్తిరియాతే. **(నిన్ఱవిత్యాది)** అసురావేశత్తాలే పేరాతే నిర్వివరమాయ్ నిన్ఱ మరుతుకళిరణ్డిన్ నడువే అవకాశమ్ కణ్డు పోయ్, పిన్నై అవై ముఱిన్దు ఉరలోడే ఇழுప్పుణ్డువర, అతిన్ ధ్వనియై క్కేట్టు ప్పురిన్దు పార్త్తుక్కొణ్డిరున్ద మౌగ్ధ్యత్తై యుడైయనా ఇరుక్కిఱవన్ కైయిలే. **(ఏఱి క్కుడికొణ్డు)** అవతారత్తిన్ మెయ్ప్పాట్టాలే **"ఉపసంహర" (వి.పు.5-3-11)** ఎన్ఱు శిలర్ ఇరక్క, **"నామ్ మత్తైన్దు** నాలు నాళ్ నిఱ్కైయాలిఱే ఇప్పమాడమ్ పుకున్దతెన్ఱు, ఇని ఒరునాళుమ్ పిరియవొణ్ణాతు**"** ఎన్ఱు తిరుక్కైయై విడాతే వర్త్తిక్కిఱానాయ్త్తు.

(శేయ్ త్తీర్త్తమాయ్ నిన్ఱ) అఱత్తూరమాయ్- అతిపావనమాయ్ నిన్ఱ. 'పావన స్సర్వలోకానాం త్వ మేవ రఘునన్దన" **(రామా.ఉత్త-82-9)** ఎన్ఱుమ్, 'పుణ్యానా మపి పుణ్యోஉసౌ" **(భార-వన-88-26)** ఎన్ఱుమ్, **"తీర్త్తన్" (తిరువాయ్-2-8-6)** ఎన్ఱుమ్ శొల్లుకిఱ పడియే నిన్ఱ. **(శెఙ్గణ్మాల్ తన్నుడైయ)**, పుణ్డరీకాక్షనాన సర్వేశ్వరనుడైయ **(వాయ్త్తీర్త్తమ్ పాయ్న్దాడవల్లాయ్)** కడలిల్ అమృతమ్ పడుమ్ కరైయిలే ఇழிయుమాపోలే. **(ముకప్పిలే)** అనుభవత్తిలేగ్రమ్బోలే సన్నివేశముమ్ ఇప్పడి ఇరుక్కవేణుమో ?.

అరు :- ఆఱాయిరప్పడి. **(పోయిత్యాది). "పుణర్"**-శేర్త్తి. **"పుణర్ మరుతమ్** శాయ్త్తీర్త్తాన్ కైత్తలత్తే యేఱి క్కుడికొణ్డు" ఎన్ఱు విశేషిత్తతుక్కు త్తాత్పర్యమ్ **(అవతారత్తిన్** ఇత్యాది). **"శేయ్ త్తీర్త్తమ్"**- పెరియ తీర్థమ్. శేయ్- దూరమ్. **"అఱ త్తూరమాయ్"** ఎన్ఱతిన్ వివరణమ్ **(అతిపావనమాయ్)** ఎన్ఱతు. **(ముకప్పు)**-చాటు. ముకమ్-అర్థమ్, మున్నే-ధ్వని.

ఆరవ పాశురం –

అవతారిక –"స్నానం చేయడం కోసం అంతటా పరిభ్రమించి తిరుగవలసిన ఆవశ్యకత లేకుండా, పరమ పావనమైన భగవంతుని అధర తీర్థంలో స్నానం చేసే భాగ్యాన్ని నీవు పొందావు"– అని ఇందులో కీర్తిస్తున్నది.

వ్యాఖ్యానమ్ – (పోయ్ త్తీర్త్త మాడాదే) వేయి యోజనాలు, 500 యోజనాలు నడచి వెళ్లి ఉప్పునీటిలోను, నీటి గుంటలలోనూ లోకంలో ఉండేవారు స్నానం చేస్తున్నారు. ఆ విధంగా ఉండగా, ఉన్నచోటనే, ఉన్న విధంగానే పరమ పావనమైన, పరమ భోగ్యమైన తీర్థంలో అవగాహించే నీ భాగ్యాన్ని ఏమని పొగడను?

(నిన్ఱ పుణర్ మరుదమ్ శాయ్ త్తీర్త్తాన్ కైత్తలత్తే) నలకూబరులు అనే గంధర్వులు నారద ముని శాపంచేత జంట మద్ది చెట్లుగా మారిపోయారు. ఏమాత్రం సందు లేకుండా చాలా దగ్గరగా ఉండే ఆ మద్ది చెట్లలో కంసునిచే పంపబడిన అసురుడు ఆవేశించి ఉన్నాడు. జంటగా ఉండే ఆ రెండు మద్ది చెట్ల మద్య నుండి సందును ఏర్పరచుకొని, తనను యశోద కట్టిన రోటిని ఈడ్చుకుంటూ బాలకృష్ణుడు దోగాడుతూ పోయాడు. దానివల్ల ఆ మద్ది చెట్లు విరిగి పడిపోగా, ఆ ధ్వనిని వినడంలోని ఆశతో వెనకకు తిరిగి చూసిన చిన్న కుర్రవాడైన ఆ శ్రీకృష్ణుని చేతిలో,

(ఏటి క్కుడి కొణ్డు) మానవుడై పుట్టిన అవతారంలోని సత్యత్వం చేత

"ఉపసంహర సర్వాత్మన్! రూపమేతత్ చతుర్భుజమ్,
జానాతు మావతారం తే కంసోఽ యం దితి జన్మజః"

(విష్ణు పురాణం –5–3–11)

(సర్వాంతర్యామీ! నీ నాలుగు బాహువులను కలిగిన ఈ రూపాన్ని నీవు ఉపసంహరించుకో. అసురుడు అయిన కంసుడు నీ అవతారాన్ని తెలియకుండా ఉండాలి) అనే ప్రమాణంలో చెప్పిన విధంగా తల్లితండ్రులు ప్రార్థించగా, పితృవాక్య పరిపాలన చేయడం కోసం శంఖ చక్రాలు అయిన మేము మరుగుపడి ఉన్నాము, అందుచేత ఈ ఆపద వచ్చింది" అని భావించి, "ఇక ఏనాడు విడువకుండా ఉంటాము" అని ఎల్లప్పుడూ భగవంతుని చేతిలో పాంచజన్యం నిలచి ఉన్నాడు– అని తాత్పర్యం.

(**శేయ్ త్తీర్త్తమాయ్ నిన్ఱ**) మాధుర్యంలో చాలా గొప్పదై, పావనత్వంలో కూడా చాలా ఉన్నతమై ఉండే– అని అర్థం. "వాయ్ తీర్ త్తమ్" అనడాన్ని విశేషణంగా గ్రహించకుండా,

"పావనః సర్వలోకానాం త్వమేవ రఘునందన! "

(రామాయణం– ఉత్తరకాండ 82– 9)

(రఘునందనా! నీవే అన్ని లోకాలను పావనం చేసేవాడవు)

" పవిత్రాణాం హి గోవిందః పవిత్రం పర ముచ్యతే,

పుణ్యానా మపి పుణ్యో ఽసౌ మంగళానాం చ మంగళమ్"

(భారతం –వనపర్వం –తీర్థయాత్ర –88– 26)

(పరిశుద్ధులలో గోవిందుడు గొప్ప పరిశుద్ధుడైనవాడుగా చెప్పబడుతున్నాడు. పుణ్యాలలో పుణ్యంగాను, మంగళాలలో మంగళంగాను ఉండేవాడితడు) అని, "తీర్ త్తన్ ఉలగళంద శేవడి" (తిరువాయ్ మొழி – 2–8 –6) (పరిశుద్ధుడు, లోకాలను కొలిచిన అందమైన, ఎర్రని పాదాన్ని కలిగిన వాడు) అని ప్రమాణాలు చెప్పేటప్పుడు, అతని అధరామృతం చాలా గొప్ప తీర్థం అనే విషయాన్ని చెప్పవలసి ఉన్నదా?

(**శెంగణ్మాల్ తన్నుడైయ**) "అతనికి సూర్యుని చేత వికసింప చేయబడిన తామర పూలవంటి రెండు నేత్రాలు ఉన్నాయి" – అని ఛాందోగ్యంలో ఘోషింపబడే పుండరీకాక్షుడైన సర్వేశ్వరుని,

(**వాయ్ త్తీర్త్తమ్ పాయ్ న్దాడ వల్లాయ్**) సముద్రంలో అమృతం లభించే ఘట్టంలో దిగేటట్లుగానే, సముద్ర వర్ణుడైన అతని పరమ పావనమైన అధరామృతంలో అవగాహించి ఆనందించగలిగినవాడా! ముఖంలో (ముందుగా) ఆధరం అనే తీరంలో నిలచి, అవగాహిస్తున్నావు కదా.

(**వలంపురియే!**) "అనుభవంలో గొప్పతనాన్ని కలిగి ఉండేటట్లు రూప సన్నివేశంలో కూడా చాలా గొప్ప దక్షిణావర్త శంఖమై ఉన్నావు కదా నీవు! "అని ప్రశంసిస్తున్నది.

★★★★★

శెజ్గమల నాణ్మలర్మేల్ తేనుకరు మన్నమ్బోల్
శెజ్గట్కరుమేని వాశుతేవనుడైయ
అజ్గైత్తల మేఏటి అన్నవశమ్ శెయ్యుమ్
శజ్గరైయా! ఉన్ శెల్వమ్ శాల అழకియతే. 7

నాళ్ = అపుడే వికసించిన, శెమ్ కమలమ్ మలర్ మేల్ = ఎఱ్ఱని తామరపూవుపై ఉంటూ, తేన్ = తేనెను, నుకరుమ్ = ఆస్వాదిస్తున్న, అన్నమ్ పోల్ = హంసవలె, శెమ్ కణ్ కరు మేని వాశుతేవనుడైయ = ఎఱ్ఱని కన్నులను, నల్లని తిరుమేనిని కల శ్రీకృష్ణుని, అమ్ కై త్తలమ్ ఏఏటి = అందమైన శ్రీహస్తంపై, అధిరోహించి, అన్నవశమ్ శెయ్యుమ్ = నిద్రిస్తున్న, శజ్గు అరైయా = శంఖాల్లో గొప్ప శంఖం అయిన ఓ పాంచజన్యమా !, ఉన్ శెల్వమ్ = నీ సంపద, శాల = చాలా, అழకియతు = గొప్పది.

వ్యా :- ఏழாమ్బాట్టు. (శెజ్గమల మిత్యాది) శెన్దామరైయిల్ అప్పోతలర్న్ద శెవ్వి మలరిన్మేలే అన్నమ్ పడిన్దు మధుపానమ్ పణ్ణుమాపోలే. "అహ మన్నమ్" (తైత్తి.-భృగు-10-6) ఎన్ఱు కొణ్డు, వాత్సల్యప్రకాశకమాన తిరుక్కణ్గళైయుమ్, తాపమడైయ ఆఱుమ్బడి కుళిర్న్ద వడివైయు ముడైయ శ్రీవసుదేవర్ తిరుమకనుడైయ అழకియ తిరుక్కైయిలే యేఏటి, ఉణవుక్కిడాక ఇడమ్ వలమ్ కొళ్ళుమ్. పరప్పుమాఱ త్తామరైపూత్తాప్పోలే దివ్యావయఙ్గళుమ్, "అక్కమలత్తిలై పోలుమ్ తిరుమేని" (తిరువాయ్-9-7-3) ఎన్గిఱపడియే అతిల్ పచ్చైయిలైపోలే తిరుమేనియుమ్, అజ్గే మధుపానార్థమాక ఇழిన్ద అన్నమ్బోలే తిరుమేనిక్కు ప్పరభాగమాన వెణ్మైయైయుడైత్తాన శ్రీపాఞ్చజన్యముమాయ్ ఇరున్దపడి.

(శజ్గరైయా) "తతో వానరరాజేన" (రామా.బాల.1-61) (ఎన్నుమాపోలే; పెరుమాళ్ మహారాజరై ముడి శూట్టువతఱ్కు మున్నే, "వానరరాజేన" ఎన్ఱానితే ఋషి. (గృధ్రరాజ్యం పరిత్యజ్య) (రామా-ఆర-68-23) విడలావ్ రాజ్యత్తైయో అవర్ విట్టతు. (పితృపైతామహం మహత్) ఇక్ష్వాకుముతలాన రాజాక్కళ్ ఆణ్డు పోన్ద రాజ్యత్తై నామ్ పాకట్టుప్పోన్దవళవు మన్ఱితే అవర్ నమక్కాక విట్ట రాజ్య మెన్గిఱార్. భగవత్ప్రత్యాసత్తియాలే సజాతీయరడఙ్గలుమ్ ఉన్ కాలిలే వన్దు తువళుమ్బడియన్ఱో ఉన్ ఐశ్వర్యమ్! (ఉన్ శెల్వమ్ శాల అழకియతే) "ఇన్దిరను మున్నోడు శెల్వత్తు క్కేలాన్" (నాచ్చి-తిరు-7-4) ఎన్నవళవన్ఱిక్కే యిరున్దతీ! ఉన్ ఐశ్వర్యమ్.

అరు :- ఏழாమ్బాట్టు. (శెజ్గమల మిత్యాది). 'అహ మన్నమ్' ఎన్న విడత్తిల్, అన్నశబ్దమ్-ధ్వన్యర్థమ్- "అహ మన్నమ్" ఎన్నతు- శ్రీపాఞ్చజన్యாழ్వానాన హంస మెన్ఱు. అవన్ తిరుక్కైయాకిఱ తామరైయిలే ఏఏటినా నెన్ఱు ఇవ్విడత్తుక్కర్థమ్. "శజ్గరైయా" ఎన్నైక్కు

తిర్యక్కుక్కళుక్కు రాజత్వ ముణ్డో ? ఎన్న; ఉణ్డెన్నుమత్తై మహారాజర్ పెరియవుడైయార్ పక్కలిలే కాట్టుకిఱార్ (పెరుమాళిత్యాది). "పిత్రుపైతామహమ్" ఎన్దతుక్కు తాత్పర్యమ్ (విడలా మిత్యాది). "మహత్" ఎన్దత్తై ప్రగ్ర అరుళిచ్చెయ్‌కిఱార్ (ఇక్ష్వాకు ముతలాన ఇత్యాది) "గృధ్రరాజేశ్వరః" ఎన్నమళవుమ్ శ్లోకత్తిల్ వివక్షై. (సజాతీయర్) తిరుప్పవళత్తై అనుభవిక్కిఱ పెణ్గళ్. "ఇన్దిరను మున్నోడు" ఎన్ద వాక్యత్తుక్కు తాత్పర్యమ్ (ఈశ్వరనళవన్నిక్కే ఎజ్గళిలుమ్ వ్యావృత్తమా యిరున్దతి) ఎన్దు.

ఏడవ పాశురం –

అవతారిక – "వాసుదేవుని శ్రీహస్తమనే తామరలో నీవు ఉండడం, తామర పువ్వులో మకరందాన్ని ఆస్వాదించే హంస ఉన్నట్లుగా అందంగా ఉన్నది సుమా!" – అని ఇందులో కీర్తిస్తున్నది.

వ్యాఖ్యానమ్ – (**శెంగమల నాణ్మలర్ మేల్ తేనుగరుమ్ అన్నమ్ పోల్**) ఆ క్షణంలోనే వికసించి అందమైన తామర పువ్వు పైన హంస కూర్చొని ఉండి, ఆ తామర పువ్వులో ఉండే మకరందాన్ని ఆస్వాదించేటట్లుగా ఉన్నది– శ్రీపాంచజన్యం భగవంతుని తామర పువ్వువంటి భగవంతుని శ్రీహస్తంలో వేంచేసి ఉండడం.

(శెంగట్కరుమేని వాశుదేవనుడైయ అంగై త్తలమేఱి)

"అహమన్న మహమన్న మహమన్నమ్,

అహ మన్నాదోహమన్నాదోహ మన్నాదః" (తైత్తిరీయం– భృగువల్లి –10–6)

(నేను పరమాత్మకు అన్నంవలె భవ్యమై ఉండేవాడను, నేను పరమాత్మకు అన్నంవలె భవ్యమై ఉండేవాడను, నేను పరమాత్మకు అన్నంవలె భవ్యమై ఉండేవాడను, నేను పరమాత్మ ఆనందం అనే అన్నాన్ని భుజించేవాడను, నేను పరమాత్మ ఆనందం అనే అన్నాన్ని భుజించేవాడను, నేను పరమాత్మ ఆనందం అనే అన్నాన్ని భుజించేవాడను) అనే విధంగా ఆకలి కలిగినవానికి అన్నంవలె, భోగ్యమైన పాంచజన్యం యొక్క స్పర్శ చేత వాత్సల్యాన్ని వ్యక్తం చేసే ఎర్రని నేత్రాలను, చూచేవారి తాపం అంతా తీర్చే విధంగా చల్లని తిరుమేని కలిగిన, శ్రీవసుదేవ కుమారుడైన అందమైన శ్రీకృష్ణుని శ్రీహస్తంలో అమరి ఉండి,

(అన్న వశమ్ శెయ్యుమ్) మంచంలో నిద్రపోయేవారు తిన్న అన్నం జీర్ణం కావడం కోసం మారి మారి కుడి ఎడమలకు దొర్లుతూ పడుకునేటట్లుగానే, పాంచజన్యం కూడా నిద్రిస్తున్నది. " శెక్కమల త్తలర్ పోలుమ్ కణ్ కై కాల్ శెంగనివాయ్ అక్కమలత్తిలైపోలుమ్ తిరుమేని అడిగళుక్కే " (భగవంతుని నేత్రాలు శ్రీహస్తాలు పాదాలు, ఎర్రని తామర పువ్వుల వలె ఉన్నాయి. ఎర్రని దొండ పండు వలె అధరం ఉన్నది. ఆ తామర పువ్వు ఆకు వర్ణంవంటి వర్ణాన్ని భగవంతుని తిరుమేని కలిగి ఉన్నది) (తిరువాయ్ మొழி– 9 –7 –3) అనే విధంగా తామరతటాకం పూర్తిగా ఆవరించేటట్లుగా పూసిన తామర పూలవలె ఉండే నేత్రాలు, శ్రీహస్తాలు, శ్రీపాదాలు, ఎర్రని దొండ పండు వంటి ఆధరం అనే దివ్యమైన అంగం ఆ పువ్వుల మధ్యలో సాక్షాత్కరిస్తున్నవి. పచ్చని ఆకువంటి తిరుమేని కూడా అక్కడ తేనెను తాగడం కోసం వచ్చి చేరిన హంసవలె ఉన్నది., తిరుమేనికి, దివ్యావయవాలకు పరభాగ శోభను కలిగించే తెల్లని వర్ణాన్ని కలిగినది అయిన పాంచ జన్యం కలసి ఉండే గొప్ప అందాన్ని గోదాదేవి అనుభవిస్తున్నది.

(శంగరైయా!) శంఖాలకు అన్నిటికీ ప్రభువైన ఓ పాంచజన్యమా!

"తతో వానరజేన వైరానుకథనం ప్రతి,

రామాయావేదితం సర్వం ప్రణయా ద్దుఃఖితేన చ"

(శ్రీరామాయణం– బాలకాండ–1–61)

(ఆ తరువాత, చాలా దుఃఖాన్ని పొందిన వానర ప్రభువు అయిన సుగ్రీవుడు వాలితో తనకు విరోధం ఏర్పడిన క్రమాన్ని తెలుపడం కోసం ప్రేమతో అన్ని విషయాలను రాముని దగ్గర చెప్పాడు) అని సుగ్రీవుడు వానరులకు ప్రభువై ఉన్నట్లే, శ్రీపాంచ జన్యం కూడా శంఖాలకు ప్రభువై ఉన్నాడు.

ఈ శ్లోకంలో శ్రీరాముడు వానర ప్రభువుగా సుగ్రీవుని చేయాలని సంకల్పించినందున అతనిని రాముడు వానర రాజ్యానికి ప్రభువుగా చేయడానికి ముందుగానే, సుగ్రీవుని వానర రాజు అని నిర్దేశించిన అర్థంలోని రసం

ఆస్వాదించదగినది. ఈ విధంగానే, వానర రాజుగా సుగ్రీవుని అభిప్రాయపడినట్లుగానే, జటాయును కూడా గ్రద్దలకు రాజుగా శ్రీరాముడు అభిప్రాయపడ్డాడు.

"గృధ్రరాజ్యం పరిత్యజ్య పిత్రుపైతామహం మహత్,
మమ హేతో రయం ప్రాణాన్ ముమోచ పతగేశ్వరః"

(రామాయణం– అరణ్యకాండ –68 –23)

(తండ్రితాతల నుండి తనకు సంక్రమించిన గొప్పదైన, గ్రద్దలకు ప్రభువుగా ఉండే అధికారాన్ని విడచిపెట్టి, ఈ గ్రద్దలకు ప్రభువైన జటాయువు నాకోసం ప్రాణాలను విడిచి పెట్టాడు) అనే శ్లోకం గమనించగలిగినది. "గృధ్రరాజ్యం పరిత్యజ్య పిత్రుపైతామహమ్ " అని, " మహతా. " అని విశేషించి పలికినందున, తామ విడచిపోయిన ఇక్ష్వాకుకులంలోని రాజ్యాం కంటే కూడా, జటాయువు తనకోసం విడచి పెట్టిన రాజ్యం చాలా గొప్పది, విడువడానికి చాలా కష్టమైనది –అని శ్రీరాముడు అభిప్రాయ పడుతున్నాడు.

(శంగరైయా!) వాల్మీకి మహర్షి సుగ్రీవుని వానర రాజు– అని జటాయువును పతగేశ్వరుడు అని శ్రీరాముని విషయంలో వారికి ఉండే స్నేహాన్ని ప్రేమను చూచి చెప్పినట్లుగానే, ఇక్కడ గోదాదేవి కూడా పాంచజన్యానికి భగవంతుని విషయంలో ఉండే స్నేహాన్ని ప్రేమను చూసి, "శంగరైయా! " అని సంబోధిస్తున్నది అన్ని శంఖాలు నిన్ను తమకు చక్రవర్తిగా అంగీకరించి, నీ కాలిలో పడి నమస్కరించేటట్టుగా కదా, నీ సంపద ఉన్నది– అని భావం.

(శంగరైయా! ఉన్ శెల్వమ్ శాల అழగియదే) "ఇందిరనుమ్ ఉన్నోడు శెల్వత్తుక్కేలానే." (ఇంద్రుడు కూడా సంపదలో నీకు సాటి రాడు) (4) అనే ప్రయోగంలో చెప్పిన అర్థం కంటే, చాలా గొప్పగా ఉన్నది, నీ సంపద –అని అంటున్నది.

★★★★★

ఉణ్బాతు శొల్లిల్ ఉలకళన్దాన్ వాయముతమ్
కణ్పడై కొళ్ళిల్ కడల్వణ్ణన్ కైత్తలత్తే
పెణ్పడైయా రున్మేల్ పెరుమ్ పూశల్ శాఱ్ఱుకిన్టార్
పణ్బల శెయ్కిన్టాయ్ పాఞ్జశన్నియమే! 8

పాఞ్జశన్నియమే = పాంచజన్యశంఖమా!, ఉణ్బాతు శొల్లిల్ = నీవు భుజించేది ఏది అంటే, ఉలకు అళన్దాన్ వాయ్ అముతమ్ = లోకాలను కొలిచినవాడైన స్వామియొక్క నోటిలో ఉండే అమృతాన్ని, కణ్ పడై శొల్లి = నీవు ఎక్కడ ఉంటూ గ్రహిస్తున్నావు అని అంటే, కడల్ వణ్ణన్ కైత్తలత్తే = సముద్రంవంటి వర్ణాన్ని కల ఆ భగవానుని శ్రీహస్తంలోనే, (ఈవిధంగా నీకు అన్నం, నిద్రకూడా అక్కడే ఉన్నందువల్ల), పెణ్ పడైయార్ = ఆడపిల్లను కలవారు అందఱు, ఉన్ మేల్ = నీవిషయంగా, పెరుమ్ పూశల్ శాఱ్ఱు కిన్టార్ = గొప్ప గొడవను చేస్తున్నారు. (మా జీవనాన్ని, ఇతడే కొల్లగొడుతున్నాడని గగ్గోలు పెడుతున్నారు). పణ్బు అల శెయ్కిన్టాయ్ = (ఈవిధంగా వీరు దుఃఖపడేటట్లు) అన్యాయం అయిన కార్యాన్ని చేస్తున్నావు (నీకిది తగినది కాదు).

అవ :- [1]ఎట్టామ్బాట్టు. అవ్వ్యూకు ఇత్తాలే -ఎన్గిఱాళ్.

వ్యా :- (ఉణ్బాతిత్యాది) నీ ఉణ్ణుమ్బడిశొల్లవో ? ఉఱఙ్గుమ్బడి శొల్లవో ? వాయతు కైయతాన ఐశ్వర్య మన్టో ఉన్నతు. శేషభూతనానారెల్లార్క్కుమ్ పొతువానతన్టిక్కే, వాగమృతత్తైయాయ్త్తు భుజిక్కిఱతు. వాయాలే ఊట్ట ఉణ్ణు, శ్రమహరమాన వడివై క్కడైక్కణిత్తుక్కొణ్డు, కైయిలేయాయ్త్తు చ్చాయ్వతు; ప్రసాదత్తై చ్చూడి క్కైప్పుడైయిలే కిడప్పారైప్పోలే.

(పెణ్పడై యిత్యాది) అవ్వాగమృతముమ్, వడివుమే జీవనమా యిరుక్కుమ్ పెణ్బిఱన్దార్ అడఙ్గలుమ్ కైయెడుత్తు క్కూప్పిడానిన్టార్కళ్కిడాయ్. తిరువాయ్ప్పాడి యిలుళ్ళారుమ్, శ్రీమధురైయిలుళ్ళారుమ్ తిరణ్డు కూప్పిడానిన్టార్కళ్ కిడాయ్. (పణ్బల శెయ్కిన్టాయ్) భగవద్విషయత్తిలే ఇఴ్ఞిన్డు నిర్మైయుడైయరాయిరుప్పార్ శెయ్వతల్ల, నీ శెయ్కిఱతు, భగవత్ప్రత్యాసత్తియుడైయారిలే "నమక్కు" ఎన్టు తని యనుభవిప్పారిల్లై కాణ్. (పాఞ్జశన్నియమే) ఇతు పిఱప్పుక్కు చ్చేరు మత్తన్రె. "వాఴాట్పట్టు నిన్టీరుళ్ళీరేల్" (తిరుప్పల్లాణ్డు-3) ఎన్టుమ్, "పోతువీర్ పోతుమినో" (తిరుప్పావై-1) ఎన్టుమితే తమప్పనార్పడియుమ్, తమ్పడియుమ్.

అరు :- ఎట్టామ్బాట్టు. (ఉణ్బాతు ఇత్యాది) (పొతువానతు)- తిరువడికళ్. "కణ్ పడై"- ఉఱక్కమ్. (పెణ్పడై) పడై- సమూహమ్. "పణ్బు" -న్యాయమ్. తాఙ్గళ్ తాన్ పరసమృద్ధిపరరో? తని యనుభవియాతే కూడి యనుభవిత్త పేరుణ్డో? ఎన్న; అరుళిచ్చెయ్కిఱార్ (వాఴాళ్ ఇత్యాది).

ఎనిమిదవ పాశురం –

అవతారిక – ఈ పాశురంలోను, అనంతర పాశురంలోను " తగని కార్యం చేస్తున్నావు "అని దోషం చెబుతున్నట్టుగా పలుకుతూ, అతని గొప్పతనాన్ని చాటింపు వేస్తున్నది.

వ్యాఖ్యానమ్ – (**ఉణ్బదు శొల్లిల్ ఉలగళందాన్ వాయ్ అముదమ్ కణ్బడై కొళ్ళిల్ కడల్వణ్ణన్ కైత్తలత్తే**) లోకంలో సంపద కలిగినవారు భుజించడం, నిద్రించడంగానే ఉంటారు. నీవు కూడా భూలోకాలను కొలిచినవాని అధరామృతం అనే గొప్ప అన్నాన్ని భుజించి, తామర కంటే కూడా మిక్కిలి సుకుమారంగా ఉండే అతని శ్రీకరతలంలోనే నిద్రిస్తున్నావు. నీవు భుజించే రీతి, నిద్రించే రీతి ఈ విధంగా చాలా గొప్పగా ఉన్నది.

(**వాయ్ అముదమ్ కణ్బడై కొళ్ళిల్ కడల్వణ్ణన్ కైత్తలత్తే**) యథేష్టంగా అనుభవించే ఐశ్వర్యం కదా నీది. భక్తులు అందరికీ సాధారణమైనది– శ్రీపాదాలను శిరోభూషణంగా ధరించడం అనే సంపద. నీ సంపద అటువంటి సాధారణమైనది కాదు కదా. దేవేరులకు మాత్రమే ఏకాంతమైన, స్వామి యొక్క అధరామృతాన్ని పానం చేయడం కదా, అది. భగవంతుడు తన అధరంతో తాగించగా, ఆ అమృతాన్ని ఆస్వాదించి, శ్రమను అంతటిని తీర్చే మేఘవర్ణుని కడగంటి చూపులతో చూచి, అతని శ్రీహస్తంలో శయనించి ఉన్నావు కదా. కోవెలలో లభించే పరమ భోగ్యమైన ప్రసాదాలను నోరారా భుజించి, పూమాలిక ప్రసాదాలను కూడా అలంకరించుకుని, శయనాగారాలలో సుఖంగా శయనించే సుఖవాసుల వలె ఉన్నావు.

(**పెణ్బడైయార్ ఉన్ మేల్ పెరుమ్ పూశల్ శాற்றுగిన్రార్**) ఆ అధరామృత రూపమే ధారకంగా కలిగిన స్త్రీలుగా పుట్టినవారు అందరూ చేతులను జోడించి, నిన్ను గూర్చి నిందావాక్యాలను పలుకుతున్నారు కదా.

(**పెణ్బడైయార్**) రేపల్లెలో ఉన్నవారు, మధురా నగరంలో ఉండేవారు అందరూ కలసి ఒక సేనగా కూడి నీపై నిందలను పలుకుతున్నారు –అని భావం.

(**పణ్బల శెయ్ కిన్రాయ్**) అన్యాయమైన కార్యాన్ని చేస్తున్నావు. భగవద్విషయంలో అభినివేశాన్ని పొంది, భాగవత సమృద్ధిని కోరే సౌలభ్యాన్ని

కలిగిన పరమభాగవతులు చేసే కార్యం కానే కాదు– నీవు చేస్తున్న పని. భగవంతుని దగ్గర సన్నిహితంగా ఉండేవారు ఎవరైనా మనకు అని ప్రత్యేకంగా అనుభవించకుండా, మిగిలిన భాగవతుతులతో అందరితో కలసి కదా భగవంతుని అనుభవిస్తారు.

(పాంజశన్నియమే!) అసురుని కడుపులో పుట్టిన నీ జన్మకే తగినదిగా ఉన్నది, నీవు చేసే పని. "వాழாట్పట్టు నిన్వీరుళ్ళీరేల్" (తిరుప్పల్లాండు–3) (ఉజ్జీవించాలనే కోరిక కలిగినవారై మీరు ఉన్నట్లయితే) అని తండ్రిగారైన పెరియాళ్వార్లు, " పోదువీర్ పోదుమినో" (తిరుప్పావై–1) (ఈ ధర్మాస వ్రతాన్ని చేయాలనే కోరిక కలిగినవారు రండి) ॥ అని తాను భాగవతులతో కలసి అనుభవించేవారు కనుక, అటువంటి గొప్పతనానం నీకు లేదు–అని పాంచజన్యాన్ని ఉద్దేశించి కొరత పలుకుతున్నారు.

★★★★★

పతినాఱాయిరవర్ తేవిమార్ పార్త్తిరుప్ప
మతు వాయిల్ కొణ్డాఱ్పోల్ మాతవన్ తన్ వాయముతమ్
పొతువాక ఉణ్బతనై ప్పుక్కు నీ యుణ్డక్కాల్
శితైయారో ? వున్నోడు శెల్వ ప్పెరుమ్ శఙ్గే ! 9

పెరు శెల్వమ్ శఙ్గే = గొప్ప సంపదను కల ఓ శంఖమా !, పది నాఱామ్ ఆయిరవర్ తేవిమార్ = పదహారువేల మంది భార్యలు, పార్త్తు ఇరుప్ప = (శ్రీకృష్ణుని అధరామృతాన్ని మేముపానం చేయాలని ఆశపడి) ఎదురు చూస్తూ ఉండగా, పొతు ఆక ఉణ్బతు మాతవన్ తన్ వాయ్ అముతత్తై = భగత్సంబంధులందఱు సాధారణంగా భుజించదగిన ఆ భగవానుని అధరామృతాన్ని, నీ పుక్కు = నీవు ఒక్కడవే ఆక్రమించి, మతు వాయిల్ కొణ్డాఱ్పోల్ ఉణ్డక్కాల్ = తేనెను భుజించినట్లుగా భుజిస్తే, ఉన్నోడు శితైయారో= మిగిలిన వారు నీతో విభేదించరా?

వ్యా :- ఒన్బతామ్పాట్టు. (పతినాఱాయిరవరిత్యాది) ఎత్తనైపేరై వాయ్క్కావలిట్టాల్ తాన్ ఉనక్కు వయిఱు వళర్క్కలావతు. పతినాఱామాయిరమ్బేర్ ఇతు అనుభవిప్పతాక అవసరమ్ పార్త్తిరుక్క, నీ యొరువనుమే మేల్విழுన్దు భుజిత్తాల్. సర్వసాధారణమాన అమృతత్తై నీ యొరువనుమే భుజిత్తాల్. (శితైయారో వున్నోడు) "ఇవన్ నమ్ గోష్ఠిక్కు ప్పుఱమ్బు" ఎన్ఱాల్, నీ మణ్ణై మణలై మొక్కుమిత్తనైయితే. "కూழாళ్ పట్టు నిన్ఱీర్కళై ఎజ్గళ్ కుழுవినిల్ పుకుతలొట్టోమ్" (తిరుప్పల్లాణ్డు-3) ఎన్ఱాల్ నీ శెయ్వతెన్? "శాతు కోట్టియుళ్ కొళ్ళప్పడువార్" (పెరియ.తిరు-3-6-11) ఎన్నుమవర్కళితే. (శెల్వ ప్పెరుమ్

శఙ్గే!) ఉన ఐశ్వర్యచ్చెరుక్కాలె విళైవతటియాతొழிవతు ! అవనైశ్వర్యత్తుక్కుమడియాన ఎజ్గళైశ్వర్యత్తుక్కుమ్ మేలా యిరున్దతీ ! ఉన్నిలై.

అరు :- ఒన్బతామ్పాట్టు. (పతినాఱామిత్యాది) "పెరుమ్ శెల్వత్తైయుడైయ శఙ్గే" ఎన్రు అన్వయవివక్షయా తాత్పర్యమ్ (అవనైశ్వర్యత్తుక్కు మిత్యాది). (అవన్)- ఈశ్వరన్. పిరాట్టిమారాకైయాలే అవనైశ్వర్యత్తుక్కడి.

తొమ్మిదవ పాశురం –

అవతారిక – "దివ్యదేవేరులు అందరికి చెందిన భగవంతుని అధరామృతాన్ని నీవు ఒక్కడవే అనుభవించడం తగదు సుమా" –అని అంటున్నది.

వ్యాఖ్యానమ్ – (**పదినాఱా మాయిరవర్ దేవిమార్ పార్త్తు ఇరుప్ప**) 16 వేల మంది దేవేరులు ఉపవాసంతో ఉండగా నీవు కడుపు నింపుకోవడం అనేది,

(పదినాఱా మాయిరవర్ దేవిమార్ పార్త్తు ఇరుప్ప మదు వాయిల్ కొణ్డాఱ్పోల్ మాదవన్ తన్ వాయ్ అముదమ్ పొదువాగ ఉణ్బదనై పుక్కు నీ ఉణ్డక్కాల్)

"తాః కన్యాః నరకేణాసన్ సర్వతో యా స్సమాహృతాః,
ఏకస్మిన్నేవ గోవిందః కాలే తాసాం మహామునే!,
జగ్రాహ విధివత్ పాణీన్ పృథక్ గేహేషు ధర్మతః,
షోడశస్త్రీసహస్రాణి శతమేకం తతోధికమ్"

(విష్ణు పురాణం –5– 31 –17, 18)

(మునీశ్వరా! నరకాసురుడు బంధించి ఉంచిన 16 వేల నూరు మంది కన్యలను ఒకే సమయంలో ప్రత్యేకంగా వారి వారి గృహాలలో 16 వేల నూరు రూపాలను పరిగ్రహించి శ్రీకృష్ణుడు వివాహం చేసుకున్నాడు) అనే విధంగా 16 వేల మంది దివ్యదేవేరులు శ్రీకృష్ణుని అధరామృతాన్ని అనుభవించడం కోసం సమయం వేచి ఉండేటప్పుడు, నీవు ఒక్కడవే అందరికీ సాధారణమైన ఆధరామృతాన్ని ఎల్లప్పుడూ తేనెను తాగే తుమ్మెద వలె ఏకభోగంగాను, బలాత్కారంగాను అనుభవించినట్లయితే,

(**శిదైయారో ఉన్నోడు**) అంతమంది దివ్య దేవేరులు కలసి "ఇతడు మన గోష్ఠికి బయటివాడు, మనకు చెందినవాడు కాడు" అని నిన్ను బహిష్కరించినట్లయితే, నీవు అధరామృతాన్ని ఆస్వాదించే సంపదను కోల్పోయి,

మట్టిని, ఇసుకను మింగవలసిన స్థితి పొందుతావు సుమా. మా తండ్రిగారి వలె "కూழாట్పట్టు నిన్జీర్ కళై ఎంగళ్ కుழுవినిల్ పుకుదలొట్టోమ్" (తిరుప్పల్లాండు –3) అని అంటూ దివ్యదేవేరులు నిన్ను బయటకు గెంటివేస్తే నీవు ఏమి చేస్తావు? "శాదుకోట్టియుళ్ కొళ్ళప్పడువారే" (పెరియాழ் వార్ తిరుమొழி–3–6–11) (సాధువుల గోష్ఠిలో చేర్చుకొనబడతారు) అని భాగవతుల అనుమతి పొందే మా స్వామిని అనుభవించేవారు కదా, వీరు.

(శెల్వ ప్పెరుమ్ శంగే!) నీ ఐశ్వర్య గర్వంతో ఏర్పడే ఫలాన్ని గ్రహించకుండా కార్యం చేస్తున్నావు. అతని సంపదకు మూలకారణమైన మా సంపద కంటే కూడా గొప్పదై ఉన్నది కదా, నీ సంపద.

★★★★★

పాఞ్జశన్నియత్తై ప్పఱ్పనాపనోడుమ్
వాయ్న్ద పెరుమ్ శు*ఱ్ఱ* మాక్కియ వాణ్ పుతువై
ఏయ్న్ద పుక*ழ్* పట్టర్‌పిరాన్ కోతై తమి*ழ్* ఈరైన్దుమ్
ఆయ్న్దేత్తవల్లా రవరు మణుక్కరే. 10

ఏ*ழாమ్* తిరుమొ*ழி* ము*ఱ్ఱిఱ్ఱు*

పాఞ్జశన్నియత్తై = పాంచజన్యశంఖాన్ని, పఱ్ప నాపనోడుమ్ = భగవానునితో, వాయ్న్ద పెరు శు*ఱ్ఱమ్* అక్కియ = ప్రాప్తం అయిన గొప్ప సంబంధాన్ని కల్గినదిగా పల్కిన, వణ్ పుతువై = అందమైన శ్రీవిల్లిపుత్తూర్‌లో అవతరించిన, ఏయ్న్ద పుక*ழ్* = పూర్ణమైన కీర్తిని కల్గిన, పట్టర్ పిరాన్ కోతై = పెరియా*ழ్వా*ర్ల కుమార్తె అయిన ఆణ్డాళ్ అనుగ్రహించిన, తమి*ழ్* ఈర్ ఐన్దుమ్ = ఈ ద్రావిడ పాశురాలు పదింటిని. ఆయ్న్దు= అనుసంధించి, ఏత్తవల్లార్ = (దీనిని పురస్కరించుకొని భగవానుని) స్తుతించగల్గినవారు, అణుక్కర్ = పాంచజన్యంవలె అంతరంగసేవకులై విలసిల్లుతారు.

వ్యా :- పత్తామ్బాట్టు. (పాఞ్జశన్నియ మిత్యాది) శ్రీపాఞ్చజన్యత్తై [1]కేట్టాళ్. తన్నోడుణ్డాన ఉఱవఱుత్తు అవనోడే శేర్‌త్తువిడుకిఱాళ్. (పఱ్పనాపనోడుమ్) అనన్యగతికళాన ఎఙ్గళ్ జీవనత్తై క్కైక్కొణ్డాయాకిల్, మ*ఱ్ఱు*మ్ ఇత్తుఱైయిల్ ఇ*ழி*న్దవర్‌కళుడైయ జీవనత్తైయుమ్ నీయే కొళ్. (ఏయ్న్ద పుక*ழ్*) "శ్రీపాఞ్చజన్యత్తోడే శీఱు పాటెన్దాళ్' ఎన్దాల్ తకాతో? పెరియా*ழ்వా*ర్ పెణ్పిళ్ళైయన్రో పెఱుమ్"- ఎన్నుమ్

పుకழ்ராయ్త్తు; అనుసన్దిత్తు క్కొణ్డు శొల్లవల్లార్. (అవరు మణుక్కరే) అవర్కళుమ్ శ్రీపాఞ్చజన్యత్తోడే శీఱుపాటెన్న ఉరియరావర్. నాచ్చియారైప్పోలే అవరుమ్ అణ్ణియరావర్.

ఏழ்ராమ్ తిరుమొழி వ్యాఖ్యానమ్ ముర్ఱిర్ఱు

అరు :- పత్తామ్బాట్టు. (పాఞ్చశన్నియత్తై ఇత్యాది) [1](కేట్టాళ్) "అవన్ శొల్లామైయాలే తన్నోడుణ్డాన ఉఱవఱుత్తు" ఎన్ఱు కూట్టువతు. "పఱ్పనాపన్" ఎన్గైయాలే- వడివழகై చ్చొల్లి, అత్తై అనుభవిప్పారు ముణ్డాకైయాలే (మఱ్ఱుమ్ ఇత్తుఱైయిల్) ఎన్గిఱతు. "వాయ్న్ద"- కిట్టిన., "శుఱ్ఱమ్" -ఉఱవు. "వాయ్న్ద పెరుమ్ శుఱ్ఱమ్" -కిట్టిన పేరుఱవు. "ఏయ్న్ద" -పొరున్దిన. "ఆయ్న్దు"- ఆరాయ్న్దు. ఆయ్కై- శోధిక్కైయాయ్, మనస్సాలే ఆరాయ్కై- అనుసన్దిత్తు ఎన్ఱపడి. "అణుక్కర్" - అణ్ణియర్

అరుమ్బదమ్ ముర్ఱిర్ఱు

పదవ పాశురం –

అవతారిక – పాంచజన్యాళ్వాన్ ఈ విధంగా ఈమె అడిగిన ప్రశ్నలకు ఏ విధమైన సమాధానం ఇవ్వనందున, దశక ప్రయోజనాన్ని పలికే ఈ చివరి పాశురంలో, పాంచ జన్యానికి తనతో కల సంబంధాన్ని దృఢంగా ప్రస్తావించి పలికే ఈ పది పాశురాలను నేర్చినవారికి ఈ విధంగా పాంచజన్య శంఖంతో తమకు ఉండే సంబంధాన్ని గట్టిగా ప్రస్తావించి పలికేటట్లు భగవంతునకు అంతరంగులు కాగలరు– అని ఫలాన్ని చెప్పి. గోదాదేవి దశకాన్ని ముగిస్తున్నది.

వ్యాఖ్యానమ్ – (పాంజశన్నియత్తై ప్పఱ్పనాబనోడుమ్ వాయ్ న్ద పెరుమ్ శుற்றమ్ ఆక్కియ కోదై) పాంచజన్యాన్ని పద్మనాభునితో ఏర్పడిన గొప్ప సంబంధాన్ని కలిగినవానినిగా చేసిన గోదాదేవి– అని అన్నందువల్ల ఈ దశకంలో గోదాదేవి శ్రీపాంచజన్యాన్ని అడిగిన ప్రశ్నలకు అన్నిటికీ అది బదులు చెప్పనందున, తనతో అతనికి ఉండే సంబంధాన్ని తెంచుకొని, అతనిని భగవంతునితోనే సంబంధాన్ని కలిగినవానినిగా చేస్తున్నది –అనే అంతరార్థం తోస్తున్నది.

(పఱ్పనాబనోడుమ్) పద్మాన్ని కలిగిన నాభిని కలవాడు – అని అన్నందు వల్ల, భగవంతుని రూపసౌందర్యం చెప్పబడింది. "వేరు ఆశ్రయం ఏమీ లేనివారమైన మా ఆహారం అయిన భగవంతుని అధరామృతాన్ని నీవే ఏకభోగంగా అనుభవించడం వలె, అందరూ అనుభవించే ఈ రూపసౌందర్యాన్ని కూడా వారికి లేకుండా నీవే అనుభవించి, ఉజ్జీవించి పో " అని నిష్ఠురంగా అంటున్నది.

(ఒణ్పుదువై ఏయ్ న్ద పుగఴ్ ప్పట్టర్ పిరాన్ కోదై) కాంతిని నిండుగా కలిగిన శ్రీవిల్లి పుత్తూరులో అవతరించినది, నిండైన కీర్తిని కలిగినది అయిన పెరియాళ్వార్లకు ప్రియపుత్రిక అయిన గోదాదేవి –అని అర్థం. " భగవంతునకు చాలా అంతరంగుడు అయిన పాంచజన్యాన్ని కూడా గోదాదేవి కోపించవచ్చునా? అని కొందరు అడిగితే, పెరియాళ్వార్లు పొంది, పెంచిన ప్రియ పుత్రిక కనుక శ్రీ పాంచజన్యాన్ని కూడా కోపించడానికి ఈమెకు అర్హత ఉన్నది. కోపించడం కూడా తగినది– అని లోకంలో అంతటా కీర్తిని పొందినది– అని భావం. "ఒణ్పుదువై", "ఏయ్ న్ద పుగఴ్" అనే ప్రయోగాలను భట్టనాథుల గొప్పతనాన్ని చెబుతున్నట్లుగా కూడా గ్రహించవచ్చు. అప్పుడు, "ఏయ్ న్ద పుగఴ్" అంటే, పాండ్యరాజు కీర్తించేటట్లుగా పాండ్య రాజు సభలో పరతత్వ నిర్ణయాన్ని చేసి, పరమ పురుషునే నేరుగా వచ్చేటట్లుగా చేసి, ఆ స్వామికి మంగళాశాసనం చేసిన కీర్తి– అని అర్థం.

(కోదై తమిఴ్ ఈరైందుమ్ ఆయ్ న్దు ఏత్త వల్లార్) గోదాదేవి పాడిన ఈ దశకాన్ని అర్థానుసంధానంతో చెప్పగలిగినవారు,

(అవరుమ్ అణుక్కరే) వారు కూడా గోదాదేవి అనే నా వలె శ్రీపాంచజన్యాన్ని కూడా కోపించేటట్లుగా భగవంతునితో చాలా దగ్గర సంబంధాన్ని కలిగినవారు కాగలరు.

ఏడవ దశక వ్యాఖ్యానం అనువాదం పూర్తి అయినది.

ఎట్టామ్ తిరుమొழி - విణ్ణీల మేలాప్పు

అవ :- శ్రీపాఞ్చజన్యత్తై వార్తై కేట్టాళ్. ఇవనై వార్తై కేట్టవాఱే భావనాప్రకర్షత్తాలే అవనళవుమ్ శెల్లుమిఱే. నిత్యతదాశ్రయత్వ- తచ్చేషత్వఙ్గళ్ ఉణ్డాకైయాలే, ధర్మియై యొழிయ ధర్మమాత్రత్తుక్కు ప్పిరిత్తు స్థిత్యుపలమ్భాదికళిల్లై. ఇవనై వార్తై కేట్టాళ్, మేఘఙ్గళానవై వారా ముழఙ్గిற్రు. "కార్క్కోడు పఱ్ఱియాన్ కై" (ముదల్‌తిరు-27) ఎన్ఱు ఇఙ్గనేయుమ్ ఒరు శేర్త్తియుణ్డిఱే. కార్ కాలత్తిల్ వరవై క్కుఱిత్తు ప్పోనాన్; అక్కాలమ్ వన్దవాఱే అవన్ వడివుక్కు ప్పోలియాన మేఘఙ్గళ్ వారాత్తోన్ఱిన; అవన్ఱానుమ్ కూడ వన్దానాక క్కొణ్డు భ్రమిత్తాళ్. అవైయేయాయ్, అవన్ఱన్ఱు క్కణ్డిలళ్. అవఱ్ఱై ప్పార్త్తు వార్తై కేట్టు, అవై ఒరు మఱు మాఱ్ఱమ్ శొల్ల క్కాణామైయాలే నోవు పట్టు, మీళవుమ్, "ఏకదేశవాసిత్వత్తాలే ఉఙ్గళుక్కుమ్ అవనుక్కుమ్ ఒరు శేర్త్తియుణ్డిఱే; ఆనపిన్బు, ఎన్దశైయై అఙ్గే శెన్ఱు అఱివిక్కవేణుమ్" ఎన్ఱు అవఱ్ఱై తూతాక విడుకిఱాళ్.

రామావతారత్తిల్ ఐన్ద్రవ్యాకరణపణ్డితనై త్తూతాక విట్టాప్పోలే, అర్చావతారత్తిలే, "ఇవై వార్తై శొల్లమాట్టా' ఎన్ఱఱియ మాట్టాతే కలఙ్గి, ఇవఱ్ఱై త్తూతాక విడుకిఱాళ్. అర్చావతారత్తిల్ కాట్చిక్కు మేల్పడ వార్తై శొల్లుతల్, పరిమాఱుతల్ శెయ్‌కై యిల్లై. "అవతారత్తిలే ఇతుళ్ళతు" ఎన్నుమ్ తెళివు మిల్లై. ఇని, కామమావతుతాన్- భక్తి. అతావతు -అన్వయత్తిల్ ధరిక్కైయుమ్, వ్యతిరేకత్తిల్ ధరియామైయుమిఱే, ఇవై యిరణ్డు ముళ్ళతు పిరాట్టిమార్క్కాకైయాలే, ఆழ்వార్కళుమ్ పిరాట్టిమార్ పాశురత్తాలే తఙ్గళాశైయై ప్పేశక్కడవరాయిరుప్పర్కళ్. అతు ఇరుక్కుమపడియాయ్‌త్తు.

అవతారికైముఱ్ఱిఱ్ఱు

అరు: - విణ్ణీలమేలాప్పు ప్రవేశమ్. ఇవనై క్కేట్టవళ్ అవనళవుమ్ శెల్లువానెన్? ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (శ్రీపాఞ్చజన్యేత్యాది). అవనళవుమ్ శెల్లుకైక్కు హేతు వేతు? ఎన్న; అరుళిచ్చెయ్‌కిఱార్ (నిత్యతాదాశ్రయేత్యాది). (శేషత్వమ్) శరీరవచ్ఛేషత్వమ్. (ఉపలమ్భమ్) తోన్ఱుకై. ఇన్నముమ్ అవనళవుమ్ శెల్లుకైక్కు హేత్వన్తర మరుళిచ్చెయ్‌కిఱార్ (ఇవనై వార్తై ఇత్యాది). కీழ்ఱ్ఱిరుమొழிయిలే ఆశ్వాసహేతువాక శ్రీపాఞ్చజన్యత్తై వార్తై కేట్టాళాకిల్, ఇప్పడియే ధరిత్తిరాతే, 'పెణ్ణిర్మై యీడழிక్కుమితు తమక్కోర్ పెరుమైయే" ఎన్ఱు- తిరియవుమ్ నోవుపడువానెన్ ? ఎన్న, అరుళిచ్చెయ్‌కిఱార్ (మేఘఙ్గళానవై ఇత్యాది). 'కార్క్కోడు- కారిన్ స్వభావత్తైయుడైత్తాన శఙ్ఖ మెన్ఱపడి. మేఘఙ్గళ్ వన్దు తోన్ఱుకైయాలే అవన్ వడివుక్కు స్మారకమాయ్, అవనళవుమ్ శెన్ఱతు. "తిరుమాలుమ్ పోన్దానే" ఎన్ఱతై

యుట్కొణ్డరుళిచ్చెయ్‌కిఱార్ (కార్ కాలత్తిలిత్యాది). "తిరుమాలుమ్ పోన్దానే" ఎన్ఱు కేట్కైక్కు ప్రసక్తి- వర్షాకాలత్తిల్ వరువానెన్ఱతుమ్, మేఘసామ్యముమ్.

అచేతనత్తై త్తూతు విట్టాల్ శొల్లుమో ? ఎన్న; అరుళిచ్చెయ్‌కిఱార్ (రామవతారత్తిలిత్యాది). తూడు విడ వేణ్డినవిషయన్దాన్ రామావతారమ్బోలే కార్యమ్ శెయ్యు మెన్ఱు విడుకిఱాళో ? ఎన్న; అరుళిచ్చెయ్‌కిఱార్ (అర్చావతారేత్యాది). (తెళివు మిల్లై). ఎన్ఱతు- చ శబ్దత్తై ప్పఱ్ఱ. ఇవై అచేతనమాకైయాలే వార్త్తై శొల్ల మాట్టా ఎన్గిఱ తెళివు మిల్లై- ఎన్ఱు సముచ్చయిక్కిఱతు. లోకత్తార్ కామమ్బోలేయో? ఇఙ్గు మెన్న; స్వాపదేశ మరుళిచ్చెయ్‌కిఱార్ (ఇని క్కామ మిత్యాది). (అతిరుక్కిఱపడి). అతు ఇవళుక్కు స్వభావమా యిరుక్కిఱపడి.

అరుమ్బదమ్ ముఱ్ఱిఱ్ఱు

ఎట్టామ్ తిరుమొழி - విణ్ణీల మేలాప్పా

ఈ దశకంలో గోదాదేవి శ్రీవేంకటేశ్వరుని విషయంలో తనకు కల ప్రేమను వ్యక్తం చేస్తూ, మేఘాలను ఆ స్వామి దగ్గరకు దూతలుగా పంపుతున్నది. ముందు దశకంలో శ్రీపాంచజన్యంతో మాటలను పలికిన ఈమె ఇప్పుడు శ్రీవేంకటేశ్వరుని వద్దకు దూతలను పంపడం ఎందుకు? అని అంటే, శ్రీ పాంచజన్యంతో మాటలాడగానే, భావనా ప్రకర్ష వల్ల భగవంతుని వరకు గోదాదేవి యొక్క భావవృత్తి వెడుతుంది కదా. అంతేకాక, పాంచజన్యం భగవంతుని ఆశ్రయించి, అతనికి శేషభూతుడై ఉన్నందున, అతనికి ధర్మం వలె ప్రకారమై ఉండేవాడతడు. ధర్మియై, అంటే, ప్రకారియై ఉండే భగవంతుని విడచి, ధర్మమై, అంటే, ప్రకారం మాత్రమై ఉండే పాంచ జన్యానికి స్థితి, రూపం మొదలైనవి లేవు కదా. గడచిన దశకంలో శ్రీపాంచ జన్యాన్ని ఉద్దేశించి కొన్ని ప్రశ్నలను గోదాదేవి అడిగింది. కానీ, అతడు బదులు పలుకలేదు. ఇంతలో, వర్షాకాలం వచ్చి నందున, మేఘాలు ఆకాశంలో కనిపించి గర్జించాయి. భగవంతుడు కూడా తాను ఆమెను విడచి వెళ్ళేటప్పుడు, వర్షాకాలంలో తిరిగి వస్తానని చెప్పి వెళ్ళాడు. ఆ వర్షాకాలం వచ్చిన తరువాత కూడా అతడు రాలేదు. అతని వలె నల్లని వర్ణాన్ని కల మేఘాలే వచ్చాయి. అతడు కూడా వచ్చాడేమో? అని ఆమె భ్రమించింది. అయితే, మేఘాలను చూచిందే తప్ప, భగవంతుడు కనిపించలేదు. పాంచజన్యం బదులు చెప్పకపోయినా, "కార్ క్కోడు పఱ్ఱియాన్ కై" (ముదల్ తిరువందాది– 27) అని పొయ్ గై ఆళ్వార్లు మేఘానికి, పాంచజన్యానికి స్వభావంలో సామ్యాన్ని చెప్పినందున, మేఘ గర్జనను విని కొంచెం తృప్తి పొందింది. మేఘాలను చూసి, "భగవానుని గూర్చిన

విషయాలను అడిగింది. అవి కూడా ఏ బదులు చెప్పలేదు. అందుచేత గోదాదేవి చాలా బాధపడి, మళ్లీ "అతడు వేంచేసి ఉండే వేంకటాచలంలో మీరు కూడా నివసిస్తున్నందున, మకు అతనితో ఒక సంబంధం ఉన్నది. అందుచేత నా స్థితిని మీరే అతని దగ్గరకు దూతలుగా వెళ్లి తెలియజేయాలి" అని మేఘాలను దూతలుగా పంపుతున్నది.

శ్రీరామాయణంలో ఐంద్రవ్యాకరణాన్ని తెలిసిన, చాలా గొప్ప జ్ఞానాన్ని కలిగిన హనుమంతుని రాముని దగ్గరకు దూతగా పంపిన సీతవలె, అర్చావతారంలో ఈ మేఘాలను గోదాదేవి దూతలుగా పంపుతున్నది. " కామార్తా హి ప్రకృతికృపణాః చేతనాచేతనేషు" (కామం వల్ల ఆర్తిని పొందినవారు సహజంగానే వీరు చైతన్యాన్ని కలవారు ఇవి చైతన్యాన్ని లేనివి– అనే వివేకాన్ని కోల్పోతారు గదా) (మేఘ దూతం–1–5) అనే విధంగా కామం వల్ల ఆర్తిని పొందినవారు" ఇది చేతనమా? లేక అచేతనమా? అనే విషయాన్ని గమనించకుండా, కలత చెంది, మేఘం మొదలైన అచేతన వస్తువులను కూడా దూతలుగా పంపిస్తారు కదా! ఆ విధంగానే గోదాదేవి కూడా "ఈ మేఘాలు మాటలాడ లేవు" అని తెలియలేక, కలతను చెంది, శ్రీవేంకటేశ్వరుని వద్దకు వాటిని దూతలుగా పంపుతున్నది. అర్చావతారంలో దర్శనాన్ని అనుగ్రహించడం తప్ప, మాటలాడడం, తాకడం, కలసి వ్యవహరించడం అనే ఇవి ఉండవు. విభవావతారాలలోనే ఇవి ఉంటాయి– అని కూడా గోదాదేవికి స్ఫురించడం లేదు. ఈ గోదాదేవి లోకంలో ఉండేవారివలె కామాన్ని ప్రదర్శించడం తక్కువదనం కదా? అని అంటే, ఇక్కడ కామం అనబడేది పరమ పురుషుని విషయంలోని భక్తియే. లోకంలో కనిపించే ప్రాకృత కామం కానే కాదు. భక్తిని కలవారకూడా ప్రాకృత కాముకులవలె తాము తమ నాయకుడైన భగవంతునితో కూడితే ప్రాణాలను నిలుపుకోవడం, దూరమైతే ధరించలేకపోవడం అనే స్థితి ఉన్నందున, భక్తి అనేది శృంగార ప్రక్రియలో ఇక్కడ వ్యక్తం చేయబడుతున్నది. భగవంతుని కలిస్తే ప్రాణాలను ధరించడం, దూరమైతే ధరించలేకపోవడం గోదాదేవి వంటి దివ్యపత్నులకు సహజంగా ఉన్నది. అందువల్లనే ఆళ్వార్లు కూడా నాయకీ భావాన్ని పొంది, స్త్రీ వచనాలతో తమ భక్తిని వ్యక్తం చేస్తారు. మగవారిగా పుట్టినవారికి అది కృతకం, క్లేశకరం. కాని, సహజంగానే స్త్రీ అయిన ఈమెకు స్త్రీభావన సహజ సిద్ధమై, సులభమై ప్రకాశిస్తున్నది.

అవతారిక అనువాదం సంపూర్ణం

★★★★★

విణ్ణీలమేలాప్పు విరిత్తాల్పోల్ మేకజ్గాళ్
తెణ్ణీర్ పాయ్ వేజ్గడత్తెన్ తిరుమాలుమ్ పోన్దానే
కణ్ణీర్కళ్ ములైక్కువట్టిల్ తుళి శోర చ్చోర్వేనై
ప్పెణ్ణీర్మై యీడళిక్కు మితు తమక్కోర్ పెరుమైయే 1

విణ్ = ఆకాశంలో అంతటా, నీలమ్ మేలాప్పు విరిత్తాల్పోల్ = నల్లని వర్ణంలోని మేలు కట్టును పఱచినట్లుగా ఉండే, మేకజ్గాళ్ = మేఘాలలారా !, తెళ్ నీర్ పాయ్ = స్వచ్ఛమైన తీర్థంప్రవహించే చోటు అయిన, వేజ్గడత్తు = శ్రీవేంకటాద్రిలో వేంచేసి ఉండే, ఎన్ తిరుమాలుమ్ = శ్రియఃపతి అయిన నా స్వామి, పోన్దానే = మీతో పాటువచ్చాడా?, ములై కువట్టిల్ = స్తనాగ్రాలలో, కణ్ నీర్ కళ్ తుళి శోర = కన్నీళ్ళు ప్రవహించగా, శోర్వేనై = దుఃఖపడే నాయొక్క, పెణ్ నీర్మై ఈడు అళిక్కు మితు = స్త్రీత్వాన్ని రూపుమాపే ఇది, తమక్కు= వారికి (స్వామికి), ఓర్ పెరుమైయే = ఒక గొప్పతనమా ! (చెప్పండి).

వ్యా :- ముతల్పాట్టు. (విణ్ణీల మేలాప్పు విరిత్తాల్పోల్) ఆకాశావకాశ మడజ్గలుమ్ వెళి యడైయుమ్బడి నీలమా యిరుప్పతొరు మేల్కట్టి కట్టినాల్పోలే యాయ్త్తు ఇరుక్కిఱతు. మేఘుజ్గళ్ వన్దు పరమ్బినపోతు, నాయకనుమ్ తానుమాక వెళియోలక్క మిరుక్కైక్కు వెళియిలే ఒరు ఈఱ్ఱాఱ్ఱి కట్టిఱ్ఱాక నినైత్తిరుక్కిఱాళ్. ఉభయ విభూతియుమ్ ఇరువర్క్కుమ్ శేషమాయటేయిరుప్పతు. జగత్సృష్టిక్కు ప్రయోజనమ్ ఇతు వెన్టిరున్దాళాయ్త్తు.

(మేకజ్గాళ్) తిరువడి ఒరువనుక్కుమే వార్తై శొన్నాప్పోల్ శొల్లవేణు మెన్నుమ్ నిర్బన్ధమిల్లైయే ఇవళుక్కు. “సేయ మాసాదితా మయా” (రామా.సుంద-30-3) ఎన్టు-కుఱైప్పట్టిరుక్కుమవైయుమన్టే ఇవై. (మయా) “ఎల్లారుమ్ కాణ వేణు మెన్టు తేడుకిఱ విషయమ్ నానొరువనుమే కాణ్బతే” ఎన్టానిటే; “యాం కపీనాం సహస్రాణి” (రామా.సుంద-30-3) యిటే. రాజాక్కళ్ వరు మిడత్తు జలక్రీడైక్కు ప్పరికరమాన “మేకర్” ఎన్గిఱ జాతి, మున్నే వరక్కడవతా యిరుక్కుమిటే. “అవనోడే జలక్రీడై పణ్ణి అవన్ ననైక్క ననైన్ద పుడమ్బోడే వన్దన” ఎన్టిరున్దాళ్.

(తెణ్ణీర్ పాయ్ వేజ్గడత్తు) తెళిన్ద అరువికళ్ ఒళుక్కుఱాతే పాయ్కిఱ తిరుమలైయిలే. అవన్ నిఱ్కిఱ దేశత్తిలుళ్ళవై ఎల్లామ్ తెళిన్దిరుక్కుమిటే. “ఉపతప్తోదకా నద్యః పల్వలాని సరాంసి చ” (రామా. అయో-59-5) ఎన్టిటే ఇవ్విడమ్ కిడక్కిఱతు. (ఎన్ తిరుమాలుమ్ పోన్దానే) “అగ్రతస్తే గమిష్యామి” (రామా.అయో-27-6) ఎన్టు అవళ్ మున్ నడక్క

క్కాణుమ్ వన్దతు. "ఎన్ తిరుమాల్" ఎన్ను- తన్నోడే శేర్త్తు చ్చొల్లుకిఱాళితే. "పోన్దానే" ఎన్రాల్, "ఒమ్ పోన్దాన్" ఎన్నవల్లార్క్కిఱే వాయుళ్ళతు. అవై పేశాతే యిరున్దన; "అచేతనమాకైయాలే వార్తై శొల్లమాట్టా"ఎన్ను అఱియమాట్టాతే, "అవన్ వారామైయాలేయిఱే ఇవై పేశాతిరుక్కిఱన" ఎన్ను వేఱు శిలర్ శొల్లవేణ్డాతే తానే శొల్లుకిఱాళ్. (కి మర్థమ్ తవ నేత్రాభ్యామ్) (రామా.సుంద-33-4) (కిమర్థమ్) అర్కుడి వేర్ పఱియ త్తాన్ ఇక్కణ్గళ్ శోకాశ్రు ప్రవహిక్కిఱతు, అన్రిక్కే, పిరాట్టియై క్కణ్ణ పిన్బు ఇఙ్గు ప్పడైయన్ఱు, అరై చ్చేతనరాకక్కొణ్డుతాన్ ఎన్నుతల్.

(ములైక్కు వట్టిల్ తుళి శోర) మేఘఙ్గళ్- నిత్యవాసమ్ పణ్ణుకైయాలేయిఱే అవన్ తిరుమలైయై విడాతే యొழிకిఱతు. తిరుమలైయై త్తన్నుడమ్బిలే పడైత్తు క్కాట్టుకిఱాళ్. మేఘఙ్గళ్ వర్షిత్తవాఱే అరువికళ్ శితఱి వన్దు శిఖరఙ్గళిలే విழுన్దాప్పోలేయాయ్త్తు- కణ్ణనీర్కళ్ ములైక్కువట్టిలే విழுకిఱపడి. "తుళియుమ్ శోర త్తానుమ్ శోఱుకిఱేన్" ఎన్గిఱాళల్లళ్; అగ్నికణఙ్గళ్ పట్టాప్పోలే తుళి శోర త్తానుమ్ శోరుకిఱాళిత్తనై. అతువే హేతువాక చ్చోరుకిఱ ఎన్నై.

(పెణ్ణీర్మై ఈడழிక్కుమితు)- ఎల్లా అవస్థైయిలుమ్ "తత్తస్య సదృశం భవేత్" (రామా. సుంద-39-30) ఎన్గిఱపడియే- అత్తలైయాలే పేఱాక నినైత్తిరుక్కుమతిఱే, స్త్రీత్వమావతు! అత్తై అழிయానిన్రానాయ్త్తు. "నానయో ర్విద్యతే పరమ్" (వి.పు. 1-8-35) ఎన్నక్కడవతిఱే; అన్రియే, స్త్రీత్వ పుంస్త్వఙ్గళిరణ్డుమ్ తఙ్గళ్పక్కలిలే పర్యవసిత మెన్నుపోలే కాణు మిరుప్పతు. "మానిడవర్క్కెన్రు పేచ్చుప్పడిల్ వాழகిల్లేన్" (నాచ్చి. తిరు-1-5) ఎన్రిఱే ఇవళ్ పడి; "వరద ! సకల మేతత్సంశ్రితార్థం చకర్థ" (వరదరాజస్తవ-63) ఎన్రిఱే అవన్బడి. ఇప్పడి యిరుక్కైయిఱే స్త్రీత్వపుంస్త్వఙ్గళుక్కు ఎల్లైయావతు. పెణ్ణీర్మైయాడழிక్కైయావతెన్? ఎన్రాల్; "పోన్దానే" ఎన్ను- ఇవళ్ వార్తై కేట్కవిరుక్కై, తన్ పేఱ్ఱుక్కు త్తాన్ ప్రవర్తిక్కవేణ్డుమ్బడి యిరుక్కై.

(తమక్కోర్ పెరుమైయే) "శ్రియఃపతిత్వత్తాల్ వన్ద ఉత్కర్షత్తై యుడైయరా యిరుక్కిఱ తమక్కు, "అవళోడు అనన్యరాయిప్పార్ నోవుపడ ముకఙ్గొడుత్తిలర్" ఎన్రాల్, అత్తాల్ వరు మవద్యమ్ తమ్మతన్రో ? అవళ్ అవయకోటియిలుళ్ళార్ నోవుపడ విట్టిరున్దా నెన్రాల్, అత్తాల్ వరుమ్ స్వరూపహాని తమ్మతన్రో? తమక్కు వరుమ్ స్వరూపహాని వేఱు శిలరో పరిహరిప్పార్! తమక్కే పరిహరిక్కై భరమన్రో ? అన్రిక్కే, "యస్య సా జనకాత్మజా - అప్రమేయం హి తత్తేజః" (రామా.ఆర-37-38) ఎన్గిఱపడియే- "తమక్కేన్ఱమామ్బడి యిరుక్కిఱ పెరియాழ்వార్ తిరుమకళ్, తమ్మై ఆశైప్పట్టు ప్పెఱాతే నోవుపడానిన్రాళ్" ఎన్రాల్, ఇతు తమక్కుప్పోరుమో ? నోవు పడాతపడి పరిహరిక్కవేణ్డావో ! - ఎన్నుతల్.

అరు :- ముతల్పాట్టు. (విణ్ణీల మిత్యాది). "మేలాప్పు" -మేల్కట్టి. మేల్ కట్టియాక క్కొణ్డాడువానెన్? ఎన్న, అరుళిచ్చెయ్‌కిఱార్ (నాయకనుమ్ తాను మిత్యాది). "ఈ" ఎన్లతు-జన్తుక్కళుక్కు ఉపలక్షణమాయ్, జన్తుక్కళ్ విఱ్ఱామల్ కట్టిన మేల్కట్టి. నాయకనాయకి కళుక్కు వెళి యోలక్కమ్ కూడుమో ? ఎన్న; అరుళిచ్చెయ్‌కిఱార్ (ఉభయవిభూతియు మిత్యాది). ఓలక్క మిడుక్కైక్కు త్తాత్పర్యమ్ (జగత్సృష్టీత్యాది). బహువచనత్తై ప్పఱ్ఱి తాత్పర్యద్వయ మరుళిచ్చెయ్‌కిఱార్ (తిరువడి ఇత్యాది వాక్యద్వయత్తాలే) పిరాట్టి తిరువడి ఒరువనుక్కు చ్చొన్నాప్పోలే శొల్లవేణ్డామల్ ఎల్లార్క్కుమ్ శొల్లలాయిరుక్కైయాలుమ్, తిరువడి, "నానొరువనుమే కణ్డేన్" ఎన్ఱు కుఱైవు పట్టాప్పోలే కుఱైవుపడ వేణ్డామల్, ఎల్లారుమ్ పోయ్ క్కాణవఱ్ఱా యిరుక్కైయాలుమ్ "మేకజ్గాళ్" ఎన్ఱు తిరళాక విడుకిఱాళ్ ఎన్లపడి. అప్పడి ఎల్లారుమ్ తేడినార్కళో? ఎన్న; అరుళిచ్చెయ్‌కిఱార్ (యాం కపీనా మిత్యాది). "తెళ్"-తెళివు. "తిరుమాలుమ్ పోన్దానే" ఎన్ఱు అవన్ పిన్నుమ్, ఇవై మున్నుమాయ్ వరుకైక్కు త్తాత్పర్య మరుళిచ్చెయ్‌కిఱార్ (రాజాక్కళిత్యాది). జలత్తోడే కూడియిరుక్కైయై ప్పఱ్ఱి అరుళిచ్చెయ్‌కిఱార్ (అవనోడే జలక్రీడై ఇత్యాది).

(శొల్లుకిఱాళితే) "తనక్కు ప్పురుషకారమానవై తోఱ్ఱి" ఎన్ఱు పూరిప్పతు. (వాయుళ్ళతు) వాయుణ్డానాలన్ఱో ఒన్ఱు శొల్లలావతెన్లపడి. అతావతు- అచేతనమాకైయాలే ఎన్లపడి. "తవ నేత్రాభ్యామ్- శోకజమ్, వారి స్రవతి- కి మర్థమ్" ఎన్ఱు క్కూట్టి అరుళిచ్చెయ్‌కిఱార్ (ఆర్ కుడి యిత్యాది). "పుణ్డరీకపలాశాభ్యాం విప్రకీర్ణ మివ- తవ నేత్రాభ్యాం వారి స్రవతి- కి మర్థమ్" ఎన్ఱు ఇజ్గనే కూట్టి అరుళిచ్చెయ్‌కిఱార్ (అన్ఱిక్కే పిరాట్టి ఇత్యాది). (పడై యఱ్ఱు) ఆఱ్ఱు తీర్న్దు; ఈడుపట్టు ఎన్లపడి. (ఆరై చ్చేతననాక) పెరుమాళన్ఱో ఇవ్వఴుకు కాణ ప్రాప్త మెన్లపడి. "కువడు" - శిఖరమ్. 'కువడు' ఎన్ఱు విశేషిక్కిఱతుక్కు త్తాత్పర్యమ్ (మేఘజ్గళిత్యాది). తుళియుమ్, తానుమ్ తనిత్తనియే శోరుకిఱాళల్లళ్; తుళి ప్పట్టతు బాధకమాక త్తాన్ శోరుకిఱాళ్- ఎన్లపడి.

అవనఴిక్కైక్కుమ్, ఇవళఴిక్కైక్కుమ్ హేతు వేతు? ఎన్న; ఉత్తమనాయక నాయకికళాకైయాలే- ఎన్గిఱార్ (నానయో రిత్యాది వాక్యద్వయత్తాలే) అథవా, స్త్రీత్వత్తై అఴిక్కైక్కు హేతువేతు ? ఎన్న; 'తిరుమాలాకైయాలే' ఎన్ఱు వివక్షిత్తు, అప్పడి అవళుక్కాక అఴిక్కవేణుమో? ఎన్న; (నానయో రిత్యాది) ఎన్నవుమామ్, (తమక్కు) తిరుమాలాన తమక్కెన్నుతల్; ఎన్నాలే అతిశయత్తైయుడైయ తమక్కెన్నుతల్. ఇత్తై అరుళిచ్చెయ్‌కిఱార్ (అన్ఱియే ఇత్యాది). "తమక్కు" ఎన్ల పదత్తై క్కూట్టి. "పెణ్ణీర్మై- ఎన్లతుక్కు అర్థాన్తరమ్ (మానిడవర్క్కిత్యాది). పెణ్ణీర్మై అనన్యార్హత్వలక్షణ మెన్లపడి. (తమక్కు) తిరుమలైయిల్ ఇరుక్కిఱ తమక్కు. మున్దిన అర్థత్తిలే నోక్కాక (పెణ్ నీర్మై యీడఴిక్కైయావతిత్యాది). వివరణమ్ (తన్పేఱ్ఱుక్కిత్యాది). "తమక్కు" ఎన్లతుక్కు, కీఴ్రే- వేజ్గడత్తిలే నిఱ్కిఱ

తమక్కు ఎన్ఱు అరుళిచ్చెయ్‌తు, తిరుమాలాన తమక్కెన్ఱు తాత్పర్యాన్తరమ్ (శ్రియః పతిత్యేత్యాది). "ఎన్" ఎన్ఱ పదత్తై క్కటాక్షిత్తు (అవళోడు అనన్యరాయిరుప్పార్) ఎన్ఱతు. అన్ఱిక్కే, "స్తనబాహుద్రుష్టిభి రివ" ఎన్ఱత్తై ప్పఱ్ఱవాతల్. "పెరుమైయే" ఎన్ఱతు- పిరినిలై యేకారమ్. ఇత్తాల్ ఫలితమ్ (తమక్కిత్యాది). అన్ఱిక్కే "యస్య సా జనకాత్మజా" ఎన్గిఱ పక్షత్తిల్, "తమక్కు" ఎన్ఱతు- ఎల్లా ఏఱ్ఱముమ్బాడి యిరుక్కిఱ తమక్కెన్ఱపడి.

మొదటి పాశురం –

అవతారిక – "నా స్త్రీత్వాన్ని రూపుమాపడం వేంకటేశ్వర స్వామికి గొప్పతనం అవుతుందా?" అని ఆ స్వామి దగ్గరకు వెళ్లి అడగమని మేఘాలతో గోదాదేవి పలుకుతున్నది.

వ్యాఖ్యానమ్ – (**విణ్ణీల మేలాప్పు విరిత్తాఱ్పోల్**) ఆకాశంలో ఉండే చోటు అంత వ్యాపించేటట్లుగా నీలంగా ఉండే ఒక మేఘం దర్శనాన్ని ఇచ్చినట్లుగా మేఘాలు వచ్చి వ్యాపించాయి. నాయకుడు తాను బహిరంగంగా కొలువు ఉండడానికి ఒక మేలు కట్టు కట్టినట్లుగా ఇది ఉన్నది– అని గోదాదేవి భావిస్తున్నది. భగవంతుడు, లక్ష్మీదేవి అనే ఇద్దరికీ నిత్య విభూతి అనే పరమపదం, లీలా విభూతి అనే ఈ లోకం శేషమై కదా ఉన్నాయి. భగవంతుడు లోకాన్ని సృష్టించి మేఘాలను వ్యాపింప చేయడం ఎందుకంటే, తాను, ఆమె బయట కొలువుతీరి ఉండడం కోసమే– అని గోదాదేవి భావిస్తున్నది.

(**మేగంగాళ్!**) సీతాదేవి శ్రీరామునకు సందేశాన్ని పంపించేటప్పుడు, హనుమంతుని ఒక్కని దగ్గరే తన సందేశాన్ని చెప్పి దూతగా పంపించిన సందర్భంగా ఏర్పడింది. ఈమెకు దేశాన్ని పంపించడానికి అనేక మేఘాలు ఏర్పడి ఉండడం ఈమెకు కల వైలక్షణ్యం.

"యాం కపీనాం సహస్రాణి సుబహూన్యయుతాని చ,

దిక్షు సర్వాసు మార్గంతే సేయ మాసాదితో మయా"

(రామాయణం– సుందరకాండ– 30– 31)

(వేయి సంఖ్యలో, పదివేల సంఖ్యలో ఎంతోమంది వానర సమూహాలు అన్ని దిక్కులలో ఏ సీత కోసం అన్వేషిస్తున్నారో, ఆమెను నేను ఇక్కడ చూశాను) అనే విధంగా వేల సంఖ్యలో వానరవీరుల చేత అన్వేషింపబడే సీతాదేవిని నేనొక్కడనే చూడగలిగాను. చూడాలని ఆశపడే మిగిలిన వానరులకు ఆ భాగ్యం లేదు– అని హనుమంతుడు కొరతపడ్డాడు. అన్ని మేఘాలు వెళ్లి, భగవంతుని చూడబోతున్నాయి కనుక వాటికి ఆ కొరత లేదు. ఈ రెండు అర్థాలు "మేగంగాళ్" అనే బహువచనం ద్వారా తెలుపబడుతున్నాయి. ప్రభువు జలక్రీడ చేయడం కోసం వచ్చేటప్పుడు, అతనికి సహాయంగా "మేగర్" అనే జాతి వారు ముందుగా వస్తారు. వారు అతనితో జలక్రీడ చేసేవారు. ఆ విధంగానే ఈ మేఘాలు కూడా భగవంతునితో జలక్రీడను చేసి, అతని వెంట వచ్చారు– అని భావిస్తున్నది.

(**తెణ్ణీర్ పాయ్ వేంగడత్తు**) తేటపడిన కొండవాగులు నిరంతరంగా ప్రవహించే శ్రీ వేంకటాచలంలో –అని అర్థం. అతడు నిలచి ఉండే దేశంలో ఉన్నవి అన్నీ అతని సాన్నిధ్యంవల్ల స్వచ్ఛతను, వివేకాన్ని పొందుతాయి కదా.

"ఉపతప్తోదకా నద్యః పల్వలాని సరాంసి చ,

పరిశుష్కపలాశాని వనాన్యుపవనాని చ."

(రామాయణం– అయోధ్యకాండ– 59 –5)

(శ్రీరాముని విరహం వల్ల నదులు, నీటి గుంటలు, చెరువులు ఎండిపోయాయి. వనాలు, అరణ్యాలు, తోటలు వాడిపోయిన ఆకులను కలిగినవి అయ్యాయి) అని అంటూ శ్రీరాముని విరహం వల్ల నదులు మొదలైనవి ఎండిపోయి వాడిపోయినట్లుగానే, నేను ఉండే చోటు అయినది– అని భావం.

(ఎన్ తిరుమాలుమ్ పోందానే?)
"యది త్వం ప్రస్థితో దుర్గం వన మద్యైవ రాఘవ!,
అగ్రతః తే గమిష్యామి మృద్నంతీ కుశ కంటకాన్"
(శ్రీరామాయణం– అయోధ్యాకాండ– 27– 6)

(శ్రీరామా! నువ్వు దాటడానికి సాధ్యం కానిది అయిన. అరణ్యానికి బయలుదేరినవాడవు అయితే, నీకు ముందుగానే, నీ పాదాలకు నొప్పి పుట్టకుండా ఉండేటట్లుగా, దర్భలను, ముళ్ళను, రాళ్లను అదిమివేస్తూ, నేను నీకు ముందుగా వెడతాను) అని అంటూ సీతాదేవి ముందు నడువగా, ఆమెను అనుసరించి వెళ్లినవాడు కదా. ఆ లక్ష్మీనాథుడు. అతడు నన్ను బాధపడేటట్లుగా చేయడానికి ఏ కారణం లేనందు వల్ల, అతడు కూడా మీకు వెనుకనే వచ్చి ఉండాలి. ఆ విధంగా వచ్చాడా? చెప్పండి" అని మేఘాలను ఇక్కడ గోదాదేవి అడుగుతున్నది.

తాను లక్ష్మీదేవికి పరికరం కావడం, ఆమె తనకు పురుషకారం కావడం వ్యక్తం అయ్యేటట్లుగా "ఎన్ తిరుమాల్" అని తనతో చేర్చి చెప్పుకుంటున్నది కదా. ఈ మేఘాలు సమాధానం చెప్పడానికి తగినట్లుగా నోటిని కలిగినవి అయినట్లయితే, "వచ్చాడా? " అని ఏమి అడిగిన వెంటనే, "అవును వచ్చాడు" అని ఈ మేఘాలు చెప్పి ఉంటాయి. అయితే, ఆ మేఘాలు ఆ విధంగా చెప్పడానికి నోరులేనివి అయినందువల్ల మాట్లాడకుండా ఉండిపోయాయి. " అచేతనం అయినందువల్ల మాట చెప్పడానికి వీటికి సాధ్యం కాదు" అని కలత వల్ల తెలియలేక, " అతడు రానందు వల్ల కదా ఇవి మాట్లాడకుండా ఉన్నాయి" అని భావించి, గోదాదేవికి కన్నీటి ప్రవాహం ప్రవహించడం ఆరంభించింది.

"కిమర్థం తవ నేత్రభ్యాం వారి స్రవతి శోకజమ్,
పుండరీక పలాశాభ్యాం విప్రకీరణ మివోదకమ్"

(శ్రీరామాయణం– సుందరకాండ– 33– 4)

(సీతాదేవీ! తామర ఆకునుండి నీరు ప్రవహించినట్లుగా, నీ నేత్రాలనుండి దుఃఖం వల్ల కలిగిన కన్నీరు ఏ కారణం వల్ల ప్రవహిస్తున్నది?) అని హనుమంతుడు సీతాదేవిని కన్నీటిని చూచి అడిగినట్లుగానే, ఇక్కడ అడగడానికి ఎవరు లేనందు వల్ల, తానే ఆ కన్నీటిని గూర్చి పలుకుతున్నది– "కణ్ణీర్ గళ్" అని అంటూ. ఇంతకు ముందు ప్రస్తావించిన శ్లోకంలో "నీ కన్నులు రెండిటి నుండి దుఃఖం వల్ల కలిగిన

కన్నీరు ప్రవహించడం ఏ కారణంచేత?" అని హనుమంతుడు అడగడం– "ఎవరి వంశం పూర్తిగా సమూలంగా నాశనం కావడం కోసం దుఃఖం వల్ల కలిగిన ఈ కన్నీరు నీ కళ్ళ నుండి ప్రవహిస్తున్నది?" అనే అర్థాన్ని ఇస్తుంది. లేక, తామర ఆకునుండి నీరు చెదరి పడేటట్లుగా, నీ కన్నుల నుండి కన్నీరు ప్రవహించడం అనేది ఎందుకోసం? " అని సీతాదేవి విషయంలో ఆమె నేత్ర సౌందర్యాన్ని చూసి హనుమంతుడు అభినివేశాన్ని పొంది అడిగినట్లుగా కూడా ఇంకొక అర్థాన్ని కూడా ఈ విధంగా చెప్పవచ్చు– సీతాదేవిని దర్శించడానికి ముందు శ్రీరాముని విషయంలోనే హనుమంతుడు అభినివేశాన్ని పొంది ఉన్నాడు. శ్రీరాముని విశ్లేషించిన సీతాదేవిని కన్నీరు మున్నీరుగా ఉండడాన్ని చూసిన తరువాత, ఈమె విషయంలో హనుమంతునకు అభినివేశం ఎక్కువ అయినది. ఆ స్థితిలో, శ్రీరాముని విశ్లేషించి, నీవు కన్నీరు మున్నీరుగా ఉండడాన్ని ఆ శ్రీరాముడు కదా చూడాలి. మిగిలినవారు అందరూ దానిని చూడడానికి యోగ్యత లేని అచేతనతుల్యులే కదా. ఆ కన్నీరును చూడవలసిన ఆ శ్రీరాముడు ఇక్కడ లేనప్పుడు, నీవు కన్నీరు విడవడంలో ప్రయోజనమేమి?" అనే అభిప్రాయంలో హనుమంతుడు ఈ విధంగా చెప్పినట్లుగా కూడా భావించవచ్చు.

(**కణ్ణీర్గళ్ ములైక్కువట్టిల్ తుళి శోర**) మేఘాలు ఎల్లప్పుడూ కూడి ఉండి, చల్లటి నీటిని వర్షిస్తున్నట్లుగా, వర్షపు చినుకులను కురవడం వల్ల గదా, భగవానుడు శ్రీవేంకటాచలాన్నీ విడువకుండా అక్కడ నివసిస్తూ ఉన్నాడు. అతడు రావడం కోసం వేంకటాచలాన్ని నేను నా శరీరంలోనే సృష్టించి చూపిస్తున్నాను. –అని అంటున్నది. మేఘాలు వర్షాన్ని కురిసిన వెంటనే, కొండవాగులు చెదరి ప్రవహించి వచ్చి కొండ శిఖరాలలో జాలువారేటట్లుగా అయినది, ఈమె కన్నీరు ఈమె స్తన శిఖరాలలో ప్రవహించే సన్నివేశం.

(తుళి శోర చ్చోర్వేనై) ఈ ప్రయోగానికి– వర్షపు బిందువులు కురవగా నేను కూడా వర్షిస్తున్నాను, (దుఃఖాన్ని పొందుతున్నాను) అని అర్థం కాదు. నిప్పు

కణాలు పడినట్లుగా, దుఃఖాశ్రువులు కణాలు వర్షించడమే కారణంగా తాపాన్ని పొందుతున్నది – అని అర్థం. కన్నీటి బిందువులు పడడమే కారణంగా తాపాన్ని పొందుతున్న నన్ను– అని భావం.

(పెణ్ణీర్మై ఈడழிక్కుమ్ ఇదు)

"శరై స్తు సంకులాం కృత్వా లంకాం పరబలార్దనః,

మాం నయేద్యది కాకుత్ స్థః తత్ తస్య సదృశం భవేత్"

(రామాయణం– సుందరకాండ –39 –30)

(శత్రువుల బలాన్ని నశింపచేయగలిగినవాడైన శ్రీ రాముడు లంకను తన బాణాలతో కలత పొందేటట్లు చేసి, నన్ను రక్షించి తీసుకొని వెళ్లేవాడైతే, ఆ విధంగా చేయడం అతనికి తగినది అవుతుంది) అని చెప్పినట్లుగా, తన ప్రయత్నంతో కాకుండా, భగవంతుని వల్లనే ఫలాన్ని పొందాలి –అని భావించడమే కదా స్త్రీస్వభావం. నా స్త్రీత్వాన్ని పోగొట్టి, నన్ను దూతలను పంపడం వంటి కార్యాలను చేసేటట్లుగా చేయడం అనే ఇది– అని అర్థం

"దేవతిర్యఙ్ మనుష్యేషు పున్నామా భగవాన్ హరిః,

స్త్రీనామ్నీ లక్ష్మీః మైత్రేయ! నానయోః విద్యతే పరమ్"

(విష్ణు పురాణం –1– 8– 35)

(మైత్రేయ మహర్షీ! దేవతలు, తిర్యక్కులు, లమానవులు అనే జీవరాసులలో పురుషులై ఉండేవారు భగవంతుడైన హరియొక్క అంశను పొందినవారు. స్త్రీ రూపంలో ఉండేవారు లక్ష్మీదేవి యొక్క అంశను పొందినవారు. ఈ ఇద్దరి కంటే మించినవారు ఎవరు లేరు) అనే విధంగా, అతడు ఉత్తమ నాయకుడు అయినందువల్ల ఈమె ఉత్తమ నాయకి అయినందువల్ల, అతడు తన స్వాతంత్ర్యంతో ఈమె స్త్రీత్వాన్ని పోగొట్టడం, ఈమె ప్రాప్య త్వర చేత స్త్రీస్వభావాన్ని పోగొట్టుకోవడం తగినదే కదా.

అంతేకాకుండా, పైన ప్రస్తావించిన ప్రమాణాన్ని అనుసరించి, పురుషుడుగా ఉండడం అనేది తనలోనూ, స్త్రీగా ఉండడం అనేది లక్ష్మీదేవిలోనూ మాత్రమే సహజంగా నిలచి ఉన్నది– అని భావించి, "నా స్త్రీత్వాన్ని అతడు పోగొడుతున్నట్టున్నాడు–" అనే అర్థాన్ని కూడా చెప్పవచ్చు. ఈమె స్త్రీత్వం ఎటువంటిది? అని పరిశీలించి చూస్తే, " మానిడవర్ క్కెన్రు పేచ్చు ప్పడిల్ వాழ்గిల్లేన్" (నన్ను మానవులకు ఇచ్చి వివాహం చేస్తారు– అనే మాట వింటే చాలు, నేను జీవించలేను) (నాచ్చియార్ తిరుమొழி–1– 5) అని ఈమె అనుగ్రహించినట్లుగా, అన్య సంబంధ ప్రస్తావంంచేతనే జీవించలేనట్లుగా ఉండడం ఈమె స్త్రీత్వం. ఆ స్వామి యొక్క పురుషోత్తమత్వం ఎటువంటిది? అని విచారించి చూస్తే,

"పరిజన పరిబర్హా భూషణాన్యాయుధాని
ప్రవరగుణగణాంశ్చ జ్ఞానశక్త్యాదయ స్తే,
పరమపద మథాండాత్మదేహ స్తథాత్మా
వరద! సకలమేతత్ సంశ్రితార్థం చకర్థ." (వరదరాజస్తవం –63)

(వరదరాజస్వామీ! విష్వక్సేనుడు, ఆదిశేషుడు మొదలైన పరిజనాలు, ఛత్రం, చామరం మొదలైన పరికరాలు, ఆభరణాలు, ఆయుధాలు, జ్ఞానం, శక్తి మొదలైన ఆ గొప్ప గుణసమూహాలు, శ్రీవైకుంఠం, బ్రహ్మాండాలు,నీ దివ్యమంగళ విగ్రహం, దివ్యాత్మ స్వరూపం అనే వీటిని అన్నిటిని భక్తుల కోసం చేశావు) అనే విధంగా తన ధనాన్ని అంతటినీ తన భక్తుల కోసం స్వాధీనం చేసే అవధిలో ఉండే స్వాతంత్ర్యమే అతని పురుషోత్తమత్వం. ఈ విధంగా ఉండడమే స్త్రీత్వానికి, పురుషత్వానికి పరమావధి అవుతున్నది. అతడు అయితే, తన స్వాతంత్యాన్ని ఆ విధంగా చూపించకుండా, " తిరుమాలుమ్ పోందానే? " అని ఈమె మాటను పలికేటట్లుగాను, ఈమె మేఘాలను దూతలుగా పంపించేటట్లుగాను చేసి, ఈమె పారతంత్ర్యం అనే స్త్రీత్వాన్ని లేకుండా చేయడంలో చూపిస్తున్నాడు –అని అర్థం.

(ఇదు తమక్కోర్ పెరుమైయే!) లక్ష్మీ నాథుడై ఉన్నందువల్ల వచ్చిన గొప్పతనం కలిగిన తనకు ఆమెకు అవయవంవలె ఉండే నాకు ముఖం చూపించలేదు అంటే, దానివల్ల ఏర్పడేది దోషమే తప్ప, గొప్పతనం కాదు కదా.

"భోగ్యావామపి నాంతరీయకతయా పుష్పాంగరాగై స్సమం
నిర్వృత్త ప్రణయాతి వాహనవిథౌ నీతాః పరివాహతామ్,
దేవి! త్వామను నీళయా సహమహీదేవ్యః సహస్రం తథా
యాభి స్త్వం స్తనబాహుదృష్టిభిరివ స్వాభిః ప్రియం శ్లాఘసే.
(శ్రీగుణరత్న కోశం–26)

(లక్ష్మీదేవీ! భూదేవి, నీళాదేవి మొదలైన ఏ దివ్యపత్నులద్వారా నీ స్తనబాహు దృష్టులచేత వలె భగవంతుని నీవు ఆనందింప చేస్తున్నావో, ఆ భూదేవి నీళాదేవి మొదలైన లెక్కలేనంతమంది దివ్యదేవేరులు భగవంతునకు విడువడానికి సాధ్యం కాని విధంగా పూలు, చందనం మొదలైనవానివలె భోగోపకరణాలుగాను, సంశ్లేషం ఉన్మస్తకం అయ్యేటప్పుడు, దానికి పరీవాహ రూపంగానూ ఉన్నారు.) అనే విధంగా చెప్పడం లక్ష్మీదేవికి శ్రీహస్తాలు, నేత్రాలు మొదలైన దివ్యాంగాల వలె ఉండే నేను దుఃఖాన్ని పొందేటప్పుడు చూస్తూ ఉన్నాడు –అని అంటే, అది అతని స్వరూపం అయిన దయకు కదా కొరత. తమకు వచ్చే తక్కువదనాన్ని ఇతరుల పరిహరిస్తారా? తామే కదా పోగొట్టుకోవాలి –అని భావం.

"అప్రమేయం హి తత్తేజః యస్య సా జనకాత్మజా"

(ఈ జనకుని కుమార్తె అయిన సీతాదేవి ఎవరికి చెందినదో, ఆ శ్రీరాముని తేజస్సు లెక్క కట్టడానికి సాధ్యం కానిది) అనే విధంగా తనకు గొప్పతనాన్ని కలిగించేదై, తనకు అంతరంగులైన పెరియాళ్వార్ల కుమార్తె అయిన గోదాదేవి అయిన నేను తనను ఆశపడి పొందలేక బాధపడుతున్నాను –అని అంటే, ఇది తమకు తగునా? నేను బాధపడకుండా ఉండేటట్టు పరిహారాన్ని చేయవద్దా? అనే అర్థాన్ని చెప్పవచ్చు.

★★★★★

మాముత్త నిది శొరియుమ్ మాముకిల్‌కాళ్ ! వేఙ్గడత్తు
చ్చామత్తి నిఱజ్గొణ్డ తాళాళన్ వార్తై యెన్నే !
కామత్తీ యుళ్ పుకున్దు కతువప్పట్టిడైక్కజ్గుల్
ఏమత్తోర్ తెన్దలుక్కు ఇజ్గు ఇలక్కాయ్ నా నిరుప్పేనే. 2

మా ముత్తమ్ నిది శొరియుమ్ = గొప్ప ముత్యాలను, బంగారాన్ని గ్రహించి వర్షించే, మా ముకిల్‌కాళ్ = కాలమేఘాలలారా!, వేఙ్గడత్తు = తిరుమలలో వేంచేసి ఉండే, శామత్తిన్ నిఱమ్ కొణ్డ = నీల వర్ణాన్ని కల, తాళాళన్ = భగవానుని, వార్‌త్తై ఎన్నే = సంగతి ఏదైనా ఉన్నదా ? (చెప్పండి), కామమ్ తీ = కామాగ్ని, ఉళ్ పుకున్దు = లోపల ప్రవేశించి, కతువ ప్పట్టు= దహించగా దానివల్ల బాధపడి, కజ్గుల్ = రాత్రిలో, ఇడై ఏమత్తు = జాముమధ్యలో, ఓర్ తెన్దలుక్కు = ఒక అద్వితీయ మలయమారుతానికి, వాన్ ఇలక్కు ఆయ్ = నేను లక్ష్యభూతురాలనై, ఇజ్గు ఇరుప్పేనే = ఇక్కడ ఉండనా!

వ్యా :- ఇరణ్డామ్బాట్టు. (మాముత్త మిత్యాది) ఎన్ఱై త్తోழிழி ఒరు ఔదార్యమ్ పడైక్కవేణ్డావే ఉజ్గళుక్కు ! పరానుగ్రహమే శీలమాయిరుక్కువర్‌కళన్రో నీజ్గళ్ ! పెరు విలైయనాన ముత్తుక్కళైయుమ్, పొన్గళైయుమ్ శొరియుమాయ్‌త్తు. అతావతు- పిఱరిరక్క క్కొడుక్కైయన్ఱిక్కే, తన్నాశ్రయజ్గొణ్డు ధరిక్కమాట్టామల్ కొడుప్పారైప్పోలే యాయ్‌త్తు క్కొడుప్పతు. (మా ముకిల్‌కాళ్) పిఱిరిరక్క క్కొడుత్తల్, ప్రత్యుపకారమ్ కొళ్ళ క్కొడుత్తల్ శెయ్‌కై యన్ఱిక్కే, తన్ పేఱాక క్కొడుక్కుమవై- ఎన్ఱై. ఇప్పడి క్కొడుక్క ప్పెఱాత వస్తు ఉడమ్బు వెళుక్కుమవర్‌కళన్రో నీజ్గళ్. (వేఙ్గడత్తు) ఏకదేశవాసిత్వత్తాలే ఉజ్గళుక్కు త్తెరియామై యిల్లైయిఱే.

(శామత్తిన్ నిఱజ్గొణ్డ) అవ్వళవన్ఱిక్కే, వడివిలేయుమ్ పోలి యుణ్డిఱే ఉజ్గళుక్కు. (తాళాళన్) ఇవழிழுక్కన్ఱిక్కే అవనుక్కుణ్డాన ఏழிழம్-పిఱర్‌క్కాక క్కణ్డ ఉడమ్బై త్తనక్కెన్ఱిరుక్కుమవనాయ్‌త్తు. "భక్తానామ్" (జితంతే-1-5) ఎన్ఱిరుక్కిఱ ఉడమ్బై త్తనక్కెన్ఱిరుక్కిఱవన్. "ఇవ్వడివు పడైత్త నామో శెన్దణైవోమ్? ఇతిలపేక్షైయుడైయార్ వేణుమాకిల్ తాజ్గళే వరుకిఱార్‌కళ్" ఎన్ఱు ఎழுవాజ్గి యిరుక్కుమవన్. (వార్తై ఎన్నే) ఇజ్గు వారారాకిలుమ్, ఇழுవు తమక్కెన్ఱిరున్దారాకిల్ వార్‌త్తై శొల్లివిడామై యిల్లైయిఱే.

(ఎన్నే) నామ్ ముఱ్పాడరాయ్ ఉతవప్పెழிழிలో మెన్నుమ్ లజ్జైయాలే, "నీజ్గళ్ అవళ్ శెయ్‌తతెన్ ?" ఎన్ఱు అఱిన్దు వారుజ్గోళెన్నుతల్; అన్ఱిక్కే, "న జీవేయం క్షణ మపి" (రామా-సుంద-66-10) ఎన్నుతల్, అజ్గనిరుప్పారుణ్డావతాక నా మఱిన్దిలోమీ ! ఎన్నుతల్. దుష్యన్తనుడైయవుమ్, శకున్తళైయుడైయువుమ్ కథైయై చ్చొల్లిక్కొళ్వతు, ఒన్ఱుమ్

శొల్లామై ఇల్లైయితే ! ఒరు వార్త్తైకొణ్డు ధరిత్తిరుక్కలామో ! ఇవళుక్కు ఎన్నిల్; ఒరు వార్త్తై కేట్కిల్ "స్థితోஉస్మి" (గీత-18-78) ఎన్నిరుక్కలామితే. "వార్త్తై ఎన్నే" ఎన్నవిడత్తిల్ ఇన్నతెన్ఱు శొల్ల క్కేట్టిలళ్.

(కామత్తీయుళ్ పుకున్దు కతువప్పట్టు) కేవలాగ్నియోపాతి ఇతు ఎన్ఱు నినైత్తిరుక్కిఱానో? కేవలాగ్నియిల్కాట్టిల్ నరకాగ్నిక్కు ఎత్తనై వాశి యుణ్డు! అవ్వోపాతియుమ్ పోరాతే అన్నరకాగ్నిక్కు ఇతు. (ఉళ్ పుకున్దు) పుఱమ్బుళ్ళతు అడఙ్గ దహిత్తు, దాహాభావత్తాలే ఉళ్ళే విழுన్దతాయ్త్తు. భావబన్ధమడియాక వన్దతాకైయాలే ఉళ్ళేయాయిరుక్కుమితే. (కతుక ప్పట్టు) వెన్ద విడమే విఱకాక ఎరియా నిన్ఱతాయ్త్తు. (ఇడైక్కఙ్గుల్ ఏమత్తు) రాత్రియిల్ నడుయామత్తిల్- ఎన్నుతల్. అన్ఱిక్కే, ఏమత్తిలే- రక్షైయుళ్ళ విడత్తిలే ఇరున్దనుభవిక్కవేణు మెన్ఱు పారిత్తిరున్దాళ్; అవన్ వన్దిలన్. (ఏవమ్) కట్టழுకుమ్, వలియుమ్ పుకున్దు ఆశ్వసిప్పిప్పారిల్లాత విడత్తిలే అకప్పట్టాళ్.

(ఓర్ తెన్ఱలుక్కు) ఇన్ద బాధకపదార్థత్తుక్కు త్తమ్మోపాతి శక్తి పోరాతెన్ఱిరుక్కిఱారో? "పమ్పాపవనమారుతమ్" (రామా.కి.1-105) ఎన్ఱు- తాముమ్ కాల్ వాశి యఱియారో? నాన్ ఇక్కాలాలే తుకైయుణ్ణక్కడవేనో?; (ఇఙ్గు) "ఇతు వరుమ్" ఎన్ఱఱిన్దాల్ ఎన్నై త్తమ్కాల్క్కீழ் యిట్టు క్కొళ్ళవేణ్డావో? తాముమ్ నానుమాయిరున్దాలన్ఱో ఇతు వాయ్ మడిన్దు పోవతు! (ఇలక్కాయ్) సర్వసాధారణమాన వస్తువుక్కు నానొరుత్తియుమ్ ఇలక్కావతే! "తమ్ముడైయ కరస్పర్శత్తాల్ జీవిత్తిరుక్కుమతు తవిర్న్దు అతుక్కు ప్పోలియాన ఇతు వన్దు స్పర్శిక్క, ఇన్నమ్ నాన్ జీవిప్పేన్" ఎన్ఱిరుక్కిఱారో ? తమ్ కైపార్త్తిరుక్కిఱ నాన్ ఇక్కాలాలే అముక్కుణ్ణక్కడవేనో?

(పద్మసౌగన్ధికవహమ్) కలమ్బకన్ శూడువారైప్పోలే. (శివమ్) ఇతిన్ తనై నన్మైయుడైయా రొరువరు మిల్లై. ఇతుక్కు నన్మై యెన్ ? ఎన్నిల్, (శోకవినాశనమ్) నమ్మై చిత్రవధమ్ పణ్ణాతు, శోకమ్ మఱువలిడాత పడి పణ్ణుమ్బోలేయిరానిన్ఱతు. (ధన్యాః) ధనముడైయరా యిరుప్పార్ క్షామత్తుక్కు అణ్ణార్కళితే. (సేవన్తే) అణ్ణామైయే యన్ఱిక్కే ఇత్తై అనుభవిక్కైక్కు ఏకాన్తమానస్థలమ్ తేడానిఱ్పర్కళ్. (పమ్పాపవనమారుతమ్) "ఆకరత్తిల్ నెరుప్పు" ఎన్నుమాపోలే. (ఇలక్కాయ్) ఏకలక్ష్యమాయ్. (నాన్) ఎన్నైయుమ్ తామాక నినైత్తిరున్దారో ? "ఒరు కాల్ కాణిల్ శెయ్వతెన్ ?" ఎన్ఱిరుక్కిఱ నాన్. (ఇరుప్పేనే) ఎన్నై యొழிయవుమ్ తమక్కు జీవిక్కలామెన్ఱిరుక్కిఱారో ? ఇరేనితే - ఎన్నపడి.

అరు :- ఇరణ్డామ్పాట్టు. (మాముత్త మిత్యాది) పదప్రయోగత్తుక్కు తాత్పర్యమ్ (ఎన్నై త్తోழிగ్ ఇత్యాది). (ఆశ్రయఙ్గొణ్డు) ముల్లై క్కడుప్పాలే తరైయిలే పేచ్చువారైప్పోలే- ఎన్నపడి. "ముకిల్కాళ్" ఎన్నతుక్కు తాత్పర్యమ్ (ఇప్పడి ఇత్యాది). "వార్త్తై" ఎన్న పదత్తై క్కటాక్షిత్తు

త్తాత్పర్యమ్ (ఏకదేశేత్యాది). "శామమ్"-శ్యామమ్. శామత్తిన్ నిఱమ్- శ్యామమాన నిఱత్తైయుడైయ. (అవ్వళవన్ఱిక్కే) ఎన్నతు- ఏకదేశవాసిత్వమే యన్ఱిక్కే- ఎన్నపడి. (తాళాళన్) "తాళ్" ఎన్ఱు-తిరువడియాయ్, అత్తాల్- తిరుమేనియై చ్చొల్లి, అత్తై, ఆళుకై- తనక్కే శేషమాక క్కొణ్డిరుక్కై. అన్ఱిక్కే, "తాళాళన్" ఎన్ఱు రూఢియాయ్- మేన్మైయాయ్, "శామత్తిన్ నిఱఙ్గొణ్డ తాళాళన్" ఎన్ఱు కూట్టి అరుళిచ్చెయ్‌కిఱార్ (ఇవ్వడివు ఇత్యాది). స్వార్థపరనాయిరుక్కిఱవన్ వార్త్తై శొల్లకూడుమో ? ఎన్న; అరుళిచ్చెయ్‌కిఱార్ (ఇఙ్గు వారారిత్యాది).

"వార్త్తై యేతు" ఎన్ఱు కేట్కుమ్బోతు వార్త్తై వికల్పఙ్గళుణ్డెన్ఱు తోన్ఱుకైయాలే, అన్ద వికల్పఙ్గళై క్కాట్టుకిఱార్ (నామ్ ముఱ్పాడరా యిత్యాది). "నా మఱిన్దిలోమే!" ఎన్ఱ మూన్ఱామతుక్కు ఉదాహరణమ్ (దుష్యన్తనుడైయవు మిత్యాది) కథై యావతు. దుష్యన్తన్ ఎన్గిఱ రాజా వేట్టైక్కు ప్పుఱప్పట్టు ప్పోన విడత్తిలే, ఋషిపుత్రియాన శకున్తలైయోడే యాదృచ్ఛికమాక సంశ్లేష ముణ్డాక, అవన్ ఉడనే తన్నూరే పోక', అవళుక్కు గర్భమాయ్ ప్పిళ్ళై పెఱ, ఋషి, పెణ్ణైయుమ్ కొణ్డుపోయ్, రాజావినణ్డైయిలే విడ, అవన్ మఱన్దు ఇప్పడి యుణ్డో ? ఎన్ఱిరుక్క, "ఉణ్డు" ఎన్ఱు ఋషి శొల్ల, అతిలుమ్ విశ్వసియాతేయిరుక్క, పిళ్ళైయై విడ, పిళ్ళై అవన్ మడియిలే పోయేఱ, పిన్బు కూట్టిక్కొణ్డానెన్నపడి. "ఇప్పుడైకళిలే- ఒన్ఱు శొల్లామై యిల్లైయితే" ఎన్ఱు వాక్యత్తై క్కూట్టి నిర్వహిప్పతు.

తాత్పర్యాన్తరమ్ (భావబన్ద మిత్యాది). "కతువ ప్పట్టు"- బాధై ప్పట్టు. "ఉళ్ పుకున్దు" ఎన్ఱు- నిశ్శేషమాక వెన్దతానాల్, పిన్నై బాధిక్క అవకాశముణ్డో? ఎన్న; (వెన్ద విడమే యిత్యాది). "కతువ" కవ్వ. (ఇడైక్కఙ్గలే మత్తు) కఙ్గులిడైయిల్ యామత్తు- ఎన్నుతల్; కఙ్గులేడువిడత్తు- ఎన్నుతల్. 'ఏమమ్" -కట్టழుకు, వలి, మయక్కమ్, ఇనిమై. అழకియ పడుక్కైస్థల మెన్నపడి. అన్ఱిక్కే, (వలియుమ్) ఎన్నతు- ఒరుత్తర్క్కుమ్ కిట్టప్పోకాత విడమాయ్, అత్తైప్పఱ్ఱ అరుళిచ్చెయ్‌కిఱార్ (పుకున్దు ఆశ్వసిప్పిప్పారిత్యాది). పుకున్దాశ్వసిప్పిక్కై-తోழిమారాతల్; నాయకనాతల్.

"ఇఙ్గిలక్కాయ్ నానిరుప్పేనే" ఎన్నతుక్కు త్తాత్పర్యమ్ (ఇతువరు మెన్ఱఱిన్దాల్ ఇత్యాది). అన్ఱిక్కే, 'నాన్- ఇఙ్గిలక్కాయ్- ఇరుప్పేనే" ఎన్ఱు కూట్టి త్తాత్పర్యాన్తరమ్ (తాముమ్ నానుమా యిత్యాది). అథవా, కాల్‌కీழే ఇట్టుక్కొణ్డతు. కొణ్డపోతై నివృత్తమావో? ఎన్గిఱ శఙ్కైయిలేయాతల్. "నాన్" ఎన్నత్తైయుమ్ కూట్టిత్తాత్పర్యమ్ (సర్వసాధారణమ్) ఎన్నతు- విరహిణికళుక్కెల్లా మెన్నపడి. "తెన్దలుక్కు- ఇలక్కాయ్ నా నిరుప్పేనే" ఎన్ఱు కూట్టి త్తాత్పర్యమ్ (తమ్ముడైయ ఇత్యాది). "ఇరుప్పేనే" ఎన్గిఱ ఏకారమ్- పిరినిలైయిలే. అన్ఱిక్కే, "ఇరుప్పేనే" ఎన్ఱు- స్వరత్తిలేయాక్కి, తాత్పర్యాన్తరమ్ (తమ్ కైయిత్యాది). "నాన్" ఎన్నైయాలే- అవనన్ఱో పడువా నెన్ఱు వివక్షిత్తు, అవర్ కాఱ్ఱుక్కు నోవు పడుమ్బడియై అరుళిచ్చెయ్‌కిఱార్ (పద్మసౌగన్ధిక మిత్యాది). (సౌగన్ధికమ్) శెఙ్గழునీర్. (శోకవినాశనమ్) ఎన్నతు- ముడిన్దాల్

శోక మిల్లామైయాలే, ముడిత్తు విడు మెన్గపడి. కీழ్, "నాన్" ఎన్గతుక్కు- విరహిణికళిల్ వ్యావృత్తి కాట్టి, ఈశ్వరనిల్ వ్యావృత్తి (ఎన్నైయు మిత్యాది). (కాల్ కాణిల్) చాటు. పిఱర్ కాణ్గై- అన్యరుడైయ దర్శనమ్. ధ్వని. "ఇరుప్పేనే" ఎన్గతుక్కు- ఇరే నెన్గపడియాయ్, అత్తాల్ ఫలిత్త తాత్పర్యమ్ (ఎన్నై యొழிయువు మిత్యాది). ఇత్తాల్- అవనిరా నెన్గపడి.

రెండవ పాశురమ్ –

అవతారిక – "మలయ మారుతం వల్ల బాధపడే నాకు భగవంతుడు ఏదైనా ఒక మాటను చెప్పి పంపించాడా? "అని మేఘాలను గోదాదేవి అడుగుతున్నది.

వ్యాఖ్యానమ్ – (మాముత్త నిది శొరియుమ్ మా ముగిల్గాళ్!) గొప్ప విలువను కలిగిన ముత్యాలను, బంగారాన్ని తీసుకొని వచ్చి వర్షించే కాలమేఘాలలారా! నాకోసం ఒక ఔదార్య స్వభావాన్ని ఆరోపించుకోవలసిన ఆవశ్యకత లేనట్లుగా, ఇతరులకు సహాయపడడమే స్వభావంగా కలిగినవారు కదా, మీరు.

(శొరియుమ్) ఇతరులు అడిగిన తరువాత ఇవ్వడం కాకుండా, స్తన వేదన చేత భూమిపై స్వయంగానే పాలను వర్షించే గోవులవలే, వర్షిస్తే తప్ప నిలువ లేక, సమృద్ధిగా వర్షించే మేఘాల స్వభావాన్ని ఈ పదం తెలుపుతున్నది.

(మాముగిల్గాళ్!) గొప్ప మేఘాలలారా! అని అర్థం. మేఘాలకు కల గొప్పతనం ఏమంటే, ఇతరులు యాచించిన తరువాత ఇవ్వడం, ప్రత్యేకంగా స్వయం ప్రయోజనంగా ఇవ్వడమే, అంటే, వర్షించడమే. ఈ విధంగా వర్షించలేకపోతే వాటి శరీరం తెల్లబడిపోతుంది.

(వేంగడత్తు చ్చామత్తిన్ నిఱమ్ కొణ్డ తాళాళన్ వార్త్తై ఎన్నే!) భగవానుడు ఉండే చోటలోనే కనుక అతడు నాకు చెప్పిన మాట మీకు తెలియకుండా ఉండడం వీలు కాదు కదా.

(శామత్తిన్ నిఱమ్ కొణ్డ) ఒకే ఊరిలో నివసించడం మాత్రమే కాకుండా, వర్ణంలో కూడా మీతో సామ్యాన్ని కలిగినవాడు కదా, భగవంతుడు.

(తాళాళన్) "తాళ్" అనే పదానికి పాదం– అని అర్థం. దానివల్ల భగవానుని దివ్య మంగళ విగ్రహం ఉపలక్షింపబడుతుంది. అటువంటి దివ్య మంగళ విగ్రహాన్ని ఏలేవాడు, అంటే, దానిని తనకే శేషంగా కలిగి ఉండేవాడు– అనే అర్థం వస్తుంది.

"న తే రూపం న చాకారో నాయుధాని న చాస్పదమ్,

తథా ఽ పి పురుషాకారో భక్తానాం త్వం ప్రకాశసే" (జితంతే–1–5)

(నీ దివ్యాత్మ స్వరూపం నీకోసం కాదు. స్వతంత్రమైన అది భక్తుల కోసం పరతంత్రంగా కూడా అవుతున్నది. దివ్యమంగళ విగ్రహం నీకోసం కాదు. దివ్యాయుధాలు నీ కోసం లేవు. నీవు ఉండే చోటు అయిన పరమపదం మొదలైనవి కూడా నీ కోసంగా లేవు. ఇవి అన్ని నీ భక్తుల కోసం ఉన్నాయి. భక్తుల సొత్తు అయిన నీవు ఈ విధంగా ఆశ్రిత పరతంత్రమైన స్వరూప రూప గుణ విభూతులను కలిగినవాడవై ఉన్నప్పటికీ, పురుష సూక్తంలో చెప్పబడిన సర్వాధికుడవై ఉండే స్వభావంతో ప్రకాశిస్తున్నావు) అని చెప్పిన విధంగా, ఇతరుల కోసం ఏర్పడిన రూపాన్ని తన కోసమే అని భావిస్తున్నాడు కదా, అతడు. ఈ విషయంలో మీకు అతడు విపరీతంగా ఉన్నాడు– అని తాత్పర్యం. లేక, "తాళాళన్" అనే పదం రూఢిద్వారా సౌకుమార్యాన్ని మిక్కిలిగా కలిగినవానిని నిర్దేశిస్తున్నది– అని కూడా చెప్పవచ్చు. " ఈ విధంగా గొప్ప రూపాన్ని కలిగిన నేను స్వయంగా వెళ్లి సంశ్లేషించవచ్చునా? ఇందులో కోరిక కలిగినవారు కావాలంటే తామే రానీ! అనే గర్వంతో దూరంగా ఉన్నాడు– అని తాత్పర్యం.

ఆ విధంగానే, నీ ఆకారం, ఆయుధాలు, నీవు ఉండే చోటు నీకోసమే కాదు. భక్తుల కోసమే అయినప్పటికీ, నీవు ఒక దివ్య మంగళ విగ్రహ రూపాన్ని కలిగినవాడవై, భక్తుల కోసం ప్రకాశిస్తున్నావు

ఆ విధంగానే నీ ఆకారం ఆయుధాలు నీవు ఉండే చోటు నీకోసమే కాదు భక్తుల కోసమే అయినప్పటికీ నీవు ఒక దివ్య మంగళ విగ్రహ రూపాన్ని కలిగినవాడవై భక్తుల కోసం ప్రకాశిస్తున్నావు

(వార్‌త్తై ఎన్నే!) ఇక్కడకు తాను రాకపోయినప్పటికీ, నన్ను అనుగ్రహించనందు వల్ల ఏర్పడే నష్టం తనకే అని భావించినవాడైతే, ఒక మాట అయినా చెప్పకుండా ఉండడు కదా. ఆ మాట ఏమి? అనే విషయాన్ని ఇక తెలుపుతున్నది.

(ఎన్నే) అతడు చెప్పిన మాట ఏమి? " నేను ముందడుగు వేసి సహాయపడలేదు" అనే లజ్జతో అతడు ఈ క్రింద తెలుపబడే వార్తలలో ఏదైనా ఒక మాటను చెప్పి ఉంటాడు కదా. అది ఏమి? అని అంటే,

1) "మీరు ఆమె ఏమి చేస్తున్నది అని తెలుసుకొని రండి" అని అన్నాడా?

2) **"చిరం జీవతి వైదేహీ యది మాసం ధరిష్యతి,**
న జీవేయం క్షణమపి వినా తామసితేక్షణామ్"

(సీతాదేవి ఒక నెల కాలం పాటు ప్రాణాలను ధరించి ఉన్నది అయితే, చాలా కాలం జీవించి ఉన్నది కాగలదు. నల్లని నేత్రాలను కలిగిన ఆమెను విడచి ఒక్క క్షణకాలం కూడా నేను జీవించి ఉండలేను) అని చెప్పిన విధంగా శ్రీరాముడు చెప్పిన మాటను చెప్పాడా?

దుష్యంతుడు శకుంతల విషయంలో చెప్పినట్లుగా, " గోదాదేవి అనే, నాతో సంబంధం కలిగినది ఒకతె ఉండడమే నాకు తెలియదు " అని అన్నాడా? ఇటువంటి మాటలలో ఏదో ఒక మాటను చెప్పకుండా ఉండి ఉండడు కదా. ఆ మాటను విని, ప్రాణాలను ధరించి ఉండవచ్చు– అని భావిస్తున్నది. ఈ విధంగా మాటను విని ప్రాణాలను ధరించినవారు ఉన్నారా? అని అంటే,

"నష్టో మోహః స్మృతిః లబ్ధా త్వత్ ప్రసాదాత్ మయాచ్యుత!,
స్థితో ఽ స్మి గత సందేహః కరిష్యే వచనం తవ" (భగవద్గీత –18– 73)

(అచ్యుతా! విపరీత జ్ఞానం అనే మోహం నశించింది. నీ అనుగ్రహం వల్ల నిజమైన జ్ఞానం నాకు లభించింది. నా సందేహం తొలగిపోయింది. నేను నీ మాట ప్రకారం నడుచుకుంటాను) అనే విధంగా అర్జునుడు శ్రీకృష్ణుడు గీతను చెప్పగా విని ప్రాణాలను ధరించాడు కదా. " పావి నీ ఎన్ఱు ఒన్ఱు శొల్లాయ్ పావి నీ కాణ వందే" (తిరువాయ్ మొழி –4–7– 3) (పాపిష్ఠివాడను అయిన నన్ను నీవు చూడడానికి వచ్చి, "నీవు పాపం చేసినవాడవు" అని ఒక మాటను అయినా చెప్పు) అని నమ్మాళ్వారులు కూడా ప్రతికూలంగా అయినా అతని నోటి నుండి ఒక మాటను వినాలని ఆశపడ్డారు కదా. ఈ విధంగా ఈమె "వార్త్తై ఎన్నే? " అని అడిగినప్పుడు మేఘాలు "అతడు ఈ మాటను చెప్పాడు" అని బదులును

చెప్పలేదు. అందువల్ల చాలా బాధపడిన గోదాదేవి పాశురంలోని మిగిలిన భాగంలో చాలా నిష్ఠురంగా పలుకుతున్నది.

(కామత్తీ ఉళ్ పుగుందు కదువప్పట్టు) ఈ కామాగ్ని లోకంలో కనిపించే అగ్ని వంటిది అని భావిస్తున్నాడా? లోకంలో అగ్ని కంటే నరకంలో అగ్ని ఎన్ని రెట్లు క్రూరంగా ఉంటుందో, అన్ని రెట్లకు మించి ఉండే నరకాగ్ని కంటే కూడా ఈ కామాగ్ని చాలా క్రూరంగా ఉంటుంది కదా.

(ఉళ్ పుగుందు) బయట ఉండే దేహం అంతటినీ దహించి, బయట దహించడానికి ఇక ఏమీ మిగలనందున, లోపల ఉండే ఆత్మను కూడా ఇది దహించడం ఆరంభించింది. ఆత్మలోపల ఉండే ప్రేమ చేత ఏర్పడినది అయినందున దహించడం కూడా లోపలే అవుతుంది కదా.

(కదువప్పట్టు) నోటితో గ్రహింపబడి– అని అర్థం. కపింపబడిన చోటే సాధనంగా గ్రహించి దహిస్తున్నది. "ఉళ్ పుగుందు" అని అంటూ పూర్తిగా ఆత్మ దహింపబడిపోయింది– అని చెప్పిన తరువాత మళ్లీ కబళీకరించి అని అన్నందున తపింపబడిన చోటే సాధనంగా చేసుకొని దహిస్తున్నది అని తోస్తున్నది.

(ఇడై క్కంగుల్ ఏమత్తు) రాత్రి వేళ మధ్యజాములో– అని అర్థం లేక, "ఏమత్తు" అనే ప్రయోగానికి కావలి ఉన్న చోట రాత్రిలో– అనే అర్థం కూడా గ్రహించవచ్చు రక్ష ఉండే చోట ఏకాంతంలో తాను అనుభవించాలి– అని ఆశపడి, ఆ విధంగా భగవంతుడు రానందువల్ల ఆ ఆశ నెరవేరలేదు. కావలి, ఏకాంతమైన చోటు అయినందువల్ల, ఓదార్పు మాటలను చెప్పడానికి కూడా ఎవరూ లేని చోటులో చిక్కుకొని ఈమె బాధపడుతున్నది –అని భావం. "ఏమమ్" అనే పదానికి పరిపూర్ణ సౌందర్యం, బలం, మైకం, మాధుర్యం మొదలైన ఇంకా ఎన్నో అర్థాలు ఉన్నప్పటికీ కూడా, ఇక్కడ జాము కావలి అనే రెండు అర్థాలే యుక్తంగా ఉంటాయి. అరుంబద వివరణలో బలం అనే అర్థం కూడా ఒక విధంగా సమన్వయం చేయబడింది.

(ఓర్ తెన్టలుక్కు) నన్ను బాధించడంలో సాటి లేని శక్తిని కలిగిన మలయ మారుతానికి –అని అర్థం. బాధించడంలో దీనికి ఉండే ఈ సాటి లేని శక్తిని తెలియనందువల్లనే భగవంతుడు సహించి ఉన్నాడా?

"పద్మసౌగంధికవనం శివం శోకవినాశనమ్,
ధన్యా లక్ష్మణ! సేవంతే పంపోపవన మారుతమ్"
(శ్రీరామాయణం– కిష్కింధా కాండ –1–105)

(లక్ష్మణా! తామర పువ్వుల సుగంధాన్ని తీసుకుని వచ్చేది, కలంకం లేనిది, శోకాన్ని పోగొట్టేది అయిన పంపాసరస్సు తీరంలో ఉండే వనాల నుండి వచ్చే మలయ మారుతాన్ని ధన్యులు అనుభవిస్తారు) అని చెప్పిన విధంగా, రాముడై అవతరించినప్పుడు ఈ మలయ మారుతం శక్తిని తెలిసినవాడు కదా. అతని పాదం సోకాలని ఆశపడిన నేను ఈ కాలుతో (ఈ మలయ మారుతంతో) బాధపడడం అనేది తగునా? (ద్రావిడంలో కాల్ అంటే –గాలి)

(ఇంగు) "నన్ను బాధ పెట్టడం కోసం ఈ కాల్ (గాలి) వస్తుంది అని తెలిస్తే, నన్ను తమ కాల్ (పాదం) కింద పెట్టుకొని రక్షించవద్దా? తాను నేను కలసి ఉంటే కదా, ఈ కాల్ (మలయ మారుతం) బలం నశించి పోతుంది.

(ఇలక్కాయ్ నాన్) ప్రేమవ్యాధికి లక్ష్యమైన ప్రేయసీ జనాన్ని అందరిని బాధపెట్టే ఈ మలయ మారుతానికి నేను ఒక్కతెనే లక్ష్యం అయినట్లుగా ఉన్నది.

(తెన్ఱలుక్కు ఇలక్కాయ్) "అణి మికు తామరైక్కైయై అందో! ఆడిచ్చియోమ్ తల మిశై నీ అణియాయ్" (తిరువాయ్ మొழி –10–3 –5) (చాలా అందమైనది, తామర పువ్వు వంటి నీ శ్రీహస్తాన్ని, ఆహా! దాసురాండ్రమైన మా తలలపై అలంకరించు) అనే విధంగా తన కరస్పర్శ వల్ల ప్రాణాలను ధరించవలసిన నేను, దానితో పోలికను కలిగిన ఈ మలయ మారుతం వచ్చి, నేను కోల్పోయిన ఆ చేతి స్పర్శను నాకు స్మరింపచేసి, నన్ను బాధించగా, దానికి తరువాత కూడా నేను ప్రాణాలతో ఉన్నాను అని భావిస్తున్నాడా? తన దర్శనాన్ని ఎదురుచూచే నేను ఈ కాల్ తో (పాదంతో, మలయ మారుతంతో) దెబ్బను తినడం తగినదేనా?

(ఇంగిలక్కాయ్ నాన్ ఇరుప్పేనే) పైన ప్రస్తావించిన "పద్మసౌగంధిక వనమ్" అనే శ్రీరామాయణం ప్రమాణానుసారంగా ఈ మలయ మారుతానికి అతడు లక్ష్యం కావాలి తప్ప, నేను లక్ష్యం కావచ్చునా? అని భావం. ఆ శ్లోకంలోని ఒక్కొక్క పదంలోని భావం ఇక ప్రకరణానుగుణంగా వివరింప పడుతున్నది.

(పద్మసౌగంధికవనమ్) తామర పువ్వులోని, ఎర్ర తామర పువ్వులోని సువాసనను తీసుకొని వస్తున్నది.

(శివమ్) మంగళకరమైనది. చాలా గొప్ప ఉపకారాన్ని నాకు కలిగించేది– అని భావం. ఆ విధంగా ఇది చేసిన గొప్ప ఉపకారం ఏమి? అంటే,

(శోక వినాశనమ్) నన్ను నశింప చేయడం ద్వారా మళ్లీ రాకుండా ఉండేటట్లు నా బాధను సమూలంగా పోగొట్టేది. ఈ విధంగా నన్ను చిత్రవధ చేయకుండా చేయడం ద్వారా నాకు గొప్ప ఉపకారం చేసే ఇదే పరమ మంగళ మైనది –అని భావం.

(ధన్యాః) సంపదను కలిగినవారు కరువుకు ఎంత మాత్రం భయపడరు కదా. ఆ విధంగానే ఈ మారుతాన్ని అనుభవించగలిగినవారు స్వామి అనుభవంలోని కరువుకు భయపడరు.

(సేవంతే) అనుభవిస్తున్నారు– అని అర్థం, ఈ వర్తమాన కాలిక ప్రయోగం చేత ఈ అనుభవం నిత్యానుభవంగా అనువర్తిస్తున్నందున, అనుభవంలో కరువుకు భయపడకుండా ఉండడమే కాకుండా, ఈ మారుతాన్ని అనుభవించడానికి తగిన ఏకాంత ప్రదేశాలను వారు కూడా అన్వేషిస్తారు.

(పంపోపవన మారుతమ్) కేవలం మలయ మారుతమే అగ్నివలె దహించేది అవుతున్నది. పంపా సరస్సుతీరంలోని తోటలలో నుండి వచ్చే మలయ మారుతం అయితే, ఇక అగ్నిగుండంలోని నిప్పువలె చాలా దహించేది అవుతుంది –అని భావం.

(ఇలక్కాయ్) ఒకే లక్ష్యమై, అద్వితీయ లక్ష్యమై,

(నాన్) నన్ను, తనవలె, దీని బాధను భరించగలిగినది అని భావిస్తున్నాడా? మలయ మారుతాన్ని చూస్తే ఏమి చేయడం? అని వణికిపోయేదానిని కదా, నేను.

(ఇరుప్పేనే!) ప్రాణాలను ధరించలేను –అని భావం. నేను ఈ విధంగా బాధపడుతూనే ప్రాణాలను ధరించి ఉంటాను– అని అతడు భావించినవాడైతే, అది అసత్యం కాబోతుంది. నేను ప్రాణాలను ధరించలేను. నన్ను కోల్పోయిన తరువాత కూడా తాను బతికి ఉండవచ్చు –అని భావిస్తున్నాడా? అని తాత్పర్యం.

★★★★★

ఒళి వణ్ణమ్ వళైశిన్దై ఉఱక్కత్తోడివై యెల్లామ్
ఎళిమైయా లిట్టెన్నై ఈడழிయ ప్పోయినవాల్
కుళిరరువి వేఙ్గడత్తు ఎన్ కోవిన్దన్ కుణమ్బాడి
అళియత్త మేకఙ్గాళ్ ! ఆవి కాత్తిరుప్పేనే. 3

అళియత్త మేకఙ్గాళ్ = దయ చూపతగిన ఓ మేఘలలారా !, ఒళి = దేహంలోని కాంతి, వణ్ణమ్ =రంగు, వళై = వలయాలు(గాజులు), శిన్దై = మనస్సు, ఉఱక్కత్తోడు ఇవై ఎల్లామ్ = నిద్ర -అనే ఇవి అన్నీ, ఎళిమైయాల్ = నా దైన్యమే కారణంగా, ఎన్నై ఇట్టు = నన్ను ఉపేక్షించి, ఈడు అழிయ =నా సంపద అంతా పోయేటట్లు, పోయిన= తొలగిపోయాయి, ఆల్ =అయ్యో !, కుళిర్ అరువి = చల్లని కొండవాగులను కల, వేఙ్గడత్తు = తిరుమలలో వేంచేసి ఉండే, ఎన్ కోవిన్దన్ =నా శ్రీకృష్ణునియొక్క, కుణమ్= కల్యాణగుణాలను, పాడి =నోరార పాడి కీర్తిస్తూ, (ఆ పాటే ధారకంగా), ఆవి = ప్రాణాన్ని, కాత్తిరుప్పేనే = రక్షించుకోవడం నాకు సాధ్యమా !

వ్యా :- మూన్ఱామ్బాట్టు. (ఒళి యిత్యాది) ఓరుపాధియాలే పెற்றవై, స్వాభావికమానవై ఎల్లామ్ పోయ్త్తన; బాహ్యపరికరఙ్గళుమ్, ఆన్తరపరికరఙ్గలుమ్ పోయ్త్తన -ఎన్గిఱాళ్. పుఱమ్బుళ్ళ ఆభరణముమ్, ఉళ్ళుళ్ళ ఆభరణమ్ పోయ్త్తు- ఎన్గిఱాళ్. మెయ్యిలా భరణముమ్, పొయ్యిలాభరణము మిరుక్కుఅపడి. అవనోడు కలన్దు పెற்ற పుకర్, అతుక్కు ఆశ్రయమాన నిఱమ్, కழற்றి ప్పూణు మాభరణముమ్, కழற்றாతే కిడక్కు మాభరణముమ్. నిద్రైయోడేకూడ, (ఇవై యెల్లామ్)అవనుడైయ ఉభయ విభూతియిల్ పరప్పోపాతియుమ్ పోరుఙ్గాణుమ్ ఇవైయుమ్. (ఒళి వణ్ణమ్ వళై) ఇవై మెయ్యే విట్టుప్పోయిற்றిన; ఉఱక్కన్దానే కణ్ణற்று ప్పోయ్త్తతు.

ఇవై ఇప్పడి పోకైక్కుడి ఎన్? ఎన్నిల్; (ఎళిమైయాల్) నాన్ ఎళిమైపట్టిరుక్కైయాలే పోయ్త్తన- ఎన్నుతల్; పుల్లియారితే ఆపన్నరైక్కైవిడువార్. ఎన్నెళిమైయాలే- ఎన్నుతల్; తన్దాముడైయ పున్మైయాలే- ఎన్నుతల్; (ఇట్టు) పురిన్దు పారాతే శిల అచేతనఙ్గళై ప్పోకడు మాపోలే పోకట్టు. "ఒళి, వణ్ణమ్, వళై" ఎన్గిఱ ఇవై, నామ్ ఇవళుడనే కైయుమ్ మెయ్యుమ్ తీణ్డి ప్పరిమాఱినో మెన్నుమతిన్నిక్కే పోయిన; ఉఱక్కన్దానే, నామ్ కణ్ కలన్దు పరిమాఱినో మెన్నుమతిన్నిక్కే పోకట్టుప్పోయ్త్తు. ఆకిలుమ్, పోకిఱతు కణ్ణற்று ప్పోయ్త్తు. (ఈడழிయ) అవన్ పిరికిఱపోతు పిరివై యుణర్త్తి వరున్దనైయుమ్ ధరిక్కుమ్బడి స్మితమ్ పణ్ణి యణైత్తు, తన్ శెల్లామై తోற்றవిటే పోయ్త్తతు. ఇవై అఙ్గనన్నిక్కే, "శైథిల్య ముపయాన్త్యాశు" (వి.పు.5-18-29) ఎన్గిఱపడియే శడక్కెన ప్పిరిన్దు కొడునిన్దన.

(కుళిరరువి ఇత్యాది) "ఇద్దశైయిల్ గుణజ్ఞానత్తాలే ధరిత్తల్, గుణకీర్తనత్తాలే ధరిత్తల్ శెయ్యలా మెనక్కు" ఎన్గిరుక్కిఱారో ? (కుళిరరువి వేజ్గడత్తు) ఇత్తాపమ్ అద్దేశత్తై నినైక్క త్తిరుజ్గాణుమ్, సకలతాపజ్గళైయుమ్ ఆఱ్ఱవల్ల దేశమాయ్ త్తు. (ఎన్) ఇప్పోతు వన్దిలనేయాకిలుమ్ మున్బుతన్నై ఎనక్కాక్కివైత్తవఱ్ఱై మున్దుఱ మున్నమ్ తవిర్క్కవొణ్ణాతితే! (కోవిన్దన్) సర్వసులభనాన నిలైయై త్తవిర్క్క వొణ్ణాతితే ! (కుణమ్ పాడి) "సోஉశ్నుతే సర్వాన్ కామాన్ సహ బ్రహ్మణా" (తైత్తి-ఆనంద-1-2) ఎన్గిఱపడియే-అన్వయత్తిలుమ్ గుణానుభవమాకిల్ పణ్ణువతు, పిరిన్దాలుమ్ గుణజ్ఞానత్తాలే ధరిక్కలా మెన్గిరుక్కిఱారో?

(అళియత్త మేకజ్గాళ్)నీజ్గళ్ మున్నమ్ అవనైప్పోలేయాకాతొழియ ప్పెఱ్ఱేన్. అవన్ పోకట్టుప్పోన సమయత్తిలే ముకజ్గాట్టువతే, నీజ్గళ్ ! (ఆవి కాత్తిరుప్పేనే) ప్రాణనాథన్ నానో? తన్నై అనుభవిక్కుమతొழియ ప్రాణరక్షణముమ్ ఎనక్కు ప్పణియో? ఆనై ప్పణ్ణై క్కుతిరై శుమక్కవఱ్ఱో? ఒరు సర్వశక్తితొழిలై ఎన్నాలే శెయ్యలామో?

అరు :- మూన్దామ్బాట్టు. (ఒళి యిత్యాది) (ఓరుపాధియాలే) ఇత్యాది వాక్యన్గొడజ్గి మేలెల్లామ్ భజ్గ్యన్తరేణ వివరణజ్గళ్. స్వాభావికమానవై- శిన్దై, ఉఱక్కజ్గళ్. (మెయ్)- ఆత్మా. (పొయ్)- శరీరమ్. "ఓరుపాతియాలే" ఎన్గత్తై వివరిక్కిఱార్ (అవనోడిత్యాది) జ్ఞానప్రసరణ ద్వారమాకైయాలే ఆన్తఃకరణత్తై ఆత్మభూషణ మెన్గిఱతు. 'ఎల్లామ్' ఎన్గతుక్కు త్తాత్పర్యమ్ (అవనుడైయ ఇత్యాది). "ఎళిమై"- తనిమై. "ఆల్'-ఆశై. "ఇట్టు"-పొకట్టు. ఈడు-మిడుక్కు. 'ఈడழியు'-నాన్ బల మழియ ఎన్గపడి. (ఇవై అజ్గనన్టిక్కే) ఎన్గతు- ధరిప్పిక్కైక్కు ఉడలన్టిక్కే ఎన్గపడి. "కుణమ్ పాడి" ఎన్ను, గుణకీర్తనమ్ శొల్లి ఎన్గతు- గుణజ్ఞానత్తుక్కుమ్ ఉపలక్షణమాక్కి, (గుణజ్ఞానత్తాలే ధరిత్తు) ఎన్గతు; "ఆశంసేయమ్" ఇత్యాది గుణానుభవమ్ పణ్ణి ధరిక్కైక్కు ప్రసక్తి ఏతు? ఎన్న (సోஉశ్నుత ఇత్యాది). తాత్పర్యాన్తరమ్ (తన్నై యనుభవిక్కుమతొழియ ఇత్యాది). "ఆవి కాత్తిరుప్పేనే" ఎన్గతుక్కు మూన్ను తాత్పర్య ముణ్డు; నిరూపిత్తాల్ (ప్రాణనాథ నిత్యాది). (ఆనై ప్పణ్) ఎన్గ వాక్యత్తుక్కుమ్- (ఒరు సర్వశక్తి) ఎన్గ వాక్యత్తుక్కుమ్ శేర్త్తి, ఇరణ్డామ్ తాత్పర్యమ్ (తన్నై యనుభవిక్కు మిత్యాది). మూన్దావతు. (ఆనై ప్పణ్ణిత్యాది). (అనై ప్పణ్)- ఆనై శుమక్కిఱ అతిన్ శవరణై. అతావతు- ఆనై చ్చోట్టైక్కుతిరై శుమక్క మాట్టాతెన్గపడి.

మూడవ పాశురం –

అవతారిక – "అన్నిటినీ పోగొట్టుకున్న స్థితిలో ఉండే నేను స్వామితిరునామ సంకీర్తనంతో ప్రాణాలను ధరించడం సాధ్యమా? " అని అంటున్నది.

వ్యాఖ్యానమ్ – (ఒళి వణ్ణమ్ వళై శిందై ఉఱక్కత్తోడివై ఎల్లామ్ ఎళిమైయాల్ ఇట్టెన్నై ఈడழிయ పోయిన) భగవానుడు నాతో కలసిన కారణంచేత నాకు కలిగిన దేహకాంతి, వర్ణం మొదలైన దేహంలోని గొప్పతనాలు, జారిపోని గాజులు నాకు ఎల్లప్పుడూ ఉండే మనసు, నిద్ర అనే ఇవి అన్నీ నన్ను విడచి వెళ్లిపోయాయి. నాకు సహాయంగా ఉండే దేహంలోని కాంతి, వర్ణం, గాజులు అనే బాహ్యవైలక్షణ్యాలు, మనసు, నిద్ర అనే ఆంతరమైన వైలక్షణ్యాలు విడిచి వెళ్లిపోయాయి – అని అంటున్నది. ఆంటే, వర్ణం, గాజులు అనే బయట ఉండే అలంకారాలు, మనసు, నిద్ర అనే లోపల ఉండే అలంకారాలు పోయాయి –అని అంటున్నది. మెయ్యాన (నిజమైన) ఆత్మలో ఉండే ఆభరణాలు, మనసు, నిద్రలు. (నిలకడగా ఉండని) శరీరంలో ఉండే ఆభరణాలు –కాంతి, వర్ణం, గాజులు.

(ఒళి) స్వామితో కలసినప్పుడు పొందిన తేజస్సు,

(వణ్ణమ్) దానికి ఆశ్రయమైన వర్ణం,

(వళై) ఇది తొలగించి, మళ్ళీ ధరించగలిగిన ఆభరణం. ఒళి, వణ్ణమ్, శిందై– అన్ని ఇవి తొలగించడానికి వీలు లేకుండా ఉందే ఆభరణాలు,

(ఉఱక్కత్తోడు) నిద్రతో కూడా,

(ఇవై యెల్లామ్) "ఎల్లామ్" అని అన్నందు వల్ల నేను కోల్పోయినవి ఇంకా చాలా ఉన్నాయి– అవి, అతని ఉభయ విభూతుల వలె విరివిగా ఉన్నాయి, తేజస్సు, వర్ణం, గాజులు– అనే ఇవి నిజంగానే శరీరం నుండి విడచి వెళ్లిపోయాయి, కంటి నిద్ర కూడా కరుణ లేకుండా పోయింది, ఇవి ఈ విధంగా విడచి వెళ్లి పోవడానికి ఏమి కారణం? అని అంటే,

(ఎళిమైయాల్) "నా దైన్యంవల్ల –అని, చేతిని విడిచి పోయినవాని తక్కువదనంవల్ల– అని రెండు విధాలుగాను ఇక్కడ అర్థాన్ని గ్రహించవచ్చు. నా దైన్యాన్ని చూచి, నన్ను విడచి పెట్టినవి –అని, తన తక్కువ స్వభావం చేత మహాపదలో ఉండే నన్ను చేయి విడిచాడు –అని క్రమంగా తాత్పర్యం.

(విట్టెన్నై) కొన్ని అచేతన వస్తువులను ఎత్తి విసరివేసినట్లుగా, తిరిగి చూడకుండా నన్ను విసరి కొట్టి వెళ్ళిపోయాయి. తేజస్సు, వర్ణం, గాజులు అనే ఇవి.

“ మేము ఈమెను ఈమె చేతులను, శరీరాన్ని తాకి కలసి వర్తించాము– అనే స్మృతి కూడా లేకుండా వెళ్లిపోయాయి. కంటి నిద్ర కూడా, “ “నేను కంటితో కలసి వర్తించాను” అనే స్మృతి కూడా లేకుండా, నన్ను విడిచి వెళ్ళిపోయింది. ఆ విధంగా పోవడం కూడా, ఏమాత్రం దయ లేకుండా వెళ్ళిపోయింది.

(ఈడழியయ పోయిన) ఇవి, నాకుండే బలాన్ని లేకుండా చేస్తూ వెళ్లిపోయాయి. అతడు నన్ను విడిచి వెళ్లేటప్పుడు, తాను విడిచి పోవడాన్ని గూర్చి పలికి, తాను వచ్చేవరకు నేను ప్రాణాలను ధరించి ఉండేటట్లుగా చిరునవ్వుతో నన్ను హత్తుకొని, నన్ను విడచి వెళ్లడానికి మనసు లేకపోవడం ప్రకాశించేటట్లుగా విశ్లేషించాడు. ఇవి ఆ విధంగా కాకుండా,

“అనురాగేణ శైథిల్య మస్మాసు వ్రజితే హరౌ,
శైథిల్య ముపయాంత్యాశు కరేషు వలయాన్యపి”

(శ్రీ విష్ణు పురాణం –5 –18 –29)

(శ్రీకృష్ణుడు మనలను విడచి వెళ్లేటప్పుడు, అతనిలో ప్రేమచేత మనం కార్శ్యాన్ని పొందాము. మన చేతిలో ఉండే గాజులు కూడా వెంటనే జారిపోయాయి) అనే విధంగా విడిచి వెళ్ళడానికి సమయం వేచి చూస్తున్నవానివలె, అవి వెంటనే విడిచిపోయాయి.

(కుళిర్ అరువి వేంగడత్తు ఎన్ గోవిందన్ గుణమ్ పాడి అళియత్త మేగంగాళ్! ఆవి కాత్తిరుప్పేనే) ఈ స్థితిలో అతని గుణాలను అనుసంధించి గాని, గుణాలను చెప్పే గోవిందుడు మొదలైన తిరునామాలను చెప్పి గాని నేను ప్రాణాలను ధరిస్తాను– అని భావిస్తున్నాడా? అని భావం.

(కుళిర్ అరువి వేంగడత్తు) నా ఈ తాపం అతని చల్లని కొండవాగులను కలిగిన తిరుమలను భావించిన వెంటనే తీరుతుంది సుమా! అన్ని విధాలయిన తాపాలను తీర్చగలిగిన దివ్యదేశం కదా, అది.

(ఎన్) ఇప్పుడు రాకుండా, నన్ను తాపం పొందేటట్లుగా చేసేవాడు అయినా, ఇంతకు ముందు నాతో కలసినప్పుడు, తనను నా వశం చేసిన

విషయాన్ని కాదని అనడానికి వీలు లేదే! అందుచేత ఇప్పుడు కూడా అతడు నా గోవిందుడే – అని అంటున్నది.

(గోవిందన్) అందరికీ సులభుడు– అనే విషయం వ్యక్తం అయ్యేటట్లుగా గోవింద పట్టాభిషేకం చేసుకున్న స్థితిని మరచిపోగలమా? కాదనగలమా?

(గుణమ్ పాడి ఆవి కాత్తిరుప్పేనే!)
"సో ఽ శ్నుతే సర్వాన్ కామాన్ సహ బ్రహ్మణా విపశ్చితా"
(తైత్తిరీయోపనిషత్ –ఆనందవల్లి –1–2)

(ముక్త పురుషుడు భగవంతుని అన్ని కళ్యాణ గుణాలను సర్వజ్ఞుడైన పరబ్రహ్మతో కూడా అనుభవిస్తున్నాడు) అనే విధంగా భగవంతుని ధ్యానించేవారు అతనితో ధ్యానస్థితిలో కూడి ఉండేటప్పుడు గుణానుభవమే చేసేటట్లుగా, అతనికి దూరమైనప్పుడు కూడా గుణధ్యానంతోను, గుణసంకీర్తనంతోనూ ప్రాణాలను ధరించి ఉంటాను– అని భావిస్తున్నాడా? "ఆశంసేయమ్" (శ్రీరామాయణం– సుందరకాండ– 27– 14) అనే శ్లోకంలో "తస్మింశ్చ బహవో గుణాః" (అతనిలో చాలా గుణాలు ఉన్నాయి) అని గుణజ్ఞానంతో ప్రాణాలను ధరించి ఉన్న సీతాదేవి వలె నన్ను కూడా భావిస్తున్నాడా?

(అళియత్త మేగంగాళ్!) దయను చూపించే మేఘాలలారా! నన్ను విడిచి వెళ్లిన ఆ భగవంతుని వలె, నన్ను విడచి వెళ్లిన తేజస్సు, వర్ణం మొదలైనవానివలె కాకుండా, మీరు కరుణను కలిగినవారై ఉండడం నా భాగ్యంకదా! అని అంటున్నది. అతడు విడచి వెళ్లిన ఆ దుఃఖసమయంలోకూడా ముఖాన్ని చూపించే మీరు పరమ ధార్మికులు కదా.

(ఆవి కాత్తిరుప్పేనే!) ప్రాణాలను ధరించి ఉండగలనా? నా ప్రాణానికి నేను నాథుడనా? నా ప్రాణాలను రక్షించవలసిన బాధ్యత ప్రాణనాథుడైన అతనిది కదా. అతనిని అనుభవించడం తప్ప, నా ప్రాణాన్ని రక్షించుకోవడం నా కార్యం అవుతుందా? ఏనుగుకు చెందిన అలంకారాలు, కట్లు మొదలైనవానిని గుర్రాలు మోయగలవా? ఒక సర్వశక్తకార్యమైన నా ప్రాణాన్ని రక్షించే పనిని నేను చేయడం సాధ్యం అవుతుందా? అని తాత్పర్యం.

★★★★★

మిన్నాక త్త్ఎழுకిన్ఱ మేకజ్గాళ్ ! వేజ్గడత్తు
త్తన్నాక త్తిరుమజ్గై తజ్గియ శీర్ మార్వర్క్కు
ఎన్నాకత్తిళజ్గొజ్గై విరుమ్బి త్తామ్ నాళ్‌తోఱుమ్
ప్పొన్నాకమ్ పుల్కుతఱ్కు ఎన్ పురివుడైమై శెప్పుమినే. **4**

ఆకత్తు మిన్ ఎழுకిన్ఱ = శరీరంలో మెఱపులు మెఱిసే, మేకజ్గాళ్ = ఓ మేఘాల లారా!, ఎన్ ఆకత్తు = నా వక్షఃస్థలంలో ఉండే, ఇళమ్ కొజ్గై = లేలేత స్తనాలను, తామ్ విరుమ్బి = ఆ భగవానుడు ఆశపడి, పొన్ ఆకమ్ పుల్కుతఱ్కు = అందమైన తమ వక్షఃస్థలంలో ఆలింగనం చేసికోవాలనే విషయంలో, నాళ్ తోఱుమ్ = నిత్యం, ఎన్ పురి వుడైమై = నాకు ఆశ కల్గి ఉండే రీతిని, వేజ్గడత్తు =తిరుమలలో, తన్ ఆకమ్ = తన తిరుమేనిలో, తిరు మజ్గై తజ్గియ శీర్ మార్వర్క్కు = పిరాట్టి వేంచేసి ఉండే వక్షః స్థలాన్ని కల్గిన భగవానునకు, శెప్పుమిన్ = చెప్పండి.

వ్యా : - నాలామ్బాట్టు. (మిన్నాకత్తిత్యాది) అవనై ప్పిరిన్దిరుక్కిఱ సమయత్తిలే మఱక్కవొట్టాతే, అవన్ వడివుక్కు పోలియాన ఉజ్గళ్ వడివై క్కాట్టి అవనై స్మరిప్పిక్కిఱ నీజ్గళ్, వల్లికోళాకిల్ నాను మవనుమ్ శేరుమ్బడి కారియమ్ పారికోళ్. మేఘుజ్గళానవై తమ్మిల్ ఉరోశినవాఱే నడువే ఎழுవతొన్ఱిఱే మిన్నావతు. మిన్నానతు ఆకత్తిలే ఎழுకిఱ మేఘజ్గళెన్నుతల్, మిన్నానతు- ఆకాశత్తిలే తోన్ఱుమ్బడి ఎழுకిఱ మేఘజ్గళెన్నుతల్. తన్ వడివిలిల్ ఇరుట్చైక్కు క్కైవిళక్కు ప్పిడిత్తు క్కాట్టువారైప్పోలే, మిన్నికొణ్డు సఞ్చరియానిన్ఱవనాయ్‌త్తు. (మేకజ్గాళ్) నడువే పెరియవుడైయార్ వన్దు తోన్ఱినాప్పోలే యిరున్దతీ- అవనై ప్పిరిన్దు నోవుపడుకిఱ సమయత్తిలే నీజ్గళ్ వన్దు తోన్ఱినపడియుమ్. (వేజ్గడత్తు)కడలై క్కడక్కవుమ్, విరోధి పోక్కవుమ్ వేణ్డావే ఉజ్గళుక్కు; కలజ్గా ప్పెరునకరత్తేఱ ప్పోక చ్చొల్లుకిఱేను మన్ఱే!

(తన్నాక త్తిరుమజ్గై తజ్గియ శీర్ మార్వర్క్కు) అణైత్తల్లతు ధరిక్కవొణ్ణాత వడివు పడైత్తవర్క్కు. పిరాట్టి "అకలకిల్లే నిఱైయుమ్" (తిరువాయ్-6-10-10) ఎన్ఱు విరుమ్బి నిత్యవాసమ్ పణ్ణుమ్ వీఱుడైయ మార్వు పడైత్తవర్క్కు. తాన్ ఉళళాకైక్కాకవుమ్, తన్ సత్తై పెఱుకైక్కాకవుమ్- పిరాట్టి నిత్యవాసమ్ పణ్ణుమ్ మార్వు పడైత్తవర్క్కు. "అళవుడైయరాయిరుప్పార్ అణైన్దల్లతు ధరియాత ఉడమ్బై, పుతియరాయ్ అశైప్పట్టవర్కళుక్కు విట్టాల్ ఆన్ఱప్పోమో?" ఎన్ఱు శొల్లుజ్గోళ్; ఎనక్కు ప్పురుషకార మిల్లామల్ ఇழுక్కిఱేనన్ఱే ! ప్రణయకథై ఇన్ఱిరున్దు శిలర్ ఓతువిక్క వేణ్డావే తమక్కు!

(ఎన్నాకత్తిళజ్గొజ్గై విరుమ్బి) పిరాట్టిములై యెழுన్దాఱ్పోలేయో నాన్ ములై

యెழுన్దపడి; "తత్తస్య సదృశం భవేత్" (రామా.సుంద-39-30) ఎన్ఱు ఆటియిరుక్క లామ్బడియో నాన్ ములై యెழுన్దపడి. (ఇళఙ్గొజ్ఞై) శొల్కేళా ప్రజైకళైప్పోలేయాయ్త్తు ములైకళిన్ పడి. "విషయత్తై క్కాట్టుకిఱతు" ఎన్ఱాల్ ఆటియిరుక్కమాట్టాతవై. "ఎన్ కొఙ్గై కిళర్న్దు కుమైత్తు" (నాచ్చి.తిరు-5-7) ఎన్నక్కడవతిఱే. (ఇళమ్ కొఙ్గై విరుమ్బి త్తామ్) "గాత్రై శ్శోకాభికర్శితైః సంస్పృశేయమ్" (రామా.సుంద-40-3) ఎన్నుమాపోలే ఒరువర్ పట్టిని విడ ఒరువర్ జీవిక్కుమాపోలే ఆకవొణ్ణాతు; విడాయ్త్త ఇక్కరణఙ్గళాలే నాన్ అఱైయుమ్బడి పణ్ణు. (నాడోఱుమ్) కాల మెల్లామ్. ఆశైప్పడుకిఱపోతే, కాలమెల్లా మనుభవిక్కవేణు మెన్ఱు ఆశైప్పడుమ్బడి యిరుక్కిఱతుకాణుమ్ విషయన్దాన్. (తన్నాక త్తిరుమఙ్గై తఙ్గియ శీర్ మార్వన్) పొన్నాక ముణ్డు- వీఱుడైయ ఆకమ్; (ఎన్నాక త్తిళమ్ కొఙ్గై-తామ్ విరుమ్బి- నాళ్తోఱుమ్- పొన్నాకమ్ పుల్కుతఱ్కు, ఎన్ పురివుడైమై) నినైవాలే ధరిక్కవల్లవళల్లళాయ్త్తు ఇవళ్.

(ఎన్ పురివుడైమై) తాముమ్, నానుమాయ్ క్కలన్దిరున్దపోతు తమ్ పురివుడైమైయే యిఱే కేట్టుప్పోన్దతు. ఒరుతలైయిల్ ఆశైయేయాయ్త్తు క్కేట్టుప్పోన్దతు. ఇప్పోతు మఱ్ఱప్పడియేయాయ్, నాన్ విరుమ్బుకిఱ పడియై చ్చొల్లుఙ్గోళ్. రక్ష్యరక్షకభావమ్ మాఱాడిఱ్ఱెన్ఱు శొల్లుఙ్గోళ్. "తమ్ స్వరూపముమ్, ఎన్ స్వరూపముమ్ అழிన్దతు" ఎన్ఱు శొల్లుఙ్గోళ్. "తాన్ నినైత్తు ప్పెఱు మతువుమ్ స్వరూపహాని" ఎన్ఱుపోలే కాణుమ్ ఇవళ్ తాన్ నినైత్తిరుప్పతు. (శెప్పుమినే) తన్దాముక్కు ఇల్లాతవై కేట్టఱియవేణుమిఱే; నన్దలైయిల్ కుఱై తీర అఱివిత్తుప్పోరుఙ్గోళ్.

అరు :- నాలామ్బాట్టు. (మిన్నాకత్తిత్యాది) నామైకదేశే నామగ్రహణ మెన్గిఱ న్యాయత్తాలే "ఆకాయమ్" ఎన్న వేణ్డిన విడత్తిలే, "అకమ్" ఎన్ఱు కడైక్కుఱైత్తలాయ్, ఆకాశ మెన్నుమ్ పేర్ పెఱ్ఱు క్కిడక్కిఱతు. ఆకైయాలే "మిన్నానతు- ఆకత్తిలే" ఎన్ఱు కూట్టువతు; ఇరణ్డా మర్థత్తుక్కు "మిన్నాక త్తెழுకిన్ఱ" ఎన్ఱు పడి భేదమ్ కొళ్వతు; "నాకమ్"- ఆకాశమ్. ఇతు శొన్నతుక్కు త్తాత్పర్యమ్ (తన్ వడివిలిత్యాది) కీழ் - తాత్పర్యమ్; మేల్- శబ్దార్థమరుళిచ్చెయ్ కిఱార్ (తానుళళాకైక్కిత్యాది). "తిరుమఙ్గై తఙ్గుకిఱ మార్వు" ఎన్ఱపోతే అఱైత్తల్లతు ధరిక్కవొణ్ణాతెన్నుతల్; అన్ఱిక్కే, "శీర్" ఎన్ఱతుక్కు త్తాత్పర్యమాతల్. వివరణమ్ (పిరాట్టి యిత్యాది). "తిరుమఙ్గై -శీర్-మార్వర్క్కు" ఎన్ఱతుక్కు మూన్ఱు తాత్పర్యమ్ (అళవుడైయరా యిత్యాది వాక్యత్రయముమ్) (పుతియరాయ్ ఆశైప్పట్టవర్కళై ప్పోకవిట్టాల్) ఎన్ఱతు- సంశ్లేషరసమఱియామల్ ఆశైప్పట్టవర్కయ్ ఆళ్- అదు కిడైయావిట్టాల్ ఆఱియిరుక్క క్కూడుమ్, రస మఱిన్ద ఎనక్కు అవర్కళైప్పోలే అఱియిరుక్కప్పోమో!- ఎన్ఱపడి. "ఆకమ్"- ఉడమ్బు. "ఇళఙ్గొఙ్గై" -ఆశైప్పట్ట కొఙ్గై. "ఇళఙ్గొఙ్గై" ఎన్ఱు-తన్నై ప్పఱ్ఱి ములైక్కుణ్డాన

వ్యావృత్తి. "ఇళఙ్కొళ్దై" ఎన్టు- శౌత్కేళా ప్రజై ఎన్రతే, ఇప్పడి క్కూడుమో? అచేతనమన్రో? ఎన్న, అరుళిచ్చెయ్‌కిఱార్ (గాత్రై రిత్యాది). ఇతుక్కర్థమ్ (ఒరువర్ పట్టిని యిత్యాది) "పుల్‌కుతల్"- తழுవుతల్. "పురివు" - విరుప్పమ్. "పుల్‌కుతఱ్కు ప్పురివుడైమై' ఎన్రాల్పోరాతో; "నాడోఱుమ్" ఎన్న వేణుమో ? ఎన్న; అరుళిచ్చెయ్‌కిఱార్ (ఆశైప్పడుకిఱపోతే యిత్యాది). (నినైవాలే) ఎన్రతు- అత్తలైయిల్ నినైవాలే ఎన్రపడి.

(ఒరు తలైయిలాకై) - ఈశ్వరనుడైయ ఆశై ఎన్రపడి. "ఎన్ పురివుడైమై" ఎన్రతుక్కు స్వాపదేశత్తిలే తాత్పర్యాన్తరమ్ (రక్ష్యరక్షకేత్యాది). వివరణమ్ (తన్ స్వరూప మిత్యాది).ఇత్తాల్ తాత్పర్యమ్ (తాన్ నినైత్తు ఇత్యాది). తాత్పర్యాన్తరమ్ (నన్దలైయిల్ ఇత్యాది)."మిన్నాక త్తెழுకిన్ర మేకఙ్గాళ్- ఎన్నాకత్తిళఙ్కొళ్దైయై-తామ్- విరుమ్బి 'ఎన్ పొన్నాక త్తోడే అవన్ పుల్‌క వేణుమ్' ఎన్టు నాడోఱు ముణ్డాన ఎన్‌పురి వుడైమైయై వేఙ్గడత్తు త్తన్నాక త్తిరుమఙ్గై తఙ్గియ శీర్ మార్వర్‌క్కు శెప్పుమిన్" ఇత్యన్వయః. "విరుమ్బి"- కొణ్డైయై ఆశైప్పట్టు.

నాల్గవ పాశురం –

అవతారిక – "పురుషకారస్వరూపిణి అయిన లక్ష్మీదేవిని ముందుంచుకొని, తన అభిమతాన్ని శ్రీవేంకటేశ్వర స్వామి సన్నిధిలో విన్నపించ"మని ఇందులో కోరుతున్నది.

వ్యాఖ్యానమ్ – (మిన్నాగత్తు ఎழுగిన్ర మేగంగాళ్) "నీలతోయదమధ్యస్థా విద్యుల్లేఖేవ భాస్వరా" (తైత్తిరీయమ్ –నారాయణం –11) (నీల మేఘాన్ని మధ్యలో కలిగిన మెరుపు తీగ వలె ప్రకాశిస్తున్న పరమాత్మ యొక్క తిరుమేని), "నీల ముండ మిన్నన్న మేని" (తిరువిరుత్తం–20) (నీలమేఘాన్ని కబళీకరించిన మెరుపుతీగవంటి తిరుమేని) అని ఉభయ వేదాంతలలోనూ చెప్పినట్లుగా, అతనితో సాటి వచ్చినందున అతనిని విశ్లేషించిన కాలంలో నేను అతనిని మరువడానికి వీలులేని విధంగా అతని రూపంతో పోలిన రూపాన్ని చూపించి, అతనిని గుర్తు. చేసే మీరు, సాధ్యం అయితే, నేను అతడు మళ్ళీ కలిసేటట్లుగా ప్రయత్నం చేయాలి– అని భావం. మేఘాలు ఒకటితో ఇంకొకటి కలిసేటప్పుడు మెరపు మధ్యలో పుడుతుంది కదా. దానినే "ఆగత్తు ఎழுగిన్ర" అని తెలియజేసింది. లేక,

“మిన్ నాగత్తు ఎழுగిన్ఱ” అని పదవిభాగాన్ని చేసి, నాకమ్ అనే పదం ఆకాశాన్ని తెలుపుతుంది కనుక మెరుపు ఆకాశంలో ప్రకాశించేటట్లు పైకి వచ్చే మేఘాలలారా! అనే అర్థాన్ని కూడా చెప్పవచ్చు. మెరుపు వంటి లక్ష్మీదేవిని తన శరీరంలో అతడు కలిగి ఉండేటట్లు, ఇవి కూడా మెరుపులను తమ మధ్యలో కలిగిన గొప్ప మేఘాలై ఉన్నాయి. చీకటితో సమానమైన నల్లని వర్ణాన్ని కలిగిన మేనిని చేతి దీపంవలె కాంతిని కలిగినదై, వక్షస్సులో వేంచేసి ఉండే లక్ష్మీదేవిని పురస్కరించుకొని దర్శింప చేసే భగవంతునివలె, ఇవి కూడా మెరుపులు అనే చేతి దీపాలను పురస్కరించుకొని, తమ నల్లని మేనిని దర్శింప చేస్తూ సంచరిస్తున్నాయి.

(మేగంగాళ్!) సీతాదేవిని రావణుడు అపహరించుకుని తీసుకొని పోయిన గొప్ప ఆపత్సమయంలో, మధ్య దారిలో జటాయువు ఎదురుపడినట్లుగా ఉన్నది, అతనిని విశ్లేషించి నేను బాధ పడే ఈ సమయంలో మీరు వచ్చి నాకు కనిపించడం అనేది– అని తాత్పర్యం.

(వేంగడత్తు) హనుమంతుని వలె సముద్రాన్ని దాటడం గాని, శత్రువులను సంహరించడంగాని అక్కరలేదు కదా, మీకు. “ “కలంగా ప్పెరు నగరమ్” (మూన్ఱామ్ తిరువందాది– 51) (కాలకృత పరిణామం లేని గొప్ప నగరం అయిన పరమపదం) అని చెప్పబడే శ్రీవైకుంఠానికి మిమ్ములను నేను దూతలుగా పంపడం లేదు. మీకు చాలా సులభంగా వెళ్లడానికి వీలైన, మేఘాలు సంచరించే శిఖరాలను కలిగిన, ఉత్తర దిక్కులో ఉండే వేంకటాచలానికి కదా, మిమ్ములను దూతలుగా పంపుతున్నాను.

(తన్నాగ త్తిరుమంగై తంగియ శీర్ మార్వర్క్కు) “సంశ్లేషిస్తే తప్ప ప్రాణాలను నిలుపుకోలేని రూపాన్ని కలిగినవాడు అయినందున మిమ్ములను దూతలుగా పంపుతున్నాను “ అని అంటున్నది. లక్ష్మీదేవి” అకలకిల్లేన్ ఇఱైయుమ్” (తిరువాయ్ మొழி–6–10–10) (ఒక్క క్షణం కూడా విడచి ఉండలేను) అని

ఆమె భగవానుని వక్షస్సులో ఎల్లప్పుడూ ఉండే సమయంలోనే, ఏ విశ్లేషం వస్తుందో! ఏమో! అని భయపడి అనుసంధిస్తూ ఎల్లప్పుడూ సంశ్లేషించి ఉండాలని ఆశపడి నిత్యవాసం చేసే గొప్పతనాన్ని కలిగిన వక్షఃస్థలాన్ని కలిగినవానికి– అని అర్థం. గోదాదేవి వలె ఆ భగవంతుని వక్షస్సును సంశ్లేషించాలని ఆశపడే దేవేరులను పురుషకారంగా చేసుకొని చేర్చి, తన సత్తను పొందించడం కోసం, తన సత్తను పొందడం కోసం లక్ష్మీదేవి ఎల్లప్పుడూ నిత్యవాసం చేసే వక్షస్సును కలిగినవానికి– అని భావం. గొప్ప జ్ఞానాన్ని కలిగినది అయిన లక్ష్మీదేవి ఆలింగనం చేసుకుంటే తప్ప ప్రాణాలను ధరించడం సాధ్యం కాని తిరుమేనిని, అనుభవంలో క్రొత్తగా ఆశపడే నాకు అనుగ్రహించకుండా నా చెయ్యి విడిస్తే, నాకు సహించడం సాధ్యం అవుతుందా? అని చెప్పండి. పురుషకారంగా లక్ష్మీదేవి వక్షస్సులోనే ఉండేటప్పుడు, నేను అతనిని పొందకుండా కోల్పోవడంతగినదేనా? "లక్ష్మీ దేవిని వక్షస్సులోనే ఉంచుకొని ఆలింగనం చేసుకునేవాడు అయినందున, ప్రేమ లక్ష్యాన్ని ఈనాడు కొందరు నేర్పవలసిన ఆవశ్యకత లేదు కదా, నీకు"– అని చెప్పండి– అని భావం.

(ఎన్నాగత్తు ఇళంకొంగై విరుంబి) లక్ష్మీదేవి వయస్సులో పెద్దది అయినందున, ఆమె వక్షస్సు పాతది. నా వక్షస్సు నవీనమైనది కనుక, మిక్కిలి గొప్పతనాన్ని కలిగినది–అని భావం.

"శరై స్తు సంకులాం కృత్వా లంకాం పరబలార్థనః,
మాం నయేద్యది కాకుత్ స్థః తత్ తస్య సదృశం భవేత్"

(రామాయణం –సుందరకాండ– 39 –30)

శత్రువుల బలాన్ని అణచ గలిగినవాడైన శ్రీ రాముడు లంకను తన బాణాలతో కలతను పొందించి, నన్ను తీసుకొని పోయేవాడైతే, ఆ విధంగా చేయడం అతనికే తగినది) అని చెప్పిన విధంగా, సహించి ఉండేటట్లుగానా, నా స్తనాలు ఉన్నవి?

(ఇళంకొంగై) తల్లి చెప్పిన మాటను కూడా వినని బిడ్డలవలె ఉండే నా ఈ స్తనాలు అతని వక్షస్సులో కొంచెంగా సహించి సంశ్లేషించవచ్చు– అని అంటే, ఆ

మాటను సహించ లేకుండా ఉన్నాయి. “ఎన్ కొంగై కిళర్ న్దు కుమైత్తు క్కుతుకలిత్తు ఆవియై ఆకులమ్ శెయ్యుమ్” (నాచ్చియార్ తిరుమొழி–5–7) (నా స్తనాలు పెరిగి పెద్దవై, మిక్కిలి ఉత్సాహాన్ని కలిగినవై. నా ప్రాణాన్ని ద్రవింపజేసి వ్యాకులం కలిగిస్తున్నవి) అని ఈ గోదాదేవియే పలికినది కదా.

(ఇళంగొంగై విరుంబి త్తామ్)

“యథా తం పురుషవ్యాఘ్రం గాత్రైః శోకాభికర్శితైః,

సంస్పృశేయం సకామాహం తథా కురు దయాం మయి”

(రామాయణం –సుందరకాండ– 40–3)

(దుఃఖంవల్ల వాడి ఉండే నా అవయవాలతో నేను ఆ నరశ్రేష్ఠుడైన శ్రీ రాముని ఆశతో తాకేటట్లుగా నీవు నా విషయంలో అనుగ్రహం చూపించాలి) అని సీతాదేవి పలికినట్లుగా, నా స్తనాలు రెండు చేతన సమాధితో అతని వక్షస్సును ఆలింగనం చేసుకోవాలనే కోరికను కలిగినవి అయినందున, ఆ రెండు కూడా సంశ్లేషించాలి. ఒకరు ఉపవాసంతో ఉంటే, ఇంకొకరు కడుపు నిండుగా భుజించినట్లుగా, ఈ శరీరం అతనిని సంశ్లేషించకుండా ఉపవాసం ఉండి, ప్రాణాలను విడువగా, ఇంకొక జన్మను ఎత్తి ఆ శరీరంతో సంశ్లేషించే స్థితి కలుగకూడదు. ఆశపడిన ఈ స్తనాలతోనే నేను అతనిని ఆలింగనం చేసుకునేటట్లు చేయండి –అని అంటున్నది.

(నాళ్ తోఱుమ్) అన్ని సమయాలలో ఆశపడేటప్పుడు, సర్వకాలం అనుభవించాలి– అని ఆశపడేటట్లుగా ఉండేది కదా, ఈ విషయం. “ఇళంకొంగై తామ్ విరుంబి” అనే ప్రయోగానికి లేత స్తనాలను భగవంతుడు ఆశపడి– అనే ప్రతిపదార్థంలో చూపించినట్లుగాను అర్థాన్ని గ్రహించవచ్చు.

(త్తన్నాగ త్తిరుమంగై తంగియ శీర్ మార్వర్క్కు ఎన్నాగత్తు ఇళంగొంగై విరుంబి త్తామ్ నాళ్ తోఱుమ్ పొన్నాగమ్ పుల్గుదఱ్కు ఎన్ పురివుడైమై) ఇక్కడ

"పొన్నాగమ్" అనేదానికి "గొప్పతనాన్ని కలిగిన వక్షస్సు" అనే అర్థం వస్తుంది. "అతని గొప్పతనాన్ని కలిగిన వక్షస్సును ఆలింగనం చేసుకోవడానికి నా ఆశను తెలుపండి" –అని చెప్పినందున, ఇంతకుముందే అతనితో కలసిన స్మరణ చేత ప్రాణాలను ధరించగలిగిన శక్తిని కలిగినది కాదు, ఈమె –అని తెలుస్తున్నది.

(ఎన్ పురివుడైమై) అతనితో కలసి ఉండేటప్పుడు, పురుషోత్తముడు కనుక, అతడు తన ఆశను చెప్పగా, ఈమె తన స్త్రీత్వానికి తగినట్లుగా వినేటట్లుగానే ఉన్నది. స్వతంత్రుడైన మగవాని ఆశయే పరతంత్రమై, ఉత్తమ నాయకి అయిన ఈమె మౌనంగా ఉండి విన్నది. ఇప్పుడు విశ్లేష దుఃఖంచేత స్త్రీత్వానికి తగని విధంగా దూతలను పంపించడం మొదలైన అతిప్రవృత్తులను చేసే స్థితి ఏర్పడినందున, "నా ఆశను అతనికి చెప్పండి" అని అంటున్నది. సొత్తును కలవాడు తన సొత్తును పొందడానికి ఆశ పడవచ్చునే తప్ప, సొత్తుదారుని పొందడానికి సొత్తుఆశపడడం తగదు. ఇప్పుడు సొత్తు దారుని పొందడానికి సొత్తు ఆశ పడడానికి ఆరంభించినందున రక్ష్యరక్షక భావం మారిపోయింది– అని, " మన ఇద్దరి స్వరూపం పాడైపోయింది అని చెప్పండి" అని అంటున్నది. " తాను అతనిని ఆశపడి, దూతలను పంపించడం మొదలైన కార్యాలను చేసి అతనిని పొందడం కూడా తన స్వరూపానికి తగదు" అని కదా ఈమె భావిస్తున్నది.

(శెప్పుమినే) అతనివద్ద లేని గొప్ప ప్రేమ నా వద్ద ఉండే విషయం మీ వల్ల అతడు వినే తెలియాలి– అని భావం. " దేశికాః తత్ర దూతాః" (తాత్పర్య రత్నావళి –3) (ఆచార్యులు ఈ విషయంలో దూతలు. దూతలుగా పంపబడే మేఘాలు మొదలైనవి స్వాపదేశార్థంలో ఆచార్యులను సూచిస్తాయి) అనే విధంగా పురుషకార భూతులను చూచి, "నేను అతనితో చేరకుండా ఉండే కొరత తీరేటట్లు మీరు నా స్థితిని అతనికి తెలియజేయండి" అని అంటున్నది.

★★★★★

వాన్ కొణ్డు కిళర్న్దెழுన్ద మాముకిల్‌కాళ్! వేఙ్గడత్తు
త్తేన్ కొణ్డ మలర్ శితఱ త్తిరణ్డేఱి ప్పొழிవీర్‌కాళ్ !
ఊన్‌కొణ్డ వళ్ళుకిరాల్ ఇరణియనై యుడలిడన్దాన్
తాన్‌కొణ్డ శరివళైకళ్ తరుమాకిల్ శాఱ్ఱుమినే. 5

వేఙ్గడత్తు = తిరుమలలో, తేన్ కొణ్డ మలర్ శితఱ = తేనె నిండుగా ఉండే పుష్పాలు చింది పడేటట్లుగా, తిరణ్డు ఏఱి పొழிవీర్ కాళ్ = గుంపులు గుంపులుగా ఆకాశంలోకి వచ్చి, వర్షాన్ని కురిసేవిగాను, వాన్ కొణ్డు కిళర్న్దు ఎழுన్ద = ఆకాశాన్ని కబళీకరించి, ఉన్నతంగా వృద్ధి చెందినవిగాను ఉండే, మా ముకిల్‌కాళ్ = కాలమేఘాల లారా!, ఊన్ కొణ్డ వళ్ ఉకిరాల్ = బలాన్ని కల్గినవై, పదునుగా ఉండే నఖాలతో, ఇరణియనై ఉడల్ ఇడన్దాన్ తాన్ =హిరణ్యకశిపుని శరీరాన్ని బ్రద్దలు చేసిన స్వామి, కొణ్డ = నా దగ్గరనుండి కొల్లగొట్టుకొనిపోయిన, శరి వళైకళ్ = చేతిగాజులను, తరుమ్ ఆకిల్ = తిరిగి ఇచ్చేటట్లయితే, శాఱ్ఱుమిన్ = నా అవస్థను స్వామికి తెలుపండి.

వ్యా :- అక్షామ్బాట్టు. (వాన్ కొణ్డు) తఙ్గళుక్కు వాసస్థాన మఱుమ్బడి వన్దు తోన్ఱానిన్ఱన. నమ్ కుడియిరుప్పెన్ఱు, పరిహరిక్క అఱికిఱన విల్లై. "అపరిచ్ఛిన్న-మాయిరుక్కు మాకాశమ్" ఎన్ఱిఱే ప్రసిద్ధి; అత్తై ప్రథమపరిస్పన్దత్తాలే గ్రసిత్తుక్కొణ్డు, పిన్నైయుమ్ అతినళవల్లాతపడియాక క్కిళరానిన్ఱతాయ్‌త్తు. ఇవఱ్ఱిన్ ఒరుమైప్పాడిరుక్కిఱపడి ఇవ్వళవన్ఱెన్ఱు తోఱ్ఱానిన్ఱనవాయ్‌త్తు. (వేఙ్గడత్తిత్యాది) నల్లత్తై అழிక్కిఱ విత్తాల్ ఎన్న ప్రయోజన ముణ్డు? నానుమ్ అవనుమ్ శేరుమ్బడి కారియమ్ పారికోళ్, వల్లికోళాకిల్. నీఙ్గళెల్లారుమ్ కూడి త్తిరణ్డు పెరియ కిళర్త్తియోడే పూక్కళழிయ క్కారియమ్ పార్క్కిఱికోళిత్తనైయితే ! ఇత్తాల్ ఎనక్కెన్న ప్రయోజన ముణ్డు ? ఒరు మాలై యవనోడే శేరుమ్ వழி ఉణ్డాకిల్ పారికోళ్. తేన్ మిక్కిరున్దుళ్ళ మలర్‌కళానవై శితఱుమ్బడి తిరణ్డేఱి వర్షిక్కిఱ నీఙ్గళ్. ఎన్ విరోధియై నీఙ్గళ్ పోక్కిన ఇత్తాల్, నాన్ అవనోడే శేర్న్దేనానేనో ? "నేమాన్ పుష్పఫలద్రుమాన్" (రామా.సుంద-16-25) ఎన్ఱిఱే ఇవళుక్కిరుక్కిఱతు. ఉనక్కు నాఙ్గళ్ శెయ్యవేణ్డువతెన్? ఎన్నాప్పోలే ఇరున్దన.

(ఊన్ కొణ్డ ఇత్యాది) తశైన్దు కూరితాన ఉకిరాలే. (ఇరణియనై యుడలిడన్దాన్) తమప్పన్ పకైయాక, మకనుడైయ ప్రతిజ్ఞాసమకాలత్తిలే వన్దు తోఱ్ఱి, అవన్ విరోధియై ప్పోక్కినవన్. తమప్పనిల్ అణ్ణియారిల్లైయితే; ఇప్పడి యిరుక్క, అవనిల్ అణ్ణియనాయ్ ఉతవినవన్. "పిఱర్ పకైయానాల్ ఉతవు మవన్, తాన్ పకైయానాల్ ఉతవలాకాతో ?" ఎన్ఱు శొల్లుకిఱాళెన్ఱు శొల్లుజ్గోళ్. తన్నై ప్పేణాతే వన్దు విరోధియై ప్పోక్కుమవన్. తన్నైప్పేణాతే వరచ్చొల్లుకిఱేనన్ఱే, తన్నై ప్పేణ నాన్ పిழைప్పనే. "ఎన్ పరువత్తిలే ఓరాణుక్కు

ఉతవినవన్ ఎనక్కు ఉతవలాకాతో ?" ఎన్రు శొన్నే నెన్రు శొల్లుజ్గోళ్. (ఊన్ కొణ్డ వళ్ళుకిరాల్) ఆశ్రితవిరోధికళై త్తానే కైతొడనాయ్ ప్పోక్కుమవన్.

(ఇరణియనై యిత్యాది) విరోధియై ప్పోక్కవుమ్ త్తన్నై అఴియమాఱవుమ్ వేణుమెన్రు శొల్లుకిఱ్ఱే నల్లేన్, తన్నుడైమై తాన్ పెఱువాళెన్రు నినైక్కవమైయుమ్. (శరి వళైకళ్) కఴలుకిఱ వళైకళెన్నుతల్. శరియుమ్ వళైయు మెన్నుతల్. అవన్ వన్దాలుమ్ తొజ్గాతుపోలే కాణుమ్. (తరు మాకిల్) తారాతొఴికైయే స్వభావ మెన్రిరుక్కిఱాళ్. స్వతన్త్రరాయిరుప్పార్ తారాతొఴియిలుమ్ ఒఴివరిఱ్ఱే; ఆనాలుమ్ నమక్కు నశైయఱాతిఱ్ఱే. (శాఴ్ఴుమినే) అవన్ తరిలుమ్ తరుకిఱాన్; తవిరిలుమ్ తవిరుకిఱాన్; నీజ్గళ్ అఱివిత్తు ప్పోరుజ్గోళ్.

అరు :- అఙ్ఞామ్బాట్టు. (వాన్ కొణ్డు ఇత్యాది) "కొణ్డు" ఎన్రు అఘటితత్తై చ్చెయ్‌తాఱ్పోలే శొల్లుకైక్కు, ఆకాశత్తుక్కు అతిశయ మేతు? ఎన్న; అరుళిచ్చెయ్‌కిఱార్ (అపరిచ్ఛిన్నమ్ ఇత్యాది). (ఆకాశత్తై-గ్రసిత్తుక్కొణ్డు) విఴుజ్గిక్కొణ్డు ఎన్రపడి. "కిళర్‌న్దెఴున్ద" ఎన్రత్తాలే ఫలితమ్ (ఇవఴ్ఴినిత్యాది). (ఒరు మాలై) ఎన్రతు- విడాయ్‌త్తార్ నాక్కు ననైక్క ప్పోరు మెన్నుమాపోలే అభినివేశాతియమ్. "మలర్ శితఱ త్తిరణ్డేఱి ప్పొఴివీర్‌కాళ్" ఎన్రతుక్కు త్తాత్పర్యాన్తరమ్ (ఎన్ విరోధియై యిత్యాది). పూక్కళ్ విరోధియాయ్, అసహ్యమా యిరుక్కుమో? ఎన్న, అరుళిచ్చెయ్‌కిఱార్ (నేమా నిత్యాది). "తమప్పనిల్" ఎన్రు తొడజ్గి మేలెల్లామ్- తాత్పర్యభేదజ్గళ్. "ఉకిరాల్" ఎన్రుమతుక్కు త్తాత్పర్యమ్ (ఆశ్రితవిరోధీత్యాది) (ఉడైమై)- వళై "కఴలుకిఱ వళై" ఎన్రు సామాన్యమాయ్. ఇరుక్కైయైప్పఴ్ఴ త్తాత్పర్యమ్. (అవన్ వన్దాలు మిత్యాది) "ఆకిల్" ఎన్ర యదిశబ్దత్తుక్కు తారామైయై నిశ్చితమాక్కి త్తాత్పర్యమ్ (తారాతొఴికైయే ఇత్యాది). అన్రిక్కే, "తరుమ్ ఆకిల్" ఎన్రు పిరిత్తు "తరుమ్" ఎన్రతుక్కు - తరుకైయే నిశ్చిత మెన్రర్థ మాక్కి, "ఆకిల్" ఎన్ర యదిశబ్దత్తుక్కు త్తాత్పర్యమ్. (స్వతన్త్రరా యిత్యాది). మున్దిన అర్థత్తిలే నోక్కాక్కి త్తారామైయే నిశ్చితమానాల్. "శాఴ్ఴుమిన్" ఎన్బానేన్? ఎన్న; అరుళిచ్చెయ్‌కిఱార్ (ఆనాలుమ్ నమక్కిత్యాది) ఇరణ్డా మర్థత్తిలే నోక్కాక (అవన్ తరిలు మిత్యాది).

ఐదవ పాశురం –

అవతారిక – భక్తుల విరోధులను పోగొట్టేవాని వద్ద తన స్థితిని విన్నపించమని ఇందులో కోరుతున్నది.

వ్యాఖ్యానమ్ – (వాన్ కొణ్డు కిళర్ న్దెఴున్ద మాముగిల్ కాళ్) "తమ నివాసస్థలం అయిన ఆకాశాన్ని వ్యాపించి, పైకి వచ్చిన ఓ మేఘాలలారా!" అని అర్థం. "మనం

ఉండే చోటు కదా" అని చూడకుండా ఆకాశం అంతటినీ ఆక్రమించాయి. ఆకాశం అంతు లేనిది అని ప్రసిద్ధి కదా. అటువంటి, విశాలమైన ఆకాశాన్ని కనిపించిన క్షణంలోనే కబళీకరిస్తూ కనిపించి, తరువాత దానిని కూడా మించి పైకి వచ్చాయి, ఈ మేఘాలు. ఈ పనిని చేసేటప్పుడు మేఘాలు అన్నీ ఒకటిగా చేరి పనిచేస్తున్నాయి. ఈ ఆకాశం కూడా వీటికి చోటు చాలదు– అని భావించేటట్టుగా ఇవి పైకి వస్తున్నాయి.

(వేంగడత్తు త్తేన్ కొణ్డ మలర్ శిదఱ త్తిరణ్డేఱి ప్పొழிవీర్గాళ్) మకరందాన్ని కలిగిన పువ్వులు అనే మంచి వస్తువులను చెదరిపోయేటట్లుగా చేయడం వల్ల మీకు ఏమి ప్రయోజనం ఉన్నది? నేను, భగవంతుడు కలిసేటట్లుగా దూతలుగా వెడితే మీకు ప్రయోజనం ఉన్నది– అని భావం. మేఘాలు అనే మీరు అందరూ కూడి కలసి ఉండి, గొప్ప విజృంభణతో చేసే కార్యం ఏమి? అని చూస్తే, పువ్వులను చెదరిపోయేటట్లుగా చేయడమే అవుతున్నది. ఇందువల్ల నాకు ఏమి ప్రయోజనం ఉన్నది? ఈ విధంగా పువ్వులను చెదరిపోయేటట్లుగా చేయడం మానివేసి, పూమాలవలె సుకుమారమైన శరీరాన్ని కలిగినదాననై, కోదై (పూమాలిక) అనే పేరును కలిగినదానను అయిన నేను అతనితో కలిసే మార్గం ఉన్నదేమో, చూడండి.

"నైషా పశ్యతి రాక్షస్యః నేమాన్ పుష్పఫలద్రుమాన్,
ఏకస్థహృదయా నూనం రామమేవానుపశ్యతి"

(శ్రీరామాయణం –సుందరకాండ –16 –25)

(ఈ సీతాదేవి, రాక్షస స్త్రీలను చూడడం లేదు ఏ పువ్వులను, ఫలాలను, వృక్షాలను చూడడం లేదు. మనసులో ఒకే భావాన్ని కలిగినదై, ఆ మనస్సులో రాముని మాత్రమే దర్శిస్తున్నది) అనే విధంగా ఆ భగవంతుని దర్శించడానికి అడ్డుగా ఉన్నందువల్ల నాకు విరోధి అయిన ఈ పువ్వులను మీరు చెదిరేటట్లు

చేసినందున నేను అతనితో కలసినట్లుగా అవుతుందా? అనే అర్థాన్ని కూడా చెప్పవచ్చు.

“మేము నీకు చేయవలసిన పని ఏమి? “ అని ఆ మేఘాలు అడిగినట్లుగా మేఘాలు కనిపించాయి. వానిని చూసి, అవి చేయవలసిన కార్యాన్ని పాశురంలోని మిగిలిన భాగంలో తెలియజేస్తున్నది.

(ఊన్ కొణ్డ వళ్ళుగిరాల్) హిరణ్యకశిపుని మాంసం లోనికి చొచ్చుకొని పోయినవై, చాలా పదునుగా ఉన్నవి అయిన గోళ్ళతో,

(ఇరణియనై ఉడల్ ఇడందాన్) కన్న తండ్రి విరోధి అయినప్పుడు, కుమారుడైన ప్రహ్లాదుడు “ ఎంగుముళన్ కణ్ణన్ “ (తిరువాయ్ మొழி– 2 –2 –9) (భగవంతుడు అంతటా ఉన్నాడు) అని ప్రతిజ్ఞ చేసిన కాలంలో స్తంభంలోనుండి ఆవిర్భవించి, ఆ అసురుడైన, ప్రహ్లాధుని విరోధి అయిన హిరణ్యకశిపుని శరీరాన్ని చీల్చినవాడు. కుమారునకు తండ్రి కంటే దగ్గర వారు లేరు. ఆ విధంగా ఉన్నప్పటికీ, అతడు శత్రువు అయినప్పుడు, అతనికంటే దగ్గరివాడై ఉండి, సహాయపడినవాడు. ఇప్పుడు దీనిని ఇక్కడ ప్రస్తావించడంలోని అభిప్రాయం ఏమి? అంటే,

ఇతరులు శత్రువులు అయితే సహాయపడేవాడు, నన్ను విడచిపోవడం ద్వారా తానే శత్రువు అయినప్పుడు, సహాయ పడకూడదా? అని అడుగుతున్నది– అని చెప్పండి– అని తాత్పర్యం. దేవాధిదేవుడైన తాను, తన గొప్పతనానికి తగని విధంగా నరరూపం కలసిన సింహమై ఆవిర్భవించి వచ్చి, భక్తుని విరోధిని నశింప చేశాడు. నాకు సహాయపడేటప్పుడు, ఈ విధంగా తన గొప్పతనానికి తగని రూపంతో రావలసిన ఆవశ్యకత లేదు. ఉండే రూపంతో వస్తే, నేను ప్రాణాలను ధరించి ఉండేదానను కదా. నా వంటి వయస్సును కలిగిన, మగవాడైన ప్రహ్లాదునకు సహాయపడినవాడు స్త్రీ అయిన నాకు సహాయ పడకూడదా? అని

అడిగాను అని చెప్పండి" అని మేఘాలను చూచి చెబుతున్నట్లుగా కూడా అర్థాన్ని చెప్పవచ్చు.

"ఊన్ కొణ్డ వళ్ళుగిరాల్" అని అన్నందు వల్ల, భక్తుల విరోధివితానే నేరుగా వచ్చి తన చేతితో ఆవిరోధిని పోగొట్టేవాడు– అని చెప్పినట్లు అయినది. " నాకు, ప్రహ్లాదునకు చేసినట్లుగా, తన తిరుమేని నరరూపం కలసిన సింహంగా మార్చుకుని రావడం విరోధిని పోగొట్టడం చేయవలసిన ఆవశ్యకత లేదు. తాను అపహరించిన నా సొత్తును నేను పొందేటట్లుగా భావిస్తేనే చాలు– అని అంటున్నది, పాశురం లోని చివరి భాగంలో.

(ఇరణియనై ఉడల్ ఇడందాన్ తాన్ కొణ్డ శరివళైగళ్ తరుమాగిల్ శాற்றுమినే) "శరివళైకళ్"– నా చేతి నుండి జారిపోతున్న గాజులను– అని అర్థం. లేక, "శరి" అనే ఒక ఆభరణం ఉన్నందువల్ల, శరి అనే ఆభరణం, గాజులు– అనే అర్థాన్ని కూడా చెప్పవచ్చు. "శరివళై" అని అన్నందు వల్ల జారిపోవడమే స్వభావంగా కలిగిన గాజులు– అని తోస్తున్నది. అతడు వచ్చినప్పటికీ కూడా, జారిపోయే గాజులుగానే ఇవి ఉంటాయి కాబోలు.

అరు :- ముతఱ్పాట్టు- (మఱ్ఱిత్యాది) "ఊమైయరోడు శెవిడర్‌వార్తై" ఎన్నత్తై ప్పఱ్ఱ అవతారికై అరుళిచ్చెయ్‌కిఱార్ (అత్తలైయిలే యిత్యాది) మఱ్ఱు- వేఱు, వేఱాయిరుక్కై- తన్నైప్పోలే. త్వరానిష్ఠరాయిరుక్కైయన్ఱిక్కే, అధ్యవసాయనిష్ఠరాయిరుక్కై. (ఎన్నిత్యాది) 'ఎన్‌దశైయై యఱియాతే శిల శొల్లుకిఱ ఉఙ్గళ్ నిలైయుమ్, ఎన్ నిలైయుమ్ పార్‌త్తార్, ఉఙ్గళుక్కు మెనక్కుమ్ వార్తై శొల్ల ప్రాప్తి యిల్లై" ఎన్ఱు వాక్యత్తుక్కుత్తాత్పర్యమ్. (కేట్కైక్కుమ్ ఎనక్కు ప్రాప్తియిల్లై) ఎన్నతుక్కు చ్చేరవేణ్డుకైయాలే ఇరణ్డా మర్థత్తుక్కు అనుగుణమాక "ఇరున్దీర్‌కట్కఱియలాకా" ఎన్నతు. ఓరిడత్తే యిరున్దాలుమ్ భక్తియిల్లావిట్టాల్ ఆఱియప్పోకా తెన్నుమతుక్కు. ప్రమాణ మరుళిచ్చెయ్‌కిఱార్ (భక్త్యా శాస్త్రాదిత్యాది) ధృతరాష్ట్రనుక్కు సఞ్జయన్ శొల్లుకిఱాన్ (శాస్త్రత్తిలిత్యాది).

అవనై అన్బుతానాక ఇప్పోతు శొల్లుకైక్కు త్తాత్పర్య మరుళిచ్చెయ్‌కిఱార్ (తేన తే త మిత్యాది). (అన్బు తానెన్నలాయిరుక్కుమ్) ఎన్గతుక్కు ప్రమాణమ్ (కోలమలర్ప్పా వైక్కిత్యాది). మున్దిన వర్తత్తిలే "మాధవవిషయమాన అన్బు" ఎన్ఱు విశేషిక్కిఱతెన్? ఎన్న (సర్వప్రకారేత్యాది) "ఉಙ్గళు" -కిట్టి. (అవనై చ్చెల్లామై)- ఆవనైయొழிయ చ్చెల్లామై. "శెవిడరోడే, ఊమైయర్ శొల్లుమాపోలే" ఎన్గన్వయిప్పతు.

(అనన్తవ్రతమ్) చాటు; అన్తమానవ్రతమెన్ఱు ధ్వని. తన్నైయొழிయ చ్చెల్లామైయుడైయారై ఉపేక్షిత్తు నలివు పణ్ణు మెన్నుమతుక్కు ప్రమాణమ్ (తాయ్ ములైయిత్యాది) శబ్దైక్కర్థమ్ (ములై కొడుత్తల్లతిత్యాది) "మల్" - మిడుక్కు. "మఱ్ఱొరున్దామక్కళమడైన్ద" ఎన్గతుక్కు ఇరణ్డు పొరుళ్, మఱ్ఱొరున్దా- ఎన్నిడత్తిలే పొరున్దాతే, మక్కళమ్- మల్లరుడైయ యుద్ధభూమియై అడైన్దవనెన్నుతల్; అన్ఱిక్కే, మల్లాలే పొరున్దాతే యిరుక్కిఱ కళమడైన్దవనెన్నుతల్. అతావతు- అవర్కళ్ కిట్టువతఱ్కుమున్నే- ఎన్గపడి. మల్ పొరున్దామల్- మల్లరానవర్కళ్ పొరున్దువతఱ్కు మున్నే- ఎన్నుతల్; మల్లరోడే పొరున్దువతఱ్కు మున్నే- ఎన్నుతల్. "కళమ్" -యుద్ధభూమి.

మొదటి పాశురం –

అవతారిక– "భగవంతుని వల్లనే ఫలం సిద్ధిస్తుంది– అని నిశ్చయించుకుంటే అతడు వచ్చేవరకు స్వరూపక్రమాన్ని చూచి సహించాలి కదా! నీవు ఈ విధంగా తొందరపడకూడదు సుమా" అని దగ్గర ఉండేవారు అనగా, "బాధపడదగిన నా స్థితిని తెలుసుకోకుండా ఏవో కొన్ని మాటలను పలికే మీకు నాతో మాట్లాడడానికి యోగ్యత లేదు. మీ మాటను చెవులతో వినడానికి నాకు యోగ్యత లేదు" అని ఈ పాశురంలో పలుకుతున్నది.

వ్యాఖ్యానమ్– (మ**ఱ్ఱి**రుందీర్గట్కు) నాకంటే వేరుగా ఉండే మీకు– అని అర్థం. ప్రాప్యత్వరను కలిగిన నావలె కాకుండా, ఉపాయంలో స్థిరమైన నమ్మికను కలిగిన మీకు –అని అర్థం. లేక, "మఱ్ఱు" అనే పదాన్ని "ఉఱైప్పదెల్లామ్" అని తరువాత రాబోయే పదంతో కలిపి అర్థాన్ని చెప్పవచ్చు.

(ఇరుందీర్గట్కు అఱియలాగా) నేను ఉండే చోట నివసిస్తూ ఉన్నా, నా మనఃస్థితిని మీకు తెలియడం సాధ్యం కాదు సుమా. నేను ఉండే చోటులో మీరు ఉండే ఒకే కారణంచేత మా స్థితిని మీకు తెలియడం సాధ్యం కాదు– అని అంటున్నది.

> "మాయాం న సేవే భద్రం తే న వృథా ధర్మ మాచరే,
> శుద్ధ భావం గతో భక్త్యా శాస్త్రాద్వేద్మి జనార్ధనమ్"
>
> (మహాభారతం –ఉద్యోగపర్వం –68 –5)

(వంచన చేయడంలో నాకు ఆసక్తి లేదు. నీకు శుభం కలుగుగాక. వంచించే ధర్మాలను నేను ఆచరించను. పరిశుద్ధ స్వభావాన్ని కలిగినవాడనై ఉన్నాను. భక్తితో కూడిన శాస్త్రంతో జనార్ధనుని తెలుసుకుంటున్నాను) అని మహాభారతంలో చెప్పబడింది కదా.

ధృతరాష్ట్రుడు సంజయుని చూచి, “నీవలె నేను కూడా శాస్త్రాన్ని అధ్యయనం చేసినవాడనే. నాకు జ్ఞానంలో కొరత లేదు. ఆ విధంగా ఉన్నప్పటికీ, నీకు మంచి అర్థం యథాతథంగా తోస్తున్నది. నాకు నీవు చెప్పగా విని తెలుసుకోవలసి ఉన్నట్లుగా ఉన్నది. దీనికి ఏమి కారణం?” అని ప్రశ్నించగా, సంజయుడు ఈ శ్లోకాన్ని పలుకుతూ, “నేను వంచనలో ఆసక్తి కలిగి ఉండడం లేదు. కపట ధర్మాలను ఆచరించను. పరిశుద్ధమైన స్వభావాన్ని కలిగినవాడనై ఉన్నాను. నీవు కేవలం శాస్త్రాలను మాత్రం పురస్కరించుకొని అర్థాలను తెలియాలని కోరుతున్నావు. నేను ఆ విధంగా కాకుండా, భక్తితో కూడిన శాస్త్రాన్ని పురస్కరించుకొని భగవంతుని తెలియడానికి ప్రయత్నిస్తున్నాను. కంటికి కనిపించకుండా ఉండే వస్తువులను కేవలం కంటితో చూడాలని ప్రయత్నించేవారి స్థితి వంటిది నీ స్థితి. అంజనాన్ని పెట్టుకొని చూచేవారి స్థితి వంటిది నా స్థితి –అని చెప్పాడు కదా

(మాదవన్ ఎన్బదోర్ అన్బు తన్నై) బ్రహ్మచారి నారాయణుని ఆశపడిన దానను అయితే, నేను సహించి ఉండవచ్చు. శ్రీమన్నారాయణుని కదా ఆశపడ్డాను.

(మాదవన్ ఎన్బదోర్ అన్బు) మాధవుని గూర్చిన ప్రేమ– అని కానీ, మాధవుడు అనే ప్రేమ – అని కానీ అర్థాన్ని గ్రహించవచ్చు. రెండవ అర్థంలో, ప్రేమ అని, ప్రేమకు ఆస్పదం అని వేరుగా తోచకుండా, మాధవుడు “ప్రేమే మూర్తీభవించినవాడు “అనేటట్లుగా ఉన్నాడు –అని భావం.

“సర్వేషాం హి స ధర్మాత్మా వర్ణానాం కురుతే దయామ్,
చతుర్ణాం హి సమస్తానాం తేన తే తమనువ్రతాః”

(శ్రీరామాయణం –అయోధ్యకాండ– 17 –16)

(ధర్మ స్వరూపి అయిన శ్రీరాముడు నాలుగు వర్ణాలవారికి శైశవం, బాల్యం, యౌవనం, వార్ధక్యం అనే నాలుగు వయస్సులలో ఉండేవారికి, మిగిలిన అందరికీ అనుగ్రహాన్ని చూపిస్తాడు. అందుచేత అతని విషయంలో వారు కూడా ప్రేమను కలిగి ఉంటారు) అనే విధంగా భగవంతుడు భక్తుల విషయంలో తాను ప్రేమను కలిగి ఉన్నవాడై, ఆ తరువాత, వారిలో ప్రేమను కలిగిస్తాడు కదా. " కోల మలర్ ప్పావైక్కు అన్బాగియ ఎన్ అన్బేయో!" (తిరువాయ్ మొழி–10–10–7) (అందమైన తామర పువ్వులో ఉండే లక్ష్మీదేవి విషయంలో ప్రేమను కలిగినవాడవైన, నా ప్రేమకు ఆస్పదమైన స్వామీ!) అనే విధంగా అన్ని రీతులలోనూ గొప్పతనాన్ని కలిగిన విషయాన్ని కదా ఈమె ఆశపడింది. అటువంటి గొప్పతనం ఉన్నది లక్ష్మీనాథునకే కదా. ఆ మాధవుని విషయంలోనే ఈమె ప్రేమను కలిగి ఉన్నది.

(అన్బు తన్నై ఉற்று) ప్రేమ స్వరూపమైన మాధవుని సమీపించి –అని కానీ, మాధవుని విషయమైన ప్రేమ అనే భక్తిని పరిపూర్తిగా కలిగినదై– అని కానీ అర్థాన్ని చెప్పవచ్చు. " నిఱంద నూడుపుక్కు ఎనదావియై నిన్జు నిన్జు ఉరుక్కి ఉణ్గిన్జ" (తిరువాయ్ మొழி–5–10–1) (మర్మస్థానం అయిన హృదయ ప్రదేశంలో ప్రవేశించి, నా ఆత్మను శిథిలం చేస్తున్నవి) అనే విధంగా పరిపూర్ణమైన భక్తిని కలిగినదై –అని భావం.

(ఇరుందేనుక్కు) ఈ విధంగా అతనిని విడచిపెట్టి ధరించి ఉండలేకపోవడం అనే స్థితి ఏర్పడిన తరువాత, , అతడు ఉండే చోటుకు చేరి అతనిని పొందడమే కదా నీకు తగినది. అందుకోసం కాలితో నడచి వెళ్లడానికి సాధ్యం కాక, ఉన్న చోటులోనే ఉండే నాకు –అని భావం.

(ఉరైప్పదెల్లామ్) భగవంతుని దగ్గరకు వెళ్లి చేరాలనే ఆశ కలిగిన నాకు, నేను అతనిని ఉండ లేకుండా ఉండడానికి తగినట్లుగా చెప్పే మాటలు అన్నీ,

(మற்று ఉరైప్పదెల్లామ్) అతనిని దరిచేరకుండా ఉండడానికి చెప్పే మాటలు అన్నీ,

(ఊమైయరోడు శెవిడర్ వార్త్తై) నా స్థితిని తెలియని మీకు నోటికి వచ్చినట్లుగా మాట్లాడడానికి మీకు నోరు లేదు. దానిని వినడానికి నాకు చెవి లేదు.

"శెవిడరోడే ఊమైయర్ వార్ త్తై" (చెవిటి వారితోటి మూగవారు మాట) అని అనే పదాలను అన్వయించి అర్థాన్ని గ్రహించాలి. మూగవానికి మాట్లాడే యోగ్యత లేదు. అటువంటి స్థితి మీది. చెవిటివానికి వినే యోగ్యత లేదు. అటువంటి స్థితి నాది– అని భావం. "మీ స్థితి ఎవరికీ తెలియడానికి సాధ్యం కాదు– అని ఏ విధంగా చెబుతున్నావు? నీకు ఈ స్థితికి కలిగించినవాడు దీనిని తెలియలేడా?" అని దగ్గర ఉండేవారు ప్రశ్నించగా, "కన్నతల్లి ఆర్తిని తెలియనివాడు ప్రేయసి ఆర్తిని తెలుసుకోగలడా?" అని ఇకపై అంటున్నది.

(పె**ఱ్ఱి**రుందాళై ఒ**ళి**యవే) "కుమారున్ని కనాలి" అనే అనంత వ్రతం (అనంతుని గూర్చి వ్రతం, అంతు లేని వ్రతం) ఆచరించి చాలా శ్రమపడి, ఇతనిని కన్న ఆ నాడే ఇతనిని రేపల్లెకు పంపి, పోగొట్టుకున్నది కదా, దేవకీదేవి. దానిని గూర్చి చెబుతున్నది.

(పోయ్ ప్పేర్త్తు) దేవకీదేవి శ్రీకృష్ణుని విశ్లేషించే దుఃఖాన్ని సహించలేక, "కన్నతల్లి మనసు పిచ్చిది" అనే విధంగా అతనికి విషయంలో జాలిపడి, కన్నీరు మున్నీరు అయినది. శ్రీకృష్ణుడైతే, ఏనాడూ ఈమె దగ్గర చనుబాలను తాగి ఎరుగనివాడు కనుక, "కొడుకు మనసురాయి" అనే విధంగా ఆమె స్థితిని చూచి జాలి పడకుండా, ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా వెళ్లిపోయాడు.

(ప్పేర్త్తొరు తాయ్ ఇల్ వళర్ న్ద నంబి) ఇంకొక తల్లి అయిన యశోద యొక్క ఇంటిలో పెరిగాడు. కన్నది అయిన దేవకి బాధపడుతూ ఉండగా, కనని యశోదకు కట్టడానికి, కొట్టడానికి కూడా వీలయేటట్లుగా ఆమెనే కన్నతల్లిగా భావించి పెరిగాడు. దేవకి కూడా "తిరువిలేన్, ఒన్ఱుమ్ పె**ఱ్ఱి**లేన్, యెల్లామ్ దెయ్ వనంగై యశోదై పె**ఱ్ఱా**ళే" (అదృష్టం లేనిదానను. ఏ భాగ్యాన్ని పొందలేకపోయాను. అన్ని భాగ్యాలను దివ్యకాంత అయిన యశోద పొందినది కదా) (పెరుమాళ్ తిరుమొ**ళి**– 7. –5) అనే అన్నది కదా. " అశోదై తొళ్లై ఇన్బత్తి ఇఱుది కండాళ్" (పెరుమాళ్ తిరుమొ**ళి**– 7– 8) (యశోదా దేవి ఆనందంలోని పరమావధిని చూచింది) అనే విధంగా మహానందంలోని పరమావధిని దర్శించింది కదా, యశోదా దేవి.

(పె**ఱ్ఱి**రుందాళై ఒ**ళి**యవే పోయ్––––) తనకు దూరమై ప్రాణాలను ధరించలేనివారిని బాధ పెట్టడం అతనికి సహజమైన గుణమైపోయింది.

"తాయ్ ములై ప్పాలిల్ అముదిరుక్క తవழ்న్దు తళర్ నడై ఇట్టు చ్చెన్ఱు, పేయ్ ములై వాయ్ వైత్తు నంజై యుండు పిత్తరెన్ఱే పిఱరేశ నిన్ఱాయ్!" (పెరుమాళ్ తిరుమొழி–6–4) (తల్లి అయిన యశోదాదేవి స్తన్యంలో పరమ భోగ్యం అయిన పాలు ఉన్నప్పటికీ, దానిని ఆరగించకుండా, దోగాడుతూ తడబడే నడకలతో వెళ్లి, పిశాచి అయిన పూతన స్తన్యాన్ని నోటిలో పెట్టుకుని, విషాన్ని ఆరగించి, పిచ్చివాడు అని లోకులు నిందించే విధంగా ఉన్నవాడా!) అని అన్నది కదా ప్రణయ కలహదశలో కులశేఖరనాయకి కూడా. "శ్రీకృష్ణునకు స్తన్యాన్ని ఇస్తే తప్ప ధరించలేనిది యశోదా దేవి. ఆ తల్లిపాలే అతడు ప్రాణాలను నిలుపుకోవడానికి ధారకం. అతడు వచ్చి స్తన్యాన్ని ఆరగించనందువల్ల స్తనవేదనతో ఆమె బాధపడుతూ ఉండగా, తన చిన్నతనం వ్యక్తం అయ్యేటట్టుగా తనను వధించడం కోసం పూతన ఇచ్చిన విషంతో కూడిన పాలను తాగి, దానివల్ల "ప్రేమ కలిగినవారికి, మనసులో వంచన కలిగిన వారికి మధ్య తేడాను తెలియనివాడు" అని చూచినవారు నిందించేటట్లుగా ఉన్నాడు కదా– అని అన్నది కదా, ఆ కుల శేఖరనాయకి.

(నంబి) ఈ స్వభావాన్ని తనకు గుణంగా గ్రహిస్తున్నాడు, అతడు.

(మఱ్పొరుందామఱ్కళ మడైంద) తన శరీరంతో ఆలింగనం చేసుకోవాలి –అనే గొప్ప ప్రేమ కలిగిన నేను ఉండగా, నన్ను విడచి పెట్టి, ఈ సమయంలో బయలుదేరి, మొరటు వారైన చాణూర ముష్టికులు అనే మల్లయుద్ధ వీరులను ఆలింగనం చేసుకోవడానికి యుద్దరంగానికి పోయి ఉంటాడు.

(మఱ్పొరుందామల్) నా దగ్గర పొందికను పొందకుండా– అని అర్థం. లేక,

(మఱ్పొరుందామఱ్కళమ్) అని విడదీసి, "మల్లులు మల్లయుద్ధం చేయడానికి మల్ల యుద్ధ వీరుల రంగంలో వచ్చి చేరడానికి ముందే, తాను ఆ యుద్ధరంగంలోకి వెళ్లి చేరినవాడయ్యాడు"– అనే అర్థాన్ని కూడా గ్రహించవచ్చు.

(మదురై ప్పుఱత్తెన్నై ఉయ్ త్తిడుమిన్) అతడు మల్ల యుద్ధ వీరుల శరీరంతో ఆలింగనం చేసుకోవడానికి ముందుగానే, మధ్యలో నేను వెళ్లి, అతని దరికి చేరేటట్లుగా ఉత్తర మధురా నగర ప్రాంతంలోకి నన్ను తీసుకుని పోయి విడువండి.

★★★★★

నాణి యినియోర్ కరుమ మిల్లై నాలయలారు మఱిన్దొ*ழி*న్దార్
పాణియాతెన్నై మరున్దు శెయ్తు పణ్డుపణ్డాక్క వుఱుతిరాకిల్
మాణియురువా యులకళన్ద మాయనై క్కాణిల్ తలై మఱియుమ్
ఆణైయాల్ నీరెన్నై క్కాక్కవేణ్డిల్ ఆయ్ప్పాడిక్కే యెన్నై యుయ్త్తిడుమిన్. 2

ఇని = ఇకపై, నాణి = సిగ్గుపడి, ఓర్ కరుమమ్ ఇల్లై = ఏ ఫలం లేదు, నాల్ అయలారుమ్ = ఊరిలో నాల్గుప్రక్కల ఉండేవారంతా, అఱిన్దొ*ழி*న్దార్ = (నామాటను) తెలిసికొన్నారు. (అందువల్ల ఇక సిగ్గుపడి ప్రయోజనం లేదు). పాణియాతు = ఆలస్యం చేయకుండా, మరున్దు శెయ్తు = ఆవశ్యకం అయిన పరిహారాలను చేసి, ఎన్నై =నన్ను, పణ్డు పణ్డు అక్క ఉఱుతిర్ ఆకిల్ = ఇప్పడి విరహదశకు ముందున్న సంశ్లేషదశకు ముందు గల, భగవద్విషయవాసన ఏమాత్రం తెలియని దశలో ఉండే శోభను తిరిగి పొందినదానినిగా నన్ను మీరు చేయాలని అనుకొంటే, నీర్ = మీరు, ఎన్నై = నన్ను, ఆణైయాల్ = సత్యంగా, కాక్కవేణ్డిల్ = రక్షించాలని అనుకొంటే, ఎన్నై = నన్ను, ఆయ్ప్పాడిక్కే = రేపల్లెకే, ఉయ్త్తిడుమిన్ = తీసికొనిపోయి చేర్చండి, (అక్కడ), మాణి ఉరు ఆయ్ ఉలకు అళన్ద మాయనై కాణిల్ = మహాబలి దగ్గరకు వామనరూపియై వెడలి, త్రివిక్రమరూపాన్ని దాల్చి, లోకాలను అన్నిటినీ కొలిచిన స్వామిని సేవించగల్గితే, తలై మఱియుమ్ = ఈ బాధ తీరుతుంది.

అవ :- ఇరణ్డామ్బాట్టు. ఎల్లామ్ శెయ్తాలుమ్ ఇప్పడి త్తుణిన్దు ముడుక నిఱ్కుమతు అవనుక్కు అవద్యావహమ్; నీ అవనుక్కు అవద్యత్తై విళైవిక్కక్కడవైయో ? ఉన్నుడైయ స్త్రీత్వత్తై నోక్కవేణ్డావో ? ఎన్న;

వ్యా :- (నాణి యినియోర్ కరుమ మిల్లై) నాణినాన్, ఎన్నుడైయ స్త్రీత్వత్తై నోక్కుకిఱ ఇత్తాల్ ఎన్న ప్రయోజన ముణ్డు ? నాణుకైయావతు- లజ్జిక్కైయితే. లజ్జిత్తు మీళవేణ్డువతు ఇన్నముమ్ శిల నాళిరున్దు అవ్వస్తువై లభిక్కవేణుమెన్టిరుప్పార్క్కే. లజ్జై పోకైయావతు- ముడికైయితే. ముడియమళవానాలుమ్ జీవిత్తిరుప్పార్ శెయ్యుమతు శెయ్యప్పోమో? సత్తై కిడక్కిలిటే లజ్జై నోక్కలావతు; సత్తై య*ழி*యానిఱ్కచ్చెయ్తే నోక్కువతొరు లజ్జై యుణ్డో ? ధర్మియై అనుబన్దిత్తితే లజ్జై యిరుప్పతు; ధర్మిలోపమ్ పిఱక్కుమళవానాల్ ఇవి నోక్కుకై యెన్టొరు పొరుళుణ్డో ?. (ఇని) ఇవళ్ తాన్ ఆమళవుమ్ నోక్కిప్పార్త్తాళ్ పోలేకాణుమ్.

ఇని యొరు కారియ మిల్లై ఎన్గైక్కు ఇప్పోతు ఉనక్కు వన్దతెన్ ? ఎన్న; (నాలయలారు మిత్యాది) ఇతుతాన్ పిఱరఱియామైక్కే తాన్ పరిహరిక్క ప్పార్క్కిఱతు; ఇతఱియాతార్

శిలరుణ్డాయ్ ప్పరిహరిక్కవేణుమే; ఇవళ్తాన్ మున్దుఱ మఱియామే పరిహరిత్తు, అనన్తరమ్ అతుక్కు అశలిలుళ్ళారఱియామల్ పరిహరిత్తు, ఇప్పడి పోరానిఱ్కచ్చెయ్తే, ఓరశలఱిన్దు, మఱ్ఱశలఱిన్దు, అవ్వళవిలడఙ్గాతే అవ్వూరిలవర్కళఱిన్దు, అతుతాన్ పుఱ వెళ్ళుమిట్టు, అవ్వழியాలే ఎఙ్గుళ్ళార్కళుమ్ అఱిన్దార్కళాయ్త్తు. (అఱిన్దొழిన్దార్) ఇవళ్ తాన్ తిరుక్కోట్టియూర్ నమ్బియైప్పోలే "భగవద్విషయమ్ ఒరువరాలఱియలా కాతు" ఎన్ఱు మతైత్తు క్కొడుపోరుమవళొరుత్తిపోలే కాణుమ్.

నమ్బితామ్ ఒరు తిణ్ణైయిలే ఒరువరు మఱియాతపడి భగవద్గుణానుసన్ధానమ్ పణ్ణియిరుప్పర్. ఎమ్బెరుమానార్ ఎழுన్దరుళి, "నమ్బి మడ మేతు" ఎన్ఱుకొణ్డు దణ్డనిట్టవాతే, అఙ్గుళ్ళార్, 'ఎమ్బెరుమానార్, నమ్ తిరుక్కురుకైప్పిరానకత్తై నోక్కి దణ్డనిడానిన్ఱార్" ఎన్న పిన్బితే నమ్బియుడైయ ప్రభావమ్ అఙ్గుళ్ళారఱిన్దతు. ఆழ்వానుమ్, ఆణ్డానుమ్ ఓరాఱుమాసమ్ సేవిత్తిరున్ద సన్నివేశత్తై క్కణ్డు పోరుమ్బోతు ఒరు వార్తై కేట్టుప్పోరువర్కళ్, ఆழ்వాన్ ఒరువిశై ఆఱుమాసమ్ సేవిత్తునిన్ఱు పోరప్పుకానిఱ్కచ్చెయ్తే, ఆழ்వానై, "నమ్మాழ்వార్ "అడియేనుళ్ళాన్" (తిరువాయ్-8-8-2) ఎన్నపడి కణ్డాయే" ఎన్ఱు పణిత్తారామ్; "అడియేన్ కృతార్థనానేన్" ఎన్ఱు పోన్దానామ్. "ఎన్నుళ్ళాన్" ఎన్ఱు- అహ మర్థత్తై నిశ్చయిక్కిఱవిడత్తిలే, 'అడియేన్" ఎన్ఱు- శేషత్వత్తై నిరూపకమాక చ్చొల్లుకిఱతితే. జ్ఞానానన్దలక్షణముమాయ్, జ్ఞానగుణకముమాయ్, అచిద్వ్యావృత్తముమా యిరుక్కు మెన్ను మిడత్తైమూన్ఱామ్ పదత్తాలే నిరూపియానిఱ్కచ్చెయ్తే, మున్బే పాఠక్రమత్తాలే శేషత్వత్తై యిట్టు చ్చొల్లవేణ్డుమ్బడియితే శేషత్వమ్ స్వస్వరూపమాయఱ్ఱపడి.

నీ కైవాఙ్గినా యెన్నా, "ఉన్నిడైయాట్టత్తిలే నాఙ్గళ్ కైవాఙ్గప్పారోమే; ఆన్దనైయుమ్ హితమ్ శొల్లి నోక్కత్తేడువుతోమితే- ఎఙ్గళుక్కు ఉన్బక్కలుణ్డాన నశైయాలే" ఎన్న; ఎన్నై మెయ్యే నోక్కప్పార్క్కిఱికోళాకిల్, తన్నుడైమై పెఱుక్కైక్కాక త్తన్నై ఇరప్పాళనాక్కినవనై ఎన్కణ్ణుక్కు ఇలక్కాక్క ప్పారుఙ్గోళ్. పాణిత్తల్- తాழ்త్తల్. తాழாతే ఎనక్కు వేణ్డుమ్ పరిహారమ్ పణ్ణి. (పణ్డు పణ్డాక్క వుఱుతిరాకిల్) సంశ్లేషిప్పతఱ్కుమున్బుత్తై ప్పూర్తి ఎనక్కుణ్డాక్క ప్పార్త్తికోళాకిల్. కలక్కప్పుక్క వన్ఱు తొడఙ్గి మెలివుక్కేయితే కృషి పణ్ణిఱ్ఱు.

(మాణి యురువాయ్) "ఉణ్డు" ఎన్ఱు ఇట్టపోతోడు, "ఇల్లై" ఎన్ఱు తళ్ళి క్కతవై యుడైత్తపోతోడు వాశియుఱ ముకమలర్న్దుపోమ్బడి ఇరప్పిలే తకణేఱిన వడివైయుడైయనాయ్. (ఉలకళన్ద మాయనై క్కాణిల్) త్రైలోక్యత్తైయు మళన్దుకొణ్డ ఆశ్చర్యభూతనై క్కాణిల్. గుణజ్ఞానత్తాలే జీవిత్తిరుక్కు మవస్థై ఇల్లై యెన్నతు. (తలై మఱియుమ్) తొడరుకిఱ పామ్బై త్తిరియవిడువిక్కుమాపోలే. (ఆణై యిత్యాది)

ఉజ్గళాణైయే! నీర్ ఎన్నై నోక్కవేణ్డిల్ ఎన్నుతల్; నాన్ తెరిన్దిరున్దు ఉజ్గళుడైయ ఆజ్ఞానువర్తనమ్ పణ్ణుమ్బడియాక ఎన్నై నోక్కప్పార్క్కిల్ ఎన్నుతల్.

(అయ్ప్పాడిక్కే ఎన్నై యుయ్త్తిడుమిన్) అవన్ తీమ్బుక్కు పెఱ్ఱతాయ్ పెరునిలై నిఱ్కుమూరిలే ఎన్నై క్కొణ్డుపోయ్ ప్పొకడ ప్పారుజ్గోళ్. “అజ్గనుమ్ తీమైకళ్ శెయ్వర్కళో నమ్బి యాయర్మడమక్కళై” (పెరియా.తిరు.10-7-11) ఎన్ఱితే అవళ్ శొల్లువతు; ఇత్తై యిటే “అఙ్ఞ పురప్పాళ్ అశోత్తై ఆణాడ విట్టిట్టిరుక్కుమ్” (నాచ్చి.తిరు.3-9) ఎన్గిఱతు. “ఉన్ద మడికళ్ మునివర్ ఉన్నై నానెన్ కైయిఱ్కోలాల్, నొన్దిడ మోతవుమ్ కిల్లేన్” (పెరియా.తిరు-10-4-8) ఎన్నుమవళ్ సన్నిధియిల్. “పడిఱుపలశెయ్తిప్పాడి యెఙ్గుమ్ తిరియామే- ఎన్పిళ్ళైయై పోక్కినేన్” (పెరియా.తిరు-3-2-6) ఎన్ఱు, అవన్ తీమ్బు శెయ్యప్పెఱాతతుక్కు వయిఱు పిడిక్కిఱాళితే.

(అఙ్ఞ పురప్పాళశోత్తై) ఇవన్ తీమ్బిలే పుణ్బట్ట పెణ్గళ్, “ఇవన్ తాన్దోన్ఱి యల్లనే, ఇవనుక్కొరు తాయుణ్డే, అవళుక్కు అఱివిప్పోమ్” ఎన్ఱు ముఱైప్పడ చ్చెన్ఱాల్, అఙ్ఞుమ్బడి పాడియాళ్. అవన్ తీమ్బిలే శతశాకమాక ప్పణైక్కుమ్బడియాకవాయ్త్తు ప్పాడివతు. శిరిత్తు క్కొణ్డు, “అజ్గనుమ్ తీమైకళ్ శెయ్వర్కళో నమ్బి” ఎన్నుమ్; ఇవన్ ఇఙ్గితఙ్ఞనాయ్ “ఇళవాయ్చ్చియర్ కణ్ణినుళ్ విడవే శెయ్తు విఴిక్కుమ్” (తిరువాయ్-1-7-5) ఎన్గిఱపడియే - అప్పోతే అవ్విడన్దన్నిలే నిన్ఱవర్కళుమ్ తానుమఱిన్దతాక చ్చిల ధూర్తకృత్యజ్గళై ప్పణ్ణుమ్; (ఆణాడ విట్టిట్టిరుక్కుమ్) అవనై ఆణాట్టమడిక్క విట్టు ఆనన్దనిర్భరైయాయిరుక్కుమ్. ‘ఎన్ మకనుక్కు త్తోఱ్ఱు చ్చిలర్న్దు ముఱైప్పడప్పెఱువతే” ఎన్ఱు పెఱా ప్పేఱు పెఱ్ఱాళాయ్ కృతార్థైయాయిరుక్కుమ్.

అరు :- ఇరణ్డామ్బాట్టు. (నాణి యిత్యాది) (ఉన్నుడైయ స్త్రీత్వత్తై నోక్కవేణ్డావో) ఉన్నుడైయ స్త్రీత్వత్తైయుమ్ నోక్కవేణ్డావో- ఎన్ఱపడి. “నాణియిని” ఎన్గిఱ విడత్తిలే ఇనిక్కు నాలు తాత్పర్యమ్. అతావతు-అవన్ వన్దు ముకజ్గాట్టాత పిన్బు నాణి నాన్ ఎన్నుడైయ స్త్రీత్వత్తై నోక్కుకిఱవిత్తాల్ ఎన్న ప్రయోజన ముణ్డు- ఎన్నుతల్; (స్త్రీత్వత్తై) ఎన్ఱతు. సత్తైయై ఎన్ఱపడి. నాణ మిల్లాతపోతు స్త్రీత్వత్తై నోక్కవొణ్ణాతో ? ఎన్న; (లజ్జై పోకైయావతు ముడికైయిఱే) ఎన్ఱ మేలే యిరుక్కిఱ వాక్యత్తై ఇవ్విడత్తిలే యోజిత్తుక్కొళ్వతు. అన్ఱిక్కే, ముడియ మళవాన పిన్బు లజ్జిక్కవేణ్డా- ఎన్నుతల్; ఇత్తై అరుళిచ్చెయ్కిఱార్ (నాణుకైయావ తిత్యాది). ముడియ మవస్థైయానాలుమ్ పరిహరిక్కవేణ్డావో ? ఎన్న అరుళిచ్చెయ్కిఱార్ (ముడియు మళవిత్యాది.) (ముడియు మళవానాలుమ్) ఎన్ఱు తొడజ్గి, (ఇవళ్తాన్ అమళవుమ్) ఎన్ఱ వాక్యత్తళవుమ్ ఉత్తరోత్తవివరణమ్. అన్ఱిక్కే, జీవిక్కైయాలుణ్డాన నైరాశ్యన్దోఱ్ఱ “ఇని నాణి క్కరుమ మిల్లై’ ఎన్గిఱాళాతల్; ఇత్తై అరుళిచ్చెయ్కిఱార్ (ఇవళ్

తానిత్యాది). ఇతుక్కు మున్దిన అర్థత్తై ప్ప్రగ్ర ప్రకారాన్తరేణ భేద ముణ్డు; అఙ్గ- ప్రకాశమ్, ఇఙ్గు- స్వగతమ్.

అన్ఱిక్కే, "నాలయలారు మఱిన్దొழిన్దార్, ఇని- నాణి- ఓర్ కరుమ మిల్లై" ఎన్నుతల్; ఇత్తై అరుళిచ్చెయ్‌కిఱార్ (ఇని యొరు కారియ మిల్లై ఇత్యాది). (ఇవళ్ తాన్ మున్దుఱ) తాయార్ మున్దుఱ. అఱిన్దువిట్టా రెన్డైయాలే- మఱైత్తతు తోగ్రుకిఱతు. (సన్నివేశమ్) గమ్భీరమ్. "అడియేన్" ఎన్టాల్ శేషత్వన్దోగ్రువ్బుడియెన్? ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (ఎన్నిత్యాది). శేషత్వమ్బోలే జ్ఞానానన్దజ్ఞళుమ్ నిరూపకమన్టో? ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (జ్ఞానానన్దేత్యాది). (మూన్టామ్ పదమ్) మకారమ్. (పాఠక్రమమ్) -అకార ఉకార మకార మెన్గిఱ అడైవిలే. "పణ్డు' -విశ్లేషత్తుక్కు ప్పూర్వమాన సంశ్లేషమ్. అతుక్కు ప్పణ్డు- కన్నికావస్థై. సంశ్లేషావస్థైయై అపేక్షియాతే అతుక్కు పూర్వావస్థైయై అపేక్షిప్పానెన్? ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (కలక్కప్పుక్కు వన్దిత్యాది). "తలై మఱియుమ్" ఆగ్రామైయాల్ వన్ద వ్యాధి తిరుమ్బుమ్.

రెండవ పాశురం –

అవతారిక– "నీవు ఏమి చేసినా, ఈ విధంగా నిశ్చయంతో అతడు ఉండే చోటును అన్వేషించి పోవడం అతనికి దోషాన్ని కలిగించేదై ఉంటుంది. నీవు అతనికి దోషాన్ని కలిగించవచ్చునా? నీ స్త్రీత్వానికి తగిన ఒద్దికతో ఉండవద్దా!"అని దగ్గర ఉండేవారు కొందరు అడుగగా, "సిగ్గుతో నాకు ఏ ప్రయోజనం లేదు. నన్ను రేపల్లెకు తీసుకుని పోయి చేర్చండి" అని ఇందులో పలుకుతున్నది.

వ్యాఖ్యానమ్– (నాణి ఇని ఓర్ కరుమమ్ ఇల్లై) సిగ్గుపడి, నేను నా స్త్రీత్వాన్ని రక్షించుకొనే ఈ ప్రయత్నం వల్ల ఏమి ప్రయోజనం ఉన్నది? "నాణ్" కలిగి ఉండడం అంటే– జంకు, మౌగ్ధ్యం, సిగ్గు, లావణ్యం (అచ్చమ్, మడమ్, నాణమ్, పయిర్ ప్పు) అనే స్త్రీలకే తగిన నాలుగు గుణాలలో ఒకటి అయిన లజ్జను కలిగినదై ఉండడం. అంటే, తగని కార్యాన్ని చేయడానికి సిగ్గు పడడం. ఈ విధంగా సిగ్గుపడి, తగని కార్యాన్ని చేయకుండా వెనుకంజ వేయవలసిన ఆవశ్యకత ఎవరికి అంటే, ఇంకా కొన్నాళ్ళు ప్రాణంతో ఉండి, నాయకుని చేరాలి– అని భావించేవారికే కదా.

ఈమెకు తన ప్రాణం నిలువడంలో ఆశ లేదు కనుక, సిగ్గు పూర్తిగా పోయింది. విశ్లేష దుఃఖం చేత ఇక ప్రాణాలను ధరించడం సాధ్యం కాదు– అనే స్థితి కలిగిన తరువాత కూడా, ప్రాణాలతో నిలచి ఉండాలి –అని ఆశపడేవారి వలె, సిగ్గుపడడం వల్ల ప్రయోజనం లేదు. ఆ స్థితి వచ్చిన తరవాత ప్రాణాలతో నిలిచే ఆశ లేని నేను సిగ్గును పొందడం సాధ్యమా? నా సత్త ఉంటే కదా, నేను సిగ్గుపడడానికి సాధ్యం అవుతుంది. నేను సత్తను కోల్పోయి ఉండేటప్పుడు, సిగ్గును నేను ఏ విధంగా రక్షించుకోవడం సాధ్యం అవుతుంది? సిగ్గును కలిగిన ధర్మి అనే నన్ను ఆశ్రయించే కదా, ధర్మం అయిన సిగ్గు ఉండడానికి అవకాశం ఉన్నది. ధర్మి అయిన నాకే వినాశం కలిగేటప్పుడు, ధర్మం అయిన లజ్జను ఏ విధంగా రక్షించడం సాధ్యం అవుతుంది?

(ఇని) ఈమె కూడా తన లజ్జను సాధ్యమైనంత వరకు రక్షించుకోవాలని చూచింది –అనేది ఈ పదం ద్వారా వ్యక్తం అవుతున్నది.

“సిగ్గుపడి ఇక ఏ ప్రయోజనం లేదు అని చెప్పడానికి ఇప్పుడు నీకు ఏమి వచ్చింది?” అని కొందరు అడుగగా, ఇక సమాధానం పలుకుతున్నది.

(నాల్ అయలారుమ్ అటిందొழிన్దార్) విశ్లేషదుఃఖం చేత నేను పడే పాట్లను ఇతరులు తెలియకుండా కాపాడుకోవాలి– అని అంటే, సిగ్గు నువ్వు పొందడం వల్ల నాకు ప్రయోజనం ఉన్నది. తన స్థితిని తెలియనివారు కొందరు ఉంటేనే, వారు తెలియని విధంగా రక్షించుకోవడం సాధ్యం అవుతుంది. మొదట అటువంటి విధంగా ఊరిలో ఉండేవారు అందరూ తెలియకుండా ఉండేటప్పుడు, తనకు దగ్గరగా ఉండే తల్లులు, చెలికత్తెలు తెలియని రీతిలో రక్షించుకున్నది. దగ్గరగా ఉన్నందువల్ల వారు ఊహించి తెలుసుకున్నారు. అప్పుడు తనకు అంతరంగులు కాని ఊరిలో ఉండేవారు తెలియని విధంగా రక్షించుకున్నది. అప్పుడు ఊరిలో ఉండే ఒక్కొక్కరికి అది తెలిసిపోయినది. వారి దగ్గర నుండి

ఇంకొకరికి తెలిసింది. అంతటితో నిలువకుండా, ఊరిలో ఉండేవారు అందరూ తెలుసుకున్నారు. అది బయట ఊరిలో ఉండేవారికి కూడా వ్యాపించి, తద్వారా అన్ని ఊళ్ళలో ఉండేవారు కూడా తెలుసుకున్నారు. ఇక సిగ్గును పొంది, దాచుకున్న దానివల్ల ఏమి ప్రయోజనం ఉన్నది?

(అఱిందొழிన్దార్) ఈమె అయితే "భగవద్విషయాన్ని చూచినవారు ఎవరంటే వారు తెలుసుకోకూడదు" అని తిరుక్కోట్టియూర్ నంబి రహస్యంగా దాచిపెడుతూ ఉన్నట్లుగా, తన స్థితిని దాచుకుంటూ ఉన్నది –అని తెలుస్తున్నది. వారు దాచిన అర్థం భగవద్రామానుజులచే పలువురికి వ్యక్తం అయినట్టుగా, ఈమె దాచినది కూడా ఊరిలో అంతటా తెలిసేటట్లు అయినది.

తిరుక్కోట్టియూర్ నంబి తమ ఊరిలో తమ ఇంటిలోని తిన్నెలో ఎవరూ తెలియని విధంగా రహస్యార్థాలను పురస్కరించుకొని, భగవంతుని గుణాలను అనుభవిస్తూ ఉండేవారు. పెరియ నంబి ఆజ్ఞను అనుసరించి, వారి దగ్గర ఆ అర్థ విశేషాలను వినడం కోసం శ్రీరామానుజులు తిరుక్కోట్టియూరుకు వెళ్లి, "నంబి ఉండే మఠం ఏది ?"అని అడిగి, వారు చూపించిన దిక్కు వైపు చూస్తూ దండం పెట్టగానే, అక్కడ ఉండే వారు "యతిరాజులు మన ఊరిలో ఉండే నంబి అయిన తిరుక్కురుకైప్పిరాన్ ఇంటిని చూస్తూ దండం పెడుతున్నారే!" అని ఆశ్చర్యపడ్డారు. ఆ తరువాత కదా నంబియొక్క గొప్పతనాన్ని ఆ ఊరిలో ఉండేవారు తెలుసుకోగలిగారు.

నంబి రహస్యార్థాలను దాస్తూ ఉండేవారిలో ఒకరు– అనేదానికి ఇంకా రెండు ఐతిహ్యాలు ఉన్నాయి. కూరేశులు, ముదలియాణ్డాన్ అనే ఇద్దరు ఒక్కొక్క సమయంలో ఆరు నెలల కాలం నంబికి పరిచర్యను చేసి, ఒక్కొక్క అర్థ విశేషాన్ని పొందాలని ప్రయత్నించారు. వారు పరిచర్య చేసిన ఆరు మాసకాలం నంబి నోరు

తెరవకుండా ఉండి, వారు తిరిగి వెళ్ళిపోవడానికి అనుమతిని పొందేటప్పుడు, వారికి ఒక్కొక్క వాక్యం చెప్పారు, నంబి– అనే విషయం ప్రసిద్ధం కదా.

ముదలియాండాన్ భగవద్రామానుజుల ఆజ్ఞతో నంబి దగ్గర చరమశ్లోకార్థం వినడం కోసం ఒక ఆరు నెలల కాలం పరిచర్యను చేసినా, నంబి ఏమీ నోరు తెరచి చెప్పనందువల్ల, తిరిగి వెళ్ళిపోవడానికి అనుమతిని పొందినప్పుడు, " చరమ శ్లోకార్థాన్ని భగవద్రామానుజుల దగ్గరనే విని తెలియండి" అని ఒకే మాటను నంబి అనుగ్రహించారు.

భగవద్రామానుజుల గోష్ఠిలో ఒక పర్యాయం జీవాత్మకు అంతరంగ నిరూపకం శేషత్వమా? లేక, జ్ఞానానందాలా? అనే విచారం ఏర్పడింది. దీని నిర్ణయాన్ని ఆచార్యుని మూలంగా వినాలి –అని భావించిన శ్రీరామానుజులు కూరేశులను తిరుక్కోట్టియూర్ నంబి దగ్గరకు వారిని పంపించారు. కూరేశులు నంబి దగ్గర ఆరునెల కాలం పాటు సేవను చేసినా, ఆ తరువాత కూడా నంబి ఏ మాటను చెప్పనందువల్ల వారి దగ్గర తిరిగి వెళ్ళిపోవడానికి అనుమతిని పొందినప్పుడు, నంబి కూరేశులను చూసి, " నమ్మాళ్వార్లు "అడియేనుళ్ళాన్ "అని పలికిన క్రమాన్ని చూశావా?" అని పలికి, వారిని పంపించారట. శ్రీ రామానుజులు అడిగిన ప్రశ్నకు బదులు వచ్చింది– అని తెలుసుకున్న కూరేశులు కూడా "దాసుడు భాగ్యశాలి" అయ్యాడు అని ఆనందించి, భగవద్రామానుజుల దగ్గరకు వెళ్లి, ఆ మాటను విన్నపించారు.

శ్రీరామానుజులు అడిగిన ప్రశ్నకు ఇక్కడ చెప్పబడిన బదులు ఏమి? అంటే, "అడియేనుళ్ళాన్ ఉడలుళ్ళాన్" అనేది నమ్మాళ్వారుల తిరువాయ్ మొழி ప్రబంధంలోని పాశురం. "ఉడలుళ్ళాన్"– (శరీరంలోపల ఉన్నాడు) అని ప్రత్యేకంగా శరీరాన్ని ప్రస్తావించినందువల్ల "అడియేనుళ్ళాన్" (దాసుని లోపల ఉన్నాడు) అనే పదం ఆత్మ స్వరూప మాత్రాన్ని చెబుతున్నది. జ్ఞానం ఆత్మ

స్వరూపానికి అంతరంగ నిరూపకం అయితే, జీవాత్మ జ్ఞానస్వరూపి అనేది తోచేటట్లుగా ఆళ్వారులు "నాలో ఉన్నాడు" అనే అనుగ్రహించి ఉంటారు. ఆ విధంగా కాకుండా, ఆత్మ శేషభూతుడు అనేది తోచేటట్లుగా "అడియేన్" అని ఆళ్వార్లు దేహం కంటే వేరైన ఆత్మస్వరూపాన్ని చెప్పడం వల్ల, జ్ఞానానందాల కంటే శేషత్వమే ఆత్మకు అంతరంగ నిరూపకం అని స్పష్టం చేశారు– అనేది నంబిళ్ళై ఉద్దేశ్యం.

ఈ అర్థం తిరుమంత్రంలో కూడా తెలియజేయబడింది. ఏ విధంగా అంటే, తిరువంత్రంలో మొదటి పదం అయిన ప్రణవంలో ఉండే మూడవ అక్షరం అయిన మకారం ఆత్మ అనేది జ్ఞానానందాలను నిరూపకంగా కలిగినదై, జ్ఞానాన్ని గుణంగా కూడా కలిగినదై, అచేతనం కంటే విలక్షణమై ఉన్నది అని చెప్పడానికి ముందే, మొదటి రెండు అక్షరాలు ఆత్మ భగవంతునకు అనన్యార్హశేషమై ఉంటుంది అని తెలుపడం ద్వారా, జ్ఞానానందాల కంటే శేషత్వమే ఆత్మకు అంతరంగ నిరూపకం అని తెలుపబడినట్లు అయినది కదా.

"నీవు నీ స్వరూపాన్ని రక్షించుకోవడంనుండి తొలగిపోయినప్పటికీ, నీ విషయంలో మేము ఆ విధంగా తొలగిపోము. మాకు నీ విషయంలో ఉండే ప్రేమ చేత సాధ్యమైనంత వరకు నీకు హితాన్ని చెప్పి, నీ స్వరూపాన్ని రక్షించడానికి ప్రయత్నిస్తాము కదా" అని దగ్గరలో ఉండే తల్లులు మొదలైనవారు చెప్పగా, "నన్ను నిజానికి రక్షించాలని మీరు అనుకుంటే, తన సొత్తు అయిన ఈ లోకాన్ని పొందడం కోసం తనను యాచకునిగా చేసుకున్న వామనుని నా కంటికి దర్శింపచేయడానికి ప్రయత్నం చేయండి" అని ఇకపై అంటున్నది.

(పాణియాదెన్నై మరుందు శెయ్ దు) కాలాన్ని గడపకుండా, నాకు చేయవలసిన పరిహారాలను చేసి– అని అర్థం. "పాణిత్తల్"–అంటే కాలాన్ని గడపడం. "మరుందు శెయ్ దల్"– ప్రేమ వ్యాధిని తీర్చాలని పరిహారం చేయడం.

(పణ్డు పణ్డాక్క ఉఱుదిరాగిల్) భగవంతునితో కలుపడానికి ముందు అతనిని గూర్చి తెలియకుండా ఉండేటప్పుడు ఉండే శోభను నాకు కలిగించాలని అనుకున్నవారైతే– అని అర్థం. మొదట ఉండే "పండు" అనే పదం –అప్పుడు ఉండే విశ్లేష దశకు ముందున్న శోభను కలిగి ఉండడానికి తెలుపుతున్నది. రెండవ "పండు "అనే పదం– నాయకుని గూర్చి ఏమీ తెలియని స్థితిని నిర్దేశిస్తున్నది. నాయకునితో కలసి ఏర్పడిన ఆనాటి నుండి ఆరంభించి విశ్లేషం మాటిమాటికి ఏర్పడినందువల్ల సంశ్లేషదశకూడా ఈమెకు కృశించిపోవడానికి కారణమైనది. కదా. దానికి కూడా ముందున్న కన్య దశలో నాకు ఉన్న అభివృద్ధిని మళ్లీ నాకు కలిగించాలి– అని మీరు భావించినవారైతే –అని అంటున్నది.

(మాణి ఉరువాయ్) బ్రహ్మచారి అయిన వామనుని రూపంతో యాచించడం కోసం అవతరించాడు కనుక, భిక్ష ఉన్నది– అని చెప్పినప్పటికీ, బిక్ష లేదు –అని గెంటి తలుపులు ముసినప్పటికీ, ముఖంలో ఏ మార్పు లేకుండా, పూర్వపు ముఖ వికాసంతోనే వెళ్లేటట్లుగా యాచించే వృత్తిలో ఆరితేరి ఉండే బ్రహ్మచారి రూపాన్ని పరిగ్రహించాడు.

(ఉలగళంద మాయనై క్కాణిల్) ముల్లోకాలను కొలిచిన ఆశ్చర్య పడదగినవానిని చూస్తేనే –అని అర్థం. "గోవిందన్ గుణమ్ పాడి ఆవి కాత్తిరుప్పేనే" (నాచ్చియార్ తిరుమొழி–8–3) (గోవిందుని కళ్యాణ గుణాలను కీర్తించి ఆత్మను రక్షించుకుంటాను) అనే విధంగా అతని గుణానుసంధానంతో ఆత్మ ఉజ్జీవించే దశ నాకు ఇప్పుడు లేదు. అతనిని నేరుగా దర్శించినప్పుడే ప్రాణాలను ధరించడం సాధ్యం అవుతుంది– అని అంటున్నది.

(తలై మఱియుమ్) విశ్లేషం వల్ల కలిగిన ఆర్తి చేత ఏర్పడిన నా వ్యాధి తీరుతుంది. వెంబడించి వచ్చే పామును తిప్పికొట్టేటట్లుగానే, నా వ్యాధి తల అణిగిపోతుంది –అని భావం.

(ఆణైయాల్ నీర్ ఎన్నై క్కాక్క వేణ్డిల్) మీపై ఆన. మీరు నన్ను రక్షించాలని అనుకుంటే– అని అర్థం. “ఆల్” అనే పదం ఆశ అనే అర్థాన్ని ఇస్తుంది. లేక, విశ్లేషవ్యసనం వల్ల నేను తెలివిని పొంది, మీ ఆజ్ఞను విని నడుచుకునే విధంగా నన్ను రక్షించాలని మీరు చూసినట్లయితే –అనే అర్థాన్ని గ్రహించవచ్చు.

(ఆయ్ ప్పాడిక్కే ఎన్నై ఉయ్ త్తిడుమిన్.) శ్రీకృష్ణుడు చేసే దుడుకు చేష్టలకు కన్నతల్లి అయిన యశోద తోడుగా నిలచే ఊరైన రేపల్లెకే నన్ను తీసుకుని పోయి చేర్చడానికి ప్రయత్నం చేయండి. “ అంగనమ్ తీమైకళ్ శెయ్ వార్ గళో నంబీ! ఆయర్ మడ మక్కళై” (గుణపూర్ణుడా! ఆ విధంగా దుడుకు చేష్టలను గోపికల విషయంలో చేస్తారా?) అని కదా యశోద అంటుంది. “నంబీ!” (గుణపూర్ణుడా!) అని దుడుకు చేష్టలను పురస్కరించుకునే పిలిచింది కదా. యశోద యొక్క ఈ స్వభావమే “అంజ ఉరైప్పాళ్ అశోదై ఆణాడ విట్టిట్టిరుక్కుమ్” (నీవు భయపడేటట్లుగా నిన్ను యశోద ఆదలించదు దుష్ట పనులను చేయడంలోనే చేయి దాటి పోయేటట్లుగా నిన్ను విడచి పెడుతుంది) (నాచ్చియార్ తిరుమొழி– 3 –9) అని ఈమె కూడా అనుగ్రహించింది కదా. “ ఉందమ్ అడిగళ్ మునివర్, ఉన్నై నాన్ కోలాల్ నొందిడ మోదవుమ్ కిల్లేన్” (పెరియాழ்వార్ తిరుమొழி– 10 –4– 9) (నీ తండ్రి గారు నిన్ను కోపించరు. నిన్ను నేను కర్రతో నొప్పి కలిగేటట్లుగా కొట్ట లేకున్నాను) అనే ఆ యశోద ముందే నన్ను తీసుకుని పోయి విడువండి. “ పడిఱు పల శెయ్ దు ఇప్పాడి యెంగుమ్ తిరియామే –– ఎన్ పిళ్ళైయై ప్పోక్కినేన్ ఎల్లే! పావమే!” (పెరియాழ்వార్ తిరుమొழி– 3–2–6) (దుష్టపనులను చేసి ఈ రేపల్లెలో అంతటా తిరుగకుండా ఉండేటట్లుగా సౌకుమార్యాన్ని కలిగిన నా కుమారుని పంపించి

వేశాను. అయ్యో! నేను చేసిన పాపం ఏమి!) అని శ్రీకృష్ణుడు దుష్టపనులను చేయడానికి వీలు లేకపోయినందులకు యశోద బాధపడింది గదా. అటువంటి అతని దుష్టపనులకు లక్ష్యం అయిన నన్ను తీసుకుని పోయి చేర్చండి. ఆమె అయినా తృప్తి పడుతుంది –అని భావం.

ఇక ఇప్పుడు, సందర్భవశంగా నాచ్చియార్ తిరుమొழி– (3 –9) పాశురం వ్యాఖ్యానింపబడుతున్నది.

(అంజ ఉరైప్పాళ్ అశోదై) ఈ శ్రీకృష్ణుని దుష్టతనానికి లక్ష్యం అయిన కన్యలు "ఇతడు తల్లి లేకుండా స్వయంగా ఆవిర్భవించిన వాడు కాదు కదా తనికి ఒక తల్లి ఉన్నది కదా ఆమెకు ఇతని దుష్టతనాలను గూర్చి తెలియజేద్దాం "అని మొరపెట్టుకోవడం కోసం ఆమె దగ్గరకు వెళితే, ఇతడు భయపడేటట్లుగా యశోదాదేవి అదిలించలేదు. అతని దుడుకుతనం నూరు రెట్లుగా వృద్ధి అయ్యేటట్లుగా అయినది, ఆమె అతనిని అడలించిన రీతి. ఇతని దుష్టతనాన్ని తాను చూసి ఆనందించడం వ్యక్తం అయ్యేటట్లుగా చిరునవ్వు నవ్వుతూ, "అంగనమ్ తీమైకళ్ శెయ్ వార్ గళో నంబీ! ఆయర్ మడ మక్కళై" అని అన్నది. ఇతడు కూడా ఈమె సూచనను తెలుసుకున్నవాడై, "ఇళవాయ్ చ్చియర్ కణ్ణినుళ్ విడవే శెయ్ దు విழிక్కుమ్ పిరాన్" (తిరువాయ్ మొழி– 1– 7– 5) (చిన్న గోపకన్యలు కన్నులలో విటకృత్యాలను చేసే ప్రభువు) అనే విధంగా అప్పుడే, ఆ చోటలోనే మొరపెట్టడం కోసం వచ్చినవారు కూడా, తాను తెలియని విధంగా ధూర్త చేష్టలను చేసేవాడు.

(ఆణాడ విట్టిట్టిరుక్కుమ్) అతని మగతనం వ్యక్తం అయ్యేటట్టుగా చేయనిచ్చి, ఆనందంతో నిండినదై ఉంటుంది. "నా కుమారునకు కొంతమంది ఓడిపోయి వచ్చి, ఈ విధంగా మొర పెడుతున్నారు కదా! "అని పొందానికి అరుదైన ప్రాప్యాన్ని పొందినదై, జన్మ ఫలం పొందినదిగా అయినది.

★★★★★

**త్తైయుమ్ తాయు ముఱ్ఱారుమ్ నిఱ్క త్తనివ*ழி* పోయినాళెన్నుమ్ శొల్లు
వన్ద పిన్నై ప్ప*ழி*కాప్పరితు మాయవన్ వన్దురు క్కాట్టుకిన్తాన్
కొన్దళమాక్కి ప్పరక్క*ழி*త్తు క్కుఱుమ్బు శెయ్వానోర్ మకనై ప్పెఱ్ఱ
నన్ద కోపాలకన్ కడైత్తలైక్కే నళ్ళిరుట్కణెన్నై యుయ్త్తిడుమిన్. 3**

త్తైయుమ్ = తండ్రి, తాయుమ్ = తల్లి, ఉఱ్ఱారుమ్ = మిగిలిన బంధువులు, నిఱ్క = ఉండగా, తని వ*ழி* పోయినాళ్ ఎన్నుమ్ శొల్లు = ఈమె ఒంటరిగా దారిలో బయలుదేరింది అనే మాట, వన్ద పిన్నై = వచ్చిన తరువాత, (లోకంలో వ్యాపించిన తరువాత), ప*ழி* కాప్పు అరితు = ఆ నిందను అడ్డుకోవడానికి వీలు కాదు; (నేను ఒంటరిగా దారిలో పోకుండా ఉండడం వీలు కాలేదు. ఎందుకంటే), మాయవన్ = ఆశ్చర్యచేష్టితాలను కల శ్రీకృష్ణుడు, వన్దు = ఎదురువచ్చి, ఉరు కాట్టుకిన్తాన్ =తన రూపాన్ని చూపి ఆకర్షిస్తున్నాడు, (ఇపుడు మీరు చేయవలసినది ఏది అంటే), కొన్దళమ్ ఆక్కి పేర క్క*ழி*త్తు కుఱుమ్బు శెయ్వాన్ ఓర్ మకనై ప్పెఱ్ఱ = కన్యలను పాడుచేసే తుంటరి పనులను చేసే కొడుకును కన్న, నన్దకోపాలనై = నందగోపాలుని, కడైత్తలైక్కే= ఇంటివాకిలిలో, నల్లిరుట్కణ్ = నడునిశీథిలో, ఎన్నై ఉయ్త్తిడుమిన్ = నన్ను తీసి కొనిపోయి చేర్చండి.

అవ :- మూన్తామ్బాట్టు. ఇవళుమ్ నమ్మోపాతి ప్పెణ్బిఱన్దాళొరుత్తియన్తో, ఇవళై విడాయ్, తమప్పనార్ నియమిక్కైక్కు శక్తనాయిరుక్కచ్చెయ్తే నియమియాతే యిరుక్కిఱ శ్రీనన్దగోపన్ వాశలిలే కొడుపోయ్ ప్పొకడుజ్గోళ్ ఎన్గిఱాళ్.

వ్యా :- (త్తైయుమ్ తాయుమ్ ఉఱ్ఱారుమ్ నిఱ్క) - ప*ழி* విళైన్దాల్ ప*ழி* పరిహరిక్కై పణియుడైత్తు, నీజ్గళ్ తాన్ ప*ழ*పరిహరియామలిరుక్కవల్లవర్కళల్లికోళ్, ఇని, అతువుమ్ పిఱక్కక్కొళ్ళ ప్పిన్నై నిన్ఱు విఱుక్కుప్పడాతే, ఏఱ్కవే పరిహరిక్క ప్పారుజ్గోళ్; ఎనక్కు విళమ్బుమ్ పొఱుక్కలామాయ్ త్తా*ழ*క్కిఱతే నల్లేన్; ఉజ్గళై ప్పార్త్తు క్కాల్తా*ழ*క్కిఱతే నిత్తనై, అతుతాన్ ఇని చ్చెయ్యపోకాతు; ఆనపిన్బు, ఏఱ్కవే పరిహరిక్క ప్పారుజ్గోళ్. ఘటకరై యొ*ழி*య త్తనియే పుఱప్పట్టుప్పోకైక్కు మేల్పట్ట ప*ழி*యిల్లై. "తాయ్ తమప్పన్ ఉఱవు ముఱైయారెన్గిఱ ఇవర్కళై విట్టు త్తనివ*ழி* పోయినాళ్; నాయకన్ పిన్నే పోకైయుమన్టిక్కే తానే తనియే పోయినాళ్" ఎన్గిఱ ఇన్ద శొల్లు నాట్టిలే వార్తైయానాల్, పిన్నై ప్పరిహరిక్క ప్పోకాతు; "వయో౽స్యా హ్యతివర్తతే" (రామా-యుద్ధ-5-5) ఎన్నక్కడవతితే. "మేలుమ్, ఇప్పెఱ్ఱైయన్తో పెఱ విరుక్కిఱతు !" ఎన్ఱు వరుమ్ నాళై నినైత్తు ఆఱియిరుక్కప్పోకాతు; "మున్బు ఇ*ழ*న్దతుమ్ ఇప్పెఱ్ఱైయాకాతే !" ఎన్ఱు వెఱుక్కవేణుమ్.

ఇతుతాన్ పఴ్గియెన్ఱు బుద్ధిపణ్ణి ప్పరిహరిక్కవుమ్ వేణు మెన్ఱిరున్దా యాకిల్, ముతలిలే ఇతు పిఱవాతపడి క్రమప్రాప్తి పార్త్తు ప్పొఱుత్తు ఎజ్గళుక్కాక ఇరున్దాలో? ఎన్న, (మాయవన్ వన్దురు క్కాట్టుకిన్ఱాన్) ఒరు తాయ్ తమప్పనై ప్పార్త్తు ఆఱియిరుక్కలామ్బడియాయో అవనుడైయ సౌన్దర్యశీలాదికళ్ వన్దు నలికిఱపడి. నానుమ్ అన్ఱునైయుమ్ పారానిన్ఱేన్. అవన్ ఉరువెళిప్పాట్టిలే ముఱ్పాడ నాకానిన్ఱాన్. "దృష్ట్వా స్థిత్వా బహిర్గురుమ్" (వి.పు. 5-13-20) ఎన్గిఱ విడత్తుక్కు భట్టరరుళిచ్చెయ్యుమ్బడి;- "తిరువాయ్ప్పాడియిల్ కృష్ణసంశ్లేషత్తిల్ ఇవళైప్పోలే పుతియారిల్లై" ఎన్ఱు. అతావతు- గురుదర్శనమ్ పణ్ణవల్లళానాళే; "యయౌ చ కాచిత్ప్రేమాన్ధా" (వి.పు.5-13-19) ఎన్గిఱతిఱే. ఒరుత్తి పోనాలెన్గిఱతు; వఴ్గికాట్టినార్ ఆరెన్ఱాల్, ప్రేమత్తాలే నెఞ్జు ఇరుణ్డతు; అన్ద ఇరుట్చి వఴ్గికాట్టప్పోనాళ్. "గురవః కిఞ్కరిష్యన్తి" (వి.పు.5-18-22) ఇత్యాది.

(తూవలమ్బురి యిత్యాది) పల వకైప్పట్ట అరణ్గళిలే పెణ్గళై క్కొడుపుక్కు క్కట్టిక్కొడుకిడన్దార్కళ్, ఉఱవు ముఱైయారిట్ట అరణైయుమ్ కడన్దు, కాత్తు క్కిడక్కిఱవర్ కళైయు ముఱక్కి చ్చెవియిలే వార్తై శొల్లవల్ల తొరు తూతుపోనాన్; కుఴ్గలోశై శెవిప్పట్ట అనన్తరమ్ ములైకళుణర్న్దు, పెణ్గళై ఎఴ్గుప్పి, "కుఴ్గలోశై వన్దతు; నామ్ పోతుఞ్గోల్" ఎన్న; అవర్కళ్; 'కాత్తు క్కిడక్కిఱవర్కళ్; ఉఱఞ్గిడు కిడాయ్" ఎన్న; "ఆనాల్ నీఞ్గళుమ్, అవర్కళ్ ఉఱఞ్గినాల్ వారుఞ్గోళ్; నాఞ్గళ్ మున్నే పోకిఱోమ్" ఎన్ఱన. (కుతుకులిప్ప) ఎన్ఱు ఇవఱ్ఱై చేతనసమాధియాలే శొల్లుమ్బొతు అఞ్గనేయాక్కవేణు మిఱే. (ఇళమ్ కొఴ్గై) శొత్కళా ప్రజైకళాయ్త్తు. (కావలుమ్ కడన్దు) క్షుద్రపాషాణఞ్గళ్ కిడక్క, మేలే నీర్ పోమాపోలే. నీర్వెళ్ళమానాల్ మలైమేలే యోడుమ్, అప్పడియే ఇట్ట అణైయై ఒన్ఱాక నినైయామైక్కు హేతు- కౌతూహలత్తిన్ మికుతియిఱే. అప్పడియే తాయ్ తమప్పన్ నాక్కు వళైక్క ప్పణ్ణిన వడివఴ్గకిరుక్కిఱపడి.

(కొన్దళమ్) శిలుకిడుకై. పరక్కఴ్గిక్కై- పఴ్గి విళైక్కై. (కుఱుమ్బు శెయ్వానోర్ మకనై ప్పెఱ్ఱ) శ్రీనన్దగోపర్, తమ్ముడైయ రాజ్యత్తిలే వన్నియ మడిక్కైక్కాక నోన్బు నోఱ్ఱు ప్పిళ్ళై పెఱ్ఱారాయ్, అతు కణ్డికోళే; అవన్ ఇవనై నియమీతే యిరుక్కిఱపడి. "నన్ద కోపాలన్ కడైత్తలై" ఎన్ఱాల్ ప్రసిద్ధమిఱే- భట్టర్ అరుళిచ్చెయ్వరెన్ఱు; ఇవనాలే పుణ్బట్ట పెణ్గళడైయ కట్టణఞ్గళుమ్ కైయుమ్ పశుమ్ తువఴ్గుమాయాయ్త్తు అవర్ వాశల్; విషమ్ తీర్ప్పార్ వాశల్పోలే. (నళ్ళిరుట్కణ్ణె యుయ్త్తిడుమిన్) నడువాన ఇరుళిలే కొడుపోయ్ ప్పాకడుఞ్గోళ్. నీఞ్గళ్ వెళియిలే కొడుపోయ్ ప్పాకట్టు, అవన్ పిత్రాదికళుక్కు లజ్జిత్తు ప్పుఱప్పడమాట్టాతిరామే, ఇరుళిలే కొడుపోయ్ ప్పాకడుఞ్గోళ్. "ఇరుళన్న మామేని" (పెరియతిరువ-26) యాకైయాలే తన్నిఱత్తోడు వికల్పిక్కలామిరుళిలే పుఱప్పట్టవన్ అణైక్కలామ్బడి.

(మకనై పెఱ్ఱ నన్దకోపాలన్) ఇవనై ప్పెఱుక్కైక్కు నోన్బు నోఱ్ఱవనిఱే. తాన్ పణ్ణిన దుష్కరఫలమ్‌తానే అనుభవిక్కుమ్బడి అవన్ వాశలిలే పోకడుజ్గోళ్. అజ్గే పోకడచ్చెయ్‌తే పిన్నైయుమ్ ఉజ్గళుక్కు ప్పழி వరవిరాతే కొళ్ళుజ్గోళ్. వెళియిలే కొడుపోయ్ ప్పోకట్టు అవన్ ఉఅవు ముట్రైయార్క్కు లజ్జిత్తు ప్పుఅప్పడమాట్టాతే ఇరుక్కుమ్, అవ్వళవిలే నాన్ ముడివన్; పిన్నైయుమ్ ఉజ్గళుక్కు ప్పழிవారాతపడి పరిహరిక్కప్పారుజ్గోళ్.

అరు :- మూన్ఱామ్బాట్టు. (తన్దైయు మిత్యాది) "పழி కాప్పరితు" ఎన్ఱత్తై ప్పఱ్ఱ అరుళిచ్చెయ్‌కిఱార్ (పழி విళైన్దాలెన్ఱు తొడజ్గి, విఱ్కవే ఎన్ను మళవాక) నీ తని పழிపోనాలన్ఱో పழி శొల్లువతు, ఇవ్వళవుమ్ తాழ்త్తు నీతాన్ మేలుమ్ తాழ்త్తాలో? ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (ఎనక్కిత్యాది). తానే పోకై పழிయో? ఎన్న; స్వాపదేశమ్ (ఘటకరై ఇత్యాది). పరిహరిక్కప్పోకామైక్కు దృష్టాన్త మరుళిచ్చెయ్‌కిఱార్ (వయోஉస్యా హి ఇత్యాది). పెరుమాళ్‌తాన్ వెఱుప్పానెన్? ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (మేలుమ్ ఇప్పెఱ్ఱై ఇత్యాది) ఉరు వెళిప్పాడా నాలుమ్ ఆఱియిరున్దవిడముణ్డో? ఎన్న; అరుళిచ్చెయ్‌కిఱార్ (స్థిత్వా దృష్ట్వేత్యాది). పుతియళాకైయాలే ఎన్ఱపడి. పழైయళానాల్ గురుదర్శనమ్ పణ్ణామల్ పోన విడముణ్డో? ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (యయా చ కాచిదిత్యాది). ఆఱియిరుక్కప్పోకామైక్కు ప్రమాణమ్ (గురవ ఇత్యాది). (తూతుపోనాన్) పోకవిట్టాన్. "అచేతనజ్గళాన ములైకళ్; ఎழுప్పుకై ముతలానవఱ్ఱై చ్చెయ్యవఱ్ఱు' ఎన్నైక్కు జ్ఞాపకశబ్ద మేతు? ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (కుతుకులిప్ప ఇత్యాది). (నాక్కు వళైక్క) పழி శొల్ల; అపహసిక్క ప్పణ్ణిన ఎన్ఱుమ్. (పశుమ్ తువల్)- వైవర్ణ్యమ్.

మూడవ పాశురం –

అవతారిక– "ఈ యశోద కూడా మన వలె స్త్రీగా పుట్టినది. ఈమె శ్రీకృష్ణుని సరిగా పెంచలేదు– అని ఈమెలో దోషాన్ని పలికి ఏ ప్రయోజనం లేదు. అతనిని నియమించి పెంచవలసిన బాధ్యత తండ్రియై, నియమించి పెంచడానికి కావలసిన శక్తిని కలిగినవాడై ఉన్నా, ఆ విధంగా నియమించి పెంచకండా ఉండే నందగోపాలుని వాకిటిలోకి తీసుకొని పోయి, నన్ను చేర్చండి"– అని ఇందులో పలుకుతున్నది.

వ్యాఖ్యానమ్– (తందైయుమ్ తాయుమ్ ఉற்றாరుమ్ నిఱ్కత్తనివழி పోయినాళెన్నుమ్ శొల్లు వంద పిన్నై ప్పழி కాప్పరిదు) అపనింద ఏర్పడినట్లయితే, ఆ నిందను ఆపడం ఎవరికీ సాధ్యం కాదు. మీరు నన్ను కన్నతండ్రి, తల్లి బంధువులుగా ఉన్నందువల్ల, " అపనింద కలిగితే కలగనీ"– అని మీరు ఊరికే ఉండడం సాధ్యం కాదు. ఇక, అపనింద కలిగిన తరువాత శ్రమ పడకుండా, అపనింద కలగడానికి ముందే అడ్డుకోవడానికి చూడండి. " ఇంతకాలం సహించిన నీవు ఇకపై కూడా కొన్నాళ్ళు సహిస్తూ, అపనింద కలుగకుండా చూడకూడదా! "అని మీరు అనేటట్లయితే, నాకు ఆలస్యం సహించడం సాధ్యం కాదు కనుక, ఇన్నాళ్లుగా సహించలేదు. మిమ్ములను చూచే సహిస్తూ ఉన్నాను. నాకు ఇకపై సహించడం సాధ్యం కాదు. అందుచేత, అపనింద కలగడానికి ముందే అడ్డుకోవడానికి ప్రయత్నం చేయండి.

(తనివழி పోయినాళెన్నుమ్ శొల్లు వంద పిన్నై ప్పழி కాప్పరిదు) నాయకునితో కలుపవలసినవారిని అదలించి గెంటి వేసి ఒంటరిగా బయలుదేరి పోవడం కంటే పెద్ద నింద వేరొకటి లేదు. తల్లి, తండ్రి, బంధువులు – అనే అందరిని విడిచిపెట్టి, దారిలో ఒంటరిగా పోయినది. అందులోనూ, నాయకుడు వెంటే పోకుండా, తానే ఒంటరిగా పోయినది– అనే ఈ నిందావాక్యం లోకంలో వ్యాపిస్తే, ఆ తర్వాత దానిని పోగొట్టడం సాధ్యం కాదు.

(వంద పిన్నై ప్పழி కాప్పరిదు)
"న మే దుఃఖం ప్రియా దూరే న మే దుఃఖం హృతేతి వా,
ఏతదేవానుశోచామ వయో ఽ స్యాః హ్యతివర్తతే"
(రామాయణం –యుద్ధకాండ– 5 –5)

(సీత నాకు ప్రియమైనది. ఆమె నాకు చాలా దూరంలో ఉన్నది –అని నేను దుఃఖపడడం లేదు. ఆమె అపహరింపబడింది– అని నేను దుఃఖపడడం లేదు.

ఆమె వయస్సు దాటి పోతున్నదే! అనే కారణం చేతనే దుఃఖపడుతున్నాను) అని శ్రీరాముడు గడిచిపోయిన నష్టాన్ని పూర్తి చేయడం సాధ్యం కాలేదు– అని బాధపడ్డాడు కదా. అటువంటి స్థితి రాకుండా చూడండి– అని అంటున్నది. సీతాదేవిని తిరిగి తీసుకుని వచ్చిన తరువాత ఆమెతో సంతోషాన్ని పొందబోతున్నాను–అని శ్రీరాముడు సమాశ్వాసాన్ని పొందలేదే. 10 నెలల కాలం ఈ ప్రాప్యలాభాన్ని కోల్పోయాము కదా– అని విచారించాడు కదా. ఆ విధంగానే విచారించవలసిన స్థితి రాకుండా మీరు గమనించండి– అని తాత్పర్యం.

“ఇది అపవాదు అని తెలిసికొని, దీనిని పోగొట్టుకోవాలి– అని భావించినదానవు అయితే, మొట్టమొదట ఇది ఏర్పడకుండా ఉండేటట్లు స్వామి వచ్చేటట్లుగా చూచి, మా కోసం సహించి ఉండకూడదా? “ అనేది తల్లిదండ్రులకు అభిప్రాయంగా తలచి పలుకుతున్నది.

(మాయవన్ వందురు క్కాట్టుగిన్ఱాన్) అతని ఆశ్చర్యకరమైన రూప సౌందర్యం, సౌలభ్యం మొదలైన గుణాలు నా ముందుకు వచ్చి, నన్ను బాధించే రీతిని చూస్తే, ఒక తల్లిని, తండ్రిని చూసి, నాకు సహించి ఉండడం సాధ్యమా? ఆశ్చర్యకరమైన రూప సౌందర్యాన్ని, గుణాలను కలిగిన ఆశ్చర్యభూతుడు మానసిక సాక్షాత్కారంతో నా ముందుకు వచ్చి ప్రత్యక్షం అవుతున్నాడుకదా.

“కాచి చ్చావధస్యాంతే స్థిత్వా దృష్ట్వా బహిర్గురుమ్,
తన్మయత్వేన గోవిందం దధ్యౌ మీలితలోచనా,
తచ్చిత్త విమలహ్లాద క్షీణపుణ్యాచయా తదా,
తదప్రాప్తిమహాదుఃఖ విలీనాశేషపాతకా,
చింతయంతీ జగత్సూతిం పరబ్రహ్మస్వరూపిణమ్,
నిరుచ్ఛ్వాసతయా ముక్తిం గతా ౭ న్యా గోపకన్యకా”

(శ్రీవిష్ణుపురాణం– 5 –13– 20, 21, 22)

(శ్రీకృష్ణుని వేణుగానాన్ని విన్న ఒక గోపకన్యక ఇంటి బయటకు వచ్చి, తండ్రిని విడచి పెట్టి, వాకిలిలోనే నిలచినదై, కన్నులను మూసుకొని, శ్రీకృష్ణుని భావిస్తున్నదై, అతనిని ధ్యానించింది. అతని విషయంలోనే మనస్సు లగ్నమైనందున కలిగిన గొప్ప ఆనందం చేత పుణ్యం పూర్తిగా తీర్చబడినది అయినది. అతనిని నేరుగా పొందలేని కారణంచేత కలిగిన దుఃఖం వల్ల పాపాలన్నీ తీరినది అయినది. సంసార కారణమైన పుణ్యపాపాలను అనుభవించి పూర్తి అయినందున, శ్వాసను విడిచినదై, ముక్తిని ఆమె పొందింది) అని చెప్పబడిన చింతయంతి వలె, తల్లిదండ్రులను గమనించి, బయలుదేరనట్లుగా ఒక పరిమితిలో ఉన్నదా, నా ప్రేమ.

ఈ సందర్భంగా రేపల్లెలో శ్రీకృష్ణునితో కలసినవారిలో చింతయంతివలె కొత్తవారు లేరు –అని భట్టర్ అనుగ్రహించారట. అంటే, తల్లి తండ్రులను గమనించడం ఆమెకు సాధ్యమైనది. వారి ఆ దర్శనం శ్రీకృష్ణుని ఉద్దేశించి ఆమె వేగంగా పోవడానికి ఆటంకంగా కూడా అయినది.

"యయౌ కాచిచ్చ ప్రేమాంధా తత్ పార్శ్వ మవలంబితమ్"

(శ్రీవిష్ణు పురాణం–5– 13 –19)

(ఒక గొప్ప కన్యక ప్రేమతో గుడ్డిది అయినదై, ఆ గుడ్డితనమే దారి చూపగా, వేణుగానాన్ని చేసే శ్రీకృష్ణుని దగ్గరకు వేగంగా వెళ్ళిపోయింది) అని చెప్పబడిన ఇంకొక గోపిక శ్రీకృష్ణుని విషయంలో ఉండే ప్రేమ చేత చుట్టుపక్కల ఉండేవారిని చూడడంలో కూడా శక్తి లేనిదై, పరిగెత్తుకొని పోయింది కదా. ఈమెను చూసినప్పుడు చింతయంతి ప్రేమలో కొత్తదే– అని భావం.

శ్రీకృష్ణుని విషయంలో ఏర్పడిన ప్రేమ చేత కళ్ళు చీకటి అయినవి అని ఒక గోపికను గూర్చి చెప్పబడింది కదా! ఆమెకు దారి చూపినది ఎవరు ? అని అంటే, ప్రేమ చేత ఆమె మనసు గుడ్డిది అయినది. ఆ గుడ్డి తనమే దారి చూపగా ఆమె పోయినది.

"గురూణా మగ్రతో వక్తుం కిం బ్రవీషి న నః క్షమమ్,
గురవః కిం కరిష్యంతి దగ్ధానాం విరహాగ్నినా?"

(శ్రీవిష్ణు పురాణం –5 –18 –22)

(పెద్దల ముందు ఈ విషయాన్ని మనకు చెప్పడం సాధ్యం కాదు –అని కదా అంటున్నావు! భగవంతుని విశ్లేషం అనే అగ్నిచేత దహింపబడిన మనలను మన పెద్దలు ఏమి చేయబోతారు?) అని పెద్దవారిని కాదని వెళ్లిన గోపిక స్థితిలో నిలచి గోదాదేవి పలుకుతున్నది.

"తూవలంబురి యుడైయ తిరుమాల్ తూయ వాయిల్ కుழలోశైవழியే, కోవలర్ శిఱుమియర్ ఇళంకొంగై కుదుగలిప్ప ఉడలుళ్, కవిழ్న్దెంగుమ్ కావలుమ్ కడందు" (పెరియాழ்వార్ తిరుమొழி –3 –6– 1) (స్వామి మనస్సును తెలుసుకొని, కార్యాన్ని చేసే పవిత్రతను కలిగిన పాంచజన్య శంఖాన్ని శత్రువులు మన్ను కరిచేటట్లుగాను, భక్తులు ఉజ్జీవించేటట్లుగాను ఊదడానికి వీలుగా చేతిలో కలిగిన లక్ష్మీనాథుడు తన దగ్గరకు చేరినవారిని అందమైన మాటలతో జీవింప చేసే పవిత్రతను కలిగిన తన పెదవులలో పెట్టుకుని ఊదే వేణువునుండి వెలువడిన గానం వచ్చిన దారిలోనే గోసమూహాన్ని రక్షించే గోపాలుర చిన్న కన్యలు నిలువలేకుండా ఉండేటట్లు పక్వమై ఉండే స్తనాలు "మేము ముందే పోతున్నాము "అనే కుతూహలాన్ని చూపగా, ఆ స్తనాలకు ఆశ్రయమైన శరీరం, ఇంద్రియాలలో అన్నిటి కంటే మొదటిది అయిన మనస్సు కూడా కట్టుబాటును మీరి, అంతటా ఉండే కావలిని దాటి) అనే పాశురం ఇక్కడ అనుసంధించదగినది.

దీని తాత్పర్యం ఏమంటే– శ్రీకృష్ణుడు గోప కన్యలను అపహరించుకొని వెళ్ళిపోతాడు –అనే భయంతో అనేక విధాలయిన రక్షణలను కావలిగా పెట్టి,

గోపకన్యలను వాటి మధ్య పెట్టి, గొల్ల పెద్దలు రక్షిస్తూ వచ్చారు. అయితే, శ్రీకృష్ణుని వేణు ధ్వని బంధువులు పెట్టిన అన్ని విధాలయిన రక్షణలను దాటి, రక్షిస్తూ ఉండే వారిని కూడా నిద్రపోయేటట్లు చేసి, గోపికల చెవిలో ప్రవేశించి, దూతగా వ్యవహరించింది. వేణుగాన ధ్వని చెవిలో పడగానే గోపికల స్తనాలు మేల్కొని, వారిని నిద్రలేపి, "శ్రీకృష్ణుని వేణుగాన ధ్వని వినిపిస్తున్నది. మనం పోదామా? !"అని అన్నాయి. అప్పుడు గోపికలు " మనకు కావలిగా ఉండేవారు చూస్తూ ఉన్నారు కదా!" అని అన్నారు. దానికి అవి "ఆ విధంగా అయితే, మీరు వారు నిద్రించిన తరువాత రండి, మేము ముందే వెళ్లిపోతున్నాము "అని అన్నాయి. " కుదుకలిప్ప" అని అనడంవల్ల అచేతనాలై, అవయవాలైన ఇవి ఆర్జవంతో చేతనులను పోలినవిగా అయినవై, వారికంటే ముందుగా వెళ్ళాలని తొందరపడుతున్నవి –అని తోస్తున్నదికదా. "ఇళంకొంగై"– తల్లి మాటను వినని బిడ్డలవంటివి అయినవి. "కావలుమ్ కడందు"– నదిలో నీటి ప్రవాహం ప్రవహించేటప్పుడు, చిన్న రాళ్ళ పైన నీరు ప్రవహించేటట్లుగా, నీరు ప్రవహించేటప్పుడు పర్వతం పైన కూడా ప్రవహించడాన్ని చూస్తున్నాము. ఆ విధంగానే, వీరు కూడా, పెట్టిన కావలిని ఒక వస్తువుగా భావించకపోవడానికి కారణం "భగవంతుని సేవించాలి" అనే మిక్కిలి ఆతురత కదా. ఈ విధంగానే, భగవంతుని రూప సౌందర్యం ఈమెను తల్లి తండ్రులను లెక్కపెట్టకుండా ఉండేటట్లు చేసినవి.

(కొందళమాక్కి ప్పరక్కழిత్తు) తగవులాడి, అపవాదును కలిగించి.

(క్కుడుంబు శెయ్ వాన్ ఓర్ మగనై ప్పెఱ్ఱ) శ్రీనందగోపాలుడు తన రాజ్యంలో దుష్టు పనులను చేసేవారిని అణచివేయడం కోసం నోము నోచి కుమారుని కన్నాడు. ఈ విధంగా నోము నోచి పొందిన కుమారుడు కనుక,

నందగోపాలుడు ఇతనిని అడ్డుకోకుండా ఉండడం చేత ఇతడు కూడా అతనికి లోబడని కుమారుడై, కన్యల విషయంలో తుంటరితనాన్ని చేసేవాడుగా అయ్యాడు.

(నందగోపాలన్ కడైత్తలైక్కే) నందగోపాలుని ఇంటి వాకిలి అంటే అది ఏ విధంగా ఉంటుంది? అంటే, భట్టర్ ఈ విధంగా అనుగ్రహించేవారట. శ్రీకృష్ణుని చేత గాయపడిన కన్యలు అందరూ నడవలేనందువల్ల, మోసుకొని పోయే పల్లకి వంటి వాహనాల పైన (కట్టణమ్) మోసుకొని పోబడి, శరీరంలోని కాంతిని కోల్పోయి, నందగోపాలుని వాకిటిలో వరుసగా కనిపిస్తారట. ఏ విధంగా అంటే, విషాన్ని పోగొట్టేవారి వాకిటిలో విష జంతువుల చేత కరువబడినవారు వరుసగా నిలబడి ఉండేటట్లుగా.

(నళ్ళిరుట్కణ్ ఎన్నై ఉయ్ త్తిడుమిన్) ఇతనిని పొందడానికి నోము నోచినవాడు కదా, నందగోపాలుడు. ఆ చెడుకార్యం యొక్క ఫలాన్ని అతడు అనుభవించేటట్లుగా అతని వాకిలిలోకి నన్ను తీసుకొని పోయి విడువండి. అక్కడికి తీసుకుని పోయి నన్ను విడిచేటప్పుడు కూడా, మీకు ఏ విధమైన అపనింద రాకుండా ఉండేటట్లుగా, కటిక చీకటిలో తీసుకొని వెళ్ళండి. వెలుతురులో పోయి విడిచిపెడితే, నందగోపాలుడు తన బంధువులను చూచి, జంకి బయటకు రాకుండా ఉంటాడు. శ్రీకృష్ణుని చూడడానికి సాధ్యం కాకుండా పోవడంతో పాటు, అతనిని కన్నవానిని కూడా చూడడానికి సాధ్యం కాదు కనుక, నేను ప్రాణాలను విడుస్తాను. ఆ విధంగా మీకు అపవాదు ఏదీ రాకుండా ఉండేటట్లుగా నందగోపాలుని వాకిలిలోకి నన్ను కటిక చీకటిలో తీసుకుని పోయి పడవేయండి.

★★★★★

అజ్జైత్తలత్తిడై యాఴికొణ్డానవన్ ముకత్తన్ని విఴియేనెన్ఱు
శెజ్గచ్చుక్కొణ్డు కణ్ణాడై యార్త్తు చ్చిఱుమానిడవరై క్కాణిల్ నాణుమ్
కొజ్గైత్తల మివై నోక్కి క్కాణీర్ కోవిన్దనుక్కల్లాల్ వాయిల్ పోకా
ఇజ్గుత్తై వాఴ్వై యొఴియవే పోయ్ యమునైక్కరైక్కెన్నై యుయ్త్తిడుమిన్ 4

ఆమ్ కైత్తలత్తిడై = అందమైన కరతలంలో, ఆఴి కొణ్డానవన్ = శ్రీసుదర్శనాన్ని ధరించిన శ్రీకృష్ణునియొక్క, ముకత్తు అన్ని విఴియేన్ ఎన్ఱు = ముఖంలో తప్ప, మిగిలినవారియొక్క ముఖంలో చూడను -అని, శెమ్ కచ్చు ఆడై కొణ్డు = చక్కని కంచుకమనే వస్త్రంతో, కణ్ ఆర్త్తు శిఱు మానిడవరై కాణిల్ నాణమ్ = కన్నులను మూసికొని, క్షుద్రమనుష్యులను చూస్తే సిగ్గుపడుతున్న, కొజ్గై త్తలమ్ ఇవై = ఈ స్తనాలను, నోక్కి కాణీర్ = (తల్లులారా !) మీరు బాగా నిశితంగా చూడండి, (ఈ స్తనాలు), కోవిన్దనుక్కు అల్లాల్ = శ్రీకృష్ణుని తప్ప, వాయిల్ పోకా = మిగిలిన వారి ఇంటి వాకిలిని చూడవు, (అందువల్ల), ఇజ్గుత్తై వాఴ్వై ఒఴియ పోయ్ = నేను ఈ చోట నివసించడం లేకుండా, ఎన్నై యమునై కరైక్కు ఉయ్త్తిడుమిన్ = నన్ను యమునా నదీతీరంలోకి తీసికొనిపోయి విడచిపెట్టండి.

వ్యా :-నాలామ్బాట్టు. (అజ్గై యిత్యాది) ములైకళినుడైయ సజ్కల్పవాక్య మిరుక్కిఱపడి. పూవళైక్కారరైప్పోలేయాయ్త్తు ములైకళిన్ పడి. రాజాక్కళ్ తలైయిల్ పూమాటిల్ కుత్తిక్కొళ్వార్ శిలరుణ్డు; అప్పడియే కైయిల్ తిరువాఴి యొఴిన్ద వస్తు అవన్తానే వరిలుమ్ వేణ్డేన్. వెఱుమ్బుఅత్తిలే ఆలత్తివఴిక్కవేణ్డుమ్బుడి అఴకియ కైయిలే కల్పకతరు పణైత్తు ప్పూత్తాప్పోలేయాయ్త్తు క్కైయిల్ తిరువాఴి ఇరుప్పతు. వెఱుమ్బుఅత్తిలే కొల్లవఙ్గాయ్త్తు త్తిరుక్కైతాన్. అతుక్కుమేలే తిరువాఴియైయుమ్ ధరిత్తాన్; ప్రతికూలరై క్కైకఴియ ప్పోయ్ క్కొల్లుమ్, అనుకూలరై క్కైమేలే ఇరున్దు కొల్లుమ్.

(శెజ్గచ్చిత్యాది) శివన్ద ఛ్చెక్కొణ్డు కణ్ణై మఱైత్తాయ్త్తు ములైకళ్. (శిఱు మానిడవరై) పెరుమానిడవరు ముణ్డుపోలేకాణుమ్. 'మానుషీం తను మాశ్రితం పరం భావమ్" (గీత-9-11) ఎన్నక్కడవతిడే. (కాణిల్ నాణుమ్) శమైయ వళర్న్ద ములైకళానవై ఉళ్ళే కుడిపుకుమ్. (స్వాని గాత్రాణి లజ్జయా) ఒరువర్క్కొరువర్ అమ్బైఙ్గు ప్పెఱప్పడుకిఱ రాజ్యమ్, ఇవర్కళ్కైయిలే పడుకిఱపాడితే ఇతు. భరతనై, "కొల్లువన్, కుత్తువన్" ఎన్డాప్పోలే ఇళైయపెరుమాళ్ మునితల్ తీర చ్చిల వార్తై శొల్ల; పెరుమాళ్, పలపడికళాలుమ్ మాఙ్గి ప్పార్త్తార్; పిన్నైయుమ్ మీణ్డిలర్; "బాధ మిత్యేవ వక్ష్యతి" ఎన్ఱు- "అతువో ప్పిళైక్కు రాజ్యశ్రద్ధై యోడుకిఱతు, పిళ్ళాయ్! అత్తై త్తవిర్' ఎన్ఱు నాన్ శొన్నవాఱే, తలై చ్చుమైయోపాతి ప్పోకట్టుప్పోకిఱాన్" ఎన్ఱవాఱే; ఇళైయపెరుమాళై క్కణ్డువిట్టతిల్లై; "గాత్రై

శ్శోకాభికర్శితైః"(రామా-సుంద-40-3) ఎన్గిఱపడియే, అవఱ్ఱై క్కొణ్డే అఱైయవేణుమ్. "అల్లాతార్ శెయ్‌తపడి శెయ్య ఇచ్చిఱు ప్రజైకళ్ కణ్ణిల్ కణ్ణనీరై ప్పారికోళ్" ఎన్నుమాపోలే; (ఇవై నోక్కిక్కాణీర్) అవనై నినైత్తు ఇవై వీజ్గిన పడి పారికోళ్.

(కోవిన్దనుక్కల్లాల్ వాయిల్ పోకా) పశుక్కళిన్ పిన్నే పోయ్ త్తీమ్బిలే కైవళరుమ్ కృష్ణను క్కల్లతు, వழியే పోయ్ వழிవన్దు ఏకదారవ్రతనాయిరుక్కుమ్ చక్రవర్తితిరుమకనుక్కు వழிపోకాతు. (మమ) అశ్వహృదయ మఱికైక్కు త్తన్నైత్తాన్ మతిత్తపడియాలే "మమ" ఎన్గిఱాన్. (తు) ఇఱ్ఱైక్కు మున్బినిక్కే ఇఱ్ఱైక్కేయుళ్ళతొరు విశేషమాయ్‌త్తు ఇతు. (అశ్వాః) (రామా-అయో-69-1) ఎన్‌కరుత్తిలే నడన్దు పోనవై. (నివృత్తస్య) పెరుమాళై ఎழுన్దరుళువిత్తు క్కొడు పోకిఱపోతు పోయ్‌త్తిన. (న ప్రావర్తన్త వర్త్మని) వழிశెయ్‌తు కిడక్కిఱ పెరు వழிయై విట్టు క్కాడు పోక త్తొడజ్గిఱ్ఱిన. (ఇజ్గుత్తై యిత్యాది) అడిచ్చువడు ఉరువెళిప్పాడా యనుభవిక్కలా మిజ్గుత్తై సమృద్ధియై విట్టు అడిచ్చువట్టై క్కణ్ణాలే కణ్డనుభవిక్కలామ్ దేశత్తిలే కాడుపోయ్ ప్పుకడుజ్గోళ్. "తూయ పెరు నీర్ యమునై" (తిరుప్పావై-5) యిఱే. తాను మవనుమాయ్ జలక్రీడైపణ్ణి విళైయాడక్కాణుమ్ నినైవు.

అరు :- నాలామ్బాట్టు. (అజ్ఞై ఇత్యాది) కీழே తిరువాழிయై చ్చొల్లుమిడత్తిల్ పరివు తోఱ్ఱ చ్చొల్లి, వెఱుప్పిలే యాక్కి త్తాత్పర్యాన్తరమ్ (వెఱుమ్బుఱత్తిలే యిత్యాది). "విழிయేన్" ఎన్గతు- ఉత్తమమ్. "కణ్" -ములై క్కణ్. "శిఱు మానిడవర్' ఎన్ఱు సంసారికళై చ్చొల్లుకైయాలే, ఈశ్వరనై (పెరుమానిడవర్) ఎన్గిఱతు. ఈశ్వరునుక్కు మానుషత్వ ముణ్డో ? ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (మానుషీం తను మిత్యాది). (పరం భావమ్) పెరువ్మై; పెరియమానిడవరెన్గైక్కు ప్రమాణమ్. లజ్జైయాలే ఒడుజ్గిన పేరుణ్డో? ఎన్న; ఇళైయపెరుమాళ్ ఒడుజ్గినార్ ఎన్గిఱార్ (స్వాని గాత్రాణి ఇత్యాది). (ఇవర్‌కళ్) ఎన్గతు- ఇళైయపెరుమాళైయుమ్, భరతాழ்వానైయుమ్, భరతాழ்వాన్ ఊరి నిన్ఱుమ్ వర; ఇళైయపెరుమాళెతిర్‌క్క, అవ్వళవిలే పెరుమాళ్, అవన్ విరోధియాయ్ వరవిల్లై ఎన్ఱు శిల శొల్లానిఱ్కచ్చెయ్‌తేయుమ్ కేళామైయాలే, "ఆనాల్ భరతనై నామ్ కూట్టిక్కొణ్డు పోకిఱోమ్" ఎన్గవాఱే నడుజ్గినారెన్గపడి. "బాఢ మిత్యేవ వక్ష్యతి' ఎన్గతు- భరతాழ்వానై నాముழைత్తాల్ "ఓమ్" ఎన్ఱు శొల్లి వరువరెన్గపడి. "కొజ్గైత్తల మివై నోక్కిక్కాణీర్' ఎన్గతు- ఎప్పడి యిరుక్కిఱతు? ఎన్న; పిరాట్టి తిరువడిక్కు క్కాట్టినాప్పోలే యిరుక్కిఱతెన్గిఱార్ (గాత్రై రిత్యాది). (అల్లాతార్) ఎన్గ వాక్యమ్ తాత్పర్యాన్తరమాకిల్. తాత్పర్యభేద ముణ్డాన పక్షత్తిల్ మున్దిన తాత్పర్యత్తిలే "నోక్కి క్కాణీర్" ఎన్గతుక్కర్థమ్ (అవనై నినైత్తిత్యాది).

"కోవిన్దన్ వழிయొழிయ ఎన్ వழிయే వరవిల్లై" ఎన్గిఱతు- ఎప్పడి యిరుక్కిఱతు?

ఎన్న; పెరుమాళై విట్టు విరుమ్బికిఱపోతు సుమన్త్రర్ "కుతిరైకళ్ ఎన్ వ*ழி*యే వరవిల్లై' ఎన్ఱాప్పోలే యిరుక్కిఱతెన్గిఱార్ (మమత్వేత్యాది). తుశబ్దార్థమ్ (ఇ*ఙ్గ*రైక్కిత్యాది). "యమునై' ఎన్ఱత్తై ప్ప*ఙ్ఱ* అరుళిచ్చెయ్‌కిఱార్ (తూయ పెరు నీరిత్యాది).

నాలుగవ పాశురం –

అవతారిక– "స్వామికి అనన్యార్హశేషభూతను అయిన నన్ను ఇక్కడనుండి తీసుకొని పోయి యమునా నదీ తీరంలో విడచిపెట్టండి" –అని అంటున్నది.

వ్యాఖ్యానమ్– (అంగై త్తలత్తిడై ఆ**ழி** కొణ్డాన్ అవన్ ముగత్తన్ఱి వి**ழி**యేన్) నా స్తనాలు చేతనసమాధితో చైతన్యం కలిగినవానివలె సంకల్పించే వాక్యం ఇది. "వి**ழி**యేన్" అని అంటూ ఉత్తమ పురుషలో వీటి వాక్యం ఏర్పడి ఉన్నది. రాజుల సైన్యంలో "పూవేళైక్కారర్ పడై" అనే పేరు కలిగినవారు ఉంటారు. వీరు ఆయా సమయాలలో రాజులకు పూలను తీసుకుని వచ్చి ఇస్తారు. రాజుల తలలోని పూలకు ఏమి లోపం కలిగినప్పటికీ తమ ప్రాణాలను విడుస్తారు, వారు. ఆ విధంగానే ఈ స్తనాలు కూడా "చేతిలో సుదర్శన చక్రంతో కూడిన అతని ముఖం తప్ప వేరు ఎవరినీ మేము చూడము" అని సంకల్పించుకున్నవి. సుదర్శన చక్రాన్ని విడచి పెట్టి అతడే వచ్చినప్పటికీ మాకు వద్దు "అని అవి అంటాయి.

(అంగై త్తలత్తిడై ఆழி**)** ఏ అలంకారం లేకుండా ఉండే రిక్తహస్తమే దృష్టిపరిహారం చేసేటట్టుగా చాలా అందంగా ఉంటుంది. కల్పవృక్షం చిగురించి, పూచినట్లుగా ఆ చేతిలో సుదర్శనాన్ని ధరించినప్పుడు అతని అందాన్ని నోరు తెరిచి వర్ణించడం సాధ్యం కాదు– అని అర్థం. లేక, ఏ ఆభరణం లేని హస్తమే ఈమెను నశింప చేయగలిగినదిగా (బాధ పెట్టగలిగినదిగా) ఉండగా, అంతకు మించి సుదర్శనాన్ని కూడా దానిలో ధరించి ఉన్నాడు –అని అంటే, అది నశింప చేస్తుంది – అని చెప్పాలా? అని గర్విస్తూ పలుకుతున్నట్లుగా కూడా అర్థాన్ని

చెప్పవచ్చు. "కరుతు మిడమ్ పొరుదు--- కైనిన్ఱ శక్కరత్తన్" (తాను తలచిన చోటుకు వెళ్లి, యుద్ధం చేసే సుదర్శనాన్ని చేతిలో కలిగినవాడు) తిరువాయ్ మొழி– 10–6– 8) అని చెప్పినట్లుగా, సుదర్శనం శత్రువులను భగవంతుని హస్తాన్ని విడచిపెట్టి వెళ్లి వారిని వధిస్తుంది. భక్తిని కలిగినవారిని భగవానునిచేతిలో ఉండే తన అందంతో వధిస్తుంది.

(శెంగచ్చు క్కొణ్డు కణ్ణాడై ఆర్త్తు) ఎర్రని కంచుకం అనే వస్త్రంతో తమ మూలాన్ని మరగుపరచుకున్నవి, ఈ స్తనాలు. దీనికి కారణం ఇకపై తెలుపబడుతున్నది.

(శిఱు మానిడవరై క్కాణిల్ నాణుమ్) సంసారి జీవులను చూస్తే ఇవి లజ్జను పొందుతాయి. "శిఱు మానిడవర్" అని అన్నందువల్ల పురుషోత్తముని వేరు చేసి చూపుతున్నది.

"అవజానంతి మాం మూఢాః మానుషీం తను మాశ్రితమ్,
పరం భావ మజానంతో తమ భూతమహేశ్వరమ్" (భగవద్గీత–9– 11)

(భూతాలకు అన్నిటికి మహేశ్వరుడనై, మానవ రూపాన్ని కలిగిన నన్ను, నా గొప్పదైన స్థితిని తెలియకుండా మూఢులై, లోకంలోని మానవులు నన్ను అవమానిస్తున్నారు) అని ఇతడు కూడా మానవుడై అవతరించాడు కదా.

(కాణిల్ నాణుమ్) బలిసి, పెరిగిన స్తనాలు లజ్జతో సంకోచాన్ని పొందుతాయి.

"ఉచ్యమానో ఽ పి భరతో మయా లక్ష్మణ! తత్వతః,
రాజ్య మస్య ప్రయచ్ఛేతి బాఢమిత్యేవ వక్ష్యతి,
తథోక్తో ధర్మశీలేన భ్రాత్రా తస్య హితే రతః,
లక్ష్మణః ప్రవివేశేవ స్వాని గాత్రాణి లజ్జయా"

(లక్ష్మణా! "రాజ్యాన్ని లక్ష్మణునకు ఇయ్యి" అని నాచే భరతుడు చెప్పబడినట్లయితే, "ఆ విధంగానే ఇస్తాను "అనే వాస్తవంగా చెబుతాడు. ధర్మమార్గం తప్పని అన్నచే ఈ విధంగా చెప్పబడినవాడు, అన్న హితంలోనే ఆసక్తిని కలిగినవాడు అయిన లక్ష్మణుడు సిగ్గుతో శరీరంలో కుంచించుకు పోయాడు) అనే విధంగా లక్ష్మణుడు సిగ్గుతో సంకోచాన్ని పొందాడు కదా. లోకంలో తోడబుట్టినవారు ఒకరితో ఇంకొకరు రాజ్యంకోసం వింటితో యుద్ధాన్ని చేస్తూ ఉండగా, ఈ సహోదరుల చేతిలో ఈ రాజ్యం ఎటువంటి పాట్లు పడుతున్నది! రాజ్యాన్ని విడచిపెట్టి రామునితో కూడా వచ్చిన లక్ష్మణుడు, భరతుడు చిత్రకూటానికి రావడాన్ని చూడగానే, రాముని విషయంలో ఉండే ప్రేమచేత " భరతుని వధిస్తాను, గుద్దుతాను" తన కోపం తీరేటట్లుగా కొన్ని మాటలను చెప్పగా, , శ్రీరాముడు భరతుని సద్గుణాలనుగూర్చి ఎంతగా చెప్పినా లక్ష్మణుడు విననందు వల్ల, " ఆ విధంగా అయితే, నీకు రాజ్యంలో ఆశ ఉన్నట్లుగా తోస్తూ ఉన్నది. "నాయనా! రాజ్యాన్ని నీవు లక్ష్మణునకు ఇచ్చి వెయ్యి"– అని నేను చెప్పగానే, తల మీద ఉండే బరువును కింద పెట్టినట్టుగా, భరతుడు రాజ్యాన్ని నీ దగ్గరకు అప్పగిస్తాడు. నీవు అయోధ్యకు పో. నేను భరతునితో నా వనవాసాన్ని కొనసాగిస్తాను" అని చెప్పగానే, లక్ష్మణుడు సిగ్గుతో సంకోచాన్ని పొంది, జంకాడు కదా.

(కొంగై త్తలమ్ ఇవై)
"యథా తం పురుషవ్యాఘ్రం గాత్రైః శోకాభికర్శితైః,
సంస్పృశేయం సకామాహం తథా కురు దయాం మయి"
(శ్రీరామాయణం– సుందరకాండ– 40–3)

(దుఃఖంతో వాడి ఉండే నా అవయవాలతో నేను నరశ్రేష్ఠుడైన రాముని ఆశతో తాకేటట్లుగా నీవు నా విషయంలో అనుగ్రహించాలి) అనే విధంగా సీతాదేవి విశ్లేషం వల్ల బాధపడిన తన శరీరంతో శ్రీరాముని తాకాలని ఆశపడినట్లుగానే, ఈ స్తనతటాలతో ఈమె భగవంతుని ఆలింగనం చేసుకోవాలని ఆశపడుతున్నది.

(ఇవై నోక్కి క్కాణీర్) సీతాదేవి హనుమంతునకు విరహం తిన్న తన శరీరాన్ని చూపించినట్లుగానే, ఈమె కూడా విరహం వల్ల బాధపడే తన స్తనతటాలను తల్లులకు, చెలికత్తెలకు చూపుతున్నది. " ఎవరు ఏమి చెప్పినప్పటికీ చెప్పనీ. నా ఈ బిడ్డలు కన్నీరు విడువడాన్ని చూడండి. ఈ కన్నీరు తుడవడం కోసం ఏదైనా చేయండి" అని తన బిడ్డలను చూపి యాచించేవారివలె యాచిస్తున్నది.

(ఇవై నోక్కి క్కాణీర్) ఇవి, అతనిని భావించి బలిసి పెరిగి ఉండడాన్ని చూడండి.

(గోవిందనుక్కల్లాల్ వాయిల్ పోగా) గోవుల వెంట పోయి ఇంకా ఇంకా తుంటరి పనులను చేసే శ్రీకృష్ణునకు తప్ప, క్రమమైన దారిలో వెళ్లి, భార్యను ఒకతెను తప్ప వేరు ఎవరిని కంటితోకూడా చూడని ఏకదారావ్రతుడైన శ్రీరాముని ముఖంలో కూడా ఇవి చూడవు. మిగిలిన క్షుద్ర పురుషులు ప్రస్తావించి నిషేధించే యోగ్యత లేనివారు కనుక, ఇక్కడ ఈ విధంగానే అర్థాన్ని గ్రహించాలి.

(పోకా) నేను కోరినప్పటికీ ఇవి నా దారిలో నడువవు.

"మమ త్వశ్వా నివృత్తస్య న ప్రావర్తంత వర్త్మని,
ఉష్ణ మశ్రు ప్రముచ్యంతో రామే సంప్రస్థితే వనమ్"

(శ్రీరామాయణం –అయోధ్యాకాండ– 69–1)

(శ్రీరాముడు వనానికి వెళ్ళగానే, వెనుకకు తిరిగిన నా అశ్వాలు వేడి శోకాశ్రువులను విడుస్తూ, దారి తప్పి వెళ్ళాయి)

అని సుమంత్రుడు శ్రీరాముని విశ్లేషించిన గుర్రాలు తమ దారిలో వెళ్ళలేదు –అని చెప్పినట్లుగానే, చెబుతున్నది.

ఇప్పుడు, ఈ శ్రీరామాయణ శ్లోకం వ్యాఖ్యానింపబడుతున్నది.

(మమ అశ్వాః) నా గుర్రాలు. గుర్రాల మనస్సును తెలిసే అశ్వశాస్త్ర పండితులలో గొప్పవాడనైన నా గుర్రాలు నా దారిలో రాలేదే!– అని ఆశ్చర్యంతో సుమంత్రుడు పలుకుతున్నాడు.

(తు) ఇంతవరకు నా దారిలో నడచి వచ్చిన ఇవి ఇప్పుడే ఈ విధంగా దారి తప్పి నడుస్తున్నాయి.

(అశ్వాః) "అశూ–వ్యాప్తౌ" అనే ధాతువు నుండి అశ్వ శబ్దం పుట్టింది కనుక, నా మనస్సు తెలిసి, వేగంగా పరుగెత్తే గుర్రాలు– అనే అర్థం వస్తుంది.

(నివృత్తస్య) శ్రీరామునితో సంశ్లేషించినప్పుడు, చాలాసేపు సరిగా నడచాయి. అతడు లేకుండా వెనకకు తిరిగిన ఇప్పుడే దారి తప్పి నడుస్తున్నాయి.

(న ప్రావర్తంత వర్త్మని) చక్కగా చదును చేయబడిన పెద్ద దారిని విడచి పెట్టి, అరణ్య మార్గంలో వెళ్లడం ఆరంభించాయి.

(ఇంగుత్తై వాழ்వై ఒழிయవే పోయ్ యమునై క్కరైక్కెన్నై ఉయ్త్తిడుమిన్.) భగవంతుని పాదముద్రలు మానస సాక్షాత్కారంతో ప్రత్యక్షమై, అనుభవింపబడే, ఇప్పుడు కలిగే ఉజ్జీవనంతో నాకు తృప్తి లేదు. ఆ పాదముద్రలను కంటితో చూచి, అనుభవించేటట్లుగా యమునా నదీతీరంలోకి నన్ను తీసుకుని పోయి విడువండి. " తూయ పెరు నీర్ యమునై త్తుఱైవనై" (పవిత్రమైన గొప్ప నీటిని కలిగిన యమునా నదీ తీరంలో విహరించినవాడు) (తిరుప్పావై–5) అని ఈమె చేత కీర్తింపబడిన యమునానది కదా. తాను కూడా అతనితో జలక్రీడను ఆడాలని భావిస్తున్నట్లుగా ఉన్నది.

★★★★★

ఆర్క్కు మెన్నోయితు అఱియలాకాతు అమ్మనైమీర్ ! తుழతిప్పడాతే
కార్క్కడల్ వణ్ణనెమ్బానొరువన్ కైకణ్డయోకమ్ తడవ త్తీరుమ్
నీర్క్కరై నిన్ఱ కడమ్బై యేఱి క్కాళియనుచ్చియిల్ నట్టమ్ పాయ్న్దు
పోర్క్కళమాక నిరుత్తమ్ శెయ్త పొయ్కైక్కరైక్కెన్నై యుయ్త్తిడుమిన్. 5

అమ్మనైమీర్ = తల్లులారా !, ఎన్ =నాయొక్క, ఇతు నోయ్ = ఈ వ్యాధి, ఆర్క్కుమ్ =ఎటువంటి జ్ఞానులకు అయినా, అఱియల్ ఆకాతు = తెలియరానిది, (అయితే) తుழతిప్పడాతే = (ఇది అటువంటిదా ! అని) మీరు దుఃఖించకుండా, నీర్ కరై నిన్ఱ = కాళింగమడుగు తీరంలో ఉండే, కడమ్బై ఏఱి = కదంబవృక్షంపైకి ఎక్కి, (అక్కడినుండి), కాళియన్ ఉచ్చియిల్ = కాళియుని పడగల పైకి, నట్టమ్ పాయ్న్దు = ఒక అద్వితీయమైన నర్తనప్రకారంలో దూకి, పోర్ కళమ్ ఆక = ఆ సరస్సు యుద్ధభూమి

అయిదవ పాశురం –

అవతారిక– ఈమె పడుతున్న బాధను చూసిన తల్లులు "ఈమె బాధ ఇటువంటిది" అని భావించి, దానికి తగిన పరిహారాన్ని చేయాలి– అని తలచి, దానికోసం ప్రయత్నించడం ప్రారంభించారు. "నాతో సంబంధం ఉన్నది –అనే కారణంమాత్రంతో మీరు నా బాధను తెలుసుకోవడానికి సాధ్యం కాదు సుమా" అని ఇందులో వారితో పలుకుతున్నది.

వ్యాఖ్యానమ్– (ఆర్క్కుమ్ ఎన్ నోయ్ ఇదు అఱియలాగాదు) తల్లులైన మీకు మాత్రమేనా! ఈ బాధను కలిగించినవాడై, గొప్ప దైవమైన అతనికి కూడా దీనిని "ఇంతటిది" అని పరిచ్ఛేదించి తెలుసుకోవడం సాధ్యం కాదు. "ఇదు మిక్క పెరుమ్ దెయ్ వమ్ ఇశైప్పిన్ఱి నీర్ అణంగాడుమ్ ఇళమ్ దెయ్ వ మన్ఱిదు" (తిరువాయ్ మొழி– 4 –6 –2) (ఈమెకు కలిగిన ఈ వ్యాధి పరాత్పరుడైన భగవంతుని వల్ల కలిగినది. తగని రీతిలో మీరు ఆవేశంగా నాట్యం ఆడే క్షుద్రదైవం వల్ల కలిగినది కాదు, ఇది) అని నమ్మాళ్వార్లు కూడా అన్నారు కదా.

"యస్యామతం తస్య మతం మతం యస్య న వేద సః,

అవిజ్ఞాతం విజానతాం విజ్ఞాత మవిజానతామ్"

(కేనోపనిషత్ –2–3)

(ఎవనికి బ్రహ్మం పరిచ్ఛేదించి తెలియబడలేదో, అతనికి అది తెలియబడినది అవుతుంది. ఎవరికి బ్రహ్మం తెలియబడినది అవుతున్నదో, అతడు దానిని తెలియజేయలేదు. పరిచ్ఛేదించి తెలిసినవారికి తెలియబడనిదిగాను, పరిచ్ఛేదించి తెలియనివారికి తెలియబడినదిగాను ఉండేది పరబ్రహ్మం) అనే వేదవాక్యంలో తన గొప్పతనాన్ని తెలియడానికి శక్తి లేనివారుగా చెప్పబడినవారిలో అతడు కూడా చేరినవాడే కదా. " తామ్ తమ్ పెరుమై అఱియార్" (పెరియ తిరుమొழி–5–2–1) (తన గొప్పతనాన్ని తాను తెలియలేడు) అని చెప్పబడే అతడు తనను పరిచ్ఛేదించి తెలుసుకోవడానికి శక్తి కలిగినవాడైనప్పుడు కదా, తాను కలిగించిన నా వ్యాధిని గూర్చి పరిచ్ఛేదించి తెలుసుకోవడానికి సాధ్యం అవుతుంది.

(ఎన్ నోయ్) నాకే చెందిన ఈ బాధ మీకు రావడానికి సాధ్యమా? శ్రీభరతుడు మోహాన్ని పొంది పడిపోవడాన్ని చూస్తే మాత్రం అతనికి దగ్గర ఉండే కైకేయికి, మంథరకు రామ విరహం వల్ల మైకం కలుగుతుందా?

"పుత్ర! వ్యాధి న తే కచ్చిత్ శరీరం పరిబాధతే?,
అస్య రాజకులస్యాద్య స్వదధీనం హి జీవితమ్"

(శ్రీరామాయణం –అయోధ్యకాండ– 87– 8)

(కుమారా! భరతా! ఏదైనా ఒక వ్యాధిని నీ శరీరంలో బాధిస్తూ ఉన్నదా? ఈనాడు రాజకుల జీవితం నీ మీద ఆధారపడి ఉన్నది) అనే విధంగా కౌసల్య అయిన తల్లి ధరించి నిలచి ప్రశ్నను అడిగే స్థితిలో ఉన్నదే తప్ప, మోహాన్ని పొందలేదు కదా. " ఈ రాజకుల జీవితం ఆధారపడి ఉన్నది– అనేదానికి "కుమారా! భరతా! శ్రీరాముడు అరణ్యానికి వెళ్లిపోయాడు. దశరథుడు

మరణించాడు. ఇక నీవే రాజువై ఉండి మమ్ములను రక్షించాలి " అని అర్థం చెప్పడం తగదు. రాముని రాజుగా చేయడానికి కోసం తీసుకొని రావడానికి అందరూ వెళ్లేటప్పుడు కదా ఈ సందర్భం ఏర్పడింది. అందుచేత, " భరతా! నీ నీ ముఖం విశ్లేషం వల్ల తెల్లబడి పోవడానికి చూచి, అరణ్యానికి వెళ్లిన శ్రీరాముడు "చిరకాలం నీకు దూరమైతే నిన్ను కోల్పోవలసి వస్తుంది" అని తెలుసుకొని, రాజ్యానికి తిరిగి రావడానికి నీవు ప్రాణంతో వెళ్లినప్పుడే వీలవుతుంది. దానిని ఎదురుచూసే నిన్ను పురస్కరించుకుని, ఈ రాజకులం ఉజ్జీవించబోతున్నది" అనే దీనికి అర్థాన్ని గ్రహించాలి. " నిన్ను ఏ వ్యాధి బాధ పెడుతున్నది?" అనే శ్లోకంలోని ముందు భాగానికి ఏమి అర్థం? అని అంటే, రామలక్ష్మణులు జటలను ధరించి, గంగను దాటి వెళ్లిపోయారు" అని గుహుడు చెప్పగానే, రసవాదులు రసగుళికను ఇచ్చినట్లుగా వెంటనే మోహాన్ని పొంది, భరతుడు కింద పడిపోయాడు. అప్పుడు తల్లుల పక్షంగా కౌసల్య "నాయనా! నిన్ను ఏ వ్యాధి బాధపెడుతున్నది?" అని అడుగుతున్నది. శ్రీరాముని విశ్లేషం తమకు కూడా ఉన్నది కనుక, దీనివల్ల ఇతడు మోహాన్ని పొందాడు– అని తెలియలేనివారయ్యారు. తల్లులు, తమను రామ విరహం మోహాన్ని పొందేటట్టుగా చేస్తే కదా, ఇతనికి కూడా ఆ బాధ ఈ విధంగా మోహాన్ని పొందించింది– అని వీరు తెలుసుకోవడానికి సాధ్యం అవుతుంది!

"విషయే తే మహారాజ! రామవ్యసనకర్శితాః,
అపి వృక్షాః పరిమ్లానాః సపుష్పాంకురకోరకాః"

(శ్రీరామాయణం –అయోధ్యాకాండ– 59–4)

(మహారాజా! నీ దేశంలో రామునకు ఏర్పడిన వ్యసనంచేత బాధపడే వృక్షాలు పూలతో, మొలకలతో, మొగ్గలతోకూడా చాలా వాడిపోయాయి) అనే విధంగా శ్రీరాముని విశ్లేషించి, స్థావరాలు అయిన వృక్షాలు కూడా వాడిపోయి ఉండగా, భరతుడు మోహాన్ని పొంది పడిపోవడం ఆశ్చర్యం లేదు కదా. . తమకు

ఏర్పడని మోహం ఇతనికి కలిగినందువల్ల ఇతనినే కౌసల్య ఇంతకు ముందు ప్రస్తావించిన శ్లోకంలో ప్రశ్నిస్తున్నది. గోదాదేవి తన తల్లులను ఉద్దేశించి "ఎన్ నోయ్" అనేది కూడా ఇటువంటిదే అవుతున్నది.

(ఎన్ నోయ్) "దెయ్ వ నన్నోయిదు" (తిరువిరుత్తం– 53) (దివ్యమైన గొప్ప వ్యాధి ఇది– అనే విధంగా భగవద్విషయ కామం వల్ల ఏర్పడినది కనుక, నేను కూడా ఆశపడే వ్యాధి, ఇది.

(అమ్మనైమీర్) కన్న కన్నతల్లి అనే సంబంధం ఉన్నందు వల్ల మాత్రంతో నాకు ఏర్పడిన ఈ బాధను తెలుసుకోవడం మీకు సాధ్యం అవుతుందా?

(అమ్మనైమీర్) మీరు, ఇప్పుడు వయస్సు ముదిరినందు వల్ల, అతడు వస్తాడని ఎదురు చూడమని చెబుతున్నారు. నావలె చిన్న వయస్సులో ఉండేటప్పుడు, మీరు కూడా ప్రాప్యత్వర చేత తహతహలాడినవారే– అనే అర్థాన్ని చెప్పవచ్చు.

(తుழది ప్పడాదే) బాధపడకుండా– అని అర్థం. "తుழది"– దుఃఖం, బాధ. నా బాధను మీరు తెలుసుకోవడానికి గురిని చూడడం మొదలైన పరిహారాలను చేసి, మీరు ప్రయత్నం చేస్తే, నన్ను కోల్పోవలసి వస్తుంది, కనుక, మీకు దుఃఖమే మిగులుతుంది.

"నీవు నిన్ను రక్షించుకోవడం నుండి నివర్తించినందు వల్ల మేము నివర్తించబోము. మేము నిన్ను కోల్పోలేము. మేము పరిహారం కాకపోయినాప్పటికీ, నీవు భావించే పరిహారాన్ని చెబితే చేస్తాము అని తల్లులు చెప్పగా, దానికి ఇకపై బదులు పలుకుతున్నది.

(కార్క్కడల్ వణ్ణన్ ఎన్బాన్ ఒరువన్) నల్లని సముద్రం వలె చూసినవారి శ్రమను తీర్చే తిరుమేనిని కలిగిన అద్వితీయుడే నన్ను ఈ పాట్లను పెడుతున్నాడు– అని అంటున్నది. తన బాధకు ఆదికారణమై ఉండేవాడు ఎవరు? అని చెప్పి, ఆపైన పరిహారాన్ని చెబుతున్నది. వీరు, ఇతడే ఈమె బాధకు కారణం అని

తెలిసికుంటున్నారా? అని అంటే, ఈమె పడే పాట్లను చూసి, కలత చెందినందువల్ల, ఈమె వ్యాధికి అదికారణం ఇతడే అనే విషయాన్ని, దానికి పరిహారాన్ని ఈమె చెప్పే వీరు తెలియవలసి ఉన్నది.

(ఒరువన్) మీరు కూడా నేను చెప్పే పరిహారాన్ని చేయవచ్చునే తప్ప, బాధకు కారణమైన అతనిని పరిచ్ఛేదించి తెలుసుకోవడం సాధ్యం కాదు. ఆ పరిహారం ఏమి? అని అంటే,

(కార్క్కడల్ వణ్ణన్ ఎన్బాన్ ఒరువన్ కై కణ్డ యోగమ్ తడవ త్తీరుమ్) బాధకు కారణమైన అతడు నా శరీరాన్ని స్పృశిస్తేనే ఈ బాధ తీరుతుంది. దీనిని నీవు ఏ విధంగా తెలుసుకున్నావు? అని అంటే,

(కై కణ్డ యోగమ్) ఇంతకుముందే నేను సాక్షాత్తుగా చూసిన మందు ఇది. యోగం –ఔషధ ప్రయోగం –అని అర్థం. లేక, " యోగః సన్నహనోపాయ" అనే నిఘంటు వచనం ప్రకారం యోగం అనేది ఉపాయాన్ని చెబుతున్నది. పలువురు సాక్షాత్తుగా చూసిన ఉపాయం– అని కూడా చెప్పవచ్చు. ఇంతకు ముందే నేను చెప్పిన మాటలు ఫలించనట్లుగానే, ఇది కూడా ఫలించదు –అని భావించవద్దు. ఇది పలువురు ప్రత్యక్షంగా చూసిన ఉపాయం– అని అంటున్నది. దీనికి ఏది ప్రమాణం? అంటే,

"క్షిప్రం భవతి ధర్మాత్మా శశ్వచ్ఛాంతిం నిగచ్ఛతి,
కౌంతేయ! ప్రతిజానీహి న మే భక్తః ప్రణశ్యతి" (భగవద్గీత–9– 31)

(నన్ను ఆశ్రయించినవాడు వేగంగా ధర్మాత్ముడు అవుతున్నాడు. స్థిరమైన శాంతి అనే మోక్షాన్ని పొందుతున్నాడు. అర్జునా! నా భక్తుడు నశించబోడు –అని నీవు ప్రతిజ్ఞ చేయి) అనే విధంగా భగవంతుని భక్తులు నశించబోరు– అనే విషయాన్ని స్థిరపరచడం కోసంగా భగవంతుడు తాను ప్రతిజ్ఞ చేయకుండా, తన భక్తుడైన అర్జునుని ప్రతిజ్ఞ చేయమని చెప్పాడు కదా.

"కౌంతేయ! త్వమేవాస్మిన్ అర్థే ప్రతిజ్ఞాం కురు" (గీతా భాష్యం– 9 –3) అని భాష్యకారులు కూడా ఈ విషయంలో భాష్యాన్ని అనుగ్రహించారు కదా. "నా భక్తుడు" అన్నందువల్ల నా గొప్పతనాన్ని నీవు తెలియవా? అని తెలుపుతున్నాడు. నన్ను ఆశ్రయించినవారికి ఏనాడు హాని రాదు. ఆ హాని " అగ్నినా సించేత్" (నిప్పుతో తడపాలి) అని అన్నట్లుగా ఏనాడు సంభవించనిది – అని అంటున్నాడు. ఈ అర్థాన్ని పేయాళ్వార్లు కూడా

"ఆరే తుయరழுన్దార్? తున్బుற்றार் ఆండైయార్?
కారే మలింద కరుం కడలై, – నీరే
కడైందానై క్కారణనై నీరణైమేల్ పళ్ళి
అడైందానై నాళుమ్ అడైందు" (మూన్ఱామ్ తిరువందాది –27)

అని అనుగ్రహించారు కదా. దీని తాత్పర్యాన్ని ఈ క్రింది విధంగా చెప్పవచ్చు. (కారణనై అడైన్దు ఆరే తుయర్ అழுన్దార్) భగవంతుని శరణంగా ఆశ్రయించినవారిలో

"అవశ్య మనుభోక్తవ్యం కృతం కర్మ శుభాశుభమ్,
నాభుక్తం క్షీయతే కర్మ కల్పకోటిశతైరపి"
(బ్రహ్మవైవర్త పురాణం –ప్రకృతి ఖండం– 26– 90)

(మానవుని చేత చేయబడిన పుణ్య పాపరూపాలైన కర్మల ఫలం తప్పక అనుభవించవలసి ఉంటుంది. నూరుకోట్ల కల్పాల కాలం అయినా కర్మ అనుభవించకుండా నశించదు) అనే విధంగా పాపాల ఫలంగా భగవంతుని విడచి, దూరంగా పోయి సంసార నరకంలోనే పడి ఉండేవారు ఉన్నారు– అని వినబడేవారు ఎవరైనా ఉన్నారా?

(తున్బుற்றार் ఆండైయార్?) ఈ సంసారంలో ఉండే కొద్ది కాలంలో తీరని అపరాధాలను చేసి, అన్య దైవాలను శరణంగా ఆశ్రయించిన హిరణ్యకశిపుడు, రావణుడు మొదలైనవారివలె దండనను పొందినవారు ఎవరైనా

ఉన్నారా? “ సంసారంలో పుట్టి, పాపాలను చేసి, భగవంతుని ఆశ్రయించిన తరువాత, విభీషణ ప్రహ్లాదాదుల వలె ఉజ్జీవించి పోయినవారు ఉన్నారే తప్ప, హిరణ్యకశిపుడు రావణుడు మొదలైనవారి వలె పాపఫలంగా నశించిపోయినవారు లేరు– అనేది ఈ రెండు ప్రమాణాలలోని సారమైన అర్థం. పూర్వం పాప ఫలంగా సంసారంలో పరిభ్రమించినవారు అయినప్పటికీ, భగవంతుని ఆశ్రయించిన తర్వాత “ నాట్టినుళ్ళ పాపమెల్లామ్ శుమ్మెనాదే కైవిట్టోడి తూఱుకళ్ పాయ్ న్దదనవే” (పెరియాழ்వార్ తిరుమొழி–5– 4 –3) (లోకంలో ఉండే పాపం అంతా కిమ్మనకుండా చేతులను విడచిపెట్టి, పరిగెత్తి, ముళ్ళ పొదలలోకి దూరిపోయింది) అనే విధంగా పాపాలు సమూలంగా చేయు విడచి పారిపోతాయి– అని తాత్పర్యం. లేక, శ్రీరాముడు సముద్రునిపై సంధించిన బాణాన్ని అతనికి శత్రువుల పైన విడచినట్లుగా ఈ పాపాలను ఇతనికి విరోధుల పైన పోయేటట్లు చేస్తాడు– అని భావం. లేక,

“విసృష్టం భగదత్తేన తదస్త్రం సర్వఘాతుకమ్,
ఉరసా ధారయామాస ప్రార్థం సంఛాద్య మాధవః”
(భారతమ్– ద్రోణ పర్వం –32–18)

(భగదత్తుని చేత విడువబడినది, అన్నిటిని సంహరించగలిగినది అయిన ఆ బాణాన్ని అర్జునుని మరగుపరచి, మాధవుడు తన వక్షస్సులో ధరించాడు) అనే విధంగా భగదత్తుడు అర్జునుని పైన విడచిన బాణాన్ని తన వక్షస్సులో ధరించి, అర్జునుని రక్షించినట్లుగా, ఈ పాపాలను తానే పరిగ్రహిస్తాడు. అందుచేత “నా భక్తుడు నశించడు” అనే అతని మాట వ్యర్థం కాని మాటయే అవుతుంది.

“ప్రత్యక్షంగా అనుభవించిన యోగానికి మేము చేయవలసినది ఏమి?” అని ప్రశ్నించగా, బదులు పలుకుతున్నది.

(నీర్క్కరై నిన్ఱ కడంబై ఏఱి క్కాళియన్ ఉచ్చియిల్ నట్టమ్ పాయ్ న్దు పోర్క్కళమాగ నిరుత్తమ్ శెయ్ ద పొయ్ కై క్కరైక్కెన్నై ఉయ్ త్తిడుమిన్) ఇక్కడే

ఉండి, నా దగ్గర ప్రేమతో తగని పరిహారాలను చేసి, విపరీత ఫలాలను ఏర్పడేటట్లు చేయకుండా, అతనికి విషయంలో ప్రేమను కలిగినదాననై, నేను పల్లాండు పడవలసిన దేశంలోకి నన్ను తీసుకుని పోయి చేర్చడమే మీరు చేయవలసినది– అని అంటున్నది.

(నీర్క్కరై నిన్ఱ కడంబై) తరువాత విషంతో కూడిన సర్పమైన నోటిలో పడిన సంగతి ఉండనివ్వండి. దానికి తగినట్లుగా విషపు నీటి తీరంలో మొలచి నందువల్ల విషం ఎక్కిన కదంబ వృక్షం పైకి ఎక్కాడు కదా! అది మనకు ఎంత భయాన్ని కలిగిస్తుంది? పెద్ద శబ్దాన్ని చేస్తూ నిద్ర పోతున్న కాళియసర్పాన్ని నిద్ర నుండి లేచేటట్టుగా చేసి, అతడు పైకి లేచిన తర్వాత, అతని తలను లక్ష్యంగా చేసుకొని దూకడం కోసం విషపు నీటిలో ఊరి మొలచిన కదంబ వృక్షంలోని చాలా ఎత్తయిన కొమ్మలోకి ఎక్కాడు.

(కాళియన్ ఉచ్చియిల్ నట్టమ్ పాయ్ న్దు) దూకేటప్పుడే (కాళియుని తలపై) తన కాలు వ్యాపించేటట్లుగా, తలకిందుగా) దూకాడు కదా.

(పోర్క్కళమాగ నిరుత్తమ్ శెయ్ ద పొయ్ కై క్కరైక్కు) సరస్సును కాని, కాళియుని శిరస్సును కాని, యుద్ధ రంగం అని చెప్పడం తగదు. అందుచేత సరస్సు తీరాన్నే యుద్ధంగా చెప్పాలి. ఇది ఏ విధంగా? అని భట్టర్ అర్థాన్ని చెప్పిన రీతిని నంబిళ్ళై తామే క్రింది విధంగా పెరియ వాచ్చాన్ పిళ్లై అనుగ్రహించారు. అది ఏమంటే–

"శ్రీకృష్ణుడు కాళియుని మడుగుకు చేరాడు "అని విన్న వెంటనే, అతనిని అడ్డగించడం కోసం రేపల్లెలో ఉండే అందరూ ఆ సరస్సు తీరానికి పరిగెత్తుకొని వచ్చారు. కాళియుని తలపై శ్రీకృష్ణుడు భూమికాడు– అనే విషయాన్ని వినగానే, విన్నవారు ఉన్న చోటలోనే మోహాన్ని పొంది పడిపోయారు. సరస్సును చేరే వరకు ప్రాణాలను ధరించి శ్రీకృష్ణుని అడ్డగించడంలో సాధ్యమైనవారు ఎవరు లేకుండా,

సరస్సుతీరం అంతా శవాలగుట్టగా ఉంటుంది. ఆది యుద్ధరంగం వలె గోచరించింది– అనేది భట్టర్ చేసిన వివరణం.

చాలా ఇష్టమైనవారికి ఆపద – అనే మాటను వింటే, వెంటనే ప్రాణాలను విడిచి పెట్టాలే తప్ప, ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నం చేయడం తగదు –అనేదానికి ఇంకొక ఐతిహ్యాన్ని చెబుతారు.

భగవద్రామానుజుల అంతిమ కాలంలో అనంతార్యులు వారిని చూడాలి– అని తిరుమలనుండి ఉత్తరకావేరి ఉత్తర తీరానికి వచ్చారు. అప్పుడు శ్రీరామానుల శిష్యులైన కొందరు ఏకాంగులు " శ్రీ రామానుజులు ఆచార్య శ్రీపాద సన్నిధికి చేరారు– అని చెప్పుకుంటూ మడి తలలతో తీరాన్ని ఎక్కడాన్ని చూశారు. అనంతార్యులతో కూడా వచ్చిన నంబి గుహదాసర్ అనేవారు వారి దగ్గరకు వెళ్లి, ఆ వార్తను వినగానే, ఆత్మహత్యను చేసుకోవాలని నిర్ణయం చేసుకుని, కిందకు పడడం కోసం దగ్గరగా ఉండే ఒక చెట్టు పైకి ఎక్కారట. దానిని చూసిన అనంతార్యులు "భగవద్రామానుజులు మనలను విడచి వెళ్లిపోయారు"– అని విన్న వెంటనే మోహాన్ని పొంది పడిపోకుండా తెలివితో ఉండి, వృక్షాన్ని ఎక్కే మీరు వృక్షం నుండి కిందపడినా చావబోరు. అందుచేత కిందకు దిగండి" అని చెప్పారు అనేది ఆ ఐతిహ్యం.

(పొయ్ కై క్కరైక్కెన్నై ఉయ్ త్తిడుమిన్) సముద్రవర్ణుడు నన్ను ప్రేమతో స్పృశించే విధంగా ప్రత్యక్షంగా ఫలించే యోగాన్ని పొందేటట్లుగా ఆ నదీ తీరంలోకి నన్ను తీసుకుని పోయి పడవేయండి– అనేది ముందు వివరించిన అర్థం. ఈ విధంగా కాకుండా, ఇక్కడ తెలివితో ఉండి బాధపడకుండా, అక్కడకు వెళ్లి, అతనికి ఏర్పడిన ఆపదను విన్న వెంటనే, రేపల్లెలోని జనులవలె, మోహాన్ని పొంది పడేటట్లుగా ఆ తీరంలోకి తీసుకుని పోయి నన్ను పడవేయండి– అని కూడా అర్థాన్ని గ్రహించవచ్చు.

★★★★★

కార్త్తణ్ముకిలుమ్ కరువిళైయుమ్ కాయామలరుమ్ కమలప్పూవుమ్
ఈర్త్తిడుకిన్ఱన ఎన్నై వన్దిట్టిరుడీకేశన్పక్కల్ పోకే యెన్ఱు
వేర్త్తు ప్పశిత్తు వయిఱశైన్దు వేణ్డడిశిలుణ్ణుమ్బోతీతెన్ఱు
పార్త్తిరున్దు నెడునోక్కు క్కొళ్ళుమ్ పత్తవిలోశనత్తుయ్త్తిడుమిన్. 6

కార్ = వర్షాకాలంలో పుట్టే, తణ్ = చల్లని, ముకిలుమ్ = మేఘం, కరు విళైయుమ్= కరువిళై పూవు, కాయా మలరుమ్ = అగిసె పూవు, కమలమ్ పూవుమ్ = తామరపూవు అనే ఇవి, వన్దిట్టు = ఎదురుగా వచ్చి నిలచి, ఇరుడీకేశన్ పక్కల్ పోకు ఎన్ఱు ఎన్నై శాత్తిడుకిన్ఱన = "శ్రీకృష్ణుని దగ్గరకు నీవుకూడా పో" అని నన్ను బలవంతం చేస్తున్నాయి. (అందువల్ల) వేర్త్తు =పశువులను మేపే క్రమంలోని శ్రమవల్ల స్వేదాన్ని పొంది, పశిత్తు= ఆకలి వల్ల బాధపడి, వయిఱు అశైన్దు = కడుపు తల్లడిల్లి, వేణ్డు అడిశిల్ ఉణ్ణుమ్ పోతు ఈతు ఎన్ఱు = కోరిన ప్రసాదం భుజించవలసిన సమయం ఇది అని, పార్ త్తిరున్దు= ఋషిపత్నుల రాకను ఎదురు చూచి, నెడు నోక్కు క్కొళ్ళుమ్ = చిరకాలం రక్షిస్తూ ఉండే చోటు అయిన, పత్త విలోశనత్తు = బద్ధవిలోచన మనే స్థానానికి, ఉయ్త్తిడుమిన్ = నన్ను తీసికొనిపోయి, చేర్చండి.

వ్యా :- ఆఱామ్బాట్టు- (కార్త్తణ్ ముకిలుమ్) కార్ కాలత్తిల్ కుళిర్న్ద ముకిలుమ్, కరువిళైప్పూవుమ్, కాయామలరుమ్. మేఘత్తై దృష్టాన్తమాక చ్చొల్లప్పుక్కవళ్ ఒన్ఱుమ్ పోరామైయాలే పలవఱ్ఱిలేయుమ్ కతిర్ పెఱుక్కుకిఱాళ్. (కమలప్పూవుమ్) అవయవశోభైక్కు (ఈర్త్తిడుకిన్ఱన వెన్నై వన్దు) పఱ్ఱియిలానిన్ఱన. ఎన్శొల్లి యెన్నిల్, (ఇరుడీకేశన్పక్కల్ పోకే యెన్ఱు) "లక్ష్మణేన గతాం గతిమ్" (రామా.ఉ-107-3) ఎన్గిఱపడియే- కరణఙ్గళ్ ఉడైయవన్బక్కలిలే పోనాల్ అవఱ్ఱిన్ పిన్నే పోయ్కైయిఱే ఉళ్ళతు; "యస్యాత్మా శరీర" (బృహ-5-7-22)మన్ఱో. "కరణాధిపాధిపః" (శ్వేతా-6-9) ఎన్నక్కడవతిఱే. పరమశేషియై క్కణ్డాల్ పిన్నై ద్వారశేషికళళవిలే నిల్లాతిఱే యవై.

(వేర్త్తిత్యాది) నానే శెన్ఱు ముఱైకెడ ప్పఱ్ఱినేనాకామే ముఱైయే శెన్ఱు పఱ్ఱినేనాక ప్పారుఙ్గోళ్. ఎన్ శెల్లామై పరిహరిక్కైక్కాక అన్ఱిక్కే, అవన్ శెల్లామై పరిహరిక్క ప్పోనేనామ్బడి పణ్ణ ప్పారుఙ్గోళ్. (వేర్త్తు) పశుక్కళై క్కొణ్డుపోనాల్ కాతమ్ ఇరుకాతమ్ అవ్వరుకే కైకఴియ విట్టు, అఙ్గే ఋషికళుడైయ ఆశ్రమఙ్గళిలే శేమమ్ వేణ్డివిట్టు అవర్కళ్ క్రియాప్రధానరాయిరున్దవాఱే, పత్నీశాలైకళిలే వేణ్డిప్పోకవిడుమ్; అవర్కళ్ శేమమ్ కొడుత్తువిట్టాల్ అతిన్ వరవు పార్త్తు త్తిరుమేని ఎఙ్గుమ్ వేర్త్తు ప్పశిత్తు త్తడుమాఱి వేణ్డడిశిలాయ్త్తు. ప్రయోజనాన్తరపర రిడుమవఱ్ఱై క్కుఴియిలే కాల్ కఴువినారో పాతియాక వాయ్త్తు క్కొళ్ళువతు. పెరియాఴ్వార్ పెణ్బిళ్ళై యిడుమతుపోలే; "ఇన్ఱు

వన్దిత్తనైయుమ్ అముతుశెయ్‌తిడ ప్పెఱిల్ నాన్ ఒన్ఱు నూఱాయిరమాక క్కొడుత్తు ప్పిన్నుమ్ ఆళుమ్ శెయ్‌వన్" (నాచ్చి. తిరు-9-7) ఎన్నుమాప్పోలే పెరియాழ்వార్ మకళాయిழన్దిరాతే ఒరుపట్టై శోఱ్ఱై క్కొణ్డుపోయాకిలుమ్ కిట్టువో మెన్గిఱాళ్. (పత్తవిలోశనత్తుయ్‌త్తిడుమిన్) శోఱు పార్‌త్తిరున్ద విడమాయ్‌త్తు. "పత్తమ్" ఎన్ఱు శోఱ్ఱుక్కు ప్పేర్. "విలోశనమ్' పార్వై. శోఱు పార్‌త్తిరుక్కు మిడత్తిలే ఎన్ఱపడి.

అరు :- ఆఱామ్బాట్టు. (కారిత్యాది) "కరువిళై"- కాక్కణమ్. "ఇరుడీకేశన్" ఎన్ఱతుక్కు, "హృషీకాణీన్ద్రియాణ్యాహు స్తేషా మీశో యతో భవాన్- హృషీకేశ ఇతి ఖ్యాతః" ఎన్గిఱ వచనత్తై ప్పఱ్ఱ. (ఉడైయవన్బక్కలిలే) ఎన్ఱతు. ఆత్మావన్ఱో అవఱ్ఱుక్కు ఉడైయవన్? ఎన్న; అరుళిచ్చెయ్‌కిఱార్ (యస్యాత్మా శరీర మిత్యాది). అతావతు- ఇవన్ అవనుక్కు శరీరమెన్ఱపోతే ఇవనుడైయ శరీరత్తుక్కుమ్ ఉడైయవన్ అవనిఱే!- ఎన్ఱపడి. ఇవనుక్కు స్వామియాన వழియాలుమ్ అవనే యుడైయవన్ ఎన్గిఱార్ ("కరణాధిపాధిపః" ఎన్నక్కడవతిఱే) ఎన్ఱు. "ఆకైయాలే, పరమశేషియై క్కణ్డాల్" ఎన్ఱు కూట్టువతు. 'లక్ష్మణేన గతాం గతిమ్" ఎన్గిఱపడియే కరణపతిపరత్రన్తరాన ఇళైయపెరుమాళ్ పోనవழியే పెరుమాళ్ పోనాప్పోలే, నీయుమ్ ఉన్ కరణఙ్గళ్ పోన వழியే పో- ఎన్ఱపడి. "ఇరుడీకేశన్" ఎన్ఱైయాలే- కరణమ్ పోనతు సిద్ధమ్; ద్వారశేషి- చాటు. ఇన్ద్రియద్వారా శేషియాన అవనళవిల్ నిల్లాతెన్ఱర్థమ్, రాజావై క్కణ్డాల్ వాశల్ ప్రధానియళవిల్ నిల్లాతెన్ఱు ధ్వని; పరమశేషియాన ఈశ్వరనై క్కణ్డాల్ అన్తర్యామిత్వేన ద్వారశేషికళాన అగ్నీన్ద్రాదిదేవతైకళ్ పక్కలిలుమ్ నిల్లా తెన్ఱుమ్ ధ్వనిక్కిఱతు.

(అవన్ శెల్లామై) పార్‌త్తిరున్దునెడునోక్కు క్కొళ్ళుకై (శేమమ్)- తళికై. (వేణ్డడిశిల్) వేణ్డియిట్ట శోఱు. వేణ్డడిశిల్- రాగప్రాప్తమాయ్ వన్ద అడిశిల్. ప్రయోజనప్రయుక్తమానత్తైయుమ్, రాగప్రాప్తమానత్తైయుమ్ కొళ్ళుమ్ ప్రకార మేతు? ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (ప్రయోజనాన్తర పరరిత్యాది వాక్యద్వయత్తాలే). (కుழியిలిత్యాది) కుழியిల్ కాల్ కழువినార్, పితృక్కళ్ నిమిత్తమాక వరిక్కప్పట్టాప్పోలే తానుమ్ విధిప్రేరితనాక క్కొళ్ళు మెన్ఱపడి. (పత్తమ్)- శోఱు. (విలోశనమ్)- పార్వై. పెరియాழ்వార్ మకళాయిరున్దువైత్తు ఇత్తై ఇழన్దిరాతే ఋషిపత్నికళైప్పోలే నాముమ్ పట్టై శోఱ్ఱైక్కొణ్డు కిట్టువో మెన్ఱపడి.

ఆరవ పాశురం –

అవతారిక– "శ్రీకృష్ణుడు ఋషిపత్నుల అన్నంకోసం చూచిన చోటు అయిన బద్ధవిలోచనం దగ్గరకు నన్ను తీసుకుని పోయి చేర్చండి"– అని అంటున్నది.

వ్యాఖ్యానమ్– (కార్ త్తణ్ ముగిలుమ్ కరువిళైయుమ్ కాయా మలరుమ్) వర్షాకాలంలో చల్లని మేఘం, కరువిళై అనే కాక్కణం పువ్వు, అగిసె పువ్వు –అని

అర్థం. మేఘాన్ని ఒక్కటిని మాత్రం భగవంతుని తిరుమేనికి దృష్టాంతంగా చెప్పడానికి ఆరంభిస్తే, అది ఒక్కటి మాత్రం ఉపమానంగా చాలదు కనుక, తిరుమేనికి ఉపమానంగా తగిన పలు వస్తువులను సేకరించి పలుకుతున్నది.

(కమల ప్పూవుమ్) తిరుమేనియొక్క సముదాయశోభకు అనేక వస్తువులను ఉపమానంగా చెబితే, కళ్ళు, కాళ్ళు, చేతులు, ఎర్రని పెదవులు మొదలైన పలు అవయవాల శోభకు తామర పువ్వును ఒక్కటినే ఉపమానంగా చెబుతున్నది.

(ఈర్త్తిడుగిన్ఱన ఎన్నై వందిట్టు) నా ఎదురుగా వచ్చి నిలచి, నన్ను బలంగా పట్టుకుని లాగుతున్నవి. ఏమి చెప్పి ఆకర్షిస్తున్నవి ? అని అంటే,

(ఇరుడీకేశన్ పక్కల్ పోగే ఎన్ఱు)

"అద్యైవాహం గమిష్యామి లక్ష్మణేన గతాం గతిమ్"

(శ్రీరామాయణం –ఉత్తరకాండ –107 –3)

(నేను ఈనాడే లక్ష్మణుడు వెళ్లిన పాదముద్రలను అనుసరించి వెళ్లిపోతాను) అని శ్రీరాముడు అతనిని ప్రేమకు పాత్రమైన లక్ష్మణుడు వెళ్ళిన దారిని అనుసరించినట్లుగా, నీ ఇంద్రియాలు వాటిని కలిగినవాడైన భగవంతుడు ఉండే చోటకు అనుసరించి పోయిన తరువాత, నీవు కూడా వాటి వెంట వెళ్లడమే కదా తగినది– అని పలికి ఆకర్షిస్తున్నవి.

"యస్యాత్మా శరీరమ్" (బృహదారణ్యకం– 5–7– 22)

(ఏ పరమాత్మకు ఆత్మ శరీరమో)

"స కారణం కరణాధిపాధిపః, న చాస్య కశ్చిజ్జనితా న చాధిపః"

(శ్వేతాశ్వతరోపనిషత్ –6– 9)

(ఇంద్రియాలకు అధిపతి అయిన జీవునకు అధిపతి అయిన అతడే కారణ పురుషుడు. అతనిని జనింప చేసేవాడు ఎవడు లేడు. అతనికి అధిపతి కూడా ఎవ్వరూ లేడు) అనే విధంగా ఇంద్రియాలతో, వాటిని కలిగిన జీవాత్మతో ఏ

తేడా లేకుండా అన్నిటికీ అంతర్యామియై, స్వామియై ఉండేవాడు కదా, భగవంతుడు.

“హృషికాణీంద్రియాణ్యాహుః తేషా మీశో యతో భవాన్, హృషీకేశ ఇతి ఖ్యాతః” (ఇంద్రియాలకు హృషీకాలు అని పేరు. వాటికి నీవు అధిపతిగా ఉన్నందువల్ల, నీవు హృషీకేశుడవు అనబడుతున్నావు)

అనే నిర్వచనం ప్రకారం స్వామికి కూడా స్వామి అయిన భగవంతుని చూస్తే, ఆ ఇంద్రియాలు తమ స్వామి అయిన జీవుని విషయంలో నిలచి ఉండలేవు కదా.

(వేర్త్తు ప్పశిత్తు వయిఱశైందు వేణ్డిడిశిల్ ఉణ్ణుమ్ పోదు ఈదెన్ఱు పార్త్తిరుందు నెడునోక్కు క్కొళ్ళుమ్ పత్తవిలోశనత్తు ఉయ్ త్తిడుమిన్) నా స్వరూపానికి తగని విధంగా ఆడదానిని అయిన నేను బలవంతంగా వెళ్లి, అతనిని ఆశ్రయించాను – అనే అపనింద రాకుండా ఉండేటట్లుగా అతడు కోరే వస్తువును అతనికి సమర్పించడం కోసం వెళ్లాను– అని అందరూ భావించే రీతిలోని చోటికి నన్ను తీసుకుని పోయి చేర్చండి –అని అంటున్నది. “ అతనిని విశ్లేషించి నేను పడిన పాట్లను పోగొట్టుకోవడం కోసం అక్కడకు వెళ్లాను”– అనే అపనింద రాకుండా ఉండేటట్లు “అతని ఆకలిని తీర్చడం కోసం అతడు అన్నాన్ని ఎదురుచూసే చోటికి నేను వెళ్లాను “అనే కీర్తి వచ్చేటట్టుగా అతడు వంటకాలను ఎదురుచూసి, చాలా సేపు ప్రతీక్షించే బద్దవిలోచనం దగ్గరకు నన్ను తీసుకుని పోయి చేర్చండి.

(వేర్త్తు ప్పశిత్తు వయిఱశైందు వేణ్డిడిశిల్ ఉణ్ణుమ్ పోదు ఈదెన్ఱు పార్త్తిరుందు నెడునోక్కు క్కొళ్ళుమ్) శ్రీకృష్ణుడు గోవులను మేపడం కోసం వాటిని అరణ్యాలకు చాలాదూరం తోలుకొని పోతాడు. వాటిని ఒకచోట మేసేటట్లుగా చేసి, తనకు, తనతో వచ్చిన గొల్ల పిల్లలకు నడచి వచ్చిన శ్రమ వల్ల స్వేదం కలిగి, ఆకలితో క్లేశాన్ని పొంది కడుపు బాధపడినందు వల్ల, ఆశపడి భుజించే అన్నం భుజించవలసిన కాలం ఇది – అని భావించి, దగ్గరలో ఉండే ఋషుల ఆశ్రమానికి

అన్నాన్ని కోరి మనుషులను పంపిస్తాడు. వారు ఇతని లెక్కపెట్టకుండా, తమ యాగకార్యాలలోనే ఆసక్తిని కలిగి ఉంటారు. వారు క్రియా ప్రధానులై ఉన్న సమయంలో, వారి పత్నులు ఉండే చోటికి అన్నాన్ని కోరి తన మనుషులను కృష్ణుడు పంపిస్తాడు. వారు ప్రేమతో అన్నాన్ని పంపుతారు. ప్రేమతో వారు పెట్టిన అన్నాన్ని చూడగానే, చాలా ఆశతో కోరి శ్రీకృష్ణుని రూపం బాగా పెరుగగా, ఆకలితో ఆశగా దానిని భుజిస్తాడు. కనుక, అది "వేండడిశిల్" (ప్రేమతో పెట్టిన అన్నం) అని చెప్పబడుతున్నది. ఋషులు ఒక ప్రయోజనాన్ని ఆశించి యాగాలలో సమర్పించే హవిర్భాగాన్ని, పితృకార్యాలలో వరింపబడిన స్వాములు ఇళ్లలో కాళ్ళను కడిగిన ఋణంకోసం భుజించినట్లుగానే, స్వీకరిస్తాడు, భగవంతుడు. ఋషిపత్నులు ప్రేమతో పెట్టిన అన్నాన్ని చాలా ఆదరంతో గ్రహిస్తాడు. " ఇన్ఱు వందు ఇత్తనైయుమ్ అముదుశెయ్ దిడప్పెఱిల్ నాన్ ఒన్ఱు నూఱాయిరమాక పిన్ను మాళుమ్ శెయ్వన్" (ఈనాడు ఇక్కడకు వచ్చి ఇంతటి ప్రసాదాన్ని సుందర బాహు స్వామి ఆరగించినట్లయితే, ఇంత మాత్రమే కాకుండా, నేను ఒకటికి నూరింతలు, వేయింతలుగా సమర్పించి, ఇంకా దానికి మించి సకలవిధ కైంకర్యాలను చేస్తాను) (నాచ్చియార్ తిరుమొழி– 9 –7) అని పెరియాళ్వార్ల కుమార్తె ప్రేమతో సమర్పించిన ప్రసాదంవంటిది ఋషిపత్నులు పెట్టిన అన్నం. పెరియాళ్వారుల ప్రియ పుత్రికయై ఉండి, ప్రాప్యాన్ని కోల్పోకుండా, ఋషిపత్నుల వలె ఒక పడి అన్నాన్ని గ్రహించి, అతడు అన్నాన్ని ఎదురుచూసే చోటు అయిన బద్ధ విలోచనానికి పోతాను– అని అంటున్నది.

(పార్త్తిరుందు నెడునోక్కు క్కొళ్ళుమ్ పత్తవిలోశనత్తు ఉయ్ త్తిడుమిన్) అన్నం వస్తున్నదా? అని శ్రీకృష్ణుడు చిరకాలం ఎదురు చూసిన చోటు అయిన బద్ధ విలోచనానికి నన్ను తీసుకుని పోయి చేర్చండి. "బద్దం" అని వండిన అన్నానికి పేరు. విలోచనం అని చూపుకు పేరు. అన్నం కోసం ఎదురు చూసిన చోటు– అని అర్థం.

★★★★★

వణ్ణమ్ తిరివు మనజ్గుழైవుమ్ మానమిలామైయుమ్ వాయ్ వెళుప్పుమ్
ఉణ్ణలుఱామైయు ముళ్ మెలివు మోతనీర్వణ్ణ నెన్బానొరువన్
తణ్ణన్దుழா యెన్నుమ్ మాలై కొణ్డు శూట్టత్తణియుమ్ పిలమ్బన్దన్నై
పృణ్ణழియ ప్పలతేవన్ వెన్ద పాణ్డివడత్తెన్నై యుయ్త్తిడుమిన్. 7

వణ్ణమ్ తిరివుమ్ = నా శరీరవర్ణంలోని మార్పు, మనమ్ కుழైవుమ్ = మనస్సులోని అలసట, మానమ్ ఇలామైయుమ్ = మానం నశించిపోయిన రీతిని, వాయ్ వెళుప్పుమ్= పెదవులు తెల్లబడిన రీతిని, ఉణ్ణల్ ఉఱామైయుమ్ = అన్నం సహించకపోవడం, ఎన్ మెలివుమ్ = నాకు జ్ఞానసంకోచం కల్గడం -ఇవి అన్నీ, (ఎపుడు తగ్గుతాయి- అని అంటే), ఓతమ్ నీర్ వణ్ణన్ ఎన్బాన్ ఒరువన్ = సముద్రవర్ణుడని ప్రసిద్ధుడై, విలక్షణుడైన శ్రీకృష్ణుని, తణ్ అమ్ తుழాయ్ ఎన్నుమ్ మాలై కొణ్డు శూట్ట = చల్లని, అందమైన తులసీమాలను తీసికొని వచ్చి చుట్టగానే, తణియుమ్= తగ్గుతాయి. (ఆ తులసీమాలను ఇక్కడకు తీసికొని వచ్చి ఇవ్వడం మీకు సాధ్యం అయితే) పలదేవన్ = బలరాముడు, పిలమ్బన్ తనై = ప్రలంబాసురుని, పణ్ అழియ = సంధిబంధాలన్నీ రూపుమాసి పోయేటట్లు, వెన్ద = చంపిన చోటు అయిన, పాణ్డి వడత్తు = పాండీర మనే మఱ్ఱిచెట్టు దగ్గరకు, ఎన్నై = నన్ను ఉయ్త్తిడుమిన్ = తీసికొనిపోయి చేర్చండి.

అవ :- ఏழாమ్బాట్టు. ఉనక్కు ఇస్స్వభావాన్యథాభావమ్ ఎత్తాలే తీరక్కడవతు? ఎన్న, అతు ఇన్నతు ఎన్గిఱాళ్;- అవన్ పెற్ற மాలైయిట్టు నిఱ్కిఱవిడత్తిలే ఎన్నై క్కొణ్డుపోయ్ ప్పోకడుజ్గోళ్- ఎన్గిఱాళ్.

వ్యా :- (వణ్ణమ్ తిరివుమ్) నిఱత్తినుడైయ అన్యథాభావముమ్, లాభాలాభజ్గళుక్కు ఇడైయక్కడవతల్లాత నెఞ్జినుడైయ నెకిழ்చ్చియుమ్, ఎల్లావళవిలు ముణ్డాన స్త్రీత్వాభిమానమ్ వాసనైయోడే కుడిపోకైయుమ్, "వాయ్ ప్పుఱమ్ వెళుత్తు" (నాచ్చి.తిరు.1-8) ఎన్గిఱపడియే భోగ్యద్రవ్యజ్గళై క్కుత్తైక్కొయినాలే వాయిలుణ్డాన వెళుప్పుమ్, వేఱే యొన్ఱుమ్ ధారకమాయిరుప్పతిల్లామైయాలే శరీరత్తిలే పిఱన్ద బలహానియుమ్, ఇవై ఎల్లావఱ్ఱుక్కు మడియాన జ్ఞానసజ్కోచముమ్. (ఓతనీర్ వణ్ణనెన్బానొరున్) ఇవై యెల్లామ్ ఇప్పడి పణ్ణి వేఱుపడుత్తిన వడివழకు ఇరుక్కిఱపడి. ఓతమ్ కిళర్న్ద కడల్పోలే శ్రమహరమాన వడివై యుడైయానొరువన్. (ఒరువన్) ఇతర విసజాతీయన్.

(తణ్ణన్దుழாయిత్యాది) అవన్దాన్ ఇతరవిసజాతీయనాయిరుక్కుమాపోలే యాయ్త్తు అమ్మాలైయిన్ పడియుమ్; అత్తై క్కొణ్డువన్దు స్పర్శిప్పిక్క ఇతు తణియుమ్. (పిలమ్బ నిత్యాది) ప్రలమ్బాసురన్; కట్టழిన్దు సన్ధిబన్ధజ్గళ్ కులైన్దు శిథిలామ్బడియాక నమ్బిమూత్తపిరాన్ వెన్ద భాణ్డీరవటత్తిలే కొడుపోయ్ ప్పోకడ ప్పోరుజ్గోళ్. ఇళైయపెరుమాళ్

ఇన్ద్రజిద్వధమ్ పణ్ణి, అన్ద వెఱ్ఱి-పెరుమాళతానాప్పోలేయాయ్ త్తు ఇజ్ఞమ్ నమ్బిమూత్తపిరానుడైయ వెఱ్ఱియుమ్ కృష్ణనతాయిరున్దతిఱే. అవన్ వీరాభిషేకముమ్, విజయాభిషేకముమ్ పణ్ణి మాలైయిడుమ్బోతు అవన్ తనియే నిల్లామే నానుమ్ ఒక్క నిన్ఱుమాలై యిడుమ్బడియాక ఎన్నై అఙ్గే కొడుపోయ్ ప్పొకడుఙ్గోళ్.

అరు :- ఏழ்ாమ్బాట్టు. (వణ్ణ మిత్యాది) (అతిన్నతెన్గిఱాళ్) ఎన్దతు- ఇన్నత్తాలే ఎన్గిఱాళెన్ఱపడి. ఇతినుడైయ ఉపపాదనమ్ (అవన్ వెఱ్ఱిమాలై యిత్యాది). జ్ఞానమ్ ఉళ్ళే యిరుక్కైయాలే "ఉళ్" ఎన్ఱు జ్ఞానత్తై చ్చొల్లుకిఱతు. (జ్ఞానసఙ్కటమ్) జ్ఞానసఙ్కోచమ్. ఇద్దైయర్క్కు క్కరువముకైవాలై యాయిరుక్క త్తిరుత్తుழாయెన్బానెన్ ? ఎన్న అరుళిచ్చెయ్కిఱార్ (అవన్దానిత్యాది). (పాణ్డివడమ్) వడమ్- ఆలాయ్, భాణ్డీరవట మెన్ఱు పేరైయుడైత్తాన కన్ఱుకళ్ మేయ్క్కిఱ ప్రదేశమ్. అవతారికైయిల్ శొన్న తాత్పర్యమ్ తవిరవుమ్, తాత్పర్యాన్తరమ్ (అవన్ వీరాభిషేకమ్) ఎన్ఱు. వీరాభిషేకమ్ అభిమన్యువినతు, విజయాభిషేకమ్- అర్జుననతు; అభిమన్యువుక్కు విజయాభిషేక మిల్లైయిఱే.

ఏడవ పాశురం –

అవతారిక– "స్వామిని విశ్లేషించినందువల్ల నీకు కలిగిన మార్పు దేనివల్ల తీరుతుంది?" అని తల్లులు మొదలైనవారు ప్రశ్నించగా, " అతని తులసీమాలికను అలంకరించుకుంటేనే అది తీరుతుంది, కనుక, అతడు విజయమాలను అలంకరించుకునే చోటుకు నన్ను తీసుకొని పోయి చేర్చండి" అని అంటున్నది.

వ్యాఖ్యానమ్– (వణ్ణమ్ తిరివుమ్) విరహం వల్ల దేహవర్ణం తెల్లబడిపోయినది కూడా,

(మనమ్ కుழைవుమ్) ఒక విషయాన్ని పొందినందువల్ల కానీ, ఒక విషయాన్ని కోల్పోయినందు వల్ల కానీ ఏమాత్రం మార్పు చెందని మనసులో ఏర్పడిన కలవరపాటును,

(మానమిలామైయుమ్) ఏమి సంభవించినా కోల్పోని స్త్రీత్వానికి తగిన సంకోచం, అణకువ, భయం మొదలైనవి పూర్తిగా పోవడం,

(వాయ్ వెళుప్పుమ్) "వాయ్ ప్పుఱమ్ వెళుత్తు" (నాచ్చియార్ తిరుమొழி–1–8) (పెదవి బయట తెల్లబడి) అని చెప్పినట్లుగా తాంబూలం మొదలైన భోగ్యవస్తువులను వదిలిపెట్టినందు వల్ల పెదవిలో ఉండే తెల్లదనం,

(ఉణ్ణల్ ఉఱామైయుమ్) భుజించే అన్నం, తాగే నీరు, ఆనందించే తాంబూలం మొదలైనవి అన్నీ శ్రీకృష్ణుడే అయినందువల్ల, అతనికి దూరమైనప్పుడు

వేరు దేనిని పురస్కరించుకొని ప్రాణాన్ని నిలుపుకోలేదు కనుక, భుజించనందున శరీరంలో ఏర్పడిన బలహీని. ఇక్కడ కారణం చెప్పడంవల్ల కార్యాన్ని చెప్పినట్లయినది.

(ఉళ్ మెలివుమ్) వీటికి అన్నిటికి కారణమైన జ్ఞానం సంతోషించిపోవడం. "ఉళ్" అనేది జ్ఞానాన్ని చెబుతున్నది.

(ఓదనీర్ వణ్ణన్ ఎన్బాన్ ఒరువన్) ఈ విధంగా అంతా వ్యత్యాసం ఏర్పడి రూప సౌందర్యం ఉన్నది. అలలు ఎగిసి పడే సముద్రం వలె, తనను చూసినవారి శ్రమని తీర్చే రూపాన్ని కలిగినవాడు అయిన ఒక అద్వితీయుడు.

(ఒరువన్) మిగిలిన అందరి కంటే గొప్పవాడు.

(తణ్ అన్తుழாయ్ ఎన్నుమ్ మాలై కొణ్డు శూట్ట త్తణియుమ్) అతడు మిగిలిన అందరి కంటే గొప్పవాడై ఉన్నట్లే, ఈ తులసీమాల కూడా చల్లదనంలోనూ, అందంలోనూ మిగిలిన అన్ని మాలలకంటే గొప్పతనాన్ని కలిగి ఉన్నది. అతని తిరుమేని సంబంధాన్ని కలిగిన ఆ తులసీమాలికను తీసుకుని వచ్చి నాకు చుడితే, ముందు చెప్పిన అన్ని వ్యత్యాసాలు తొలగిపోతాయి.

(పిలంబన్ తన్నై పణ్ణழிయ బ్బలదేవన్ వెన్ట పాణ్డి వడత్తెన్నై ఉయ్ త్తిడుమిన్) యుద్ధం చేయాలనే వచ్చిన ప్రలంబుడు అనే అసురుడు ఎముకల మూటలు భగ్నమై, నశించేటట్లుగా శ్రీకృష్ణుని అన్న అయిన బలరాముడు ఆ అసురుని జయించిన ప్రదేశంలోని పాండీరం అనే వటవృక్షానికి సమీపంలో అతని విజయమాలను నాకు చుట్టేటట్లుగా తీసుకుని పోయి చేర్చండి. విజయం బలరామునిదై ఉండగా, శ్రీకృష్ణుని విజయమాలను చుట్టినట్లుగా చెప్పడం పొసగుతుందా? అని అంటే, లక్ష్మణుడు ఇంద్రజిత్తును జయించినప్పుడు, ఆ విజయం శ్రీరాముని విజయంగా అయినట్లే, ఇక్కడ కూడా బలరాముని విజయం శ్రీకృష్ణునిదై ఉండడంలో ఏ కొరత లేదు.

(పాండివడమ్) ఈ మర్రి చెట్టు సమీపంలో లేగ దూడలు మేసేటప్పుడు పోరాడాలని వచ్చిన ప్రలంబాసురుని బలరాముడు వధించాడు –అనేది పురాణ వృత్తాంతం.

(వెన్ట పాణ్డి వడత్తెన్నై ఉయ్ త్తిడుమిన్) అతడు వీరాభిషేకం విజయాభిషేకం చేసికొని, విజయమాలను అలంకరించుకునేటప్పుడు, అతడు ఒంటరిగా నిలువకుండా నేను కూడా అతనితో నిలచి విజయమాలను

అలంకరించేటట్లుగా నన్ను అక్కడకు తీసుకుని పోయి చేర్చండి – అనే అర్థాన్ని కూడా చెప్పవచ్చు.

★★★★★

కఱ్ఱినమ్ మేయ్క్కవుమ్ మేయ్క్క ప్పెఱ్ఱాన్ కాడువాழ் శాతియుమ్ ఆకప్పెఱ్ఱాన్
పఱ్ఱియురలిడైయాప్పు ముణ్డాన్ పావికాళ్ ! ఉజ్గళుక్కేచ్చుక్కొలో !
కఱ్ఱిన పేశి వశవుణాతే కాలికళుయ్య మழైతడుత్తు
కొఱ్ఱక్కుడైయాక వేన్దినిన్ఱ కోవర్త్తనత్తెన్నై యుయ్ త్తిడుమిన్. 8

(శ్రీకృష్ణుడు), కన్రు ఇనమ్ = లేగదూడల గుంపులను, మేయ్క్కలుమ్ మేయ్క్కప్పెఱ్ఱాన్ =మేపడమే వృత్తిగా కలవాడయ్యాడు, కాడు వాழ் శాతియుమ్ ఆకప్పెఱ్ఱాన్ = ఇంటిని విడచిపెట్టి అరణ్యంలోనే నివసించే జాతిలో జన్మించాడు, పఱ్ఱి =నవనీతచౌర్యంలో, పట్టుబడి, ఉరలిడై = రోటికి, అప్పు ముణ్డాన్ = కట్టుబడ్డాడు (సౌలభ్యకాష్ఠ అయిన ఈ లీలలు), పావికాళ్ = గుణాన్ని కూడా దోషంగా భావించే పాపుల్లారా !, ఉజ్గళుక్కు =మీకు, ఏచ్చుక్కొలో =దూషణానికే పనికివచ్చాయా ! (ఇంత వరకు మీరు నీచకార్యాలుగా చెప్పినవి అటు ఉండనివ్వండి. కఱ్ఱిన పేశి వశవు ఉణాతే= ఇకపై నర్చిన పద్యాలను గూర్చి పల్క, నా దగ్గిర తిట్లు తనకుండా), కాలికళ ఉయ్య మழై తడిత్తు = పశువులు బతికేటట్లు గొప్ప శిలావర్షాన్ని అడ్డుకొని, కొఱ్ఱై కుడై ఆక = జయచ్ఛత్రంగా, (ఏ లోపం లేని ఛత్రంగా), ఏన్ది నిన్రు = శ్రీకృష్ణునిచే ధరింపబడ్డ, కోవర్త్తనత్తు = గోవర్ధనపర్వతం దగ్గరకు, ఎన్నై ఉయ్త్తిడుమిన్ = నన్ను తీసికొని పోయి చేర్చండి.

వ్యా:- ఎట్టావ్యాట్టు. (కఱ్ఱినమిత్యాది) కెడువాయ్! నీ ఇజ్గనే కిడన్దు పడానిఱ్కిఱతెన్? పశుక్కళై మేయ్క్కై నిత్యసూరికళుక్కు ఓలక్కమ్ కొడుత్తతెన్నలామ్బడి కన్రుకళిన్ పిన్నే అవఱ్ఱినుడైయ రక్షణత్తుక్కాక త్తిరివానొరు బాలనుమాయ్, ఓరూరిలే తఙ్గకైయుమిన్రిక్కే పశుక్కళుక్కు నీరుమ్ పుల్లు ముళ్ళవిడత్తే తఙ్గువా నొరుత్తనాయ్, ఎళియరాయిరుప్పార్ శెయ్వుత్తై చ్చెయ్తు, ఎళియ ద్రవ్యఙ్గళై భుజిత్తు, ఇప్పడి తిరివానొరువన్ కాణ్. అవనై ప్పెఱుక్కైక్కునీ ఇప్పడి పడుకిఱతెన్ ? ఎన్న; (కఱ్ఱిన మిత్యాది) "వానిళవరవ" (పెరియా-తిరు-3-6-3) యిరుక్కువన్, "తివత్తిలుమ్ పశునిరై మేయ్ప్పువత్తి" ఎన్గిఱపడియే పశుక్కళై మేయ్క్కైయై యుకన్దాన్; అతుతన్నిలుమ్ స్వరక్షణత్తిలుమ్ అన్వయ మిల్లాత కన్రుకళై మేయ్క్కైయే మికవుమ్ పెఱాప్పేఱు పెఱ్ఱానాక నినైత్తిరున్దాన్; ఇవనుక్కొరు జన్మమిల్లై కాణెన్నుమ్ ఇழవు తీర ప్పశుక్కళుక్కు ప్పుల్లుమ్ తణ్ణీరు ముళ్ళ కాట్టై త్తేడి అజ్గే తఙ్గుమ్బడియాన జన్మమాకవుమ్ పెఱ్ఱాన్.

(పఱ్ఱి యిత్యాది) వెణ్ణైయై త్తనక్కు ధారకమాక క్కొణ్డు, అతుతానుమ్ నేర్‌కొడు నేర్‌కిడైయామే కళవు కణ్డు భుజిక్కప్పుక్కు, అతువుమ్ తలైక్కట్టమాట్టామే ఓరబలైకైయిల్ అకప్పట్టు, అవళ్ వరవిழுత్తు ఒన్ఱోడే కట్ట క్కట్టుణ్డు. "సంసారబన్ధస్థితిమోక్షహేతు" (శ్వేతా-6-16) వాన తాన్ ప్రతిక్రియై పణ్ణమాట్టాతే నిన్ఱాన్. చక్రవర్తిత్తిరుమకన్ కాడేఱ ప్పోన విడత్తిలే పితావాలే ఉపేక్షిక్కప్పట్టానెన్ఱు ఉకవాతార్‌క్కు చ్చొల్లలాయిరుప్పతొన్ఱుణ్డితే; అతువు మిల్లైయాయ్‌త్తు ఇవనుక్కు. (పావికాళ్) మహాపాపత్తై ప్పణ్ణినికోళో ? (ఉఙ్గళుక్కు ఏచ్చుక్కొలో) ఉఙ్గళుక్కు గుణమే కుఱ్ఱమాకైక్కు నీఙ్గళ్ శిశుపాలన్ పిఱన్ద ముహూర్త్తత్తిలేయో పిఱన్దతు. ఎఙ్గళ్ వర్గత్తిలుళ్ళార్ "ఎత్తిఱమ్" (తిరువాయ్-1-3-1) ఎన్నుమతు ఉఙ్గళుక్కు ఏచ్చుక్కుడలావతే !

(కఱ్ఱన) నీఙ్గళ్ ఉఙ్గళుక్కు ప్రతిపన్నఙ్గళై చ్చొల్లి ఎన్‌వాయాలే తక్కన కేళాతే, పణ్ణిన ఉపకార మఱియాత పశుక్కళుమ్, తత్ప్రాయరాన ఇడైయరుమ్ ఉజ్జీవిక్కుమ్బడి మழைయాల్ వన్ద నలివై ప్పరిహరిక్కైక్కాక మలైయై ఎడుత్తు ప్పిడిత్తుక్కొణ్డు నిన్ఱానాయ్‌త్తు. తన్నై ప్పేణాతే పరరక్షణమే పణ్ణుమితువే యాత్రైయాయిరుప్పానొరువన్. (కాలికళిత్యాది) తలై క్కావలాక వైత్త ఇన్ఱన్ఱానే బాధకనాక, అవనాల్ వన్ద నలివై ప్పరిహరిక్కైక్కాక రక్షణత్తుక్కు ప్పరికరమాక క్కొణ్డు అవన్ గోవర్ధనత్తై ధరిత్తుక్కొణ్డు నిన్ఱాన్; అవన్ తనియే నిల్లామే నానుమ్ ఒరు తలై తాఙ్గుమ్బడి ఎన్నై అఙ్గే కొడుపోయ్ ప్పొకడ ప్పారుఙ్గోళ్.

అరు :- ఎట్టామ్బాట్టు. (కఱ్ఱిన మిత్యాది) "మేయ్‌క్కవుమ్" -మేయ్‌క్కిలుమ్. కఱ్ఱినమ్ మేయ్‌క్కైక్క తొడక్కమానవై ఎచ్చాకైయన్ఱిక్కే గుణాధిక్యత్తుక్కుడలాక అరుళిచ్చెయ్‌కిఱార్ (వానిళవరశిత్యాది). "కన్ఱు మేయ్‌త్తినితుకన్ద" ఎన్ఱత్తై ప్పఱ్ఱ (కన్ఱుకళే మేయ్‌క్కైయే మికవుమ్ పెఱాప్పేఱిత్యాది). (ఇழுవు తీర) "జన్మమిల్లై తాన్ఱోన్ఱి" ఎన్గిఱ ఇழுవు తీర. కట్టుణ్డతు గుణమాన పడి ఎప్పడి? ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (చక్రవర్త్తిత్తిరుమక నిత్యాది) "ఉఙ్గళుక్కు ఏచ్చుక్కొలో" ఎన్ఱతుక్కు తాత్పర్యాన్తరమ్ (ఎఙ్గళ్ వర్గత్తిలుళ్ళారిత్యాది).

ఎనిమిదవ పాశురం –

అవతారిక– "స్వామియొక్క గుణాలను దోషాలుగా ఆరోపించి పలికి, నా దగ్గర దూషణాలను పొందకుండా, మీరు, అతడు గోవర్ధనాన్ని ఎత్తి గోసమూహాన్ని కాచిన గోవర్ధనం దగ్గరకు నన్ను తీసుకుని పోయి చేర్చండి" అని అంటున్నది. . ఈమె పడే పాటున చూచి, అతనిలో దోషాలను ఆరోపించి పలికితే ఈమె తన

అభినివేశాన్ని విడుస్తుందా! అని భావించి, దగ్గర ఉండేవారు స్వామిలో దోషాలను ఆరోపించి పలుకగా, వారిని చూచి ఈమె పలికే బదులు, ఈ పాశురం.

వ్యాఖ్యానమ్– (క**ற்றி**నమ్ మేయ్ క్కలుమ్ మేయ్ క్క ప్పె**ற்றா**న్ కాడు వా**ழ்**శాదియుమ్ ఆగ ప్పె**ற்றா**న్ ప**ற்றி** ఉరలిడై ఆప్పుమ్ ఉణ్డాన్) అయ్యో! ఇతని విషయంలో అభినివేశాన్ని పొంది, నీవు ఈ విధంగా ఎందుకోసం పడరాని పాట్లు పడుతున్నావు? నిత్యసూరుల సభకు నాయకత్వాన్ని వహించేటట్లుగా భావిస్తూ, పశువులను మేపేవాడై, లేగ దూడల వెంటనే వాటిని రక్షించడం కోసం తిరుగుతున్న కుర్రవాడు కదా, ఇతడు. ఒక ఊరిలో నిరంతరంగా నివసించకుండా, పశువులకు నీరు, గడ్డి పుష్కలంగా ఉండే వనాలను అన్వేషిస్తూ వెళ్లి, ఒక నాడు ఒక వనంలో నివసించే జాతికి చెందినవాడు కదా, ఇతడు. జాతి, సంపద మొదలైనవాటిలో తక్కువవారు చేసే పశువులను మేపే వృత్తిని చేయడమే కాకుండా, వెన్నను దొంగలించడం మొదలైన తక్కువ పనులను చేసి, ఆ తక్కువ ఆహారాలను భుజించి ఈ విధంగా తిరిగేవాడు కదా, ఇతడు. ఇటువంటి ఇతనిని పొందడం కోసమా, నీవు ఇంతగా పాటుపడుతున్నావు? అని దగ్గరలో ఉండేవారు అనగా, వారు చెప్పే మాటలను అనువదిస్తూ బదులు పలుకుతున్నది.

(క**ற்றி**నమ్ మేయ్ క్కలుమ్ మేయ్ క్క ప్పె**ற்றா**న్ కాడు వా**ழ்**శాదియుమ్ ఆగ ప్పె**ற்றா**న్) "వానిళవరశు" (పెరియా**ழ்**వార్ తిరుమొ**ழி**– 3– 6 –3) (పరమపదంలోని యువరాజు) అనే విధంగా నిత్య సూరులచేత రక్షింపబడే యువరాజై ఉండేవాడు. " తివత్తిలుమ్ పశునిరై మేయ్ ప్పు ఉవత్తి శెంగనివాయ్ ఎంగళాయర్ తేవే" (తిరువాయ్ మొ**ழி**– 10–3 –10) (పరమపదంకంటే కూడా పశువుల సమూహాన్ని మేపడాన్ని అభిమానించే, ఎర్రని అధరాన్ని కలిగిన మా గోపాల నాయకుడు) అనే విధంగా రేపల్లెలో అవతరించి పశువులను మేపడాన్ని పరమపదం కంటే ఎక్కువగా అభిమానించాడు. " కన్డు మెయ్ త్తు ఇనిదుగంద కాళాయ్!" (తిరు నెడుందాండగమ్– 16) (లేగ

దూడలను మేపి మిక్కిలి ఆనందించిన పొగరుటెద్దువంటివాడా!) అనే విధంగా, పశువులవలె ఒక పరిమితిలో తమను రక్షించుకోవడం కూడా తెలియని లేగ దూడలను మేపడమే మిక్కిలి అరుదైన ప్రాప్యంగా భావించాడు. పరమపదంలో స్వయంగా ఆవిర్భవించినవాడై, జన్మ చేత ఏర్పడిన ఉత్కర్ష లేనివాడై ఉన్నాడు– అనే కొరత తీరేటట్లుగా పశువులకు గడ్డి, నీరు ఉండే వనాన్ని వెదకి, అక్కడ నివసించే రీతిలోని జన్మను ఆశ్రయించాడు. ఇవి అన్ని ఈ విధంగా గుణంగా ఉండగా, వీటిని దోషంగా చేయడమా?

(పற்றி ఉరలిడై ఆప్పుమ్ ఉణ్డాన్) ఇంతకు ముందు చెప్పినవాటికంటే మహా గుణమైన దీనిని కూడా దోషంగా చేయడమా? భక్తిని కలిగినవారు తాకిన వెన్నను తనకు ప్రాణాన్ని నిలిపే ఆహారంగా గ్రహించి, ఆ ఆహారం నేరుగా లభించనందువల్ల, దానిని దొంగిలించి భుజించాలనే ప్రయత్నం చేసి, దానిని కూడా తిని పూర్తి చేయలేక, ఒక ఆడదాని చేతిలో చిక్కుకొని, ఆమె పట్టుకొని లాగి ఒక రోటికి కట్టగా కట్టుబడి,

"ప్రధానక్షేత్రజ్ఞపతిః గుణేశః సంసారబంధస్థితి మోక్షహేతుః"

(శ్వేతాశ్వతరోపనిషత్ –6– 16)

(ప్రకృతికి జీవనకు స్వామియై, గుణాలు నిండినవాడై, సంసార బంధం నిలకడగా ఉండడానికి, దాని నుండి విడుదలను పొందడానికి కారణమై ఉండేవాడు పరమాత్మయే) అనే విధంగా జీవులు సంసారంలో కట్టుబడి ఉండడానికి, విడుదలను పొందడానికి కారణమైన తాను, ఆ రోటినుండి తనను విడిపించుకోవడానికి శక్తి లేనివాడై, నిలచాడు. దీనినా, మీరు దోషంగా చెబుతున్నారు! శ్రీరాముడు అరణ్యానికి వెళ్ళినప్పుడు, అతని శత్రువులచే " తండ్రి చేత రాజ్యంనుండి అరణ్యాలకు పంపబడినవాడు– అనే కొరత చెప్పడానికైనా అవకాశం ఉన్నది. అది కూడా లేదే! ఇతని విషయంలో.

(పావికాళ్!) ఎటువంటి మహా పాపాన్ని చేశారోకదా, ఇటువంటి గుణాన్ని కూడా దోషంగా ఆరోపించి పలుకడానికి.

(ఉంగళుక్కేచ్చు క్కాలో?) మీకు గుణమే దోషంగా తోచడం చూస్తే, మీరు శిశుపాలుడు పుట్టిన ముహూర్తంలో పుట్టినట్లుగా తోస్తున్నదే! మా వంశంలో పుట్టినవారు "ఎత్తిఱమ్!" (తిరువాయ్ మొ**ழி** –1–3–1) అనే విధంగా మోహాన్ని పొంది ఉండగా, మీకు ఇదే నిందకు కారణం కావడమా?

(క**ற்ற**న పేశి వశవుణాదే కాలిగళ్ ఉయ్య మ**ழை** తడుత్తు కొ**ற்ற**క్కుడైయాగ ఏంది నిన్ఱ) ఇతనిని నిందించడం కోసం మీరు నేర్చుకున్న విద్యలను అన్నిటినీ ఉపయోగించి, తోచినది తోచినట్లుగా చెప్పి, మీరు పలికిన నిందలకు మీరు బదులుగా నేను పెట్టే చీవాట్లను వినబోతున్నారు. చేసిన సహాయాన్ని తెలియని పశువులు వాటివలె ఉండే గొల్లలు ఉజ్జీవించేటట్లుగా, వర్షం వల్ల వారికి వచ్చిన కష్టాన్ని పోగొట్టడం కోసం దగ్గరలో ఉండే ఒక పర్వతాన్ని ఎత్తి, గొడుగుగా పట్టుకున్నవాడు కదా, ఇతడు. తన శ్రమను చూడకుండా, ఇతరులను రక్షించడమే జీవనధారకంగా ఉండేవాడు కదా, ఇతడు.

(కాలిగళ్ ఉయ్య మ**ழை** తడుత్తు కొ**ற்ற** క్కుడైయాగ ఏంది నిన్ఱ గోవర్త్తనత్తైన్నై ఉయ్ త్తిడుమిన్) ముల్లోకాలకు కావలి నాయకుడుగా పెట్టిన ఇంద్రుడే వీరిని కష్టాన్ని పెట్టడం ఆరంభించగా, అతని వల్ల వచ్చిన బాధను పోగొట్టడం కోసం వారిని రక్షించడంకోసం దగ్గరలో ఉండే గోవర్ధన పర్వతాన్ని వర్షాన్ని అడ్డుకునే గొడుగుగా చేసి ధరించి నిలచాడు. అతడు ఒంటరిగా నిలచి, ఆ పర్వతాన్ని ధరించకుండా, నేను కూడా ఒక చేతిని సహాయంగా ఇచ్చి, ధరించేటట్లుగా నన్ను అక్కడకు తీసుకుని పోయి చేర్చండి.

★★★★★

కూట్టిలిరున్దు కిళి ఎప్పోతుమ్ కోవిన్దా ! కోవిన్దా ! ఎన్ఱழைక్కుమ్
ఊట్టక్కొడాతు శెఱుప్పనాకిల్ ఉలకళన్దాన్ ! ఎన్ఱు ఉయరక్కూవుమ్
నాట్టిల్ తలై ప్పழి యెయ్తి ఉఙ్గళ్ నన్మై యిழన్దు తలైయిడాతే
శూట్టుయర్ మాడఙ్గళ్ శూழన్దు తోన్ఱుమ్ తువరాపతిక్కెన్నై యుయ్త్తిడుమిన్. 9

కిళి = (నేను పెంచిన) చిలుక, కూట్టిల్ ఇరున్దు = గూటిలో ఉంటూ, ఎప్పోతుమ్= ఎల్లప్పుడూ, కోవిన్దా కోవిన్దా ఎన్ఱు అழைక్కుమ్ = గోవిందా ! గోవిందా ! అని కూస్తున్నది, ఊట్టు క్కొడాతు = అన్నం పెట్టకుండా (ఉపవాసంతో ఉండేటట్లు), శెఱుప్పన్ ఆకిల్ = దుఃఖపెట్టినదాన్ని అయితే, ఉలకు అళన్దాన్ ఎన్ఱు = లోకాలను కొలిచిన స్వామీ ! అని, ఉయర కూవుమ్ = ఉచ్ఛైఃస్వరంతో కూస్తున్నది, (ఈ తిరునామాలు నా చెవిలో పడినపుడే నా శరీరంకూడా బయలుదేరుతున్నది. అందువల్ల), నాట్టిల్ =ఈలోకంలో, తలై పழి ఎయ్త = బలీయమైన అపవాదును సంపాదించి, ఉఙ్గళ్ నన్మై ఇழన్దు = మీయొక్క, చల్లని పేరును చెడగొట్టుకుంటూ, తలను విరగబోసికొని నిలువవద్దు, ఆ రీతిలో, శూడు ఉయిర్ మాడఙ్గళ్ శూழన్దు తోన్ఱుమ్ = చాలా ఉన్నతాలైన హర్మ్యాలతో చుట్టబడి వెలుగొందే, తువరాపతిక్కు = ద్వారకలో, ఎన్నై ఉయ్త్తిడుమిన్ = నన్ను తీసికొనిపోయి చేర్చండి.

వ్యా :- ఒన్బతామ్పాట్టు. (కూట్టిలిత్యాది) ఇవళ్ విరహత్తాలే తరిప్పఱ్ఱు నోవు పడుకిఱ సమయత్తిలే వళర్త్త కిళియానతు, మున్బు కఱ్పిత్తువెత్త తిరునామత్తై, ఇవళుక్కు సాత్మియాత దశైయిలే శొల్లిక్కొణ్డు అఙ్గే యిఙ్గే తిరియ త్తొడఙ్గిఱ్ఱు; "ఇతుతాన్ స్వైరమాక సఞ్చరిక్కుమ్పోతన్ఱో నమ్మై నలికిఱతు" ఎన్ఱు పార్త్తు క్కూట్టిలే పిడిత్తడైత్తాళ్. అఙ్గే ఇరున్దు "గోవిన్దా గోవిన్దా' ఎన్న త్తొడఙ్గిఱ్ఱు. (కోవిన్దా కోవిన్దా) నారాయణాది నామఙ్గళు ముణ్డిత్తే; ఇవళ్ తాన్ "నారాయణనే నమక్కే పఱై తరువాన్"(తిరుప్పావై-1) ఎన్ఱు కఱ్పిత్తువైక్కుమితే; అతు మర్మమఱిన్దు ఉయిర్నిలైయిలే నలియానిన్ఱతు. ఇవన్దాన్, పశుక్కళై విట్టు క్కొడుత్తన్నై ప్పేణాతే అవఱ్ఱినుడైయ రక్షణత్తుక్కాక అవఱ్ఱిన్ పిన్నే పోమ్ తనిమైయిలేయాయ్త్తు ఇవళ్తాన్ నెఞ్జురుకి క్కిడప్పతు; ఇప్పోతు అన్ద మర్మ మఱిన్దు శొల్లానిన్ఱతాయ్త్తు. "ఇతు శోఱ్ఱు చ్చెరుక్కాలేయితే ఇప్పడి శొల్లుకిఱతు. అత్తై క్కుఱైక్కవే తవిరుకిఱతు" ఎన్ఱు పట్టినియే విట్టువైత్తాళ్; "ఊణడఙ్గ వీణడఙ్గుమ్" ఎన్నితే ఇవళ్ నినైవు. విణ్ణప్పమ్ శెయ్వార్కళ్ మిడఱ్ఱుక్కు ఎణ్ణెయిట్టు ప్పట్టిని విట్టు మిడఱ్ఱిల్ కనమాఱ్ఱి ప్పాడుమాపోలే, ఉయరప్పాడుకైక్కు ఉడలాయ్ విట్టతు. అవన్ తిరువడికళై ప్పరప్పిన విడ మెఙ్గుమ్ ఇతు ధ్వనియై ప్పరప్పానిన్ఱతు. కృష్ణావతారత్తై విట్టు అవ్వరుకే పోన్దతాకిల్, అత్తోడు పోలియాన శ్రీవామనావతారత్తై చ్చొల్లియాయ్త్తు నలివతు.

(నాట్టిలిత్యాది) నాట్టిలే తలైయాన పఴ్రియై ప్రాపిత్తు. "నాట్టార్క్కు దుఃఖనివర్తకమాయ్, నమక్కు ధారకమాన తిరునామమ్ ఇవళుక్కు మోహహేతు వాకానిన్లతు, ఇతు ఎన్నాయ్ త్తలైక్కట్టక్కడవతో !" ఎన్ను నాట్టిలే తలైయాయిరుప్పతు ఒరు వఴ్రియై ప్రాపిత్తు. (ఉజ్గళ్ నన్మై యిఴ్రన్ద తలైయిడాతే) "అవన్తానే వరుమళవుమ్ పార్త్తిరున్దిలళ్, ఇవళ్తానే పోవతాక వొరుప్పట్టాళ్" ఎన్ను ఉజ్గళ్ నన్మైయై ఇఴ్రన్ద కవిఴ్రతలైయిడాతే. (శూట్టిత్యాది) నెగ్రిగ్రికళుయర్న్ద తోన్దానిన్దుళ్ళ మాడజ్గళ్ శూఴ్రన్ద తోన్దానిన్దుళ్ళ శ్రీమద్వారకైయిలే కొడుపోయ్ ప్పొకడుజ్గోళ్. పతినాఱాయిరత్తారు మాళికైయాక ఎడుత్తు, ఎన్నై అతిలే వైత్తు అవన్ అవర్కళోడొక్క అనుభవిక్కుమ్బడియాక, ఎన్నై అజ్గే కొడుపోయ్ ప్పొకడుజ్గోళ్.

అరు :- ఒన్బతామ్బాట్టు. (కూట్టిలిత్యాది) (నామజ్గళుముణ్డిటే) "అత్తై చ్చొల్ల విల్లై" ఎన్ను పూరిప్పతు. అత్తై చ్చొల్ల అటియుమో ? ఎన్న అరుళిచ్చెయ్కిఱార్ (ఇవళ్ తానిత్యాది). (కఱ్పిత్తు వైక్కుమితే) "అత్తై త్తవిర్న్ద" ఎన్ను కూట్టిక్కొళ్వతు. గోవిన్దనై యొఴ్రియచ్చొల్లాతతు వామననై చ్చొల్లువానెన్ ? ఎన్న అరుళిచ్చెయ్కిఱార్ (కృష్ణావతారత్తై ఇత్యాది). "తలై యిడాతే" లజ్జిత్తు క్కవిఴ్రతలై యిడాతే. "శూట్టు' ఎన్ను- లక్షణైయాలే నెగ్రిగ్రియాయ్; మేల్ తళజ్గళిన్ కొడుజ్గైయై చ్చొల్లుకిఱతు. (ఉయర్న్ద నెగ్రిగ్రి) పులిముకమ్. (ఎన్నై అతిలే వైత్తు అవన్) మున్బే వైత్తవన్- ఎన్నపడి.

తొమ్మిదవ పాశురం –

అవతారిక– "మీకు నింద రాకుండా ఉండాలంటే, నన్ను ద్వారక దగ్గరకు తీసుకుని పోయి చేర్చండి" –అని అంటున్నది.

వ్యాఖ్యానమ్– (కూట్టిల్ ఇరుందు కిళి ఎప్పోదుమ్ గోవిందా! గోవిందా! ఎన్ఱఴైక్కుమ్) ఈమె భగవంతుని విశ్లేషించి ప్రాణాలను ధరించలేక బాధపడుతూ ఉండేటప్పుడు, ఈమె పెంచిన చిలుక, ఈమె దానికి ముందు నేర్పించిన తిరునామాలను ఈమె వానిని వినలేని ఈ స్థితిలో పలుకుతూ, అక్కడ ఇక్కడ సంచరించడం ప్రారంభించింది. "ఇది అయితే ఇష్టం వచ్చినట్లుగా తిరిగిననందువల్ల కదా తిరునామాన్ని చెప్పి నన్ను బాధపెడుతున్నది" అని దానిని పట్టుకుని గూటిలో పెట్టింది. అది అక్కడే ఉండి, " గోవిందా! గోవిందా!" అని కూయడం ఆరంభించింది.

(గోవిందా! గోవిందా!) నారాయణుడు మొదలైన నామాలు ఉన్నాయి కదా, అతనికి. ఈమె కూడా నారాయణనే నమక్కే పఱై తరువాన్" (తిరుప్పావై –1) అని నారాయణ నామాన్ని నేర్పించి ఉంటుంది కదా. స్వామిపరత్వాన్ని చెప్పే నామాలలో ఏదో ఒక నామాన్ని అది చెప్పలేదు. సౌలభ్య సౌశీల్యాలను తెలిపే నామానికి ఈమె అభినివేశాన్ని పొందుతుంది– అనే మర్మాన్ని తెలిసి, గోవింద నామాన్ని అనేక పర్యాయాలు చెప్పి, ఈమె మర్మస్థానాన్ని బాధ పెట్టడం ఆరంభించింది. ఈ శ్రీకృష్ణుడు గోవిందుడు (పశువులను పొందినవాడు) అనే తన పేరుకు తగినట్లు పశువులను మేపడానికి విడిచిపెట్టి, తనను అలంకరించుకోకుండా, శ్రద్ధ చూపకుండా, పశువుల రక్షణ కోసం వాటి వెంట వెళ్లే ఒంటరితనంలోనే ఈమె మనస్సు ద్రవించింది. ఇప్పుడు ఆ మర్మాన్ని తెలిసి, గోవింద నామాన్ని చిలుక చెప్పడం ఆరంభించింది.

(ఊట్టు క్కొడాదు శెఱుప్పన్ ఆగిల్ ఉలగళందాన్ ఎన్ఱుయర క్కూవుమ్) దానికి ఆహారాన్ని పెట్టకుండా, ఉపవాసం చేసేటట్లు చేసి బాధించింది. అది " లోకాలను కొలిచిన స్వామీ!" అని గట్టిగా కూయడం ఆరంభించింది. గోవింద నామాన్ని చెప్పగానే, " ఇది కడుపునిండా తిన్న పొగరు వల్ల ఈ విధంగా తిరునామం చెప్పి ఇది నన్ను బాధపెడుతున్నది. దీనికి తిండిని పెట్టడం మానేస్తే, తిరునామం చెప్పకుండా ఉంటుంది " అని ఆ చిలుకను ఉపవాసం చేసేటట్లుగా చేసి, "తిండి పెట్టడం మానేస్తే పొగరు అణుగుతుంది" అనే లోక క్రమాన్ని భావించి, ఈ విధంగా చేసింది. అయితే, ఇది దానికి విపరీతంగా అయినది

అరైయర్ స్వాములు అధ్యయనోత్సవాలలో నూనెను కంఠానికి పూసుకుని, ఉపవాసం చేసి, కంఠాన్ని సుకుమారంగా చేసుకొని పాడేటట్లే, చిలుక గట్టిగా పాడడానికి దానిని ఉపవసించేటట్లు చేయడం కారణమైనది.

(ఉయర క్కూవుమ్) అతడు పైన తన చరణాలను వ్యాపింప చేసిన చోట అంతా ఇది తన కంఠాన్ని వ్యాపింప చేయడం ప్రారంభించింది. గోవింద నామం

తప్ప వేరొకటిని చెప్పనిది కృష్ణావతారాన్ని విడచి, వేరొక అవతారాన్ని చెప్పేటప్పుడు కూడా, కృష్ణావతారానికి సాటి వచ్చే వామనావతారాన్ని చెప్పి, నేను మోహపడేటట్లుగా చేసి, నన్ను బాధ పెట్టడం ఆరంభించింది

(నాట్టిల్ తలై ప్పళ్ళి ఎయ్ ది) దేశంలో తగినది అయిన నిందను పొంది– అని అర్థం. లోకంలో ఉండే మిగిలినవారికి బాధను పోగొట్టేదై, మనలను అందరినీ ప్రాణాలను నిలుపుకునేటట్లు చేసేది అయిన తిరునామం ఈమెకు మోహాన్ని కలిగిస్తుంది. ఇది ఏ విధంగా పర్యవసించబోతున్నదో? అని దేశంలో వ్యాపించిన నిందను పొంది.

(ఉంగళ్ నమ్మై ఇళ్ళిన్దు తలై ఇడాదే) మీరు మంచి పేరును పాడు చేస్తూ, తలను ఉంచుకొని నిలబడవలసిన అవసరం లేని విధంగా. తన స్వరూపానికి తగినట్లుగా అతడు వచ్చేవరకు వేచి ఉండకుండా, ఈమె తానే నాయకుడు ఉండే చోటుకి వెళ్లడం ఆరంభించింది– అనే నింద ఏర్పడి, మీరు వంశ గొప్పతనం కోల్పోయి, మీరు తలను వంచుకోవలసిన అక్కర లేనట్లుగా –అని భావం. " తలై యిడాదే" అనేదానికి ఎవరిని ముఖంలో చూడడానికి సాధ్యం కాలేక, తలవంచుకొని ఉండడాన్ని సూచిస్తుంది.

(శూట్టుయర్ మాడంగళ్ శూళ్ళిన్దు తోన్టుమ్ తువరాపదిక్కెన్నై ఉయ్ త్తిడుమిన్) "శూట్టు" అనే పదం ఫాలభాగాన్ని తెలిపేదై, సౌధాల పై అంతస్తుల ఔన్నత్యాన్ని చెబుతుంది. పై అంతస్తులు ఉన్నతంగా వెలిగే సౌధాలను చుట్టూ కలిగి, ప్రకాశిస్తున్న గొప్పతనాన్ని కలిగిన ద్వారకలోకి నన్ను తీసుకుని పోయి చేర్చండి. అక్కడ 16,000 మంది దివ్యదేవేరులు, అంతటి సంఖ్యలో సౌధాలు ఉన్నట్లే, నాకు కూడా ఒక భవనం కట్టి, నన్ను అందులో పెట్టి, వారిని వలె నన్ను కూడా అతడు అనుభవించేటట్లుగా నన్ను ద్వారకాపురికి తీసుకుని పోయి చేర్చండి.

★★★★★

మన్ను మతురై తొడక్కమాక వణ్తువరావతి తన్నళవుమ్
తన్నై త్తమరుయ్త్తు ప్పెయ్యవేణ్డి త్తాழ్కుழలాళ్ తుణిన్ద తుణివై
పొన్నియల్ మాడమ్ పొలిన్దు తోన్రుమ్ పుతువైయర్కోన్ విట్టుశిత్తన్ కోతై
ఇన్నిశైయాల్శొన్న శెఞ్జొల్ మాలై ఏత్తవల్లార్క్కిడమ్ వైకున్దమే. 10

పన్నిరణ్డామ్తిరుమొழి ముఱ్ఱిఱ్ఱు

తాழ் కుழలాళ్ = వేలాడే శిరోజాలను కల, పొన్ ఇయల్ మాడమ్ పొలిన్దు తోన్రుమ్ = బంగారుమయం అయిన, మిద్దెలతో విలసిల్లే, పుతువైయర్ కోన్ విట్టు శిత్తన్ =శ్రీవిల్లిపుత్తూర్‌లో ఉండేవారికి స్వామి అయిన పెరియాழ்వార్ల యొక్క కుమార్తె అయిన ఆణ్డాళ్, మన్ను మతురై తొడక్కమ్ ఆక వణ్ తువరాపతి తన్ అళవుమ్ = శ్రీమథురానగరినుండి శ్రీద్వారకవరకు చెప్పబడ్డ కొన్ని దివ్యదేశాలలో, తన్నై = ఆణ్డాళ్ అయిన తనను, తమర్ = తమ బంధువులు, ఉయ్త్తు పెయ్య వేణ్డి= తీసికొనిపోయి చేర్చవలసివచ్చి, ఈ తుణిన్ద తుణివై = చేసికొన్న నిశ్చయం విషయంగా, ఇన్ ఇశైయాల్ శొన్న = తీయని రాగంతో అనుగ్రహించిన, శెమ్ శొల్ వార్తై = మాలై అనే, అందమైన వాఙ్మాలను, ఏత్త వల్లార్క్కు = అభ్యసించగల్గిన వారికి, ఇడమ్ = నివసించే చోటు, వైకున్దమ్ = పరమపదమే.

వ్యా :- నిగమత్తిల్- (మన్ను మతురై యిత్యాది) అవ్వళవుపోలే భూమియుళ్ళతు. "మతురై ప్పుఱత్తు" (నాచ్చి.తిరు.12-1) ఎన్రు తొడఙ్గి, 'వణ్డువరాపతి- ఉయ్త్తిడుమిన్" ఎన్గిఱాళితే. తన్నై ఉఱవు ముఱైయార్ ఉయ్త్తు ప్పెయ్తుకొడుపోయ్ విడవేణ్డి. (తాழ் కుழలాళ్ తుణిన్ద తుణివై) తన్ మయిర్ముడియై ప్పేణామైయిలే తోఱ్ఱు అవన్ తన్ వழி వరుమ్బడి యిరుక్కిఱ ఇవళ్ తాన్ తుణిన్ద తుణివై.

(పొన్నియ లిత్యాది) శ్రీమద్వారకైయిల్ మాళికైయోడొక్కుమాయ్త్తు ఇవ్వూరుమ్. ఇనిత్తాన్ పణ్మిక్కు భావబన్దమ్ వழిన్దు పుఱప్పట్ట శొల్లెన్రు తోఱ్ఱియిరుక్కిఱవఱ్ఱై అభ్యసిక్కవల్లవర్కళ్, తనక్కు క్కాల్ నడై తారాత దశైయిలే దేశికరై ప్పార్త్తు నీఙ్గళ్ ఎన్నై క్కొడుపోఙ్గోళ్ ఎన్న వేణ్డాతే, అవననుమతిప్పడియే అతివాహికగణమ్ నడత్త అర్చిరాదిమార్గత్తాలే పోయ్ శ్రీవైకుణ్ఠత్తిలే అనుభవిక్క ప్పెఱువర్కళ్.

పన్నిరణ్డామ్తిరుమొழி వ్యాఖ్యానమ్ ముఱ్ఱిఱ్ఱు

అరు :- నిగమత్తిల్, "అవ్వరుకు భూమి ఇల్లై" ఎన్నైక్కు జ్ఞాపక మేతు? ఎన్న అరుళిచ్చెయ్కిఱార్ (మతురైప్పురత్తిత్యాది) శొల్లుక్కు చ్చెమ్మై. భావబన్దత్తోడే శొల్లుకై.

అరుమ్బదమ్ ముఱ్ఱిఱ్ఱు

పదవ పాశురం –

అవతారిక– తనను తీసుకుని పోయి దివ్యదేశాలలో చేర్చమని తన బంధువులతో పలికే గోదాదేవి తన నిర్ణయాన్ని తెలియజేసే ఈ దశకాన్ని అనుసంధించగలిగినవారు అర్చిరాది మార్గంలో శ్రీవైకుంఠాన్ని చేరగలరు– అని ప్రయోజనాన్ని పలుకుతూ, ఈ దశకాన్ని ముగిస్తున్నది.

వ్యాఖ్యానమ్– (మన్ను మదురై తొడక్కమాగ వణ్ తువరాపది తన్నళవుమ్) అతడు పుట్టిన చోటైౖ, భగవత్సంబంధాన్ని మారకుండా కలిగి ఉండే మధురానగరం మొదలు, అతడు 16 వేలమంది దేవేరులకు తనను వశం చేసుకున్న ద్వారకా నగరం వరకు –అని అర్థం. మొదటి పాశురంలో " మదురై ప్పుఱత్తు" అని ప్రారంభించి, తొమ్మిదవ పాశురంలో "తువరాపదిక్కు ఎన్నై ఎయ్ త్తిడుమిన్" అనే పర్యంతం గా చెబుతున్నది కనుక, ఈమెను సంబంధించినంతవరకు, అతని సంబంధం కలిగిన దివ్యదేశాలు అంతర్భవించుకున్నదే, భూమి– అని భావిస్తున్నది.

(మన్ను మదురై) "మన్ను వడ మదురై" (తిరుప్పావై–5) అని తిరుప్పావై ప్రబంధంలో ఈమెయే పలికింది కదా. " భగవత్సంబంధం ఏనాడూ మారని దేశం. పూర్వం సిద్ధాశ్రమమై, శ్రీవామనుడు చిరకాలం తపస్సు చేశాడు. శత్రుఘ్నుడు ఇక్కడ శత్రువులను సంహరించి రాజధానిని నిర్మించాడు. సర్వేశ్వరుడు ఎల్లప్పుడూ ఈ విధంగా అవతరించడానికి అనువైన దేశం "అని ఆరంభించి తిరుప్పావై మూవాయిరప్ప డి వ్యాఖ్యానంలో వివరింపబడడం ఇక్కడ అనుసంధించదగినది.

(వణ్ తువరాపది) "పదినాఱామాయిరవర్ దేవిమార్ పార్ త్తిరుప్ప –––పోదువాగ ఉణ్బదనై" (నాచ్చియార్ తిరుమొழி– 7– 9) (16 వేల మంది దివ్య పత్నులు శ్రీకృష్ణుని అధరామృతాన్ని "మేము పానం చేయాలి "అని కోరి ఎదురు చూస్తూ ఉండగా, భగవత్సంబంధం కలిగిన వారందరూ సామాన్యంగా అనుభవించవలసిన ఆ భగవంతుని అధరామృతాన్ని) అని చెప్పినట్లు 16

వేలమంది దేవేరులకు తనను వశం చేసుకొన్న చోటు –అని ఈమెయే అనుగ్రహించింది కదా.

(తన్నై త్తమర్ ఉయ్ త్తు ప్పెయ్య వేణ్డి) తాను స్వయంగా వెళ్లి నడవలేని తనను సంబంధం కలిగిన బంధువులు ఎత్తుకొని తీసుకొని పోయి చేర్చాలని కోరి,

(**తాழ்కుழలాళ్ తుణింద తుణివై**) అతనిని పొందనందువల్ల తన కేశ బంధాన్ని ఆదరించి, సంస్కరించి అలంకరించుకోకుండా, వేలాడే కేశాలను కలిగి ఉండే దశలో కనిపించి, అతడు తన దారికి వచ్చేటట్లుగా ఈమె చేసుకొన్న దృఢనిశ్చయాన్ని,

(పొన్నియల్ మాడమ్ పొలిందు తోన్టుమ్ పుదువైయర్ కోన్ విట్టుశిత్తన్ కోదై) బంగారు మయమైన సౌధాలతో ప్రకాశిస్తూ ఉండే శ్రీవిల్లి పుత్తూరులో ఉండేవారికి నాథులైన పెరియాళ్వార్ల ప్రియ పుత్రిక అయిన గోదాదేవి– అని భావం. సంపద మెండుగా కలిగిన ద్వారకలో ఉండే సౌధాల వలె ఉండే సౌధాలను కలిగినది ఈ ఊరు –అని భావం.

(ఇన్నిశైయాల్ శొన్న శెంజొల్ మాలై ఏత్త వల్లార్ క్కు) తీయని రాగాలు నిండి భక్తి నిండి ప్రవహించి పరీవాహంగా ప్రవహించిన శబ్దాలు కనుక, మిక్కిలి ఋజుత్వాన్ని, అందాన్ని కలిగిన వాక్కుల మాలిక అయిన ఈ దశకాన్ని అభ్యసించి చెప్పగలిగినవారికి,

(ఇడమ్ వైకుందమే) విశ్లేష దుఃఖంతో తనకు కాళ్లతో నడిచి వెళ్లడానికి సాధ్యం కాని స్థితి కనుక, తనకు కావలసినవారిని చూచి “నన్ను మీరు అతడు అభిమానించిన దేశాలకు తీసుకుని పోయి చేర్చండి” అని ఈమెవలె చెప్పనక్కర లేని రీతిలో అతనిచే అనుమతింపబడిన అతివాహికుల సమూహం పిలుచుకొని వెళ్లగా, అర్చిరాది మార్గం ద్వారా వెళ్లి, శ్రీవైకుంఠంలో అతనిని, అతని భక్తులను అనుభవించగలుగుతారు.

పన్నెండవదశకం వ్యాఖ్యానానికి అనువాదం పూర్తి అయినది.

పదిన్ మున్ఱామ్ తరుమొ**ழி** - కణ్ణన్ ఎన్నుమ్

అవ :- ఇవళ్ దశైయ అనుసన్దిత్తార్క్కు క్కాల్ నడై తన్దు పోకలామ్బడియాయిరాతితే; వరున్దిప్పోనార్కళేయాకిలుమ్ ఇవళై ఒరు కట్టణత్తిలే కిడక్కలామ్బడి పణ్ణి క్కొడుపోకవుమ్ వేణుమే; ఎన్దశైయై అఱిన్దు పరిహరిక్క ప్పార్త్తికోళాకిల్ అజ్గే స్పర్శముళ్ళ తొన్ఱై క్కొడువన్దు ఎన్నై స్పర్శిప్పిత్తు ఎన్ సత్తైయై నోక్క ప్పారుజ్గోళ్- ఎన్గిఱాళ్. "నీతాన్ మెయ్యే నోవుపట్టాయో ? ఇప్పడి నోవుపడక్కడవతో ? ఉన్కుడియై నోక్కవేణ్డావో? అవనుక్కు వరుమ్ పழியై ప్పరిహరిక్కవేణ్డావో ?"- ఎన్న; "నీజ్గళ్ ఒరు ప్రయోజనత్తుక్కాక చ్చొల్లుమ్ వార్తై ఎన్దశైక్కు చ్చేరువతొన్ఱల్ల; ఎన్నై యుణ్డాక్కవేణు మెన్నుమ్ నినైవు ఉజ్గళుక్కుణ్డాకిల్ అవన్బక్కల్ ఉళ్ళతొన్ఱై క్కొడువన్దు ఎన్నై స్పర్శిప్పిత్తు నోక్కప్పారుజ్గోళ్"- ఎన్గిఱాళ్.

అవతారికై ము*ற்றிற்று*

అరు :- కణ్ణన్ ప్రవేశే- కీழில్ తిరుమొழியిలే- అవన్ సమ్బన్ద ముళ్ళ దేశత్తిలే కొడుపోజ్గోళ్ ఎన్ఱవళ్, ఇత్తిరుమొழியిలే "వాట్టమ్ తణియ వీశీర్" ఎన్ఱతుక్కు క్కరుత్తెన్ ? ఎన్న అరుళిచ్చెయ్కిఱార్ (ఇవళ్ దశైయై యిత్యాది). (పణ్ణిక్కొడు పోకవుమ్ వేణుమే) "అత్తాలే అవర్కళ్ కొడుపోకానిఱ్కు అవర్కళై ప్పార్త్తు (ఎన్దశైయై యఱిన్దు) "ఎన్ఱు కూట్టి నిర్వహిప్పతు. "కాట్చి ప్పழకి క్కిడప్పేనై" ఎన్ఱత్తై క్కటాక్షిత్తు (నీ తాన్ మెయ్యే నోవుపట్టాయో) ఎన్ఱతు. "పుణ్ణిల్ పుళి ప్పెయ్తాఱ్పోల్" ఇత్యాదియై ప్ప*ற்ற* (ఇప్పడి నోవు పడక్కడవతో) ఎన్ఱతు, (ఒరు ప్రయోజనమ్)- పழி పరిహరిక్కై.

అరుమ్బదమ్ ము*ற்றிற்று*

పదిన్ మున్ఱామ్ తిరుమొ**ழி** - కణ్ణన్ ఎన్నుమ్

గడచిన దశకంలో స్వామి అభిమానించిన, ఉత్తర మధుర మొదలైన చోట్లకు తనను తీసుకొని పోయి చేర్చాలని తల్లులు మొదలైనవారిని గోదాదేవి కోరింది. ఈమె పడే పాట్లను చూసి, వాటిని అనుసంధించే తల్లులు చెలికత్తెలు మొదలైనవారికి ఈమెను పిలుచుకొని పోయే అవధిలో కాలి బలం లేదు కదా! వారు శ్రమపడి తీసుకొని పోవాలని అనుకున్నా, ఈమెను పడుకలో పరుండబెట్టి

మోసుకుంటూ పోవాలి కదా! ఆ విధంగా మోసుకుని పోవాలని తలచినా, అక్కడికి పోయి చేరేవరకు ఈమె ప్రాణాలు ధరించి ఉంటుంది –అని చెప్పడానికి సాధ్యం కాదు. అందుచేత వారు ఈమెను తీసుకొని పోవడానికి సందేహించారు. అప్పుడు గోదాదేవి వారిని చూసి, " అతనికి దూరమై, నేను పడే పాట్లను తెలిసి, నన్ను ప్రాణాలను ధరించేనట్లు చేయాలి –అని మీరు భావించినట్లయితే, అతనితో సంబంధాన్ని కల ఒక వస్తువును తీసుకుని వచ్చి, దానికి నాతో సంబంధాన్ని కలిగించి, నా ప్రాణాలు పోకుండా ఉండేటట్లు రక్షించడానికి ప్రయత్నించండి" అని ఈ దశకంలో పలుకుతున్నది.

ఈమె స్థితిని గమనించిన తల్లి మొదలైనవారు "శ్రీకృష్ణుని దర్శించడంలోనే కాలక్షేపం చేసే, నీవు నిజానికి క్లేశాన్ని పొందడం తగినదా? ఒకవేళ విశ్లేషంవల్ల బాధను పొందినా, ఈ విధంగా ప్రాణాలను ధరించి లేని విధంగా బాధపడవచ్చునా? అతని రాకను ఎదురుచూచే నువ్వు వంశ గౌరవాన్ని కాపాడవద్దా? "ఈమెను ఈ విధంగా బాధపడేటట్టు చేశాడు" అని అతనికి కలిగే నిందను నీవు నివారించవద్దా?" అని ఈమెను ప్రశ్నించగా, " మీరు మీ వంశానికి కలిగే నిందను లేకుండా చేయడం కోసం చెప్పే మాట, అతనిని పొందితే తప్ప నిలువ లేని నా ప్రాప్యత్వరకు పొసగేది కాదు. నన్ను నశించి పోకుండా రక్షించాలి– అనే భావం మీకు ఉంటే, అతనికి సంబంధం పొందిన ఒక వస్తువును తీసుకుని వచ్చి, దానితో నాకు సంబంధం కలిగించి, నన్ను రక్షించడానికి చూడండి"– అని దశకంలో గోదాదేవి పలుకుతున్నది.

అవతారికకు అనువాదం పూర్తి అయినది.

★★★★★

కణ్ణ నెన్నుమ్ కరుమ్ తెయ్‌వమ్ కాట్చిప్పఴుకి క్కిడప్పేనై
పుణ్ణిల్పుళి ప్పెయ్‌తాల్పోల పుఱనిన్ఱఴకు పేశాతే
పెణ్ణిన్ వరుత్త మఱియాత పెరుమానరైయిల్ పీతక
వణ్ణవాడై కొణ్డు ఎన్నై వాట్టమ్ తణియ వీశిరే. **1**

కణ్ణన్ ఎన్నుమ్ కరుమ్ తెయ్‌వమ్ = శ్రీకృష్ణుడనే నల్లని ఒక పరదేవతయొక్క, కాట్చి = దర్శనంలో, పఴుకి క్కిడప్పేనై = అభినివేశాన్ని పొందిన నన్నుగూర్చి, (ఓతల్లులారా! మీరు), పుఱమ్ నిన్ఱు = బయటివారుగా ఉంటూ, పుణ్ణిల్ పుళి పెయ్‌తాల్ పోల = పుండులో చింతపండు రసాన్ని పోసినట్లుగా, అఴకు పేశాతే = కర్తవ్యాన్ని గూర్చి చక్కగా మాట్లాడకుండా, పెణ్ణిన్ వరుత్తమ్ అఱియాత పెరుమాన్ అరైయిల్ = ఆడపిల్లను కన్నవారి బాధను తెలియని వాడైన శ్రీకృష్ణుని నడుములో అలంకరించిన, పీతక వణ్ణ ఆడై కొణ్డు = పీతాంబరాన్ని తీసికొని వచ్చి, వాట్టమ్ తణియ = నా విరహతాపం తీరేటట్లుగా, ఎన్నై వీశిరే = నాపై వీచండి.

వ్యా :- ముతల్పాట్టు. (కణ్ణ నెన్నుమ్ కరున్దెయ్‌వమ్) "కృష్ణన్" ఎన్ఱాల్ తన్నై ఉకప్పార్‌క్కు ఇష్టవినియోగార్హమాక్కివైక్కు మెన్ఱిఱే ప్రసిద్ధి; ఇప్పోతు అతు తవిర్‌న్దు, మనుష్యత్వే పరత్వమే సిద్ధిత్తువిట్టతు. కృష్ణనెన్ఱాల్ నామ్ నినైత్తిరున్దవై ఎల్లామ్ పోయ్, తాన్ పిఱరై క్కుమ్పిడుకొళ్ళ త్తొడఙ్గినాన్. నమ్మై ప్పెఱుకైక్కు త్తాన్ నమ్ వాశలిలే అవసరప్రతీక్షనాయ్ త్తువళుకై ఎల్లామ్ పోయ్, ముకమ్ తోగ్గ్రామే నిన్ఱు వయిఱు వళర్‌త్తు ప్పోవారోపాతియానాన్. కాల్ తట్టైయిలే పావాతపడి నిన్ఱు ముకత్తై మాఱవైత్తు హవిస్సై క్కొణ్డుపోమ్ దేవతైకళోపాతియానాన్. కృష్ణనెన్ఱాల్ ఉకప్పార్‌క్కు భవ్యనెన్ఱు శొల్లువతొరు శబ్దమాత్రమాయ్, మున్బుత్తై నిలైయే అర్థమాయ్ విట్టతు. స్వరూపమ్ మాఱాడినాల్ స్వభావముమ్ మాఱాడినాలాకాతో ! ఇన్నిఱమ్ ఎప్పోతు మొక్క ప్పడుకులై యడిక్కుమతు తవిరుకిఱతిల్లై; కృష్ణశబ్దార్థమ్ మెయ్యాయ్ విట్టతు. ఇవన్ భవ్యనెన్ను మతు వటయక్షప్రసిద్ధిపోలేయాయ్‌త్తు. ఉకప్పార్‌క్కెళియ నెన్నుమతు వికృతియాయ్, ప్రకృతివత్ భావిత్తేవిట్టాన్.

(కాట్చి ప్పఴుకి క్కిడప్పేనై) మున్బు కణ్డ కాట్చియై స్మరిత్తు అతు కైమ్ముతలాక జీవిత్తు క్కిడప్పోమెన్ఱాల్ అతువు మొణ్ణాతపడి అవ్వఴి పుల్లైఴున్దుపోయ్‌త్తు. (కిడప్పేనై) "కిడన్ద కిడైయిలే పాడోడి క్కిడన్దాళాకాతే" ఎన్ఱు అకళఙ్కనాట్టాఴ్వాన్ వార్తై ఎన్ఱరుళిచ్చెయ్‌వర్. ఇప్పోతు అవనై అణైక్కవల్ల ఇవళుక్కు త్తేట్టమ్, ఇడమ్ వలమ్ కొళ్ళుకైయాయ్‌త్తు. (యే తు) (రామా-అయో-41-20) చక్రవర్తి- పోక్కై అనుమతి

పణ్ణినాన్; శ్రీకౌసలైయార్ మఙ్గళాశాసనమ్ పణ్ణివిట్టార్; అవ్వళవన్ఱిక్కే, పత్తొన్బతామ్ భాషైయాయ్‌త్తు తోழన్మార్‌పడి. (రామస్య సుహృదః) తాయ్ తమప్పనుక్కు మఱైత్తువైయుమ్ వెళియిడుమ్బడి ఉట్పుక్కవర్‌కళితే తోழన్మారాకిఱార్. తఙ్గళై ప్పేణాతే అవనుక్కే నన్మై ఎణ్ణిప్పోన్దవర్‌కళ్ పడుకులై ప్పట్టార్‌కళెన్గిఱతు. (సర్వే తే) “ఒరు విభూతియాక సామ్యాపత్తి పెఱ్ఱిరుక్కుమాపోలే; (మూఢచేతసః) సుహృత్తుక్కళాకిల్ ఎழுన్దిరున్దు కాలైక్కట్టి మీళాతొழிవానెన్? ఎన్నిల్, అఱివు కలన్దాల్ శెయ్యుమత్తై నెఞ్జిల్ వెళిచ్చెఱిప్పిల్లాతపోతుమ్ శెయ్యప్పోకాతితే. అఱివు కెడుకైక్కు హేతువెన్? ఎన్నిల్; (శోకభారేణ చాక్రాన్తాః) మలై అముక్కినాప్పోలే శోకమ్ అముక్కానిఱ్క చ్చెయ్‌వతెన్? (శయనం న జహు స్తదా) పడుక్కైయై విట్టెழுన్దిరున్దార్‌కళాకిల్ మీట్టుక్కొడు పుకున్దవాశియన్ఱో. తాన్దామే పడుక్కైయిఱ్కిడన్దు పోన్దవర్‌కళన్ఱే.

(పుణ్ణిల్) పుణ్ణిన్ వివరత్తిలే పుళియై ప్రవేశిప్పిత్తాప్పోలే. (పుఱమ్ నిన్ఱు) వాశలుక్కు ప్పుఱమ్బు ఒన్ఱు శొల్లాతే కొళ్ళుఙ్గోళెన్గిఱాళల్లళ్, ఎన్నైయుమ్, అవనైయుమ్ శేర్‌క్కుమ్ కూఱ్ఱిలే నిన్ఱ వార్త్తై శొల్లుమతొழிయ మీట్కుమ్ కూఱ్ఱిలే నిన్ఱు వార్త్తై శొల్లాతే. ఎన్నై అవనోడే శేర్‌క్కైక్కిడాన వార్త్తై శొల్లుకైయన్ఱిక్కే, ఎనక్కు అవన్బక్కల్ ప్రావణ్యత్తై క్కులైక్కైక్కిడాన వార్త్తై శొల్లాతే. అழகు శొల్లాతే. ఇప్పోతు మీట్కప్పార్‌క్కిఱవర్‌కళ్ అవనుడైయ సౌన్దర్యత్తై చ్చొల్లుకిఱార్‌కళన్ఱే, “ఇప్పోతు. ఇవ్వాఱ్ఱామైయై పరిహరిత్తాల్ మేల్ వరుమ్ నన్మైకళై ప్పారాయ్” ఎన్ఱు అవఱ్ఱై చ్చొల్లానిల్లాతే. (పేశాతే) ఇతు శబ్దమాత్రమాయ్, అర్థప్పర్యన్ఱు ఎన్ఱిరుక్కిఱాళ్.

నీఙ్గళ్ ఇతిల్ పడుకిఱ నేర్‌త్తియై చ్చెయలిలే నేరప్పారుఙ్గోళ్. (పెణ్ణిన్ వరుత్త మిత్యాది) “ఉఙ్గళిరణ్డుతలైక్కు మొత్త ఉకప్పుక్కు నాఙ్గళ్ శిల యత్నమ్ పణ్ణుమ్బడి ఇరున్దతో?” ఎన్న; ఉకప్పు ఒత్తాలుమ్ ఆణుమ్ పెణ్ణు మెన్గిఱ వాశి యిల్లైయో ?; “ములై ఎழுన్దార్‌పడి మోవా ఎழுన్దార్‌క్కు త్తెరియాతితే” ఎన్ఱు భట్టర్ అరుళిచ్చెయ్‌తారాక ప్రసిద్ధమితే. సాన్దీపిని శిష్యనైయితే పిఱర్ మిడి యఱియా నెన్గిఱతు. (పెరుమాన్) “హీనో యదనయా ప్రభుః” (రామా.సుంద-15-53) ఎన్గిఱపడియే. అవనుక్కు నమ్మై యొழிయ చ్చెల్లువతానాలుమ్ నమక్కు అవనై యొழிయచ్చెల్లాతే, నమ్ సత్తై నోక్కవేణుమే; భోగత్తుక్కాకిలితే అవర్ వేణ్డువతు, సత్తై నోక్కుకైక్కు అఙ్గుత్తై సమ్బన్ధముళ్ళతొన్ఱు అమైయుమే, అత్తై క్కొణ్డువన్దు ఎన్నై ఆశ్వసిప్పియుఙ్గోళ్; అవన్దాన్ ఇత్తనైపోతు పశుక్కళైయుమ్ విట్టుక్కొణ్డు పోకానిఱ్కుమే, పిఱరై నలికైక్కాక త్తాన్ కాట్టుక్కు ప్పోకైక్కు ఉడైత్తోలుడుత్తితే పోవతు; “కఱైయినార్ తువరుడుక్కై” (తిరువాయ్-4-8-4) ఎన్గిఱపడియే తిరుప్పీతామ్బరత్తై ఇట్టువైత్తుప్పోమే.

(అఱైయిల్ పీతకవణ్ణవాడై కొణ్డు) "మేలిట్ట ఉత్తరీయమానాలాకాతో" ఎన్ఱు నఞ్జీయర్ కేట్క; "స్వేదగన్ధలుబ్ధైపోలేకాణ్" ఎన్ఱరుళిచ్చెయ్‌తారామ్. (ఎన్నై యిత్యాది) ఎన్నైయుమ్, అవనైయుమ్ శేర్‌త్తు భోగత్తిలే నిఱుత్తుఙ్గోళెన్ఱాల్, అతు ఇప్పోతు ఉఙ్గళాల్ శెయ్యప్పోకాతితే. ఆనాలుమ్, వాట్టత్తై అకఱ్ఱరిప్పడుత్తలామే, అత్తై చ్చెయ్య ప్పారుఙ్గోళ్. అవనుడైయ తిరుప్పీతామ్బరత్తై క్కొడువన్ద ఎన్మేలే పోకట్టు ఎన్ సత్తైయై నోక్క ప్పారుఙ్గోళ్.

ముతఱ్పాట్టిల్ :- (కణ్ణ నిత్యాది) కణ్ణ నెన్నుమ్ కరుమ్ తెయ్‌వత్తుక్కు ప్రకారభేదేన తాత్పర్యఙ్గళరుళిచ్చెయ్‌కిఱార్ (కృష్ణనెన్ఱాలిత్యాది వాక్యఙ్గళాలే) (నామ్ నినైత్తిరున్దవై) తన్నై అవన్ కుమ్బిడుకై. "తెయ్‌వమ్" ఎన్ఱత్తై ప్పఱ్ఱ అరుళిచ్చెయ్‌కిఱార్ (నమ్మై ప్పెఱుకైక్కిత్యాది). తెయ్‌వమ్-పరత్వమాతల్; దేవతైకళినుడైయ స్వభావమాతల్. మున్దినతు (కృష్ణనెన్ఱాల్ ఇత్యాది తొడఙ్గినానెన్నుమళవుమ్). పిన్దినతు (నమ్మై ఎన్ఱు తొడఙ్గి ఆనావెన్నుమళవుమ్) మున్దిన వివరణమ్ (కృష్ణనెన్ఱాల్ ఇత్యాది). "ఎన్నుమ్" ఎన్గిఱతు- ప్రసిద్ధియాతల్, శబ్దమాత్రమాతల్. (మున్బుత్తై నిలై) పరత్వమ్. కరుమైయైప్పఱ్ఱ అరుళిచ్చెయ్‌కిఱార్ (స్వరూపమ్ మాఱాడినాలిత్యాది). స్వరూపమ్-ఆశ్రితపారతన్త్ర్యమ్. వివరణమ్ (ఇన్నిఱ మిత్యాది).ఇత్తాల్ ఫలితమ్ (కృష్ణశబ్దార్థ మిత్యాది). (కృష్ణన్ ఎన్ఱాల్ ఉకప్పార్‌క్కు) ఎన్ఱ వాక్యవివరణమ్ (ఇవన్ భవ్యనిత్యాది వాక్యద్వయముమ్.) (వికృతియాయ్) వికారమాయ్- వేఱా యెన్ఱపడి. (ప్రకృతివత్) స్వభావమ్- పరత్వ మెన్ఱపడి. (పాడోడి) ఎన్ఱతు- ఒరు పార్శ్వత్తిలే పెఱామల్ కిడక్కై. ఫలితమ్ (ఇప్పోతిత్యాది)ఇప్పడి పాడోడి క్కిడన్ద పేరుణ్డో ? ఎన్న; పెరుమాళుడైయ తోఴనార్ కిడన్దారెన్గిఱార్ (యేత్విత్యాది). తుశబ్దార్థమ్. (చక్రవర్తి యిత్యాది). లోకత్తిలే ఉళ్ళతు పతినెట్టుభాషైయాకైయాలే ఎల్లారైయుమ్ పఱ్ఱ ఇవర్‌కళుడైయ వ్యావృత్తి తోఱ్ఱుకైక్కాక (పత్తొన్బతామ్ భాషై యెన్గిఱతు) కీఴ్- తాయ్‌తమప్పనిల్ సుహృత్తుక్కు రూఢియాయరుళిచ్చెయ్‌తు, అవయవాన్తరవివక్షయా తాత్పర్యాన్తరమ్ (తఙ్గళై యిత్యాది). (సామ్యాపత్తి) రామవిశ్లేషత్తిల్ ఎల్లార్‌క్కుమ్ దుఃఖ మొత్తిరుక్కై. పడుక్కైయిల్ కిడన్దవర్‌కళెల్లామ్ ఎఴున్దిరుక్కవిల్లైయో ? లోకత్తిల్ ఎన్న, (తాన్దామే యిత్యాది). అతావతు- శోకభారత్తాలే కిడన్దవర్‌కళాకైయాలే స్వవశ మల్ల ఎన్ఱపడి. "అఴకు"- నన్మై. (ఉకప్పు ఒత్తాలుమ్) అవన్ ఎన్ దశై యఱియానెన్ఱపడి.

ఆనాల్ సర్వజ్ఞనన్ఱో! అఱియానో ! ఎన్ఱు వ్యాఖ్యాతా ఈడుపట్టు అరుళిచ్చెయ్‌కిఱార్ (సాన్దీపినిత్యాది). సాన్దీపిని యిడత్తిలే ఎల్లామ్ కఱ్ఱు క్కేట్టు సర్వజ్ఞనాయిరుక్క చ్చెయ్‌తేయుమ్ వెఱుప్పాలే అఱియానెన్గిఱాళ్. ఇవళై ప్పిరిన్దు అవన్ పెరుమానా యిరుక్కిఱతు ఎప్పడి యిరుక్కిఱతు ? ఎన్న; పెరుమాళ్ పిరాట్టియై ప్పిరిన్దు ప్రభువాయిరున్దాఱ్పోలే- ఎన్గిఱార్ (హీనో యదనయా ఇత్యాది) మేలుక్కవతారికై యరుళిచ్చెయ్‌కిఱార్ (అవనుక్కు

నమ్మై యిత్యాది). పీతకవాడై శాత్తికొణ్డన్తో ఇరుప్పతు; అత్తై క్కొణ్డు వరప్పోమో ? ఎన్న; అరుళిచ్చెయ్‌కిఱార్ (అవన్దానిత్తనై యిత్యాది) (పిఱరై నలికైక్కాక)- పెణ్గళై నలికైక్కాక.

మొదటి పాశురమ్ –

అవతారిక– "స్వామి తన నడుములో అలంకరించుకున్న పీతాంబరాన్ని తీసుకుని వచ్చి, నా శ్రమ తీరేటట్లుగా వీచండి" –అని ఇందులో అంటున్నది.

వ్యాఖ్యానమ్– (కణ్ణన్ ఎన్నుమ్ కరుందెయ్ వమ్) శ్రీకృష్ణుడు అనే పేరును పొందిన కఠినుడైన దైవం –అని అర్థం. కృష్ణుడు అంటే, ఇంతకు ముందు తనను ఆశపడినవారికి తనను విధేయుడుగా చేసుకుని వర్తించేవాడు –అనే కదా లోకంలో ప్రసిద్ధి ఉన్నది. కాని, ఇప్పుడు అది మారిపోయి, మానవుడై అవతరించిన దశలో కూడా అతడు ఎవరికి అందని పరదైవం అనేటట్లుగా అయినది. శ్రీకృష్ణుడు అంటే, ప్రేమతో తన దివ్యపత్నికి నమస్కరిస్తాడు– అనే భావించాము. ఇప్పుడు ఆ ప్రణయిత్వం అంతా పోయి, తాను వారిని నమస్కరించేటట్లుగా చేయడానికి ఆరంభించాడు. కృష్ణుడు అంటే, తన పత్ని కటాక్షాన్ని పొందడం కోసం వారి వాకిలిలో సమయం కోసం వేచి ఉంటాడు –అని భావించాము. ఇప్పుడు ఆ స్థితి పోయి, వారు శ్రీకృష్ణుని చూడలేక నిలచి ఉండేటట్లు, తమ కడుపు నిండించుకొనే అన్యదైవాలవలె అయ్యాడు. ఈ భూమిలో కాలు పెట్టడానికి కూడా జంకి, అసహ్యించుకొని, భూమికి పైన నిలచి, తమ ముఖాన్ని చూపకుండా, తమకు తగిన హవిర్భాగాలను తీసుకుని పోయే ఇంద్రాది దేవతల వలె అయ్యాడు. కృష్ణుడు అంటే, అతనిని ఆశపడినవారికి వశమై ఉండేవాడు– అని లోకంలో కీర్తి ఏర్పడి ఉన్నదే తప్ప, అవతరించడానికి అతనికి ముందు ఉండే పరత్వమే వాస్తవమైపోయింది.

(కరుందెయ్ వమ్) కృష్ణుడు అనే పదం చేత చూపబడే ఆశ్రితపారతంత్ర్యం అనే స్వరూపం (అంటే, విలక్షణమైన స్వభావం) మారినట్లుగానే, నల్లదనం అనే స్వరూపం (సమానమైన స్వభావం) కూడా మారిపోయి ఉండకూడదా? ఈ నల్లని వర్ణం ఎప్పటివలె అతనిని నన్ను పడరాని పాట్లను పెట్టడం మానలేదు. శ్రీకృష్ణుడు నల్లనివాడు– అనే పేరు వాస్తవమైపోయింది. బయట వలె, లోపల కూడా నల్లనివాడుగానే ఉన్నాడు. ఇతడు భక్తులకు వశమై ఉండేవాడు– అనే ప్రసిద్ధి, మూఢనమ్మకం కలిగినవారు" మర్రి చెట్టులో పిశాచం ఉన్నది" అని చెప్పే ప్రసిద్ధి వలె, అసత్యమైపోయింది. కేవలం బాహ్యవేషమై, దానిని ఈనాటి వరకు "తన సహజమైన స్వభావం" అని అందరూ భావించేటట్లుగా నటించాడు, ఈ శ్రీకృష్ణుడు.

(కాట్చి పఴగి క్కిడప్పేనై) "అతనితో పూర్వం అలవాటు పడిన దృశ్యాలను భావించి, వాటితో ప్రాణాలను ధరిస్తాం "అని చూస్తే, అది నా విరహవేదనను అధికం చేసి నన్ను పడుకలో పరుండనీయకుండా చేస్తున్నందువల్ల, ఆ దారి కూడా ఉపయోగం లేనిది అయిపోయింది.

(కిడప్పేనై) పరుండేటప్పుడు, ఇంకొక వైపు దొర్లడానికి వీలు కాని విధంగా పడుకొని ఉండే నన్ను– అనే అర్థం తోచేటట్లుగా "పడుకున్న సన్నివేశంలో ఒకవైపే పడుకొని ఉండే సన్నివేశంలో పడుకొని ఉన్నది కదా" అని అకలంక నాట్టాఴ్వాన్ అర్థం చెప్పడం ఇక్కడ అనుసంధించుకోవాలి. "ఇప్పుడు భగవంతుని ఆలింగనం చేసి కోవడం కూడా ముఖ్యం కాదు. కుడి ఎడమలుగా తిరిగి పడుకోవడమే ఆవశ్యకం" అనే స్థితి ఏర్పడింది.

"యే తు రామస్య సుహృద స్సర్వే తే మూఢచేతసః,
శోకభారేణ చాక్రాంతాః శయనం న జహు స్తదా"

(శ్రీరామాయణం– అయోధ్యాకాండ –41 –20)

(శ్రీరాముని స్నేహితులు అందరూ శోకభారంచేత ఆక్రమింపబడినవారై జ్ఞాన సంకోచాన్ని పొందినవారై, పడుకను విడచి బయటకు రాలేదు) అనే శ్లోకంలో శ్రీరాముడు అరణ్యాలకు పోవడానికి బయలుదేరినప్పుడు అతని స్నేహితులను స్థితి ఈ విధంగానే ఉన్నట్లు చెప్పబడింది కదా.

ఇప్పుడు ఈ శ్లోకం వ్యాఖ్యానింపబడుతున్నది.

(యే తు) తండ్రి దశరథ చక్రవర్తి శ్రీరాముడు అరణ్యాలకు వెళ్లడానికి అనుమతించాడు. తల్లి కౌసల్య అరణ్యాలకు వెళ్లే శ్రీరామునకు మంగళాశాసనం చేసి పంపించింది. ఈ రాజ్యంలో 18 భాషలు ఉండగా, కొందరు 19వ భాషలో పలికినట్లుగానే, తల్లిదండ్రులు వలె, కాకుండా స్నేహితులు చేసినది ప్రత్యేక మార్గమై ఉన్నది.

(రామస్య సుహృదః) శ్రీరాముని స్నేహితులు– అని అర్థం. తల్లికి, తండ్రికి దాచినవాటిని కూడా వ్యక్తం చేసేటట్టుగా అంతరంగులై ఉంటారు కదా, స్నేహితులు. అందుచేత, వారు ఈ విధమైన పాట్లను పడుతున్నారు –అని భావం. "సుహృదః" అనే పదానికి "మంచి మనసును కలిగినవారు" అనే వ్యుత్పత్తిని బట్టి అర్థాన్ని గ్రహించేటప్పుడు, తమ మంచిని గమనించకుండా శ్రీరామునికే మంచిని భావించి, ప్రవర్తించేవారు కనుక, వారు ఈ పాట్లలను పడ్డారు– అని భావం.

(సర్వే తే) వారు అందరూ –అని అర్థం. నిత్య విభూతిలో ఉండే నిత్యులు, ముక్తులు అందరూ పరమాత్మ విషయంలో అభినివేశం పొందడంలో ఒకే విధంగా ఉండేటట్లే, శ్రీరాముని స్నేహితులు ఒక్కరు కూడా విడచి పోకుండా, మోహాన్ని పొందడంలో సమానంగా ఉన్నారు.

(మూఢచేతసః) మోహాన్ని పొందిన మనసు కలిగినవారు– అని అర్థం. వీరు శ్రీరాముని స్నేహితులు అయితే, లేచి అతని కాలిలో పడి, అరణ్యాలకు పోకుండా అడ్డుపడి తీసుకొని రాకూడదా?అని అంటే, తెలివితో ఉండి ఉన్నట్లయితే ఆ పనిని చేసి ఉంటారు. "శ్రీరాముడు అరణ్యాలకు పోతున్నాడు " అని వినగానే, తెలివి కోల్పోయి మోహాన్ని పొందినందు వల్ల, దానిని వారు చేయలేదు– అని భావం. ఈ విధంగా జ్ఞానం నశించి పోవడానికి కారణం ఏమి? అని అంటే,

(శోకభారేణ చాక్రాంతాః) శోకం అనే భారం చేత ఆక్రమింపబడినవారు –అని అర్థం. పర్వతం అణచినట్లుగా, దుఃఖభారం అణచినప్పుడు జ్ఞానం సంకోచం పొందకుండా ఏమి చేయడం?

(శయనం న జహు స్తదా) అప్పుడు పడుకను విడిచిపెట్టి వారు ఎవరూ లేవలేదు. పడుకను విడచిపెట్టి లేవగలిగినవారైతే, వీరి మాటను శ్రీరాముడు అతిక్రమించడు, కనుక, వీరు శ్రీరాముని తిరిగి తీసుకుని వచ్చినట్లుగా అవుతుంది. అయితే, వీరిలో ఒక్కరు కూడా పడుకను విడిచిపెట్టి లేవలేకపోయారు కదా

(పుణ్ణిల్ పుళి ప్పెయ్ దాఱ్పోల) పుండు రంధ్రంలో చింతపండు రసాన్ని పోసినట్లుగానే, కఠినమైన బాధ కలిగేటట్లుగా –అని భావం.

(ప్పుఱ నిన్ఱు అழగు పేశాదే) ఇక్కడ "పుఱమ్" అనే పదం "వాకిలికి బయట" అనే అర్థాన్ని ఇవ్వదు. అందుచేత "నా వాకిలికి బయట నిలచి, ఏ మాటను చెప్పకండి "అని ఈ ప్రయోగానికి అర్థం కాదు. ఈ గోదాదేవిని, శ్రీకృష్ణుని కలుపడం "అకమ్". ఆమెను శ్రీకృష్ణుని దగ్గర నుండి విశ్లేషింపజేయడం "పుఱమ్". "నన్ను అతనితో చేర్చడానికి ఒక మాట చెప్పాలి తప్ప, నాకు అతనిలో ఉండే

ప్రేమను పోగొట్టి, అతని దగ్గర నుండి నన్ను విడదీయడానికి తగిన మాటను చెప్పకూడదు" అని భావం.

(అ**ழ**గు పేశాదే) ఇక్కడ "అ**ழ**గు" అనే పదానికి అతని సౌందర్యం అని అర్థం కాదు ఈమెకు వారు భావించే హితమే. ఈమెను అతని దగ్గర నుండి విడదీయడానికి చూచేవారు అతని సౌందర్యాన్ని గూర్చి చెప్పరు కదా. " ఇప్పుడు నీవు అతని విషయంలో కలిగి ఉండే అభినివేశాన్ని విడచిపెడితే, ఆ తరువాత ఏర్పడే హితాలను చూడు—అని నాకు హితాలనుగూర్చి చెప్పకండి " అని భావం.

(పేశాదే) మీరు ఏమి చెప్పినప్పటికీ, అది ఊరికే చెప్పే మాటగా నా చెవిలో పడుతుంది తప్ప, దాని అర్థం నా మనసులో పడదు "అని భావం.

ఈ విధంగా మీరు బయట నిలచి, హితాన్ని పలుకడంలో పడే శ్రమను మీరు నా బాధ తీరేటట్టుగా పరిహారం చేయడంలో ఉపయోగించడం మంచిది "అని అంటున్నది, పాశురంలోని మిగిలిన భాగం ద్వారా.

(పెణ్ణిన్ వరుత్తమ్ అఱియాద పెరుమాన్) "మీరు ఇద్దరూ ఒకరినొకరు కోరుతున్నారు. దానికి మేము చేయవలసిన కొన్ని ప్రయత్నాలు ఏమైనా ఉన్నాయా?" అని తల్లులు మొదలైనవారు అడుగగా, "కోరిక ఇద్దరికీ సమానంగా ఉన్నా, అతడు మగవాడు, నేను ఆడుదానను —అనే భేదం ఉన్నదే! అతడు ఆడుదాని బాధను తెలియని గొప్పవాడై కదా ఉన్నాడు!" అని బదులు పలుకుతున్నది. "స్తనోద్భేదం ఏర్పడిన ఆడుదాని దుఃఖం గడ్డాలు, మీసాలు మొలచిన మగవారికి తెలియదు కదా" అని భట్టర్ అనుగ్రహించడం ప్రసిద్ధం కదా. సాందీపుడు అనే ఆచార్యుని దగ్గర శ్రీకృష్ణుడు విద్యలను అన్నిటినీ నేర్చాడు. "ఆశ్రయించినవారి విషయంలో జాలి చూపించాలి" అనేదానిని తప్పకుండా

అతడు నేర్చి ఉంటాడు. ఈమె, అతడు కొంచెం ఆలస్యం చేయడాన్ని సహించలేక, తన ప్రాప్య త్వరచేత అతనిని "ఆడుదాని దుఃఖం తెలియని గొప్పవాడు" అని అంటున్నది– అని గ్రహించాలి.

(పెరుమాన్)

"దుష్కరం కృతవాన్ రామో హీనో యదనయా ప్రభుః,
ధారయత్యాత్మనో దేహం న శోకేనావసీదతి"

(శ్రీరామాయణం– సుందరకాండ– 15 –53)

(ఈ సీతాదేవిని విశ్లేషించి జీవించే గొప్పవాడైన శ్రీరాముడు తన దేహాన్ని ధరించి ఉన్నాడు –అనే కారణం చేత, దుఃఖంతో వాడి నశించలేదు– అనే దానివల్ల, శ్రీరాముడు అరుదైన కార్యాన్ని చేసినవాడయ్యాడు) అని శ్రీరాముడు సీతాదేవిని విశ్లేషించినప్పుడు ప్రభువై ఉన్నాడు –అని హనుమంతుడు చెప్పినట్లుగానే, ఈమె, తనను విశ్లేషించినప్పుడు శ్రీకృష్ణుడు గొప్పవాడై ఉన్నాడు –అని అంటున్నది.

(పెరుమాన్ అరైయిల్ పీతగవణ్ణ ఆడై కొణ్డు ఎన్నై వాట్టమ్ తణియ వీశిరే) అతడు "పెరుమాన్" –గొప్పవాడు –అయినందువల్ల మనలను విశ్లేషించినా, అతడు కాలాన్ని గడప గలడు. మనకు, అతడు లేకుండా, ప్రాణాలను ధరించడం సాధ్యం కాదు. మన సత్తయే అతని అధీనం కదా. అతడు రాకపోయినా, మన సత్తను రక్షించుకొనే ఒక దారి ఉన్నది. అది ఏమంటే, అనుభవానికి మాత్రమే ప్రభువైన అతడు కావాలి. మన సత్తను రక్షించుకోవడానికి అతనితో సంబంధం కలిగిన ఒక వస్తువే చాలు. దానిని తీసుకుని వచ్చి, నాపై వేసినట్లయితే, నా శ్రమ తీరుతుంది, నేను ప్రాణాలతో ధరించి ఉంటాను –అని అంటున్నది. " అటువంటి వస్తువు ఏది? దానిని మేము తీసుకొని రావడం సాధ్యమేనా? "అనే ప్రశ్న రాగా, "అరైయిల్ పీతగవణ్ణ ఆడై" అనే బదులు పలుకుతున్నది. అతడు పశువులను మేపే

సమయం కదా, ఇది. ఆ విధంగా అతడు వెళ్లేటప్పుడు, " కట్టైయినార్ తువరుడుక్కై కడైయావిన్ కழிకోల్కై క్కట్టైయినార్" (నేరేడు మొదలైన వనఫలాల చారలను కలిగిన గొప్ప చాయగల వస్త్రాన్ని, పాలు తీసే వెదురుపాత్రను చేతిలో ధరించినవాడు, తన శరీరాన్ని ఉపేక్షించినవాడు) (తిరువాయ్ మొழி– 4– 8 –4) (అనే విధంగా "కన్యలను తన వైపు ఆకర్షించుకుని, బాధ పెట్టడం కోసంగా పీతాంబరాన్ని రేపల్లెలో పెట్టి, తోలును కల దుస్తులను ధరించి, వెళతాడు కదా. ఆ పీతాంబరాన్ని తీసుకుని వచ్చి, నా శ్రమ తీరేటట్లువీచండి" అని అంటున్నది.

(అరైయిల్ పీతగవణ్ణ ఆడై కొణ్డు) "శ్రీకృష్ణుని పైన అలంకరించిన పీదాంబరాన్ని తీసుకుని వచ్చి వీచమని చెప్పకుండా, నడుము పైన అలంకరించిన పీతాంబరాన్ని తీసుకొని వచ్చి వీచమని చెప్పడంలో ఏమి అభిప్రాయం?" అని నంజీయర్ భట్టర్ ను ప్రశ్నించగా, "ఉత్తమ నాయిక తన నాయకుని స్వేదపరిమళాన్ని ఆశపడుతుంది. ఈమె ఉత్తమ నాయిక కనుక, శ్రీకృష్ణుని స్వేద పరిమళాన్ని కోరి, నడుముపై అలంకరించిన పీతాంబరాన్ని తీసుకుని వచ్చి వీచమని చెబుతున్నది" అని అన్నారట, భట్టర్.

(ఎన్నై వాట్టమ్ తణియ వీశీరే) "నన్ను అతనిని చేర్చి ఒకరినొకరు అనుభవించేటట్లుగా చేయండి" అని చెబితే, మీకు అది సాధ్యం కాదు. అయినా, నా శ్రమను తీర్చడానికి ఒక దారి ఉన్నది కదా. దానిని చేయడానికి ప్రయత్నం చేయండి. అది ఏమంటే, అతని నడుములోని పీతాంబరాన్ని తీసుకొని వచ్చి, దాని సంబంధాన్ని నాకు కలిగించి, నన్ను ప్రాణాలను ధరించేటట్లుగా చేయండి" అని అంటున్నది.

★★★★★

పాలాలిలైయిల్ తుయిల్ కొణ్డ పరమన్ వలైప్పట్టిరున్దేనై
వేలాల్ తున్నమ్ పెయ్‌తాఱ్పోల్ వేణ్డిఱ్ఱెల్లామ్ పేశాతే
కోలాల్ నిరైమేయ్‌త్తాయనాయ్ క్కుడన్దైక్కిడన్ద కుడమాడి
నీలార్ తణ్ణన్దుఴాయ్ కొణ్డెన్ నెఱిమెన్ కుఴల్‌మేల్ శూట్టీరే. **2**

పాల్ ఆలిలైయిల్ = పాలు కారే వయస్సును కల మఱ్ఱి ఆకుపై (చిగురుపై), తుయిల్ కొణ్డ = తూగే, పరమన్ = భగవానుని యొక్క, వలై = వలలో, పట్టిరున్దేనై = చిక్కుకొని ఉండే నన్నుగూర్చి, వేలాల్ తున్నమ్ పెయ్‌తాల్ పోల్ = వేలాయుధాన్ని ప్రయోగించి తొలిచినట్లుగా (క్రూరంగా), వేణ్ఱు ఎల్లామ్ పేశాతే = మీకు తోచిన దానిని అంతటినీ చెప్పడం మానివేసి, ఆయన్ ఆయ్ = గొల్లపిల్లవాడై, కోలాల్ = (గొల్లజాతికి ఉచితమైన) ముల్లుకర్రను తీసికొని, నిరై మేయ్‌త్తు = పశువుల సమూహాలను మేపేవాడై, కుడన్దై కిడన్ద = తిరుకుడన్దైలో నిద్రించేవాడై, కుడమ్ ఆడి = కుంభనృత్యాన్ని చేసిన శ్రీకృష్ణుని యొక్క, నీల్ ఆర్ తణ్ అమ్ తుఴాయ్ కొణ్డు = పచ్చదనాన్ని కల్గిన చల్లని అందమైన తులసీమాలను తీసికొనివచ్చి, నెఱిమెన్ = నిబిడంగాను, మృదువుగాను ఉండే, ఎన్ కుఴల్ మేల్ = నా కేశాలలో, శూట్టీరే =చుట్టండి.

వ్యా :- ఇరణ్డామ్బాట్టు. (పాలాలిత్యాది) “కథం స్వయం శిశు శ్శేతే లోకే నాశ ముపాగతే, శాఖాయాం వటవృక్షస్య పల్లవే” (భార-ఆర-188-94) ఎన్గిఱపడియే- పాల్ పాయుమ్ పరువత్తైయుడైత్తాన ఇళన్దళిరిలే; “ఇళన్దళిరిల్ కణ్వళర్న్ద” (పెరి.తిరు-2-10-1) ఎన్నక్కడవతిఱే. (తుయిల్ కొణ్డ) యశోదైప్పిరాట్టియుడైయ తొట్టిలిలే రక్షకముణ్డాన విడత్తిల్ కణ్వళర్న్దరుళుమాపోలే కణ్వళర్న్దరుళినాయ్‌త్తు, సప్రమాదమాన స్థలత్తిలే- ఆలిలైయిలే.(పరమన్) అఘటితఘటనాసామర్థ్యత్తిల్ వన్దాల్ యశోదా స్తనన్ధయము మొప్పన్ను వటదళశాయిక్కు. (వలైప్పట్టిరున్దేనై) పెరియాఴ్వార్ మకళిఱే. పరివరిల్లాత విడత్తిలే శాయ్‌న్దానెన్ను అతిలే నెఞ్జై వైత్తిరుక్కైయాలే కాల్ వాఙ్గిప్పోకమాట్టాతే శిఱై ప్పట్టిరున్దేనై.

(వేలాలిత్యాది) స్వప్రయోజనపరరాయిరుప్పార్క్కు చ్చొల్లుమాపోలే శిలవఱ్ఱై చ్చొల్లాతే. వేలాల్ తున్నమ్ పెయ్‌తాఱ్పోలెన్నుతల్; వేల్ ఉళ్ళే కిడక్క త్తున్నమ్‌పెయ్ తాఱ్పోల్ ఎన్నుతల్. పుణ్ణిలే పుళియై ప్రవేశిప్పిత్తాల్ ఎరియు మిత్తనైయిఱే; ఇతాకిఱతు పుణ్ణై ప్పెరుప్పిక్కుమిత్తనైయిఱే. ఎనక్కోడుకిఱ దశైయఱియాతే; ఉజ్జళుక్కు ప్రతిపన్నఙ్గళై చ్చొల్లాతే.

(కోలాలిత్యాది) “అవనుక్కు ఎన్ వరుకిఱతో” ఎన్ను అఙ్జేన ఎనక్కు అవనుక్కు రక్షైయుళ్ళ వళవుమ్ శొల్లి ప్పరిహరిక్కవేణ్డావో ? అవన్దానే రక్షకనాన శెయలై చ్చొల్లియన్రో

ఎన్రై ప్పరిహరిప్పతు ! క్షత్రియనాయ్ ప్పిఱన్దు కైయిలే విల్లై ప్పిడిత్తు ఋషికళై నోక్కుమవనై ప్పోలల్ల. (కుడన్దై క్కిడన్ద కుడమాడి) "శీరార్కుడ మిరణ్డేన్ది చ్చెழுన్దెరువే యారారెన చ్చొల్లి యాడుమ్" (శిఱియతిరుమడల్) ఎన్గిఱపడియే- అవన్ తన్ వడివழகై ఎల్లారుమ్ అనుభవిక్కలామ్పడి సర్వస్వదానమ్ పణ్ణి క్కుడమాడిన ఆయాసమ్ తీర త్తిరుక్కుడన్దైయిలే వన్దు శాయ్న్దానాయ్త్తు.

(నీలార్ తణ్ణన్దుழாయ్ కొణ్డు) పశుమై మిక్కిరున్దుళ్ళ తిరుత్తుழாయై క్కొణ్డు. ఇతుక్కు ప్పశుమైయావతు- అనన్యప్రయోజనరిడుమతాకై. అతావతు- పెరియాழ்వారిడు మతు. వాయాలే మఙ్గళాశాసనమ్పణ్ణి క్కైయాలే యిడుకైయిఱే. "మిక్క శీర్ త్తొణ్డరిట్ట పూన్దుళా" (పెరి.తిరు-11-1-9) ఎఱే. తొణ్డర్; శీర్ త్తొణ్డర్; మిక్క శీర్ త్తొణ్డర్. తొణ్డరాకిఱార్- కూழாట్పట్టవర్కళ్; శీర్ త్తొణ్డరాకిఱార్- ఉపాసకర్; మిక్కశీర్ త్తొణ్డరావార్- పెరియాழ்వార్పోల్వార్. ప్రయోజనాన్తరపరరిడువతు- "దేహి మే దదామి తే" (యజు-5-3) ఎన్గిఱ భావదోషత్తాలే పాఱి యెழுన్దు వెన్దు కిడక్కుమ్. (నెఱిమెన్ కుழల్ మేల్) నెఱిత్తు మృదువాన కుழలెన్నుతల్. అన్ఱిక్కే, పేణా క్కుழలెన్నుతల్.

అరు :- ఇరణ్డామ్పాట్టు. (పాలాలిత్యాది) "పాలాలిలై"- బాలమాన ఆలిలై- ఎన్ఱపడి. యశోదాస్తనన్ధయత్తుక్కు అఘటితఘటనాసామర్థ్యమ్- పిఱన్ద వుడనే పోకైయుమ్, పూతనాదినిరసనముమ్. ఎడుత్త పదత్తుక్కు అవతారికై అరుళిచ్చెయ్కిఱార్ (స్వప్రయోజన పరరిత్యాది) స్వప్రయోజనపరర్ "ఉఙ్గళు క్కొన్ఱుమ్ ఫలియాతు" ఎన్ఱాల్ తిరుమ్పువర్కళ్, ఇవళ్ పరప్రయోజనపరైయాకైయాలే ఎతు శొన్నాలుమ్ తిరుమ్పాళ్- ఎన్ఱపడి. (వేలాల్) "ఆల్" ఎన్ఱు మేలుమ్ ఇడముమాయ్, వేలిన్మేలే పురైన్దాప్పోలే ఎన్ఱు ఇరణ్డామర్థమ్. బాధకత్వమ్ కీழ்ేయుమ్ శొల్లిర్ఱే. ఇఙ్గు వాశి యేతు? ఎన్న అరుళిచ్చెయ్కిఱార్ (పుణ్ణిలే యిత్యాది). (ఎనక్కోడుకిఱ దశై యఱియాతే) ఎన్ఱతు- అవనుక్కు ప్పరివరిల్లై ఎన్ఱు ఎనక్కోడుకిఱ దశైయై యఱియాతే- ఎన్ఱపడి.

(రక్షై యుళ్ళ వళవుమ్) ఎన్ఱతు- పశుక్కళై రక్షిక్కైయాలే అవన్ఱనక్కుమ్ అవన్దానే రక్షక నెన్ఱిరుక్కిఱాళెన్ఱపడి. (అవనుక్కెన్ వరుకిఱతో) ఎన్ఱ వాక్యమ్ "పాలాలిలై" ఇత్యాదిక్కు త్తాత్పర్యమాయ్, "కోలాల్ నిరై" ఇత్యాదియిలే నోక్కాక త్తాత్పర్యాన్తరమ్ (అవన్దానే రక్షకనాన ఇత్యాది). పెరియాழ்వా రిడుమడు అనన్యప్రయోజనమెన్ను మతుక్కు జ్ఞాపక మేతు ? ఎన్న అరుళిచ్చెయ్కిఱార్ (వాయాలే యిత్యాది). నెఱిత్తల్- శెఱిన్దిరుత్తల్, కూచ్చుక్కూచ్చాక నిఱ్ఱల్. ఇరణ్డా మర్థత్తుక్కు "మెన్కుழల్" ఎన్ఱు- అల్పమాన కుழలెన్ఱాయ్, అత్తాలే- (పేణాక్కుழల్) ఎన్ఱు ఫలిక్కిఱతు.

రెండవ పాశురమ్ –

అవతారిక– “స్వామి ధరించిన తులసీమాలను తీసుకుని వచ్చి నా కేశాలలో అలంకరించండి” –అని అంటున్నది.

వ్యాఖ్యానమ్– **(పాల్ ఆలిలైయిల్ తుయిల్ కొణ్డ)**

“కథం న్వయం శిశుః శేతే లోకే నాశ ముపాగతే,
శాఖాయాం వటవృక్షస్య పల్లవే తు శుచిస్మితః”

(మహాభారతం– ఆరణ్య పర్వం –188 –94)

(లోకం అంతా నాశాన్ని పొందిన తరువాత కూడా, వటవృక్షం కొమ్మలో ఉండే చిగురుటాకులో, లేత వయస్సులో ఉండే, చిరునవ్వును నవ్వే శిశువు ఏ విధంగా శయనించి ఉన్నాడు?) అనే విధంగా పాలు కారే పరువాన్ని కలిగిన మఱ్ఱి చిగురుటాకులో కదా, నిద్రించాడు. “ ఆలిన్ మేలోర్ ఇళంతళరిల్ కణ్ వళర్ న్ద ఈశన్” (పెరియ తిరుమొழி– 2 –10 –1) (మఱ్ఱిచిగురుటాకులో నిద్రించిన ఈశ్వరుడు) అని కదా తిరుమంగై ఆళ్వార్లుకూడా అన్నారు.

(తుయిల్ కొణ్డ) యశోదా దేవి రక్షణతో తొట్టిలో పరుండ పెట్టినప్పుడు నిద్రించినట్లుగానే, నిరాధారంగా ఉన్నందువల్ల చూచేవారికి ఏమి ఆపద వస్తుందో? అని భయపడేటట్లుగా ఉండే ఈ మఱ్ఱి ఆకులో భయం లేకుండా నిద్రిస్తున్నాడు –అని అంటున్నది.

(పరమన్) సంభవించనివాటిని సంభవించేటట్లుగా చేసే అఘటిత ఘటనా సామర్థ్యంతో సాటి లేనివాడు, యశోద యొక్క బిడ్డ అయిన శ్రీకృష్ణుడు, ఒకానొకతెకు బిడ్డగా పుట్టిన వెంటనే, ఇంకొక చోటికి, ఇంకొకతెకు పుత్రుడై పోయి చేరాడు. చిన్న బిడ్డగా ఉండేటప్పుడే పూతన, శకటాసురుడు మొదలైన పలువురు అసురులను వధించాడు. చిన్నవాడై ఉండేటప్పుడే తోటలతో నిండిన గోవర్ధన

పర్వతాన్ని ఎత్తాడు. అయితే, వటదళశాయి అయిన స్వామియే " పాలన్ తనదురువాయ్ ఏழுలగుండు ఆలిలైయిన్ మేలన్రు నీ వళర్ న్ద మెయ్ ఎన్బర్, ఆలన్రు వేలై నీరుళ్ళదో విణ్ణదో? మణ్ణదో?" (ముదల్ తిరువందాది– 69) (నీవు బాలుని రూపాన్ని పొంది, ఏడు లోకాలను ఆరగించి, మఱ్ఱి చిగురుటాకులో శయనించిన విషయం వాస్తవమని అంటారు. ఆ మఱ్ఱి ఆకు సముద్ర జలంలో ఉన్నదా? ఆకాశంలో ఉన్నదా? భూమి మీద ఉన్నదా?) అని అవతరించేటప్పుడు, అనుకూలురు అందరూ, నిరాధారంగా ఇతడు మఱ్ఱి ఆకుపై నిద్రించే రీతిని చూచి భయపడేటట్లుగా అవతరించాడు. అందుచేత, శ్రీకృష్ణుడు కూడా అఘటిత ఘటనా సామర్థ్యంలో వటదళశాయి స్వామికి సాటి రాడు.

(వలైప్పట్టిరుందేనై) భయపడనక్కరలేని చోట్లలో అంతటా భయపడి, భగవంతునకు మంగళాశాసనాన్ని పాడే పెరియాళ్వారుల ప్రియపుత్రిక కదా, ఈమె. అందుచేత, చాలా భయపడవలసిన మఱ్ఱి ఆకులో అభినివేశాన్ని పొంది, పల్లాండు పాడేవారు లేని చోటులోకి వచ్చి పడుకున్నాడు –అని ఈ వటపత్ర శాయి విషయంలో తన మనసు నిలుపుకున్నందువల్ల, మనస్సు వేరొక చోటుకు లగ్నం జేయడానికి సాధ్యం కాకుండా, అక్కడే చిక్కుకున్నట్లుగా పలుకుతున్నది.

(వేలాల్ తున్నమ్ పెయ్ దాఱ్పోల్) "ఆల్" అనేదానిని తృతీయా విభక్తి ప్రత్యయ రూపంగా గ్రహించి, వేలాయుధంతో తొలచినట్లుగా– అనే అర్థాన్ని గ్రహించవచ్చు. లేక, పాల్ అనేదానికి "మేల్ "అని, లేక, చోటు అని అర్థాన్ని గ్రహించి, వేలాయుధం పైన తొలచినట్లుగా –అనే అర్థాన్ని గ్రహించవచ్చు. శరీరంలో వ్యాపించి వేలాయుధం లోపల ఉండగా, దానికి పైన తొలచినట్లుగా –అని అర్థం. గడచిన పాశురంలో "పుణ్ణిల్ పుళి ప్పెయ్ దాఱ్పోల" అని చెప్పింది. దానికంటే కూడా కఠినమైన దుఃఖాన్ని కలిగించినందున ఇక్కడ "వేలాల్ తున్నమ్

పెయ్ దాఙ్బోల్" అనే పలుకుతున్నాయి వేళాయి ధంతో తొలిస్తే పుండు పెద్దది అయి, చాలా బాధను కలిగిస్తుంది. అతని విషయంలో ప్రేమను కలిగినవారు లేరు– అని నేను భయశంకను పొందిన నా స్థితిని తెలియకుండా, మీకు తోచిన విధంగా అంతా పలకడం నాకు చాలా దుఃఖాన్ని కలిగిస్తున్నది –అని భావం.

(కోలాల్ నిరై మేయ్ త్తు ఆయనాయ్) మర్రి ఆకుపై నిద్రిస్తున్న అతనికి ఏమి వస్తుందో ఏమో! అని చాలా భయాన్ని పొందిన నాకు "పశువులను ముల్లు కర్రను చేతపట్టుకుని రక్షించిన ఆ శ్రీకృష్ణుడు తనకు తానే రక్షకుడు అవుతున్నాడు" అని పలికి, నా భయాన్ని పోగొట్టవద్దా? అతని రక్షణ గూర్చి నాకు ఉండే భయాన్ని అతడు స్వయంగా రక్షకుడైన లీలను గూర్చి పలికి కదా పోగొట్టాలి. క్షత్రియుడై పుట్టి, చేతిలో విల్లును ధరించి రాక్షసులవల్ల బాధను పొంది, ఋషులను రక్షించే శ్రీరాముని వలె కాకుండా, గోపాలుడై పుట్టి, చేతిలో ముల్లు కర్రను గ్రహించి, పశువులను రక్షించే సౌలభ్యాన్ని కలిగినవాడు కదా, ఇతడు.

(క్కుడందై క్కిడంద కుడమాడి) "శీరార్ కుడమ్ ఇరండేంది శెழுమ్ తెరువే ఆరారెన చ్చొల్లి ఆడుమ్" (శిఱియ తిరుమడల్) (అందంగా ఉండే రెండు కుండలను తీసుకొని, నాలుగు మార్గాలు కలిసే చోట కుంభ నృత్యాన్ని చేసే) అనే విధంగా అతడు తన రూప సౌందర్యాన్ని అందరూ చూచి, ఆనందించేటట్లుగా పూర్ణభోజనంగా ఇవ్వగా, కుంభ నృత్యాన్ని ఆడిన శ్రమ అంతా తీరేటట్లుగా తిరుక్కుడందై (కుంభకోణం) అనే దివ్యక్షేత్రంలోకి వచ్చి శయనించి ఉన్నాడు.

(నీలార్ తణ్ణమ్ తుழாయ్ కొణ్డు ఎన్ నెఱిమెన్ కుழల్ మేల్ శూట్టీరే) చాలా పచ్చగా ఉండే తులసిని నా కేశపాశం పైన చుట్టండి. తులసికి పచ్చదనం ఏమి? అంటే, వేరు ప్రయోజనాన్ని భావించనివారు సమర్పించేదై ఉండడం, అంటే,

పెరియాళ్వార్లవంటి వారు సమర్పించడం. నోటితో పల్లాండు పాడి, చేతితో సమర్పించ గలగడం –అని అర్థం. "మిక్క శీర్ తొండరిట్ట పూమ్ తుళవిన్ వాశమ్" (భగవంతునకు ఆనందం కలిగించాలి అనే ప్రయోజనాన్ని తప్ప, అన్య ప్రయోజనం ఆశించకపోవడం అనే గొప్ప కైంకర్య సంపదను కలిగిన భక్తులు సమర్పించిన, బాగా వికసించిన తులసిలోని సుగంధం) పెరియాళ్వార్ తిరుమొழி– 11 –1 –9) అని అన్నారు కదా తిరుమంగై ఆళ్వారులు కూడా. తొందర్, శీర్ తొండర్, మిక్కశీర్ తొండర్– అని విడదీసి భక్తిని కలిగినవారిని మూడు విధాలుగా చెప్పవచ్చు. తొండర్– అంటే, "కూழாట్పట్టు" (తిరుప్పల్లాండు–3) అని పెరియాళ్వార్లు చెప్పినట్టుగా ఒక తక్కువ ప్రయోజనం కోసం భక్తిని కలిగి ఉండేవారు. శీర్ తొండర్– అంటే మోక్షం కోసం ఉపాయంగా భావించి, భక్తిని కలిగి ఉండే ఉపాసకులు. మిక్క శీర్ తొండర్– అంటే మోక్షాన్ని కూడా భావించకుండా, అతని కోసం ఆరాటపడి, మంగళా శాసనం చేసే పెరియాళ్వార్లవంటి వారు ఇంకొక ప్రయోజనాన్ని భావించకుండా సమర్పించే తులసి "దేహి మే దదామి తే" (యజుర్వేదం –5–2) (ఓ దేవతా! నీవు నాకు నేను కోరిన వరాన్ని ఇవ్వాలి నేను నీకు హవిస్సును సమర్పిస్తాను) అనే విధంగా అన్య ప్రయోజనాన్ని భావించడం కోరడం అనే వారి భావనలో ఉండే దోషంచేత వాడిపోయి ఉంటుంది.

(నెఱిమెన్ కుழల్ మేల్) సాంద్రతను కలిగినదై, మెత్తదనం ఎక్కువగా ఉండే నా కేశపాశంలో చుట్టండి –అని అర్థం. లేక, "మెన్ "అనేది లోటును తెలుపుతున్నదిగా భావించి, సంస్కారం చేయబడని కేశాలు– అనే అర్థాన్ని చెప్పవచ్చు.

★★★★★

కఞ్జై క్కాయ్న్ద కరువిల్లి కడైక్కణెన్నుమ్ శిఱైక్కోలాల్
నెఞ్జూడురువ వేవుణ్డు నిలైయుమ్ తళర్న్దు నైవేనై
అఞ్జేలెన్నానవనొరువన్ అవన్ మార్వణిన్ద వనమాలై
వఞ్జియాతే తరుమాకిల్ మార్విల్ కొణర్న్దు పురట్టీరే. 3

కఞ్జై = కంసుని, కాయ్న్ద = సంహరించినవాడు, కరు విల్లి = గొప్ప విల్లువంటి కనుబొమలను కలవాడు అయిన శ్రీకృష్ణుని, కడై క్కణ్ ఎన్నుమ్ = కడగంటిచూపులు అనే, శిఱై కోలాల్ = ఱెక్కలను కల బాణంతో, నెఞ్జు ఊడురువ = మనస్సు అంతా, వేవుణ్డు = వేగిపోయేటట్లుగా పొంది (తప్తమైపోయేటట్లుగా పొంది), నిలైయుమ్ తళర్న్దు= స్థితిని చెడి, నైవేనై = దుఃఖపడే నన్ను చూచి, అఞ్జేల్ ఎన్నానవన్ ఒరువన్ = "భయపడకు" అనే ఒక మాటను చెప్పనివాడై, విజాతీయుడైన (అన్యుడైన), అవన్ = ఆ స్వామి, మార్వు అణిన్ద = తన వక్షఃస్థలంలో, వనమాలై = వనమాలను, వఞ్జియాతే= మోసం చేయకుండా, తరుమ్ ఆకిల్ = అనుగ్రహించేవాడైతే, కొణర్న్దు = ఆ పూలను తీసికొనివచ్చి, మార్విల్ = నా వక్షస్సులో, పురట్టీర్ = (నామనస్సులోని తాపం తీరేటట్లుగా) దొర్లించండి.

వ్యా :- మూన్ఱామ్పాట్టు. (కఞ్జై క్కాయ్న్ద) "విల్ విழవు" ఎన్ఱు ఒరు వ్యాజత్తై యిట్టు అழైత్తు త్తప్ప విళైన్దతెన్ఱు; మాతులనాయ్ క్కణ్ణనీర్ విழవిట్టు ఇழవుకొణ్డాడి యిరుప్పానాక కంసన్ కోల; అవన్ఱన్నోడే పోమ్పడి పణ్ణినాన్. (కరువిల్లి) ఆణ్పిళ్ళై. అన్ఱియే, పెణ్పిఱన్దారై నలికైక్కు విల్‌పోలే ఇరుక్కిఱ పురువత్తై యుడైయవన్. (కడైక్కణెన్నుమ్) ముழుక్క ప్పార్ప్పతు అన్యపరరైయితే; శోలైయై ప్పార్ప్పార్పోలేయాయ్‌త్తు అనన్యపరరై ప్పార్ప్పతు. "తాదృశ్యః ఖలు ముక్తకణ్ఠ మపరాన్ పశ్యన్తి న స్వీకృతాన్" ఎన్నక్కడవతిఱే. పురువత్తై విల్లాకవుమ్, కణ్ణై అమ్పాకవుమ్ శొల్లక్కడవతాయిరుక్కుమిఱే.

(శిఱై క్కోలాల్) శిఱకై యుడైయ కోలాల్. కழிశిఱై వరుమ్పోతు తెరియాతు; పట్టుక్కొడు నిఱ్కు క్కాణుమిత్తనై. కణ్ కణ్డిఱాయ్‌క్కవొణ్ణాతపడియా యిరుక్కై. "నోక్కుకిఱోమ్" ఎన్ఱు నోక్కిలిఱే కణ్ణుక్కు ఎట్టాతపడి పోకలావతు. (నెఞ్జూడురువ) తోళ్పురైయే పోమతల్ల; నెఞ్జిలే పట్టు అప్పురుకే పోయ్‌త్తతు. (నిలైయుమ్ తళర్న్దు) ఏవుణ్డాలినేగ్రమ్ ఎప్పళవు పోరుమ్? ఎన్నిల్; నాలడిపోయ్ విழுకైయన్ఱిక్కే, నిన్ఱనిలైయిలే విழுమ్పడి యాకవాయ్‌త్తు అవనుడైయ నోక్కు విద్యై యిరుప్పతు. "సద్విద్యానిష్ఠర్, దహరవిద్యానిష్ఠర్" ఎన్నుమాపోలే అవనుడైయ నోక్కు విద్యానిష్ఠరిఱే ఇవర్‌కళ్. (నైవేనై) సన్ధిబన్ధఙ్గళ్ కులైన్దు శిథిలైయాయ్ క్కిడక్కిఱ ఎన్నై.

(అజ్ఞైలెన్నాన్) తన్ ముకమాన అమ్బుతైత్త ఉట్రైప్పు త్తాన్ అటిన్దాల్ “అజ్ఞాతే కొళ్” ఎన్ఱు వన్దు అణైక్కవేణ్డావో ? (అవనొరువన్) తన్ కైయిలమ్బాలే పట్టవన్ పడుకిఱ నోవు కణ్డు పొఱుక్కమాట్టాతే, “సఞ్జాతబాష్పః” (రామా.కి. 24-24) ఎన్ఱు- కణ్ణనీర్ విழవిట్టాను మొరువన్; ఇతుతానే పోతుపోక్కాక ఇరుక్కిఱ ఇవను మొరువన్. (అవన్ మార్వణిన్ద వనమాలై) ఒరు మాలై పెఱ వేణు మెన్నల్ల ఇవళుక్కు నిర్బన్ధమ్; అవన్ మార్విలే ఆశైప్పట్టు ఇట్ట మాలై వేణు మెన్గాయ్‌త్తు. (వఞ్జియాతే తరుమాకిల్) నీఙ్గళ్ శెన్ఱు అటివిక్కక్కొళ్ళ త్తన్నుడైయ స్మితత్తాలుమ్, వీక్షణత్తాలుమ్ నీఙ్గళ్ శెన్ఱ కారియత్తై మఱప్పిత్తు. (వఞ్జియాతే తరు మాకిల్) ఉఙ్గళైయుమ్ ఎన్నై ప్పడుత్తిగ్గ్ఱు ప్పడుత్తాతే తరుమాకిల్. (మార్విల్ కొణర్న్దు పురట్టీరే) పుణ్బట్ట విడత్తై పరిహరిక్కవేణుమితే. నెఞ్జాడురువ ఏవుణ్డిటే కిడక్కిఱతు; అవన్ఱన్నుడనే పరిమాఱ నినైత్తు ఆశైప్పట్టతెల్లామ్ మాలైయిలిట్టు చ్చొన్నపడి ఎన్‌తాన్ ?

అరు :- మూన్ఱామ్బాట్టు (కఞ్జై ఇత్యాది) కరుమై- పెరుమైయాయ్, పెరియవిల్లి ఎన్ఱు మున్దినతు. కడైక్కణ్ణాక వేణుమో? ముழుక్కణ్ణాకప్పార్క్కవొణ్ణాతో ? ఎన్న; అరుళిచ్చెయ్ కిఱార్ (ముழుక్క ప్పార్ప్పతిత్యాది). నాయకియాకైయాలే, మహాప్రభువానవన్ మానావి చ్చోలైయై క్కడైక్కణ్ణాలే భోగ్యమాక ప్పార్క్కుమాపోలే శగ్ఱై కడైక్కణ్ణాలే పార్క్కై. కీழ్చ్చొన్న ఇరణ్డుక్కుమ్ ప్రమాణ మరుళిచ్చెయ్‌కిఱార్ (తాదృశ్య ఇత్యాది) “తాదృశ్యః” ఎన్ఱతుక్కు, కీழ్ గ్రన్థాది తెరియామైయాలే, “పశ్యన్తి” ఎన్గిఱ దర్శనకర్తృత్వానుగుణమాక “తాదృశ్యః” ఎన్ఱతుక్కు స్త్రీకళై చ్చొల్లుకిఱతెన్ఱు అరుళిచ్చెయ్‌వర్. అపరాన్-సాధారణాన్, ముక్తకణ్ఠం పశ్యన్తి, స్వీకృతా నసాధారణాన్ ముక్తకణ్ఠం న పశ్యన్తి- ఎన్ఱపడి. “విల్లి” ఎన్ఱాల్ పురువత్తై యుడైయవనెన్ఱు శొల్లుమో? ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (పురువత్తై యిత్యాది). (కழிశిఱై) చాటు. శిఱకైయుడైయ కழி- అర్థమ్. క్షుద్రన్ -ధ్వని. కழிశిఱై - కழుకినుడైయ శిఱకెన్ఱపడి. “కడైక్కణ్ ఎన్నుమ్ శిఱైక్కోలాల్” ఎన్ఱు విశేషిత్తతుక్కు త్తాత్పర్యమ్ (వరుమ్బొతిత్యాది). (నిన్ఱ నిలైయిలే) ఎన్ఱతు- నోక్కుక్కు విషయభూతైయాన తాన్ నిన్ఱనిలైయిలే- ఎన్ఱపడి. “అఞ్జేలెన్నానవ నొరువన్” ఎన్ఱపోతే - అఞ్జేలెన్ను మొరువనాన చక్రవర్తిత్తిరుమకనిల్ వ్యావృత్తి (తన్‌కైయిలిత్యాది) ఇత్తాల్ ఫలితమ్ (ఉఙ్గళైయుమ్) ఎన్ఱతు. అతావతు- తన్నైయుమ్ స్మితవీక్షణాదికళాలేయిటే వఞ్జిత్తతు- ఎన్ఱపడి. (అఞ్జేల్) అఞ్జాతే. తన్నుడనే యెన్ఱతు- ఆణ్డాళై. అవన్ఱన్నుడనే యెన్ఱతు- ఈశ్వరనోడే ఎన్నవుమామ్. మాలైయిలిట్టు సంశ్లేషత్తై మఱైత్తు చ్చొన్నపడి ఎన్‌తాన్!- ఎన్ఱపడి.

మూడవ పాశురం –

అవతారిక– "అతని కటాక్షాలు అనే బాణాలు తగిలి, వాటి వేడిమితో బాధపడుతున్న నా మనస్సు చల్లబడేటట్లు అతని వక్షఃస్థలంలో అలంకరించుకొన్న వనమాలను తీసుకొని వచ్చి, నా గుండెలపై పొరలించండి"– అని పలుకుతున్నది.

వ్యాఖ్యానమ్– (కంజై క్కాయ్ న్ద) ధనుర్యాగం అనే ఒక పేరును పెట్టి, ఆ ఉత్సవం కోసం శ్రీకృష్ణుని తీసుకుని వచ్చేటట్లు చేసి, అందులో శ్రీకృష్ణుని వధించాలని కువలయాపీడం, చాణూర ముష్టికులు మొదలైన పలువురను నియమించి, ఈ విధంగా శ్రీకృష్ణుడు వధింపబడితే, " అయ్యో! పొరపాటుగా నా మేనల్లుని వధించారే! " అని ప్రేమ కలిగిన మేనమామ వలె కన్నీరును విడిచి, దుఃఖం కలిగినవాని వలె నటించాలి– అనే అభిప్రాయంతో కంసుడు ఉండగా, అతని అభిప్రాయం అతనితోనే పోయేటట్లుగా అతనిని భగవానుడు వధించాడు.

(కరువిల్లి) గొప్ప విల్లును కలిగిన మగవాడు– అని అర్థం. ధనుర్యాగానికి వచ్చాడు కనుక, విల్లును ధరించి వచ్చినవాడని వర్ణిస్తున్నది. లేక, నావలె ఆడవారై పుట్టినవారిని బాధ పెట్టడం కోసమే పెద్ద విల్లువలె ఉండే కనుబొమలను కలిగినవాడు –అనే అర్థాన్ని కూడా గ్రహించవచ్చు.

(కడైక్కణ్ ఎన్నుమ్) ప్రేమను కలిగినవారు తమ ప్రేమకు విషయం కానివారిని పూర్తి చూపులతో చూస్తారు. తమ ప్రేమకు విషయమై ఉండేవారిని కడగంటి చూపులతోనే చూస్తారు. ఒక తోటకు యజమాని "ఇది నాది" అని గొప్ప గర్వంతో, ప్రీతి వ్యక్తం అయ్యేటట్లుగా దానిని తన కడగంటి చూపులతో చూచినట్లే ఇది కూడా. " తాదృశ్యః ఖలు ముక్తకంఠ మపరాన్ పశ్యంతి న స్వీకృతాన్" (అటువంటి ఉత్తమ నాయికలు తమ భర్త కంటే అన్యులను పూర్తి చూపుతో చూస్తారు. తమను చేపట్టినవారిని ఆ విధంగా చూడడం లేదు, కడగంటి చూపులతోనే చూస్తారు) అని చెప్పబడుతున్నది కదా.

(కరువిల్లి కడైక్కణ్ ఎన్నుమ్ శిఱై క్కోలాల్) కనుబొమలను విల్లుగాను, కన్నులను బాణాలుగాను కవులు వర్ణించే ప్రకారం ఉన్నది కదా.

(శిఱై క్కోలాల్) రెక్కను కలిగిన బాణంతో– అని అర్థం. "కழிశిఱై" (బాణం, దుష్టుడు) వచ్చేటప్పుడు తెలియకుండా రావడం జరుగుతుంది. దానికి

లక్ష్యం అయినవారు పడిపోవడాన్ని చూచి, వాని రాకను తెలుసుకోవాలి, అంతే. కంటితో చూస్తే కంటికి కనిపించకుండా వస్తున్నందు వల్ల, అడ్డు పెట్టడానికి వీలు లేకుండా ఉంటుంది. ఇతడు పూర్తి చూపును చూస్తే, ఆ చూపుకు లక్ష్యం కాని విధంగా తప్పుకోవచ్చు. కాని, ఓరగా చూడడం వల్ల అతని కంటికి అందని విధంగా పోవడానికి కూడా సాధ్యం కాదు.

(నెంజూడురువ) చర్మం పైన మాత్రమే పైపైన గుచ్చుకునేది కాదు, మనసులో గుచ్చుకొని, దానిలో కూడా పూర్తిగా చొచ్చుకొని పోతుంది, కడగంటి చూపు అనే బాణం.

(నెంజూడురువ వేవుణ్డు) "నెంజూడురువ ఏవుండు" అని, "నెంజూడురువ వేవుండు" అని విడదీసి, "మనసులో పూర్తిగా లోపలకు ప్రవేశించి"– అని, "మనసును పూర్తిగా తపింపజేసి" – అని చెప్పవచ్చు. "ఏవుండు " అనేది "అంబు" అని చెప్పినందులకు తగినదిగా ఉంటుంది.

(ఏవుణ్డు నిలైయుమ్ తళర్ న్దు) ఉపయోగించిన బలం ఎంతటిది? అని అంటే, నాలుగడుగులు నడిచి పడిపోయేటట్లుగా అయినది, ప్రయోగించిన ఇతని బలం కూడా. ఈమెను పడిపోయేటట్లుగా చేసిన అతని కటాక్ష విద్య యొక్క శక్తి ఉన్నది. సద్విద్యానిష్ఠులు, దహరవిద్యానిష్ఠులు అని ఉపాసకులు అనేక విధాలుగా ఉంటారు. ఆ విధంగానే వీరిని కటాక్షవిద్యానిష్ఠులు అనేది తగివున్నది.

(నైవేనై) సంధి బంధాలు అన్ని కూలిపోయి, శిథిలమై పడి ఉండే నన్ను –అని అర్థం.

(అంజేల్ ఎన్నాన్ అవనొరువన్) తన ముఖం ద్వారా (తన ముఖంలో ఉండే కన్నుల ద్వారా, తన మూలంగా) నాటుకున్న తీక్ష్ణతను తాను తెలిసినవాడైతే, "భయపడకుండా ఉండు "అని అంటూ పరిగెత్తుకొని వచ్చి, ఆలింగనం చేసుకోవద్దా!

(ఆవనొరువన్) తన చేతిలో బాణంతో దెబ్బ తగిలి, పడి ఉండే వాలిని చూసి, సహించలేక,

"ఇత్యేవ మార్తస్య రఘుప్రవీరః శ్రుత్వా వచో వాల్యనుజస్య తస్య,
సంజాతబాష్పః పరవీరహంతా రామో ముహూర్తం విమనా బభూవ"
(శ్రీరామాయణం– కిష్కింధాకాండ– 24– 24)

(చాలా బాధను పొందినవాడు వాలికి తమ్ముడు అయిన ఆ సుగ్రీవుని మాటలను విని, వీరుడైన, శత్రువులను నశింపచేసేవాడైన రాముడు కన్నీరు ప్రవహించినవాడై, ముహూర్త కాలం మనోవేదనను పొందాడు) అనే విధంగా కన్నీరును విడచిన కరుణా సముద్రుడైన శ్రీ రాముడే అద్వితీయుడు. తాను ప్రయోగించిన బాణం వల్ల గాయపడి, బాధపడుతున్నవారిని చూచి ఆనందించడమే కాలక్షేపంగా కలిగి, వారిని "అంజేల్" (భయపడకు) అని చెప్పని కరుణావిహీనుడైన ఈ కృష్ణుడు కూడా ఒకడా!

(అవన్ మార్వణింద వనమాలై) ఏదో ఒక మాలను పొందికే ఈమెకు చాలదు. అతని వక్షస్సులో ఆశపడి అలంకరించిన మాలయే కావాలి– అనేదే ఈమెకు కోరిక.

(వంజియాదే తరుమాగిల్) మీరు వెళ్లి నా స్థితిని తెలిపిన తరువాత, నన్ను తన చిరునవ్వుతోనూ కడగంటి చూపులతోనూ మోసగించినట్లుగా, మిమ్ములను కూడా తన చిరునవ్వుతో, కడగంటి చూపులతో మీరు వెళ్లిన కార్యాన్ని మరిచిపోయేటట్లు చేసి, మోసగించకుండా ఇచ్చేవాడైతే –అని అర్థం. నన్ను పెట్టిన పాట్లను అన్ని మిమ్ములను కూడా పెట్టకుండా ఇచ్చేవాడైతే– అని తాత్పర్యం.

(మార్విల్ కొణర్ న్దు పురట్టీరే) మనసులో పూర్తిగా గాయపడి బాధపడుతున్న పుండుపడిన హృదయంలో అతడు తన వక్షస్సులో అలంకరించుకున్న వనమాలను తీసుకొని వచ్చి పొర్లించండి. పుండుపడిన చోట కదా మందు పూయాలి. అతని వక్షస్సుతోపాటు ఆలింగనం చేసుకొని, సేవ చేయడానికి తాను ఆశపడిన దానిని అంతటిని మాలను పురస్కరించుకొని, అన్యాపదేశంగా చెప్పిన ఈ క్రమం. మధురమైనది.

★★★★★

ఆరే యులకత్తాఱ్ఱువార్ ఆయర్ పాడి కవర్న్దుణ్ణుమ్
కారేఱుழக్క ఉழக్కుణ్డు తళర్న్దుమ్ ముఱిన్దుమ్ కిడప్పేనై
ఆరావముత మనైయాన్తన్ అముతవాయి లూఱియ
నీర్తాన్ కొణర్న్దు పులరామే పరుక్కి యిళైప్పై నీక్కీరే. 4

ఆయర్ పాడి = రేపల్లెను పూర్తిగా, కవర్న్దు ఉణ్ణుమ్ = కొల్లగొట్టి అనుభవించే, కార్ ఏఱు = ఒక నల్లని కోడెవంటి శ్రీకృష్ణుని, ఉழక్క = హింసించగా, ఉழక్కుణ్డు = దానివల్ల బాధపడి, తళర్న్దుమ్ ముడిన్దుమ్ కిడప్పేనై = (దానివల్ల) బాధపడి పలు రీతుల్లో శైథిల్యాలను పొంది, కృశించి ఉండే నన్ను, ఉలకత్తు = ఈలోకంలో, ఆఱ్ఱువార్ = ఓదార్పును పల్కి ఊరడించేవారు, ఆరే = ఎవరున్నారు? (ఎవరూ లేరు), (మేమున్నాముకదా! తల్లీ ! నీకు మేము ఏంచేయాలో చెప్పు, అని తల్లి అడుగగా), ఆరా అముదమ్ అనైయాన్తన్ = ఎంతగా అనుభవించినా తృప్తి తీరని అమృతంవంటి శ్రీకృష్ణుని, అముదమ్ వాయిల్ = అమృతాన్ని స్రవించే అధరంలో, ఊఱియ = ఊఱిన, నీర్తాన్ = రసాన్ని అయినా, కొణర్న్దు = కొత్తదనంతో తీసికొని వచ్చి, పులరామే పరుక్కి= నా ఒడలు ఎండిపోకుండా ఉండేటట్లు దానిని నేను తాగేటట్లు చేసి, ఇళైప్పై నీక్కీర్ = నా ఆయాసాన్ని పరిహరించాలని ప్రయత్నించండి.

వ్యా :- నాలామ్బాట్టు. (ఆరే యులకత్తాఱ్ఱువార్) "తత్తస్య సదృశం భవేత్" (రామా.సుంద-39-30) ఎన్టిరుప్పార్క్కుత్తాన్ ఆఱ్ఱప్పోమో ? "రామస్య వ్యవసాయజ్ఞా" (రామా.సుంద-19-4) ఎన్టుమ్, "ఏతద్వ్రతం మమ" (రామా-యుద్ధ-18-33) ఎన్టుమ్. "అవగాహ్యార్ణవం స్వప్స్యే" (రామా.యుద్ధ-5-53) ఎన్టుమ్ శొల్లుకిఱ పడికళై అఱిన్దిరుక్కుమవళాకైయాలే ధరిత్తిరున్దాళ్; ఆశాలేశముడైయారై ఒరునాళుమ్ విడే నెన్టుమ్, అవర్కళై విడవేణ్డిఱ్ఱాకిల్ నానుళే నాకే నెన్టుమిఱే అవర్ శొల్లివైప్పతు. "అప్యహం జీవితం జహ్యామ్" (రామా.ఆర-10-19) ఎన్టిరుక్కుమవరిఱే.

(లక్ష్మణస్య చ ధీమతః) (రామా.సుంద-19-4) అవర్ తమ్ముడైయ ఏవలాలే మాయామృగత్తిన్ పిన్నే "అతు మాయై" ఎన్టఱియాతే పిడిక్క పొరుప్పట్టపోతుమ్, "ఇతు మాయామృగమ్" ఎన్టు శొల్లుమ్బడి అవ్వళవిలుమ్ తెళిన్దిరుక్కుమ్ ఇళైయపెరుమాళ్ పడియై అఱిన్దిరుక్కైయాలుమ్; (నాత్యర్థం క్షుభ్యతే దేవీ) అవర్తలైయాలే శుమక్కుమ్బడి వల్లభైయాయ్ పోన్దవళాకైయాలే క్షోభహేతుక్కళుణ్డాయిరుక్కచ్చెయ్తేయుమ్ క్షుభితైయాయ్త్తిలళ్. సత్తానాశమ్ పిఱక్కుమళవాయిరుక్కచ్చెయ్తేయుమ్ ధరిత్తిరున్దాళ్. (గఙ్గేవ జలదాగమే) నిరన్తరమాక వర్షధారై విళానిఱ్కచ్చెయ్తేయుమ్ గఙ్గై తెళిన్దిరుక్కుమాపోలే.

(ఆయర్పాడి ఇత్యాది) రామావతారత్తిల్ గుణజ్ఞానత్తాలే ధరిత్తిరున్దాళ్పోలే ఇరుక్కప్పోమో, కృష్ణనుడైయ తీమ్బిలే పుణ్బట్టవర్కళుక్కు. పఞ్చలక్షమ్ కుడియుణ్డిఱే తిరువాయ్ప్పాడి; అఞ్జులక్షమ్ కుడియిల్ పెణ్గళ్ పక్కల్ పణ్ణుమ్ వ్యామోహత్తై యెల్లామ్ ఒరు మడై శెయ్తు ఒరుత్తి పక్కలిలే పణ్ణినాల్ పి*ళ*ైక్కప్పోమో? (తళర్న్దుమ్ ముఱిన్దుమ్ కిడప్పేనై) అవన్ కణ్ణ*ఱ్ఱు* త్తుకైత్తు ప్పరిమాఱ; అత్తాలే సన్ధిబన్ధజ్గళ్ కులైన్దు, "ఇనియొరు అవయవియాక్కి క్కాణవొణ్ణాతు" ఎన్నుమ్బడి మజ్గి క్కిడక్కిఱ ఎన్నై.

(ఆరావముత మనైయాన్) ఇవళుడైయ విశల్యకరణియుమ్, సన్ధానకరణియు మిరుక్కిఱపడి. (తన్ అముతవాయిలిత్యాది) "మార్విల్ కొణర్న్దు పురట్టీర్" ఎన్లతు ఎల్లామ్ పె*ఱ్ఱ*తిల్లైయేయాకిలుమ్, అవనుడైయ ఓరో అవయవత్తిలుళ్ళత్తై క్కొడువన్దా కిలుమ్. (పులరామే పరుక్కి) ఇతు శరుకాయ్ ప్పోకామే అన్నీరై క్కొడువన్దు తెళిత్తు ప్పరుక్కుమ్బడి పణ్ణి. ఉమి*ళ్* నీర్ మరున్దాక త్తీరుజ్గాణుమ్ ఎన్నోయ్. (ఇళైప్పై నీక్కిరే) అవ్యవధానేన ఎన్దశైక్కు అవనై క్కొడువరవేణుమిఱే; అతు శెయ్యవొణ్ణాత పిన్బు ఇత్తాలే ఎన్నిళైప్పై ప్పరిహరిత్తుక్కొణ్డు నిఱ్కప్పారుజ్గోళ్. వాయ్ మరున్దిట్టు త్తీర్క్కవేణ్డుమ్ నోయిఱే ఇతు.

అరు :- నాలామ్బాట్టు (ఆరే యిత్యాది) పిరాట్టితాన్ ధరిక్కైక్కు హేతు వేతు? ఎన్న అరుళిచ్చెయ్కిఱార్ (రామస్య వ్యవసాయజ్ఞేత్యాది) (అవగాహ్యార్ణవం స్వప్స్యే) ఎన్లతు- ప్రణయిత్వత్తై ప్ప*ఱ్ఱ*. ఆకైయాలే ధరిక్కైక్కుడలాయిరుక్కుమతొ*ళ*ియ, 'ఏతద్వ్రతం మమ" ఎన్లతు ధరిక్కైక్కుడలామో? ఎన్న అరుళిచ్చెయ్కిఱార్ (ఆశాలేశ మిత్యాది); "మిత్రభావేన' ఇత్యాది. శొల్లివైత్తతు ఎజ్గే? ఎన్న అరుళిచ్చెయ్కిఱార్ (అప్యహ మిత్యాది). (క్షోభహేతుక్కళుణ్డా యిరుక్కచ్చెయ్తేయుమ్) ఎన్లతిన్ వివరణమ్ (సత్తానాశ మిత్యాది)

"కారేఱు*ళ*క్క ఉ*ళ*క్కుణ్డ' ఎన్లతుక్కు త్తాత్పర్యమ్ (రామావతారత్తిలిత్యాది) కవర్న్దు-గ్రహిత్తు, పకర్న్దుణ్ణై-పఞ్చలక్షమ్ కుడియిల్ పెణ్కళుడైయ మనస్సై అపహరిత్తు అవర్కళై అనుభవిక్కై. "ఉ*ళ*క్క"- తువక్క. "అముతమనైయాన్" ఎన్లు విశేషిత్తతుక్కు త్తాత్పర్యమ్ (ఇవళుడైయ ఇత్యాది). తిరుప్పవళ్త్తు నీర్ ఇవళుక్కు ఇరణ్డు కరణియుమ్; విశల్యకరణి-ఉళ్ళిల్ వేదనైయై ప్పోక్కుకిఱతు; సన్ధానకరణి- మేలే సమాధానమ్బణ్ణి అవయవజ్గళై ప్పొరున్ద ప్పణ్ణుకిఱతు. (ఎల్లామ్ పె*ఱ్ఱ*తిల్లైయేయాకిలుమ్) ఎన్లతు- ఎల్లా అవయవజ్గళోడు స్పర్శిత్త మాలై కిడైయావిట్టాలుమ్; ఏకావయవస్పర్శమాన తిరుప్పవళజలత్తై యాకిలుమ్ కొణ్డువారు జ్గోళెన్లపడి. "పరుక్కి" - తెళిత్తెన్నుతల్; పరుకుమ్బడి పణ్ణి ఎన్నుతల్. వాయ్ మరున్దావతు-విషయప్రవణరాన వైద్యర్కళ్, ఆరేనుమ్ రాజదారాదికళుక్కు ప్పామ్బు ముతలానవై కడిత్తాల్ తత్పరిహారార్థమాక అవర్కళే వాయిలే ఉమియ వేణు మెన్లాల్ అవర్కళ్ జీవిత్తాలమైయు

మెన్టు అవర్కళుమ్ అనుమతి పణ్ణినాల్, అవర్కళ్ అప్పడియే ఉమియువర్కళ్. అత్తై చ్చొల్లుకిఱతు.

నాల్గవ పాశురం –

అవతారిక– "మాధవుని అధరామృతాన్ని నేను పానం చేసేటట్లు చేసి, నా ఆర్తిని తీర్చండి" –అని పలుకుతున్నది.

వ్యాఖ్యానమ్– (ఆరే ఉలగత్తు ఆற்றுవార్)

"శరై స్తు సంకులాం కృత్వా లంకాం పరబలార్ధనః,
మాం నయేద్యది కాకుత్స్థః తత్తస్య సదృశం భవేత్"
(శ్రీరామాయణం– సుందరకాండ –39 –30)

(శత్రువుల బలాన్ని నశింపజేసేవాడైన శ్రీ రాముడు లంకను తన బాణాలతో కలతను పొందించి, నన్ను తీసుకొని పోయినవాడైతే, , ఆ విధంగా చేయడం అతనికి తగినది అవుతుంది) అనే విధంగా తన స్వరూపాన్ని చూచి, బాధను తట్టుకొని ఉన్న సీతాదేవికివలె, నాకు ఆశ్వాసాన్ని చెప్పడం సాధ్యమవుతుందా?

"రామస్య వ్యవసాయజ్ఞా లక్ష్మణస్య చ ధీమతః,
నాత్యర్థం క్షుభ్యతే దేవీ గంగేవ జలదాగమే"
(శ్రీరామాయణం –సుందరకాండ– 19 –4)

(శ్రీరాముని యొక్క, భక్తిని కలిగినవాడైన లక్ష్మణుని యొక్క, మనోనిశ్చయాన్ని తెలిసినది కనుక, సీతాదేవి, వర్షాకాలంలో కూడా స్వచ్ఛంగా ఉండే గంగానది వలె, కొంచెం కూడా కలతను పొందలేదు) అని,

"సకృదేవ ప్రపన్నాయ తవాస్మీతి చ యాచతే,
అభయం సర్వభూతేభ్యో దదామ్యేతద్వ్రతం మమ"
(శ్రీరామాయణం –యుద్ధకాండ– 18 –34)

(ఒకసారి శరణు పొందినవానికి, "నీకు దాసుడను అయ్యాను" అని ప్రార్థించేవానికి అన్ని ప్రాణులనుండి అభయాన్ని ఇస్తున్నాను. ఇది నాకు వ్రతం) అనే ప్రమాణాన్ని అనుసరించి,

"అవగాహ్యార్ణవం స్వప్స్యే సౌమిత్రే! భవతా వినా,
కథంచిత్ ప్రజ్వలన్ కామః స మాం సుప్తం జలే దహేత్"

(శ్రీరామాయణం –యుద్ధకాండ– 5 –92)

(లక్ష్మణా! (నిన్ను చూడడం వల్ల సీతయొక్క స్మరణ నాకు వస్తున్నందు వల్ల) నిన్ను విడచి పెట్టి, సముద్రంలో దిగి నిద్రపోబోతున్నాను. చాలా జ్వలించే ఆ కామాగ్ని అనేది జలంలో నిద్రించే నన్ను బాధ పెడుతూ దహిస్తుంది) అని తనను ఆశ్రయించినవారిని రక్షించడమే వ్రతంగా కలిగిన శ్రీరాముని గుణాలను తెలిసినది కావున, ఆమె ప్రాణాలను ధరించి ఉన్నది. "కొంచెం ప్రేమను కలిగినవారిని కూడా ఏనాడు చేయి విడవడు"– అని, "వారిని చేయి విడువవలసివస్తే నేను ప్రాణాలను ధరించి నిలువలేను" అని కదా, శ్రీరాముడు మాటిమాటికి చెప్పాడు.

"అప్యహం జీవితం జహ్యాం త్వాం వా సీతే సలక్ష్మణామ్,
న హి ప్రతిజ్ఞాం సంశ్రుత్య బ్రాహ్మణేభ్యో విశేషతః"

(శ్రీరామాయణం –ఆరణ్యకాండ –10 –19)

(సీతాదేవి నేను ప్రాణాలను, లక్ష్మణునితో పాటుగా నిన్ను కూడా విడిచి పెడతానే తప్ప, నేను చేసిన ప్రతిజ్ఞను విడువను అందులోను, విశేషంగా బ్రాహ్మణులకు ఇచ్చిన ప్రతిజ్ఞను విడువను) అని ఈమె దగ్గరనే చెప్పాడు కదా. అందుచేత, సీత ప్రాణాలను ధరించి ఉండడంలో ఏ కొరత లేదు. కాని, ఈ శ్రీకృష్ణుడు అటువంటివాడు కాడు– అని భావం.

"రామస్య వ్యవసాయజ్ఞా" అనే శ్రీరామాయణ శ్లోకంలో "లక్ష్మణస్య చ ధీమతః", (ధీమంతుడైన లక్ష్మణుని నిర్ణయాన్ని తెలిసినది) అని చెప్పినదానిలో తాత్పర్యం ఏమంటే, శ్రీరాముడు పత్ని అయిన తన మాటకు కట్టుబడి, మాయామృగాన్ని మోసాన్ని చేసే మారీచుడు అని తెలియకుండా, అతని వెంట వెళ్లి పట్టుకోవాలని ప్రయత్నించినప్పుడు, "ఇది మాయామృగం" అని చెప్పేటట్టుగా ఆ స్థితిలో కూడా స్పష్టమైన జ్ఞానాన్ని కలిగినవాడై ఉండే ధీమంతుడైన లక్ష్మణుని స్థిర నిశ్చయాన్ని తెలిసినందువల్ల, సీతాదేవి కలతను పొందలేదు –అని భావం.

(నాత్యర్థం క్షుభ్యతే దేవీ) "సీతాదేవి కొంచెం కూడా కలత పొందలేదు" అనే దానిలో అని తాత్పర్యం ఏమంటే, శ్రీరాముడు తన తలపై పెట్టుకుని పొగిడేటట్లుగా అతనికి చాలా ప్రియమైనదై ఉన్నందువల్ల, కలతను పొందడానికి కారణాలు ఉన్నప్పటికీ, కొంచెం కూడా కలతను పొందలేదు. అందువల్లనే ప్రాణాలు పోయే స్థితిలో ఉన్నప్పటికీ ప్రాణాలను ధరించింది– అని భావం.

(గంగేవ జలదాగమే) వర్షాకాలంలో గంగానది వలె –అని అర్థం. దీని తాత్పర్యం ఏమంటే, నిరంతరంగా వర్షం కురిసే వర్షాకాలంలో కూడా గంగానది కొంచెం కూడా కాలుష్యాన్ని పొందకుండా తేటగానే ఉండేటట్లే, సీతాదేవి కూడా కొంచెం కూడా కలతను పొందకుండా ఉన్నది –అని తాత్పర్యం.

(ఆయర్ పాడి కవర్ న్దుణ్ణుమ్ కారేఱుழக్క ఉழక్కుణ్డు) శ్రీరామావతారంలో అతని గుణాలను అనుసంధించి సీతాదేవి ప్రాణాలను ధరించినట్లుగానే, , శ్రీకృష్ణుని దుష్టతనంతో పుండుపడినవారికి ప్రాణాలను ధరించి ఉండడం సాధ్యమా? రేపల్లెలో ఐదు లక్షల ఇళ్ళు ఉన్నాయి. వాటిలో ఉండే కన్యలు అందరి విషయంలో కల ప్రేమను అంతటినీ ఏకముఖంగా నా ఒక్కదాని విషయంలోనే చేస్తే, నాకు ఏ విధంగా బ్రతకడం సాధ్యం అవుతుంది?

(తళర్ న్దుమ్ ముఱిందుమ్ కిడప్పేనై) నల్లని పొగరుటెద్దువంటి అతడు ఐదు లక్షల ఇళ్లలో ఉండే కన్యల మనసులను అపహరించి, వారిని బాధపెట్టేటట్లుగానే, నా మనసును కూడా ఏ దయ లేకుండా సొక్కేటట్లుగా అనుభవించగా, దానివల్ల నా సంది బంధాలన్నీ ఊడిపోయి, ఈమెను ఒక రూపంలో చూడడం సాధ్యం కాదు –అని చెప్పేటట్లుగా క్లేశపడుతూ ఉండే నన్ను– అని అర్థం.

(ఆరావముదమ్ అనైయాన్ తన్ అముద వాయిల్ ఊఱియ నీర్) శ్రీరామాయణంలో హనుమంతుడు తీసుకుని వచ్చిన సంజీవని పర్వతంలో విశల్య

కరణి అని, సంధాన కరణి అని రెండు మూలికలు ఉన్నాయి. విశల్య కరణి రాక్షసుల చేత కొట్టబడిన వానరసేనల శరీరాలలోకి చొచ్చుకొని పోయిన బాణాలను బయటకు తీసినది. సంధాన కరణి ఆ బాణాల వల్ల ఏర్పడిన గాయాలను నయం చేసింది. ఈమె తనకు అత్యప్తామృతంవంటి శ్రీకృష్ణుని విశల్య కరణిగాను, అతని అధరామృతంలో ఊరిన జలం సంధానకరణిగాను కావాలి అని కోరుతున్నది. లేక, "ఆరావముదమ్ అనైయాన్" అని అన్నందు వల్ల శ్రీకృష్ణుని విశల్యకరణగాను, సంధాన కరణిగాను కూడా భావిస్తున్నది– అని చెప్పవచ్చు.

(తన్ అముద వాయిల్ ఊఱియ నీర్ తాన్ కొణర్ న్దు) వక్షస్సులో తీసుకుని వచ్చి పోర్లించండి" అని ముందు పాశురంలో చెప్పినట్లుగా, పలు అవయవాల సంబంధాన్ని కలిగిన మాలను తీసుకొని రావడం సాధ్యం కాకపోయినప్పటికీ, అతని అధరం అనే ఒక అవయవంలో ఉండే జలాన్ని అయినా తీసుకొని రండి" అని అంటున్నది.

(పులరామే పరుక్కి) నా శరీరం వరుగై ఎండిపోనట్లుగా, ఆ నీటిని తీసుకుని వచ్చి జల్లి, దానిని నేను తాగేటట్లుగా చేసి–అని అర్థం. పాముకాటు మొదలైనవాటికి ఉమ్మునీరు మందు అయినట్లుగానే, ఈమె తన వ్యాధి కూడా శ్రీకృష్ణుని నోటిలో నుండి ఊరిన అధరామృతంతో తీరుతుంది– అని అంటున్నది.

(ఇళైప్పై నీక్కీరే) నా స్థితికి పరిహారంగా అతనినే తీసుకొని రావాలి. అది చేయడం సాధ్యం కానందు వల్ల, ఈ జలాన్ని అయినా తీసుకొని వచ్చి, నా శ్రమను అయినా తీర్చండి– అని అంటున్నది. విషపు గాయానికి నోటి మందును ఇచ్చి తీర్చేటట్లే, ఈమె వ్యాధి కూడా శ్రీకృష్ణుని అధరామృతాన్ని పురస్కరించుకొని తీర్చవలసినట్లుగా ఉన్నది కదా.

★★★★★

అழிలుమ్ తొழిలు మురుక్కాట్టాన్ అఞ్జే లెన్నానవ నొరువన్
తழுవి ముழுశి ప్పుకున్దెన్నై చ్చుற்றி చ్చుழన్లు పోకానాల్
తழైయిన్ పొழిల్వాయ్ నిరైప్పిన్నే నెడుమాలూతి వరుకిన్ఱ
కుழలిన్ తుళైవాయ్ నీర్ కొణ్డు కుళిర ముకత్తు త్తడవీరే. 5

అழిలుమ్ = రోదించినా, తొழிలుమ్ = నమస్కరించినా, ఉరు కాట్టాన్ = తన రూపాన్ని చూపనివాడై, అఞ్జేల్ ఎన్నానవన్ = (రూపాన్ని దర్శింపజేయకపోయినా), "భయపడవద్దు'' అనే మాటనైనా పలుకని వాడైఉండే, ఒరువన్ = ఒక మహానుభావుడు (శ్రీకృష్ణుడు), ఎన్నై తழுవి ముழுశి = నన్ను తడవి దగ్గరగా చేర్చి కౌగలించుకొని, శుற்றి చ్చుழన్లు = ముందు వెనుక చుట్టుకొని ఉండే, పోకాన్ = పోకుండా ఉన్నాడు, ఆల్ = అయ్యో ! (ఇది నిజమైన అనుభవం కాకుండా, మానసానుభవమాత్రం అయిన దర్శనం కనుక దుఃఖం), తழైయిన్ పొழిల్ వాయ్ నిరైపిన్నే = పశుబృందాల వెనుక భాగంలో, నెడు మాల్ = ఆశ్రితవ్యాముగ్ధుడైన శ్రీకృష్ణుడు, ఊతి వరుకిన్ఱ = ఊదుతూ వచ్చే, కుழలిన్ తుళైవాయ్ = పిల్లనగ్రోవి రంధ్రాలలో ఉండే, నీర్ కొణ్డు = నీటిని కొనివచ్చి, ముకత్తు = నాముఖంలో, కుళిర తడవీర్ = చల్లగా పూయండి.

అవ:- అఞ్జామ్బాట్టు. (అழிలు మిత్యాది) ఎనక్కే కూటాయిరుక్కుమతు కిడైయా తాకిల్ వెఱున్దరైయిలే పోకిఱవఱ్ఱైయాకిలుమ్ కొడువన్దు ఆశ్వసిప్పిక్క ప్పారుఙ్గోళ్ ఎన్గిఱాళ్.

సంస్పృశేయం సకామాహం తథా కురు దయాం మయి"
(శ్రీరామాయణం– సుందరకాండ– 40–3)

(బాధతో వాడిన నా అవయవాలతో నేను ఆ నరశ్రేష్ఠుడైన శ్రీరాముని ఆశతో తాకేటట్లుగా నీవు నా విషయంలో అనుగ్రహాన్ని చూపించాలి) అని చెప్పినట్లుగా, ఈ శరీరంతో శ్రీకృష్ణుని ఆలింగనం చేసుకోవడాన్ని ఆశపడి, దానిని పొందలేక, ఇక పరమపదానికి వెళ్లి, వేరొక శరీరాన్ని పొంది, పరమపదనాథుని ఆలింగనం చేసుకోవడం అనేది నాలుగు వైపులా నాలుగు అగ్నులు, పైన సూర్యుడు అని ఈ విధంగా పంచాగ్నులు దహిస్తూ ఉండగా, మధ్యలో నిలచి తపం చేసిన మునులు ఫలాన్ని పొందినట్లుగా ఉంటుంది– అని భావిస్తున్నది.

(శెమ్మై ఉడైయ తిరుమార్విల్) ఆలింగనం చేసుకోవడానికి ఆరంభిస్తే, కాదనని బుజుత్వాన్ని అతని కలిగిన వక్షఃస్థలంలో– అని అర్థం.

(శేర్త్తానేలుమ్) పాశురంలో చివర ఉండే "మిగ నన్రు" అనే ప్రయోగం నుండి "నన్రు" అనే పదాన్ని అన్వయించుకోవాలి. స్వరూపానికి అనురూపుడైన స్వామి అయిన అతని వక్షస్సుతో చేర్చి ఆలింగనం చేసుకోవడమే ఈమెకు ప్రయోజనం కనుక, "నన్రు" అని అంటున్నది. "ఏలుమ్" అని అన్నందు వల్ల "అది జరగదు" అని సందేహం తోస్తున్నది. ఆ విధంగా చేయకపోయినా, వేరు దేనినైనా చేసినవాడైతేకూడా చాలా మంచిది– అని అంటున్నది, ఇకపై.

(ఒరు నాన్డు మెయ్మ్మై శొల్లి) "ఏలా ప్పొయ్ గళ్ ఉరైప్పానై" (నాచ్చియార్ తిరుమొழி –14–3) (వ్యర్థంగా అసత్యాలను పలికేవానిని) అనే విధంగా ఇతడు ఎల్లప్పుడూ అబద్ధాలను చెప్పడంలోనే అలవాటు పడినవాడు అయినప్పటికీ ఒకసారి కూడా సత్యాన్ని చెప్పకూడదు– అనే నిర్బంధం లేదు కదా. ఏనాడైనా ఒకనాడు సత్యాన్ని చెప్పవచ్చు కదా. ఇతడు ఎప్పుడూ చెప్పే అసత్యం ఏమి? అంటే, ఈమెతో కూడి ఉండేటప్పుడు మనస్సులో విశ్లేషించాలని భావించే, " నిన్ను విడచిపెట్టను. విడిచిపెడితే బతుకలేను "అనే విధంగా ఉండే మాటలను చెప్పడం. ఈ విధంగా కాకుండా, ఏనాడైనా ఒకనాడు సత్యాన్ని పలికి,

(ముగమ్ నోక్కి విడై తాన్ తరుమేల్ మిగ నన్దే) చుట్టుపక్కల అంతా చూచి, ఓరగా చూడకుండా, ముఖాన్ని నేరుగానే చూచి, " నాకు నీ విషయంలో ప్రేమ లేదు. నిన్ను విడిచి పెట్టాను. నీవు వెళ్ళిపో" అని మన ఇష్టం వచ్చినట్లుగా విడచి పెట్టినవాడైతే, అది చాలా మంచిది

(శేర్త్తానేల్ నన్డు, విడై తాన్ తరుమేల్ మిగ నన్డు) తన వక్షస్థలంతో నా వక్షస్సు సంశ్లేషించేటట్టుగా మనసారా కౌగలించుకున్నవాడైతే, మంచిది. నీవు నాకు అక్కరలేదు, వెళ్ళిపో– అని నా ముఖాన్ని చూచి, నన్ను పంపించేవాడైతే ఇంకా మంచిది. ఇది ఏ విధంగా? అని అంటే, ఇతనిని ఆలింగనం చేసుకోవడానికి ఆశపడి, ఇతనిచే ఆలింగనం చేసుకోబడినా, తరువాత ఒకనాడు ఇతడు ఈమెను విశ్లేషించడం నిశ్చయం కనుక, మళ్ళీ విశ్లేషంతో బాధను పొంది, ఆలింగనం చేసుకోవాలి అని ఆశపడి, ఈ విధంగానే అంతు లేని దుఃఖం అనువర్తిస్తుంది. " నీవు వెళ్ళిపో" అని విదిలించి కొడితే, ప్రాణాలను విడిచిపెట్టి, ఈ దుఃఖం నుండి సమూలంగా విడుదలను పొందవచ్చు కనుక, అదే చాలా మంచిది" అని తాత్పర్యం. సీతాదేవి పూర్ణగర్భిణిగా ఉండేటప్పుడు, ఒక చాకలివాడు ఏదో ఒక మాటను చెప్పాడు అనే కారణంతో మళ్ళీ ఆమెతో కలువడానికి అవకాశం లేని విధంగా శ్రీరాముడు ఆమెను అరణ్యాలకు పంపించి వేయడంవంటి విశ్లేషం ఇది.

★★★★★

అల్లల్ విళైత్త పెరుమానై ఆయర్పాడిక్కణివిళక్కై
విల్లిపుతువై నకర్ నమ్బి విట్టుశిత్తన్ వియన్ కోతై
విల్లై త్తొలైత్త పురువత్తాళ్ వేట్కై యుఱ్ఱు మిక విరుమ్బుమ్
శొల్లై త్తుతిక్కవల్లార్కళ్ తున్బక్కడలుళ్ తువళారే **10**

పతిన్మూన్ఱామ్ తిరుమొழి ముఱ్ఱిఱ్ఱు

విల్లై తులైత్త = వింటిని జయించిన, పురువత్తాళ్ = కనుబొమలను కల్గినది, విల్లి పుతువై నకర్ నమ్బి విట్టుశిత్తన్ వియన్ కోతై = శ్రీవిల్లిపుత్తూర్‌కు నాయకులైన పెరియాழ్వార్ల కుమార్తె, ఆశ్చర్యగుణశాలిని అయిన ఆణ్డాళ్, అల్లల్ విళైత్త పెరుమానై= తిరువాయ్ప్పాడి అంతా తుంటరితనాన్ని చేసి, దానివల్ల గొప్పతనాన్ని పొందినవాడు, ఆయర్ పాడిక్కు అణి విళక్కై = రేపల్లెకు మంగళదీపంవలె ప్రకాశకుడు అయిన శ్రీకృష్ణుని, వేట్కై ఉఱ్ఱు = ఆశపడి, మిక విరుమ్బుమ్ శొల్లై = అత్యంతాభినివేశం స్ఫురించేటట్లుగా పల్కిన ఈ పాశురాలను, తుతిక్క వల్లార్ = కీర్తించి, పఠించగల్గిన వారు, తున్బమ్ కడలుళ్ తువళార్ = సంసారసముద్రంలో చిక్కుకొని క్లేశపడరు.

వ్యా :- నిగమత్తిల్ - **(అల్లల్ విళైత్త పెరుమానై) "బహవో నృప ! కల్యాణగుణాః పుత్రస్య సన్తి తే" (రామా.అయో.2-26)** ఎన్ఱు- తిరువయోధ్యై రామగుణఙ్గళిలే కైయడి యుణ్డు మఱ్ఱొన్ఱఱియాతిరుక్కుమాపోలేయాయ్త్తు త్తిరువాయ్-ప్పాడియిలుళ్ళార్ కృష్ణన్ తీమ్బిలే కైయడి యుణ్డార్ కళాయిరుక్కుమ్బడి. ఊరై మూలై యడియే నడన్దు **"వెణ్ణెయ్ పెణ్గళ్ ఇవై కళవుపోయ్త్తు". "పాలుమ్ పతిన్ కుడఙ్గణ్ణిలేన్" (పెరి.తిరు-10-7-2)** ఎన్ఱు శొల్లుమ్బడి [1]పెరియాழ్వార్ వార్తై పణ్ణిడియాయ్త్తు వర్తిప్పతు. **(అయర్ పాడిక్కణివిళక్కై)** ఇవన్ తీమ్బుక్కిలక్కాకాతపోతు ఊరాక ఇరుణ్డాయ్త్తు క్కిడప్పతు. రామగుణఙ్గళ్ వేమ్బాయ్, ఇవన్ తీమ్బుకళ్ కరుమ్బాయ్. ప్రకాశత్తైయుమ్ పణ్ణవాయ్త్తు త్తిరివతు. **(విల్లిపుతువై యిత్యాది)** ఇవళుడైయ విరుప్పత్తిల్ ఊఱ్ఱమాయ్త్తు చ్చొల్లి త్తలైక్కట్ట ప్పార్క్కిఉతు. ఇవ్వళవాన ప్రావణ్యాతిశయత్తుక్కెల్లామ్ వాయ్త్తలై పెరియాழ్వార్ వయిఱ్ఱిల్ పిఱప్పాయ్త్తు.

(విల్లై త్తొలైత్త పురువత్తాళ్) తన్నోడు సామ్యమ్ కొణ్డాడియిరుక్కుమవై యెల్లామ్ అழిక్కుమ్బడియాయాయ్త్తు అవయవశోభై యిరుక్కుమ్బడి. విల్తాన్ ఒప్పాక ప్పోరాత పడియాన పురువత్తై యుడైయవళ్. **(వేట్కైయుఱ్ఱు మిక విరుమ్బుమ్ శొల్లై)** అభినివేశమానతు విఞ్జి, అతుతాన్ **"ఎన్ఱనళవన్ఱాల్ యానుడైయ వన్బు" (ఇరణ్డామ్ తిరు-100)** ఎన్గిఉపడియే- ఆశ్రయత్తళవల్లాతపడి అభినివేశత్తై యుడైయళాయ్ చ్చొన్న

అవళుడైయ పాశురత్తై. "భగవదనుభవమ్ వழிన్దు పుఱప్పట్ట శొల్" ఎన్ఱు తోన్ఱుమ్బడి యిరుక్కై. (శొల్లై త్తుతిక్క వల్లార్కళ్) [2]ఇవన్ ఇప్పోతాక ఇవళుడైయ విరుప్పత్తై సమ్పాదిక్క ఎన్ఱాల్ శెయ్యప్పోకాతే, అప్పడి భావబన్ధముడైయళాయ్ చ్చొన్న అవళుడైయ పాశురత్తై చ్చొల్ల అమైయుమ్. (తున్బక్కడలుళ్ తువళారే) సంసారమాకిఱ దుఃఖసాగరత్తిలే, మృదువాయిరుప్పతొరు కొழுన్దై అగ్నియిలే ఇట్టాఱ్పోలే, తువణ్డు నోవుపడాతే, ఇవళ్ పట్ట క్లేశమెల్లా మాక ఇవళ్ పాశురమాత్రత్తై చ్చొన్నవర్కళ్ ఇవళాశైప్పట్ట పొరుళ్ పెఱువర్కళ్.

పతిన్మూన్ఱామ్తిరుమొழி వ్యాఖ్యానమ్ ముఱ్ఱిఱ్ఱు

అరు :- అత్తామ్బాట్టు - నిగమత్తిల్ (క్రైయడి యుణ్డు)- ఈడుపట్టు. (వార్త్తై పణ్) వార్త్తైప్రకారత్తుక్కు, అడియాక - హేతువాక. ప్రబన్ధఙ్గళిలే శొల్లుకిఱ శ్రీసూక్తికళుక్కు హేతువాయ్త్తు అవన్ వ్యాపార మెన్ఱపడి. (ఇవన్ తీమ్బుకళ్ కరుమ్బాయ్, ప్రకాశత్తైయుమ్) ఎన్ఱ సముచ్చయత్తుక్కు చ్చేర "అణివిళక్కు" ఎన్ఱు పదత్తై ప్పిరిత్తుక్కొళ్వతు. (ఇవన్ పేర్క్క) ఇచ్చేతనన్ ఇప్పాశురత్తై క్కఱ్ఱానెన్ఱాల్.

అరువ్బదమ్ ముఱ్ఱిఱ్ఱు

పదవ పాశురం –

అవతారిక– "ఈ దశకాన్ని అభ్యసించినవారు నావలె బాధపడకుండా, ఆనందాన్ని పొందుతారు"– అని దశక ప్రయోజనాన్ని పలికి, దశకాన్ని ముగిస్తున్నది.

వ్యాఖ్యానమ్– (అల్లల్ విళైత్త పెరుమానై)

"తే తమూచుః మహాత్మానం పౌరా జానపదై స్సహ,
బహవో నృప కల్యాణగుణాః పుత్రస్య సంతి తే"

(శ్రీరామాయణం– అయోధ్యాకాండ –2– 26)

(నగరంలోనూ, గ్రామాలలోను ఉండే జనాలతో కూడినవారు మహాత్ముడైన దశరథునితో ఈ క్రింది విధంగా "మహారాజా! నీ పుత్రుడు అయిన శ్రీరామునిలో అనేక కళ్యాణ గుణాలు ఉన్నాయి– అని చెప్పారు) అనే విధంగా

అయోధ్యలో ఉండేవారు అందరూ శ్రీరాముని గుణాలలో ఆకర్షితులై, వేరొక దానిని దేనిని తెలియనివారై ఉండేటట్లుగా, రేపల్లెలో ఉండేవారు అందరూ కృష్ణుడు చేసే తుంటరితనాలలో అభినివేశాన్ని పొందినవారు అయ్యారు. శ్రీరాముడు తన కళ్యాణ గుణాలతో ప్రజల మనసులకు మధురమై ఉండేటట్లుగానే, శ్రీకృష్ణుడు ఊరిలో ఇష్టం వచ్చినట్లుగా తిరిగి, వెన్నను, గొల్ల కన్యలను దొంగతనం చేశాడు. " పాలుమ్ పదిన్ కుడమ్ కండిలేన్" (పెరియ తిరుమొழி– 10– 7– 2) (అది కుడలలో పెట్టిన పాలను నేను చూడలేకున్నాను) అని చెప్పినట్లుగా, పెద్ద అనర్థాలను కలిగిస్తూ ఉండి, అందువల్ల గొప్పతనాన్ని పొందినవాడు కదా.

(ఆయర్పాడిక్కు అణివిళక్కై) ఈ విధంగా శ్రీకృష్ణుడు అనర్థన్ని కలిగించిన గొప్పవాడై ఉన్నందువల్లనే రేపల్లెకు ఒక మంగళ దీపంగా ప్రకాశించాడు. ఇతడు తుంటరితనాన్ని చేయనప్పుడు ఊరంతా చీకటి అయిపోతుంది కాబోలు.

(అణివిళక్కై) ఇతడు చేసే తుంటరి పనులు అన్నీ వారికి చెరకువలె మధురంగా ఉన్నందువల్ల, రేపల్లెలో ఉండేవారికి ఇతడు అలంకారం అయ్యాడు. రామగుణాలు అక్కడ వేపవలె చేదు అయ్యాయి. ఇతని తుంటరి పనులు ఆ ఊరికే దీపంవలె ప్రకాశాన్ని ఇచ్చేటట్లుగా తిరిగాడు.

(విల్లి పుదువై నగర్ నంబి విట్టుశిత్తన్ వియన్ కోదై విల్లై త్తొలైత్త పురువత్తాళ్ వేట్కై ఉற்று మిగ విరుంబుమ్ శొల్లై) ఈ గోదాదేవికి కల ఆశలోని నిశ్చయమే ఈ దశకంగా నడచి ఇప్పుడు ముగుస్తున్నది. ఇటువంటి విధంగా ఈమె చాలా ఆశపడడానికి కారణం పెరియాళ్వారుల కడుపున పుట్టడమే –అని అంటున్నది.

(విల్లై త్తొలైత్త పురువత్తాళ్) వింటిని ఉపమానంగా చెప్పడానికి వీలులేనిదై ఉండే కనుబొమ్మలను కలిగినది– అని అర్థం. వస్తువులు అన్నీ పాడైపోయేటట్లుగా ఈమె అవయవ శోభ ఉన్నది.

(వేట్కై ఉற்று మిగ విరుంబుమ్ శొల్లై) ఈమెకు కల ప్రేమ అనేది వృద్ధి చెంది, "ఎన్దళవన్ఱాల్ యానుడైయ అన్బు" (ఇరండామ్ తిరువందాది–100) (నాకు భగవంతునిపై కల ప్రేమ నా అవధిలో లేదు) అనే విధంగా దానికి ఆశ్రయం అయిన ఆత్మయొక్క అవధిని కూడా దాటి, చాలా గొప్ప ప్రేమయై పరిణమించి, దాని కారణంగా చెప్పిన ఆమె పాశురాలను –అని అర్థం. " భగవంతుని గూర్చిన అనుభవం బహిర్గతమై, వ్యక్తమైన వాక్కులు ఇవి –అని తెలిసేటట్లుగా ఉన్నది.

(శొల్లై త్తుదిక్క వల్లార్గళ్) సంసారి జీవుడు ఇప్పుడు ఈమె మనోరథాన్ని ఎంతగా ప్రయత్నించినా పొందడం సాధ్యం కాదు. ఆ విధంగా గొప్ప ప్రేమను కలిగినదిగా చెప్పబడిన ఆమె యొక్క పాశురాలను చెబితే చాలు.

(తున్బ క్కడలుళ్ తువళారే) సంసారం అనే దుఃఖసముద్రంలో పడి ఉండే వీరు చాలా మెత్తగనాన్ని కలిగిన ఒక చిగురును నిప్పులో పెట్టినట్లుగా తపించి బాధను పొందకుండా, తల్లి అయిన ఈమె పడిన దుఃఖం తమకు కూడా చెందినది అయినందున, తాము కూడా ఈమె వలె క్లేశపడవలసిన ఆవశ్యకత లేకుండా, ఈమె చెప్పిన పాశురాన్ని మాత్రం చెప్పినవారు ఈమె ఆశపడిన భగవంతుని అనుభవాన్ని పొందుతారు.

పదమూడవ దశక వ్యాఖ్యానానికి అనువాదం ముగిసింది

పదినాలామ్ తిరుమొ*ఴి* - పట్టి మేయ్ న్దు

అవ : - ప్రాప్యప్రాపకజ్ఞళై నిష్కర్షిత్తు అన్ద ప్రాప్యత్తై అప్పోతే లభిక్కప్పెఱామైయాలే కణ్ణాఞ్జు*ఴ*లైయిట్టు క్కామన్ కాలిలే వి*ఴు*న్దు, అనన్తరమ్ శి*ఱ్ఱి*లి*ఴై*త్తు, పనినీరాడి, కూడలి*ఴై*త్తు, కుయిల్ వార్తై కేట్టు, సాక్షాత్కరిక్కవేణు మెన్నుమ్ ఆశై పిఱన్దు, అప్పోతే కిడైయామైయాలే స్వప్నానుభవత్తాలే ధరిత్తు, అతుతాన్ విశదమాయిరామైయాలే అవ్వనుభవత్తుక్కు దేశికరాన శ్రీపాఞ్చజన్యా*ఴ్*వానై వార్తై కేట్టు, మేఘదర్శనత్తాలే నొన్దు అమ్మేఘజ్ఞళై వార్తై కేట్టు, రామావతారత్తుక్కు అఙ్గు నిన్ఱుమ్ వన్ద తిరువడితన్నైయే తూతువర విట్టాప్పోలే అమ్మేఘజ్ఞళ్ తన్నైయే తూతువిట్టు, అవ్వార్ధావిల్ పదార్థజ్ఞళ్ అవనుక్కు స్మారకమాయ్ బాధిక్క వొరుప్పట్టపడి శొల్లి, అవైతాన్ ముఱుక నిన్ఱు నలిన్దమై శొల్లి, పెరియా*ఴ్*వార్ వయి*ఱ్ఱి*ల్ పిఱప్పిలుమ్ అనవ్ "న త్యజేయమ్" (రామా.యుద్ధ-18-3) ఎన్ఱ వార్తైయిలుమ్ అతిశఙ్కై పణ్ణి, అవన్ వార్తైపొయ్యానాలుమ్ "పెరియా*ఴ్*వార్ వయి*ఱ్ఱి*ల్ప్పిఱప్పు నమక్కు త్తప్పాతు ఫలిక్కుమ్" ఎన్ఱు అధ్యవసిత్తు, అవన్ పడియాలు మి*ఴ*క్కవేణ్డా వెన్ఱు తెళిన్దు, పిన్నైయుమ్ ఇ*ఴ*వోడే తలైక్కట్టి, అతువుమ్ ఫలియామైయలే తానే పోక వొరుప్పట్టు త్తనక్కు క్కాల్నడై తారాతపడి బలహాని మిక్కు క్కాల్నడై తరువారై 'ఎన్నై అద్దేశత్తిలే కొడుపోయ్ ప్పొకడుఙ్గోళ్" ఎన్ఱుమ్, "అతు మాట్టికోళాకిల్ అవనోడు స్పర్శముళ్ళ తొరు పదార్థత్తై క్కొడువన్దు ఎన్నై స్పర్శిప్పిత్తు అశ్వసిప్పియుఙ్గోళ్" ఎన్ఱుమ్ నిన్ఱతు- కీ*ఴ్*;

ముతల్ తన్నిలే అవనే రక్షక నెన్ఱు అధ్యవసిత్తిరుక్కుమ్ కుడియిలే పిఱక్కచ్చెయ్ తేయుమ్ తానే నో*ఱ్ఱు* ప్పెఱవేణ్డుమ్బడియితే ఇవళుక్కు పిఱన్ద విడాయ్. ఇప్పడిప్పట్ట విడాయై యుడైయళాయ్ ఇవళ్తాన్ ప్రాప్యప్రాపకజ్ఞళవనే ఎన్నుమిడమ్ నిష్కర్షిత్తు, అనన్తరమ్ పె*ఱ్ఱ*ల్లతు నిఱ్కవొణ్ణాతపడియా యాయ్త్తు ప్పిఱన్ద దశై.

ఇవ్వళవు ఆ*ఱ్ఱా*మై పిఱక్కచ్చెయ్తేయుమ్ "అవ్వరుకిల్ పేఱు సాత్మిక్కుమ్బొతు ఇన్నమ్ ఇతుక్కవ్వరుకే యొరు పాకమ్ పిఱక్కవేణుమ్, అమత్తిల్ శోఱుపోలే యాక వొణ్ణాతు; పరమభక్తిపర్యన్తమాక ప్పిఱప్పిత్తు ముకజ్ఞాట్టవేణుమ్" ఎన్ఱు అవన్ తా*ఴ్*క్క; అనన్తరమ్ ఆ*ఱ్ఱా*మై కరై పురణ్డు పెఱిల్ జీవిత్తుమ్, పెఱావిడిల్ ముడియుమ్బడియాయ్, నిర్బన్ధిత్తాకిలుమ్ పెఱవేణ్డుమ్బడియాక, 'ఎన్నవా వఱ చ్చూ*ఴ్*న్దాయ్" (తిరువాయ్-10-10-10) ఎన్గిఱపడియే అవనుమ్ వన్దు ముకమ్ కాట్టి విషయీకరిక్క; పిఱన్ద విడాయుమ్ అతుక్కనురూపమాక పె*ఱ్ఱ* పేఱుమ్ ఓరాశ్రయత్తిలిట్టు ప్పేశవొణ్ణాతపడి అళవిఱన్దిరుక్కైయాలే "కణ్డీరే" ఎన్ఱు కేట్కిఱవర్కళ్ పాశురత్తాలుమ్, "కణ్డోమ్" ఎన్ఱు ఉత్తరమ్ శొల్లుకిఱవర్కళ్ పాశురత్తాలుమ్ తనక్కు ప్పిఱన్ద విడాయైయుమ్ పె*ఱ్ఱ* పే*ఱ్ఱై*యుమ్ అన్యాపదేశత్తాలే తలైక్కట్టుకిఱాళ్.

పదినాలామ్ తిరుమొழி - పట్టి మేయ్ న్దు

గోదాదేవికి తిరుప్పావై నుండి ఆరంభించి, గడచిన దశకం వరకు పలు విధాలైన మానసిక పరిపాకాలు ఏర్పడి, భక్తి పరిణతిని పొందిన విషయం చెప్పబడింది. ఈ దశకంలో అది పరమ భక్తిగా పరిణమించి, భగవత్ప్రాప్తి ఏర్పడి, పూర్ణతను పొందడం చెప్పబడుతున్నది. తిరుప్పావై లో "నారాయణనే నమక్కే పఱై తరువాన్" (నారాయణుడే మనకే ప్రాప్యాన్ని అనుగ్రహిస్తాడు) అని ఆరంభించి, మధ్యలో గొప్పగా భక్తులను అనుభవించి, చివరిలో "కఱవైకళ్" (27) అనే పాశురంలో సాధనాన్ని, " శిற்றம் శిఱు కాలే" (29) అనే పాశురంలో ప్రాప్యాన్ని తెలిపింది. ఈ విధంగా తిరుప్పావైలో ప్రాప్యప్రాపకాలను నిర్ణయించి పలికింది. అయితే, ఆ ప్రయోజనాన్ని అప్పుడే పొందలేనందువల్ల మోహాన్ని పొందినది.

నాచ్చియార్ తిరుమొழிలోని మొదటి దశకమైన "తైయొరు తింగళుమ్" లో కాముని పాదాలపై పడి, నోము నోచింది. "నామమాయిరమ్" అనే తరువాత దశకంలో బొమ్మరిళ్ళను కట్టి ప్రాప్యాన్ని పొందడానికి ప్రయత్నం చేసింది. "కోழி అழைప్పదన్ మున్నమ్" అనే అనంతర దశకంలో చన్నీళ్ళలో స్నానం చేసి, "తెళ్లియార్" అనే నాలుగవ దశకంలో కూడిక దైవాన్ని ప్రశ్నించి, "మన్ను పెరుమమ్ పుగழ்" అనే ఐదవ దశకంలో కోకిలను ప్రశ్నించి, ప్రయోజనాన్ని పొందాలని చూసింది. వీటివల్ల భగవంతుని సాక్షాత్తుగా దర్శించాలి– అనే ఆశ కలిగి, అప్పుడే ఆ విధంగా దర్శించలేనందువల్ల "వారణమాయిరమ్" అనే ఆఱవ దశకంలో శ్రీకృష్ణునితో వివాహం చేసుకున్నట్లుగా తాను కలలో అనుభవించినట్లు పలికి, ప్రాణాలను నిలుపుకొన్నది. అది అంతా స్వప్నంలో అనుభవమై స్పష్టంగా లేనందువల్ల, "కరుప్పూరమ్ నాఱుమో" అనే ఏడవ దశకంలో భగవదనుభవానికి దారి చూపించే శ్రీపాంచ జన్యాన్ని ప్రశ్నించింది. తరువాత "విణ్ణీల మేలాప్పు" అనే

ఎనిమిదవ దశకంలో అతని వర్ణంవంటి వర్ణాన్ని కలిగిన మేఘాలను చూసి, ఆర్తిని పొంది, వాటిని ప్రశ్నించి, రామావతారంలో శ్రీరాముని వద్ద నుండి వచ్చిన హనుమంతుని సీతాదేవి దూతగా పంపినట్లు, శ్రీవేంకటాచలంలోనుండి వచ్చిన ఆ మేఘాలనే దూతలుగా పంపించింది. తరువాత దశకమైన "శిందురచ్చెంబొడి"లో ఆ వర్షాకాలంలో కనిపించిన వస్తువులు అన్ని అతనిని గుర్తు చేసి, తనను బాధ పెట్టడం ఆరంభించడాన్ని పలికింది. "కార్ క్కోడల్ పూక్కాళ్" అనే తరువాత దశకంలో ఆ వస్తువులు తనను పూర్తిగా బాధించడాన్ని తెలిపి, "కుమరనార్ శొల్లుమ్ పొయ్యానాల్ నానుమ్ పిఱన్దమై పొయ్యన్నే" (నిత్య యౌవనాన్ని కలిగిన శ్రీకృష్ణుడు పలికిన చరమ శ్లోకం అసత్యమైతే, నేను పెరియాళ్వారుల కడుపున పుట్టడం కూడా అసత్యమే కదా) అనే పాశురంలో పెరియాళ్వార్ల కడుపున పుట్టడం, "మిత్రభావేన సంప్రాప్తం న త్యజేయం కథంచన" (శ్రీరామాయణం– యుద్ధకాండ– 18– 3) (మిత్రుడనే భావంతో నా దగ్గరకు వచ్చి ఆశ్రయించినవానిని నేను ఏ విధంగానూ విడచిపెట్టను) అనే సూక్తి శ్రీరామచమ శ్లోకం తన విషయంలో అసత్యమై పోతుందా? అని సందేహపడి, చివరిలో "నల్ల ఎన్ తోழி" అనే పదవ పాశురంలో "విల్లిపుదువై విట్టుశిత్తర్ తంగళ్ దేవరై వల్ల పరిశు వరువిప్పరేల్ అదు కాండుమే" (నాచ్చియార్ తిరుమొழி–10–10) (శ్రీవిల్లి పుత్తూరులో వేంచేసి ఉండే పెరియాళ్వార్లు తమ స్వామి అయిన శ్రీ రంగనాథుని తమకు వీలైన ఉపాయాలతో ఆహ్వానించగలిగినవారైతే, అప్పుడు స్వామిని మనం దర్శించగలం) అనే సూక్తి ద్వారా భగవంతుడు పలికిన మాట అసత్యమైనా, తనకు పెరియాళ్వారులతో ఉండే సంబంధం అనేది తనకు తప్పక ఫలాన్ని సిద్ధింప చేస్తుంది– అని నిశ్చయించుకున్నది. తరువాత గల "తామ్ ఉగక్కుమ్" అనే దశకంలో "శమ్మై యుడైయ తిరువరంగర్ తామ్ పణిత్త మెయ్ మ్మై పెరువార్తై విట్టుశిత్తర్ కేట్టిరుప్పర్" (నాచ్చియార్ తిరుమొழி–11–10) (ఋజుత్వాన్ని కలిగిన శ్రీరంగనాథుడు తాను పలికిన సత్యమైన చరమ శ్లోకాన్ని

పెరియాళ్వార్లు విని, దానిలో నమ్మకాన్ని కలిగి ఉన్నారు) అనే సూక్తి ద్వారా స్వామి ఋజుత్వాన్ని కలిగి ఉన్నవాడు కనుక, దానిని చూసినా నేను ఫలాన్ని కోల్పోవలసిన పనిలేదు– అని మనసులో నిశ్చయించుకున్నది. అప్పుడు అతడు వేగంగా వచ్చి తన దర్శనాన్ని అనుగ్రహించనందున, "శాదిప్పార్ అరినియే" (11–10) అని బాధతో దశకాన్ని పూర్తిచేసింది. ఈ విధంగా తాను ఆశించిన ప్రాప్యం ఫలించక తప్పదని నిశ్చయించుకున్న పెరియాళ్వారుల సంబంధం కూడా వేగంగా ఫలించడం కనిపించనందున, తానే స్వయంగా అతని దగ్గరకు వెళ్లాలని ప్రయత్నించినా, తాను ఆ విధంగా వెళ్లలేని రీతిలో బలహీని కలిగి ఉన్నందున, నడువగలిగినవారిని చూసి "నన్ను అతడు ఉండే చోటుకు తీసుకుని పోయి చేర్చండి"– అని "మ ற்றிరుందీర్ కట్కు" (12) అనే దశకంలోనూ, ఆ విధంగా చేయకపోయినా, అతనికి చెందిన వస్తువులలో దేనినైనా తీసుకొని వచ్చి, నాకు దానితో సంబంధాన్ని కలిగించి, నేను ప్రాణాలను ధరించేటట్లు చేయండి –అని "కణ్ణనెన్నుమ్" అనే 13వ దశకంలోను పలికింది.

జన్మించేటప్పుడే "భగవంతుడే రక్షకుడు" అనే నిశ్చయాన్ని కలిగి ఉండే ప్రపన్నకులంలో ఈమె పుట్టినప్పటికీ, తన స్వరూపానికి తగని విధంగా తానే నోము నోచి, అతనిని పొందవలసిన రీతిలో కదా, ఈమెకు స్వామి విషయంలో కలిగిన గొప్ప ప్రేమ ఉన్నది. ఇటువంటి గొప్ప ప్రేమను కలిగినదై, తిరుప్పావై ప్రబంధంలో "ప్రాప్యం, ప్రాపకం ఆ భగవంతుడే" అని నిశ్చయించుకొని, ఆ తర్వాత అతనిని పొందితే తప్ప ప్రాణాలను ధరించలేని విధంగా అయినది, ఈమెకు కలిగిన దశ.

ఇంతటి గొప్ప ప్రేమ ఈమెకు ఉన్నప్పటికీ, భగవంతుని అభిప్రాయం వేరే విధంగా ఉన్నది. ఈమెకు తన అనుభవం అనే ప్రాప్యం వంటబట్టాలంటే, ఇంతకంటే ఎక్కువగా ఈమె ప్రేమ వృద్ధి చెందాలి. తిన్న ఆహారం జీర్ణం కావడం సాధ్యం కాని అజీర్ణ దశలో ఆహారం పెడితే, ప్రాణానికి ముప్పు ఏర్పడేటట్లే, మహానందాన్ని జీర్ణం చేసికొనగలిగిన చాలా గొప్ప ప్రేమ అనే పరమ భక్తి ఈమెకు

కలిగితే తప్ప, ఈమె మహానందాన్ని భరించలేదు. అందుచేత "ఆ పరమ భక్తి కలిగిన తర్వాత దర్శనాన్ని అనుగ్రహించాలి" అనే భావంతో అతడు ఆలస్యం చేశాడు. ఆ తరువాత ఈమె భక్తి ఉత్కూలమై, అతనిని పొందితే ప్రాణాలను ధరించగలగడం, పొందకపోతే నశించి పోవడం అనే స్థితి కలిగి, అతనిని నిర్బంధించి అయినా పొందాలి– అనే స్థితి ఏర్పడింది. ఈ విధంగా పరమ భక్తి కలుగగానే, "ఎన్ ఆవా అఱ చ్చూழ்న్దాయ్" (నా ఆర్తి అంతా తీరేటట్లు నన్ను సంశ్లేషించావు) (తిరువాయ్ మొழி–10–10–10) అనే విధంగా పరమ భక్తి కలిగిన నమ్మాళ్వార్లకు భగవంతుడు తన సాక్షాత్కారాన్ని కలిగించినట్లే, ఈమెకు కూడా దర్శనాన్ని అనుగ్రహించి స్వీకరించాడు, ఈమెకు కలిగిన పరమ భక్తి, దానికి తగిన విధంగా ఈమె పొందిన గొప్ప మహానందం ఎవరూ మాటలతో చెప్పడానికి వీలు లేని రీతిలో అంతులేనివై ఉన్నందున, ఈ దశకంలోని ఒక్కొక్క పాశురంలోనూ మొదటి సగంలో "కణ్డీరే?" అని ప్రశ్నించే మాటగాను, రెండవ భాగం చివర "కండోమ్! "అని బదులు పలుకుతున్న మాటగాను, క్రమంగా తనకు కలిగిన పరమ భక్తిని, దానివల్ల తాను పొందిన మహానందాన్ని ఇద్దరు సంభాషించే విధంగా పలికి, ఈ నాచ్చియార్ తిరుమొழி అనే ఈ ప్రబంధాన్ని గోదాదేవి పూర్తి చేస్తున్నది.

ఈ గోదాదేవి ప్రపన్న కులానికి చెందినదై ఉండగా, పరమ భక్తి వరకు భక్తి పరిణమించిన తరువాతనే ఈమెకు భగవంతుడు తన సాక్షాత్కారాన్ని అనుగ్రహించాడు– అనిభావించినప్పుడు, ఈమె సాధన భక్తినిష్ఠ అని చెప్పవలసి వస్తుంది కదా –అని అంటే, సాధన భక్తి నిష్ఠలకు మించిన ఈమెకు భక్తి ఉన్నప్పటికీ, అది ఆర్తి చేత కలిగిన భక్తి తప్ప, భగవంతుని పొందడానికి సాధనం అనే భావనతో అనుష్ఠింపబడిన భక్తి కాదు. అందుచేత ఈమె భక్తి సాధన భక్తి కాదు. ఈమెది సిద్ధసాధన నిష్ఠ అయిన శరణాగతి అయినా, ఈమెకు ఉత్కూలమైన ఆశ కూడా ఉన్నది. ప్రపన్నులు అందరికీ భగవంతుడే ప్రాపకమై

ఆశ్రయించేటప్పుడు, ఆ స్వామి విషయంలో ఆశ కూడా ఉండి తీరాలి. ఆశ లేకపోతే అతనిని పొందడమే సాధ్యం కాదు. ఆ విధంగా అయితే, ఆ భక్తితోనే ప్రాప్యాన్ని పొందవచ్చు కదా! అని అంటే, సాధన భక్తిని అంగాలతో అనుష్ఠించి పూర్తి చేయడం అనేది దుష్కరమైనది. ఇంతే కాక, భగవంతునకు, తనకు మధ్య ఉండే భర్తృ భార్యా సంబంధాన్ని తెలిసినవారికి, భర్త తనతో పొందిన సుఖానికి కూలి అడిగే భార్య వలె, స్వరూపానికి విరుద్ధం కూడా. అందుచేత, భక్తిని ఉపాయం చేయడం అనేది సాధనంగా విడువదగినదే తప్ప, అత్యంత ఉన్నతమైన కళ్యాణ గుణాలను కలిగిన భగవంతుని విషయంలో భక్తి నిషేధించదగినది కాదు. ప్రపన్నునకు సమస్త కళ్యాణ గుణాలను కలిగినవాడైన భగవంతుడే ఉపాయం అవుతున్నాడు. ఆ గుణాలే ప్రాప్యం అవుతున్నాయి కూడా. "సోశ్నుతే సర్వాన్ కామాన్ సహ బ్రహ్మణా విపశ్చితా" (తైత్తిరీయం –ఆనందవ ల్లి– 1–2) (ముక్తుడు అన్ని కళ్యాణ గుణాలను సర్వజ్ఞుడైన బ్రహ్మతో పాటు అనుభవిస్తున్నాడు) అనే విధంగా పరమపదం వెళ్లినప్పటికీ అక్కడ భగవంతుని కళ్యాణ గుణాలే అనుభవించదగినవి అవుతున్నది కదా.

తనకు కలిగిన పరమ భక్తి, ఆ భక్తికి తగినట్లుగా తాను పొందిన మహానందం – అనేవి లోకంలో ఏ జీవుని విషయంలోనూ చూడడానికి వీలు కానిది అయినందున, "కండీరే" అని అంటూ ఒక్కొక్క పాశురంలోను పూర్వార్ధం చివర అడుగుతున్నది. స్వామిని దర్శిస్తే తప్ప ప్రాణాలు ధరించలేని తన పరమ భక్తిని "కండోమ్" అని ఉత్తరార్ధంలో వాక్కుతో బదులు పలుకుతున్నది. తాను పొందిన మహానందాన్ని కూడా తెలిపి, ఈ దశకాన్ని గోదాదేవి పూర్తి చేస్తున్నది. రేపల్లెలోని ఒక గోపికా భావనతో పలికినందున ఇది అన్యాపదేశ ప్రక్రియకు చెందినది. చివరి పాశురంలో "విట్టుశిత్తన్ కోదైశొల్" అని అన్నందున ఈ విధంగా పాశురాలను పాడినది గోదాదేవి అనే విషయం కూడా వ్యక్తం అవుతున్నది.

పదునాలుగవ దశకం అవతారికకు అనువాదం పూర్తి అయింది.

★★★★★

పట్టి మేయ్న్దోర్ కారేఱు పలతేవఱ్కోర్కీழ் క్కన్టాయ్
ఇట్టీఱిట్టు విళైయాడి ఇఙ్గే పోత క్కణ్డీరే ?
ఇట్టమాన పశుక్కళై యినితు మఱిత్తు నీరూట్టి
విట్టుక్కొణ్డు విళైయాడ విరున్దానత్తే కణ్డోమే. 1

ఓర్ కార్ ఏఱు = (శ్రీకృష్ణుడు అనే) నల్లని కోడె ఒకటి, పట్టి మేయ్న్దు = కావలిలో లేకుండా, యథేచ్ఛగా తిరుగుతూ, బలతేవఱ్కు = బలరామునకు, ఓర్ కీழ் కన్టు ఆయ్ = సాటి లేని తమ్ముడై, ఇట్టీఱిట్టు = సంతోషానికి వ్యక్తీకరణ రూపంగా పలు రీతుల్లోని కోలాహలాలను చేసి, విళైయాడి = క్రీడిస్తూ, ఇఙ్గే పోద = ఇక్కడికి రావడం, కణ్డీరే = చూచారా, ఇట్టమ్ ఆన = తనకు ఇష్టం అయిన, పశుక్కళై = పశువులను, ఇనితు = తృప్తిగా, మఱిత్తు = మచ్చిక చేసి, మేపి, నీర్ ఊట్టి = చన్నీటిని తాగించి, విట్టు క్కొణ్డు = (ఈవిధంగా వాటిని)మేపి, విళైయాడ = (ఆస్వామి) క్రీడించగా, విరున్దావనత్తే = బృందావనంలో, కణ్డోమ్ = దర్శించాము.

అవ :- ముతఱ్పాట్టు. "వానిళవరశాయ్", "విణ్ణాట్టవర్ మూతువర్" (తిరువిరు-2) ఎన్టు శొల్లుకిఱవర్కళ్ నియమిక్క అవర్కళాలే నియామ్యనాయ్, అవర్కళ్ "శూట్టునన్ మాలైకళ్ తూయన వేన్ది" (తిరువిరు-21) త్తజ్గళ్ స్వరూపత్తు క్కనురూపమామ్బడి పోతుపోక్కి యిరుక్కిఱవళవిలే, "తిరువాయ్ప్పాడియిలే వెణ్ణెయ్ తిరళానిన్టతు" ఎన్టుమ్; "నప్పిన్నైప్పిరాట్టి ప్రాప్తయౌవనై యానాళ్" ఎన్టుమ్ కేట్టు, అవ్విరుప్పు ఉణ్డతురుక్కాట్టాతే ఇఙ్గే వన్దవతరిత్తు; శ్రీబృన్దావనత్తిలే స్వైరసఞ్చారమ్బణ్ణి అత్తాలే తన్నిఱమ్ పఱ్ఱు త్తిరికిఱపడి.

వ్యా :- (పట్టి మేయ్న్దు) పరమపదత్తిల్ కట్టుణ్డిరుప్పారోపాతియాయ్, స్వైరసఞ్చా రమ్బణ్ణవతు అవతరిత్తు ప్పోన్దవిడత్తేయాయ్త్తు. "వానిళవరశు" (పెరియా.తిరు. 3-6-3) ఎన్గిఱపడియే- తిరునన్దాழ்వాన్ మడియిలుమ్, శ్రీసేనాపతియాழ்వాన్ పిరమ్బిన్ కీழிలుమ్. పెరియతిరువడి శిఱకిన్ కీழிలుమాయ్త్తు ఇత్తత్వమ్ వళరువతు" ఎన్టాయ్త్తు భట్టర్ అరుళిచ్చెయ్వతు. ఆనై కరుప్పన్దోట్టత్తై ప్పుక్కాల్ తిరియుమాపోలే యాయ్త్తు ఇవనుమ్ ఊరై మూలైయడియే తిరియుమ్బడి. పరమపదత్తిల్ నూల్ పిడిత్తు ప్పరిమాఱు వతుపోలన్టిక్కే, "వెణ్ణెయ్ కళవు పోయ్త్తు, పెణ్గళ్ కళవు పోయ్త్తు" ఎన్నుమ్బడియాక వాయ్న్ద మర్యాదైకళై అழிత్తుక్కొణ్డు తిరియుమ్బడి. (ఓర్ కారేఱు) అభిమతలాభత్తాలే అద్వితీయనాయ్ తన్నిఱమ్బెఱ మేనాణిత్తిరుక్కు మిరుప్పు, పరమపదత్తిల్ ఉడమ్బు వెళుత్తుప్పోలే కాణు మిరుప్పతు.

(పల తేవర్కోర్ కీழ் క్కన్దాయ్) వాసనై ఇరుక్కిఱపడి. పెణ్గళవిలే తీమ్బు శెయ్తు తిరియుమవన్ ఇవళ్ళవిలుమ్ భవ్యనాయిరుక్కుమ్. తనక్కు అభిమతమాన విషయజ్గళిలే శేరవిడుకైక్కు ఘటకనాకైయాలే అవన్ నినైవిన్పడియే యాయ్త్తు త్తిరియుమ్బడి. పెరుమాళుమ్, పిరాట్టియుమాయ్ ప్పళ్ళికొణ్డరుళుమ్బోతు ఇళైయపెరుమాళ్ కైయుమ్ విల్లుమా యుణర్న్దు నిన్రు నోక్కి, "రమమాణాః" (రామా-బాల-1-31) ఎన్గిఱపడియే ఇరువరుమాన కలవియిల్ పిఱక్కుమ్ హర్షత్తిల్ మూవరాక చ్చొల్లలామ్బడి అన్వయిత్తు అవర్కళుడైయ సంశ్లేషత్తుక్కు వర్ధకరాయిరుక్కుమాపోలే.

కృష్ణన్ తీమ్బాలే యేఱుణ్డ పెణ్గళ్ నెఞ్జిల్ మఱత్తై త్తన్ ఇన్శొల్లాలే పరిహరిత్తు. "రామేణాశ్వాసితా గోప్యః" (వి.పు.5-24-20) ఎన్గిఱపడియే- అవర్కళై అశ్వసిప్పిత్తు ప్పోరున్దవిడుకైయాలే ఇవనళవిల్ భవ్యనాయాయ్ త్తిరుప్పతు. ఇవన్దాన్ అవన్ నినైవిన్ పడియే తిరియుమవనుమాయ్, ఓరళవిల్ నియమిక్కవుమ్ కడవనాయాయ్త్తిరుప్పతు. "తన్నమ్బియోడ ప్పిన్ కూడ చ్చెల్వాన్" (పెరియా.తిరు.1-7-5) ఎన్నక్కడవతిఱే. ఇవన్దాన్ ఓరడి పిఱ్పడవిఱే పామ్బిన్ వాయిలే విழுన్దతు.

(ఇట్టీఱిట్టు) ఇచ్చేతనన్ ముక్తనానాల్ భగవదనుభవత్తాల్ వన్ద హర్షత్తుక్కు పోక్కువిట్టు. "ఏతత్సామ గాయ న్నాస్తే" (తైత్తి-ఆనం) ఎన్రు- సామగానమ్ పణ్ణుమాపోలే, అవన్దాన్ ఇజ్జే వన్దవతరిత్తు ఇప్పరి మాற்றత్తై ప్పెఱుకైయాలే వన్ద హర్షత్తుక్కు ప్పోక్కువిట్టు ప్పణ్ణుమ్ వ్యాపార మిరుక్కిఱపడి. కీழే "ఏఱు" ఎన్రు- జాత్యుచితమాక ప్పణ్ణుమ్ వ్యాపార మిరుక్కిఱపడి. "అవాక్యనాదరః" (ఛాందో-3-14-2) ఎన్గిఱ తత్త్వమ్ "ఇట్టీఱిట్టు" ఎన్నుమ్బడి యిరుప్పతే! ఎన్రు శిఱియాత్తాన్ పోర విద్ధరాయిరుక్కుమ్" ఎన్రు అరుళిచ్చెయ్ వర్. (విళై యాడి) అచ్చెరుక్కుక్కు ప్పోక్కువిట్టు ప్పణ్ణుమ్ లీలైయై చ్చొల్లుకిఱతు. ఇతుతానేయిఱే ప్రయోజనమ్. (ఇజ్గే పోత) అజ్గే పోనాలుమ్ పెఱవియ పరిమాற்றத்தై అవన్ ఇజ్గే పరిమాఱ క్కాణపెற்றారుణ్డో ?

కణ్డవర్కళ్ పాశురమాయిరుక్కిఱతు మేల్; - (ఇట్టమాన పశుక్కళై) యువాక్కళా నవర్కళ్ అభిమతవిషయత్తిలుమ్ ఘటకరై విరుమ్బి యిరుక్కుమాపోలే, ఇవనుమ్ పశుక్కళైయాయ్త్తు విరుమ్బువతు. "ఆకళ్ పోకవిట్టు క్కుழలూత" (తిరువాయ్-10-3-10) వేణుమే. "నీ తాழ்த்తతెన్' ఎన్రు మాతాపితాక్కళ్ కేట్టాల్ "పశుక్కళిన్పిన్నే పోనేన్' ఎన్రు శొల్లలామ్బడి తనక్కు ఒతుజ్గ నిழలాయిరుక్కుమిఱే అవై. (ఇట్టమాన పశుక్కళై) "తివత్తిలుమ్ పశునిరై మేయ్ప్పువత్తె" (తిరువాయ్-6-2-2) ఎన్గిఱపడియే పరమపద త్తిలుమ్ కాట్టిల్ పశుక్కళై మేయ్క్కుమత్తైయాయ్త్తు విరుమ్బి యిరుప్పతు. అవ్విరుప్పి లుమ్ వాయ్ వెరువి క్కిడప్పతుమ్, కనా క్కాణ్బతుమ్ ఇప్పశుక్కళైయాయ్త్తు.

(ఇనితు మఱిత్తు) ఇరువరాక క్కలన్దు పరిమాఱానిన్థాల్ ఎతిర్త్తలైయినుడైయ నామగ్రహణమ్ పణ్ణినాల్ అతు ప్రీతియాయిరుక్కుమాపోలేయాయ్త్తు ఇవర్గ్రిన్ పేరై చ్చొల్లి అఴైత్తాల్ అవర్గ్రుక్కు ప్రియమాయిరుక్కుమ్బడి. లోకత్తిలే చేతనర్ అసఙ్ఖ్యేయ రాయిరుక్కచ్చెయ్తేయుమ్ ఎల్లారుడైయవుమ్ నామరూపవ్యాకరణమ్ పణ్ణుమాపోలే. (నీరూట్టి) అవర్గ్రుక్కు త్తణ్ణీర్ పరుకుకై అపేక్షితమానాల్ తాన్ అఱైమట్టు నీరిలే ఇఴిన్దు, పిన్నే కైయై క్కట్టి క్కునిన్దు నిన్ఱు తణ్ణీర్ ప్పరుక క్కాట్టుమాయ్త్తు ఇవన్, పిన్నై అవైయుమ్ కూడక్కుడిక్కుమ్, "తడమ్ పరుకు కరుముకిలిఱే". (పెరి.తిరు-2-5-3) "సయత్ర్ప్ర మాణం కురుతే లోక స్తదనువర్తతే" (గీత-3-21) కారయిత్రుత్వ మిరుక్కిఱపడి. "కన్ఱు మేయ్త్తు" (తిరువెడు) ఇత్యాది. తటాకత్తిలే ఒరు మేఘమ్ పడిన్దాఱ్పోలేయాయ్ త్తిరుప్పతు.

(విట్టుక్కొణ్డు విళైయాడ) అభిమతసిద్ధియాలే తన్ మేన్మై పారాతే తిరుక్కుఴల్ పేణాతే, తిరుప్పరియట్టమ్ పేణాతే, స్వైరసఞ్చారమ్ పణ్ణానిఱ్కుమ్. అవై మేయ్న్దు తణ్ణీరుమ్ పరుకుకైయాలే పిన్నై త్తనక్కొరు కర్తవ్యాంశ మిల్లై. నిరపేక్షనుక్కిఱే లీలైయిల్ అన్వయ ముళ్ళతు. ఇన్ద లీలైతానేయిఱే ప్రయోజనముమ్. (విరున్దావనత్తే కణ్డోమే) శ్రీవైకుణ్ఠత్తిలే కణ్డాఱ్పోలే యిరుప్పతొన్ఱిలే తిరువాయ్ప్పాడియిలే కాణుమ్ కాట్చి. శెరుక్కరాయిరుక్కుమ్ రాజాక్కళ్ భోగత్తుక్కు ఏకాన్తమాన స్థలఙ్గళిలే మాళికై శమైత్తు అభిమతవిషయఙ్గళుమ్ తాఙ్గళుమాయ్ భుజిత్తాప్పోలే ఇరుప్పతొన్ఱిఱే శ్రీబృన్దావనత్తిల్ పరిమాఱ్ఱమ్.

అరు :- ముదఱ్పాట్టు. "పట్టి"- కళవు. పట్టి మేయ్కైయాలే, "కార్" ఎన్గైయాలే వానిళవరశిల్ వ్యావృత్తి. 'వానిళవరశాయ్" ఎన్ఱు నారదాదికళ్ శొల్ల క్కేట్టు ఎన్ఱపడి. సూరికళుక్కు ప్పరతన్త్రనా యిరుక్కుమో? ఎన్న; అరుళిచ్చెయ్కిఱార్ (వానిళవరశు ఎన్గిఱపడియే యిత్యాది) స్వైరసఞ్చా రమ్ పణ్ణువతు ఎన్నుమత్తై సదృష్టాన్తమాక అరుళిచ్చెయ్ కిఱార్ (అవై యిత్యాది). (మూలై యడియే తిరియుమ్బడి) ఎన్నుమత్తై ఉపపాదిక్కిఱార్ (పరమపదత్తిలిత్యాది).

స్వైరసఞ్చారమ్ పణ్ణప్పోన్ద విడత్తే ఇవర్క్కు ప్పరతన్త్రరాక వేణ్డుకిఱతెన్ ? ఎన్న, అరుళిచ్చెయ్కిఱార్ (వాసనై యిరుక్కిఱపడి) ఎన్ఱు. వాసనై- పరమపదత్తిల్ వాసనై. (కీఴ్ క్కన్ఱు) తమ్బి. హేత్వన్తరమ్ (పెణ్గళవిలే యిత్యాది). ఇవర్ ఘటకరాకక్కూడుమో? ఎన్న అరుళిచ్చెయ్కిఱార్ (పెరుమాళు మిత్యాది) అతావతు- ఇళైయపెరుమాళ్పోలే ఇవర్క్కు కృష్ణనిడత్తిలే సర్వేశ్వరత్వప్రతిపత్తి యుణ్డాకైయాలే కూడుమ్. ఇవన్ శేర విడుమ్ ప్రకారత్తై క్కాట్టుకిఱార్ (కృష్ణన్ తీమ్బాలే యిత్యాది). ఆనాల్ వరవుక్కు నియామక మిల్లైయో ?

ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (ఇవన్దానిత్యాది) కృష్ణన్ నియామకనాయిరుక్కుమతుక్కు ప్రమాణమ్ కాట్టామల్ నియామ్యనాయిరుక్కుమతుక్కు ప్రమాణమ్ కాట్టుకిఱార్ (తన్నుమ్బియోడ ఇత్యాది) నియామ్యనన్టిక్కే ఇరున్దాల్ వరుమ్ హాని ఏతు ? ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (ఇవన్దాన్ ఒరడియిత్యాది). "ఇట్టీఱు"- శెరుక్కాల్ వన్ద వ్యాపారమ్. ఇట్టీఱిడుకై- శపథిక్కై. ఆనాల్ ఏకశబ్దత్తాలే శొల్లువానెన్? ఎన్న (కీழ்) ఎన్ఱు. పశుక్కళో? ఇష్టమ్, పెణ్గళన్రో! ఎన్న; అరుళిచ్చెయ్‌కిఱార్ (యువాక్కళిత్యాది). పశుక్కళ్ ఘటకరాకైయాలె ద్వివిధమాక అరుళిచ్చెయ్ కిఱార్ (ఆకళ్ పోక విత్యాది). ఇవై ఇష్ట మెన్నైక్కు హేత్వన్తరమ్ (నీ తాழ்త్తతెన్నిత్యాది). ఇన్ద హేతుద్వయత్తాలే ఇన్ద ఇష్టత్తైయిన్ చరమావధియై క్కాట్టుకిఱార్ (తివత్తిలుమ్) ఎన్ఱు.

"ఇనితు మఱిత్తు" ఎన్ఱతుక్కు -అవற்றుక్కినితామ్బడి అழைత్తు ఎన్గాక్కి త్తాత్పర్యమ్ (ఇరువరాక విత్యాది). "పశుక్కళై"ఎన్ఱు బహువచనమాయిరుక్క, ఎల్లావற்றైయుమ్ మఱిక్క క్కూడువో? ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (లోకత్తిలేయిత్యాది). "నీరూట్టి" ఎన్ఱ కారయిత్రృత్వత్తుక్కు త్తాత్పర్యమ్ (అవற்றుక్కిత్యాది). అవన్ కుడిక్కు మెన్ను మతుక్కుమ్ అత్తై క్కణ్డు, అవై కుడిక్కు మెన్నుమతుక్కుమ్ ప్రమాణద్వయ మరుళిచ్చెయ్‌కిఱార్ (తడమ్ పరుకిత్యాది) పశువేయ్‌క్కై ఇనితాయిరుక్కుమో? ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (కన్ఱుమేయ్త్తిత్యాది). మేయ్‌క్కిఅవనుక్కు విళైయాట్టుక్కూడుమో ? ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (అవై మేయ్‌న్దిత్యాది). ఫలవేళైయిల్ వైకుణ్ఠత్తిలే కాణవేణ్డావో ? ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (శ్రీవైకుణ్ఠత్తిలిత్యాది).

మొదటి పాశురం –

అవతారిక– " విణ్ణాట్టవర్ మూదువర్" (పరమపదంలో ఉండే ప్రాచీనులైన నిత్య సూరులు) (తిరువిరుత్తం–2) అని చెప్పబడే నిత్య సూరులు వయస్సు ముదిరిన మంత్రులవలె, "వానిళ వరశు" (పరమపదంలో యువరాజు) (పెరియాழ்వార్ తిరుమొழி– 3–6–3) అనే విధంగా పరమపదానికి యువరాజు వలె ఉండే పరమపదనాథుని నియమించగా వారికి వశపడి ఉండేవాడై, వారు, "శూట్టు నన్మాలైకళ్" (తిరు విరుత్తం– 21) అనే పాశురంలో చెప్పబడినట్లు తమ వృత్తికి తగినట్లు ఆ స్వామికి తిరుమంజనం చేసి రూపం సమర్పించే వేళలో, " రేపల్లెలో ప్రతి ఇంటిలోనూ వెన్న సమృద్ధిగా ఉన్నది" అని, " నప్పిన్నై పిరాట్టి యౌవన పరువాన్ని పొందింది" అని విని, పరమపదంలో ఉండే సన్నివేశంలో తృప్తి లేక, ఈ విభూతిలో శ్రీకృష్ణుడై వచ్చి అవతరించి, బృందావనంలో ఇష్టపడి తిరిగి, దానివల్ల

సమృద్ధిని పొందిన వృషభంవలె సంచరించిన విషయాన్ని ఈ పాశురం తెలుపుతున్నది.

వ్యాఖ్యానమ్– (పట్టి మేయ్ న్దోదోర్ కారేఱు) పరమపదంలో ఉండేటప్పుడు కట్టుబడిన వృషభం వలె ఉన్నాడు. కృష్ణుడై అవతరించి, రేపల్లెకు వచ్చిన తరువాత ఇష్టం వచ్చినట్లుగా సంచరించి, వికాసాన్ని పొంది, గొప్ప ఠీవిని కలిగిన ఆబోతు వలె అయ్యాడు. "వానిళ వరశు" అని పెరియాళ్వార్లు అనుగ్రహించినట్లుగా, పరమపదనాథుడు ఆదిశేషుని ఒడిలోనూ, విష్వక్సేనుడు అనే సేనై ముదలియార్ బెత్తం కింద, గరుడుని రెక్కల కింద పెరిగే యువరాజు వలె ఉంటాడు– అని భట్టర్ మాటిమాటికి అనేవారు. అందుచేత పరమపదంలో ఇతడు కట్టుబడిన వృషభం వలె ఉన్నాడు. ఇక్కడ కృష్ణుడై అవతరించిన తరువాత, ఈ విధంగా నియంత్రించేవారు ఎవరు లేకుండా, ఏనుగు చెరకు తోటలో ప్రవేశించి తిరిగినట్టుగా, రేపల్లెలో అంతటా తుంటరితనాలను చేస్తూ ఇష్టం వచ్చినట్లుగా తిరిగి వికాసాన్ని పొంది, ఆబోతు వలే అయ్యాడు. స్వరూప విరోధమైన ఏ కార్యం లేని పరమపదంలో ఒకే నిర్దిష్టమైన క్రమంలో వర్తించడం వలె కాకుండా, "ఈ రేపల్లెలో శ్రీకృష్ణునిచే వెన్న దొంగిలింపబడింది, గొల్ల కన్యలు దొంగిలింపబడ్డారు" –అని అంతటా ఎక్కడ చూసినా మాట్లాడుకునేటట్టు అయినది. అవధులను నశింప చేస్తూ, ఇతడు తిరిగే రీతినే "పట్టి మేయ్ న్దు" అని అంటున్నది.

(ఓర్ కారేఱు) తాను అభిలాషను పొంది, ఇష్టం వచ్చినట్లుగా తిరిగినందు వల్ల, సాటి లేనివికాసాన్ని పొంది, గర్వంగా తిరిగే ఆబోతు వలె అయ్యాడు. పరమపదంలో ఇతడు అతృప్తి చేత పాలిపోయినవానివలె ఉన్నాడు కాబోలు!

(బలదేవఱ్కోర్ కీழ் క్కన్ఱాయ్) పెద్దవాడైన బలరాముని కంటే చిన్నవాడై, అతనిచే నియమింపబడదగినవాడై ఉన్నాడు. ఇతడు ఇష్టం వచ్చినట్లుగా తిరగడం కోసం రేపల్లె అవతరించినప్పటికీ, పరమపదంలో ఆదిశేషుని చేత ఒడిలో పెట్టుకోబడి సంచరించే యువరాజుగా పెరిగినందువల్ల, ఇక్కడ కూడా ఆ ఆదిశేషుని అవతారమైన బలరామునకు పరాధీనుడై ఉన్నాడు. కన్యల విషయంలో

తుంటరితనాన్ని చేసేవాడు ఇతని విషయంలో అణగ మణగి ఉంటాడు. అంతేకాక, తనకు ఇష్టమైనవారైన గోపికలు ప్రణయ రోషంతో ముఖాన్ని చూపించకుండా ఉండేటప్పుడు ఈ బలరాముడే వారిని తనతో చేర్చే ఘటకుడుగా ఉన్నందు వల్ల కూడా అతని అభిప్రాయానికి లొంగి ఉంటాడు.

శ్రీరామావతారంలో, శ్రీరాముడు సీతాదేవి కలసి అరణ్యంలో పరుండి ఉండేటప్పుడు, లక్ష్మణుడు మేల్కొని చేతిలో వింటిని ధరించి నిలచి, వారిని రక్షించి,

"రమ్య మావసథం కృత్వా రమమాణా వనే త్రయః,
దేవగన్ధర్వ సంకాశాః తత్ర తే న్యవసన్ సుఖమ్"

(శ్రీరామాయణం –బాలకాండ– 1– 31)

(దేవగంధర్వుల వలె ప్రకాశించేవారు, వనంలో ఆనందించేవారు అయిన రాముడు, లక్ష్మణుడు, సీత అనే ఆ ముగ్గురు ఒక పర్ణశాలను నిర్మించుకొని, అందులోనే సుఖంగా నివసించారు) అనే విధంగా శ్రీరాముడు, సీతాదేవి కలసి ఉన్నందువల్ల కలిగే ఆనందంలో ఇద్దరికి భాగం ఉన్నది– అని చెప్పేటట్టుగా కలసి ఉండి, వారి సంశ్లేష సుఖాన్ని వృద్ధిచేసినట్లుగానే, ఈ బలరాముడు కూడా కృష్ణుని తుంటరితనంతో పుండుపడిన కన్యల మనస్సులలో ఉండే కోపాన్ని

"సందేశైః సామ మధురైః ప్రేమగర్భై రగర్వితైః,
రామేణాశ్వాసితా గోప్యః హరిణా హృత చేతసః"

(విష్ణుపురాణం–5– 24– 20)

(శ్రీకృష్ణుని చేత అపహరింపబడిన మనసును కలవారైన గోపికలు అనునయంతో నిండిన, మధురమైన, ప్రేమ నిండిన, గర్వం లేనివి అయిన మాటలతో ఆశ్వాసాన్ని పొందారు) అనే విధంగా తన తీయని మాటలతో పోగొట్టి, వారిని ఊరటను పొందేటట్లు చేసి, కృష్ణునితో కలపినందు వల్ల, బలరాముని విషయంలో శ్రీకృష్ణుడు అణగి మణగి ఉంటాడు. బలరాముడు పెద్దవాడై ఉండడానికి తగినట్లుగా శ్రీకృష్ణుడు బలరాముని అభిప్రాయం ప్రకారం నడచేవాడు అయినప్పటికీ, వాస్తవంలో శేషభూతుడైన బలరామునకు శేషి అయినందువల్ల,

ఒక్కొక్క సమయంలో అతనిని నియమించడం కూడా చేస్తాడు " బలదేవనెన్నుమ్ తన్ నంబియోడ ప్పిన్ కూడా చ్చెల్వాన్" (బలదేవుడు అనే గుణపూర్ణునితో కూడా సంచరిస్తాడు) (పెరియాழ்వార్ తిరుమొழி– 1 –7– 5) అని శ్రీకృష్ణుడు సామాన్యంగా బలరామునకు అణగినవాడై ఉండేవాడు– అని పెరియాళ్వార్లు కూడా అనుగ్రహించారు కదా. బలరాముడు కూడా కృష్ణుని అపాయాలలో చిక్కుకోకుండా ఉండేటట్లు కనిపెట్టి ఉండడమే అలవాటు కదా. బలరాముడు ఒకనాడు కొంచెం దూరంగా ఉండేటప్పుడు, శ్రీకృష్ణుడు కాళీయుడు అనే సర్పం నోటిలో పడ్డాడు కదా

(ఇట్టీటిట్టు) గర్వాన్ని తెలిపే శబ్దం మొదలైన కార్యాలను చేసి– అని అర్థం. ఈ లీలావిభూతిలో ఉండే బద్ధచేతనుడు దీని నుండి విడుదలను పొంది, ముక్తుడై పరమపదానికి చేరి, భగవంతుని అనుభవించడం వల్ల కలిగే ఆనందాన్ని వ్యక్తం చేస్తూ,

"ఏతత్ సామ గాయన్ ఆస్తే హా వూహా వూహా వు,
అహమన్న మహమన్న మహామన్నమ్,
అహమనాదోఽ హమన్నాదో ఽ హమన్నాదః"

(తైత్తిరీయం– భృగువల్లి –10–6)

(ముక్తుడు పరమాత్మను చేరి ఈ సామగానాన్ని పాడుతూ ఉంటాడు "హా వూహా వూహా వు". నేను పరమాత్మకు అన్నంవలె భోగ్యమైనవాడను, నేను అన్నం వలె భోగ్యమైనవాడను, నేను అన్నం వలె భోగ్యమైనవాడను. నేను పరమాత్మ సంతోషం అనే అన్నాన్ని అనుభవిస్తున్నాను, పరమాత్మ సంతోషం అనే అన్నాన్ని అనుభవిస్తున్నాను, పరమాత్మ సంతోషం అనే అన్నాన్ని అనుభవిస్తున్నాను) అనే విధంగా సామగానం చేసేటట్లుగానే, భగవంతుడు ఇక్కడకు వచ్చి అవతరించి, తన సౌలభ్య సౌశీల్యాదులు ప్రకాశాన్ని పొందేటట్లుగా ఇక్కడ ఉండేవారితో వర్తించగలిగినందువల్ల ఆనందాన్ని వ్యక్తం చేస్తూ చేసే శబ్దం మొదలైన కార్యాలను ఇది తెలుపుతున్నది. మొదటి పాదంలో "కారేటు" అనే గొల్ల జాతికి తగిన కార్యాలను చేయడాన్ని చెబుతున్నందువల్ల పునరుక్తి లేదు. " "అవాక్యనాదరః"

(ఛాందోగ్యం– 3–14– 2) (గాంభీర్యం వల్ల ఎవరితోనూ మాట్లాడనివాడుగాను, ఏ విషయంలోనూ ఆదరం లేనివాడుగానూ ఉంటాడు, పరమాత్మ) అని చెప్పబడే గొప్పతనాన్ని కలిగిన పరతత్వం "ఇట్టీటిట్టు విళైయాడుమ్" అని చెప్పేటట్లుగా అయినది –అని కూరేశుల శిష్యులైన శిటియాత్తాన్ అనే ఆచార్యులు అభినివేశంతో అనేవారు –అని నమ్పిళ్ళై అనుగ్రహించారు –అని అంటారు.

(విళైయాడి) ముందు తెలిపిన గర్వాన్ని వ్యక్తం చేసే లీలావ్యాపారాలను చెబుతున్నది. అవతారాన్ని ఎత్తినదానికి లీలే కదా ప్రయోజనం.

(ఇంగే పోద క్కణ్డీరే?) పరమ పదానికి వెళ్లినప్పటికీ అనుభవించడానికి అతడు ఇక్కడ చేయడాన్ని చూడగలిగిన వారు ఉన్నారా? ఇంతవరకు ఇవి అడిగినవారి మాటలు.

ఇక పై ఉత్తర భాగంలో, చూసినవారు చెప్పే వచనాలు తెలుపబడుతున్నాయి. తరువాతి పాశురాలలో కూడా ఈ విధంగానే అన్వయించుకోవాలి.

(ఇట్టమాన పశుక్కళై) ఇతనికి ప్రియమైనవారు కన్యలే కదా. పశువులను ఇష్టమైనవిగా ఇక్కడ చెప్పడానికి అభిప్రాయం ఏమి? అని అంటే, యౌవన దశను కలిగిన ప్రేమికులు తాము ప్రేమించిన ప్రేయసిరాండ్ర కంటే, వారితో తమను చేర్చే వారిని మిక్కిలిగా అభిమానిస్తారు కదా. ఆ విధంగానే, ఈ కృష్ణుడు కూడా పశువులనే గోపికల కంటే ఎక్కువగా అభిమానిస్తాడు. " ఆగళ్ పోగవిట్టు కుழలూదు పోయిరుందే" (తిరువాయ్ మొழி–6–2–2) (పశువులను మేపడం కోసం పంపి అక్కడికి పోయి నీ వేణువును ఊదు) అనే విధంగా పశువులను పిలువడం కోసం వేణువును ఊదినట్లుగానే, ప్రేయసిరాండ్రను పిలవడకోసం కూడా వేణువును ఊదడం ద్వారా పిలుస్తాడు కదా, శ్రీకృష్ణుడు. ఈ విధంగా ప్రియురాండ్రతో చేర్చే ఘటకులై ఉన్నందువల్ల శ్రీకృష్ణుడు గోపికలతో క్రీడించి, సమయం మించి ఇంటికి తిరిగి వచ్చేటప్పుడు " నీవు ఆలస్యంగా రావడానికి ఏమి కారణం? అని తల్లి, తండ్రి అడిగినట్లయితే, " గోవులను చాలా దూరం తోలుకొని

వెళ్ళాను. వాటిని తిప్పి తిరిగి తీసికొని రావడంలో ఆలస్యం అయినది" అని కారణం చెప్పడానికి వీలుగా ఉన్నందువల్ల, ఈ పశువులు చాలా ఇష్టమైనవిగా శ్రీకృష్ణునకు ఉంటాయి.

(ఇట్టమాన పశుక్కళై) "తివత్తిలుమ్ పశునిరై మెయ్ ప్పు ఉవత్తి శెంగనివాయ్ ఎంగళాయర్ తేవే" (తిరువాయ్ మొழி–10– 2 –10) (ఎర్రని వర్ణంతో అందంగా ఉండే, దొండ పండు వంటి అధరాన్ని కలిగిన మా గోపాల స్వామీ! వైకుంఠంలో కూడా పశువులను మేపడాన్ని నీవు ఎక్కువగా ఇష్టపడుతున్నావు) అనే విధంగా పరమపదం కంటే పశువులను మేపడాన్నే కదా ఇతడు ఎక్కువగా ఇష్టపడతాడు పరమపదంలో ఉండేటప్పుడు కూడా ఇతడు కోరి నోరార పలకడం, పగటి కలలను కనడం దేనిని? అంటే, కృష్ణావతారంలో మేపిన ఈ పశువులనే కదా.

(ఇనిదు మఱిత్తు) తీయగా పేరును చెప్పి పిలచి– అని అర్థం నాయకుడు, నాయకి కలసి వర్తించేటప్పుడు ఒకరిని ఇంకొకరు పేరు పెట్టి పిలిస్తే, అది పిలిచినవారికి చాలా మధురంగా ఉండేటట్లుగా, పశువులను మేపేటప్పుడు కూడా పశువుల పేర్లను చెప్పి పిలిస్తే వాటికి చాలా మధురంగా ఉంటుంది కదా. పశువులు వేలాది సంఖ్యలో ఉండేటప్పుడు ఆ పశువులను ఒక్కొక్కటిని పేరు పెట్టి పిలవడం సాధ్యం అవుతుందా? అని అంటే, ఈ లీలా విభూతిలో ఉండే సంఖ్యకు మించిన చేతనులకు అందరికి నామరూప వ్యాకరణం చేసిన, అంటే, సృష్టి కాలంలో పేరును, రూపాన్ని ఇచ్చిన ఇతనికి ఇది అసాధ్యం ఏమీ కాదు కదా.

(నీరూట్టి) ఆ పశువులకు నీటిని తాగిస్తూ ఉండేటపుడు, దగ్గరలో ఉండే ఎక్కువ లోతు లేని నీటి ప్రదేశంలో దిగి, అవి నోటితో నీటిని తాగవలసి ఉన్నందున, తన చేతులను నడుములో కట్టుకొని నిలచి, నోటితో అవి నీరు తాగే అలవాటును చేస్తాడు, ఇతడు. ఆ తరువాత అవి కూడా నీటిని తాగుతాయి. " తడమ్ పరుగు కరుముకిల్" (పెరియ తిరుమొழி– 2 –5 –3) (సరస్సులో నీటిని తాగే నల్లని మేఘం వంటివాడు) అని తిరుమంగై ఆళ్వారులు కూడా,

ఇతడు నీటిని తాగేటప్పుడు మేఘం సరస్సులో నీటిని తాగేటట్లుగా ఉంటుంది– అని అన్నారు కదా.

"యద్యదాచరతి శ్రేష్ఠః తత్తదేవేతరో జనః,
స యత్ ప్రమాణం కురుతే లోకః తదనువర్తతే" (భగవద్గీత–3–21)

(జ్ఞానులైనవారు ఏ ఏ కార్యాలను అనుష్ఠిస్తారో, ఆ యా కార్యాలను జ్ఞానం లేని మిగిలిన మానవులు కూడా ఆచరిస్తారు. ఆ జ్ఞానులు కార్యాలను ఎంతవరకు ఆచరిస్తారో అంతవరకే లోకం కూడా ఆచరిస్తుంది) అని భగవద్గీతలో చెప్పినట్లుగానే, నీరు తాగడం కూడా తాను ఆచరించి చూపించి, పశువులను కూడా ఆ విధంగా నీరు తాగేటట్లు చేస్తాడు. నీరు తాగడం కూడా తెలియని లేగ దూడలను ఈ విధంగా నీరు తాగేటట్లు నేర్పించి, అవి నీరు తాగేటట్లు చేయాలి తప్ప, వేరు రీతిలో వానిని నీరు తాగించడానికి వీలు కాదు కదా. "కన్రు మెయ్ త్తు ఇనిదు ఉగంద కాళాయ్" (తిరు నెడుందాండగమ్–16) (లేగ దూడలను మేపి, సంతోషించిన వృషభం వంటివాడా!) అని తిరుమంగై ఆళ్వారుల పలికిన విధంగా, నీరు తాగడం కూడా తెలియని లేగ దూడలను మేపడంలో చాలా ఆనందించేవాడు కదా, ఇతడు.

(విట్టు క్కొణ్డు విళైయాడ) పశువులను మేపడానికి విడచి పెట్టేటప్పుడు క్రీడించడం సాధ్యం అవుతుందా? అని అంటే, పరమపదంలో ఉండేటప్పుడు కూడా తాను పొందాలని ఆశపడినది లభించినందున, తన కేశపాశాన్ని గమనించకుండా, తన పీతాంబరాన్ని మురికి పోయేటట్లుగా శుభ్రం చేసికొని ధరించకుండా, ఇష్టం వచ్చినట్లుగా తిరుగుతాడు. అవి గడ్డిని మేసి, నీటిని తాగిన తర్వాత తనకు చేయవలసిన వేరొక పని ఏమీ లేదు. ఆ స్థితిలో క్రీడించడం తప్ప వేరు ఏ పని లేదు కదా. అవతారంలో ప్రయోజనం ఈ క్రీడయే కదా.

(విరుందావనత్తే కణ్డోమే) రేపల్లెలో కూడా ఇటువంటి దృశ్యాన్ని దర్శించడం సాధ్యం కానందు వల్ల, అది కూడా శ్రీవైకుంఠంలోని దృశ్యంగానే ఉంటుంది. గొప్పతనాన్ని కలిగిన ప్రభువులు తాము ప్రత్యేకంగా అనుభవించడంవలె ఉంటుంది కదా, శ్రీబృందావనంలో ఇతడు పొందిన ఈ అనుభవం.

★★★★★

అనుజ్గ ఎన్నై ప్పిరివుశెయ్‌తు ఆయర్ పాడి కవర్‌న్దుణ్ణుమ్
కుణఙ్గునాటి క్కుట్టేఱ్ఱై క్కోవర్‌త్తననై క్కణ్డీరే ?
కణఙ్గళోడు మిన్ మేకఙ్గలన్దాఱ్పోల వనమాలై
మినుఙ్గ నిన్ఱు విళైయాడ విరున్దావనత్తే కణ్డోమే. 2

అనుఙ్గ = నేను బాధపడేటట్లుగా, ఎన్నై పిరివు శెయ్‌తు = నన్ను విశ్లేషించి పోయి, ఆయర్ పాడి =రేపల్లెను, కవర్‌న్దు = ఆక్రమించి, ఉణ్ణుమ్ = అనుభవించేవాడై, కుణుఙ్గు నాటి = వెన్న పాతబడిన వాసనను కలవాడై, కుట్టు ఏఱ్ఱై = లేతవయస్సులోని ఎద్దువలె (గిత్తవలె) ఉన్నవాడైన, కోవర్‌త్తననై = శ్రీకృష్ణుని, కణ్డీరే = చూచారా !, మిన్ మేకమ్ = మెఱుపు, మేఘం, కలన్దాఱ్పోల = ఒకదానితో ఇంకొకటి చేరినట్లు, వనమాలై మినుఙ్గ నిన్ఱు =నల్లని తిరుమేనిలో మెఱుపువంటి వనమాల ప్రకాశించగా, కణఙ్గళోడు= (స్నేహితుల) సమూహాలతో కలసి, విళైయాడ = ఆడుతూ ఉండగా, విరున్దావనత్తే కణ్డోమ్ = బృందావనంలో దర్శించాము.

వ్యా :- ఇరణ్డామ్బాట్టు- (అనుఙ్గ) నాన్ జీవియాతపడియాక ప్పిరివై విళైత్తు. "పిరియేన్ పిరియలాఱ్ఱేన్" ఎన్ఱు శొల్లివైత్తితే పిరివతు. ఇన్నమ్ ఒరుకాల్ కాణలామో ? ఎన్నుమ్ ఆశైయాలే జీవిక్కవుమ్ వేణ్డి ముడియవుమ్ పెఱాతే నోవుపడుకిఱపడి. (ఎన్నై) పిరివే ఎరువాక ప్పణ్ణైకెక్కు త్తాన్ ఎన్ఱిరున్దానో ఎన్నైయుమ్? (ఆయర్‌పాడి కవర్‌న్దుణ్ణుమ్) పట్టిమేయుమ్బడి తన్నై చ్చొల్లుకిఱతు. అకఙ్గళిల్ శిఱై శెయ్‌తు వైత్త వఱ్ఱైయేయాయ్‌త్తు విరుమ్బి అముతుశెయ్‌వతు., తన్నై ఆశైప్పట్టారై ఉపేక్షిత్తు ప్పోన్దాన్; ఇప్పోతు ఆశైప్పట్టితే నోవు పడుకిఱతు.

(కుణఙ్గు నాటి) ముఢైనాఱ్ఱమ్ అనుభవిక్కవేణుమ్బోలే కాణుమ్ ఇవళ్ తానాశైప్పట్టిరుప్పతు. (దీక్షితమ్) (రామా.అయో. 16-23) తిరుమేనియిలే పూశిన వెణ్ణైయుమ్, పోర్‌త్త పుఱుప్పుత్తోలుమ్, యజమానవేషమ్ తోఱ్ఱుమ్బడియాక ఇరుక్కుమ్బడి. (వ్రతసమ్పన్నమ్) ఋషిశొన్నవళవన్ఱిక్కే, అవన్ ఒరుపట్టిని విడచ్చొల్లుమాకిల్ తామ్ ఇరణ్డు పట్టిని విడువర్. (వరాజినధరమ్) నల్ల పరియట్టఙ్గళ్ శాత్తుమతిన్ఱిక్కే వరాజినధరరాయిరుప్పర్. (శుచిమ్) ఒరువరైయుమ్ స్పర్శిక్కలాకాతు; పిరాట్టి యొరుత్తియైయుమ్ శెయ్యలావతిల్లైయితే ఎన్దాల్ అవళ్ తన్నై స్పర్శిక్కిలుమ్ అడుత్తడుత్తు ముఴుకానిప్పర్; ఇతుక్కు ఎతిర్‌త్తట్టితే. "కఱైయినార్ తువరుడుక్కై" (తిరువాయ్- 4-8-4) ఇత్యాది. అవన్ విరుమ్బాత బ్రహ్మచారినిఱత్తాల్ ఎన్న ప్రయోజన ముణ్డు? ఇప్పడియే కుణుఙ్గునాఱ్ఱమాయ్‌త్తు ఇవళుకప్పతు. (కుట్టేఱ్ఱై) అభిమతలాభత్తాలే మేనాణిత్తిరుక్కుమ్బడి. (కోవర్‌త్తననై) పెణ్గళై వెఱున్దలైయాక్కి, పశుక్కళై

అభివృద్ధమాక్కుమ్- ఒన్టు నూజాయిరమాక్కుమ్.

(కణజ్గళోడు) "తన్నేరాయిరమ్ పిళ్ళైకళోడే". (మిన్నిత్యాది) మిన్నుమ్, మేఘముమ్ శేర్న్దాప్పోలేయాయ్త్తు శ్యామమాన తిరుమేనిక్కు పరభాగమాయ్ ఉజ్జ్వలమాన వనమాలై యశైన్దు వరుమ్బడియాక. మాలైయిడువాన్ ఇవనుక్కు భావ్యనాయితే యిరుప్పతు. "గర్భదాసర్' ఎన్నుమాపోలే. (విళైయాడ విరున్దావనత్తే కణ్డోమే) ఇమ్మాలై యిట్టాల్ వికృతరాయిరుక్కుమ్ తిరువాయ్ప్పాడియిలే కాణ్ణై యన్టిక్కే, శ్రీబృన్దావనత్తిలే స్వైరసఞ్చారమ్ పణ్ణి విళైయాడ క్కణ్డోమ్.

అరు :- ఇరణ్డామ్బాట్టు. (అనుజ్గ ఇత్యాది) "అనుజ్గ" -నడుజ్గ. 'అనుజ్గ" ఎన్టు- వినాశమాతల్, నోవుపాడాతల్. అనుజ్గవేణ్డువానెన్? ఎన్న అరుళిచ్చెయ్కిఱార్ (పిరియే నిత్యాది) ఇరణ్డామర్థత్తిలే నోక్కాక త్తాత్పర్యమ్ (పిరివే నిత్యాది) "ఆయర్పాడి" -ఆయర్ పాడియిలుళ్ళ పెణ్గళై. "కుట్టేఱు" -ఇళరిషభమ్. ఇప్పడి జాత్యుచితమాన నాయకవేషత్తై ఆశైప్పట్ట పేరుణ్డో? ఎన్న; అరుళిచ్చెయ్కిఱార్ (దీక్షిత మిత్యాది). మాలాకారర్ ఎన్నామల్ "మాలైయిడువాన్" ఎన్బానెన్? ఎన్న; అరుళిచ్చెయ్కిఱార్ (గర్భదాసరిత్యాది). (మాలైయిడువాన్) ఇత్యాది వాక్యద్వయతుక్కు త్తాత్పర్యమ్- తానుమ్ మాలాకారర్ మకళాకైయాలే తానిట్టు మాలైయుమ్ శాత్తిక్కొణ్డు అవన్ విళైయాడు మెన్టిరుక్కిఱాళ్ ఎన్టరుళిచ్చెయ్వర్.

రెండవ పాశురం –

అవతారిక– "వైజయంతి అనే వనమాలను ధరించి, మెరుపు మెరిసే మేఘంవలె ప్రకాశించేవాడై, తన స్నేహితులతో బృందావనంలో ఆడే భగవంతుని మేము దర్శించాము"– అని అంటున్నది.

వ్యాఖ్యానమ్– (అనుంగ) నేను జీవించడానికి సాధ్యం కాని విధంగా కదా –అని అర్థం. నేను బాధపడేటట్లుగా కదా– అనే అర్థాన్ని గ్రహించవచ్చు.

(అనుంగ ఎన్నై ప్పిరివు శెయ్ దు) నేను ప్రాణాలతో నిలిచి ఉండడానికి సాధ్యం కాని విధంగా నన్ను విశ్లేషించి– అని అర్థం సంశ్లేషించేటప్పుడు "నిన్ను విడిచిపెట్టను విడిచిపెడితే నేను భరించలేను" అని చెప్పి కదా విశ్లేషించాడు. ఇందువల్ల, ఇంకా ఒకసారి చూడవచ్చు కదా – అనే ఆశతో ప్రాణాలతో బ్రతికి ఉండవలసి ఉంటుంది. అందుచేత, విశ్లేష దుఃఖంతో ప్రాణాలను విడువడం సాధ్యం కాదు. ఈ విధంగా చేసే, వధించడంతో సమానమైన చిత్రవధను ఇక్కడ "అనుంగ" అని అంటున్నది.

(ఆయర్పాడి కవర్ న్దుణ్ణుమ్) "పట్టి మెయ్ న్దు" అనే గడచిన పాశురంలో చెప్పిన అర్థాన్ని వివరిస్తున్నది. తనను ఆశపడిన నా వంటి కన్యలను విశ్లేషంతో బాధపెట్టి, అంతటి ఆశ లేని రేపల్లెలోని కన్యలను అపహరించుకొని పోయి, తన గృహాలలో బంధించి ఉంచిన వారిని కోరి అనుభవిస్తాడు. నేను ఈ విధంగా ఆశపడకుండా ఉంటే, బాధపడకుండా ఉండి ఉండవచ్చు కదా– అని అంటున్నది.

(కుఱుంగు నాఱి) శ్రీకృష్ణుని దగ్గర వీచే మురిగిన వెన్న వాసన అనుభవించాలి– అని ఈమె ఆశపడుతున్నది కాబోలు. ఈ విధంగా ఆశపడినవారు ఇంకా ఎవరైనా ఉన్నారా? అని అంటే,

"దీక్షితం వ్రతసంపన్నం వరాజినధరం శుచిమ్,

కురంగశృంగపాణిం చ పశ్యంతీ త్వాం భజామ్యహమ్"

(శ్రీరామాయణం– అయోధ్యకాండ– 16– 23)

(దీక్షను చేపట్టినవాడవు, వ్రతంతో కూడినవాడవు, గొప్పదైన జింకచర్మాన్ని ధరించినవాడవు, పరిశుద్ధమైనవాడవు, జింక కొమ్మును చేతిలో ధరించినవాడవు అయిన నిన్ను చూచి నేను నీ విషయంలో భక్తిని కలిగి ఉంటాను) అనే విధంగా సీతాదేవి శ్రీరాముని, యాగం కోసం దీక్షను గ్రహించినప్పుడు ఉండే తిరుమేనిలో పూసిన వెన్నను ధరించినవాడై, జింక చర్మాన్ని కూడినవాడై, యాగం చేసే యజమానివేషంతో ఉండడాన్ని, ఆచార్యుడైన వశిష్ఠుడు ఒకనాడు ఉపవాసం చేయమని చెబితే రెండు దినాలు ఉపవాసం ఉండడాన్ని, పట్టుపీతాంబరాలను తొలగించుకొని, గొప్పదైన జింక చర్మాన్ని ధరించడాన్ని, వశిష్టుడు "సీతాదేవిని కాకుండా వేరే ఎవరిని తాకకూడదు" అని చెబితే, సీతాదేవిని తాకవలసి వచ్చినప్పుడు మళ్ళీ మళ్ళీ స్నానం చేయడానికి కోరి, ఇటువంటి యాగ దీక్షలో ఉండేవాడైన రాముని చూడాలని ఆశపడింది కదా. " కట్టైయినార్ తువరుడుక్కై కడైయావిన్ కழிకోల్ కై శట్టైయినార్ కవరాద తళిర్ నిఱత్తాల కుఱైవిలమే" (తిరువాయ్ మొழி– 4– 8 –4) (మచ్చలను కలిగిన, మిక్కిలి ఛాయను కలిగిన వస్త్రాన్ని, పాలు పితికే వెదురుపాత్రను, చేతి కర్రను ధరించినవాడు, తన తిరుమేని గురించి పట్టించుకోనివాడు అయిన శ్రీకృష్ణుడు ఇష్టపడని చిగురువంటి ఎర్రని నా శరీరవర్ణం విషయంలో నాకు అపేక్ష లేదు) అని దీనికి పూర్తిగా వ్యతిరేకమైన శ్రీకృష్ణుని అవతార వేషాన్ని పరంకుశ నాయకి కోరి, " అతడు ఆదరించని నా

కన్యలావణ్యంతో ఏమి ప్రయోజనం? అని పలికింది కదా. ఆ విధంగానే ఈమె కూడా శ్రీకృష్ణుని శరీరం నుండి వీచే మురిగిన వెన్న వాసననే కోరుతున్నది.

(కుట్టేற்றை) రేపల్లెలో దొంగతనం చేసి, తాను ఆశించినది పొందినందు వల్ల చాలా తీవిగా ఉండే లేతవయస్సులోని వృషభంవంటివానిని.

(గోవర్ ద్దననై క్కణ్డీరే) పశువులను వృద్ధి చేసేవానిని –అని అర్థం. కన్యలను ఏమీ లేకుండా చేసి, పశువులను ఒకటికి నూరింతలుగా పెంచేవాడు –అని తాత్పర్యం.

ఇక పాశురంలోని మిగిలిన భాగంలో బదులు పలికేవారి వచనాలు తెలుపబడుతున్నాయి.

(కణంగళోడు) "తన్నేరాయిరమ్ పిళ్ళైకళోడు తళర్ నడై ఇట్టు వరువాన్" (పెరియాழ்వార్ తిరుమొழி– 3–1–1) (తనతో సమానంగా ఉండే వేల మంది పిల్లలతో కలసి బుడిబుడి నడకలను నడుస్తూ వస్తాడు) అని గోదాదేవికి తండ్రిగారు అయిన పెరియాళ్వార్లు పలికినట్లుగా, తనతో పోలి ఉండేవారైన స్నేహితుల బృందంతో– అని అర్థం.

(మిన్ మేగమ్ కలందాఱ్పోల్ వనమాలై మినుంగ నిన్టు) మెరపు, మేఘం ఒకటిగా చేరినట్లుగా ఉన్నది– నల్లని మేనికి పరభాగ శోభను కలిగిస్తూ ప్రకాశించే వనమాల అనేది వక్షస్సులో కదలాడగా కలిగే అందం.

(వనమాలై మినుంగ నిన్టు) ఉత్తర మధురా నగరంలో ఉండే గృహాన్ని వెదకి వెళ్లి, పూలమాలికను అడిగిన ఇతనికి మాలాకారుడు చాలా వశపడి, ఇతనికి వనమాలికను ఇచ్చినందున, అది చాలా గొప్పగా ప్రకాశిస్తున్నది గర్భైశ్వర్యాన్ని కలిగిన, జన్మతః దాసుడైన మాలాకారునివలె, మాలాకారులైన పెరియాళ్వారుల పుత్రిక అయిన తాను సమర్పించిన మాల కూడా అతడు కోరి అలంకరించుకొని క్రీడిస్తాడు– అని భావిస్తున్నది.

(విళైయాడ విరుందావనత్తే కణ్డోమే.) ఈ మాలికను అలంకరించుకొని వచ్చినట్లయితే, రేపల్లెలోని కన్యలు వ్యామోహాన్ని పొంది పడిపోతారు కనుక, అక్కడ క్రీడించడానికి సమయం ఉండదు. ఆ విధంగా కాకుండా, ధరించి నిలచి క్రీడించగలిగిన స్నేహితులతో కలసి ఇష్టం వచ్చినట్లుగా తిరిగి లీలారసం అనుభవించడాన్ని శ్రీ బృందావనంలో చూశాము.

★★★★★

మాలాయ్ ప్పిఱన్ద నమ్బియై మాలే శెయ్యుమ్ మణాళనై
ఏలా ప్పొయ్కళురైప్పానై ఇజ్గే పోత క్కణ్డీరే?
మేలాల్ ప్పరన్ద వెయిల్ కాప్పాన్ వినతై శిఱువన్ శిఱకెన్నుమ్
మేలాప్పిన్ కీழ் వరువానై విరున్దావనత్తే కణ్డోమే. **3**

మాల్ ఆయ్ పిఱన్ద నమ్బియై = (స్త్రీల విషయంలో ఉండే) వ్యామోహమే మూర్తీభవించి జన్మించిందా ! అనే టట్లుండే స్వామియై, మాలే శెయ్యుమ్ మణాళనై = వ్యామోహాన్నే కల్గి ఉండే వరుడై, ఏలా పొయ్కళ్ ఉరైప్పాన్ = పొసగని అసత్యాలను పలికే శ్రీకృష్ణుని, ఇజ్గే పోత కణ్డీరే = ఇక్కడకు రావడం చూచారా ?, మేలాల్ = పైన, పరన్ద = వ్యాపించిన, వెయిల్ = ఎండను, కాప్పాన్ = (తిరుమేనిపై పడకుండా), అడ్డుకోవడం కోసం, వినతై శిఱువన్ శిఱకు ఎన్నుమ్ మేలా ప్పిన్ కీழ் వరువానై = వినతాసుతుడైన గరుడుని ఱెక్కలు అనే వితానం కింద వేంచేసి ఉండే స్వామిని, విరున్దావనత్తే కణ్డోమ్= బృందావనంలో దర్శించాము.

వ్యా :- మూన్ఱామ్పాట్టు. (మాలాయ్ ప్పిఱన్ద) పెణ్గళ్ పక్కల్ వ్యామోహన్దాన్ ఒరు వడివు కొణ్డాప్పోలే యాయ్త్తిరుప్పతు. "సత్యం జ్ఞానమ్" (తైత్తి.ఆనం.1-1) ఎన్నుమాపోలే. (నమ్బియై) ఇతొరుపలక్షణమాత్రమాయ్. శొల్లి చ్చొల్లాత గుణఙ్గళాల్ పూర్ణనాయిరుక్కై. (మాలే శెయ్యుమ్) "తేన తే త మనువ్రతాః" (రామా.అయో.17-16) ఎన్నుమాపోలే. తన్నుడైయ వ్యామోహత్తై క్కాట్టియాయ్త్తు ఇత్తలైక్కు వ్యామోహత్తై విళైప్పిత్తతు. (మణాళనై) తన్నడైయ శెవ్వికొళ్ళ ఇట్టుప్పిఱన్దాన్ అవన్ పోలేకాణుమ్.

(ఏలా ప్పొయ్కళురైప్పానై) ఒழిగ్గు మఞ్జళుమ్, మాళికైచ్చాన్దుమాయ్ వన్దాల్ "ఇతెల్లా మెఙ్గిలుమ్ పెఱ్ఱాయ్ ?" ఎన్ఱు కేట్టాల్; "మఱ్ఱుణ్డో ? నాన్ పుఱమ్బుఱివేనో ?' ఎన్నుమ్. మెయ్ శొల్లుకై తేట్టమాకిల్ రామావతారత్తిలే పోక అమైయాతో? "సత్యవాదీ చ" (రామా.అయో.2-32) ఎన్నక్కడవతిఱే. "యథాదృష్టార్థవచన శ్చ" ఎన్నక్కడవతిఱే ఉపాయమాయ్, భూతహితముమాయిరుక్కుమ్ ఇరణ్డు వార్త్తై. శొల్లామైయాలే అప్పోతే మెయ్యా యిరుక్కుమ్ -పెరుమాళ్ వార్త్తై ఇవన్ వార్త్తై విழుక్కాట్టిల్ మెయ్యా యిరుక్కుమ్. రామావతారత్తిల్ మెయ్యుమ్, కృష్ణావతారత్తిల్ పొయ్యుమిఱే ఆశ్రితర్క్కు త్తఞ్జమ్. ఏకరూపనాయ్, ఇరణ్డు వార్త్తై శొల్లాతే ఆశ్రితరక్షణమ్ పణ్ణుమ్ అవన్; తన్నై అழియమాఱి ప్పొయ్ శొల్లి రక్షిక్కుమ్ ఇవన్. పకలై ఇరవాక్కువతు; ఆయుధమెడే నెన్ఱు ఆయుధ మెడుప్పతు. ఎతిరికళ్ మర్మఙ్గళై క్కాట్టిక్కొడుప్పతాయిఱే రక్షిప్పతు. (పొయ్కళురైప్పానై) ఒన్ఱుపోలే యిరుప్పదు నూఱాయిరమ్ పొయ్యాయ్త్తు చ్చొల్లువతు. ఇవన్ పొయ్ తేట్టమాయిఱే "ఇజ్గే పోత క్కణ్డీరే" ఎన్గిఱతు.

(మేలాలిత్యాది) "మేలే పరన్ద వెయ్యిలై నోక్కుకైక్కాక. "వినతై శిఱువన్" ఎన్గపడి ఎన్హాన్ ! ఆణ్డాళ్ "ఎన్గరుళిచ్చెయ్‌వర్ విద్దరాయ్. అవనుక్కు క్కుడైయిడువాన్ ఇవళుక్కు భవ్యనాయిఱే యిరుప్పతు; "గర్భదాసన్" ఎన్నుమాపోలే. (మేలాప్పిన్ కీழ் వరువానై) పెరియవుడైయార్‌మేల్ వెయ్యిలే పడాతపడి సమ్పాతి మఱైత్తాప్పోలే, ఇవనైయుమ్ పెరియతిరువడి శిఱకిన్ కీழ் నిన్ఱు విళైయాడ క్కణ్డోమ్.

అరు :- మూన్ఱామ్బాట్టు. (మాలా యిత్యాది) మాల్- ఈశ్వరన్. ధర్మియై ధర్మమాక చ్చొన్న విడ ముణ్డో? ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (సత్యం జ్ఞాన మిత్యాది). "మాలే శెయ్యుమ్"- తన్ పక్కలిలే మాలైయుణ్డాక్కుకై. "ఏలా"- ఏఱా. తకుతి యన్ఱిక్కే- ఎన్గపడి. "పొయ్‌కళు రైప్పాన్" ఎన్గైక్కు పొయ్ తేట్టమా యిరుక్కుమో? మెయ్యన్ఱో తేట్ట మెన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (మెయ్ శొల్లుకై యిత్యాది) కృష్ణన్ పొయ్‌శొల్లువనో? ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్ (యథాదృష్టార్థ వచన మిత్యాది). కృష్ణన్ వార్తై పొయ్యాకిలుమ్ ఉపాయభూతనుడైయ వార్తై యాకైయాలే హితముమాయిరుక్కు మెన్గపడి. పొయ్యుమ్, మెయ్యుమ్ హితమామ్బడి ఎప్పడి? ఎన్న; అరుళిచ్చెయ్‌కిఱార్ (ఇరణ్డు వార్తై యిత్యాది). (విழుక్కాట్టిలే),. కార్యత్తిలే. "తన్నుడైయ స్వామిత్వముమ్, అవనుడైయ దాసత్వముమ్ తోఱ్ఱ "శిఱువన్" ఎన్గపడి "పారీర్" ఎన్ఱు నమ్బిళ్ళై ఈడుపడువర్.

(వినతై శిఱువన్ ఎన్గపడి ఎన్హాన్) ఎన్గతుక్కు త్తాత్పర్యమ్- ఆణ్డాళ్ పరివళాకైయాలే, పెరియతిరువడి, తమ్ముడైయ తాయారై కద్రువానవళ్ వెయ్యిలిలే వైత్తపోతు అవ్వెయ్యిల్ తట్టాతపడి తమ్ముడైయ శిఱకాలే కవిత్తుక్కొణ్డు తాయారై నోక్కినతాక మహాభారతత్తిలే శొల్లుకైయాలే అతు తోఱ్ఱ చ్చొన్నపడి ఎన్హాన్- ఎన్ఱు విద్దరాకిఱార్ -ఎన్గరుళిచ్చెయ్‌వర్. శిఱకెన్నుమ్ మేలాప్పు- శిఱకాకిఱ మేల్కట్టి.

మూడవ పాశురం –

అవతారిక– "గరుడుడు తన రెక్కలతో ఎండ పడకుండా ఉండేటట్లు రక్షిస్తూ ఉండగా, ఆ రెక్కల కింద వేంచేస్తూ ఉండే స్వామిని బృందావనంలో దర్శించాము"–అని అంటున్నది.

వ్యాఖ్యానమ్– (మాలాయ్ ప్పిఱంద) కన్యల విషయంలో చాలా గొప్ప ప్రేమను ఒక రూపాన్ని పొందింది– అని చెప్పేటట్లుగా ఉండేవాడు.

"సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ, యోవేద నిహితం గుహాయాం పరమే వ్యోమన్, సోశ్నుతే సర్వాన్ కామన్ సహ బ్రహ్మణా విపశ్చితేతి" (తైత్తిరీయం– ఆనందవల్లి –1–1)

(సత్యం జ్ఞానమే మూర్తీభవించినది, ఏ విధమైన పరిచ్ఛేదాన్ని లేనిది అయిన బ్రహ్మను ఎవడు తన హృదయ గుహలో ఉన్నదిగా తెలుసుకుంటున్నాడో, అతడు పరమపదంలో సర్వజ్ఞుడైన ఆ పరబ్రహ్మతో కూడా అన్ని కళ్యాణ గుణాలను అనుభవిస్తున్నాడు) అని వేదం పరదశలో పరమాత్మ జ్ఞానం మొదలైన గుణాలే మూర్తీభవించినవాడు– అని చెబుతున్నది. ఇదేవిధంగా, ఈమె అవతార దశలో ఇతడు ప్రేమే మూర్తీభవించినవాడు– అని అంటున్నది. తిరుప్పావై ప్రబంధంలో "మాలే " (26) అని ఇతనిని ఈమె సంబోధించింది కదా.

(నంబియై) ప్రేమే మూర్తీ భవించినవాడు– అని ఒక గుణాన్ని చెప్పినది ఉపలక్షణం. ఇక్కడ చెప్పని అనంత కల్యాణ గుణాలు నిండి ఉండేవాడు– అని తాత్పర్యం.

"సర్వేషాం హి స ధర్మాత్మా వర్ణానాం కురుతే దయామ్
చతుర్ణాం హి సమస్తానాం తేన తే తమనువ్రతాః"
(రామాయణం –అయోధ్యాకాండ –17– 16)

(ధర్మస్వరూపుడైన ఆ శ్రీరాముడు నాలుగు వర్ణాలవారికి, బాల్యం, కౌమారం, యౌవనం, వార్ధక్యం అనే నాలుగు దశలలో ఉన్న వారికి, మిగిలిన అందరికీ కరుణను చూపిస్తాడు. అందువల్ల అతని విషయంలో వారు అందరూ ప్రేమను కలిగినవారై ఉన్నారు) అనే విధంగా తన గొప్ప ప్రేమను చూపించే వీరికి తన విషయంలో గొప్ప ప్రేమను కలిగించాడు– అని అంటున్నది.

(మణాళనై) తన స్త్రీత్వాన్ని అనుభవించడం కోసం పుట్టిన వరుడు ఇతడే– అని అంటున్నది.

(ఏలా ప్పొయ్ కళ్ ఉరైప్పానై) ఏమాత్రం పొసగని అబద్ధాలను పెక్కింటిని చెప్పేవానిని– అని అర్థం. శ్రీ కృష్ణుడు, సంభోగ చిహ్నాలు అయిన పసుపు,

పూలమాలికలు, చందనం తన ఒంటిలో ప్రకాశించేటట్లు రావడానికి చూచి, ఒక గోపిక " ఈ గుర్తులను ఎవతె దగ్గర నుండినీవు పొందావు? "అని అడిగితే, "నిన్ను తప్ప వేరే ఒక స్త్రీ దగ్గర నుండి పొందే అవకాశం ఉన్నదా? నేను వేరు ఏ స్త్రీని తెలియను కదా" అని పచ్చి అబద్దాలను చెబుతాడు. ఇతడు సత్యాన్ని చెప్పి వినాలి అంటే, రామావతారానికి కదా, పోవాలి.

"ప్రియవాదీ చ భూతానాం సత్యవాదీ చ రాఘవః"

(శ్రీరామాయణం –అయోధ్యాకాండ–2 – 32)

(శ్రీరాముడు అందరు ప్రాణులకు తీయగా ఉండే మాటలను చెబుతాడు, సత్యాన్ని పలుకుతాడు) అని సత్యాన్ని చెప్పేవాడుగా ప్రసిద్ధిని పొందినవాడు శ్రీరాముడే కదా.

"యథాదృష్టార్థవచనం చ" (చూచినదానిని చూసినట్లు చెప్పడం కూడా సత్యమే అవుతుంది) అని కదా సత్య లక్షణం చెప్పబడుతున్నది. శ్రీరాముని మాట ఉన్నది ఉన్నట్లుగా చెబుతున్నదై, అందరికీ మంచిది కలిగించేదిగా ఉంటుంది. ముందుకు వెనుకకు విరుద్ధంగా రెండు మాటలను చెప్పనివాడు శ్రీరాముడు– అని ప్రసిద్ధి ఉన్నందువల్ల అతని మాట చెప్పినది అంతా సత్యంగా ఉంటుంది. శ్రీకృష్ణుని మాట అయితే, ముందుకు వెనుకకు విరుద్ధంగా ఉన్నందువల్ల, అబద్ధం వలె తోచినప్పటికీ, దానివల్ల చివరకు హితమే జరుగుతుంది కనుక, కార్యకాలంలో సత్యమై ఉంటుంది. అందుచేత, రామావతారంలోని సత్యం, కృష్ణావతారంలోని అసత్యం భక్తులకు రక్షకమై ఉంటాయి.

శ్రీరాముడు మనసు, శరీరం, వాక్కు అనే ఈ మూడిటిలో ఒకే విధంగా ఉండేవాడై, ముందు వెనుకలకు విరుద్ధంగా మాటను చెప్పకుండా, భక్తులను రక్షిస్తాడు. తన గొప్పతనాన్ని తగ్గించుకుని, అసత్యాన్ని కూడా చెప్పి, భక్తులకు రక్షణ కలిగిస్తాడు, శ్రీకృష్ణుడు. భారత యుద్ధంలో పగలును రాత్రిగా చేసి, ఆయుధాన్ని పట్టను– అని చెప్పి ఆయుధాన్ని పట్టి, దుర్యోధనుడు మొదలైన శత్రువుల మర్మస్థానాలను చూపించి, పాండవులను రక్షించాడు కదా.

(పోయ్ కళ్ ఉరైప్పానై) ఒకటి కాదు, రెండు కాదు, సత్యం వలె తోచే నూరు వేల అబద్ధాలను శ్రీకృష్ణుడు చెబుతాడు.

(ఇంగే పోద క్కణ్డీరే?) ఇతని అబద్ధం చాలా ఉద్దేశ్యమైనది– అని దీనివల్ల తెలుస్తున్నది.

ఇకపై బదులును చెప్పే వారి మాట తెలుపబడుతున్నది.

(మేలాల్ పరంద వెయిల్ కాప్పాన్ వినతై శిఱువన్ శిఱగెన్నుమ్ మేలాప్పిన్ **కీழ்** వరువానై) పైన వ్యాపించి ఉండే ఎండ పడకుండా కాపాడడం కోసం తన రెక్కలను మేల్ కట్టుగా విస్తరింపజేసి, వెలసి ఉండే గరుడుని అతడు తనకు శేషభూతుడు అనేది తెలిసేటట్టుగా. "వినతైశిఱువన్" అని గోదాదేవి పేరు పెట్టి పిలవడం ఏమి ఆశ్చర్యం? అని నంబిళ్ళై చాలా అభినివేశంతో అనేవారట. భగవంతునకు గొడుగు పట్టేవాడు ఈమెకు కూడా జన్మతః దాసుడై, వశపడి ఉండేవాడై ఉంటాడు కదా. అంతేకాక, తన తల్లి అయిన వినతను ఆమె సవతి అయిన కద్రువ దాసిగా చేసికొని, ఎండలో నిలినేటట్లు చేసినప్పుడు, ఆ ఎండ తన తల్లిపై పడకుండా ఉండేటట్లుగా తన రెక్కలను ఆమెకు గొడుగుగా చేసి రక్షిస్తూ, గరురుడు నిలచినట్లుగా మహాభారతంలో చెప్పబడింది. దానిని కూడా "వినతైశిఱువన్" అనే ఈ ప్రయోగంతో తెలుపుతున్నట్లుగా కూడా ఆచార్యులు అభినివేశాన్ని పొందుతారు.

(మేలాప్పిన్ **కీழ்** వరువానై విరుందావనత్తే కణ్డోమే) జటాయువు పైన ఎండ పడకుండా ఉండేటట్లుగా అతని అన్న అయిన సంపాతి తన రెక్కలతో ఆవరించినట్లుగానే, ఇతనిని కూడా గరుడుడు తన రెక్కలను మేల్కట్టుగా చేసి, ఎండ పడకుండా ఉండేటట్లు ఆవరించి నిలువగా, ఆ వినత కుమారుని రెక్కల కింద నిలచి క్రీడించడాన్ని శ్రీబృందావనంలో చూశాము.

★★★★★

కార్త్తణ్ కమలక్కణ్ణెన్నుమ్ నెడుజ్గయిఱు పడుత్తి ఎన్నై
ఈర్త్తుక్కొణ్డు విళైయాడు మీశన్ఱన్నై క్కణ్డీరే ?
పోర్త్త ముకత్తిన్ కుప్పాయ ప్పుకర్మాల్ యానైక్కన్టేపోల్
వేర్త్తు నిన్ఱు విళైయాడ విరున్దావనత్తే కణ్డోమే. 4

కార్ = కాలమేఘంలో, తణ్ = చల్లని, కమలమ్ = తామరపూవు పూచినట్లుండే, కణ్ ఎన్నుమ్ = తిరునేత్రాలనే, నెడు కయిఱు = పొడవైన దారంలో, ఎన్నై పడుత్తు = నన్ను బంధించి, ఈర్త్తు కొణ్డు = తాను పోయేచోట అంతా నా మనస్సును ఆకర్షించుకొని పోయి, విళైయాడుమ్ ఈశన్ తన్నై క్కణ్డీరే = క్రీడించే స్వామిని దర్శించారా!, పోర్త్త ముత్తిన్ కుప్పాయమ్ = అంతటా ముత్యాలు పొదిగిన చొక్కావలె చిఱు చెమట బిందువులను కలిగినది, పుకర్ = తేజస్సును కలిగినదై, మాల్ =గొప్పదైన, యానై కన్ఱుపోల్ = గున్న ఏనుగువలె, వేర్త్తు నిన్ఱు = చెమటను కల్గి ఆడుతూ ఉండగా, విరున్దావనత్తే కణ్డోమ్ = బృందావనంలో చూచాము.

వ్యా: - నాలామ్పాట్టు. (కార్త్తణ్ కమలక్కణ్ణెన్నుమ్) మేఘత్తిలే శ్రమహరమాన తామరై ప్పూత్తాప్పోలే యాయ్త్తు త్తిరుక్కణ్గళ్ ఇరుప్పతు. వడివుతానే ఆకర్షకమాయిరుక్కచ్చెయ్తే అతుక్కు మేలే అవయవశోభైయుమ్ తువక్కవఱ్ఱు. "మేఘశ్యామమ్" (రామా.అయో.83-8) ఎన్నుమ్పడియితే వడివుతానిరుప్పతు. "కైకేయివయిఱ్ఱిలే పిఱన్ద తాపమాఱుమ్కిడీర్ కుళిర్న్ద వడివిలే విழிక్కప్పెఱ్ఱేనాకిల్" ఎన్ఱానిఱే. (కమలక్కణ్ణెన్నుమ్ నెడుజ్గయిరు పడుత్తి) తిరుక్కణ్గళాకిఱ పాశత్తిలే అకప్పడుత్తి.(కమలక్కణ్ణెన్నుమ్) వికాసమ్, శెవ్వి, కుళిర్త్తి, పరిమళమ్ తొడక్కమానవఱ్ఱై యుడైత్తాయ్, అకవాయిల్ అనుగ్రహత్తుక్కు ప్రకాశత్తై ప్పణ్ణుమతువుమాయ్త్తు త్తిరుక్కణ్. (నెడుజ్గయిఱు) పోనవిడ మెజ్గుమ్పోయ్ త్తప్పాతపడి అకప్పడు త్తవఱ్ఱాయాయ్త్తు ఇరుప్పతు. తప్పాతపడి వళైత్తు క్కుళిర నోక్కి. ఎన్నై అనన్యార్హైయామ్పడిపణ్ణి, ఎన్ కార్యమ్ ఎన్ బుద్ధ్యధీనమల్లాతపడి ఎన్నై త్తన్బక్కలిలే ఇழுత్తుక్కొణ్డు. అతువే లీలైయాయిరుక్కుమ్ నిరపేక్షన్.

(కారిత్యాది) వడివழకై క్కాట్టి త్తిరుక్కణ్గళాల్ నోక్కిక్కొణ్డితే ఇవన్ తిరివతు. ఎన్నై క్కణ్ణழகాలే తువక్కి, నాన్ "అతు అతు" ఎన్ఱు వాయ్ వెరువుమ్పడి పణ్ణి, ఇతుతానే తనక్కు ప్పోతుపోక్కాక క్కొణ్డు నిరపేక్షనాయిరానిన్ఱాన్. (పోర్త్త విత్యాది) ముత్తుచ్చట్టై యిట్టాప్పోలే కురువెయర్ ప్పరుమ్బి ప్పుకరైయుడైత్తాన యానైక్కన్ఱు పోలేయాయ్త్తు వేర్త్తు నిన్ఱు విళైయాడుమ్పోతిరుప్పతు. (వేర్త్తు నిన్ఱు విళైయాడ విరున్దావనత్తే కణ్డోమే) ముతలిలే వేర్క్కక్కడవతన్ఱిక్కే యిరుక్కుమ్ పరమపదత్తిలుమన్ఱిక్కే, తాయ్తమప్ప

నుక్కణ్ణై వేర్క్కవుమ్ మాట్టాతే ప్రభువాయ్ మాలైయిట్టిరుక్కుమ్ తిరువాయ్ప్పాడి యిలుమ్ కాణ్ణై యన్నిక్కే, శ్రీబృన్దావనత్తిలే కాణప్పెఱ్ఱోమ్.

అరు :- నాలామ్బాట్టు- (కారిత్యాది) "కార్" ఎన్గతుక్కు తాత్పర్యభేదత్తైయుమ్ కాట్టానిన్టుకొణ్ణు స్వాపదేశత్తిలే మీళవు మరుళిచ్చెయ్కిఱార్ (వడివఴకై యిత్యాది) "కుప్పాయమ్"- శట్టై.

నాల్గవ పాశురం –

అవతారిక– "అలంకరింపబడిన ఏనుగును గున్నవలె ఉండేవాడు, స్వేదాన్ని కలవాడై ఆడుకునే శ్రీకృష్ణుని శ్రీబృందావనంలో దర్శించాము" –అని అంటున్నది.

వ్యాఖ్యానమ్– (కార్ త్తణ్ కమల క్కణ్ ఎన్నుమ్) నల్లని మేఘంలో చూచినవారి శ్రమను తీర్చే తామర పువ్వులు పూసినట్లుగా అయినది, స్వామి నల్లని తిరుమేనిలో ఎర్రని నేత్రాలు ఉండడం. వర్షం కురిసే మేఘం వలె తిరుమేనియే చూచేవారి మనసును, కన్నులను ఆకర్షిస్తున్నది. అంతకుమించి, అవయవం అయిన కంటిలోని అందం దర్శించేవారిని అభినివేశాన్ని పొందిస్తున్నది.

> "మేఘశ్యామం మహాబాహుం స్థిరసత్త్వం దృఢవ్రతమ్,
> కదా ద్రక్ష్యామహే రామం జగతః శోకనాశనమ్"
>
> (శ్రీరామాయణం – అయోధ్యా కాండ –83– 8)

(మేఘం వలె నల్లనివాడు, విశాలమైన బాహువులను కలవాడు, స్థిరమైన బలాన్ని కలిగినవాడు, స్థిరమైన వ్రతాన్ని కలిగినవాడు, లోకంలోని దుఃఖాన్ని పోగొట్టేవాడు అయిన రాముని ఏనాడు మేము దర్శించగలము?) అనే విధంగా తిరుమేనియే చూచినవారిని ఆకర్షించగలిగినదిగా ఉంటుంది కదా. " కైకేయి కడుపులో పుట్టడం వల్ల ఏర్పడిన తాపం శ్రీరాముని అందమైన రూపాన్ని చూడగలిగినప్పుడే తీరుతుంది" అని భరతుడు అన్నాడు కదా.

(కమల క్కణ్ ఎన్నుమ్ నెడుంకయిఱు పడుత్తి) వికాసం, అందం, చల్లదనం, సుగంధం మొదలైన గుణాలతో తామర పువ్వును పోలినదై, మనస్సులో ఉండే కృపను బహిర్గతం చేసేవిగా ఉండే తిరునేత్రాలు.

(నెడుమ్ కయిఱు) ఎక్కడకు వెళ్లినప్పటికీ వెంబడించి వచ్చి, నేను తప్పుకోవడానికి వీలు లేని విధంగా నన్ను లోబరుచుకోగలిగిన విశాలమైన, దారాలతో అల్లిన వలవలె ఉన్నవి, ఈ నేత్రాలు.

(నెడుమ్ కయిఱు పడుత్తు ఎన్నైఈర్త్తు క్కొణ్డు విళైయాడుమ్ ఈశన్) చాలా పొడుగు అయిన వలతో నన్ను తప్పుకోవడానికి వీలు లేని విధంగా బంధించి, చల్లగా చూచి, నన్ను దాసురాలిగా చేసుకొని, నా కార్యం నా అభిప్రాయం ప్రకారం నడవని విధంగా నన్ను తన వైపు ఆకర్షించుకుని, ఇదే లీలగా ఉండే స్వతంత్రుడు.

(కార్ త్తణ్ కమల క్కణ్ ఎన్నుమ్ నెడుంకయిఱు పడుత్తు ఎన్నై ఈర్త్తు క్కొణ్డు విళైయాడుమ్ ఈశన్) రూపసౌందర్యాన్ని చూపించి, తన నేత్రాలతో కటాక్షించి, కన్యలను వలలో చిక్కుకునేటట్లు చేసి కదా, ఇతడు సంచరిస్తాడు. ఆ రీతిలో నన్ను కూడా తన అందంతో ఆకర్షించి, నేను " అది అది" అని నోటితో పలవరించేటట్లుగా చేసి, ఇదే తనకు కూడా కాలక్షేపంగా ఉండే లీలగా కలిగినవాడై, ఎవ్వరినీ లక్ష్యపెట్టకుండా ఉండే స్వామిగా ఉన్నాడు.

(పోర్త్త ముత్తిన్ కుప్పాయ ప్పుగర్ మాల్ యానై క్కన్ఱే పోల్ వేర్త్తు నిన్ఱు విళైయాడ) శ్రీకృష్ణుడు క్రీడించేటప్పుడు చిన్న చిన్న స్వేద బిందువులు అతని శరీరంలో కల్గడాన్ని చూస్తే, మిక్కిలి కాంతిని కలిగిన గున్న ఏనుగుకు ముఖంలో ముత్యాల కవచం అలంకరించినట్లుగా ఉన్నది.

(వేర్త్తు నిన్ఱు విళైయాడ విరుందావనత్తే కణ్డోమే) స్వేదం కలగడానికి ఏ మాత్రం అవకాశం లేని పరమపదంలో ఉండకుండా, తల్లిదండ్రులకు భయపడి, స్వేదం పుట్టగా నిలచి క్రీడించడానికి సాధ్యం కాకుండా, రాజకుమారుడై మాలను ధరించి ఉండే రేపల్లెలో కూడా ఉండకుండా, చెమట పట్టేటట్లుగా క్రీడించగలిగిన శ్రీబృందావనంలో స్వామిని దర్శించాము.

★★★★★

మాతవ నెన్మణియినై వలైయిల్ పిఴైత్త పన్టిపోల్
ఏతు మొన్నుమ్ కొళత్తారా ఈశన్తన్నై క్కణ్డీరే ?
పీతకవాడై యుడైతాఴ ప్పెరుఙ్గార్ మేకక్కన్టేపోల్
వీతియార వరువానై విరున్దావనత్తే కణ్డోమే. **5**

మాతవన్ = శ్రియఃపతియై, ఎన్ మణియినై = నాకు నీలరత్నం వలె పరమభోగ్యుడై, వలైయిల్ పిఴైత్త పన్టిపోల్ = వలలోనుండి తప్పించుకొని బతికిబయటపడ్డ ఒక పందివలె, (గర్వించి), ఏతుమ్ ఒన్నుమ్ = తనదగ్గర ఉండే దేనినీ, కొళ తారా = ఇతరులు పరిగ్రహించేటట్లు ఇవ్వనివాడైన, (ఎవరిచేతికి అందనివాడైన), ఈశన్ తన్నై= స్వామిని, కణ్డీర్ = దర్శించారా !, పీతక ఆడై = పీతాంబరం అనే, ఉడై = పరిపట్టం (వస్త్రం), తాఴ = వేలాడుతూ ఉండగా, పెరు కార్ మేకమ్ కన్ఱు పోల్ = బలిసి, నల్లగా ఉండే ఒక పిల్లమేఘంవలె, వీతి ఆర వరువానై = తిరువీథిలో నిండుగా వేంచేసే స్వామిని, విరున్దావనత్తే కణ్డోమ్ = బృందావనంలో దర్శించాము.

వ్యా :- అఙ్జామ్బాట్టు. (మాతవనెన్ మణియినై) తన్నుడైయ రసికత్వమ్ ఎనక్కు ముడిన్దు ఆళలామ్బడి భవ్యనాయిరుక్కిఱవనై. (వలైయిల్ పిఴైత్త పన్టిపోల్) ముతలిలే అకప్పడాతత్తై అకప్పడుత్తలామ్; అకప్పట్టు త్తప్పినత్తై ప్పిన్నై అకప్పడుత్తప్పోకాతిఱే. ఆశైక్కు అకప్పడాతొఴిన్దాల్ పిన్నై అకప్పడుత్త ప్పరికర మిల్లై. (ఏతు మొన్ఱు మిత్యాది) తన్బక్కలుళ్ళ తొన్ఱుమ్ తారాతే "ఇత్తలైయిలుళ్ళతెల్లామ్ తన్నతు' ఎన్ఱిరుప్పానొరువన్.

(పీతకవాడైయుడై తాఴ) తిరుప్పీతామ్బరమానతు తాఴ్న్దలైన్దు వర. (పెరుఙ్గార్ మేకక్కన్టే పోల్) పెరుత్తు క్కఱుత్తు, అకవాయడఙ్గలుమ్ నీరాలే నిఱైన్దిరుప్పతొరు మేఘక్కన్ఱుపోలే. (వీతియార వరువానై) అమ్మేఘమానతు ఆకాశప్పరప్పడఙ్గలుమ్ తనక్కిడమాక్కిక్కొణ్డు వరుమాపోలేయాయ్‌త్తు వీథియెల్లామ్ తనక్కిడమాక ప్పణ్ణిక్కొణ్డువరుమ్బడి. (విరున్దావనత్తే కణ్డోమే) ఊరార్ పరక్క క్కాణు మిడత్తిలన్ఱిక్కే నమక్కేయాన విడత్తిలే కాణపెఱ్ఱోమ్.

అరు :- అఙ్జామ్బాట్టు- (మాతవ నిత్యాది) "ఎట్టినోడిరణ్డెనుమ్ కయిఱు" ఎన్గిఱపడియే, "వలై' ఎన్ఱు- కయిఱ్ఱై చ్చొల్లుకిఱతు. ఆర - నిఱైయ. "పశ్చాద్గవాం గోపసుతైః పరీతో వేణుస్వనానన్దితవిశ్వచేతాః, సమ్పూర్య వీథిం సవిలాస మాయాద్గోపాలబాలః కులదైవతం నః" ఇత్యేతదనుసన్దేయమ్.

ఐదవ పాశురం –

అవతారిక– "మెరుపు తీగతో కూడిన చిన్న కారు మబ్బువలె, పీతాంబరాన్ని ధరించి వీథిలో వచ్చే శ్రీకృష్ణుని బృందావనంలో దర్శించాము"– అని అంటున్నది.

వ్యాఖ్యానమ్– (మాదవన్ ఎన్ మణియినై) "మాదవన్"– లక్ష్మీనాథుడు. స్త్రీలలో తిలకం వంటిది అయిన శ్రీదేవిని తన పత్నిగా కలిగినవాడు అయినందువల్ల పరమరసికుడు– అని తెలుపబడుతున్నది. "ఎన్ మణియినై" అని అన్నందు వల్ల ఆ రసిక స్వభావాన్ని మణినివలె నా కొంగులో ముడిచి కట్టుకొని, అనుభవించేటట్లుగా నాకు వశమై ఉన్నవాడు– అని తెలుపుతున్నది.

(వలైయిల్ పిழைత్త పన్ఱి పోల్) వలలో చిక్కుకొని, దాని నుండి బయటపడి తప్పించుకొని బతికిన ఒక వరాహం వలె– అని అర్థం. వలలో చిక్కుకొన్న వరాహాన్ని చిక్కుకునేటట్లు చేయవచ్చు. ఒకసారి చిక్కుకొని తప్పిపోయినదాన్ని మళ్ళీ వలలో బంధించి పెట్టడం సాధ్యం కాదు కదా. ఇతడు కూడా "ఎట్టినోడిరండెనుమ్ కయిఱు" (భక్తి అనే దారంతో) (తిరుచ్చంద విరుత్తం– 83) అనే విధంగా భక్తి అనే వలలో చిక్కుకొనేవాడు అయినప్పటికీ, వీరి భక్తిని పరమ భక్తిగా వృద్ధి పొందించడంకోసం ఆ వల నుండి తప్పి బతికి బయటపడి, వీరికి చిక్కుకోకుండా ఉండేవాడు కదా. అప్పుడు ఇతనిని ఏ పట్టుకోవడం సాధ్యం కాదు కదా.

(ఏదుమ్ ఒన్ఱుమ్ కొళ త్తారా ఈశన్) తన దగ్గర ఉండే దేనిని అయినా వీరికి ఇవ్వకుండా, వీరి దగ్గర ఉండే అంతటిని తనది అని అభిమానించేవాడై ఉండేవాడు కదా.

(**పీదగ ఆడై ఉడై తాழ**) పీతాంబరం అనే వస్త్రం ధరింపబడి, అటు ఇటు కదలాడగా,

(పెరుమ్ కార్ మేగ క్కన్టే పోల్) పెద్దదై, నల్లనిదై, మొత్తం నీటితో నిండి ఉండే ఒక పిల్ల మేఘంవలె. పీతాంబరం మెరుపుతోను, దానితో కూడిన తిరుమేని నల్లని మేఘంతోనూ సమానంగా ఉన్నది. "కన్టు" అని అంటూ శ్రీకృష్ణుని పరువాన్ని భావించి చెబుతున్నది.

(వీది ఆర వరువానై) ఆ మేఘం ఆకాశాన్ని అంతటినీ వ్యాపిస్తూ వచ్చేటట్లుగానే, ఇతడు కూడా వీథిని అంతటినీ ఆక్రమిస్తూ వస్తున్నాడు.

"పశ్చాద్గవాం గోపసుతైః పరీతో
వేణుస్వనానందిత విశ్వచేతాః,
సంపూర్య వీథిం సవిలాస మాయాత్
గోపాలబాలః కులదైవతం నః"
(శ్రీకృష్ణ కర్ణామృతం)

(పశువుల వెంట గోపాల బాలుర చేత చుట్టబడి ఉండేవాడై, వేణుగానంతో అందరి మనసులను ఆనందింప చేసేవాడై, వీథిని పూర్తిగా ఆక్రమిస్తూ, మన కులదైవతం అయిన గోపాల బాలుడు అందంగా రావాలి) అని చెప్పబడ్డాడు కదా. అటువంటి శ్రీకృష్ణుని,

(విరుందావనత్తే కణ్డోమే) ఊరిలో ఉండేవారు అందరూ చూచేటట్లుగా ఉండే రేపల్లెలో కాకుండా, మనతో క్రీడించడం కోసమే ఏర్పడిన శ్రీ బృందావనంలో చూడగలిగాము.

★★★★★

తరుమ మఱియా క్కుఱుమ్బనై త్తన్ కైచ్చార్ఙ్గమతువేపోల్
పురువవట్ట మழకియ పొరుత్తమిలియై క్కణ్డీరే ?
ఉరువు కరితాయ్ ముకమ్ శెయ్తాయ్ ఉతయప్పరుప్పతత్తిన్మేల్
విరియుమ్ కతిరే పోల్వానై విరున్దావనత్తే కణ్డోమే **6**

తరుమమ్ అఱియా = దయ అనే దానిని ఏమాత్రం తెలియనివాడు, కుఱుమ్బనై= చిలిపి (అల్లరి) పనులను చేసేవాడు, తన్ కై శార్ఙ్గమ్ అతువే పోల్ = తన శ్రీహస్తంలో ఉండే శార్ఙ్గమనే ధనువువంటి, పురువ వట్టమ్ = కనుబొమల వలయాలతో, అழకియ= అందమైనవాడు, పొరుత్తమ్ ఇలియై = (ఆ సౌందర్యాన్ని భక్తులకు అనుభవించేటట్లుగా అనుగ్రహించి), పొందికగా వేంచేసి ఉండని స్వామి అయినవానిని, కణ్డీరే = చూచారా!, ఉరువు కరితు ఆయ్ = తిరుమేనిలో నల్లని రంగును కల్గి, (ఉండడంవల్ల), ఉతయ పరుప్పతత్తిన్ మేల్ విరియుమ్ కతిర్పోల్ వానై = ఉదయ పర్వతం పై ఉదయిస్తున్న సూర్యునివలె ప్రకాశించే ఆ స్వామిని, విరున్దావనత్తే కణ్డోమ్ = బృందావనంలో సేవించాము.

వ్యా :- ఆఱాయ్బాట్టు - (తరు మమఱియా) ఆనృశంస్య మిరుక్కుమ్బడి ముతలిలే వ్యుత్పత్తిపణ్ణి యఱియాన్. "ఆనృశంస్యం పరో ధర్మః త్వత్త ఏవ మయా శ్రుతః" (రామా-సుంద-38-41) నీర్ వరవిట్ట ఆళిన్ వాయిలే కేట్టవార్త్తై యన్ఱే; అతుక్కు మున్నమ్ తమ్ముడైయ వాయాలే అరుళిచ్చెయ్య ఎన్ శెవియాలే కేట్టతన్ఱో ?. ఇరువరుమాక క్కలన్దు ఓడమేఱ్ఱి క్కాలికొళ్ళు మళవిలే "నీర్ విరుమ్బియిరుప్పతెన్ ?" ఎన్ఱు కేట్క, "పిఱర్ నోవుపడ క్కణ్డాల్ పొఱుక్కమాట్టోమ్, అతువే కాణ్ నామ్ విరుమ్బి యిరుప్పతు" ఎన్ఱార్. ఇరువరుమ్ ఒన్ఱై నినైత్తు క్కిడక్కిఱార్కళ్. "ఇక్కలవిక్కు ప్పిరివు వరిల్ శెయ్వతెన్ ?" ఎన్ఱు కేట్టాళ్ అవళ్; "నమ్మై ప్పిరిన్దు నోవుపడవిడోఙ్గాణ్ నామ్" ఎన్ఱరుళిచ్చెయ్తారానార్ అవర్. "మయా శ్రుతః" (రామా.సుంద-38-41) "ఇతు శ్రవణమాత్రమేయాయ్ ప్పోమిత్తనైయో? అనుష్ఠానపర్యన్తమాకక్కడవతన్ఱో" ఎన్ఱు కేళీర్. (కుఱుమ్బనై) రాజపుత్రర్ కళాక వేణ్డావో అన్రుశంస్యముడైయరాయిరుక్కు మ్బోతు?

(తన్కై యిత్యాది) పుఱమ్బు ఒప్పిల్లై. కైయిలే విల్లిరున్దాల్, ముకత్తిలే యిరుక్క క్కడవతు కైయిలే యిరున్దతీ ! ఎన్నుమ్బడి యిరుక్కుమ్; పురువత్తై క్కణ్డాల్ "ముకత్తిలే యిరుక్క క్కడవతో విల్; కైయిలేయన్ఱో ఇరుప్పతు" ఎన్నుమ్బడి యాయిరుక్కుమ్. సర్వథా సాదృశ్య మిరుక్కుమ్బడి. (పొరుత్త మిలియై) ఇవ్వழకుణ్డానాల్ ప్రయోజన మెన్ ? ఉకన్దార్పక్కల్ రసమ్ తొఙ్గిలుమ్ తొఙ్గాన్; (కణ్డీరే) అవన్ నమ్మోడు పొరున్దిఱ్ఱిల నెన్నా నమక్కు అవన్బక్కల్ ఆశై యఱ్ఱిరాతే. తన్నోడు పొరున్దామై కాణ వాయ్త్తు

ఇవళాశైప్పడుకిఱతు.

(ఉరు విత్యాది) కణ్డార్ కణ్ కుళిరుమ్బడి ఇరుణ్డ వడివైయుడైత్తాయ్, యౌవనత్తాల్ వన్ద పుకరాడుకైయాలే ముకమ్ శెయ్తాయ్, ఉదయపర్వతత్తిలే తోన్ఱుకిఱ ఆదిత్యనైప్పోలే యిరుక్కిఱవనై. "స్వయైవ ప్రభయా మేరు ముదయే విమలో రవిః" (రామా.అయో-3-36) తిరువభిషేకత్తుక్కుడాక వొప్పిత్తు సింహాసనత్తిలే ఎழுన్దరుళి యిరుక్కిఱ సమయమాకైయాలే ఎల్లారోడుమ్ నప్పిళిత్తిన శొల్లై చ్చొల్లి త్తణ్ణళియోడే యిరున్దపడి. "తత్ర గోవిన్ద మాసీనం ప్రసన్నాదిత్యవర్చసమ్" ఎన్గిఱపడియే. (విరున్దావనత్తే కణ్డోమే) తిరువాయ్ప్పాడియిల్ మధ్యాహ్నాత్తిలాదిత్యనైప్పోలే యాయ్త్తిరుప్పతు.

అరు :- ఆఱామ్బాట్టు. (తరుమ మిత్యాది) ధర్మ మఱిన్ద పేర్తానుణ్డో ? ఎన్న; పెరుమాళఱివర్ ఎన్గిఱార్ (ఆనృశంస్యం పరో ధర్మ ఇత్యాది). కుఱుమ్బన్ -చాటు. వన్నియన్- అర్థమ్. ఇడైయన్ -ధ్వని. "తన్కై చ్చార్ఙ్గమ్" ఎన్బావెన్, వేఱు విల్లిల్లైయో ? ఎన్న; అరుళిచ్చెయ్కిఱార్ (పుఱమ్బుప్పిల్లై యెన్దు). (సర్వథా సాదృశ్యమ్) వడివుమాత్రమన్ఱిక్కే కార్యత్తాలు మెన్దపడి. (ముకమ్ శెయ్కై) -తేజస్సు ఒరు ముకమాయిరుక్కై. "ఉరువు కరితాయ్, ముకమ్ శెయ్తాయ్" ఎన్గిఱ ఇరణ్డు విశేషణముమ్- కతిక్కు విశేషణమ్. ఇత్తాల్- బృన్దావనత్తిల్ నెరుఞ్జిఱ్పూ పొన్పోలే యిరుక్కైయాలుమ్, తిరుమేని కరుత్తిరుక్కై యాలుమ్ ఉదయగిరియిలే కఱుత్త ఆదిత్యమ్ ఉదిత్తాప్పోలే ఇరుక్కిఱతెన్దపడి. ఉదయగిరియిలాదిత్యనై ఒప్పాక చ్చొన్న విడ ముణ్డో? ఎన్న; అరుళిచ్చెయ్కిఱార్ (స్వయైవ ప్రభయే త్యాది). (నప్పిళిత్తిన శొల్)- శిఱిత్తు వినోదమ్ శొల్లుకై. ఇత్తాల్ రూపసామ్యము మన్ఱిక్కే సౌలభ్యగుణసామ్యముమ్ శొల్లుకిఱతు; "అదిత్యవర్చసమ్' ఎన్గిఱపడియే. బృన్దావనత్తే కణ్డో మెన్దు పూరిప్పతు.

ఆరవ పాశురం –

అవతారిక– "ఉదయగిరిపై ఉదయించే సూర్యునివలె, నల్లని తిరుమేనిలో ఎర్రగా ప్రకాశించే వెలుగుతో వచ్చేవానిని బృందావనంలో చూశాము" –అని అంటున్నది.

వ్యాఖ్యానమ్– (తరుమమ్ అఱియా) ఇక్కడ ధర్మం ఏమంటే, జాలి. జాలి అనే పదానికి అర్థం కూడా తెలియనివాడు.

"ఆనృశంస్యం పరో ధర్మః త్వత్త ఏవ మయా శ్రుతః"

(శ్రీరామాయణం– సుందరకాండ –38– 41)

(జాలి అనేదే గొప్ప ధర్మం అనే నీ దగ్గర నుండే నేను విన్నాను) అని సీతాదేవి జాలినే గొప్ప ధర్మంగా శ్రీరాముడు తన వద్ద చెప్పాడని అన్నది కదా. దీని భావం ఏమంటే– "నీవు దూతగా పంపిన హనుమంతుని మూలంగా విన్న వార్త కాదు కదా, ఇది. మనం ఇద్దరం కలిసి ఉండే సమయంలో, నీవు నీ నోటితో చెప్పగా, నేను నా చెవులతో విన్నది కదా. మనం ఇద్దరం కలిసి ఉండేటప్పుడు, నేను ఏది అడిగినా నీవు ఇవ్వడానికి సిద్ధంగా ఉండే సమయంలో, "అన్ని గుణాలలోనూ ఏ గుణాన్ని నీవు చాలా గొప్ప గుణంగా భావిస్తున్నావు?" అని నేను అడుగగా, "ఇతరులు దుఃఖపడడం చూస్తే నేను సహించలేను. ఈ జాలే నేను చాలా గొప్ప ధర్మంగా భావిస్తున్నాను" అని అన్నాడు. వీరి ఇద్దరికీ మనసులో ఉండే అభిప్రాయం ఏమంటే –"మనం ఇద్దరం చేరి ఉండే ఈ చేరికకు విశ్లేషం కలిగితే, ఏమి చేయడం? "అనేది సీతాదేవి ప్రశ్నలోని అభిప్రాయం. " జాలినే గొప్ప గుణంగా భావించే నేను నీవు నా దగ్గర నుండి దూరమై, బాధను అనుభవించేటట్లుగా విడచిపెట్టను"– అనేది శ్రీరాముని సమాధానంలోని తాత్పర్యం. "మయా శ్రుతః"

(నా చేత వినబడినది) అని సీతాదేవి చెప్పడంలోని అభిప్రాయం ఏమంటే, "ఇది నీవు నోటితో చెప్పి, నేను నా చెవులతో విన్నదిగా మాత్రమే అయిపోతుందా? ఆచరణ వరకు ఇది నీకు రాదా? –అని నీవు ప్రశ్నించు" అని హనుమంతునకు సీతాదేవి తెలుపుతున్నది.

(కుఱుంబనై) చక్రవర్తి కుమారుడైన శ్రీరామునకు జాలిని గూర్చి తెలుసును తప్ప, "కుఱుంబన్" (తుంటరివాడవైన, లేక, గొల్లవాడవైన) నీకు తెలుసునా?

(తన్ కై చ్చార్ జ్గమ్ అదువే పోల్ పురువ వట్టమళగియ) ఇతని కనుబొమలకు బయట ఉండే ఏది సాటి రాదు. ఇక ఇతని చేతిలో ఉండే విల్లే దానికి ఉపమానం అవుతుంది. చేతిలో విల్లు ఉంటే, "ముఖంలో ఉండవలసినది చేతిలో ఉన్నదే! "– అని చెప్పేటట్లుగా ఉంటుంది. చేతిలో విల్లు లేకుండా ఉండేటప్పుడు, కనుబొమలను చూస్తే, " ముఖంలోనా విల్లు ఉండడం? చేతిలో కదా వెళ్ళు ఉండాలి! అని చెప్పేటట్లుగా ఉంటుంది. అందంతోనూ, ఒంపుతనూ, ఇతరులను బాధించే స్వభావం చేత –ఈ విధంగా అన్ని విధాలుగాను కనుబొమలు వింటితో పోలి ఉన్నవి.

(పొరుత్తమిలియ్యై) ఇతని బయట కనుబొమలు అందంగా ఉంటాయే తప్ప ఇతని లోపల ప్రేమ లేనందు వల్ల పొసగకుండా ఉన్నాడే! ప్రేమ లేనివాని ఈ అందం వల్ల ఏమి ప్రయోజనం? అతనిని అభిమానించే నేను అతని విషయంలో ప్రేమను చూపించినప్పటికీ, అతడు నా విషయంలో ప్రేమను చూపించడం లేదే!

(కండీరే) అతడు మనతో పొసగని విధంగా ఉన్నందు వల్ల మనకు అతని విషయంలో ఆశ లేకుండా పోవడం లేదే. "కండీరే" అని అన్నందు వల్ల ఏ విధంగానూ పొసగి ఉండకుండా ఉండే అతడు తనతో పొసగకుండా ఉండడాన్ని చూడడం కోసమే ఇతడు ఆశపడి ఉన్నాడు– అని తెలుస్తున్నది.

ఇక పాశురంలోని మిగిలిన భాగంలో సమాధానం చెప్పబడుతున్నది.

(ఉరువు కరిదాయ్ ముగమ్ శెయ్ దాయ్ ఉదయ ప్పరుప్పదత్తిన్ మేల్ విరియుమ్ కదిరే పోల్వానై) కన్నులతో దర్శించడానికి సాధ్యమయ్యే రీతిలో, దర్శించినవారి కన్నులు ఆనందించే రీతిలో నల్లని రూపాన్ని కలిగినదై ఎర్రని కాంతితో అందంగా ప్రకాశించేదై ఉండేది– ఉదయకాలంలోని సూర్యుని రూపం. ఇతడు కూడా చీకటి వలె నల్లని వర్ణాన్ని కలిగిన రూపాన్ని కలిగినవాడై,

యౌవనంతోనూ, ఎఱ్ఱని తామర పూలవంటి నేత్రాలు, చేతులు, కాళ్లు, అధరంవంటి అవయవాలతోను, ఆభరణాలతోనూ చాలా ఎఱ్ఱగా ఉండే కాంతిని కలిగినవాడై, ఉంటాడు. అందుచేత పచ్చదనాన్ని నిండిన శ్రీబృందావనంలో ఇతడు వచ్చినప్పుడు ఉదయపర్వతంలో ఉదయించే సూర్యునివలె ఉంటాడు– అని భావం.

"తదాసనవరం ప్రాప్య వ్యదీపయత రాఘవః,
స్వయైవ ప్రభయా మేరు ముదయే విమలో రవిః"

(శ్రీరామాయణం– అయోధ్యాకాండ –3–36)

(ఆ గొప్పదైన ఆసనాన్ని పొందిన వెంటనే, ఉదయించే సూర్యుడు తన కాంతితో మేరు పర్వతాన్ని ప్రకాశించేటట్లుగా చేసిన విధంగా, దానిని ప్రకాశించేటట్లు శ్రీరాముడు చేశాడు) అనే శ్రీరామాయణంలో కూడా శ్రీరాముని ఉదయ సూర్యునిగా వర్ణించాడు కదా, వాల్మీకి. పట్టాభిషేకం చేసుకోవడానికి కోసం తగిన విధంగా ఆభరణాలను అలంకరించుకుని, సింహాసనంలో కూర్చుని ఉండే సమయం అయినందువల్ల, తనను వచ్చి చూసే అందరి తోనూ నవ్వుతూ మాట్లాడుతూ ఉండే గొప్ప కరుణను కలిగిన శ్రీరాముని గూర్చి వాల్మీకి చెప్పిన ఉపమానాన్ని, బృందావనంలో గోపకన్యలకు దర్శనాన్ని అనుగ్రహిస్తూ ఉండే శ్రీకృష్ణునకు ప్రయోగిస్తున్నది, గోదాదేవి.

"తత్ర గోవింద మాసీనం ప్రసన్నాదిత్యవర్చసమ్"

(చల్లని సూర్యుని వంటి కాంతిని కలిగినవాడై, అక్కడ కూర్చుని ఉండే గోవిందుని) అని శ్రీకృష్ణుని చల్లని సూర్యునిగా చెప్పినవారు కూడా ఉన్నారు కదా.

(విరుందావనత్తే కణ్డోమే) నడు పగటి కాలంలో ఉండే సూర్యునివలె, అందరికీ చూడడానికి సాధ్యం కాకుండా ఉండే విధంగా కన్నులను మిరుమిట్లు గొలిపే రేపల్లెలో కాకుండా, కన్యల కన్నులకు చల్లగా ఉండేటట్లుగా దర్శనాన్ని అనుగ్రహించే శ్రీబృందావనంలో చూశాము.

★★★★★

పొరుత్త ముడైయ నమ్బియై ప్పుఱమ్బోలుళ్ళుమ్ కరియానై
క్కరుత్తై ప్పిழைత్తు నిన్ఱ అక్కరుమామకిలై క్కణ్డీరే ?
అరుత్తి త్తారాకణఙ్గళా లార ప్పెరుకు వానమ్బోల్
విరుత్తమ్ పెరితాయ్ వరువానై విరున్దావనత్తే కణ్డోమే. 7

పొరుత్తమ్ ఉడైయ నమ్బియై = పొందికను కల్గిన స్వామియై, పుఱమ్ పోల్ ఉళ్ళుమ్ కరియానై = బయటవలె (తిరుమేనిలో వలె) లోపలకూడా (మనస్సులోకూడా) నల్లనివాడు, కరుత్తై పిழைత్తు నిన్ఱ = నేను తలచే తలపుకు మించినవాడై, అక్కరుమాముకిలై = నల్లని గొప్ప మేఘంవంటి వాడైన ఆ శ్రీకృష్ణుని, కణ్డీరే = చూచారా!, అరుత్తి = (కామ్యఫలాలను ఆశించినవారిచేత) ప్రార్థింపబడే, తారా కణఙ్గళాల్ = నక్షత్రసమూహాలచేత, ఆర ప్పెరుక = చాలా నిండుగా ఉండే, వానమ్ పోల్ = ఆకాశంవలె, విరుత్తమ్ పెరితు ఆయ్ = గొప్ప బృందంగా, వరువానై = వేంచేసే స్వామిని, విరున్దావనత్తే కణ్డోమ్ = బృందావనంలో దర్శించాము.

వ్యా :- ఏழாవ్బాట్టు. (పొరుత్త ముడైయ నమ్బియై) "పొరుత్త మిలి" ఎన్బతు నాట్టిల్ పొరున్దాతారళవిల్ నిఱ్కుమెన్ఱన్డో? (నమ్బియై) పొరుత్తత్తిలేయుమ్ ఒరు కుఱై శొల్లలామో అవనై! (పుఱమ్బోలుళ్ళుమ్ కరియానై) ఏకరూపనాయిరుప్పా నొరువనాయ్త్తు. చక్రవర్తిత్తిరుమకనైప్పోలే అకవాయ్ ఒరుపడియాయ్, ప్పుఱవా యొరుపడియా యిరుప్పానొరువ నల్లన్. (కరుత్తై యిత్యాది) పుఱమ్బుమ్, ఉళ్ళు మిరుక్కుఱపడి. కలక్కుఱ సమయత్తిలే "పిరియేన్, పిరియిల్ తరియేన్" ఎన్ఱు శొల్లి వైక్కుమితే. నెఞ్జాలే పిరివై నినైత్తిరుక్క చ్చెయ్తేయుమ్, అత్తై ఇవళ్ మెయ్యెన్ఱు అధ్యవసిత్తిరుక్కచ్చెయ్తేయుమ్ ఇవళ్ నినైవై త్తప్పిక్కొడునిఱ్కుమ్. (అక్కరుమాముకిలై) నినైవై త్తప్పినానెన్నా విడవొణ్ణాత పడియిరుక్కుమాయ్త్తు వడివழகు.

(అరుత్తి ఇత్యాది) అర్థిత్వత్తై విళైప్పతాయ్, స్పృహణీయమాయిరున్దుళ్ళ తారాగణఙ్గళాలే మికవుమ్ నిఱైన్దిరున్దుళ్ళ ఆకాశమ్బోలే. (విరుత్తమ్ పెరితాయ్ వరువానై) తేజఃపదార్థఙ్గళినుడైయ తిరళ్ పోలేయాయ్త్తు త్తన్నోడొత్త తరత్తైయుడైయరాన తోழன్మార్ నడువే వరుమ్బడి. విరుత్త మెన్ఱతు- బృన్దమెన్ఱపడియాయ్, మనుష్యసమూహత్తై చ్చొన్నపడి. అన్ఱియే, "ఆరప్పెరుకుమ్" ఎన్ఱు పారమాన పోతు-మిక్క విరుప్పత్తై, యుడైయరాయ్ క్కొణ్డు, మనుష్యర్కళుడైయ తిరళిలే అభినివిష్టమాయ్క్కొణ్డు పార్క్క ప్పడానిన్ఱుళ్ళ మేఘమ్బోలే ఎన్ఱాకిఱతు. "న తతర్ప సమాయాన్తం పశ్యమానో నరాధిపః" (రామా.అయో. 3-30) ఎన్నక్కడవతితే. (విరున్దావనత్తే) అత్తిరళిన్ నడువే శోలై పార్ప్పారైప్పోలే కాణ్గై యన్ఱిక్కే, ఏకాన్తమాక క్కాణప్పెఱ్ఱోమ్.

అరు:- ఏழாమ్బాట్టు. (పొరుత్త మిత్యాది) వెఱుప్పా యిరుక్కచ్చెయ్‌తే "పొరుత్త ముడైయన్" ఎన్నలామో, "పొరుత్త మిలి" ఎన్న వేణ్డావో ? ఎన్న (పొరుత్త మిలియిత్యాది) నాట్టారై ప్పుఱ్ఱవుమ్ పొరుత్తమిరుక్కైయాలే వ్యజ్యమాక "పొరుత్తముడైయవన్" ఎన్గిఱతు. "నమ్బి" ఎన్ఱతుమ్ -వ్యజ్యమ్. చక్రవర్త్తిత్తిరుమకనుక్కు పుఱమ్బు శ్యామమాయ్, ఉళ్ళు దయై యుణ్డాయిరుక్కుమ్. "కరుత్తు"- నినైవు. "పిழைత్తు" - తప్పి. (తారాగణమ్) నక్షత్రగణమ్. చేతనర్ ప్రయోజనార్థమాక నవగ్రహజ్గళైయుమ్ అపేక్షిక్కైయాలే (అర్థిత్వత్తై విళైప్పతాయ్) ఎన్గిఱతు. "పెరుకు వానమ్" ఎన్ఱు ముద్దిన పాఠమ్. తారాకణ మెన్ఱు- నక్షత్రసమూహ మాతల్; కణ మెన్ఱు మనుష్యసమూహ మాతల్. అప్పోతు, అరుత్తిత్తు ఆరాతే యిరుక్కిఱ మనుష్యరెన్ఱపడి. పార్క్కిఱవర్కళుక్కు మేఘజ్గళ్ భోగ్యమామాపోలే ఇవనుమ్ భోగ్యమా యిరుక్కుమో? ఎన్న; అరుళిచ్చెయ్‌కిఱార్ (న తతర్ప సమాయాన్త మిత్యాది) (శోలై యిత్యాది) శోలై పార్క్కై- శోలైయై సముదాయేన మేలெழ ప్పార్క్కై. అప్పడి యన్ఱిక్కే ఏకాన్తత్తిలే సావయవమాక క్కాణ పెఱ్ఱో మెన్ఱపడి. విరుత్తమ్- వృత్తమ్.

ఏడవ పాశురం –

అవతారిక– "నక్షత్ర సమూహంతో కూడిన పెద్ద ఆకాశంవలె తన స్నేహితుల మధ్యలో వచ్చే స్వామిని బృందావనంలో దర్శించాము"– అని అంటున్నది.

వ్యాఖ్యానమ్– (పొరుత్తముడైయ నంబియై) ఇతనిని "పొరుత్తమిలియై" అని గడచిన పాశురంలో చెప్పినది. ఇక్కడ "ఆ విధంగా నేను చెప్పినది తప్పు. పొందిక లేకుండా ఉండడం అనేది లోకంలో లోపలకు, బయటకు పొందిక లేకుండా ఉండే మిగిలినవారికి పొసగుతుందే తప్ప, లోపల, బయట ఒకే విధంగా ఉండే పొందికను కలిగిన ఇతనికి కపొసగుతుందా?" అని అంటున్నది.

(నంబియై) పొందికలో కూడా ఏ కొరత చెప్పడానికి వీలు లేని విధంగా పూర్ణతను కలిగిన పూర్ణుడు కదా ఇతడు –అని అంటున్నది. ఆ విధంగా నిండుగా ఉండే పొందిక ఎందులో ఉన్నది? అని అంటే,

(పుఱమ్ పోల్ ఉళ్ళుమ్ కరియానై) బయట నల్లని వర్ణాన్ని కలిగి ఉన్నట్లే, మనసులో కూడా నల్లని స్వభావాన్ని కలిగినవాడై ఉండడంలో పొందిక ఇతనికి

తప్పు వేరే ఎవరికైనా ఉన్నదా? చక్రవర్తి కుమారుడైన శ్రీరాముని వలె లోపల జాలి మిక్కిలిగా కలిగినవాడు కనుక, తెల్లనివాడై, బయట నల్లనివాడై ఉన్నాడు– అని బయట ఒక విధంగా ఉండేవాడా, ఇతడు. ఈ సందర్భంగా గోదాదేవి స్తుతించినట్లుగా పలుకుతూ, నిందలోని పరమావధిని స్పృశిస్తున్నది– అనే విషయం సరసమైనది.

(కరుత్తై ప్పిழைత్తు నిన్ఱ) బయట వలె, లోపల కూడా నల్లనివాడై ఉండడాన్ని వివరిస్తున్నది. “ నా భావాన్ని తప్పుకొని ఉండే” అని అర్థం. అంటే దీని తాత్పర్యం ఏమంటే, “కలసి ఉండే కాలంలో నిన్ను విశ్లేషించను నీకు దూరమైతే ప్రాణాలను ధరించలేను” అని శ్రీకృష్ణుడు చెప్పాడు. తన నల్లని మనసుతో విశ్లేషాన్ని భావిస్తూనే అతడు ఈ మాటను చెప్పాడు. దానిని ఈమె నిజమని మనసులో స్థిరంగా భావిస్తూ ఉన్నప్పుడే, ఆమె నమ్మకాన్ని వమ్ము చేస్తూ విశ్లేషించాడు.

(అక్కరు మాముగిలై క్కండీరే?) ఈ విధంగా మన నమ్మకాన్ని అసత్యంచేశాడే! – అని ఇతనిని విడిచి పెట్టడానికి వీలులేని విధంగా చేస్తున్నది, ఇతని కారు మేఘంవంటి రూపసౌందర్యం.

ఇకపై పాశురంలో సమాధానం తెలుపబడుతున్నది.

(అరుత్తి త్తారా కణంగళాల్ ఆర ప్పెరుగు వానమ్ పోల్) కామ్య ఫలాలను కోరేవారి చేత కోరబడే, నక్షత్ర గ్రహ సమూహాలతో మిక్కిలిగా నిండి ఉండే ఆకాశం వలె.

(విరుత్తమ్ పెరిదాయ్ వరువానై) “ తన్నేరాయిరమ్ పిళ్ళైకళ్” (పెరియాழ்వార్ తిరుమొழி–3–1–1) (తనతో సమానంగా ఉండే వేలాదిమంది గొల్ల పిల్లలతో) అని తనతో పోలిన గొప్పతనాన్ని కలిగిన స్నేహితుల

మధ్య ఇతడు వచ్చేటప్పుడు, జ్యోతిర్మయమైన నక్షత్ర సమూహంతో కూడిన ఆకాశం వలే ఉన్నది. "విరుత్తం" అనే పదం "విరుందమ్" అని అవుతుంది. బృందం –అని సంస్కృతంలో చెప్పబడే "సమూహం" అనే అర్థాన్ని ఇస్తుంది. ఇక్కడ గొప్ప స్నేహితుల బృందంతో వస్తున్నాడు –అని అర్థం. లేక, " ఆర ప్పరుగు వానమ్ పోల్" అని పాఠం అయినప్పుడు, "అరుత్తిత్తు ఆరా కణంగళాల్ ఆర ప్పెరుగు వానమ్ పోల్" అనే ప్రయోగం "మిక్కిలి ఆశను కలిగినవారైన మనుష్య గణాలతో గొప్ప ఆసక్తితో చూడబడే మేఘం వలె – అనే అర్థాన్ని ఇస్తుంది.

"ఘర్మాభితప్తాః పర్జన్యం హ్లాదయంతమివ ప్రజాః,
న తతర్ప సమాయాంతం పశ్యమానో నరాధిపః"

(శ్రీరామాయణం– అయోధ్యాకాండ–3– 30)

(గ్రీష్మ కాలంలోని వేడిమి వల్ల వాడిపోయిన ప్రజలు ఆనందాన్ని కలిగించే మేఘాన్ని చూసినట్లుగా, తనకు ఎదురుగా వచ్చే శ్రీరాముని చూసిన దశరథుడు తృప్తిని పొందలేదు) అని శ్రీరాముడు రావడానికి చూచి, దశరథుడు గ్రీష్మ కాలంలో మేఘాన్ని చూసిన మానవులవలె తృప్తిని పొందకుండా, శ్రీరాముని చూస్తూనే ఉన్నాడు –అని వాల్మీకి చెప్పాడు కదా.

(విరుందావనత్తే కణ్డోమే) తనతో సమానులుగా ఉండే వేలాదిమంది గోప బాలురతో కలసి ఉండే సన్నివేశంలో రేపల్లెలో చూసేటప్పుడు, అది ఒక పెద్ద ఉద్యానవనాన్ని అంతటా చూసిట్లుగా పైపైన గమనించినట్లుగానే చూడవలసి ఉంటుంది. ఆ విధంగా కాకుండా, గోప కన్యలకు ఏకాంతమైన శ్రీబృందావనంలో వచ్చినందువల్ల కళ్ళారా చక్కగా చూడగలిగాము.

★★★★★

వెళియ శఙ్గొన్రుడైయానై ప్పీతకవాడై యుడైయానై
అళినన్గుడైయ తిరుమాలై ఆళియానై క్కణ్డీరే ?
కళివణ్డెజ్గుమ్ కలన్దాప్పోల్ కమర్ పూజ్గుళల్కళ్ తడన్దోళ్ మేల్
మిళిర నిన్రు విళైయాడ విరున్దావనత్తే కణ్డోమే. 8

వెళియ శఙ్గు ఒన్రు ఉడైయానై = తెల్లని ఒక శంఖాన్ని (పాంచజన్యాన్ని) కలవాడు, పీతక ఆడై ఉడైయానై = పీతాంబరాన్ని వస్త్రంగా కలవాడు, నన్గు అళి ఉడైయ = చక్కగా కృపను కలవాడై, అళియానై= శ్రీసుదర్శనాన్ని కలవాడై, తిరుమాలై = శ్రియః పతి అయిన శ్రీకృష్ణుని, కణ్డీరే =దర్శించారా !, కళి వణ్డు = మధుపానంవల్ల మత్తెక్కిన తుమ్మెదలు, ఎఙ్గుమ్ = అన్ని దిక్కులలోను, కలన్దాప్పోల్ = విస్తరించినట్లుగా, కమర్ పూ కుళల్కళ్ = పరిమళించే అందమైన కేశపాశం, తడమ్ తోళ్ మేల్ = పెద్ద విశాలమైన బాహువులపై, మిళిర నిన్రు విళైయాడ = వేలాడుతూ వెలుగుతూ క్రీడిస్తుండగా, విరున్దావనత్తే కణ్డోమ్= బృందావనంలో దర్శించాము.

వ్యా :- ఎట్టామ్బాట్టు. (వెళియ శఙ్గిత్యాది) కడల్పోలే శ్యామమాన తిరుమేనిక్కు ప్పరభాగమాన వెణ్మైయై యుడైత్తాయ్, యొప్పిన్రిక్కే యిరుక్కిఱ శ్రీపాఞ్చజన్యత్తై యుడైయనాయిరుక్కిఱవన్. "కైయిలోర్ శఙ్గుడైమై న్నిఱక్కడల్" (పెరి.తిరు-7-10-2) ఎన్నక్కడవతిఱే. తిరుప్పీతామ్బరముమ్ శివప్పాలే తిరుమేనిక్కు ప్పరభాగమా యిరుక్కుమిఱే. (అళి నన్గుడైయ) అకవాయిల్ తణ్ణళి మిక్కిరుక్కుమ్. అతుక్కు నిబన్దనమ్, (తిరుమాలై) పిరాట్టియోట్టై వాసమై. (ఆళియానై) శ్రీపాఞ్చజన్యత్తోడే శొల్లిలే కణ్ణెచ్చిలా మెన్రు, పిరిత్తు అనుభవిక్కిఱాళ్. (కళివణ్డిత్యాది) మధుపానమత్తమాన వణ్డుకళ్ పరమ్బినాప్పోలే పరిమళితమాయ్, దర్శనీయమాయిరుక్కిఱ తిరుక్కుళల్కళానవై తిరుత్తోళ్కళిలే నిన్రలైయ. (మిళిర నిన్రు విళైయాడ) తిరుక్కుళలై ప్పేణియిరుక్కుమ్ తిరువాయ్ప్పాడియిలన్రిక్కే శ్రీబృన్దావనత్తిలే కాణప్పెర్రోమ్.

అరు :- ఎట్టామ్బాట్టు. (వెళియ శఙ్గిత్యాది) "అళి" -కృపై. "కూరారాళి వెణ్ శఙ్గు" ఎన్నుమాపోలే కూడ అనుసన్ధియామల్ పిరిత్తు అనుసన్ధిప్పానెన్ ? ఎన్న అరుళిచ్చెయ్కిఱార్ (శ్రీపాఞ్చజన్యేత్యాది).

ఎనిమిదవ పాశురం –

అవతారిక– " పూలపై దట్టంగా వాలిన తుమ్మెదలా? అనేటట్లుగా ఉండే కేశాలు భుజాలపై వెలుగుతూ ఉండగా, ఆడుతున్న శ్రీకృష్ణుని బృందావనంలో దర్శించాము"– అని అంటున్నది.

వ్యాఖ్యానమ్– (వెళియ శంగు ఒన్రుడైయానై) సముద్రం వలె నల్లని తిరుమేనికి పరభాగ శోభను కలిగించే సాటి లేని శ్రీపాంచజన్యం అనే శంఖాన్ని కలిగినవాడై

ఉండేవానిని– అని అర్థం. " కైయిల్ శంగుడై మైన్నిఱక్కడళ్" (పెరియ తిరుమొழி– 7 –10 –2) (చేతిలో పాంచజన్యాన్ని కలిగిన, నల్లని వర్ణాన్ని కలిగిన సముద్రంవంటివాడు) అని ఈ పరభాగశోభను తిరుమంగై ఆళ్వార్లు అనుభవించారు కదా.

(పీదగ వాడై ఉడైయానై) పీతాంబరం తన ఎర్రని వర్ణంతో నల్లని తిరుమేనికి పరభాగశోభ సౌందర్యాన్ని కలిగిస్తుంది కదా.

(అళి నన్గుడైయ) మనసులో కరుణను నిండుగా కలిగి ఉండేవాడు– అని అర్థం. దానికి కారణం ఏమి? అంటే

(తిరుమాలై) లక్ష్మీదేవితో కలసి వర్తించడమే కారణం. ఆమె సాహచర్యమే కారణం.

(ఆழிయానై) "కూరారాழி వెణ్ శంగేంది" (పదునైన అంచును కలిగిన సుదర్శన చక్రాన్ని తెల్లని పాంచజన్య శంఖాన్ని ధరించి) (తిరువాయ్ మొழி– 6–9 –1) , "శంగు శక్కరంగళ్" (తిరువాయ్ మొழி–7–2–1) (శంఖచక్రాలు) అనే విధంగా శంఖాన్ని, చక్రాన్ని చేర్చి అనుభవించకుండా, ప్రత్యేకించి చక్రాన్ని మాత్రం చెప్పడం ఎందుకు? అని అంటే, సుదర్శన చక్రాన్ని, పాంచజన్యాన్ని కలిపి చెప్పినట్లయితే, దృష్టి దోషం తగులుతుంది –అని భావించి, వీటిని వేరు వేరుగా అనుభవిస్తున్నది.

ఇకపై సమాధానం చెప్పే రీతి తెలుపబడుతున్నది.

(కళి వణ్డెంగుమ్ కలందాఱ్పోల్ కమழ் పూమ్ కుழల్ కళ్) తేనెను ఆస్వాదించి, మోహాన్ని పొందిన తుమ్మెదలు అంతటా వ్యాపించినట్లుగా ఉండే, శ్రీకృష్ణుని గొప్ప సువాసన కలిగిన అందమైన కేశపాశం బాగా పృథులంగా ఉండే అతని భుజాలపై వేలాడుతున్నది.

(మళిర నిన్ఱు విళైయాడ విరుందావనత్తే కణ్డోమే.) రేపల్లెలో ఈ సన్నివేశాన్ని చూడడం సాధ్యం కాదు. , ఎందుకంటే యశోదా దేవి కృష్ణుని కేశపాశాన్ని దువ్వి, సంస్కరించి, పూలను అలంకరించి ఆనందిస్తుంది. అందుచేత కేశపాశం భుజాలపైన తుమ్మెదలవలే ప్రకాశిస్తూ కదలాడేటట్లుగా క్రీడించే కృష్ణుని శ్రీబృందావనంలో దర్శించగలిగాము– అని అంటున్నది.

★★★★★

నాట్టై ప్పడై యెన్రు అయన్ ముతలా త్తన్ద నళిర్మామలరున్ది
వీట్టై ప్పణ్ణి విళైయాడుమ్ విమలన్తన్నై క్కణ్డీరే ?
కాట్టై నాడి త్తేనుకనుమ్ కళిఱుమ్ పుళ్ళు ముడన్ మడియ
వేట్టై యాడి వరువానై విరున్దావనత్తే కణ్డోమే. 9

నాట్టై పడై = "నీవు లోకాలను సృష్టించు'' అని, అయన్ ముతలార్ = బ్రహ్మ మొదలైన ప్రజాపతులను, తన్ద = సృష్టించిన, నళిర్ మా మలర్ ఉన్ది వీట్టై పణ్ణి= చల్లని పెద్ద తామరపూవులను కల తిరునాభి అనే ఇంటిని సృష్టించి, విళైయాడుమ్= ఈ విధంగా విలాసాన్ని అనుభవించే, విమలన్తన్నై క్కణ్డీరే = పరమపావనుడైన స్వామిని దర్శించారా!, తేనుకనుమ్ =ధేనుకాసురుడు, కళిఱుమ్ = కువలయాపీడం అనే ఏనుగు, పుళ్ళుమ్ = బకాసురుడు, ఉడన్ మడియ = వెంటనే మరణించేటట్లుగా, వేట్టై ఆడి వరువానై = అరణ్యంలోకి పోయి వేటాడి వచ్చే ఆ స్వామిని, విరున్దావనత్తే కణ్డోమ్ = బృందావనంలో దర్శించాము.

వ్యా :- ఒన్బతామ్బాట్టు- (నాట్టై యిత్యాది) శిఱితిడమ్ తానే కైతొట్టు సృష్టిత్తు. ఇవ్వరుకుణ్డానవ*ఱ్ఱై* సృష్టి- యెన్రు చతుర్ముఖన్ తొడక్కమాన ప్రజాప్రతికళై యుణ్డాక్కిఱ, శ్రమహరమాయ్ ఇవ్వరుకు కార్యవర్గత్తు క్కెల్లామ్ కారణమాక ప్పోరుమ్ పరప్పైయుడైత్తాయ్, శెవ్విప్పూవైయుడైత్తాన తిరువున్దియిలే బ్రహ్మావుక్కు ఇరుప్పిడత్తై ప్పణ్ణిక్కొడుత్తు, ఇతుతానే తనక్కు ప్రయోజనమాక క్కొణ్డు లీలారస మనుభవిక్కిఱ. (విమలన్) ఇతొ*ழ்*ియ ప్రయోజనాన్తరత్తై క్కణిశియామైయాల్ వన్ద శుద్ధి. "పడై" ఎన్గిఱ ఏకవచనమ్ తనియే యెన్గిఱతు. "అయన్తన్నై త్తన్ద" ఎన్రు పాఠమానపోతు ఇవ్వరుకుణ్డాన కార్యవర్గత్తైయడైయ నీ యుణ్డాక్కెన్రు చతుర్ముఖనై తన్ద ఎన్రాక ప్పెఱిల్ అ*ழ*కితు"- ఎన్రు పోరవిరుమ్బి యరుళిచ్చెయ్వర్.

సృష్టిత్తువిట్టోమాకిల్ మేలుళ్ళతు తానే శెయ్తు కొళ్ళుకిఱన- ఎన్రు విడుకై యన్రిక్కే, తానే కైతొట్టు వన్నియ మఱుత్తు క్కొడుక్కుమ్బడి శొల్లుకిఱతుమేల్; (కాట్టై యిత్యాది) పైయల్కళ్ కిడన్ద తూఱుకళెల్లామ్ పుక్కు త్తేడి, ధేనుకన్, కువలయాపీడమ్, బకాసురన్- ఇవర్కళిడైయ ఏకోద్యోగత్తిలే నిరస్తర్పోలే యిరుక్కవాయ్త్తు అ*ழ*ియచ్చెయ్తతు. (విరున్దావనత్తే) "భర్తారమ్" (రామా.ఆర-94-18) ఎన్గిఱపడియే అణ్ణైక్కు ఏకాన్తమాన విడత్తిలే కాణప్పె*ఱ్ఱ*ోమ్.

అరు :- ఒన్బతామ్బాట్టు. (నాట్టై యిత్యాది) తనియే ఒరువనై ప్పడై యెన్రు శొల్లి*ఱ్ఱ*తుక్కు చ్చేర, "అయన్తన్నై" ఎన్రు పాఠమాక వేణు మల్లతు, "అయన్తన్నై" ఎన్రాల్ అ*ழ*కితు- ఎన్రపడి. "అయన్ ముతలాత్తన్ద" ఎన్రతుక్కు అనుగుణమాక "పడైయుజ్గోళ్" ఎన్రు బహువచనమాక చ్చొల్లామల్ ఏకవచనమాక చ్చొల్లువానెన్ ? ఎన్న (పడై యెన్గిఱ

ఇత్యాది). సృష్టిక్కుప్రయోజక కర్తా బ్రహ్మావాయ్, అవనుడైయ నియోగ మడియాక ఇవర్కళ్ శెయ్కిఱార్కళాకైయాలే ఈశ్వరనియోగమ్ అవర్కళుక్కు ఇల్లై- ఎన్ఱు నినైత్తు ఏకవచన ప్రయోగమ్ పణ్ణుకిఱతెన్ఱు ఇవ్వాక్యత్తుక్కు త్తాత్పర్య మరుళిచ్చెయ్వర్. "తత్రోత్పన్న స్సతేనోక్తః ప్రజా స్సృజ మహామతే !" ఎన్నక్కడవతితే. (తనియే యెన్గిఱతు) ఎన్గతు- బ్రహ్మ ఒరువనై చ్చొల్లుకిఱతెన్గపడి. 'నళిర్' -కుళిర్తి. "నాడి" -తేడి,. 'కళిఱు' -యానై.

తొమ్మిదవ పాశురం –

అవతారిక– "అరణ్యంలో పలువురు అసురులు అనే దుష్టులను వేటాడి వచ్చే శ్రీకృష్ణుని బృందావనంలో దర్శించాము"– అని అంటున్నది.

వ్యాఖ్యానమ్– (నాట్టై ప్పడై ఎన్ఱు అయన్ ముదలా త్తంద నళిర్ మామలర్ ఉంది) బ్రహ్మతో కూడిన బ్రహ్మాండం వరకు ఉండే సూక్ష్మ సృష్టిని తానే చేసి, "దీనికి తరువాత ఉండే వ్యష్టి సృష్టిని నీవు సృష్టించు" అని బ్రహ్మను నియమించి, అతని మూలంగా ప్రజాపతులను సృష్టించి, ఈ విధంగా సృష్టించవలసిన అందరిని సృష్టించిన.

(నళిర్ మామలర్ ఉంది వీట్టై ప్పణ్ణి విళైయాడుమ్) చల్లగా ఉన్నందువల్ల శ్రమను తీర్చేదై, బ్రహ్మాండం మొదలైన కార్య వస్తువులు అన్నీటికి కారణమై ఉండదగిన విస్తృతిని కలిగినదై, అప్పుడే వికసించిన తామరను కలిగినదైన తిరునాభీకమలంలో బ్రహ్మకు నివాస స్థానాన్ని అనుగ్రహించి, ఈ సృష్టి మొదలైన వాటిని తనకు ప్రయోజనంగా కలిగి లీలారసం అనుభవించే,

(విమలన్) ఈ లీలారసం ఒక్కటినే భావించి, ఆ బ్రహ్మ మొదలైన వారు తనను కోరకుండా, తమ పదవి మొదలైన వానిని కోరడాన్ని మనస్సులో భావించనందు వల్ల ఏర్పడిన పరిశుద్ధిని " విమలన్ "అనే ఈ పదం తెలుపుతున్నది. "అయన్ ముదలా త్తంద" అని అనడానికి తగినట్లుగా "పడైయుంగళ్" (సృష్టించండి) అని బహువచనంలో చెప్పకుండా, "పడై" అని ఏకవచనంగా ఎందుకు చెప్పడం జరిగింది? అని అంటే, బ్రహ్మచే ప్రేరేపింపబడే ప్రజాపతులు సృష్టిస్తున్నారు కనుక, నేరుగా నియమింపబడేవాడు బ్రహ్మా అనే విషయాన్ని భావించి, "పడై "అని ఏక వచనంగా చెప్పడం జరిగింది.

"తత్ర సుప్తస్య దేవస్య నాభౌ పద్మ మభూన్మహత్,
తస్మిన్ పద్మే మహాభాగ! వేదవేదాంగపారగః,
బ్రహ్మోత్పన్నః స తేనోక్తః ప్రజాః సృజ మహామతే!" (నరసింహ పురాణం)

(మహానుభావా! ఆ నారాయణుడు అక్కడ నిద్రించేటప్పుడు అతని నాభిలో ఒక పెద్ద తామర పువ్వు పుట్టింది. అందులో వేద వేదంగపారంగతుడైన బ్రహ్మ పుట్టాడు. నారాయణునిచేత ఆ బ్రహ్మ "గొప్ప జ్ఞానం కలిగిన ఓ బ్రహ్మా! జీవులను నీవు సృష్టించు" అని చెప్పబడ్డాడు) అని చెప్పబడింది కదా. " "అయన్ తన్నై త్తంద" అని ఇంకొక పాఠం ఉన్నది. అప్పుడు, "బ్రహ్మాండం లోపల ఉండే కార్య వస్తువులను అన్నిటినీ నీవు సృష్టించు" –అని ఆజ్ఞాపించి బ్రహ్మను సృష్టించాడు– అని ఏకవచనానికి తగినట్లుగా అర్థం వస్తునందున, ఈ పాఠం చాలా అందమైనది –అని నంబిళ్ళై దీనిని మిక్కిలి మిక్కిలిగా ఆదరించి, అనుగ్రహించేవారట.

ఇక సమాధానం చెప్పే వారి వచనాలు తెలుపబడుతున్నాయి.

తానే నేరుగాను, బ్రహ్మ మొదలైనవారి మూలంగానూ లోకాన్ని సృష్టించి, తరువాత దానిని రక్షించడంకోసం దానికి విరోధులుగా ఉండేవారిని నశింప చేయడం మొదలైన కార్యాలను లోకంలో ఉండేవారు తమకు తామే చేసుకోనీ! అని విడిచిపెట్టకుండా, ఆ లోకానికి నాథుడై, దానిని సృష్టించినవాడైన తానే వచ్చి అవతరించి, నేరుగా నిలచి లోకానికి విరోధులను పోగొట్టి, రక్షించే రీతి చెప్పబడుతున్నది.

(కాట్టై నాడి త్తేనుగనుమ్ కళిఱుమ్ పుళ్ళుమ్ ఉడన్ మడియ వేట్టైయాడి వరువానై) అరణ్యంలో వేట ఆడేటప్పుడు అరణ్య మృగాలు దాగి ఉండే పొదలు అన్ని వెదికేటట్లే, ఇక్కడ కూడా రేపల్లె, బృందావనం మొదలైన వన ప్రాంతాలలో ఆసుర స్వభావాన్ని కలిగినవారు దాగి ఉండే ప్రదేశాలను అన్నిటిని వెదకి, అక్కడకు వెళ్ళి, ధేనుకుడు, కువలయాపీడం అనే ఏనుగు, కొంగరూపాన్ని ఎత్తిన వచ్చిన బకాసురుడు అనే అందరూ ఒకసారి చేసిన ప్రయత్నంతోనే నశించారు– అని తోచేటట్లుగా వేగంగా వధించి, వేటను ఆడి ఇంటికి వచ్చేవానిని.

(విరుందావనత్తే కణ్డోమే) పలువురు కలసి ఉండే రేపల్లెలో కాకుండా,

"శరై స్తు సంకులాం కృత్వా లంకాం పరబలార్ధనః,
మాం నయేద్యది కాకుత్ స్థః తత్ తస్య సదృశం భవేత్"

(శ్రీరామాయణం– సుందరకాండ –39 –30)

(శత్రువుల బలాన్ని నశింప చేసేవాడైన శ్రీరాముడు లంకను తన బాణాలతో కలతను పొందించి, నన్ను తీసుకుని వెళ్లేవాడైతే, ఆ విధంగా చేయడం అతనికి తగినది) అని చెప్పినట్లుగా, అతనిని పొందాలని ఆశపడిన మనం సంశ్లేషించేటట్లుగా ఏకాంతంగా ఉండే బృందావనంలో దర్శించగలిగాము– అని అంటున్నారు.

★★★★★

పరున్దాళ్కళి*ற்று*క్కరుళ్ శెయ్త పరమన్దన్నై ప్పారిన్మేల్
విరున్దావనత్తే కణ్డమై విట్టుశిత్తన్ కోదై శొల్
మరున్దా మెన్ఱు తమ్మనత్తే వైత్తుక్కొణ్డు వా*ழ*్వార్కళ్
పెరున్దాళుడైయ పిరానడిక్కీ*ழ*் ప్పిరియా తెన్ఱు మిరుప్పారే. **10**

నాచ్చియార్తిరుమొ*ழి* ము*ற్ఱి*ற్ఱு

ఆణ్డాళ్ తిరువడికళే శరణమ్

పరు తాళ్ కళి*ற்று*క్కు = బలిసిన కాళ్ళను కల గజేంద్రునకు, అరుళ్ శెయ్త= అనుగ్రహించిన, పరమన్ తన్నై = శ్రియఃపతిని, పారిన్ మేల్ = ఈభూమిలో, విరున్దావనత్తే కణ్డమై = శ్రీబృందావనంలో దర్శించిన వృత్తాంతాన్నిగూర్చి, విట్టు శిత్తన్ కోదై శొల్ = పెరియా*ழ*్వార్ల పుత్రిక అయిన ఆణ్డాళ్ అనుగ్రహించిన ఈ పాశురాలను, మరున్దు ఆమ్ ఎన్ఱు = జన్మ అనే వ్యాధికి మందు కాగలదని, తమ్ మనత్తే = తమ మనస్సులో, వైత్తుక్కొణ్డు = అనుసంధిస్తూ, వా*ழ*్వార్కళ్ = జీవించేవారు, పెరు తాళ్ ఉడైయ పిరాన్ అడి కీ*ழ*് =గొప్పతనాన్ని పొందికగా కల శ్రీచరణాలను కల్గిన స్వామియొక్క శ్రీపాదాల కింద, ఎన్ఱుమ్ = నిత్యం, పిరియాతు ఇరుప్పార్ = విశ్లేషించ కుండా ఉండి, నిత్యానుభవాన్ని పొందుతారు.

వ్యా :- నిగమత్తిల్. (పరున్దాళిత్యాది) పరుత్తు ప్పెరియ కాలై యుడైత్తాయ్, శరీరమ్ పెరుత్తతనైయుమ్ పాడా*ற்ற* అరితాయిరుక్కుమితే! అప్పడిప్పట్ట ఆనైయానతు, తన్నిలమల్లాత వే*ற்று* నిలత్తిలే పుక్కు, ముతలైయిన్ వాయిలే అకప్పట్టు ఇడర్ పడ, అతినుడైయ ఆర్తధ్వని శెవిప్పట్టవనన్తరమ్, ఆయుధాభరణఙ్గళై అక్రమమాక ధరిత్తుక్కొణ్డు, మడువిన్ కరైయిలే అరై కులైయ త్తలై కులైయ వన్దు, అతుపట్ట పుణ్ణాఱుమ్బడి ముకమ్

కొడుత్తు, రక్షకత్వత్తిల్ తన్నై ఎణ్ణినాల్ పిన్నై యొరువర్ ఇల్లాతపడి యాయిరుక్కిఅవనై. "పరమాపద మాపన్నః" (విష్ణుధర్మమ్-69-47) ఎన్నుమాపోలే. ఇతినుడైయ విడాయుడైయ త్తనక్కు పూర్వక్షణత్తిలుణ్డాన పడియుమ్, అతి నిడరై ప్పరిహరిత్తాప్పోలే తన్నిడరై ప్పరిహరిత్తపడియుమ్ శొల్లుకిఱతు.

(పారిత్యాది) శ్రీవైకుణ్ఠత్తిలన్టిక్కే భూమియిలేయాయ్, అతుతన్నిలుమ్ తిరువాయ్ప్పాడియిలన్టిక్కే శ్రీబృన్దావనత్తే కణ్డమైయై. (విట్టుశిత్తన్ కోతై శొల్) కాట్చిక్కు క్కైముతలిరున్దపడి. (మరున్దా మెన్ఱు) ఇతుతాన్ సంసారభేషజ మెన్ఱు తన్దాముడైయ హృదయత్తిలే వైత్తుక్కొణ్డు, "న బిభేతి కుతశ్చన" (తైత్తి-ఆన-9) ఎన్గిఱపడియే ఇరుక్కుమవర్కళ్, పరమప్రాప్యమాయ్, నిరతిశయభోగ్యమాయిరున్దుళ్ళ తిరువడికళై యుడైయవన్ తిరువడికళిలే. (పిరియాతెన్ఱు మిరుప్పారే) శిలరై "కణ్డీరే" ఎన్ఱు కేట్కవేణ్డాతే, ఎన్ఱు మొక్క త్తజ్గళ్ కణ్ణాలే కణ్డు నిత్యానుభవమ్ పణ్ణు మితువే యాత్రైయాక ప్పెఱువర్.

నాచ్చియార్ తిరుమొழி వ్యాఖ్యానమ్ ముற்றிற்று

పెరియవాచ్చాన్పిళ్ళై తిరువడికళే శరణమ్

అరు :- నిగమత్తిల్- (పరున్దాళిత్యాది) ఇప్పోతు ఆనై క్కరుళ్ శెయ్తై చ్చొల్లువానేన్ ? ఎన్న; అరుళిచ్చెయ్కిఱార్ (పరమపద మాపన్న ఇత్యాది). "ఉక్త్వా ధనఞ్జయవిభీషణలక్ష్యయా తే ప్రత్యాయ్య లక్ష్మణమునే ర్భవతా వితీర్ణమ్, శ్రుత్వా వర స్తదనుబన్ధమదావలిప్తే నిత్యం ప్రసీద భగవన్మయి రఙ్గనాథ" ఎన్గిఱ శ్లోకమ్ కైమ్ముతలుక్కు సంవాదమ్. "పెరున్దాళ్" ఎన్నైయాలే- ప్రాప్యాధిక్యముమ్, భోగ్యత్తైయుమ్ శొల్లుకిఱతు.

నాచ్చియార్ తిరుమొழி అరుమ్బదమ్ ముற்றிற்று.

జీయర్ తిరువడికళే శరణమ్

పదవ పాశురం –

అవతారిక– ఈ దశకాన్ని అనుసంధించేవారు నిత్యం భగవంతునకు ఏ విచ్ఛేదం లేని కైంకర్యాన్ని చేయగలరు– అని ప్రయోజనాన్ని పలికి, ఈ ప్రబంధాన్ని గోదాదేవి పూర్తి చేస్తున్నది.

వ్యాఖ్యానమ్– (పరుంతాళ్ కళిற்றுక్కరుళ్ శెయ్ దు) బలిసిన పెద్ద పాదాలను కలిగినది అయిన ఏనుగుకు కలిగిన దుఃఖం తీరే కట్లుగా అనుగ్రహించడాన్ని ఇది

తెలుపుతున్నది. "ఏనుగుకు తగిన వాతం" అనేటట్లుగా ఈ గజేంద్రుని శరీరం చాలా పెద్దదిగా ఉన్నందువల్ల, ఆ శరీరంలో కలిగిన దుఃఖం కూడా సహించడానికి సాధ్యం కాని విధంగా పెద్దదిగా ఉంటుంది కదా.

(పరమన్ తన్నై) అటువంటి ఏనుగు తనకు స్వస్థానం కాని జలప్రదేశంలో ప్రవేశించి, మొసలి నోటిలో చిక్కుకొని, బాధను పొంది, " ఆదిమూలమా! " అని ఆక్రందించగా ఆ ఆక్రందనను వినగానే ఆయుధాలను, ఆభరణాలను అక్రమంగా, అంటే, క్రమం కాని రీతిలో ధరించి, ఆ మడుగు తీరంలోకి నడుములో బట్ట జారి ఇంకా పోయేటట్లు, జుట్టుముడి వీడిపోయేటట్లు, చాలా తొందరగా వచ్చి, ఆ గజేంద్రునకు కలిగిన పుండు ఆరేటట్లుగా నోటితో కాపడం పెట్టి, రక్షకులు అనే చెప్పబడేవారిలో తనకంటే గొప్ప రక్షకులు వేరొకరు ఎవ్వరు లేరు– అని చెప్పేటట్లుగా ఉండేవానిని,

"పరమాపద మాపన్నో మనసా ౭ చింతయద్ధరిమ్,
స తు నాగవరః శ్రీమాన్ నారాయణపరాయణః" (విష్ణుధర్మం –69– 47)

(శ్లాఘించదగిన ఆపదను పొందినవాడు, కైంకర్య లక్ష్మిని కలిగినవాడు, నారాయణునే గొప్పగతిగా పొందినవాడు అయిన ఆ గజేంద్రుడు మనసులో హరిని ధ్యానించాడు) , అని ప్రమాణం ఇక్కడ అనుసంధించదగినది. ఈ గజేంద్రవృత్తాంతాన్ని గోదాదేవి ఇక్కడ అనుసంధించటానికి ఏమి కారణం? అని అంటే, ఆ గజేంద్రునకు కలిగిన అంతటి దుఃఖం కూడా తనకు ఆ భగవంతుని విశ్లేషించినందువల్ల కలిగింది అని, గజేంద్రునకు కలిగిన దుఃఖాన్ని పోగొట్టినట్లుగానే, తనకు కూడా భగవంతుడు దర్శనాన్ని అనుగ్రహించి, తన దుఃఖాన్ని పోగొడతాడు– అని తెలుపడం కోసంగా చెబుతున్నది.

(పారిన్ మేల్ విరుందావనత్తే కణ్డమై) శ్రీవైకుంఠంలో కాకుండా, ఈ లీలా విభూతిలోనే, అందులోను, పలువురకు సాధారణమైన రేపల్లెలో కాకుండా, తన విషయంలో ప్రేమను కలిగినవారికి తనను అనుగ్రహిస్తూ ఉండే శ్రీబృందావనంలో దర్శించిన విషయాన్ని,

(విట్టుశిత్తన్ కోదై శొల్) ఈ విధంగా ఈమె దర్శించిన దర్శనానికి కారణంగా ఈమె దగ్గర ఉండే సాధనం ఏది? అంటే, పెరియాళ్వారుల కడుపులో పుట్టడమే –అని తాత్పర్యం. " విట్టుశిత్తన్ తంగళ్ దేవరై వల్ల పరిశు వరువిప్పరేల్ అదు కాండుమే" (నాచ్చియార్ తిరుమొழி– 10– 10) (పెరియాళ్వార్లు తమ స్వామిని తగిన ఉపాయాలతో వచ్చేటట్లు చేసినట్లయితే, అప్పుడు దర్శిస్తాము) అని ఇంతకు ముందే చెప్పింది కదా.

"ఉక్త్వా ధనంజయవిభీషణలక్ష్యయా తే
ప్రత్యాయ్య లక్ష్మణమునేః భవతా వితీర్ణమ్,
శ్రుత్వా వరం తదనుబంధ మదావలిప్తో
నిత్యం ప్రసీద భగవన్! మయి రంగనాథ!"

(శ్రీరంగనాథా! అర్జునుని, విభీషణుని లక్ష్యంగా చేసుకొని, నీవు చరమ శ్లోకాలను చెప్పి, నమ్మకాన్ని కలిగించి, భగవద్రామానుజులకు నీ చేత అనుగ్రహింపబడిన వరాన్ని విని, భగవద్రామానుజుల సంబంధం అనే మదంతో గర్వాన్ని పొంది ఉండే నా విషయంలో ఎప్పుడూ నీవు అనుగ్రహించాలి) అని వేదాంతదేశికులు కూడా ఆచార్యనిష్ఠను గూర్చి పలకడాన్ని ఇక్కడ అనుసంధించాలి.

(మరుందామ్ ఎన్ఱు తమ్ మనత్తే వైత్తు క్కొణ్డు వాழ்వార్గళ్) "ఇదే సంసారానికి మందు"– అని తమ మనసులో నిశ్చయించుకుని,

"ఆనందం బ్రహ్మణో విద్వాన్ న బిభేతి కుతశ్చనేతి"

(తైత్తిరియం –ఆనందవల్లి –9)

(బ్రహ్మ యొక్క ఆనందాన్ని తెలిసినవాడు ఎవ్వనివల్ల భయపడడు) అనే విధంగా దేనిని గూర్చి భయపడకుండా ఉజ్జీవించేవారు,

(పెరుమ్ తాళుడైయ పిరానడి క్కీழ்) పొందదగిన వస్తువులలో చాలా గొప్పదై, మధురమైన వస్తువులలో చాలా గొప్పదై ఉండేదైన శ్రీపాదాల మాధుర్యాన్ని కలిగినవాని శ్రీపాదాలలో అంతరంగ కైంకర్యాన్ని చేస్తూ, " ఉనక్కే నామ్ ఆట్చెయ్ వోమ్" (తిరుప్పావై –29) (నీకే అంతరంగ కైంకర్యం చేస్తాము) అని తిరుప్పావై ప్రబంధంలో అనుగ్రహించినది కదా.

(పిరియాదెన్నుమ్ ఇరుప్పారే) నావలె కొందరిని "కండీరే " (దర్శించారా?) అని అడిగి, విని దర్శించవలసిన ఆవశ్యకత లేని విధంగా నిత్యంగా నేత్రాలతో దర్శించి ఎల్లప్పుడూ అనుభవించడమే కాలక్షేపంగా పొందుతారు.

పదునాలుగవ దశక వ్యాఖ్యానానికి అనువాదం పూర్తి అయినది.

నాచ్చియార్ తిరుమొழி వ్యాఖ్యానానికి అనువాదం పూర్తి అయినది

ఆండాళ్ తిరువడిగళే శరణమ్

ఎంబెరుమానార్ తిరువడిగళే శరణమ్

★★★★★